Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తిరునామములు

Forwarded Free of Cost and with the
Compliments of the Department of
Education Govt. of India New Delhi

సంపాదకుడు

డా॥ కిడాంబి నరసింహాచార్య

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Arya Samaj Foundation Chennai a

తి

రు

నా

మ

ము

లు

ic Domain. Gurukul Kangri Collect

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri 6750

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తిరునామములు

DONATION

पुस्तकालय
पुस्तकालय
गुरुकुल कांगड़ी विश्वविद्यालय

006750

సంపాదకుడు

డా॥ కిండాబి నరసింహాచార్య

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తిరునామములు

ప్రథమ ముద్రణ :- జనవరి 1983
ప్రతులు :- 1000

సర్వస్వామ్యములు :- సంపాదకునివి

వెల. రు. 40-00 (సాధారణప్రతి)
50-00 (గ్రంథాలయప్రతి)

ప్రకాశకులు
శ్రీమతి కె. పద్మ
ఇం. నెం. EWS 208
సంతోష్‌నగర్ క్రొత్తకాలని
హైదరాబాదు.

ప్రాప్తిస్థానము
డా॥ కె. నరసింహాచార్య
తెలుగు ఉపన్యాసకులు
ప్రభుత్వ డిగ్రీకళాశాల
ఆర్మూరు జి. నిజామాబాద్
503 224

ముద్రణ :
నాగలక్ష్మి ఆర్ట్ ప్రింటర్స్, గాయత్రి ఆర్ట్ ప్రింటర్స్
న్యూ ఎం. ఎల్. ఎ. క్వార్టర్స్ లేన్,
బషీర్‌బాగ్, హైదరాబాద్ - 500 029.

This book is published with the financial assistance of Thirumala Tirupathi Devasthanams under their scheme 'aid to Publish Religious books'

Paper used for the printing of the book was made available by the Government of India at concessional

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వినతి

మాఊరైన చౌంతి సంస్థానమున నవరాత్ర్యుత్సవములలో జరిగెడి పండిత చర్చలు, నేను వారితోపాటు చర్చించునప్పుడు చూడవలెననెడి మా తండ్రిగారి ఆకాంక్ష నన్ను సంస్కృత విద్యార్థిని చేసినవి. విద్యార్థిదశనాటి ఉపాధ్యాయుల ప్రేరణ. జన్మతః వచ్చిన సంస్కారము నన్ను "తిరునామము" లనబడు శ్రీవైష్ణవ భక్తి గేయములను పరిశోధనాంశముగా ఎన్నుకొనుటకు ప్రోత్సాహపరచినవి. ఇందుకు శ్రీమాన్ కోవెల సుప్రసన్నాచార్యులు గారు, శ్రీ బి. రామరాజుగారు, శ్రీమాన్ లక్ష్మణమూర్తిగారు మరింత దోహదమొనర్చిరి. వారి ప్రోద్బలమే పరిశోధనకు ప్రధానాంగమైన ఈ తిరునామముల సేకరణ.

ఈ తిరునామములు శ్రీ వైష్ణవ మతప్రచారమున కేర్పడిన సంకీర్తనలు. ఆళ్వారాదుల ప్రబంధములు, ఆచార్యపురుష స్తోత్ర గ్రంథములు, రహస్య గ్రంథములు సామాన్యులకు కొరుకుడు పడనివి. వాని సారము సామాన్యులకు గూడా సులభమగు రీతిగా లభ్యమగుటకు ఈ తిరునామము లేర్పడినవి. సింహగిరి వచనములు, అన్నమయ్య కీర్తనలు శ్రీ వైష్ణవమును తమలో నింపుకొనినట్లు ఇవి గూడా శ్రీవైష్ణవ సిద్ధాంత సారముతో పరివ్యాప్తమైనవి. ఇవి ప్రజలకు ముఖతః ఒకరిద్వారా మరొకరికి అందుటయే తప్ప లిఖితపూర్వకమైన ప్రచారమును పొందలేదు నిత్యులు, సాతానివారు, వైశ్యులు, వెలమలు మొదలగువారు ఆయా ఉత్సవ సందర్భములలో పాడుచు వీనిని రక్షించుచు వచ్చినారు.

తెనుగు దేశమున హెచ్చుతగ్గుగా అంతట ఇవి వ్యాప్తిలోనుండినవి. వీనిని అన్నింటిని సేకరించి అచ్చువేయు ప్రయత్నము జరుగలేదు. నా పరిశోధనకు మూలమైన వీనిని సేకరించుటకు పూనుకొని నేను, వరంగల్. కరీంనగర్, మెదక్ నల్లగొండ, విజయవాడ, పశ్చిమ గోదావరి, నెల్లూరు మొదలగు జిల్లాలలో పర్యటించినాను. శ్రీమాన్ రాళ్ళపల్లి అనంతకృష్ణ శర్మగారు, శ్రీమాన్ పుట్టపర్తి నారాయణాచార్యులుగారు కడప, అనంతపురం ప్రాంతంలో తాము వీనిని గూర్చి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వినలేదని చెప్పుటచే అటు వెళ్ళలేదు. చిత్తూరు ప్రాంతములో కలవని తరువాత తెలిసినది. పాడుచుండగా వ్రాసుకొనినవానికి లిఖితమైన కొన్నింటికి అచ్చు రూపమే ఈ గ్రంథము. పరిశోధనకై ఎన్నుకొనిన 575 తిరునామముల మాత్రమే ఇందు చేర్చినాను. (ఆ తరువాత సేకరించిన తిరునామములను మరొక గ్రంథము గా త్వరలో సిద్ధము చేయబోవుచున్నాను. అయితే తిరునామముల వివరణ రూప మైన పరిశోధనా గ్రంథమును దీని తరువాత అచ్చువేయదలచినాను.)

సేకరించిన వీనిలోని సంగీతపు బాణిని పాఠకులు గుర్తించుటకై అక్షర ములను అందుకు తగినట్లు హ్రస్వదీర్ఘములతో కూర్చినాను. భక్తిగీతములలోని వ్యావహారిక రూపములను, వ్యాకరణ విరుద్ధ ప్రయోగములను గ్రంథస్థ పరచవలె ననెడి ఉద్దేశ్యముతోనే నేను వానిని మార్చలేదు. ఈ తిరునామములు కొన్ని ద్రావిడ, సంస్కృత భాషలలో రచితమైనవి కూడా ఇందుగలవు.

ఇందలి సంప్రదాయ శబ్దములకు చివర వివరణపట్టిక ఇవ్వబడినది. వీలై నంతవరకు ప్రాసను గమనించి చరణములు, పాదములు కూర్చబడినవి. కీర్తన లలో పదలోపం ఎక్కడో ఒకచోట కన్పించును. తిరునామములలో ఒక్క విభా గమునకు చెందినవి మరొకదానిలో ఎక్కడైనా ఉండవచ్చును. వీటిని నిర్ధారించు టలో నాబుద్ధి మాత్రమే నాకు ప్రమాణమైనది. వీటిని ఈ విధముగా కాక మరొక విధముగా విభజించు అవకాశముండవచ్చును. ఏ విధమైన సూచననైనను సహృ దయతతో పరిశీలించి తెలియజేసిన ముందు ముందు సవరించుకొన గలవాడను. వీనికి సూక్ష్మమైన వివరణ కూడా ఇవ్వకపోవుటకు కారణము గ్రంథము ఇంకా పెరుగునను భయమే.

ఈ తిరునామములను ప్రచురించదలచిన నాకు తిరుమల తిరుపతి దేవస్థా నమువారి కొంత ద్రవ్యసహాయము కొండంత బలమునిచ్చినది. ఈ సందర్భమున శ్రీమాన్ రఘునాథాచార్య, రీడర్ సంస్కృతశాఖ తిరుపతి యూనివర్సిటీ వారికి కృతజ్ఞతలు. ప్రచురణలో అక్షర స్ఖాలిత్యము, పదముల మధ్య వ్యవధానము సరిగా లేకుండుట పదములో అక్షరముల మధ్య, అనవసర వ్యవధి, ఈ ఇబ్బందులకు పాఠకులు క్షమించవలెను. మరీ ముఖ్యమైన వానిని సవరణ పట్టికలో చూపినాను,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఈ గ్రంథమునకు అడిగిన వెంటనే ఆశీస్సుల నందించిన పెద్దలు, పూజ్యులు శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్నజీయరుస్వామి వారికి నమోవాకములు. తమ అమూల్య వాక్కులనందించిన శ్రీశ్రీ భాష్యం అప్పలాచార్యుల వారికి నమస్సులు. చదువుటకు ఇబ్బంది కలిగించే ప్రతినైనను పరీక్షించి తమ "కరదీపిక"ను అందించిన శ్రీ మరింగంటి శ్రీరంగాచార్యులుగారికి సవినయ ప్రణతులు. నిరంతరము సుప్రసన్నులైన శ్రీమాన్ కోవెల సుప్రసన్నాచార్యులవారు నాఈ శోధనకు మూలము. వారు ఈ సందర్భమున "ఆముఖము" ద్వారా తమ అభిప్రాయములను తెలిపి నన్నాశీర్వదించినందులకు వినమితాంజలి.

వీని సేకరణలో సహకరించిన శ్రీమతి కుక్కడపు ఆండాళమ్మ, శ్రీమాన్ యామునాచార్యులు, శ్రీమాన్ కోవెల సంపత్కుమారాచార్య, శ్రీమాన్ కోవెల సుప్రసన్నాచార్య, శ్రీ నెల్లుట్ల రామచంద్రరావు, శ్రీమాన్ మణవాళాచార్య, శ్రీమాన్ నల్లాన్ చక్రవర్తుల పట్టాభిరామాచార్య, శ్రీ వకుళాభరణం వెంకట నర్సయ్య, శ్రీమాన్ చక్రవర్తుల కృష్ణమాచార్యులు, శ్రీమాన్ యస్. ఎల్. నరసింహాచార్య, శ్రీమాన్ వెలగలేటి అప్పలాచార్య, శ్రీమాన్ చి॥ వెలగలేటి నరసింహాచార్య, శ్రీమాన్ మాడభూషి శేషాచార్య, శ్రీమతి బద్దిరాజు రంగనాయకమ్మ శ్రీమాన్ అంబారిపేట పెరుమాళ్ళాచార్యులు, చి॥ పోరెత్తి శేషాచార్యులు, శ్రీమతి దాశరథి లక్ష్మమ్మ వీరందరికి నా కృతజ్ఞతలు.

ఈ గ్రంథమును అచ్చొత్తించి ఇచ్చిన నాగలక్ష్మి ఆర్ట్ ప్రింటర్స్‌వారికి, మరియు గాయిత్రి ఆర్ట్ ప్రిటర్స్‌వారికి పెపరును తక్కువ ధరలో అందించిన ఆం. ప్ర. ప్రభుత్వము వారికి కృతజ్ఞతలు, ఈ కృషిలో సహకరించిన పెద్దలందరికి వందనములు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మంగళా శాసనము

శ్రీమన్నారాయణ రామానుజ యతిభ్యోనమః
ఉభయ వేదాంత ఆచార్యపీఠము

త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ
రామానుజ జీయర్,
నడిగడ్డపాలెం.

క్యాంప్ : హైదరాబాదు
తేది : 30-12-1982 (ఎల్లే)

ప్రియ శ్రీమాన్ కిడాంబి నరసింహాచార్యునః
శ్రీమతే నారాయణాయనమః
అనేక మంగళాశాసనములు

మీరత్యన్తాదరముతో సేకరించిన తిరునామములను గూర్చి శ్రీ ఉ. వే. శ్రీమాన్ మరింగంటి శ్రీరంగాచార్యస్వామివారి ద్వారాను, తదుపరి మీరు ప్రేమతో నొసంగిన శ్రీకోశమును చూచియున్న, ఆనుభవించి అపరిమితమైన ఆనందము నందుచున్నాము.

పండిత-పామర విభాగము లేక ఒక సిద్ధాంతమును మధురముగా అనుభవింపజేసే సులభమైన సాధనము పాట. మన పూర్వులు శ్రీరామానుజాచార్యుల వారు మనకు కృపతోననుగ్రహించిన రహస్యార్థములను వారి శ్రీపాద సంబంధులగు శ్రీలోకాచార్య స్వామి, శ్రీ వరవర మునీంద్రులయొక్కయు దివ్యరహస్యార్థములను లోకమంతా వెదజల్లిన మనపెద్దలు. ఈ భగవద్గుణ గానరూపమైన "తిరునామములను" ముఖ్య సాధనముగా గైకొనుటయే సుమారు 200 సంవత్సరముల క్రిందటివరకు మన సాంప్రదాయము దేదీప్యమానముగా వెలుగొందుటకు హేతువైనది. కాని వానిని ఆయా ప్రాంతీయులు మాత్రము అనుభవించుచు, అదియైనను ఎవరో కొందరికే మాత్రమే అందజేయుటచే వాటిప్రచారమే లోపించినది. యిప్పటి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కిన్ని నిమ్నజాతులలో అనేకులు యితర సిద్ధాన్త సాంప్రదాయములను బాహ్యముగ స్వీకరించినట్లున్ననూ అంతరముగ మాత్రము శ్రీరామానుజ సిద్ధాంతమునను సరించు గానములే, వైష్ణవమత సంబంధమైన అలవాటులనే తామాదరిస్తూ, అది తమదేననే ప్రీతితో పాడుకుంటున్నారు. వారికి జాతి మత బేధము గురించి తెలియదుకాని, ప్రేమ, భక్తిభరితములైన పాటలు కనుక విడువలేక పాడుకొంటుంటారు. అయితే వాటిలోని సారాంశాన్ని వారికి తెలిపిన్ని, అట్లే ఆయాప్రాంతములందు కనబడకయున్నట్టి "తిరునామములను" పైకి ప్రకాశింపజేసి, అన్నివర్గముల వారికిన్ని నిత్యానుసంధానము గావించుటకు అవకాశము కల్పించుట తక్షణకర్తవ్యమనిన్ని తద్వారా తిరిగి పూర్వాచార్య శ్రీసూక్తి సుధారసము నందరున్నూ ఆదరించి తద్వైలక్షణ్యము నెఱింగి, తిరిగి మన సత్సాంప్రదాయము, పూర్వపు వైభవము నొందగలదని యాశించి, శ్రీమాన్ మీ ఆచార్యులవారి అనుగ్రహముచే మీరు సాగించిన కృషి మిగుల ప్రశంసనీయము.

ఈ తిరునామములకు ప్రత్యేకమైన శైలినేర్పరచి వీనిని రికార్డు చేయించుట ద్వారా, అంటే క్యాసెట్స్‌గా తయారుచేస్తే, ఈ పై లక్ష్యము ఇంకా త్వరగా సిద్ధిస్తుందని మా అభిప్రాయమును వ్యక్తముచేస్తూ, మీ కృషికి తగిన ఫలితము, అంటేభాగవతులందరికి ఆదరపాత్రమై యింటింటా ఆలపింపబడుట లభించి, మీచే యిట్టి సత్కైంకర్యములనేకములను శ్రియఃపతి చేయించుకొను గాక!

చిన్న శ్రీమన్నారాయణ
రామానుజ జీయరు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శ్రీమతే రామానుజాయనమః

నివేదనము

ఉపనిషత్సిద్ధాంత ప్రతిపాదితమయిన విశిష్టాద్వైత దర్శనమే శ్రీ రామానుజులచే ప్రవర్తింప చేయబడుటచే భగద్రామానుజ దర్శనమని శ్రీరంగనాధుల ఆజ్ఞచే ప్రసిద్ధి నందినది. దీనికి మూలము ఆళ్వార్ల దివ్య ప్రబంధము. ఆళ్వార్లు భగవద్రామానుజులకు మార్గదర్శకులు: వారి మార్గముననే భగవద్రామానుజులు "భక్తి ప్రపత్తిభ్యాం ప్రసన్నః ను ఏవోపాయ భూతః" అని భగవానుడే ఉపాయమని నిర్ధారణ చేసియున్నారు. ఇట్లు సిద్ధోపాయమగు భగవానుడే ఉపాయమని విశ్వసించిన వారలనే ప్రపన్నులందురు. వారే శ్రీవైష్ణవులు. శ్రీవైష్ణవులకు శ్రీమన్నారాయణుడే ఉపాయము-ఉపేయము. అంతకంటెను ఆచార్యులే ఉపాయము అని విశ్వసించి యుండుట చరమకాష్ఠ. భగవత్కైంకర్యమే ఫలము. అంతకంటె ఆచార్య కైంకర్యము - చరమకాష్ఠ యందున్న ఫలము. భాగవతాభిమానము, ఆచార్యాభిమానము కలిగియుండుయే జీవులకు ఉత్తరణ సాధనము. భగవద్భాగవతాచార్య కైంకర్యనిష్ఠ - భగవద్రామానుజ చరణములే తమకుగతి యని నమ్ముట, ఆళ్వారాచార్యులు శ్రీసూక్తులే తమకుధారకములని విశ్వసించుట, కైంకర్యమే పరమ పురుషార్థమని అధ్యవసాయము గల్గియుండుట చాల కష్టము. ఇట్టి పరమ వైదికమగు ఔపనిషద సారమును సర్వులకు అందించుటకు ద్రావిడమున శ్రీపిళ్ళ లోకాచార్యులవారు అనేకములగు గ్రంథములను రచించినారు. శ్రీవైష్ణవ సంప్రదాయ రహస్యమును సామాన్యులకందించుటయే వారి లక్ష్యము. తెలంగాణమున తెనుగున శ్రీవైష్ణవ సంప్రదాయ రహస్యమును ఆజ్ఞప్రాజ్ఞసామాన్యముగ హృదయంగమముగ వెల్వరించినవి తిరునామములు. ఆళ్వార్ల ఆచార్యుల ఉపదేశసారములను కీర్తించినవి ఈ తిరునామములు. భాగవత మంగళాశాసనములు శ్రీరానుజ వైభవ ప్రకాశకములు, ఆచార్య ప్రతిపత్తి స్ఫోరకములు ఈ తిరునామములు. తెలంగాణమున పెద్దలువీనిని భగవద్గోష్ఠిలో భాగవతగోష్ఠిలో

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అనుసంధించుట ఆచారము. ద్రావిడమునందుగాక ఆంధ్రమున గేయరూపమున నుండుటచే ఈ తిరునామములు సంప్రదాయ నిష్ఠను పెంపొందించుటలో చాల సాయపడినవి.

ఇంతకాలము పెద్దల అనుసంధానముననున్న వీటిని ముఖస్థములుగా నున్న వానిని గ్రంథస్థము ఒనర్చిన డా॥ విళాంచి నరసింహాచార్యులవారు ఆంధ్రభాషలో అపూర్వ విభాగమును ఆవిష్కరించిన ధన్యులు. కవితారూపమునగూడ ఈ తిరునామములు విశిష్టస్థానము నాక్రమించి యున్నవి ఇట్లు ఆంధ్రభాషకు పూర్వాలంకారములగు తిరునామములను గ్రంథరూపమున ప్రకటించిన ఆంధ్రులకు శ్రీవైష్ణవులకును మహోపకార మొనర్చిన శ్రీమాన్ నరసింహాచార్యులవారికి శ్రియఃపతి సర్వేశ్రేయములను ప్రసాదించుగాకయని మంగళాశాసనము చేయుచూ విరమించుచున్నాను.

ఇట్లు

శ్రీ అప్పలాచార్యులు

29-12-1982

CC-0. In Public Domain. Gurukul Kangri Collection; Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శ్రియై నమః

కరదీపిక

మరింగంటి శ్రీరంగాచార్య

— వాఙ్మయ మంతయు పాఠ్యము గేయము అని రెండు భాగములుగా విభక్తమై యున్నది. ప్రభు సమ్మితము, సుహృత్సమ్మితము, కాంతాసమ్మితము అని అలంకారికులు దానిని మూడు భాగములగానూ విభజించి యున్నారు. ప్రభు సమ్మితముగా పేర్కొన దగిన వాఙ్మయములో ముఖ్యమైనది వేద వాఙ్మయము. అపౌరుషేయముగా సంభావించబడు నీవాఙ్మయములో ఋగ్యజుర్వేదములు పాఠ్యములైతే సామవేదము గేయమై విరాజిల్లుచున్నది. సుహృత్సమ్మితమై యలరారు నితిహాస పురాణాత్మక వాఙ్మయములో నితిహాస శ్రేష్ఠమగు శ్రీ రామాయణమునకు "పాఠ్యేగేయే చ మధురమ్" అను ప్రశస్తి యున్నది దీనిని కుశలవ కుమారకులు వీణపై పాడి వినిపించినా రనియే ప్రసిద్ధి యున్నది. ఇక కాంతాసమ్మిత వాఙ్మయములలో దృశ్యకావ్యములకు సంబంధించిన కొన్ని శ్లోకములు, జయదేవుని అష్టపది ప్రభృతులుకూడ గేయ వాఙ్మయ రూపములుగా విలసిల్లు చున్నవి. సంస్కృత సంప్రదాయమును అనుసరించి ఏర్పడిన తెలుగు వాఙ్మయములోనూ గేయ వాఙ్మయము పుష్కలముగా ఆవిర్భవించినది. ఆది కవి యని అస్మదాదుల మందరమూ అనుకొను నన్నయభట్టారకుల కంటె పూర్వమే "పల్లె పదాల" రూపమున గేయవాఙ్మయ ముండెడిదని పరిశోధకులు నుడువుచున్నారు. ఇది జానపద వాఙ్మయముగా నెంతయో విస్తరించినది. ఆ తరువాత వాగ్గేయ కారులనేకు లావిర్భవించి తెలుగులో గేయ వాఙ్మయ భాండాగారమును సమృద్ధ మొనరించినారు. వీనిలో త్యాగరాజస్వామి రచించినవి కృతలు. మరియు క్షేత్రయ్యవెలార్చినవి పదములు. అన్నమయ్య అనుసంధించినవి కీర్తనలు. బ్రహ్మంగారు బోధించినవి తత్త్వములు. అనేకులాయా దేవతలకు నీరాజన సందర్భమున చదువుటకై రచించిన "పవమాన సుతుడు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

బట్టు పాదారవిందములకు" వంటివి మంగళారతులు.

ఇట్లు శాఖోపశాఖలతో విరాజిల్లు గేయవాఙ్మయ మహావృక్షము యొక్క ఒకానొక శాఖను కల్పించి పెంచి పోషించి అధిష్ఠించియున్న కవికోకిలల మధు రాతిమధుర కుహూరావాలే "తిరునామాలు" జానపద వాఙ్మయము శృంగార హాస్య కరుణాది రసానుగుణములగు వివిధ భావములతో విలసిల్లుచున్నది. కానీ ఈ తిరునామ వాఙ్మయము కృతులవలె లేదా కీర్తనలవలె ఆధ్యాత్మిక భావ సంపత్తికి మాత్రమే ఆలవాలమై యలరారుచున్నది. తిరునామ రచయితలుగా ప్రఖ్యాతులగువారు రచించినవి తిరునామముల బోలినవియు కొన్నిపాటలు ఉప లబ్ధములగుచున్నవి. కాని వానిని తిరునామములుగా తద్‌జ్ఞులు వ్యవహరించుట లేదు. ఎన్నియో తిరునామముల రచించినవారుగా మరింగంటి రామసింహదేశికుల వారికి మంచి పేరున్నది. వీరెక్కడో విద్వాంసులకు సరియైన సన్మానము లభించనపుడు ఒకానొక ధనవంతునిపై ఆగ్రహించి యొకగీతమును రచించినా రుట. దానిని చిత్తగించండి —

లుబ్ధ ధన పాషాణ దుర్బుద్ధీ
ధనముండి నీ ప్రారబ్ధమేమిర పాపమభి వృద్ధీ
లబ్ధ శాస్త్రజ్ఞాన కవితా లక్షణజ్ఞుల యాచకుల గని
స్తబ్ధ రోమ శ్వాన మర్కట సముడవై బెదిరించెదవు ఛీ ॥లుబ్ధ॥

....

రామసింహ విశుద్ధ బోధలకు
నీ మనసు గరుగదు మిడికెదవురా యముని బాధలకూ
ఏమిలేకనె ఏమిగాకనె ఏమి లేకనె పోవు నీగతి
లేమి గలిగిన పిదప నిన్నెవరేమి యడుగరు ఛీ నరాధమ ॥లుబ్ధ॥

ఆధ్యాత్మిక భావ సంపత్తి అంతగా లేనందుననే దీనిని తిరునామముగా వ్యవహరించుట తద్‌జ్ఞుల కభిమతము గాకున్నది. దీని వలన కేవలాధ్యాత్మిక భావ బోధకములుగానో తాదృశ భావానుభూతి పరములు గానో ఉపలబ్ధములగు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రచనలకే తిరునామములను వ్యవహారమిష్టమని తేలుచున్నది. తిరునామములలోని ఏపదమును పలకరించిననూ శ్రీవైష్ణవ సంప్రదాయమును చెప్పుచుండును. శ్రీ వైష్ణవ సంప్రదాయముకంటె భిన్నమగు సంప్రదాయమును ప్రతిపాదించు పాటల లో నెంత ఆధ్యాత్మిక భావసంపత్తి యున్నను అవి "తిరునామ" వ్యవహారమును సంపాదించుకొనలేదు. అందువలన తిరునామములనగా శ్రీవైష్ణవ సంప్రదాయా నుగుణాధ్యాత్మిక భావానుభూతి ప్రబోధాత్మక రాగతాళనిబద్ధ గేయ వాఙ్మయ ప్రక్రియా విశేషములని నిర్వచించ వచ్చును ఈ నిర్వచన మన్నమాచార్యాది కీర్తనల యందును కన్పించెనేని అవియు తిరునామములలో నంతర్భవించ వచ్చును. తత్తత్ కర్తృకములుగా నుపలబ్ధము లగుటచేత తత్తత్ కీర్తనలుగా వానికి పృథక్ వ్యవహారము. అవి తిరునామము లగుటలో నేమాత్రము బాధకము కాదు.

తమిళ భాషకుచెందిన శ్రీవైష్ణవ సంప్రదాయ సంబంధియగు వాగ్గేయము లకు దివ్యప్రబంధములని వ్యవహార మున్నది. పన్రెండుగు రాళ్వార్లు రచిం చిన ఈ వాగ్గేయములు — పాశురములు — నాలుగువేలపైగా ఉపలబ్ధములగు చున్నవి. వీనిలోని ప్రతీపాశురమూ శ్రీవైష్ణవ సిద్ధాంతమునకు సంబంధించిన ఏదోఒక విశేషార్థమును వివరించునదిగానే సాక్షాత్కరించును. ఈ పాశురము లన్నియు రాగ తాళ యుక్తముగా గానము చేయుటకనువుగా రచింపబడినవియే. ఇప్పటికినీ శ్రీరంగక్షేత్రమున " అరైయర్ " అనువారు వీనిని రాగ తాళ బద్ధ ముగా చక్కగా గానముచేయుట దర్శించ వచ్చును, ఇట్లు తమిళభాషకు చెందిన ఈ పాశురములుకూడా మన తిరునామముల కోవకు చెందినవియే యనవచ్చును. ఇట్లు తమిళములోని పాశురములు తెలుగులోని తిరునామములుకూడ ఒకేరకమగు వాఙ్మయశాఖకు చెందినవిగా భావించవచ్చును. శ్రీవైష్ణవసంప్రదాయ సంబంధ వివిధవిషయ వివేచనాత్మకములగుటచే పాశురములూ దివ్యప్రబంధములే. తిరునామ ములూ దివ్యప్రబంధములే. ఈ రెంటికినీ భాషలో మాత్రమే భేదము కానచ్చును. అందుకే పాశురములూ తద్వ్యాఖ్యానములూ ద్రావిడ వేదాంతముగా భావించ బడితే తిరునామములు ఆంధ్రవేదాంతముగా సంభావించ బడుచున్నవి, ఐతే ద్రావిడ దివ్యప్రబంధములు చాలాకాలము క్రితమే ఆవిర్భవించినవి. అందుకే

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అవి ఒక క్రమబద్ధమైన గ్రంథరూపమును సంతరించుకొనినవి. తెలుగు దివ్య ప్రబంధములగు నీతిరునామముల కింకనూ సమగ్రమైన చక్కని గ్రంథరూప మేర్పడలేదు. వేదములవలె నీతిరునామములు కూడా ఇంతవరకు ఒకనోటినుండి మరొక్క నోటికి ప్రాకుచున్నవియే అందుకే అక్షరజ్ఞానము లేనివారలుకూడా ఈ తిరునామముల ననుసంధించు వారలెందరో కలరు. ఇట్లక్షరబద్ధములు కాక నోటినుండి నోటికి ప్రాకుటచే ఎన్నియో తిరునామములు అస్తిత్వమును గోల్పో యినవి. మరెన్నియో తిరునామములలోని పదములు గుర్తుబట్టరానంతగా నలిగి పోయినవి.

దేహ వివిక్తాత్మ దర్శనముచేయు ఋషులకును దేహాత్మాభిమానులకును పర్వత పరమాణువులకు ఉన్నంతటి భేదమును పెద్దలు చెప్పుచుందురు. ఇట్లే ఆత్మద్రష్టలగు ఋషులకంటె పరమాత్మ కైంకర్యాభిరుచిగల ఆళ్వార్లు గొప్పవారు ఈ ఆళ్వార్లలోనూ కైంకర్యము గోరువారికంటె పరమాత్మకెట్టి అనర్థము జరుగ కుండునట్లుగా మితిమీరిన ప్రేమతో మంగళాశాసనము చేసిన విష్ణుచిత్తులు చాలా గొప్పవారు. అందుకే వారికి "పెరియాళ్వారు" అనగ పెద్ద ఆళ్వారు అనివ్యవ హార మేర్పడినది. ఐతే ఈ పదుగురాళ్వార్లుకూడా భగవంతునే ఎక్కువగా ప్రేమించి భగవనిష్ఠను ప్రధానముగా బోధించినవారే. అందుకే ఈ ఆళ్వార్ల కంటె అందులోనూ పెరియాళ్వార్లకంటెగూడా భాగవత సమృద్ధిని గోరిన ఆండా ళమ్మవారికి ఆచార్యనిష్ఠనే అధికముగా అనుభవించిన మధురకవికి గొప్పదన మును సంప్రదాయకులు ఉపదేశించుచున్నారు. ఇట్లు వీరిద్దరికి ఆళ్వార్ల కూట ములో ప్రవేశములభించి ఆళ్వార్ల సంఖ్య పంద్రెడుకు పెరగడానికి అవకాశమిచ్చి నది. ఆళ్వార్లు ఎక్కడికక్కడ చివరిపాశురాలలో తమ తిరునామమును కూర్చినట్లే తిరునామముల రచయితలు కూడా కొందరు తమ పేరును తిరునామము యొక్క చివరిపాదములోని బంధించి యున్నారు. ఐతే కొందరు రచయితలు తమ పేరుకు బదులుతమ ఆచార్యుల పేరును నిబంధించినారు. కొందరు అజ్ఞాతులుగా నుండిపోయినారు. ఏమైననూ ఈ తిరునామముల రచయితులుకూడా భగవనిష్ఠ కంటె భాగవతనిష్ఠకు అధిక ప్రాధాన్యమునిచ్చి యున్నారు. అందుకే శ్రీ ఆండా ళమ్మకు మధురకవులకువలె వీరికిని ఆళ్వార్ల ప్రక్కన పీఠవేయుటకు ఎవరికిని ఎట్టి ఆక్షేపణ ఉండా దుండ దని సమభావింతేము,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అన్నియు నొకేశాఖకు చెందినవయ్యును ఈ తిరునామములు పరస్పర విలక్షణమైన మాధుర్యమును మనకందించుచున్నవి. భగవత్సేవాభిరుచిని ప్రకాశింప చేయునవి కొన్ని ఐతే పురుషకార భూతురాలగు అమ్మవారి వైభవము ననుసంధించునవి కొన్ని. భాగవతనిష్ఠను ప్రబోధించునవి కొన్ని ఐతే ఆచార్యనిష్ఠ ననుభవింప జేయునవి మరికొన్ని. తమ నిర్భరత్వాన్ని ప్రకటించునవి కొన్ని ఐతే తమనైచ్యానుసంధానమును నిరూపించునవి మరికొన్ని. విశ్లేషా సహిష్ణుత్వాన్ని వివరించునవి కొన్ని ఐతే సంశ్లేష సౌఖ్యాన్ని సముద్బోధించునవి మరి కొన్ని. ఇంతేకాదు శ్రీవచన భూషణాదిగ్రంధముల కాలక్షేపసమాప్తి సందర్భమున ఆయాగ్రంధార్థవైభవమును ప్రస్తుతించుచు రచింపబడినవి కొన్ని ఐతే తత్తన్మంత్రార్థానుభూతిని చాటునవి మరికొన్ని. ఇట్లొకే శాఖకు చెందినవయ్యును. ఈ తిరునామములు తత్తదభిరుచుల కనుగుణముగా మాధురీవైవిధ్యాన్ని మనకందించు చున్నవి

"ఇక్షుక్షీర గుడాదీనాం మాధుర్యస్యాంతరం మహత్
తథాపి న తదాఖ్యాతుం సరస్వత్యాపి శక్యతే"

చెరకు, పాలు, బెల్లము, మొదలగువాని మాధుర్యములో పరస్పర వైలక్షణ్యము ఎంతయో నుండును. కాని ఆ వైలక్షణ్యమును సరస్వతీ దేవియు చెప్పజాలదు. అంటారు రసజ్ఞులు. అట్లే ఈ తిరునామముల మాధురీ వైలక్షణ్యమును వివేచించి ఉత్కర్షా పకర్షముల నుగ్గడించడము ఎవ్వరికినీ సాధ్యము కాదు. "లోకో భిన్న రుచిః" అంటారు కదా!

నమ్మాళ్వార్లు "ఒడివిల్ కాలమెల్లాం ఉడనాయ్మన్ని వదువిలా అడిమై శెయ్యవేండుం" అని ఒకానొక సుప్రసిద్ధ పాశురములో మొత్తము కాలమంతయు ఎట్టి విచ్ఛేదమూ లేక నీకే కైంకర్యము సేయుచుండవలెననీ శ్రీ వేంకటేశ్వర స్వామిని ప్రార్థించుతారు మరి ఈ క్రింది తిరునామములో నొక మహానుభావులు నీకెట్టి కైంకర్యము చేతునయ్యా వేంకటేశ్వర ప్రభూ" అంటూ తన ఆవేదన నభివ్యక్తమొనరించుచున్నారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శ్రీ వేంకటేశ మోక్షము జెందే కొరకు
సేవ లేమీ జేతు నేను. (పే 3)

ఈ తిరునామములో తాను జేయడానికి ఒక్క కైంకర్యము గూడ మిగలలేదంటారు. బ్రహ్మ మొదలు భగవద్రామానుజుల వరకు ఒక్కొక్క రొక్కొక్క సేవను పంచుకున్నారంటారు. అందుకని "కడతేర్చుమీ భారమేను" అని స్వామి యందే భరన్యాస మొనరించి ఊరుకుంటారు- పరమాత్మ మమ్మిక విడనాడితె వేరె ప్రాపు మాకెక్కడ లేదు అని విన వించుకుంటారు. ఇట్లే ఆచార్యనిష్ఠా పరాకాష్ఠ నందుకొనిన నాక మహనీయులు ఇక నీతో పని లేదయ్యా భగవంతుడా అంటూ పాడిన ఈ తిరునామములోని మాధుర్యము నాస్వాదించుడు—

నన్ను నీవేలెద నన్నమాట యిప్పుడెన్న గూడున శ్రీహరీ (పేజి 5)

దీనిలో తనను గురుదేలుకున్నాడనీ "క్షితిలోన వక సతికి పతులిరువురు గలరా" యని స్వామిని ప్రశ్నించి తన ఆచార్యనిష్ఠను రచయిత చక్కగా వివరించినారు. ఇట్లే "కలగంటినమ్మా ఆండాళూ నే కలగంటినమ్మా" (పే 24) అను తిరునామము రచయితయొక్క స్వప్నములో గోదాదేవి సాక్షాత్కరించిన విధానమును వివరించుచు ఆండాళమ్మవారికి స్వామి సాక్షాత్కారమును వివరించు "వారణ మాయిరం" ను స్మరింపజేయుచున్నది.

"రంగపురీ కనుగొంటినీ అంగజ జనకుడుండే ॥రంగ॥" (పే 324) అను తిరునామము శ్రీరంగ క్షేత్రమను దర్శింప చేయగా "అన్ని శాస్త్రముల వంటిది గాదమ్మా శ్రీవచనా భూషణమన్ని శాస్త్రములవంటిది గాదమ్మా" (320) అను తిరునామము శ్రీవచన భూషణ ప్రబంధము యొక్క గొప్పదనమును ప్రకాశింప చేయుచున్నది నైచ్యాను సంధానమును కడు రమణీయముగా జేయు నీతిరు నామము గూడ నిట నుట్టంగించదగినదిగా నున్నది.

గతి మీరె శ్రీభాగవత మాన్యులారా
మతిలేని నావంటి పతితులను బ్రోవన్ ॥గతి॥ (పే. 275)

ఇట్లే "మానవ రాక్షసులమ్మా అనుమానము లేదే ఓ కొమ్మా" (278) అనునది

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

భాగవత నిష్ఠానుభూతి లేక భాగవతుల పరిహసించెడి వారిని మానవ రాక్షసులలో చేర్చి అట్లు మనము కాకూడదని ప్రబోధించుచున్నది. ఈ భాగవత నిష్ఠా వైభవమును ప్రస్తుతించు తిరునామములు కోకొల్లలుగా మనకు వీనిలో కానరగును. ప్రాచీన కాలములో చిన్న ప్రభువులు, జమీందార్లు ధనవంతులగు వెలమ దొరలు రెడ్డికొరలు, ఏదోనొక నెపముతో తదీయారాధనలు జరుపుచుండెడివారు ఆ పందర్భాలలో అనేక భాగవతోత్తములు ఏకత్ర సమావేశమగు భవ్య దృశ్యము కనుల పండువుగా నుండెడిది. అపుడు విశేషించి భాగవత నిష్ఠా ప్రబోధకములగు నెన్నియో తిరునామములను ఎందరో మహానుభావులు గానము చేయుచుండెడివారు. ఇప్పటికినీ అచ్చటచ్చట అప్పుడపుడు తాదృశ సంప్రదాయావశేష సుందర సన్నివేశముల సాక్షాత్కరించుకొనవచ్చును.

ఎంత దయాళులు భాగవతోత్తము లేమని వినుతింతు

సంతత రాగద్వేష విరహిత స్వాంతుల సేవింతూ ॥ఎంత॥ (280)

మొదలగునవి కేవల భాగవత వైభవమును బోధించడమేగాక చక్కని యతిప్రాస మండితములై శ్రోతల హృదయములనెంతయో రంజిల్ల చేయుచున్నవి. ఇప్పటికినీ ఆయా సందర్భాలలో ఎక్కువగా వినిపించు నీతిరునామము చాలా ప్రఖ్యాతమైనది--

"భాగవతార్చనకన్నను మిక్కిలి భాగ్యము లేదమ్మా" (277)

ఈ తిరునామములు శ్రావ్యముగా గానము చేయు సందర్భమున వినిన వారి హృదయములలో నిజముగా భాగవత భక్తి వెల్లివిరియుచుండును. యతిప్రాస సౌందర్య సంభరితమై శ్రీ వైష్ణవుల కందరకునూ ఉండదగిన నిర్భరత్వమును ప్రగాఢ విశ్వాసమును ప్రకటించు నీతిరునామములోని మకరందమును గూడ నాస్వాదించుడు—

కలశాంభోనిధి కన్యకామణియెఒకన్నతల్లి మాకూ

జలజభవదుల కన్నదైవమే జనకుండగు మాకూ ॥కల॥ (308)

ఇట్లే భాగవతగోష్ఠీ సందర్శన భాగ్యమునకై శ్రీభాగవతులతో చేరికకై తహతహను

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రకటించు నీదిగుప కనబరచిన తిరునామము నేటికినీ బహు భాగవతుల కంఠ సీమల నలంకరించి ఆయా సంధర్భాలలో అనుసంధించబడుచు శ్రోతల హృదయ క్షేత్రాలను అమృతధారా సంపాతముతో నాప్యాయిత మొనరించుచున్నది- చిత్త గించండి —

చక్కని ద్వయనిష్ఠా సంబంధ పరులతో సరసమాడుటెన్నడో

ఎక్కువైన మిథున కైంకర్య పరులతో ఏకమయ్యేదెన్నడో ॥చక్కని॥

ఇది వ్రాయడానికి ఇలా వ్రాయవలసి వచ్చినదే కాని సంగీతాను గుణముగా నేడు గానము చేయు పద్ధతిని తెలుపునట్లుగా వ్రాయాలంటే ఇలా ఉంటుంది-

చక్కానీ ద్వయా నిష్ఠా సంబంధాపరూలాతో
సరసామాడూ టెన్నడో

ఇట్లే ఆచార్యులకం టెమరొక్కరెవరునూ రక్షకులు కాదను విషయమును ఈ తిరు నామమెంత హృదయంగమంగా బోధించుచున్నదో చిత్తగించండి—

ఎవరూ రక్షకులూ తెలుపవే ఓ మాయమనసా
నీకెవరూ రక్షకులూ తెలుపవే. (62)

వ్యాజనిందతో స్వామిని అనుభవించు నీ తిరునామములోని మాధుర్యమూ మరువ రానిది —

ఎట్లుగా వలచితి వీ దాసరయ్యను ఏమమ్మ కమలాలయా (27)

ఇట్లు దాహరించడ మారంభించిన మొత్తము తిరునామముల నుదహరించవలసి యుండును. ముందు పుటలు త్రిప్పండి. ప్రతీపుటలోనూ ఒక్కొక్క తిరునామ మొక్కొక్క గోస్తనీఫల గుచ్ఛముగా మాధుర్యమును ఆస్వాదింప జేయడానికి సిద్ధమై యున్నది.

ఇట్టి తిరునామములలో కొన్ని కొందరు మహానుభావుల కృషితో ఎప్పుడో ముద్రితములయ్యునూ అందరికి అందుబాటులోనికి రావలసినంత ప్రచారముతో రాలేకపోయినవి. ఇదివరకు ముద్రితములగువానిని ఎన్నిటినో మనమిందులో చూడ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గలము. వీనిని సేకరించడానికి ఎంత కృషి చేయవలసియుండునో విజ్ఞులగువారికి వేరుగా విన్నవించ నవసరము లేదు. ఆనోట ఆనోట వినిపించువానిని ఇన్నిటిని ఈ ఒక్క గ్రంథములో చూచు భాగ్యమును పాఠకులకు కల్పించిన ఈ సంకలన కర్త ఎంతయో అభినందనీయుడు. ఈ తిరునామములపై తాను వ్రాసిన పరిశోధన వ్యాసమును కూడ మరియొక గ్రంథముగా ఈ సంకలన కర్త డా॥ కె. నరసింహాచార్యులు త్వరలో పాఠక లోకానికి అందించనున్నాడు.

ఇంకనూ ఈ తిరునామముల విషయములో కృషి చేసి, భగవద్భాగవతాచార్య వైభవ ప్రభృతి విషయవైవిధ్యముగల వీనిని తత్తద్వర్గములుగా విశ్లేషించి ఒక్కొక్క దానికిని సంప్రదాయ రహస్యార్థ ప్రకాశకమగు సరసమగు బృహద్వ్యాఖ్యను రచించి, పాఠములను సవరించి, ఆళ్వారు శ్రీసూక్తులతో అలరించి పెంచి అనేక గ్రంథములుగా అచ్చొత్తించి, ఈ ఆంధ్ర వేదాంత వాఙ్మయశాఖ ననేక ఫలపుష్ప పల్లవభార పరిపూరిత మొనరించి, ఆధ్యాత్మిక భావనా మకరందాస్వాద లోలుపాంధ్ర శుకశారికా భృంగపికకోటి సంగీతభంగీ సమాకులమొనరించ వలసి యున్నది. ఇంతటి కృషి సులభము కాకపోవచ్చును కాని అసాధ్యముకాదు దీనికై ఒక బృహత్ ప్రణాళికా కార్యక్రమమెంతయో ఆవశ్యకము. ఓర్పు, కుతూహలము, ఉత్సాహముతోపాటు ఉభయ వేదాంత పాండిత్య పాటవము గూడ అత్యంతావశ్యకము. ఈ సామగ్రియంతయు ఈ సంకలన కర్తకున్నది. ఏదేని కించిత్తు కొరవడినను దానిని సంపాదించుకొనగల చేవ, యోగ్యత యున్నది ఈ తిరునామముల సేకరణ పరిశోధనలతో నితనికి భగవద్భాగవతాచార్యానుగ్రహ పాత్రతయు నేర్పడినది. కనుక ఆ శ్రియఃపతియే మన ఈ డా॥ కె. నరసింహాచార్యులకు సకల సామగ్రిని సమకూర్చి ఈ తిరునామముల విషయముగా పైన పేర్కొనిన కృషి చేయడానికి సర్వవిధముల సహకరించగలడని సహకరించ వలయునని ఆశించుచున్నాను.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆముఖం

భాగవతుల గోష్ఠులలో పాడబడుతూ, వందల సంవత్సరాలుగా సాగివస్తూ వున్న ఈ "తిరునామముల" సంపుటి ఇంతగా సమకూర్చబడి ప్రచురింపబడటం తెలుగు సాహిత్యంలో తొలిప్రయత్నమనే చెప్పవలె. ఈ సాఫల్యాన్ని పొందిన డా॥ కె. నరసింహాచార్యులు మిక్కిలి అభినందనీయుడు.

ఈ సందర్భం నన్ను నా చిన్ననాటి స్మృతులలోకి తీసుకుపోతున్నది. ఆ రోజుల్లో వరంగల్లు ప్రాంతాలలో ఉభయ వేదాంత ప్రవర్తకులైన శ్రీవైష్ణవ విద్వాంసులు, ఆచార్యులు అనేకమంది ఉండేవారు. శ్రీభాష్య భగవద్విషయముల అష్టాదశ రహస్యముల కాలక్షేపములు ఎక్కడో ఒకచోట జరిగేవి. ఈ కాలక్షేపముల చివర, ఇండ్లలో ఇతర సందర్భాలలోనూ భాగవతగోష్ఠి జరుగుతూవుండేది. ఆ గోష్ఠులలో కొందరు శ్రీవైష్ణవ సంప్రదాయమును వెల్లడించే మధురగీతాలను గానం చేసేవారు. ఈ గీతాలకు తిరునామములని వ్యవహారం. ఈ గీతాలు భగవంతుని, ఆళ్వారుల, పూర్వాచార్యుల వైభవాలను చెప్పడమే కాకుండా అర్థపంచక తత్త్వత్రయ, రహస్య త్రయాదుల విశేషాలను వెల్లడించేవి. ఈ గీతాలలో తాత్త్వికాంశాలను కవితాత్మకంగా మధురరీతిలో స్ఫురింపజేయడం ప్రధానాంశం. వినగా వినగా కొన్ని హృదయస్థం కావడం జరిగింది.

అయితే ఈ గీతాలకు మౌలిక ప్రచారమేకాని లిఖిత రూపంగానీ, ప్రచురణ గానీ నాడు ఉద్దేశించినట్లు లేదు. క్రమంగా ఆ జీవన స్వరూపం మారిపోయింది. భాగవత గోష్ఠులు చాలా అరుదైనవి. ఆ విధంగా తిరునామములను గానంచేసి ప్రచారం చేసేవాళ్లూ తరిగిపోయారు.

ఇలా చెదురుమదురుగా ఉన్న ఈ సాహిత్యం అటు కావ్య భాషావేత్తలకు ఇటు జానపద భాషావేత్తలకు అంతగా పరిచితం కాకుండానే ఉండిపోయింది. కేవలం సంప్రదాయపరుల మధ్య బ్రతికిన ఈ సాహిత్యం బయటకు తీసుకురావా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

లనే ఉద్దేశ్యం నాకు చిన్నప్పటినుంచీ ఉండేది. మాఇంట్లో కొన్ని ప్రాచీన లిఖిత ప్రతులు పరంపరగా గానం చేయబడే ఈ తిరునామాల సంకలనంగా ఉండేవి. ఈ కార్యం చేయడానికి ఎవరో ముందుకురావాలి కృషి చేయాలి అనుకుంటూవుండగా తన పరిశోధన కార్యక్రమం గూర్చి చర్చించడానికి ప్రస్తుత గ్రంథ సంపాదకుడు నాదిగ్గరకు రావడం జరిగింది. "ఈ అపూర్వమైన అంశం గూర్చి పరిశోధన చేయడం మీకు ఇష్టమేనా" అనగా ఆయన వెంటనే శ్రమసాధ్యమైన ఈకార్యాన్ని చేయడానికి సుముఖతను వెల్లడించాడు. సంస్కృతాంధ్ర సాహిత్య జ్ఞానమే కాక ఉభయ వేదాంతాలతోటి పరిచితీ, సమన్వయ జ్ఞానమూ కావలసిన అంశం అది. ద్రావిడభాషా పరిచయమూ అంతో యింతో అవసరమే. అయితే ఈకృషిని చేపట్టిన నరసింహాచార్యులు మధుకరంలాగా తిరునామాలను సేకరించడంలోనూ, వాని వెనుకనున్న సంప్రదాయబలాన్ని తెలుసుకోవడంలోనూ అపరిచితాలైన గ్రామాలు తిరిగాడు, మారుమూలల్లో వున్న తిరునామాల గాయకులను కలిశాడు. అంతగా ప్రచారంలో లేని పండితులను ఆశ్రయించాడు. తత్ఫలితంగానే సేకరించిన "తిరునామాల" సంపుటి మాత్రమేకాక, ఈశాఖను గూర్చి ప్రప్రథమంగా పరిశోధనా వ్యాసాన్ని సమర్పించి కాకతీయ విశ్వవిద్యాలయంలో డాక్టరేట్ పట్టాన్ని సంపాదించాడు.

భక్తిసంప్రదాయాలలో కీర్తనం ఒకటి. ఈ కీర్తనం బహిర్ముఖమైన వాగింద్రియాన్ని దాని సహాయంతో మనస్సునూ భగవదభిముఖం చేయడం లక్ష్యంగా కలది. ఈ కీర్తనమే విస్తృతంగా చెప్పినప్పుడు నామసంకీర్తనమయింది. ధ్యానమునకు మూర్తి, స్మరణమునకు అనుభూతి యెట్లా ఆధారములో, అట్లే కీర్తనానికి భగవన్నామము ఆధారమయింది. "నామము" భగవంతుని అనంత కల్యాణ గుణాలను విస్తరించి వ్యాఖ్యానించుతుంది. అందువల్లనే మహాభారతం నాటికి సహస్రనామ సంకీర్తనగా అది రూపొంది విష్ణుసహస్ర నామములు దానిలో చెప్పబడినవి. ఈ నామస్మరణము ఒకవ్యక్తి ఏకాంతముగా చేసినప్పుడు జపమవుతుంది. ఈ జపమే యజ్ఞము. ఈ నామస్మరణము భగవంతుని జ్ఞాన, ఫల, లీలా, ప్రభావ, మాహాత్మ్య, అనుగ్రహ, నిగ్రహములకు సర్వమునకు ఆశ్రయముగా నిరూపిస్తున్నది. నామ రూపాత్మకమైన జగత్తులో నామమును కీర్తనచేత,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రూపమును ధ్యానముచేత భగవన్మయముగా భావించి ఈ సర్వజగత్తును ఈశ్వర మయముగా తెలిసికొనుట తత్త్వము. అందువలననే సహస్ర నామముల ఆరంభము "విశ్వము" అని.

ఈ నామస్మరణము ఒకడు కాక అనేకులు బహిర్ముఖముగా తాదాత్మ్యము ను సాధించుటకు గొంతెత్తి పలికినపుడు నామసంకీర్తనమైనది. "నామస్మరణా ధన్యోపాయం నహి పశ్యామో భవతరణే" అన్న స్తోత్రము ఈ విషయమునే వ్యాఖ్యానించుచున్నది. ఈ నామ సంకీర్తనమే క్రమముగా కీర్తనలు, పదములు, గేయములు ఇత్యాది రూపములను పొందినవి.

ఈ నామ ప్రాధాన్యమును గుర్తించిన తప్పు ఏమిన శతకాలు నామ సంబో ధనతో పూర్తికావడమెందుకో అర్థంకాదు. సింహగిరి వచనములు, కృష్ణమాచార్య వచనములు కూడా ఇట్లాగే సంబోధనతోడనే ముడిపడి వుండటం గమనించ వచ్చును.

ప్రస్తుత గ్రంథం కూడా భగవద్గుణానుసంధానం చేస్తూ ఆర్తిని వెల్లడిస్తూ అనేక విధాల ఆయనను సంస్మరించడమే వస్తువుగాగల రచన. నామసంకీర్తనాదు లలో కొన్ని రచనలకు కీర్తనలనే వ్యవహారం ఏర్పడ్డట్లే, మరికొన్ని రచనలకు నామమనే వ్యవహారం కూడా నిలిచివుండే అవకాశం ఉంది. అందువల్లనే ఈ రచనకు నామములనే వ్యవహారం దాక్షిణాత్య వైష్ణవ సంప్రదాయానికి ప్రాణ భూతమైన శ్రీ సూచకమైన తిరు శబ్దాన్ని కూర్చుకుని "తిరునామము" అయింది అనుకోవడం సమంజసమే.

తిరునామములనే శబ్దం ఈవిధంగా రెండు అంశాలను నిర్ధరిస్తున్నది. ఒకటి భగవద్గుణానుసంధానంచేసే గేయరచన కావడం. రెండు భావపరంగా రామాను జీయ శ్రీవైష్ణవ సంప్రదాయం దీని వస్తువు కావడం.

తిరునామములలో వస్తువు కేవలం భక్తితాత్పర్యమే కాక తాత్త్వికమైన గాఢత కలిగివుండటం గమనింపదగి వున్నది. ఇది బోధించే తత్వం ఆట్శ్రుతి స్మృతీతిహాసాదులలో బోధించిన విష్ణునాయకమైనది. ఇటు శఠగోప, విష్ణుచిత్త

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పెదకాలాదులైన దివ్యసూరులతో పాటు నాథమునులు, యామునుల, భగవద్రా మానుజులు, వరవరముని మొదలైన ఆచార్యులుపదేశించిన అంశములు, వారు ఆచరించిన రీతి అంతర్భాగముగా గలది. ఈ సంప్రదాయానికి భగవద్రామాను జుల శ్రీభాష్యమెంతో శఠగోపుల "శ్రీముఖసూక్తి"కి (తిరువాయ్‌మొళి) వ్యాఖ్యా నమైన భగవద్విషయము కూడ అంతే.

చిదచిదీశ్వర రూపమైన తత్త్వజ్ఞానము, సదాచార్య సమాశ్రయణము, రహస్య త్రయవివేకము, భగవద్భాగవతాచార్య కైంకర్యము, ఆచార్యుని మార్గ మున ఈశ్వర శరణాగతి మొదలైనవి దీనిలోని ప్రధానాంశాలు. ఈ విషయాలను ఒక్కొక్క దానిని విశదముగా వివేచించి విస్తరించి వ్యాఖ్యానించి చెప్పినవి, పిళ్ళలోకాచార్యులవారి అష్టాదశ రహస్య గ్రంథాలు ఈ రహస్య గ్రంథాలు కాల క్షేపం చేసే విద్వాంసులవలన వీనిలోని తాత్త్వికాంశములు జిజ్ఞాసువులకు తెలియ వచ్చేవి.

అయినా ఈ గ్రంథాలన్నీ ద్రావిడ భాషలో ఉండటం వలన ఈ జ్ఞానాన్ని తెలుగులో సరళంగా తెలియజేయడం కూడా ఈ "తిరునామాల" ప్రయోజన మయింది. ఈ తిరునామాల రచయితలు అందరూ స్వయముగా శాస్త్ర పాండిత్యం కలవారు కారు సంస్కృత సాహిత్య పరిచయము కూడా వారికంతంతమాత్రమే వారి విద్యాస్థానము "కాలక్షేపము". ఈ శ్రుత పాండిత్యంవల్ల ఈ రచనలో భాషా విషయమున నిర్దుష్టత కనిపించదు గ్రహింపునకు, అనుభవమునకు వచ్చిన విషయం కావడంవల్ల భావస్థానం నిర్దుష్టంగా ఉంటుంది. వీరశైవ సాహిత్యంవలె జానపద గేయాలలోవలె భాషాప్రయోగం నిరంకుశంగా కనిపిస్తుంది.

ఇక్కడ సంపాదించిన తిరునామాలలో ఎక్కువ భాగం తెలంగాణా ప్రాంతంలో వ్యాప్తిలో ఉన్నవే. మిగిలిన తెలుగుదేశంలో తిరునామాలకు ఇంత ప్రాముఖ్యం ఉన్నట్లుగా కానరావడం లేదు. చాలాకాలం నిజాంపాలనలో ఉండి సాంస్కృతికంగా మిగిలిన దేశంతో సంబంధాలు తెగిపోయిన సందర్భంలో ఈ సంప్రదాయాన్ని భద్రంగా ఈ తిరునామాల రచయితలు కాపాడారు.

ఈ సంపుటి వస్తుపరముగా 20 విభాగములుగా చేయబడింది. దాదాపు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అన్ని విభాగములలోను కర్మజ్ఞానములకంటె భక్తిప్రపత్తులకే అధికమైన ప్రాధాన్యము కన్పిస్తుంది. భక్తిప్రపత్తులలో కూడా ప్రపత్తికే అగ్రతాంబూలము. ప్రపత్తిలో జీవుడు తన సర్వస్వమును సమర్పించుటయేకాక తన స్వత్వమును కూడా స్వామికి సమర్పిస్తాడు. ఈ ప్రపత్తి ఉపనిషత్తులలో ప్రతిపాదింపబడింది. ఒక దశలో ఈ సంప్రదాయము భగవంతునికి శరణాగతి చేయుటకన్న ఆచార్యునకు శరణాగతి చేయుట సులభోపాయమని భావించింది. ఈ పద్ధతి నాశ్రయించి కర్మజ్ఞాన భక్తిప్రపత్తుల తరువాత ఆచార్యాభిమానమనే పంచమోపాయము కూడా చెప్పబడింది. ఈ తిరునామములలో ఎక్కువ భాగం సకలాచార్య స్వరూపులైన శ్రీ రామానుజులకు శరణాగతి పొందుట పరమోపాయముగా నిరూపిస్తున్నవి. ఈ పద్ధతికే చరమపర్వనిష్ఠ అని పేరు. ఈ సంగతిని "గురుని సౌమ్యునైన గురుతు దెలిసి నీవు దరిజేర్పగలయట్టి దొరననుచు మరిమరి తిరిగేవు. పరమ పదము నాగురుని సొమ్ము ఇంకమరి నీవేమిచ్చేవు" (పేజి 5) అని మోక్షప్రదాన అధికారము శ్రీరామానుజులకే ఉందని తెలుపుతుంది. ఇట్లే శ్రీదేవి పురుషకారమును వివరించే చోట్లు పలుతిరునామములలో కన్పిస్తున్నవి. "ఎట్టుగా వలచితివి ఈ దాసరయ్యను ఏమమ్మ కమలాలయా" (పేజి 27) అన్న రచన వ్యాజస్తుతికి సుందరమైన ఉదాహరణ.

మధురభక్తి సంప్రదాయములో భగవంతుని నాయకుడుగా జీవుడు నాయికగా భావించినట్లు ఈ తిరునామములలో భగవంతుని స్థానమున ఆచార్యునే నాయకునిగా వర్ణించుట చూడవచ్చు. "సొగసురాలవె చెలియ చతురతకు నీవు అరసి చూచితె జగతి అంబుజాక్షులలో" (పేజి 7) దీనిలో పరమ ప్రౌఢములైన కావ్యములలోని అలంకార సౌందర్యం కన్పిస్తుంది.

"చింతచిగురు గొనగదరె ఆళ్వారుచింతచిగురు గొనగదరె" (పే 40) ఈ రచనలో నమ్మాళ్వారుల రచన సకల వేదసారమెట్లో ఈశ్వరతత్వ ప్రతిపాదకమెట్లో సర్వ భక్తులకు సమాశ్రయణీయమెట్లో ప్రతీకాత్మకముగా నిరూపించబడింది. "అదిగో నమ్మాళ్వారు పాదములూ మనకాత్మానందములైన పాదములు" (పేజి 48) ఈ తిరునామము నమ్మాళ్వారు పరమోత్కృష్టతను వెల్లడించటమేకాక వారి ప్రప

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

న్న జనకూటస్థలక్షణమును వెల్లడిస్తుంది. అందువలననే నమ్మాళ్వారులు శ్రీ రంగనాధుని పాదకాస్థానము [తెన్నరంగం పొన్నడి పేజి 46]

శ్రీవైష్ణవాలయములలో ద్రావిడ వేదాధ్యయనము ప్రత్యేకముగా జరుపు ఉత్సవము అధ్యయనోత్సవము. ఈ ఉత్సవము పరమపదోత్సవముతో పూర్తవు తుంది. ఈ ఉత్సవములో నమ్మాళ్వారులు పరమపదమునకు చేరుట, భక్తుల ప్రార్థనచేత భగవంతుడు వారిని తిరిగి ప్రసాదించుట జరుగుతుంది. నమ్మాల్వారులరచనలు ఎట్లుచేతనోత్తారకములో ఉత్సవను ప్రతీకాత్మకముగా వెల్లడిస్తుంది ఈ సందర్భమున అన్ని ఆలయములలో సాధారణముగా చదివే తిరునామము. "ఆళ్వారులకృపసేయవే లక్ష్మీనాధ ఆళ్వారుల కృపసేయవే". (పేజి 52)

వీటిలోకొన్ని నిగూఢాంశములు సూక్ష్మముగా సూచించబడటం ఈక్రింది తిరునామములో చూడవచ్చు.

సీతాసమేత చిన్ననాటిమాట మరువకుమీ॥

కిటివై నిరుపమ కరుణను ధరణీ
హరిణనయనకు 'సయామి' యనిన యానాటి మాట ॥

గురురూపంబున కోరిన నరునకు
పరగతినిచ్చెద భయమికలేదను నాటిమాట ॥

సుచరిత గోపీసుతరతి ధార్మిక
రుచినరునకు 'మాశుచ' యని పలికిన నాటిమాట ॥

సామజగమి పాంచాలి నుతిగని 'ని
మేమోఘం' బను మృదుమధురంబగు నాటిమాట ॥

పతితదశ వదన పరుషితత దనుజ
హితమతికృతి 'సకృదేవ' యనిన నాటిమాట ॥

శేష్యతిశయ పరిశీలన స్తపతి
భాష్యమునకు శుభఫలి మొసగిన నాటిమాట ॥ (పే. 21)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దీనిలో భగవంతుడు అప్పుడప్పుడు అభయప్రదానము చేసిన సన్నివేశము లను సూచించుట జరిగింది. వరాహ మూర్తిగా నున్నప్పుడు భూదేవితో "స్వస్థుడైనపుడు నన్ను తలంచిన వానిని మరణకాలమున కాష్ఠపాషాణ సదృశుడై యున్నపుడు నన్ను స్మరింపకున్నను పరగతికి నడుపుదును" అన్నమాట "నయామి" అన్న పదముతో తెలుపబడింది. అట్లే అర్జునునకు శ్రీకృష్ణుడు భగవద్గీతలో చివరకు చెప్పిన "సర్వధర్మాన్ పరిత్యజ్య" అన్న శ్లోక తాత్పర్యము "మాశుచ" అనుమాటచే సూచింపబడింది. అట్లే ద్రౌపదీదేవి శరణాగతి పొందినపుడు శ్రీకృష్ణుడు తెలిపిన అభయము "నమే మోఘం" అను మాట సూచించింది. విభీషణ శరణాగతి సందర్భమున శ్రీరామచంద్రుడు "తవాస్మి" యనినవానిని రక్షింతు ననినమాట "సకృదేవ" యను పదముచే సూచింపబడింది ఈ విధముగా ఈ చిన్నతిరునామము భగవంతుని నిర్హేతుక కటాక్షమును తెలియజేస్తుంది.

ఈ గ్రంథాన్ని ఇట్లా పరిశీలిస్తూపోతే ఈ తిరునామములు దేనికది విపులముగా వ్యాఖ్యానింపతగిన భావకోశము. జిజ్ఞాసువు తరచినకొలదీ అమృతము వెల్వడుతుంది. ఇంతటి అమూల్యమైన ఈ సాహిత్యాన్ని తెలుగు పాఠకలోకానికి తొలిసారిగా అందిస్తున్న ఈసంపాదకుని ప్రశంసిస్తూ శ్రియఃపతి ఈయనకు అభ్యుదయనిశ్శ్రేయసములు కలుగజేయాలని ప్రార్థిస్తున్నాను.

వైకుంఠఏకాదశి
26-12-1982.

కోవెల సుప్రసన్నాచార్య

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

విషయసూచిక

గురుపరంపర	1
శ్రియఃపతి	3
శ్రీః	23
ఆళ్వార్లు	39
నమ్మాళ్వార్లు	40
తిరుకచ్చినంబి	60
శ్రీరామానుజులు	61
కూరనాథులు	207
మణవాళ మహామునులు	208
ఆచార్య ప్రశంస	215
స్వాచార్య ప్రశంస	235
భాగవతులు	275
శ్రీ వైష్ణవులు	294
పీఠాధిపతులు	317
శ్రీవచనభూషణ ప్రశస్తి	320
ద్రావిడవేద ప్రశస్తి	322
క్షేత్ర ప్రశస్తి	323
చతుస్స్తుతి వార్తలు	334
మనస్సంబోధనాత్మకములు	349
విభిన్న విషయకములు	3.0
అనుబంధములు	435

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

యోనిత్య మచ్యుత పదాంబుజ యుగ్మరుక్మ
వ్యామోహతః తదితరాణి తృణాయ మేనే
అస్మద్గురోః భగవతోఽస్య దయైకసింధోః
రామానుజస్య చరణౌ శరణం ప్రపద్యే.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గురు పరంపర

1

గురు పరంపర తలతూ నే గొలుతూ శ్రీమ
ద్గురు పరంపర తలతూ ॥

కారివరు, శ్రీ విష్వక్సేనుల నరయ నమ్మాళ్వారు మొదలు ।
నాథమునుల, కమలాక్షుల, సాధు శేఖరు రామ మిశ్రుల
బోధ చిత్తుల యామునార్యుల పాద సేవకు మహాపుణ్యుల ॥

కాంతిమతీ తనయులా వేదాంతదేశిక సర్వ గురుల
శాంత వృత్తి పరమగురుని చెంత జేరిన అస్మద్దేశిక ॥

స్థిరముగ శఠగోపదేశిక మరువకని యా
ధరణి తులసీ రామదాసుడు నిరతము పరిపరి విధముల ॥

2

వాచా కైంకర్యమే యాచరించెదనూ యథోచితముగ నాహూ దోచినట్లూ
వా చాలతా పరవాదుల గెలువాగ వాచా మగోచర వైభవులా
ప్రాచుర్యముగ నస్మదాచార్యుల పరమాచార్యుల సకలాచార్యుల గూర్చి ॥

ధారుణి దురి తాంధకార దినేశులౌవారాల దరిశెనోద్ధారాకులా
శ్రీరామ మిశ్రులాశ్రిత పారిజాతుల నో రూరగ నాథమునులా గొనియాడుచూ ॥

దేశిక వరులా కృపాశరధుల భవపాశ చ్ఛేదన దివ్యా పావనులా
శ్రీ శఠగోపుల శయనేశుల శ్రీశ్రీశులైన శ్రీ రంగేశులా శరణొందీ ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

3

సేవించెదను నిత్యమూ, సేవించెదను చరమ శేషి నస్మద్గురుణి
శ్రీ వరమునీంద్ర యతిశేఖరులనూ ॥

స్వామి రామానుజం బిళ్ళ, దేశికుల శ్రీ మచ్ఛఠారి గురు శేఖరులనూ
కోమల స్వాంత శఠగోపార్య వర్యులను కామాదిహారుల నళహప్పయ్య వారిన్ ॥

ధర, యశోవార్ధి నాత్తానయ్య వారలను పెరియ రామానుజం బిళ్ళగారలనూ
మరివానశైల రామానుజ మునీంద్రులను
పెరియ జియ్యరును సంప్రీతి తోడుతనూ ॥

భూమహిత తిరువాయి మొదిపిళ్ళగారలను ఆ మహాపిళ్ళ లోకాచార్యులన్
వే మరు, వడక్కు తిరువీధి పిళ్ళస్వామి ప్రేమ నన్నేలు నంబిళ్ళగారలనూ ॥

వేదాంత వేద్యులన వెలయు నంజీయరును, సాదరముతో పరాశరభట్టరున్
మోదముతో కూరేశ ముఖ్య సఖునెంబారు మా దైవ మెంబేరుమానారులన్ ॥

సమతార్తిహర పెరియనంబి గారల దాంత శమనిధి యామునాచార్య వర్యులనూ॥
రమణీయమూర్తి శ్రీరామ మిశ్రార్యులను క్రమమొప్ప పుండరీకాక్షవర్యులనూ ॥

శ్రీనాధ వరముని శ్రేష్ఠులగు మధురకవి మానసేశ్వరుల నమ్మాళ్వారులన్
సేనాగ్ర గణ్యులను శ్రీ రమాదేవిని శ్రీనాథుడగు సర్వ శేషి రంగేశున్ ॥

పరకాల మునివాహ భక్తాంఘ్రిరేణులను హరిచిత్త కులశేఖరాళ్వారులన్
సరస శఠరిపు భక్తిసార మహదాహ్వయుల వరభూత కాసార వరయోగులన్

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శ్రియఃపతి

1

శ్రీవేంకటేశ మోక్షముజెందేకొరకు సేవలేమి జేతునేనూ
కావుమనుచు మీ మరుగు జొచ్చున్నద కడతేర్చ మీ భారమేనూ
భూవరాగ్రణులెంతో బుద్ధిమంతులయ్ని పొగడిశావల ఃాయబోదు
భావించి శ్రీదేవి నీవేకమై వాక్కుపని జెప్పితినేశేనూ ॥

అరశి మీ పనులందేమయ్ని జేసెదనంటె అందరన్నిటికియున్నారూ
హరిశరణనుచు మ్రొక్కెదనంటె బ్రహ్మాదులందారు పనిబూనినారూ
మృదువొప్పా నుతులైన నేనెచేసెదనంటె మునులందుకే పుట్టినారూ
వరకవిత్వముజెప్పి మెప్పించెదానంటె వాల్మీకాదులు జెప్పినారూ॥

పనిబూని నేను మీ పానుపయ్యేదనంటె ఫణిరాజు గాచియున్నాడు
ఘనముగ నేనీవాహనమయ్యేదనంటె ఖగనాయకుడు నిల్చినాడు
వినుము సేనాధిపత్యము జేశెదనంటె విష్వక్సేనులు నిల్చినారూ
మురసి పాదములొత్తైదనంటె భూనీళాలు ముట్టనివ్వరు నన్నుజూడు ॥

అతులితముగ వర్ణించి పాడెదనంటె ఆళ్వారాదులు పాడినారూ
హితవుజెప్పుచు మీచంత నుండెదనంటె యంబేరుమానారున్నారూ
బతిమాలి దాసాన దాశినయ్యేదనంటె బహుమంది అందుకున్నారూ
సతతము ద్వారామై నిన్నెకాచెదనంటె జయవిజయులు చారనీరు ॥

నగుచు మీ చెంతను వీణమీటెదనంటె నారదాదులు మీటనీరు
నిజభక్తిగా భాషించెదనంటె నిత్యసూరులు గలిగినారు
జిగిబిగి పీడమిచ్చెదనంటె యిలపుణ్య స్త్రీలందు కొడిగట్టినారు
పరగ వింజామర విసిరేదనా భాగ్యవతులు కోరి చారనీరు ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తరికొండాధిప మిమ్ము మరగిన మనసిక తప్పించునిక యందుబోదూ
శరణాగతత్రాణ బిరుదుగలిగితె మమ్ము సర్వత్ర విడనాడరాదూ
పరమాత్మ మిమ్మిక విడనాడితె వేరె ప్రాపుమాకెక్కడ లేదూ
గురు నిర్హేతుక ప్రాపంచ నిర్వాణ ఫలమివ్వనిక యందుబోదూ ॥

2

శ్రీపతీ పాపిననుచు నన్ను బ్రోవవా
నరహరే పాపిననుచు నన్ను బ్రోవవా ॥

రాపులేని వేదశాస్త్ర రచన వచన సుప్రసిద్ధ
వ్యాపకుండనంగ దనరి నారుగుణములణగద్రోచి
రూప విభ్రమాభిరామ రూఢిమించి శూద్ర సతిని
పాపమనక కూడినట్టి బాపనయ్య నేలవే ॥

అగణిత ప్రభావశీలుడైన మౌని వనిత రూపు
సొగసు చక్కదనము జూచి వగల బొగులు వాంఛ గలిగి
తొగలరేని మేనిదొడ్డ శగలగమికి బుగులు దగిలి
మగువనంటు వానియందు మమత గల్గుటేమయా ॥

పరులకుపకరించు సురల గురుడు విద్య గరుపుచుండ
తరినగరిపు దరికి నరుగ వెరపులేక తరుణి బట్టి
మరుని కేళి గూడినట్టి దురితమనుచు దలపనట్టి దోషకారినేలవే ॥

ముదంబొదవ చదువు నెపం బదనరి ముదితగాంచి
మదముగదుర పవనుడెదను పదను శరములేయ మనసు
చదరి కల్మషంబనక చలిని బట్టుకున్న నతని
కెదురులేని పదవులివ్వవా ॥

సారహీనమైన సంసార జలధిలో మునుగు
వారి చలిమి యింద్రియముల వాంఛలుడుగునట్టి నాదు
కోరికలను గూర్చు పుల్లూరి సౌధఖేల లక్ష్మీ నారసింహ నన్నుగావరా ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

3

నన్ను నీవేలేవ, నన్నమాట యిప్పు
డెన్న గూడున శ్రీహరీ
ఎన్నెన్నో జన్మములెత్తి యిడుముల బొందు
చున్న (నాడు) నా కన్నూలబడితీవా ॥
గురుని సౌమ్ము నైనా గురుతు దెలసి నీవు
దరి చేర్చగల యట్టి దొరననుచూ
మరి మరి తిరిగేవు పరమపదమునా
గురుని సౌమ్ము యింక మరినీ వేమిచ్చేవు ॥

ఆచార్య సంబంధ మది చూచి నీవు పూ
ర్వాచార్యుడానని అనవచ్చేవేమో
ఓ జల్లి నే సకల యోనులందు బుట్టి
నీచనొందగాను, నీవు జూడ లేదా ॥

క్షితిలోన వక సతికి పతు లిరువురు గలరా
అతి విరుద్ధపు మాటలన దగుదురా
పతిత పావనులయ్ని యతిపతి సతినేను
వ్రత మిదె మాకు నీ హితవుకూడ దింక ॥

పతి భక్తి గల సతికి పరమ ధర్మమని
శృతులందు వినబడు నతిశయముగనూ
వ్రతహీననైతె నా గతి నీ వౌదువా
గత కాలమందె నీ కరుణ గానవచ్చె॥

వరుని కూర్మిగల తరుణుల కెలాను
చిరతర సౌఖ్యము కొరత గలదటరా
వర చక్రవర్తి శ్రీ తిరుమలార్యులు తామై
గరిమ భాష్యకార గురుడేను కున్నాడు ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

4

ఎంత ధన్యుఁడ నైతి నెలమి నా కలలోన
చెంత జేరిన హరిని సేవించ గంటి ॥

శ్రీ రమామణిలోలు శ్రితజన పరిపాలు
కారుణ్యమే మాకు కలిత సంపదలూ
వారిజాయత నేత్రి క్షీర వారధి పుత్రి
వాంఛ లొసగగ మేము వర్తిల్లగలమూ ॥

శేష గరుడాంచిత విశేష విష్వక్సేన
దోషభోగ్యులెమమ్ము పోషింతురిలనూ
యీ షణ త్రయములే యింపొందువాడనని
దూషించకను నాతో భాషింపగలరూ ॥

పరమ తిరుమంత్ర ద్వయ పఠన యామారకనూ
చరమార్థమను నమృత జలములను గ్రోలీ
హరిహరామర సిద్ధ గరుడ గంధర్వాది
వరుల కన్నను మహా వైభవుడనైతీ ॥

సదయ హృదయుల నిత్య పదుగు రాళ్వారులను
మదియందు నుతియించి ముదముగదురగనూ
వదలకను శ్రీ వైష్ణవాలి దాస్యమును యిం-
పొదవ గోరుచు భువిని పొలుపొందగలనూ ॥

పల్లూరి నరహరిని బోలు రామానుజుల
పల్లవారుణపాద పద్మములె నమ్మి
సల్లలిత భాగవత స్మరణ సేయుటె మాకు
యెల్లకాలముగల్గిగె యే పుష్యమునన్నూ ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

5

సరసురాలవె చెలియ చతురతకు నీవూ
అరసి చూచితే జగతి అంబుజాక్షులలోన ॥

లోకమున కచభరము చీకటందురు గాని
చీకటైతే చుక్క చేరులవి యేవే
ప్రాకటంబుగ కొప్పుపైని క్రొంజిగిబిగియు
సోగ ముత్యపు ఝల్లి చుక్కలవిగావా ॥

పంకజాక్షినీ మోము పంకజ మందురుగాని
పంకజమైతే దాని పత్రములు యేవే,
పొంకమయ్యిన చక్కిళ్ళ పొంత దిద్దిన ఘుసృణ
పంకరచనంబులవి పత్రములు గావా ॥

కలికి నీ నేత్రములు కలువలందురు గాని
కలువలైతే మధువు గానగారాదా ।
కలియ నీ రూపంబు కను వేళలను గుబ్బ
లలిత మౌళాలావణ్య రసము మధువవదా ॥

మగువ నీ నెన్నడుము గగనమందురుగాని
గగనమైతే శబ్ద సుగుణంబుయేదే,
బిగియైన మొలనూలు చలగి మ్రోగెటివేళ
సొగసయ్యిన నాదమిదె సుగుణంబుగాదా ॥

అలరు నీ కెమ్మోవి అమృత మందురుగాని
మలయనమృతంబైతె మాధుర్యమేదే
అలవిల్లి ఘుత్తూరు నాయచా (ర)ంగజుని
కళల నను గూడితివి గాకగాదే ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

6

ఓరి శ్రీహరి మేరగాదుర
మేరగాదుర యంత వారికైనా లోకా-
చారము దప్పితే దూరవచ్చు నిజము ॥

పామరమున బాల్యమం దు యన్నో
బాములబడగ నాయందగా
ప్రేమమీర నాసామి శ్రీయతిరాజు
నీ మముతో నేలదేమి నీ వెరుగవా ॥

నన్ను వలచుట కేమీ హేతువా నీవు
నన్నెరుగని వాడవా
పన్నుగ నను శ్రీ భాష్యకార గురుడు
చిన్ననక తానె చాకదీసుపెరిగి ॥

కలవాడననివలంచివచ్చిన ఎంత బలిమి గలిగితేనూ చులకనా
తలప బీదవాని తరుణైన బుధులెల్ల
యిల పూజ్యురాలని యెన్నుచుందురుకదా ॥

కలిమిబలిమి యెంత గలిగినా తన
కులధర్మ మొల్లక తిరుగనా
కలవాడనని అన్యకాంత ననక భ్రమసి
వెలయాలి నటర నా వెంబడి తిరిగేవు ॥

పరమధర్మ మెలా గంటివీ అందు భారకులె-
వరను కొంటివి
పరమార్థమైన శ్రీ పరమపదమైనను
గురునాజ్ఞనని పూర్వ గురు సూక్తులుండగా ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పదర యీ బాములుమాని యెంత బలవంత ...న్న నాకేమి
ముదముతో దేశికులు మున్నుజేసిన మేర
వదలుదునా దొడవాడవై తేనేమి ॥

వెరవొప్ప సద్గతి దారిని నీవు
కరుణించి బ్రోచి తెవ్వరినీ
పర చక్రవర్తి శ్రీ తిరుమలార్యుల శ్రీ
చరణ దాసిననని కరుణబుట్టెనేమొ ॥

7

పోరా నాజోలేమీ నీకు ప్రొద్దుబోదా శ్రీహరి
యేలా గురుడు నన్నేలినా డెరిగి నీవేమో తిరిగేవు ॥

దరిలేని జన్మములెత్తి దైన్య మొ దుచున్ననాడు
తిరిగైనా చూడని వట్టి దిమ్మరీడు వమ్మా చల్లా ॥

అకలంకమైనా కృపను ఆదరించి డు గురుడు
వొకరి నాశ్రయించ పని వచ్చునా మాకెందుకైనా ॥

పతిత పావనుడైనట్టి యతి పతి సంబంధినైతి
యితర చింతలు గూడవుమాకు వితలమారినీవు ॥

మున్నెవరినైనా తిన్నగ కడతేర్చి నావా
పన్నుగ సద్గురుని పాలబడతాను నాకేమి కొదువ ॥

యిక నిన్ను యాచించవస్తే యీసుమాన కెంతైనను
సకల బాములనుబెట్టి సాధించ జూతువుగాని ॥

అతి సాధ్వియైన సీతమ్మ నడవిలోకి బంపినట్టి
ఘితిలేని కఠినుడ నీవు మేరలేదు నడవడికి ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వాసిగా నల్యాన్ చక్రవర్తి తిరుమలార్య గురుడు
దాసిగా జేసుకున్నాడు దైన్యమెన్నటికినిలేదు ॥

8 కేదారగౌళ-ఆట

శ్రీయఃపతీ తగావగునా సర్వశేషీ నీకిది భావ్యమగునా ॥
అయోమయము నీహృదయము జూడజూడా
ప్రియురాలి కౌగిలే ప్రియమూయెనౌ ప్రౌఢా ॥

మూలనున్న వానిదీసీ నన్నూ ముంగీటిలో బాడావేసీ
జాలిమాలి దుశ్శీలా సామంజసా
బాలిశూనిబోలి కేలీనోలలాడా ॥

కర్మపూర్వమెట్టిదయ్యా దానీ గన్నవారలెవ్వారయ్యా
ధర్మాధర్మి రూపాధర్మీవినీవైత -
ద్ధర్మాముచే నన్నూ తల్లడిల్లజేయ ॥

బాహ్యానిగాను సృష్టించీ బహు బాధాకాములచే ముష్టించీ
సాధ్యామూగాకా నయోధ్యాలోన నిత్యా-
రాధ్యాడవై మఃి రంజిల్లుచుంటీవి ॥

చండా మార్తాండూనిజేరీ ధ్వాంత ముండూన వో భవాహారీ
అండజేరినీ వంతర్యామీవై
యుండి దుర్వృత్తీని ఖండించగా రాదా ॥

సఖుడాపై నందూకా స్వామీ ప్రకృతీ సంపత్తు నాసగీతీవేమీ
అఖిలాదుఃఖములా కాకరమైనది నీచే
సుఖహీన నిరయామే చౌరనాయె ఖగగామీ ॥

పేశాలా మతివానీ వింటీనీ నీ పేర్మిదెలిసే కనూగొంటినీ
శ్రీశూడావని రక్షణాశించితిగానీ
లేశామునీకను క్రోశాములేధాయె ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నిక్కమెట్లు నీదుమాటా కాదూ మక్కువ దెలిసేనిచ్చోటా
మిక్కిలేమినిన్ను మిడికించితినేనూ
చక్కగ సన్నిధి సాయించుమనియంటీ ॥

శేషాద్రిప శ్రీనివాసా సర్వ చిదచిత్పోషక చిద్విలాసా
పోషించుము నీదు పౌలతితోడె చరమ-
శేషి నృహరిగురు వేషా సత్యభాషా ॥

9 పరజు-మిశ్రగతి

సంకల్పము దెల్పవయ్యా సత్య సంధాత్మబంధో మాయయ్యా ॥

పంకాజానయనా శ్రీపతి జీవగతివౌనీ ॥

లెక్కలేని జన్మలాయా-పాప
మక్కాజముగ పాదైపాయా ధర్మ
దక్కుటకిక లేదాయా నీకు
మక్కువ నాపై రాదాయా-
దిక్కు నీవని నమ్మితీని దయగల్గదాయా ॥

కారాని పనియేమి కాదూ-
కాకముసాటీ లేకపోలేదూ నాకీ
భారాము లేదనరాదూ
మీయభయ దానమది నిల్వబోదూ
నారాయణత్వముకు వేరేపని లేదూ ॥

పతితూడావందూవా స్వామీ నిన్ను
పతితాపావనుడనాగా నేమీ సం
గతమూజూపు ఖగగామీ మనో
గతమైన నేజేసేదేమీ-
గతి గమ్యుడవీవై కడద్రోయ గతియేమీ ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సర్వదుర్వ్యూహుడావుగావా దాస
సంరక్షణము సేయలేవా దోష
మోర్వకున్న దేవదేవా గుణహానిన్యుదయించు మహానుభావ
నిర్వాహకుడవీవే నిజమూలేరిక బ్రోవా ॥

స్వస్వామిత్వము నిత్యమైనా నేనూ
స్వస్వోపాన్యత మఁడగాసా నాకూ
స్వస్వాతంత్ర్యము లేదుగానా నీవు
స్వామివౌటసత్యమైనా అ
స్వస్తమతిని నాకభయమివ్వ విదేనా ॥

రామానుజ దాసినన్నా భవవి
రామాము సేయాంకయున్న తద్వి
రామాముజేసీతివన్నా సిన్నూ
రసికూడనరు యెవరు విన్నా-
ప్రేమావధియౌ త్వత్ప్రియము సేయకయున్న ॥

దోషాభోగ్యత లెక్కించెదవా నాకు
దురితాములను మెక్కించెదవా కోప
శేముషికి కరుకెక్కించెదవా
పోషించీ నీగుణ పూర్తినెక్కించెదవా ॥

శేషాద్రి శిఖరప్ర దీపా, నిత్య-
శ్రీశ్రీవత్సోరుకలాపా సర్వ
పోషకవాత్సల్యోద్దీపా చరమ
శేషీ స్పృహాకిగురు రూపా
శేషాజనాధ్వానో చితశేషిత్వావాప ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

10 దర్బారు--మిశ్రగతి

మన్నారు రంగానీ కన్నారక్షకులెవ్వా-
రున్నారు బ్రోవాకున్నా॥
మన్నించీ నీకృపా కన్నీధిలో ముంచీ
కన్నూ సన్నలా నన్నూ గారావించకున్నా॥

కలకాలామునదోషా కరులూనాకన్నాయే-
కులమూనాలేరూమిన్నా-
సులలీతా వాత్సల్యా సుగుణాబ్ధివనియన్న
వెలలేనీ దోషాభోగ్యులు లేరనివిన్నా॥

నారాయణా దుగ్ధవారాధి శయనాప-
టారాంతర్యామ్యార్చా కారావిస్తారా
సూరీసన్నూతా భవహారా మహోదారా
నారావార ఘోర నరకార్తి హరశూరా॥

సంసారులలోన సరివాడగానైతి-
సన్యస్తభరులాతో సరితూగ(లే)నైతీ
కంసధ్వంసక తావ కాంశామై దుశ్చిత్త-
పాంసుగ్రాహగ్రస్త భవదుఃఖితుడనైతి॥

వరశేషగిరినాథ పరమాప్త నరసింహ
గురుశేఖరునిజూచి కరుణించకున్నా
తరుణీ శ్రీదేవీ మాతల్లీ పురుషాకారా
మరయకున్న భోగ్య తపహాస్య మౌనన్నా॥

11 శంకరాభరణం-మిశ్రగతి

స్వామీ పేరరుళాళనే నీకృప నాపై-
సంధించు నిరవాళనే॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

 Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆమోదించినతిరు మామణిమంటాప
ధామా యింతకఠిన మేమయ్యా నను బ్రోవ॥

కీలాభీల దుఃఖ కీలీతాపత్రయ-
శాలిదుర్వేలమౌ లీలాబ్ధిగూల్చి
జాలిమాలి సుఖసీలీవై నన్నేలా
వేలాశ్రీలోలాను కూలీవై నను దేల్చి॥

ప్రకృతి పాకృతబాధపడలేను నీకునాపై దయరాదెందుకూ
సుకృతాద్యవిచార సూనృత వాక్పూర (నికృతిమామకచిత్త)
ప్రకృతి వికృతినితీర్చి పరిపాలించగరాదా॥

శేషాద్రిపతిహిత శ్రీమన్నృసింహార్య-
శిష్యుదనని ప్రేమచే-సన్మానించి
పోషకధారక భోగ్యత్వ యుతసుమ-
నీశీరంగార్యాలి లాషాననుమతించి॥

12

తోడి-చతురశ్రి

ఓ దయాసముద్రా పరాభవమొందజాల యిందిరేశ బ్రోవుము॥

వేదవేద్య తీర్థపాద సంప్ర సీదజీవ జీవనప్రసాద॥

ధర్మినష్టమును దలపవు నీమది
మర్మమేమొయా మతమును దెల్పవు
కర్మదుర్మదము కడనడుపవునను
నర్మిలి వాత్సల్యోర్మిచెదడపవు॥

యెంచరాని వచియించరాని యఘ
సంచయంబను గమించెను దుస్తర
పంచమహా పాతకముల తృణీకరించి
మించి వంచించెను ననుయిక॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పంచభూమి పాపముల కీప్రకృతి
వెంటనంటె దుర్విషయ జనకమై

కంటగించి బహుకఠినుడవై కడ-
గంటనైన నను గనవిది తగునా॥

శ్రీకుమార నరసింహ గురుపదా శ్రితుడనీవె పరశేషివినన్నుని-
రాకరించకు నిరంజన వృషశైలోక, లోక జీవనయవలోక॥

13 కమాచి—మిశ్ర

నారావనై కాధారా నమ్మితి మిమ్మే॥
భారామైతిగా నేనె భక్తార్తిహృద్ధీరా॥
సర్వోత్తారకులాగ సకలార్య శ్రీసూక్తి
ఉర్విలోనేడేను ఉభయవిభూతీశ॥

అర్చారూపమునొందీ అవతారా మహిమను
మార్చి మౌనమునొందీ మాట్లాడావాస్వామీ॥

సందేహామిదినాకు సరసీరుహనేత్రా
వందారు జనబృందా వరద తెలుపుమయ్యా॥

నరసింహ గురువేషా వరశేషాగిరిభూషా
నరపోషణమనీషా నాధార్తావనతోషా॥

14 తోడి—త్రిశ్రగతి

రంగభూపతే మాం రక్ష శ్రీపతే
మంగళాంగ ధృతరథాంగ॥

ఉత్తరోత్తరం గుణావత్తరుండనీ
చిత్తమందు మత్తగొనక వేడితి॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇందిరేశనే నీయందె మోహము
జెందిక్రందిద్రమంది శరణమొందితి॥

పరమపావనా భవా బంధమోచనా
వరద, తరుణ కరుణారుణ విలోచన॥

సూరిభోగ్యమా గురుపరిహార భాగ్యమా
నేరమెంచి యూరకునికి యోగ్యమ॥

శ్రీనికేతనా వృషశైలేశగురుజనా
ధీనన్నృహరిగురు దివ్యమనోహర॥

15 సింహేంద్రమధ్యమ-చతురశ్ర

రంగశౌరియిందురావే మురారే
రంగుమీరీ కావేరీప్రతీరావిహారీ॥

ఇంద్రనీలవర్ణా ముఖజిత
చంద్ర దయా పూర్ణా
సాంద్రకృపారస సంకీర్ణ॥

దాస వృజినహారీ రహస్యత్రయ సంగతకారీ
కోసలేశ హృత్కోశవిహారీ॥

సర్వార్య శరణ్యా గురుకుల సముదయాగ్రగణ్యా
సర్వత్రిక వాత్సల్యవరేణ్య॥

అంజనాద్రి శరణా ద్యఖిలా ర్చాదిమపరకరుణా
పుంజీకృత దృగ్భువన శరణ॥

నరహరిగురురూపా భవభయహరణ గుణకలాపా
పరిహృత తావక భక్తతాప॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

16

జేహాగ్ – త్రిశ్ర

వృషగిరినిలయా సంపుషితకువలయా
విషరుహదళ విపుల నయన విశధరశయనా ॥

దే హి మేవరం అరం ఏ హిమాచిరం
పాహి పాహి భక్తహృదయ భవనసాగరం ॥

అంగజ జనకా సూరిపుంగవధనికా
మంగళకరచరణాముని పుంగవతరణా ॥

సురవరపాలా సుందర వసుచేలా
నిరవధిక కృపాశ్రిత హృత్సరసిజలోలా ॥

17

శంకరాభరణం – మిశ్రగతి

గోవిందరాజా మాంపాహి అభయందేహి ॥
జీవ జీవనాశ్రితహృద్రా జీవాపగాహా ॥

నరచరమార్గవిధానా సావధానా
సూరికరుణా శ్రీశఠగోపవరణా నిదానా ॥

పరమార్తజన భాగధేయా పరభాగకాయా
నారతరణానుసరణావ తరణనికాయా ॥

భూరివాత్సల్య సంపూర్ణా వారిధివర్ణా
భవహారి దయాగుణ భక్తావకీర్ణా ॥

సకలార్యనికరప్రదానా తదధీనా
దాససుకరత్వపాదక సుగుణనిధానా ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గిరుమాజిపేట సంస్తరణా సారశరణా
శేషగిరిహరిరూపా నృహరిగురురూపా ॥

18 మోహన – ఆట

ఎన్నడు సేవింతూ మిమ్మూ కన్నూలారాననితలచు
చున్నవాద సుమ్మీ నన్నుగన్న రంగయ్యా ॥

పున్నమచందురుగేరు ముద్దుమోమునాచార్యులతో
పన్నగరా ట్పర్యంకమున బాగుగ నిద్రించు దేవా ॥

నిన్ను సేవింపగోరి నీరజగర్భునికై పఠిణవా
భ్యున్నత విమానముతో నొదవినామేటి

మున్నుగంగతో కావేరీ యెన్నిన ఇక్ష్వాకూ
పెన్నిధానా, మనకోవెలనున్నకలి వైకుంఠమూర్తీ ॥

మిమ్ముతమిదీర బొడగన్న పిమ్మట నెట్టిదివ్యస్థ
లమ్ములకైన బోవ డెందమురాదటా
అమ్మహిమ, మాసౌకుమార్యమ్మ నొయారమ్ము వినియో
గమ్ములాపరమ పదరాజమ్మునా హరికి లేవట ॥

ఆళువందారులను మణక్కాలునంబి తోడ్తెచ్చిరి మీ
పాలి సౌమ్మిదేయని గన్పరచిన స్వామి
మేలు తామరలబోలు వాలుగన్నులు జూడుమని
వ్రాలియతిపతి పిళ్ళవిరంగుల కగపరచు తండ్రీ ॥

పూర్వదేశికులందరు సర్వకాలము త్వత్సేవ-
పర్వసంసక్తి నాత్మలాభమును గనిరట
దుర్వివేకమున మిమ్ము దొంగలు దోచిరనుచు
నర్వమాట విని పిళ్ళలోకార్యులు మృతిబొందిరట ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నూరువత్సరముల్నిండె జేరుమని యె పెరుమానారుతో
మీరన్నవార్త నాటినదయ్యా,
సారెకు కులశేఖరులు చాటినయాత్ర వెంకట-
సూరి యడి యేనికి బుధూరులొత్తనుడివిరయ్యా ॥

19

ఏమిసేయదలచితివో కదా యికమీద న
న్నేమి సేయదలచితివో కదా యేమిసేయదలచితివో ॥

ఇంతకాలమభయమిచ్చి కామితార్థముల నొసంగి
ఘనతదెచ్చినట్టి ప్రభుడ ॥

ఊరుపేరు లేనివాడను నీ కరుణచేత-
పౌరుషంబు గన్నవాడను
నేరమేమి జేసితినయ్య నీరజాక్ష యిటులనన్ను
జేరదీసి బ్రోచితుదకు ఘోరదుఃఖజలధిద్రోయ ॥

సన్నిధికి నన్నేలజేర్చితి శ్రితసముదయముల
పెన్నిధివై యేల గూర్చితి
ఇన్నిగతులనేలి చివరకీశ్వర ననువ్యర్థునిగను
పన్నితివేమి నాకేమిపలుచదనము, నీదెకీర్తి ॥

జాతిలేని గుహునిడాయవా వనసీమనున్న
కోతిని కపిరాజు సేయవా
రాతినాతి జేసినావు రాకాసి నేలినావు
జాతిమాలినట్టి నన్ను బ్రబలుజేసి విడువదగునె ॥

దేవనేనునీదు స్వామ్మెకా మద్రక్షణాది
భావ మెల్ల నీవ శమ్మెకా,
ఈ విధంబుగన్నచోట నిందలకునునోగు బాగు
దేవరెరుగరా పరాత్పరా విచారమేమి నాకు ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సర్వసముడవనుచునెరుగుదు కుడువక(ను) పోదు
పూర్వకర్మమనుచు దిరుగుదు,
దుర్వాహపరిమోహముననను దూరిలిని క్షమియింపుమియ-
ఖర్వ వేంకటార్యచరణ కౌస్తుభాభరణ భరణ ॥

20

ఎన్నడూ సేవించలేదిత డెవ్వరే ఓఅక్కరో
తిన్నని మన, దివికొండా చిన్నికృష్ణుడె చెల్లెలా ॥
పన్నుగా పదకమలమందేమొ ఉన్నదేమే అక్కరో ఆ-
పన్నులా రక్షించెట్టి షాదుకలే చెల్లెలా ॥
ఇరుభుజముల వజ్రమున్నదేమే అక్కరో
శరణన్నకరిగాచెటి శంకచక్రములె చెల్లెలా ॥
సిరిసందుమెరయు భూషణమేమె అక్కరో, సుం
దరమైన మణిమకుట కిరీటమెవో చెల్లెలా ॥
ఉరమందు చెలివంటిడి ఉన్నదేమే అక్కరో, మన
కరలేని శ్రీలక్ష్మిఅమ్మవారే చెల్లెలా ॥
శ్రీకృష్ణుడటు ఇటు చూడదేమే అక్కరో
చక్కనిరాధికతోని సొక్కియున్నడె చెల్లెలా ॥
హరినిన్ను పిలచిరమ్మని కూడెనేవో అక్కరో
ఇరవైన ఇష్టసంపదలిచ్చినాడే చెల్లెలా ॥

21

మిమ్మూ సేవించీన కన్నులా నెవ్వరినీ కననొల్లనురా శ్రీరంగా ॥
నన్నూ మీ సన్నిధీకి రప్పించూకో, మన్నించవురా శ్రీరంగా ॥
జపమనె వేరొక్క తపమునేనెరుగానూ అపరాధినిరా శ్రీరంగా ॥
మన్నారురంగా ప్రసన్నావత్సలకృష్ణా పన్నగశయనా శ్రీరంగా ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

22

భజన శేవాంకణ్ణనామం, బందమరుంతరుం యోం, పరందా ఆమన్నె
నినదడి పణ్ణివూమే ॥

ఇదయమిదరియామ్, దిదువరై నామె, పతితశంగళ్ పురిందేనేన్
పరమనై నురందాల్ పాపవిలగలాల్ పదమల తిరంజిడుం మే ॥

భవకడల్ తాండ పెరిముపదేశం, తవ మణిశై దిశగురు జీయె
కవలైన, నమక్కెన్నుంకా త్తివరువాయ్, కంకణంకొండు లెకాబీరన్ఇవి ॥

23

సీతాసమేత చిన్ననాటిమాట మరువకుమీ ॥

006780

కిటివై నిరుపమకరుణను ధరణీ
హరిణనయనకు నయామియనిన యానాటిమాట ॥

గురురూపంబున కోరిననరునకు పరగతినిచ్చెద, భయమికలేదనునాటిమాట ॥

సుచరిత గోపీసుతరతి ధార్మిక
రుచినరునకు మాశుచయని పలికిన, నాటిమాట ॥

సామజగమి పాంచాలి నుతిగనిన-
మేమోఘంబను మృదుమధురంబగు, నాటిమాట ॥

పతిత దశవదన పరుషిత తదనుజ
హితమతికృతి సకృదేవయనిన, నాటిమాట ॥

శేష్యతి శయ పరిశీలన శ్రీపతి
భాష్యమునకు శుకఫలమొసగిన నాటిమాట ॥

24

దండామని చెప్పరె నాస్వామిని దయవుంచుమని యడుగరె ॥
ధండాఘుని తమదాసహృత్కమల మందుండి రక్షించు బ్రహ్మేంద్ర నాయకునకూ ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇద్దారు భార్యలకూ, పెద్దయిన మా యిందీరయనుబాలకూ
ముద్దుమొగంబున ముదమొప్పగానూ, దిద్దిన కస్తూరి తిరుమణి రేఖాకు ॥

ఉరగా తల్పంబునకూ, అతడెక్కెటి గరుడవాహనమునకూ
అరుదుగా పన్నిద్దరాళ్వారులకెల్లా, శరణానిచాలగ సిరులివ్వుమని దూరె ॥

చారూ భుజంబులకూ, మెప్పైనా శ్రీ శంఖచక్రంబులకూ
హారకుండలమణిహారశృంగార శరీర సద్భక్తమందార భుజంబునకూ ॥

ఘనపీతాంబర చెంగుకూ, తాపినయట్టి వనజాత దండంబుకూ
అనుదినమున తన్ను గొనియాడి హర్షించు,
ఘనులైన వైష్ణవ జనములందరికీని ॥

నరసింహ రూపామునా, ధైర్యానమందరమూ ప్రతాపమునా
దురవస్థబాపి సుస్థిర సౌఖ్యములనిచ్చు
కరుణించుమా నింబగిరివాసుతో నిత్యాదండామని చెప్పరే ॥

25

మాట తిరుగరాదే తమరాడిన మాట తిరుగరాదె ॥

సుగ్రీవాంగద మారుతి సాక్షి, సూర్యచంద్ర తారకములు సాక్షి
జాగ్రతతో దిక్పతులు సాక్షి, సత్యభూమి ఆకాశము సాక్షి ॥

ఒక్కసారి శరణన్నవారి మరి, లెక్క లేని పాతకములు చేశిన
మక్కువతోడుత సర్వసంపదలు, సిక్కమిచ్చి రక్షింతుమనెడు ॥

భాసుర నిగమాగమములు సాక్షి, భారతరామాయణములు సాక్షి
దాసులైన శ్రీ భాగవతులు సాక్షి, వాసవాది వాల్మీకులు సాక్షి ॥

దానవునకు పట్టము కట్టితిరి, ద్రౌపది మానంబును గాచితిరి
పూనికతో నందికిని బ్రోచితిరి పుణ్యమూర్తి వెంకటప్ప గురుని ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శ్రీః

1 శంకరాభరణం

రాగదే ఆండాళూ నను చే-
కోగదే నీగుణములు పర-
భోగము లందనురాగము నిలిపి మ-
దఘము లెంచక ॥

నీవనీ నమ్మితి లోక
పావనీ నాయందే గుణమూ
లేవనీ చెప్పితి మృతసంజీవనీ
తావక కరుణపరీ వాహంబున
కేవలమిక మము గావవె జననీ ॥

అమ్మవే నీవాని ననుగా
నమ్మవే దాసుల కల్ప-
కమ(మ్మ)వే పెరియాళ్వారుల ముద్దుల
గుమ్మవే తమ్ముల మకరందమ్ముల జిల్కు-ప-
దమ్ములొసగు మోదమ్మున జననీ ॥

ఏలికా నీవే సుమ్మి చం-
ద్రాళికా పెరియాల్వారి ముద్దుల
బాలికా రంగణిపూల
మాలికా మేలుశతాహితలోల నృసింహ సుధీ
ఖాల నశేషశైల విహారిణీ ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

2

కలగంటినమ్మా ఆండాళునే కలగంటినమ్మా
చిలుగుపచ్చల వన్నె వలువధరించి యునె
కలితమౌక్తిక కంచుకము మెరయుసిరినినే ॥

ఉల్లాసముననను అందెలు పాద పల్లావములనూ
ఘల్లు ఘల్లని మ్రోయ కంకణధృతి విల
సిల్లు శ్రీకరము నాసికందు తల్లిని ॥

సౌమ్యదృష్టులను నాపైని విస్తార మిడుచును
కామ్యార్థములు మాకు గ్రక్కున నొసగి శ్రీ-
రమ్యనగర వాసినని తెల్పుగోదా దేవిని ॥

భూతలముననను సంపదచే ప్రఖ్యాతి సేయగను
పీతాంబర ధారుపతి మాయింటిలో
ప్రీతిగ నిలచి నిర్భీతుని జేసెను ॥

సృష్టిలోపలను విజ్ఞానోత్కృష్టులనగను
ఇష్టార్థములు మాకు యిచ్చి శ్రీశఠగోప
కృష్ణరామానుజ గురురూపమున వెలసె ॥

చెన్నుమీరగను భూషణములు
వన్నె యీరగను
పున్నమచందురు కన్న కళలగేరు
చున్న శ్రీరమనునే కన్నులనిండా ॥

పట్టుబడకను శ్రీపాదములు
బట్టియుండగను
నెట్టాణము నను మన్నించి మేలొసగి
పట్టియనుచు నన్ను పాలించుజనని ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

3 ముఖారి

కన్నుగంటి మాతల్లిని రంగ-
మన్నారు మణి కల్పవల్లిని
తిన్నని మందారవల్లిని నెల-
కొన్న కారుణ్యంపు వెల్లిని ॥

ముసిముసి నగవుల గోలను, పయ్ని
పసిడినిగ్గులు దేలుబాలను
కసటుదీసిన చంద్రలీలను, మహ్మ
విడువ కేలెడు చారుశీలను ॥

వేడుకనలర మరాళిని గొల్ల
చేడియయిన గయ్యాళిని,
వాడిచూపుల కొమరాలిని, మరుని
వేడిన సాహసురాలిని॥

మాటల నమృతంపు తేటను, శౌరి
యాటకు దగిన పూదోటను
పాటిల్లుముద్దుల మూటను, భక్త
కోటికి బంగారు కోటను ॥

చలువంపు చనుల మిటారిని, చికిలిజేసిన మరుని కటారిని
జిలుగు సొమ్ముల వయ్యారిని, కృష్ణజలదైక చపలీ మయూరిని ॥
స్థిరశేషగిరి పుష్పలావిని శ్రీ నరసింహార్యునిగన్న దేవిని
వర శఠరిపుముని యామిని, మాకు శరణమయ్నిగోదా దేవిని ॥

4 ఆనందభైరవి - ఆట

చూడికుడుతను రంగని
చూడికుడుత్తను

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చూడికుడుతను చక్కని
చూడికుడుతను ॥

చూడికుడుత కస్తూర రంగని
జోడుబాయక వేడుకలర
పాడియాడి యుండెడి వేళల
చూడబోదము చేడెలార ॥

పొందుగ కర్కాట పూర్వఫల్గుని-
యందు తులసి కాననంబు-
నందు బొడమి విష్ణుచిత్తుని
నందనియయిన సుందరి జూడరే ॥

వింత వింత విరులు చామంతులు
బంతులు జాజులు తానె-
లంతుక కొప్పున ముడచి
కాంతున కంపిన యెంతో వయ్యారి ॥

మాటి మాటి కలర ధను-
ర్మాసమునను నోమ్ము ద్రావిడ
పాటలు ముప్పది పాడినపుడు
క్రైంభారికి శేషపడిన ॥

తనదు తలపు దేలసి యీడే-
ర్చిన మహాప్రభావుని యోగి-
ఘనుని కోవెలణ్ణ యనగ
దనర బల్కిన నారీశిరోమణి ॥

రంగమీద శోభనాద్రి నృహరియనగమనకు
మంగళము లొసగు యాకు-
ళంగ నయన ళంగనాయకి ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

5

ఎట్లుగా వలచితివీ దాసరయ్యను యేమమ్మకమలాలయా
పుట్టుదరిద్రుడు బొల్లిబొల్లి మోము పిట్టనెక్కిన బిచ్చగొట్టు వానికిని ॥

కులగోత్రములు యేమి జూచితివే వాని గుణమేమి జూచితివే
వెలయ నడతలేమి జూచితివే వాని విధమేమి జూచితివే
కలిమిబలిమి యేమి జూచితివే ఆకారమేమి జూచితివే
వెలది ము దొక నాడాకలి, గొనెనుకదా నెంగిలిపళ్ళు తిన్నవాడే వోయమ్మా ॥

కులములోపల ఆకులలములు కలియమేక్క కృశించువారల
చెలిమి గోరునుగాని కలవారలకు డాయ డొకింతయైన ॥

కూరిమితో వారకాంత విటునిసందు కుంటిననడనినాడే
నీరజాక్షి వినవమ్మా కోపగించి నిప్పులు మ్రింగినాడే
ధారుణివారెల్ల తెలియగ వకనిచే తన్నులు బడ్డవాడె
పోరనిలువక పారిపోయి ముచికుందునిచేత బ్రతికినాడే ఓయమ్మ
జారచోరగుణంబులను గడి తేరినాడీ రేడు జగముల
వారికిని కనరాని మాయలమారివాడు గదమ్మ వీడు ॥

గొనకొని మేనెల్ల నీచువాసనవాడు గుబ్బపు మూతివాడే
పనిబూని నాలుగుతలకాయ లమరిన పట్టిని గన్నవాడే
ఉనికి పట్టులేక నీటిపై మర్రాకు సయ్యన జేరినాడే
పుణికి కొంచెపు వెర్రిజంగము వానితో పొత్తుజేరినాడే ఓయమ్మ
అనుదినము మాధవపురీశుండైన అంతర్వేది రాయుడు
ఘనుడటంచును యెవ్వరో నీమనమునకు బోధించిరిలను ॥

6 భైరవి - ఆది

తల్లీ శ్రీ చూడికుడుతమ్మ నన్నేలుకొనవమ్మా
శ్రీరంగనాథు కొమ్మా ముద్దులగుమ్మా ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పల్లవోష్ఠి నీ ఉల్లములో దయ
వెల్లివెలయగదె హల్లకపాణీ ॥

మంచి తులసి వనమందంతముగ నుద-
యించి శ్రీ విష్ణుచిత్తులు గాంచి ప్రేమమీరగ
బెంచి దాసరుగనిమించి యించుబోణులతో
పంచబాణు గురినెంచి యాడి మదినెంచిన కొమ్మా ॥

గోదా నామీద కృపరాదా పద్మసదృశ
పాద పతిత ద్రావిడవేద భువనావన ప్ర-
మోద తులసీదళ సమ్మోదా
నీదు పాదములు నాదు శిరంబున
పాదుకొలిపి నన్నాదు కోరమ్మా ॥

కట్టె పువులదండలు పెట్టె మంచగకొప్పున
జుట్టి విభుని కొరకు పెట్టి పంపిన బలుమేటి శ్రీ విష్ణుచిత్తుని పట్టి
వట్టి మాటలిక కట్టిపెట్టి దయపట్టి యేలు హరిపట్టపు రాణి ॥

మందహాస ముఖారవింద రదనా భాజత
కుందా నందితదాసబృందా వందారు బాలా
నందా హరి పాదాబ్జ మిళిందా
సుందరాంగి నీ యందము గని గో-
విందుడు పడి నింపొందుచునుండెను ॥

రామామణి సుగుణాంచితధామా భూషణరవ
స్తోమా కాంతివిజిత హేమా ముఖహసిత
సోమా పతితపావన నామా
కామ జనని నను ప్రేమ మీరగను
క్షేమ మరయగదె సామజగమనా ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నీలా అలివేణి భక్తపాల లాలిత సుక-
పోలా నిరుపమ దివ్యహేలా కస్తూరితిలక
ఫాలా కరుణారసాల వాల-
లీల తోడ జగమేలుచు పాతక
జాల మింత విడదోలితి వమ్మా ॥

ఖ్యాతిమించి లీలావిభూతిలో బద్ధులైన
చేతనులనుగాచు ప్రీతి తోడుత నిత్య వి-
భూతి ఇనులకిచ్చిన రీతి
నీతిహీనునను యీతిబాధలచే
పాతకు జేయక పాలింపగదే ॥

అమ్మా నామనవి చేకొమ్మా నీ దాస్యము నా
కిమ్మా యితరుల వేడనమ్మా నీదయ నాపై రా-
నిమ్మా నీవాడను గాన టమ్మా
ఇమ్మగ నీ పదపద్మంబులె నా
నెమ్మదిలో నెరనమ్మిన వాడను ॥

7

చూడికుడుత వచ్చెను దాసులభీతి వీడ నభయము లిచ్చెను
చూడికుడుత వచ్చె వేడుకతో
వాడవాడ చేడెలుగూడి పాడియాడుచునుండ ॥

మాసములందు యెన్నుచు మార్గశీర్ష
మాసమె ఘనమనుచు
శేషశయనుని విశేషములను ద్రనిడ
భాషచే ముప్పది పాటలు బాడుచు ॥

మంచిపూవులు దెచ్చెను దండలుగూర్చి
మించి కొప్పున జుట్టెను

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పంచబాణుని తండ్రి పరగసంతోషింప
అంచిత సుమమాలలవి బంప నేర్చిన ॥

రంగని మది దలచి పొంగుచు విషయ
సంగములను విడచి
మంగళమని వారి మంచి కథలు యెంచి
అంగన కృష్ణుని అర్చించె మాతల్లి ॥

వ్రతములన్నిటి కన్నను ధనుర్మాస
వ్రతమె యెక్కువ యెన్నను
విదితముగా నోము విరివిగ జేయుచు
మదిలోన రంగని మరువక నిలిపిన ॥

రంగనితో గూడెను దాసులబ్రోవ
సంగతి దలపోసెను
బంగారు ద్రవిడ ప్రబంధములొనరింప
యింగితమని దాస్యమింపుగ దెలపిన ॥

శేషాంశమున ధరలో యవతరించి
దోషకారుల జిమ్ముచు
శేషిసంబంధ విశేషమొప్పిన శ్రీని-
వాసుని మదిలోన వాసియై నెలకొన్న ॥

౮ శంకరాభరణం-మిశ్రగతి

నన్ను బ్రోవవమ్మా నమ్మితిగదనమ్మా
వెన్నుని ముద్దుగుమ్మా బంగరుబొమ్మా ॥

కలుముల జవరాలు కమలములను బోలు
కన్నులజూడ మేలు గల్గగ జాలు ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

లోకార్యసూక్తి నాలోకించు నన్ను ని-
రాకరించకు సుమ్ము నీకది వమ్మ ॥

కన్నతల్లివి యా పన్నుని దయజూడ
కున్న రక్షకు లెవ్వరే కన్నీరూరె ॥

శేషగిరీష విశేష కటాక్ష మ-
నీషునిగా జేయవే రక్షకిడాయవె ॥

శ్రీ కుమార నారసింహార్య శ్రీ పాదా-
శ్రితుడ నన్ను బ్రోవవే రక్షకి డాయవే ॥

9

కాఫి – చతురశ్రగతి

నన్ను బ్రోవు నిన్నే నమ్మితినీ
కన్నతల్లియిక వెన్నుని పెన్నిధి ॥

విన్నపముల నీ వీనుల వినవే
కన్నుసన్నను కటాక్షించి యిక ॥

సారహీన సంసారాంబుధిలో
దారిగాన నను దరిచేర్చుము యిక ॥

కల్పవల్లివని కాంక్షించితినే
అల్పుడనుచు నన్నవ మానించక ॥

శేషనగాంచిత శేవధి యగుచు
పోషణ సేయక పోవగరాదిక ॥

పోషక ధారక భోగ్యభూత వర-
నారసింహ గురు నలిన పదగతుని ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

10

ఆనందభైరవి - మిశ్రగతి

శ్రీదా గోదా రాదాదయ నామీద బ్రోవరాదా నాదా ॥

నీదౌ కృప యా పాదించగ సం
మ్మోదంబున యామోదించగదే ॥

సకలజన జననివని నిన్నూ
సుక వివరులు పాడిరి మున్ను
అఘ హారిణినా యఘ మెంచకు భా-
వుక దాయకి సాక్షికమెందుకెహో ॥

దోషగుణ హీనులను యెంచి నన్నుబహు-
ద్వేష మతితోడ వంచించి
దూషించక యా ద్వేషంబునె యన్వేషించియూ సంతోషించగదే

వరనర పురుషీకరణురాలవని యెంచి
వరశేషగిరి హరినీకు వశ్యుడని తలంచి
కరుణా భరణా వరణీయ్యములౌ
చరణంబుల నే వరియించితినే ॥

11

భీంపలాస్ - చతురశ్రి

ఏమే గోదారమణీ నామీద కృప లేదే ॥

నీవు దాససంజీవని వనివిని భావమందునే భ్రమజెందితినే ॥

లేవేమో యీ భూవలయంబున
కావుమను పలుకు కర్ణము జొరదో ॥

పావని గుణమణి దేవి నీదుదయ
సావధికంబై చనెనో మనెనో ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అ. జనగిరిహరి మంజుగుణాపని
కంజనేత్రమము కరుణించగదే ॥

గురుమణి యతివర చరణకరుహ బం-
భర నరహరిగురు పదభక్తుడనే ॥

12

జంజూటి - త్రిశ్ర

తల్లి గోదాదేవి యభయదాన మివ్వవే ॥

ఉల్ల సుదతి పల్లవకర తల్లజ భూపుత్రీ
ఫుల్లాంబుజ నేత్రీ నవ పుష్పసదృశగాత్రి ॥

మధుకర నమవేణీ మధు మదననిరాణీ
మధు మల్లికశుకవాణీ మంజుల సుశ్రోణీ ॥

కాక ఏకాక్షి ప్రముఖ క్రూరపైన
నీకెటు పలెహృదయమలరె నిజముదెల్పుచానా ॥

పతితావనగుణమణి నే నతికుతుకతమతిని
సతతము నమ్మితి నతిదుర్గతికుడ నీక్షితిని ॥

జననివి నీవెయై యంజనగిరి హరివలెను
కనుగొనవతి కఠినమిట్లు గల్గుటకే మనను ॥

13

జంజూటి - రూపకం

రంగనాథభామినీశ్రీ రమణీ దయరాదా ॥
పొంగుచు నన్నుబ్రోవవె బుధ పుంగవనుతపాదా ॥

నిరుపాధిక జననీ సంబరమా యిది వరమా
కరుణించవు యిడుములచే కనలితి నా తరమా ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అలకాలి సుఫలకాంచిత తిలకా శ్రీగుళికో
అ-సితి నను బ్రోవవె మృదుపలుకుల లేచిలకా ॥

అవమానము వలదు సుమీ సువశీకృతపతికా
భవహారిణి వృషగిరి సంభవకల్పకలతికా ॥

14 ఆనందభైరవి - మిశ్ర

కలయే కలకమలనిలయే లలితహేమవలయే ॥

భామినీ జీవావనే అభిరామ కరుణాయామినీ
నేమసుకటాక్షార్థ వశీకృత నిఖిలజన రక్షైకకామిని ॥

పావని షటకత్వసమ్ముఖ పరమ సాద్గుణ్యావనీ
దేవి తావక జీవనామృత దేవసద్భావ సంజీవని ॥

ఇందిరే సానంద రమణ ముకుంద రక్షోమందిరే
సుందరాలక బృందనిర్జిత శుభగ కందేందిందిరే ॥

సుస్థితే అపరాధసహసం ప్రస్తుతే మైనాస్తితే
నిస్తులాభయ హస్తకుపితం మాస్తు పరమదయాస్తుతే ॥

నాయకీ నరనాథ సుముఖప్రాయకోక్తి విధాయకీ
కోయమితి మత్పరిభవమ్మా కురు దయాంకుశలైకదాయకి ॥

శేషిణీ ఆర్తావనైక విశేషగుణ మణిభూషిణీ
శేషగిరి హరిమానసాంబుజ పూషవత్కృత వేషిణీ ॥

15 కల్యాణి – రూపక

దేహి శ్రీ దేవ్యభయం దేవదేవ్యనిశం ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పాహి పతితపావనిమాం భ క్తహేపహరణె
బ్రూహి సర్వభూతాదిమ పురుషం ప్రతి భువనేశ్వరి
ఈహితఫలప్రదాయకి ఈశ్వరాప్తి సంధాయకి
మోహిత మాయిక నాయకి ముక్తిభుక్తి సువిధాయకి ॥

వర సరసిజ సదనే దరదళాబ్జవదనే
సురుచిర వృషగిరివాసిని సూనృత వాగ్దరహాసిని
దురిత సంఘపరిహారిణి నరవర ఘటన విచారిణి
కరుణా పాంగతరంగిత గంభీర గుణాప్రహాదిని ॥

16

ధన్యాసి - ఆది

మాధవంక్షమే క్షమాపయా మధురాధరీ ॥

సాధుయూధ సమారాధితే జననీ
బోధయమత్కృతే పురుషోత్తమం త్వం ॥

దేవాది దేవం తవదివ్యప్రభాహిదేవ
జీవ దోషం విస్మృత్య స్వీకర్తృకంకరోషి
పావ నిమామపిభర్తృ వీక్షణాదీనం
సేవితాఖిల జీవోజ్జీవనకారిణి ॥

శేషగిరీశ సర్వశేషి మనోజ్ఞవేష
శేష శేషాశనాది సేవక సేవిత
పోషకధారక భోగ్యభూతాంతి మ-
శేషి శ్రీ నృసింహార్య శేషభూతం ప్రభోద్య ॥

17

సురట – అట

రారెచూతాము యతిరాజవల్లితాయారు రాచందమేమందమే ॥
భూరి నూతనభూతపురినివాసుడైన రారాజుపట్టంపు రాణినివేగ ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మేరలేని హొయలుమీర పలుదెరగుల గేరుచుండెడి శృంగారమేమమ్మా
నీరజనాభుని నిత్యానపాయినైన మారునితల్లి వయ్యారము వేవేగ ॥

ముద్దియలారయీ యిద్దంపుమోమున దిద్దిన కస్తూరితిలకము కాంతి
ముద్దులు గులుకగా పూర్ణచంద్రుడనగ పద్దుకెక్కిన యీభామామణిని వేవేగ ॥

భావజ జనకుని పణతిచక్కదనము సేవించి మనమున భావించిననూ
కోవిదవినుత శ్రీ దేవరాజగురుని దేవియైదగు పెరుందేవి తీరనవచ్చు ॥

18 సురటి – ఆది

చూతామురారే యీ చూడికుడుతను శీతాంశుముఖులార ॥

ఖ్యాతిగనభినవ భూతపురమునందు చేతనులనుబ్రోవ చెలగునాతల్లి ॥

ఘనమైన కర్కాటకమున పూర్వపల్గుణి
ననువొందగా పెరియాళ్వారుల యింట
ననబోణి గోదానాయకీ యనతన
మనమలరగబుట్టి మముగన్న తల్లిని ॥

వాసిగలుగు ధనుర్మాసమునను నోము
జేసి ద్రావిడపాట లాసతోడుతపాడి
ఆ సూరియిల యాడ్వారులకనుజయై
భాసిల్లు యీ ముద్దుపణతిని వేవేగ ॥

వింతగరంగని చెంతనెజేరి చే
మంతులు మొదలగు వింతపూలుదెచ్చి
బంతులుగా గూర్చినంతనె ధరియించి
యింతితనదుపతి కిచ్చిన వైఖరి ॥

19

నన్నుగన్న గోదానాయకీదేవీ నిన్నే నమ్మితినమ్మా
మున్నుమున్నుగలేచి వల్లవకన్నియల మెల్కొలిపి వారల
మన్ననలతో జతగూడి మార్గశిమాసమున వ్రతమాచరించిన ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పన్నీకర్కట పూర్వఫల్గుణీయందూ ఉత్పన్నమై తులసీకాననమూలోననూ సుప్ర-
సన్నతను నిరుపేదకబ్బిన పెన్నిధానము సరణి దొరికిన
కన్నమోహముకన్న మిక్కిలి నిన్నుబెంచెను మిన్నుగాంచెను ॥

సంతతముగరంగస్వామికీ తోమాల యెంతో ప్రేమమీరగా
వంతూగానర్పింపా నంతాకన్నా మున్నే కొంతా సేపూ శిఖను
బంతీగా ముడుచూకో ॥

అంతలోనే విడచితండ్రికి మంతరము దోపంగనీవు
వింతముద్దులు గులుకుచును నిజకాంతునకు పూబంతులంపిన ॥

మానుగా యెంబేరు మానూపదేశింపపూని ముప్పదిపాటలా
నానుడువులె నుడివీ నలశేషాచల విభునీ పూరితంబగు పురుషోత్తమ పు-
రిని వెలసిన చూడికుడుతా ॥

20

నను బ్రోవవే తల్లీరంగనాయకీ నతజన శుభదాయకీ ॥

ఎన్ని విధములనైన కృపను కన్నుసన్నలజూచి వెతలను
పన్నుగను కడతెర్చుమిక నీ సన్నిధీ విడనాడనే ॥

మోవి తేనియలొలుకాసొంపుగ తిరుప్పావుబాడిన చిలుకవే
నీవె గతియనిదలచి జగములగావ తిరువేంగళగురూత్తమ భావమున
నివసించి మించిన పావనీసంజీవనీ ॥

రామ సోదరసోదరీ మమ్మాబ్రోవూరంగేశ శాతోదరీ
కామితములనొసంగు కరిగిరి భూమి జేరుచు దాసకోటుల
నేమరక కాపాడు రంగనిభామినీ శ్రీ కామినీ ॥

21

పాలింపవే మాయమ్మ రంగనాధుని పాలిట ముద్దూలగుమ్మా
చాలుచాలును నాకు సంసృతిజాలముం బడిన విధమున
పొలుపొందికలేని నా గుణజాలమెంచ దలంచకే॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

బోటూలతోటిగూడి నోచీదేవకీ పుత్రూని కొనియాడీ
మాటిమాటికి నమృతరసమున తేఁలూరుచు ముద్దుగులికెడు
పాటలను మాప్పదియు బాడిన పధూటికాగుణపేటికా ॥

చల్లానికరుణాఞాలా నాపైవేగా జల్లూము చక్కానిబాలా
కొల్లాలుగ విరిదండలును ధమ్మిల్లమున ధరియించి శ్రీశ్రీ-
వల్లభుఁకర్పించినట్టి మతల్లికాగుణవల్లికా ॥
శ్రీరఁగనాధూసిదేవీ శ్రీనివాస దేశికమణివై
నారసింహ గురూక్తి వృషగిరి జేంభారివలెనే
కరుణను రాణి యేదులబాదనగర విహారిణీ మణిహారిణీ ॥

వందారుజన కల్పవల్లీ సర్వభువనబృందము గన్నతల్లీ
పొందుగను తులసీవనాంతరమందు కర్కటపూర్వ ఫల్గుణి
యందుపొదవిన విష్ణుచిత్తుని నంధనా బుధ.ందనా ॥

22

నాపాలిగం గోదానాయకీ శరణమునీవె శేషాద్రినాయకీ
సాపరాధజనజీవనీ భవతాపతరళ రాజీవనీ ॥

నలివు దీర్చెటి కల్పవల్లివే మన్నారురంగణి మణివల్లివే
పలుకుల నమృతపువెల్లివే దయలొలుకుచూపుల మాతల్లివే ॥
చల్లనివెన్నెల సోగవే వెదజల్లుతావుల పూలతీగవే
పల్లవాస్త్రునిచేతి డేగవే వికసిల్లు కన్నుల లేటిలేగవే ॥
పాలింపునీలంపు మొలకవే తిరుప్పావుబాడిన ముద్దుచిలుకవే
శ్రీలలో ముత్యాలగొలకవే పదుగురాళ్వారుల కులతిలకవే ॥

సారంపు శృంగారగుళికవే అంధకారమణుల దీపకళికవే
శౌరికిరత్నకంచుళికవే ముక్తికారణ రణితకాహళికవె ॥

ఆ పెరియాళ్వారికన్యవే అంగోపనాయకివైనధన్యవె
దీప్తింప నృసింహమాన్యవె శఠగోపార్యహృదయానన్యవె ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆళ్వార్లు

1 కాంభోజి - ఆట

ఎంచవశమౌనా ఆళ్వారుల గాంచవశమౌనా ॥

అంచితముగ శ్రీపతియు బుట్టించుజీవులు జేయు దుస్తర
సంచితార్థములెల్ల తామెడలించి మము రక్షించిరహహా ॥

మేకమీరగా వేదాంబుధి తీరుతీరుగా తరగదదియును
తరచిన నవనీతంబు గొన్న విధంబు వెదకించిరజాయు
శ్రీరమావిభుడే పరత్వముగాంచి మము రక్షించిరహహా ॥

మూటినైదింటిలో నర్ధమూనూ దీటుగానందులో
పాటుగను పదిపదియు నైదిటిదీటుగను ముమ్మాటికీ
తేటపడగను అంఘ్రికింకరకోటికిని కృపచేసిరహహా ॥

వన్నెమీరగా (జగదాధారా తీరులుగా) చెన్నుమీరగ కూ
చనపురీశులై భువినందు నత్యున్నతంబుగ నవతరించి ప్ర-
సన్నులై మమ్మేలిరహహా ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నమ్మాళ్వార్లు

1

చింతచిగురు గొనగదరె అళ్వారు
చింతచిగురు గొనగదరే ॥

చిగురు గొనంగను సిరులివ్వగల చింత
ఇగురుబెట్టి ఓగిరమివ్వగల చింత ॥

ముగురు మూర్తులకు మూలమైన చింత
నిగమగోచరముగ నిలిచియున్నది చింత
ఆగమశాస్త్రములకు ఆధారమగుచింత
పగలు రేయి బ్రహ్మనుతియింపగల చింత ॥

యతులు మునులు ఋషులు ఎన్నదగిన చింత
సంతతము భాగవతులు సన్నుతించెటి చింత
అధికమయ్ని ఫల మన్నియుగల చింత
ఇతర మతములన్ని విడిపించగల చింత ॥

వేదశాస్త్రములందు వెలసింది యీచింత
ఇదిగొ నమ్మాళ్వారు కిరవయ్ని దీచింత
వదలక లక్ష్మణ వరయోగీంద్రులచింత
ముదమొప్పగా ముక్తిఫలమివ్వగల చింత ॥

2

పరమ పదానందభరితులై ఆత్మల
పాలింపుచున్న వారెవ్వరో

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శిరమున శంఖచక్రముగల నాసామి
సేనాధిపతి శఠారందురు ॥

ఈశ్వర కోటి యవతారములలోన
యెన్నిక కెక్కిన ఘనులెవ్వరో
శాశ్వతంబుగ రామకృష్ణు లాంతర్యహా
చారిత్రమనె శఠార దురు ॥

అర్చావతార విగ్రహములలో వికిక్కలి
అయ్ని పూర్తిమూర్తులెవ్వరో
చర్చించ రంగేశ వెంకటవరదుని
చేరికయ్ని శఠారందురు ॥

పదుగురాళ్వారిలోపల ముఖ్యముఖ్యులు
భావించితే పూర్ణులెవ్వరో
మదిలో పరాంకుశ పరకాలాదులలోన
మధురకవులు శఠారందురు ॥

నిత్యముక్తులలోన నియమించు సామర్థ్య
లత్యంత సౌలభ్యులెవ్వరో
ప్రత్యక్షముగ శ్రియఃపతికంతరంగులైన
సత్యము శ్రీ శఠారందురు ॥

ఆచార్య భాగవతాచ్యుత దాస్య మం-
దయిక్య మయ్ని వారెవ్వరో
వాచాయతీంద్రులు వరవరముని కూర
వరులై మమ్మేలు శఠారందురు ॥

3

పాయలేనే సద్గురు నెడబాయలేనే ॥

Forwarded Free of Cost and with the Compliments of the Department of Education Govt. of India, New Delhi

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పాయలేనే సదుపాయము సద్గురు
రాయలైన శ్రీపరాంకుశముని నెడబాయలేనే ॥

శ్రీరంగతిరుతామ్రపర్ణి తీరంబున
వైరాగ్యులైన సుజ్ఞానయోగులనెడ ॥

కారిగర్భమున చిన్నారి వెన్నెలగూడి
చేరితాముదయించు సేనేశులనెడ ॥

రంగగ శ్రీరంగ పురనివాసులకంత-
రంగులైన తెన్నరంగం పొన్నడినెడ ॥

వరదుడౌ తిరుమల తిరవేంగళాచార్య
గురురూపమున శఠగోపచంద్రుల నెడబాయలేనె ॥

4

నిన్నెట్లు బాసియుందురా నా చిన్నినమ్మ నా
యన్న నామమెట్లు బొందెరా
కన్నలేమిదై కడుపునగంటి కన్నులలర మీ కళగనుగొంటి
పన్నుగను సంభ్రమముననుండి తెన్నరంగపతిపొన్నడివంటి ॥

కరుణించి మమ్ము జూడరా గ్రక్కున మమ్ము
కన్నుదెరచి బ్రోవనాడరా
విరులకొప్పు పెం చీకటిరేయు సిరియునాదు కనువెన్నెలగాయు
పదిలక్షల ముఖపద్మము జేయు తరిమినాదు చిత్తమునిండాయు ॥

పరమాత్ముడెట్లు బాపెరా పాలారగించ
వరుదలా యాచన్ను యేగెరా
మెరుపుతీగ బంగరు తిరుమేను. కరిరిపుగతి శృంగారపుకొను
ఋషిపల్కులు వేదమార్గముకొను వసుధగన్న తండ్రిరసికొను ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కలియుగదైవమాయరా తామె వేదాంత
కలిత శ్రీ భాష్యకారా
జలజలోచనసంపదకామిని సలలితశ్రీవైష్ణవ సమభూమీ
అలతిరునగరి పరాంకుశస్వామి అలమేల్మంగ వేంగళంతర్యామై ॥

5

అదుగో నమ్మాళ్వారు పాదములు, మన
కింత్మానందములయ్యిన పాదములూ
సవిశేషనవవిధ సంబంధమున మోక్ష-
మవలీల గనుపించు పాదములూ ॥

కనకము మెరపించు పాదములూ ముక్తికాం-
తను వలపించు పాదములూ
స్థిరతరభయభక్తి శ్రీ భాష్యకారులు
శిరసావహించిన పాదములూ - అల్లదుగో ॥

పరమభాగ్యములిచ్చు పాదములూ శ్రీమహా
భాగవతులు సేవించు పాదములూ
అనిశము తిరువేంగళాది స్వాములను
పావనము జేసిన పాదములూ ॥

విరజపైగలవు యీ పాదములూ తత్వ-
విదులకు దుస్తరమయిన పాదములూ
మునుకొని మధురకవులాది ద్వయనిష్ఠ
మునులాశ్రయించిన పాదములూ ॥

ప్రణవనాదములయ్యిన పాదములూ - దాసం-
పరీహ మోదములైన పాదములూ
తిరుతామ్రపర్ణి నదీతీర తింత్రిణీ
తరువులో నెకొన్న పాదములూ ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తుడనిష్ఠ కరమయ్యిన్న పాదములూ అహం-
కృతులకు దుస్తరమయ్యిన్న పాదములూ
గుదిమెళ్ళ వెంకటగురు తాండవకృష్ణ
సదయులానందించు పాదములూ ॥

6

కారి మారి కుమారుల తోడుక నారీమణి రావే నీవే పోవే
సారె సారెకు తమతిరువడి ఘళ్ళు సంప్రదాయమని చక్కగ దెలిపిరి ॥

తీరుగ తిరుతామ్రపర్ణి తీరమునందు
కోరికతో వెలసి వారు వారున్నారు
వారిజాక్షి వినవే శ్రీనివాసులై సకలలోక
ధారకులై భక్తజన పరిపాలుడై నన్ను యేలినట్టి॥

పన్నుగ ద్రవిడ వేదము పరమ ప్ర-
పన్నులకు భక్తిసారము ఘనము జీవనము
వన్నెమీర మధురకవులవారి శ్రీసూక్తులు విని
కన్నులు దెరచి తమరున్న తంపు మాటలాడిరి ॥

కమ్ముకున్న దోషములను తమరే ఏడ-
జిమ్మివేసి యేలనను కరుణ వెలయ
కొమ్మ వినవె శిష్టహరి నమ్మయాళ్వారులైనట్టి
ఇమ్మహి తిరుమల తాత గురుడమ్మ నన్నేలినట్టి ॥

7

వింతగా తింత్రిణిచెంతను గూర్చున్న హోంతకారి యీతడెవరోయమ్మా
పంథముతో చాల జంతువులను గాచు భాష్యకారు- గురువులే ఓయమ్మా ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నిండుచంద్రుని భంగినుండు అతసిమోము ఆతనిమోము
పండు గాయనెమూడ పణతి వీరెంరే
అంద జాయక నాథమునులకు నిగమార్థమంతయు దెలుపు నమ్మాళ్వారులే ॥

కలికి చిలుకల కొలికి కులుకు కోకిలపలుకు
కులుకుచున్న డితడెవరోయమ్మా
అల మధురకవులు బలికించ పలికిన ఆదినమ్మాళ్వారులే ఓయమ్మా ॥

అరవింద నయనుని యురమందు వకుళా-
భరణ మందురమ్మా నా మర్మమేమే చెలియ
చరణార విందము సేవించవలెనని పరమధర్మమెల్ల బయలు పరచిరోయమ్మా ॥

ఏమమ్మా రాణివాసమువలె నున్నారు
భూమి సంచారము పోడితడెవరే
అలనంబెరుమాళ్ళాదిగా మొదలైన సాములందరు
రాలు చదరు చేసుకున్నారు ॥

బూ రారమాయతిపతి పోలికున్నారు
సాధు సజ్జను డితడెవరే ఓయమ్మా
మోద మలరగ తిరునగరిలో నెలకొన్న
ఆది నమ్మాళ్వారులే ఓయమ్మా ॥

8

వన్నెమీర శఠగోవుల వైభవము వర్ణింప నాతరమా
చెన్నొంది నమ్మయాళ్వారుల తెన్నరంగం, పొన్నడి మొదలైన-
నామముల భూమిలో వెలయు ॥

ధరపాండ్య దేశమున బరగు తామ్రపర్ణి దరిని
కురు కాపురిలోన సురుచిర, కారిసతి నాథనాయకి
గర్భ శుక్తి మౌక్తికముగను

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వరుస కలియుగాది ప్రసిద్ధి వత్సరము వైశాఖ విశాఖాయను
గురుతరం బుగ భాను వారముగూడి దినమున కటకమందున
పరమపద సేనాధినాధుని ప్రబలమగు కళ నవతరించిరి ॥

కానుపు మొదలుగా కన్నులు దెరువక స్తన్య పానమె నిరసించి
దీనత హరిసన్నిధి జేర్చిన చింతమానులో ప్రవేశించి
మౌనులైయున్న ఆవ్యక్తి తలిదండ్రులు మానసంబున యెంచి
పూని పదునారు యేళ్ళవరకును భుజగశయనుని భజనసేయుచు
దాన వారి కటాక్షమున వేదాంతమగు శాస్త్రప్రవీణులై ॥

కూరిమిగా చతుర్వేదములలో అర్థసారములన్ని జేర్చి
ఆరూఢి నాలుగు ప్రబంధములని జేసి ఆత్మల కడతేర్చి
చేరికతో మధురకవుల కుపదేశముచేసి సంశయముదీర్చి ని-
స్సారమనుమను మీరియున్నకుమార్గమతములగెలిచి నిరుపమో
దారతతుద మురవైరి పదములను జేరె ॥

9

తెన్నరంగం పొన్నడి నన్నేలుకోవే ॥
తెన్నరంగం పొన్నడి నీకన్నదైవము లేరు నాయెడ

పన్నుగ కరుణించవే నే నిన్నెనమ్మితి కన్నతండ్రి ॥
సరస భగవద్భాగవతాచార్యులకు వేరేమి లేదని
సరణి దెల్పుటకిట్టి సేవసాయించినట్టి తల్లి ॥

తిరుముడియు తిరుమేను మరియును
తిరువడిత్తామరల యందును
తరతమము లేర్పడగ విగ్రహదర్శనం బొసంగితీవె ॥

గరిమతో మద్దాలితిరువేంకటజగన్నాథాచార్యులు
పురుషకారము వీరిదేయని బోధజేసిరిగనుక యెలమిని ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

10

కాఫి-చతురశ్రి

శ్రీ శాదేశాధిగతేశభావ విఘ్ననాశనా
కేశవప్రియా సేనేశతేనమో ॥

ఏహిబ్రూహిమే హితమనుశాధివాక్పరం-
దేహిమేవరం పాహి మాంచిరం ॥

శ్రీ నిధానా మాననీయశేష భూధరా-
స్థాని శ్రీనిధే సుధీన తేనమో ॥

నారాధారా నారసింహదేశికాదరా
భూరిసత్కృపా పారపాహిమాం॥

11

ధన్యాసి - ఆది

పాహి పాహి శఠరిపు గురువర మాం
భవ్యతర కృపా భరణ జనితరణ ॥

మోహకలితబహు ముఖచపల మనో-
దా హకాస్మదఘ. దమన చణచరణ ॥

పరమపావనై కామల గుణగణ భవవిదూర
దురి తోత్కట గురు సంసరణ సాగరోద్ధరణ, పతిత నర
తరణ వరదయాకర వరదోభవ ॥

పూర్ణగురు పదాంబురుహ మధుమధుర
పూరిత హృత్సరసిరుహ విమల వి-
స్తీర్ణ కీర్తి పరిపూర్ణ కటాక్షో-
దీర్ణ శీర్ణ కలుష విదేహిపరి ॥

దేవ మంత్రగురు తీర్థత్రయ సందీప్యమానవిగ్రహ మహామనీశం ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

భావయామి వృషగిరి హరి సదృశం
కోవిద నరహరి గురుమణి సదృశం ॥

12 శంకరాభరణం-ఆది

శ్రీనగరీ మందిరా మామవ
శ్రీనిధి హృత్కందళా ॥

మానవజన సంతాప తాపహర —
ణానుకూల కరుణాకర బంధుర ॥

పావనావతరణా మాదృశ
జీవనివహ శరణా
దేవ జీవపద జీవనకలియుగ
దేవ సకలగురు సేవితచరణా ॥

కారణనిర్ధారణా తత్పద కంజమధుపారణా
దారి త్రైషణ్త్రయ విషయాంతర
పారవశ్య పాపౌఘనివారణ ॥

మోక్షపదనిధానా సంశ్రిత మోహకృదపదానా
సాక్షాత్సువిహిత సాధన సాధ్యా-
ధోక్షజ దృగమృత వీక్షణపానా ॥

ఆయ పదనిదానా శేషత్వాశ్రయ ప్రధానా
నాయకవృషగిరి నాథ కథా స్వా-
ధ్యాయాధ్యాపక ధ్యేయసుధీనా ॥

దీనావనఘారా వహనసు
దీన నృమందారా
శ్రీ నరహరి గురుశేఖర హృత్సర-
సీరుహసంస్థిత చిదవనధీరా ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

13 సింహేంద్రమధ్యమ - ఆది

నారసారా నమ్మయాళువారే
లేరు లేరు దారిజూపువారెవ్వరు ॥

పారంపర్యోత్తారకా భవబంధోచ్ఛేదకారకా
దూరీకృతాఘౌఘ ధీరోద్ధార ॥

కారుణ్యరసపూరా కలికలుషతమస్సూరా
చారువకుళ సుమహారసకల ॥

కారివరకుమారా కవికల్పకతరునీరా
సారసాక్షనరభారవాహ ॥

నరహరిగురురూపా కరుణారసహృదపాపా
వరదసచ్చరణ చరణకరుహ ॥

శేషనగవిహారా సుమనీషిత ప్రచారా
శేషజననికర క్షేమంకర ॥

14 బేహాగ్ _ ఆది

శ్రీ నగర్యధిపాశ్రితహృత్సరసిరుహ ఖరకిరణా ॥

మానసాబ్జ బహుమానిత శ్రీ వనమాలి విమలచరణా
మానవ సంత్రాణఘృణా
మాననీయ పరమామ్నాయార్థ వి-
తానబుధ వితరణా ॥

4)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అనన్యభోగ్యత్వాకార ప్రథితాశ్రయాధికరణా
అనుగత శ్రీహరికరుణా
అనుభవజనిత మహానందాప్రవణాత్మ సవిస్మరణా ॥

మాధవగుణగణ మధురిమభోగ్య సమంచితస్వీకరణా
బాధకనిర్బాధక సంబోధక సద్గుణపూర్తివిషయ సంపుల్లహృదయవరణా ॥

నాయక వృషగిరి నాథవశీకృత నాయికానుకరణా
శ్రేయక సంధాయక నారాయణ వి-
షయ విరచిత గ్రంథసురత్నబుధ వితరణా ॥

నరహరి గురుమణి పరమకృపాస్పద
నరపాతక హరణా,
వరద దయాపర కరుణాకర మామవ శ్రీ-
కర భవభంజనకర దృక్సంస్ఫురణా ॥

15 సావేరి – చతురశ్రి

కోవిదశ్రీశఠగోప శ్రీనగరీవర సంస్తరణా ॥

భావయామి భవభయసంతరణా
ఆవహదృగ్గవ మవితథకరుణా
జీవనివహ శరణా శ్రీశ తరుణారుణాంఘ్రిసారస
జీవనీయ మధు సేవనరత బహుధారనాప్ర
పావ నావతరణా॥

నరవర శరణాగతజన సం-
సార నిరాకరణా
సూరిజన మనోహారి సుందరా-
కార శౌరిగుణ గణసంస్మరణా ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సారసాక్షచరణా స్ఖలితకపణాఘృణా గుణాలయ
శ్రీరమేశ రతిపారవశ్య ధృతి-
ధారణాది ధీరవాగ్వితరణా ॥

పారంపర్యోత్తారక ధారక భక్తహృద్విహరణా
మారమణీ రమణీయాకారో-
దారా కారత్రయ సంవరణా
భూరివిమతహరణా భువనశరణా తృణా యితవిషయ
చారు వృషగిరి విహారవిశద వి-
స్తార వదనసార సోష్ణకిరణా ॥

16

హుసేని - ఆట

కారిమారకుమారా మీకరంబె ఘనుకనెవరయ్యా
ముమ్మాటికి ఘనులికనెవ్వరయ్యా ॥

శ్రీరమాపతి శేషియతనికి తీరుగల విగ్రహము మీరట
తెన్నరంగం పొన్నడనదగు ॥

చెన్నుమీరు ముదలాడ్వారులట శిరమునెమ్మోము సర్వాంగము
సన్నుతిగాంచిన భక్తిసారులే స్తనయుగంబు మీకు
యెన్నిజూడ భట్టనాథపర్యులురము యెంతోవైఖరిని విఖ్యాతి
గన్న శ్రీయోగివాహనులె కంఠదేశమయ్యా కులశేఖరు
లన్న మీ కరములట పరకాలులే మిన్నయౌనుదరమట భక్తాంఘ్రిరేణు
లెన్నగా నూరువులట పన్నుగా మధురకౌలు
వన్నెగల పాదపద్మములట వరదుడగు శ్రీరామానుజు
లెన్నటికి పాదుకలు మీకట యీశదత్తజ్ఞానవైభవ ॥

వేదసార మీద్రావిడోక్తులను వేడ్కగావించి ప్రాకృతము
లాడియందెరోసి శఠద్వేషి యనగ పేరుగాంచి ఆదరించి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నాధమౌనికి సంప్రదాయమ్ములుపదేశించీ
మేదినివేద విరుద్ధమతంబుల వేగనిగ్రహించి మించితివి
గాదె మహౌదార్యసన్మహిమా పాదితసౌందర్యా సుఖప్రతి
పాదనా కలిదోషనిషూదనా శ్రీనగరిని
పాదుకొని చేతనాదులకిల ప్రభుడవని నిన్నెనమ్మితి
భేదమెంచక నికనన్నుబ్రోవుము మోదమునని పుడోదయాంబుధి ॥

తేజరిల్లుమీసదనము నిర్నిద్ర తింత్రిణేగాదా శ్రీమద్దేవ
రాజదేశికాకారముగాంచి వరంబులియ్యలేదా
పూజనియ్యుడాదినాధుడ నీధర పొగడినవాసామి సూరిస
మాజము జేర్చిబ్రోవ నభిమానముంచవేమీ నీదాస్యమె
నైజముగాజేసి నీపాదసరోజమే కృపజేసి బ్రోవుముగుణ
రాజితా ప్రపన్నైకపూజితా నమ్మయ్యయీ
భూజనములందరును నతసురభూజమననెంతో నలరెడు
నా జనార్దనుని పూజన భాజనవై నీవనుచుగొలిచితి ॥

17

ఆళ్వార్లకృపసేయవే లక్ష్మీనాథ ఆళ్వార్లకృపసేయవే
ఆళ్వార్లకృపసేయు మస్మదాదులకెల్ల ఆధారభూతులైనట్టి శ్రీనమ్మా ॥

కారిమారిసుతులూ కలిదోషాంధకార పద్మహితులు
ధీరులు పరమోపకారులు నస్మదాచార్యులునైననమ్మ ॥

కలియానెచీకటిలో మునిగి దారిగానకయున్నవారమూ
సలలితముగ బద్ధజనులనీడేర్చగా వలనొప్పగా మావకుళభూషణులైన ॥

అతనివిగ్రహసేవా లేకున్ననేమౌనో మహానుభావా
సతతామమావంటి పతితులనీడేర్చు గతిదెల్పెకారణ(రుణ్య)కర్తలైననమ్మా ॥

ఇకనెవ్వరున్నారు మీకన్నరక్షకులు యీ దాసులకూ
సుకరోపాయ సంసూచకులగు మావకుళాభిరాములై వర్ధిల్లుచు ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వేదాద్రిహరిలీలనూ సత్కృప నస్మదామలకీవేళనూ
ఆదినాథాం ఠంగాత్ములగుచు సమ్మోదముతో వకుళామోదులై దనరిన ॥

18

కన్నడ - జంపె

మిమ్ము నే సేవింతునూ
మిమ్ము నే సేవింతుమిగుల నా హృదయమున
నమ్మికొనితిరునగరి నమ్మయాళ్వారే ॥

కలికి చిలుకలముద్దుగులుకు చల్లని పలుకు-
లలరగా ద్రవిడభాషాంతరమునా
తొలుచదువులెల్ల యీయిలశౌరిమూర్తులను
కలయబాడిన మధురకవి ప్రాణనాథా ॥

మరువంపు పవడంపు నెరికెంపు మురిపెంపు
కరమువ్యాఖ్యానంబు సరణిదెలుపా
పరతత్వనిర్ణయ ప్రౌఢార్థములు నాథము-
నులకొసగిన పరాంకుశయోగిచంద్రా ॥

పాపములు కోపములు పైబడిన తాపములు
బాపుచుండెటి పదాబ్జాతములయందు
మాపాలి భవిష్యత్కృపారూపంబుగా వచ్చి
కాపాడుచున్నట్టి కరుణాపయోనిధే ॥

వగగుప్పు నలుపొప్పు వలచొప్పు నెరిగొప్పు
పొగడపువ్వులదండ పొలుపుమీరా
భగవంతుడగు విష్ణుపత్నికై వడిమిగుల
జగములన్నియు బ్రోవజాలునాస్వామి ॥

సతులు ధనధాన్యసంతతులు సుతులున్ను

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

హితులు గతియనుచునున్న దుష్కర్మినస్సూ
ప్రతివాదిజనలోక ఉభయవేదాంతార్య
గతిబ్బానిచ్చి రక్షణజేయుతండ్రి ॥

19

నాపాలి శఠగోపనాయక నన్నెట్లు కాపాడి దరిజేర్చరో
పాపములకగ్రేసరుడ నిరతాపరాధిని చంచలాత్ముడ
కోపగించక మీపదాంబుజ ప్రాపుజూపుమి శ్రీ పరాంకుశ ॥

నిన్ను నేనెరుగక యెన్నో జన్మములెత్తి
యెన్నాడు సన్మార్గమెరుగాకను
బన్నముల బొల్పడుచు తిరిగెడు
నన్ను కనుగొని గారవించవు
వెన్నుదవు తెన్నరంగం పొన్నడి ననుగన్నతండ్రి ॥

మూటిమర్మముదెలసి మూటిగణగించి మూటిని నామది చాటగను
మాటికిమాటికి వాక్సుధారసందివము బోధించి య్యాశిత
కోటితో వరగూర్చినేలిన కోట్యనంగ స్వరూపసుందర ॥

వరవర యతిమునివరుల గొలచినరీతి
సరసరామానుజార్యాంఘ్రులై
స్థిరముగ మదినిల్పి మాదృశదీనులకు ప్రాభవము గోరి మీ
చరణయుగళము కరుణనొసగిన గురుశిఖామణి సార్వభౌమ ॥

వలనాప్పశిఖిగోత్ర వంశాబ్ధిచంద్రులై యిలలోన నావంటిహీనులనూ
తొలుతజేసిన దోషజాలము తొలగిపోంగజేశి ఘుక్కిలి
సులభమగు సన్మార్గసరణిని జూపియేలిన సత్కృపాంబుధి ॥

20

నిన్నెన్నడు సేవింతును కన్నులుచల్లబడన్ ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నన్నలయించిన శఠరిపునాయక మౌళిమణి ॥

హిమకిరణములను వికసించిననవ వనరు-
హముల సిరినెనసి మరందరసముల వినుతలదా-
హములన్ పనిబడజల్లార్చిన తమ పదపల్ల
వముల చెంతను పనివిని అనుభవరసమున మునిగిమదింతునహో ॥

కోకనదచ్ఛవి మాకౌనశ్రీకర కాషాయంబులచే కళగులుకుచు జ్యావా-
ద్యాకారములెల్లవ పైకినెసంగి త్రిదండ వ్యాకులము ద్రిలదగు మీ
యాకారము కరణత్రయమునేకముగా ప్రియతన్ ॥

మణిమయశేషాద్రి కలహమంటపమరకతవర్ణని
గుణవరమళములకెంతయు కొనకొనివికసనముల్
గణుతి-పగనెంచని సుముఖంబనగా వెల
యును దా కష్టములు ద్రోలి నృసింహుణి కరణకుపదమై ॥

21

తాళగలనా నిముషము బాయగలనా
తాళగలనాలంన మా నమ్మాళ్వారుల దేవగానము
బాలగతులను ననుభవించే వ్యాళనావిభుగలియక ॥

మధురలో తిరునవతరించిన మంచికృష్ణుని దివ్యగుణముల
మధురములు మధురములుగావటె మాటిమాటికిని ॥

మధురమే వకుళాభిరాముల మహిమ యెప్పుడుబాడుచుండెటి
మధురకవులనుదలచ నతిమృదుమధురమౌనటె కోమలి ॥

నాధనాయకి సుతుని నామము నాదునాలికె నాదవిసంతలో
శ్రీధరుని నామామృతాబ్ధులు చెలుమలై దనరెన్
సాధుజనులకు బోధనమృత రసంబులూరగచేయు ఘానన్న

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

బోధగలిగిన సురుని నామము బోయినటవే కోమలీ ॥

స్వామియగు మణవాళమాములు సరసలక్ష్మణయోగిచంద్రులు
మామునార్యులు నాథమునులును యామునులకొరకై
తా ముదాస్యముజేసి తమతమదాసులకు కృపజేసినపుడె
యామునులె వానాద్రిమునులై యడియనేలిరె కోమలీ ॥

22

చిన్నారిపాదములు సిరమున మోపవె శ్రీశఠారి నా
కన్నుల పాపము కడకుబోద్రోలవె శ్రీశఠారీ
యెన్నెన్నిదోషాలు యెరిగిజేసితి నేను శ్రీశఠారి
యెన్నతరమా మీగుణములెన్నటికైన శ్రీశఠారీ ॥

రామసోదరుపాదా రాజీవమదభృంగా శ్రీశఠారీ
స్వామి పూర్వార్యులపాదాబ్జములె నా శ్రీశఠారీ ॥

ఆకారత్రయము నీఆకారముగదవె శ్రీశఠారీ
ఏకాక్షర మీకు ప్రాకారమైయుండు శ్రీశఠారీ ॥

చరమశ్లోకము మీకు చరణకమలములెపో శ్రీశఠారీ
చరమచరమముమీకు చారిత్రముగదవె శ్రీశఠారీ
తిరుమంత్రము మీకు తిరువుపుళ్ళముగదవె శ్రీశఠారీ
అరయగద్వయమాది అద్భుతవాక్యము శ్రీశఠారీ ॥

చేకొనినన్ను చేయివిడువకువె శ్రీశఠారీ
స్వీకృతమగు పరసిద్ధధర్మముమీరె శ్రీశఠారీ ॥

23

శఠగోపాస్వామి రావె ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చటుల మణిపటల ఘటితపాదుకలు
తటకుననాడు మకుటముననిడగా ॥

క్రమమరుదుగ నిజపదపంకజముల
వెరువకుమని నావెన్నుచరపగా ॥

పరమచరమ ద్వయ తిరుమంత్రార్థ వి-
వరణము పదకింకరులకుదెలుప ॥

మిగులతగులమెగనె గడుకృపనుహా
పగః భిమతములు నిగుడగ నిడగా ॥

రతిమతి జగనంపల్లినివాసా
చతురకుచనపల్లి శౌరిగతిగనె ॥

24

పెరుగోయమ్మ పెరుగు - పెరిగినదుర్గుణమరుగు ॥
పెరుగుగొనరేమది కరుగును తిరుగును
పెరుగె పరమపద మెరుకపరచరె ॥

చాలారుచిరం పెరుగు సర్వాధికారులనెరుగు
ఏల పెరుగుగొనచాలరు ఋక్కడ కాలునిమాతల గండముదప్పును ॥

అతిమధురంబిది పెరుగూ దోషాదులబల్లలు కరుగూ
అతులితముగ ద్రావిడవేదార్థము యతిపతిదాసులకతిమోదంబిడి ॥

పురుషార్థంబిది పెరుగూ సత్పురుషభోగ్యములనెరుగూ
గుములద్భుత అంగుళిపరిమాణము నరులకొరకె తిర్నగరిలొ వెలశిన ॥

కన్యలార శ్రీరంగతెన్నరంగం పొన్నడి పెరుగూ
కన్నతండ్రి వెంకటకృష్ణార్యులు సన్నిధిపెరిగిది సత్యముసత్యమూ ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

25

సాటియెవ్వరుగలరు శఠగోపమునికి పాటించిచూచితే భవ్యగుణములకి ॥

తావట అనంతావతారమగుచింత లావట నితాంత కమలాకాంతుచింత
దేవుడట తిరుమలకుదిగిన మధుహంత నావంటి నీచుబ్రోచుటయంటె వింత ॥

శ్రీమలణచు మూలమను రాజనునుయవ్వ రమణతాదూతయట రాయంచగువ్వ
కొమరొప్పవిష్ణుగుణకథలట తనకుబువ్వ సములులేరసిచాట జగతిగలరవ్వ ॥

అరయ శేషాశనుండట తనకుగురుడు ధరణినట మధురకవివరుడు కింకరుడు
నెరయనాత్మట పరాత్పరుడు ముకహరుడు చరణంబులట జగద్గురుకుయతివరుడు॥

26

నీదుసన్నిధిగాంచ నీయవనిజనులు కడతేర్చవే ఘన
గాధలందరు గాంచితిరి(ని) మోదన కడతేరరే ॥

చిత్తమందున నీపదాబ్జము చిత్తమునసేవేదవే బల-
వత్తరంబగు నీప్రసాదము బడయిడుములజాలనే ॥

రంజితాఖిలమౌని నివహాశరణ్యా బుధసంజీవనా పర
భంజనాఖిల లోకపాలక భక్తజనసంభావనా ॥

కారివరసుత వకుళభూషణ క్రూరదురితనివారణా - వర
పీర గిరిపతి వెంకటార్య సునారసింహ సుపోషణా ॥

27

శ్రీ శఠగోపమౌనీ సంశ్రితజనముసిఘన ॥

శ్రీశకృపామృత సేవనపరిగతకౌశల సుమహిత దేశికవరనుత ॥

వెన్నునిపదములు తిన్నగగొలుచు ప్ర-

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పన్నజులు మాకన్నతండ్రివిక ॥

బోధగొనుచు నుద్గీథాఖ్యను వెయి-
గాథలచే యారాధనసేయగ ॥

భూతనగర యతినేత్ర మధురకవిలా-
తతపదహిత భూతులైరి యిక ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తిరుకచ్చినంబి

1

తిరుకచ్చినంబీ మిమునే
జెందితి కృపావలంబీ
విరుద్ధాఘభవ విరుద్ధుండనే ॥

ప్రధానాత్మగుణ విధానాతిశయ
తధానాత్మబుధ విధానంబవని ॥

విరాజధ్వజు దరాతిఘ్నుడార్త-
గుండు మీకరాంతస్థుడని ॥

అశేషత్వజ స్వశేషత్వజ
విశేషాద్రి రాడ్విశేషార్థివని ॥

పదాబ్జాశ్రిత సముదయంబులకు
సదామోక్షఫల పదాన్యుండవని ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శ్రీ రామానుజులు

1

అష్టాక్షరి చౌకిలోన
చతురక్షరి పట్టెమంచం
తోయమాల పానుపుపైనను యతిరామానుజ
యొకయాచార్యులు పవ్వళించిరి ॥

మొదలబుట్టె తిరునహరిలో
తీగబారె తిరుక్కోవళ్ళూర
కాయగాసె విష్ణుకంచిలో, యతిరామానుజ
పండుపండె పరమపదవిలో ॥

వెలుగులేని త్రోవ యాలా
మరుగులేని ఇల్లు యాలా
గురువులేని[illegible]ని జన్మము, యతిరామానుజ
మోక్షమెట్లు దొరకబోవును ॥

ఆచార్యుల ఎరుగనట్టి
యాచండాల మోటుతనము
నీచుడ నన్నేలుకోవయ్యా యతిరామానుజ
త్రోవజూపు అడియేణికైన ॥

మహిమీద ఇల్లుగట్టి
మంటిదొంతరాలె పెట్టి
మరచి నిద్రబోయినంతతో యతిరామానుజ
మన్నుమణ్ణై గలసిపోయెను ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చింతమాను తొఱ్ఱిలోన
పంచవన్నె చిలుకలున్నవి
అందులొక్క గండుచిలుకయు యతిరామానుజ
పరమపదవి బాటలడిగేను ॥

కొండలెక్కి చూచితేను
కానరాదు పరమపదవి
చరమకొండలెక్కి చూచితె యతిరామానుజ
చేరవచ్చు పరమపదవియు ॥

రంగధాముని కొండలమీద
బంగారపు గుళ్ళున్నవి
బగారంపు గుళ్ళలోపల యతిరామానుజ
భాష్యకారుల తేజమున్నది ॥

2

ఎవరు రక్షకులు తెలుపవే
ఓ మాయమనస నీకు ॥

ఎవరు రక్షకులు నీవు యెరుగవటవె తెలిపెదను
ఉవిదరో శ్రీపెరుంబూదూరు ఉడయవరులకన్న మిక్కిలి ॥

తల్లిదండ్రులనుచు నమ్మితె ఒక క్షామమునకు
ఎల్లజనుల కమ్ముకుందురు
కల్లబాంధవులు సుతులు కలిమిబలిమి గలిగినపుడె
యెల్లపనులు జేప్పివారు యిల్లువెళ్ళగొట్టెదరు ॥

అన్నదమ్ములని నమ్మితె సుగ్రీవునిల్లు
అన్నవాలి యెల్లగొట్టడా
మిన్నుమన్ను యేమి యెరుగ-

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కున్న రావణుడు ఎన్నితే
చిన్నబోయి విభీషణుడు శ్రీహరినిచేరిబ్రతికె ॥

సతికి పతేగతని నమ్మితే అలద్రౌ-
పతిని సాటివారు భంగపరచగా
చతురులైదుగురు పతులు
సతిసి జూచుచుండిరిగాని
మతినివూహించి వొకరు మాన్పలేరైరి తుదిని ॥

దేవతలనమ్మబోయితే ఒకవేళ పూర్వ-
దేవతల పూజజేతురూ
కావరించి మకరి కరిని కాలుబట్టి యీడ్వగనే
కావుకావుమనిన యెవరు కావలేరైరి యొకరు ॥

ప్రకటముగను సూర్యచంద్రుల నమ్మబోయితె
పగలురాత్రులనక తిరుగగా
ఆ ఖరులైన రాహుకేతులనెడువారు అడ్డుపడితె
వక కళైనలేక తుదినివణిగి భయమునొందిరిగద ॥

పురవిదారినమ్మబోయితే మహాత్ముడైన
భృగునిశాపమునకు జిక్కడా
వెరపులేక తండ్రియైనవిధిని శిరముద్రుంచినట్టి
హరునిబ్రహ్మ సకరుణ ఆదరించి పోద్రోలెవారు ॥

అల్లచతుర్ముఖునినమ్మితె శతమానమునకు అ-
ఖిల ముడిగి పరిణమించునూ
తెల్లముగను బ్రహ్మాదిదేవతల సుద్దులన్ని
అల్లశాస్త్రములు చదివి యుల్లములోనమ్మబోకు ॥

మంచిదని రమేశునమ్మితె స్వకీయమైన మా-
యచే సృజింపజేశెను

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అంచితముగ తామెరక్షించవలెను ఉదయపరుల
ఇంచుకైన పాపములపెంచక లక్షించేవారు ॥

చాల జన్మాదులెత్తగ ననుజూచి తామె
తెలియ ప్రేమతోడసూ శ్రీ-
శైల పూర్ణులైన శ్రీనృసింహగురుని కృపను
యేలి మంత్రమర్మమానతిచ్చే గురునికన్న మిక్కిలి ॥

3

కాగలపనులెల్లకానీ వచ్చే
రాగలనిందలెల్లరానీ బెగడి
పోగలకర్మమెల్ల పోనీ
మాగతి యతికులమౌళి యెన్నెనగాని ॥

జ్ఞానహీనులకు నేలోగేనా యతిఖూనాయక మీసొమ్మునేగానా
శ్రీమతేరామానుజా యనక నేమానేనా యీ
నేమము నేమరచేనా యెన్నెనగాని ॥

ఇతరులకాత్మశేష పరచేనా దు
ర్మతులైన నరులకు నేవెరచేనా మీరి
సతతమైనబుద్ధినే విడచేనా వో
యతిరాజ మీకృపనేమరచేనా యెన్నెనగాని ॥

పట్టైన మీతిరువడిఘళ్ళపట్టితి పట్టి
దట్టంపు ప్రకృతి విడగొట్టితి కొట్టి
గట్టిగయమునికి బొమ్మగట్టితి కట్టి
దుష్టపాషండుల నెత్తిమెట్టితి యెన్నెనగాని ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

4 పంతువరాళి

లేదు మోక్షమిక బ్రహ్మాదులకునైనా
మాద్రైవ నెంబెరుమానారనక గాని ॥

మూడుగుంటలబడక మొనకు పెంచినగాని
మూటిలోపలిమర్మములు విడిసగాని
మూటిదెలసినగాని మూటిగెలిచినగాని
మూటిలోపలితత్వముడి విడినగాని ॥

పంచాభిమానములబట్టి కాల్చినగాని
పంచతత్వముల లోబడవిడినగాని
పంచమోపాయరుచి పణతిదెలసినగాని
పంచబాణునివలల బడకున్నగాని ॥

పదిటితేపులను పదిండయ్యిన్గాని
పదిరెండువెతల తాబడకున్నగాని
పదిటవేంకటశైలపతిని గొలచినగాని
పదినెనమిదింటిలో బడివిడినగానీ ॥

5

రాజ మాయతిరాజజియ్యరు రావెగురుకులరత్నమ
తేజవినుతబిడౌజ విబుధ సమాజతారకచంద్రమా ॥

పరమపదమునశేషుడై యిల ప్రబలెభూతపురంబున
గదిమఆసురికేశవార్యులు గన్నవరవరనందనా
సరసయాదవువద్ద శాస్త్రముచదువుకొన వున్నందున
పెరియపెరుమాళ్మైన వరదున్ప్రేమచే మహినందున ॥

6)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మొదటి యుగమునననంతుడై ముదముదపగా పెంపొందవగా
సదయరెండో యుగము లక్ష్మణస్వామిగా బ్రహ్మప్రేమగా
వదలకను ద్వాపరమున బలభద్రుడై పెంపారగా
తుదను కలియుగమందు శ్రీరామానుజాయని పేరుగా ॥

ఎల్లగాగలవుసుకధరపై చల్లి వెలువలచాతిరే
డిల్లికినివేంచేసి తురకలవల్లభుతో వాదించిరే
శల్వపిళ్ళనుదెచ్చి యదుగిరినిల్లునిలిపిన తండ్రులే
కొల్లలుగవరమిచ్చి దాసులనెల్లనేలిన దాతలే ॥

గోపురముపైకెక్కి మంత్రముకొల్లలుగ వెదజల్లిరే
ప్రాప్యమని యాబ్రహ్మరాక్షసిబాపి శ్రీవిలసిల్లిరే
ఏపునను మూగకును మోక్షముజూపి ఖ్యాతినిమించిరే
ప్రాపనుచు శ్రీభాష్యమీధరలోపలను ప్రకటించిరే ॥

వకుళభూషణులంఘ్రులై హరివంశజుల మన్నించిరే
ఇతరమతులకు మహిమజూపియు విష్ణుమంత్రముదెలిపిరే
సకలమతముల సారమెల్లను సంగ్రహము గావించిరే
అఖిలముగ కృష్ణాదిశ్రీ హరి నిష్ఠలోపల నిలిచిరే ॥

6

ఎరుగుడీభావార్థవేత్తలు యెరుగదగినవి త్వరపడక శ్రీ-
హరికి విశిష్టాంగమగు మునిచగణమయుని ప్రభావము ॥

సోదరుని అభిముఖుని జేసెను సోదరీతలపమరజేసెను
సోదరీకృత దాస్యముడిపెను సూరులెన్న ప్రభావము ॥

సుతునిచే యీడుద్ధరించెను సుతుడనన తానిర్వహించెను
సుతునిమహిమలు దెలియగా గురుసుతులనేలిన భావము ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఒకరికిని వసనములు యొసగెను యొకరి వసనమ లపహరించెను
ఒకరినందరి మైలవసనములునుమ జేసినభావము ॥

అబలనొకలె నెపత్రయంబున ఆబలనడిగె శ్రీనగరియెంతని
అబలచే గురునర్థమొకరికి అమరజేసిన భావము ॥

గురుని యాజ్ఞకు మీరిమించెను గురునిభావార్థములె తెలిపెను
గురువునకు గురురూపుడాయెను గురుతరప్రభావము ॥

ఒకరిసొమ్మై నిలచియుండెను ఒకరి సొమ్ములనపహరించెను
ఒకరికిని సొమ్మొసగి మరివేరొకరి సొమ్ములుబాపెను ॥

స్థలము కాయమన్న శుద్ధులు సహజమని తానడచిచూపెను
అలరుగా చేతనులకొరకై అడియనేలిన భావము ॥

7

ఆది

శ్రీరామానుజ కామధేనువిచ్చటికి వేంచేసింది సేవించరే ॥

శ్రీరమాధిపకారిసుతులనె శృంగసంగతమైతనర్చుచు
భూరిప్రణవోద్వాలవాలము పొంగియెత్తి చెలంగిహుమ్మని ॥

కూరేశకురుకేశ గోవిందాంధసనె ఖురచతుష్కము బెట్టుచు
ధారుణిగల యర్థదర్శనస్థాపక ధర్మలంఘన సేయుచు
వారక శ్రీభాష్యవాక్యములనియెటి అంబారవము సేయుచు
శారదకు శ్రీమాడికుడుతకు సూరిజనులకు ప్రణవమొసగుచు
సారతరమై శిష్యపథమున శాంతిరసమనె నురుగులొసగుచు ॥

పంచసంబులనెటి కంచెలోగల యర్థపంచకపురిమేయుచు
చంచలపరవాది సిద్ధాంతిడిన్నెల చెలగికోలలాడుచు
పంచమోపాయార్థ ఫలరసజలముల పానముసేయుచును

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పంచసంస్కారముల చీత్రితపరగ పరవ్యూహాదద్వైవత
ప:చతరువులనీడలను వసియించి ద్వయమనె నెమరుపెట్టుచును ॥

పరవరములనె వాత్సల్యమును వివిధవత్సమును నాకుచు
స్థిరతరచతురక్షరి పూర్తులనియెటి చన్నులుచేపుచును
స్థిరముగ చరమార్థసిద్ధాంతంబనె క్షీరధారలు గురియుచు
వరదుడగు శ్రీరంగభట్టరుగురుడు శ్రీ రమ్యార్యుడనియెటి
సురలకీప్సితదాయకంబనె సుకృతదుష్కృత ధూళిద్రవ్వుచు ॥

8

యతిరాజా యతిరాజా ఓ యతిరాజా
నతజనకల్పభూజా యతిరాజా ॥

ఇతరమతములన్ని
ఇలపైని బారదన్ని
మతులు దెల్పితిరేకొన్ని ॥

పంచసంస్కార విధుల
మించి యేలితిరి బుధుల
ఎంచెదను మీకథల ॥

భువనశైల నంతరాళ
భూరివాత్సల్య శీలా
అవిరళ మతిజాలా ॥

తిరుమల శోభనాద్రి
గురుడవీవై మమ్మరసి
బ్రోచిన శ్రీ మద్యతిరాజ ॥

ఇందిరాలలోనె నేడు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నందనందనుడున్నడు
ఎందుకంబ్బుమీనా తోడు ॥

9

రాజా! శ్రీభూతపురీ యతి-
రాజా నిజఆశ్రితజన సుర-
భూజా సన్మానిత పాదాం-
భోజా వరనిర్మల సమధిక
తేజా ఆ సూరికేశవ త-
నూజా ఘనసజ్జనహృత హృ-
త్పూజా శుభదాయక సద్గుణ-
భాజా పరభంజనహృత కృ
త్రేతా రామానుజ రామానుజ రామానుజ ॥

అన్నా! నీమహిమలు బహుగా
విన్నా శ్రీ పూసూరికి పని-
వున్నా నీయడుగులునే పొడ-
గన్నా నను కరుణించను నీ
కన్నా ఘనులెవ్వరుభువి లే-
రన్నా నీ కృపకాశించి-
యున్నా రామానుజ ॥

అంటీ నీఅవతారము గను-
గొంటీ నీగుణములు చాల
వింటీ మీతిరువడిఘుళ్ నే-
గంటీ మరియితరము లెరుగ-
కుంటీ కృపశాయను మరిమీ
వంటి బలవంతులుభువి లే.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రంటి నీకు దయనీయుడనను-
కొంటి నీకృపకాశించి
యుంటి రామానుజ ॥

మీరూ ! ఓ ఎంబెరుమా-
నారూ మీరౌతరించిన-
పూరు అది పెరుంబూ-
దూరు మీరూపము చక్కని
తీరు మీతిరువడిఘళ్ మది
గోరు మీరు దోషభోగ్యులై-
నారూ రామానుజ ॥

మించి ఆ నిత్యవిభూతి
నుంచి యీభూమికి ప్రవే-
శించి పూదూరను అవత-
రించి నీవు వేడుకతోడను
కంచి యా వరదునిసన్నిధి
గాంచి యీచేతనుల కటా
క్షించి రామానుజ ॥

అంతా నీవున్నది లోక-
మంతా నేనున్నదయితె మీ
చంతా మీరు మూకకుతెల్పిన
వింత నేవింటినిగద గో-
రంత ఈసంసారము సొగ-
సంత దీనివిడిపించుట మీ
కెంత దీనిజూడగ పరుల
పొంత రామానుజ ॥
రమ్మీ నీకునమ్మిన సొమ్ములు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సుమ్మీ నాలోపల బలువుగ
క్రమ్మి వేధించెటి పగతుల
గ్రుమ్మి నీథ క్తిబలము నా
కిమ్మి మీ తిరువడిఘళులే
నమ్మి నిబ్బరముగనున్నా
నుమ్మి రామానుజ ॥

చూడు నీ మహామలకెవ్వడు
యీడు ఈ వుభయవిభూతుల
లేడు మీరు గోపురమెక్కిన
నాడు తిరుమంత్రము సాటిన-
నాడు మా గురుడేగనుగొ-
న్నాడు నాగతినీవే య
న్నాడు మీ కృపతోడుత నను
జూడు రామానుజ ॥

లేదా మీకృపనాపై నన
రాదా మీకు వాత్సల్యత
లేదా మీకొనచూపులునా
మీద ప్రసరించగలిగితే
గదా నేధన్యుడనవుటకు
నాదా మీదాసుడననుకో
రాదా కరుణించవయ్యా మ్రొ-
క్కెద రామానుజ ॥

అయ్యా ! శ్రీ భూతపురందర
జియ్యా మీ తిరువారాధన
జెయ్యా మీ తిరువడిఘళ్ మా
కియ్యా మీ పేరటివాడ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నయ్యా ననురక్షించగద
వయ్యా మా గురుడే రామాను
జయ్యా రామానుజ ॥

10

పాతకహర మీరిపుడు ఖ్యాతిగ అవతరించిన
భూతపుర మేపుణ్యమొందెనో ॥

యతిరాజా ! ఆసూరికేశవనందనా !
పంటుగపురుషోత్తముని వాహనముగనెక్కిన
పంతమేమొ పలుకరించవె ॥

మతోద్ధారక మిమ్ము సుతునిగాగన్నట్టి కాంతి-
మతి యేమి వ్రతముజేసెనో ॥

మోదముతో వేదార్థములుచదువు మీకుజెప్పుచున్న
యాదవదేజపము జేసెనో ॥

రామానుజాచార్య మీరురాజుబిడ్డను రక్షించ
భామ యేభాగ్యముజేసెనో ॥

కొల్లలుగా మిము బహువుల్లాసముగాజేసిన పత్తి
కుల్లి యేమూల్యమునొందెనో ॥
కొంగుపిరాట్టికి మీరు అంగుగా పాదుకలొసగిన
అంగన యేసంగతిగనెనో ॥

వెల్లలుగ వేంచేస్తున్న శల్వపిళ్ళనుదెచ్చి
ఢిల్లిరాజే ధన్యుడాయెనో ॥

ప్రజ్ఞతో వాదించబోయితె సుజ్ఞానమేమొ తెలిపితిరి
యజ్ఞమూర్తే ధన్యుడాయెనో ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శేషావతార మీరిపుడు చేసిన పిళ్ళవెరుంగా
దాసరేదాస్యము జేసెనో ॥

రంగపతిపాను పాసి పొంగుచు జగమెల్లసాటి
మూక యేమూల్యము పొందెనో ॥

పూనియున్న నాదోషము పోవదోలిన కొండిన్యరా-
మానుజార్యులే వీరలూ ॥

11 శ్రీరాగం - ఆట

మతోద్ధారకులంటిన మాయావా?
మతమె ఖండి స్తిరంటిన బ్రహ్మరాక్షసిని
హతమెజేసితిరంటిన మూగనుగాచి
హితవుదెల్పిన మాయిలయాళ్వారంటిగాని ॥

పంచసంస్కారకటాక్ష పరిపూర్ణకృపాభావ-
ముంచి నూటయనమిది మేటితిరుపతులందు
వుంచి తమముద్రలు వుభయవిభూతులందు
పంచిపెట్టియేలిన శ్రీ భాష్యకారులంటిగాని ॥

పంతములాడితిరంటినా గోపురమెక్కి
మంత్రమే సాటితిరంటినా మూడంగుళములు
వింతగా విడిపి స్తిరంటినా అడియేణి
సంతత్రదవిడవేద సరసూడవంటిగాని ॥

పాషండచార్వాక బౌద్ధమతములన్ని
శేషావతారమై చెరిగి వధించి తమ
దాసానుదాసుల దయతో బ్రోచినట్టి
ఖాసికెక్కిన లక్ష్మణాచార్యులంటిగాని ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

బాస జేసితిరంటినా ఇంవ లో శ్రీ-
భాష్యముద్ధరి స్తిరంటినా చేతకులకు
శేషమేకృప జేస్తిరంటినా అకియేణి
దోస -లన్నియు పారదోలి యేలితిరంటిగాని ॥

కపటచేతనలనుగాచి రక్షించియు
ఉపకారులై అవతరించి పూదూరిలో
అపరిమిత చరమార్థమంత్రములు
కృపజేసియేలిన శ్రీగురురాయలంటిగాని ॥

చపలరహితుల టినా శిఖదాల్చిన
తాపసులేమీరంటినా లోకముల యంద-
ధిపులే మీరంటినా మోక్షమున క-
ల్లపుడె సోపానాళినమరి స్తిరంటిగాని ॥

12

ఏరీతిమిము జూడగలను మీకు
మీరై నను బ్రోవవలెనూ
శ్రీరామానుజధీరా కరుణైక-
సారా ననువీడమేరగాదు సుమ్మీ ॥

ఎందాక ఏవురుఘనులు సేయించు
కుందురు తమపనులు
కొందరు నామీదకనులు బెట్టు
కుందురెప్పుడు గురుజనులు
ఎందైన ననుభంగ మొందించవలెనని
పొందికతోడ యుందురారుగురు
సందులేదేవేళను తలచుచున్న
ఘుందుగ నీపాలను 'ంధ్రులోన

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మందభాగ్యురాలను యేయెడనైన
సందుకొని మీరచనువియ్యవలెగాని ॥

గడవగరాదుప్రాకారము మార్గముగాన
బడదు దట్టపుట ధకాంపూ
ఎదతెగదేటవికారము హృదయసఖి
గడపదు నామాటప్రకారము
పుడమిలోన నాతోటిపడతులు మేలుకో
బడి బడి చిడిముడిబడువారెకాని ॥

ఎక్కడి హితవరిదాననూ ఎవ్వరి
మాటవినని దురభిమానను యీనెలవు
లెన్నడు తెలియనిదానను యే
మెరుగని జడురాలను జాలిబడి
యేలితెగాక !

పతియైతె మాయలమూట మొదటినుండి
యితగాడు మీకుసయ్యాట
మదినుంచుకొనుమి నామాటలేదింటిలో
వెదకిన సౌఖ్యమేనాట
చతురులుమీరె సన్మతిజేసి మరుగబెట్టితిరి క ॥

మీకన్నగతి వేరెలేరు సంగతుల ది-
ద్దుకొను మా మీశుభగుణతతుల ప్రొ-
ద్దుగను మా శేషాచలసతత శ్రీ నారసింహశఠగోపమునిరూప ॥

13

నేవున్నవునికికి నాలోననవ్వుచు భాష్యకారా నా
భావములోపల పరితాపమొందితి భాష్యకారా ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

త్రిపచారంములకు నే నాలయమొందితి భాష్యకారా నా
నెపములెన్నక కావమీకె చెల్లునయ్యా భాష్యకారా ॥

సంతుమాలినచిత్త యీదేవ్వరైతిరే భాష్యకారా నా
వంతుదీరిచి మీచెంతనిలుపరయ్యా భాష్యకారా ॥

ఇంతకాలమునన్ను యిక్కడనుంతురా భాష్యకారా నా
అంతరంగమంత అక్కడనుండగ భాష్యకారా ॥

ఈ ఘోరసంసారమేలాగు వేగింతు భాష్యకారా స్వామి
ఈ చపలదేహము యెన్నడు వదులును భాష్యకారా ॥

ఈ వేళగనుకనను విరజదాటిస్తిరే భాష్యకారా
సావధానముగ మీ సేవజేయుదునయ్యా భాష్యకారా ॥

చెన్నుపాటికృష్ణశేషాద్రిఅయ్యా శ్రీభాష్యకారా నన్ను
గన్నయ్యా పూదూరవున్నయ్యా యతిచంద్ర భాష్యకారా ॥

14

యతిరాజవర్య సంతతభాగధేయ మామయ్యరావే నే
నితరమెరుంగ సద్గతిజెందజేసి నన్నేలుకోవే ॥

భాగవతులనెల్ల పరిభవించి నేబ్రతుకలేనే
ఏగతిగానక దోసనముద్రము యీదలేనే
రాగముతో తుచ్ఛభోగములకు నేనేగలేనె గురు
త్యాగముజేసె తామసులనుగూడి నేనేగలేనె ॥

పుట్టిపుట్టుచునే గిట్టుచునిడుముల బొందలేనె యీ
చుట్టాలకొరకై చెడ్డపనులు తలపెట్టలేనె
పొట్టకుగాపట్టిసట్టుజెంది కొంగుబట్టలేనె యే
తట్టునైనా శ్రాద్ధతండులముల మూటగట్టలేనే ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కులగోత్రములనె గోతులలోబడి కూలలేనే
యతినాయక యాకొంటెలసంగతి గూడలేనె
అలరుచు ఖ్యాతిలాభార్జనలకు మిమ్మడుగలేనె అతి
చలమున వైష్ణవసముదనటనుచునే మెలగలేనే ॥

డబ్బుకోసమై దబ్బరలాడుచు వుబ్బలేనె ఇక
నబ్బబ్బ కర్మములనె పెద్దమోకుల అణగలేనె
తబ్బిబ్బు గావట్టితజ్జనులకునై నేనదరలేనె
గొబ్బున విషయాదులబ్బెనటంచు మదిగోరలేనె ॥

వారవధూపరివారములో మేరమీరలేనె నా
నేరములెంచ విచారములో కడతేరలేనె
సారెకు యనధికారియిండ్లల్లో నేదూరలేనే నేను
యీరోతమాటికి యాచించి ఇగ వేసారలేనె ॥

శ్రీవైష్ణవజాతి చింతించే యధములజేరలేనె
ఏవేళయేతూరు మాతృయోని పరీక్షించలేనె
దేవరాజగురుదేశిక రూపకృపావినోద మీ
సేవెందు దాస్యమొసగి నన్నుబ్రోవరాద ॥

15 భైరవి - ఆది

పాతకులను నిర్హేతుకకృపచే
ఖ్యాతిగనేలిన భూతదయాపర భాష్యకారా శ్రీభాష్యకారా ॥

భాష్యకార భవబంధవిమోచన
దోషభోగ్యయతివేష పుదూరీశ ॥

పంతముతో జగమంతదెలియ తిరు-
మంత్రముసాటిన హొంతకారిశ్రీ ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మూగకు దయచే మోక్షంబొసగిన
భాగధేయ భవరోగనివారక ॥

సాదరమున నిజపాదసేవక
కూహకుమత పరవాదిభయంకర ॥

ఇరవుగధరలో తిరుమలగురుడై
చరమార్థమె వెనజల్లితిరౌభళి ॥

16

యతిరాజా యతిరాజా ఓ యతిరాజా
అతులిత గతి నీవె యతిరాజా ॥

సకల వేదాంతతత్వ సారములను మది
సకలుడ నీవెకావా యతిరాజ ॥

సతతము నిజ ఆశ్రితజనులను బ్రోవను
సతతము నీవెకావా యతిరాజ ॥

తిరుమల శోభనాద్రి గురుడవీవై మ-
మ్మరసి బ్రోచిన శ్రీమద్యతిరాజ యతిరాజ ॥

ఘన శఠరిపు పాద కంజములను మది
ఘనుల బ్రోచిన శ్రీమద్యతిరాతి ॥

17

త్రిపుట

పుడమిలోనిక పుట్టజాలను పుడయవరే రామానుజా
గడుసుజన్మములెత్తి యిడుముల బడలినాడ కృపాపయోనిధి ॥

మందబుద్ధిని యీషణత్రియమందు మోహము విడువజాలక
ఇందునను సుఖమింతగానక యిడుమలకు లోనైతి దేశిక ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

హేయభాజనమయ్యు నాతను ప్రాయమే సత్యమనుచు దుర్మతి
సేయరాని నికృష్టకర్మము సేయుచును కడు దైన్యమొందితి ॥

ఆశచే సంసారమందు నాభాస సౌఖ్యము గోరుకొనుచును
దోసమని మదితెలియ నేరక మోసపోయితి దాసరక్షక ॥

పుట్టిగిట్టుచు గిట్టిపుట్టుచు పొట్టకై బహువెతల జెందితి
ఎట్లు తాళుమనయ్య దేశిక పట్టభద్ర సదాశ్రితావన ॥

వరదుడౌ శ్రీచక్రవర్తి తిరుమలార్యగు రూత్తమా యని
దురితముల నెడబాపుమని మీ మరుగుచొచ్చితి పరమపావన ॥

18

ఎడబాయకను నన్నేలుకోవయ్య శ్రీ యతిశిఖామణీ, ఇంక
తడ వోర్వజాల మీదాసదాసిగ జేయు యతిశిఖామణీ ॥

పుడమిలోపలబుట్టి పురుషార్థమెరగక యతిశిఖామణీ - యిట్ల
ఇడు ముంబడితి నాయెడ కృపసేయు శ్రీ యతిశిఖామణీ ॥

జడుడను ద్రోహియని విడనాడబోకు శ్రీ యతిశిఖామణీ - మీరు
కడునీచులనునేలె ఘనులు గారటవె శ్రీ యతిశిఖామణీ ॥

రోతకూటితనువు రోయజాలకను శ్రీ యతిశిఖామణీ -బహు
పాతకములు సేయబడితి నే నయ్యయ్యో శ్రీ యతిశిఖామణీ ॥

కామక్రోధములచే గాసినొందగలేను శ్రీ యతిశిఖామణీ -యీ
పామరమున మోక్షకామినిగాలేను శ్రీ యతిశిఖామణీ ॥

అపచారములు పెక్కులాచరించితిని శ్రీ యతిశిఖామణీ -మీ
కృపకన్నమరివేరె వుపమలేదు శ్రీ యతిశిఖామణీ ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పట్టిపట్టనట్లున్నావదేమి శ్రీ యతిశిఖామణీ -చే
పట్టిపదచుటమీకు పాటియౌనటవే శ్రీ యతిశిఖామణీ ॥

పుట్టిగిట్టుచును యీపుడమిలోపలను శ్రీ యతిశిఖామణీ -యీ
పొట్టకొరకు కొంగుబట్టజాలను శ్రీ యతిశిఖామణీ ॥

తల్లితండ్రివిదాతదైవము నీవె శ్రీ యతిశిఖామణీ -నా
యుల్లము నిన్నెకానితరమొల్లదు శ్రీ యతిశిఖామణీ ॥

వరచక్రవర్తి శ్రీ తిరుమలశ్రీ యతిశిఖామణీ -నన్ను
దరిజేర్చిరక్షించె దైవమీవనుకొంటి శ్రీ యతిశిఖామణీ ॥

19 శుద్ధకాంభోజి — ఆట

కడలేనిఖావార్థి గడపిరక్షించు శ్రీభాష్యకారా యీ
పుడమిలోబుట్టి నేనిడుమలబడలేను శ్రీ భాష్యకారా ॥

కడయెన్నశక్యముగాని జన్మములెత్తితి శ్రీ భాష్యకారా ఆ-
పన్నుడనయ్య నావిన్నపమాలించు శ్రీ భాష్యకారా ॥

మాయసంసారముకై మమతజెందితి శ్రీ భాష్యకారా -సాధు-
పాయముయికను మీజాయమానము శ్రీ భాష్యకారా ॥

వదలదుసంసారవాంఛ యేమిసేతు శ్రీ భాష్యకారా యీ
మదమత్సరములు నామదినిసిల్వనియ్యవు శ్రీ భాష్యకారా ॥

కామక్రోధములచే బాములుబడలేను శ్రీ భాష్యకారా యతి-
రామానుజార్య మీప్రేమనమ్మితిసుమ్మీ శ్రీ భాష్యకారా ॥

అతిపాతకిని నాకుగతియెవ్వరయ్యా శ్రీ భాష్యకారా మీరు
పతితరక్షణకు యీక్షితినవతరించిన శ్రీ భాష్యకారా ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

జాలము లను వాని మూలము దెలియక శ్రీ భాష్యకారా - పర-
స్త్రీలకై భ్రమజెంది పాలుమాలితిని శ్రీ భాష్యకారా ॥

ఆశచే ధనికుల నాశ్రయించితిని శ్రీ భాష్యకారా మీ
దాసుల శ్రీపాద దాస్య మెరుగను శ్రీ భాష్యకారా ॥

ఎంచితె నావంటి వంచకులిక లేరు శ్రీ భాష్యకారా మీ
పంచ జేరినవారి నెంచని బిరుదా శ్రీ భాష్యకారా ॥

వర చక్రవర్తి శ్రీ తిరుమలార్య శ్రీ భాష్యకారా - మిమ్ము
శరణొందినానయ్యా పరమపావన శ్రీ భాష్యకారా ॥

20

పతితుడనుచు జూడకు దేశికవేరె గతియెవ్వరడియేణికి
అతిముదంబున వసుధలో చేతనులతలికై అవతరించియు
పతితపావనబిరుదుబూనిన యతిశిఖామణి భాష్యకారా ॥

పరవాసుదేవునితో పంతగించి ధరణిలోపలవెంచేసి
మరియు గోప్యంబైన యాతిరుమంత్రరాజము గరిమతోడు
గురునియాజ్ఞను మీరిసాటిన వరదయానిధె గురువరోత్తమ ॥

సదయుడవగుచు నేలి మూడకు పరమపథ మిచ్చితివి చాలి
విదితముగ పరవాదులందరి మదములణచి వసుధయందున
ఎదురులేకను భాష్యమిరవుగ కుదురుపరచిన వరదయానిధె ॥

కామక్రోధములనేశత్రులచేత బాములకులోనైతి
రామునకుసోదరుడవై యతిరాజశేఖర నన్నునేలిన
స్వామితిరుమలదేశికోత్తమ కోమలారుణచరణసరసిజ ॥

21

యతిరాజచంద్రా యె పెరుమాళ్-
రెతిరాజచంద్రా ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

యతిరాజచంద్ర యాక్షితిలోన నాపంటి
గతిహీనుగావ శ్రీపతి మిమ్ముపంపించె ॥

ఆండాళుతోను కొంగుదేశాన కతివేడ్కగాను
దండిగనువేంచేసి బ్రాహ్మణతరుణియింటను నెలవుజేసుకొ-
వుండితిరి మీరచటపన్నెండేండ్లు వేల్పులసాదుకొనుచును ॥

కందువమీరగను పన్నెండువేలేకాంగులు గొలువగను
పొందుగను పత్తికుళ్ళపొలతియింటికి వేంచేసి
విందులారగించి తిరుముడివేష్టము మీరొసగితిర ॥

తిరునగరిటకు యెంతనిన మీదివ్యసూక్తులకు
మురియుచును తిరువీధిలోపల మురసియాడెటి పిన్నకూతురు
స్థిరముగ కూతపెట్టన తెలియబాడిన శ్రీశఠారి ॥

గురుతుగచాల శ్రీ వేంకటాద్రిగురుమణిలీల
సరసద్వయ తిరుమంత్రచరమమందున నాదుచిత్తము
మరులుకొలుపగజేసి నానెమ్మదిని బాయకనుండువారే ॥

మంత్రమునకుపొంచి పద్దెన్మిదిమారులనుసరించి
వింతగ తిరుకొట్టూరి పవిత్రులుపదేశించినను మీ
చెంత కూరేశులకు నుపదేశించి ప్రకటమును జేసితిరిమీరె ॥

22

కంటినిధికన్నులను కాషాయధారులను
తొంటిపాతకములుగెంటి యేలుకున్నవారు ॥

కారిమారిసుత పాదసారసములనగ
ఆ సూరివంశమునబుట్టి కృపచరచుసామి ॥

ఉడుగనిసంసార జడనిధిబడనీక

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నీడగా నన్నేలుకున్న పుడయవరుడా ॥

గంగుమీరగను అల కొంగునాయకిపాలిట
చంగుననుపాదాలొసంగి ప్రోచినసామి ॥

మొల్లముగగోపురమెక్కి యెల్లజనములువిన
అల్ల తిరుమంత్రమెదజల్లి ప్రోచినసామి ॥
వరరామానుజ నరహరులకు సోదరులై
ధర రామానుజుల ప్రోచు వరయతిరామానుజులను ॥

23

పంతువరాళి - ఆది

ఇతడేనా శ్రీపెరుంబుదూరు యెంబెరుమానారూ
క్షితిలోనమ్మాళ్వారు ప్రియశిష్యులయిన్న ఘనులూ ॥

గురుతరపాషండద్రుమకోటికి కారుచిచ్చుయితడూ
ధారుణి చార్వాకాకులగిరులకు దంభోళియితడూ
స్ఫురణింపగ జైనేభకోటులకు పురుషసింహమితడూ
ఘోరమయిన్న దుర్మాయావాదులకు గుండెదిగులుయితడూ ॥

అలఘుతరాశ్రిత వైరిదృష్టులకు అగ్నిపిడుగుయితడు
చలమున దుష్టజనాళిమర్దనకు జగజట్టియితడూ
మలినులకును కఠినాంతరంగులకు మర్మభేదియితడూ
అలివేణిరామన తాండవకృష్ణుని గన్నయయ్యయితడే ॥

వికవికనగు హరిదాసులఖలులకు విష్ణుచక్రమితడు
ప్రకటభాగవత పరిభవజనులకు ప్రళయభానుడితడు
వికటతరంబగు మతచోరులకును వెన్నుగుదియయితడు
నికరంబగు ననుకూలశత్రులకు నెత్తిరంపమితడూ ॥

24

ఎంబెరుమానారు తిరువడిఘళ్ శరణ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ణంబని బ్రతుకుజీవనమె చాలూ ॥

డంబములు మేమొల్లము వా
దంబులతెరువు బోనొల్లము
ఈ మహిలో వాసుదేవునియెరుగని
దేవత్వమయ్ను మేమొల్లమూ
ఏమరితనమున మాధవుగొలువని
బ్రహ్మపట్నమయ్ను వొల్లము.
ఏమయ్నుగాని విష్ణు చింతలేని
ఇంద్రభోగమయ్ను వొల్లము (దే-
వేంద్ర భోగమయ్ను వొల్లము)
రామానుజమునిమెచ్చిన శ్రీపాద-
రక్షల రక్షలమైతెజాలు ॥

అండజగమనుని దాసులనెరుగని
అగ్రజన్మమయ్ను వొల్లము ॥

చండికోరు శ్రీహరిభక్తిచాలని
చదువులు చదువబోనొల్లము
అండమె కృష్ణార్పణములుసేయని
అశనంబులయ్ను మేమొల్లము
తొండరడిప్పొడి యాళ్వారులయొక్క
తొత్తుల తొత్తులమైతెచాలు ॥

తెలసి ప్రపన్నుడు చక్రాంకుడుగాక
తిరిగి తిరిగి పుట్టనొల్లము
మలినానబొంది ద్వయాధికారిగాక
మరలి మరలి చావనొల్లము
తొలుతనే మిక్కిలిమెక్కి మరి పుళ్ళి
ద్రోయించుకొన మేమొల్లము

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

 Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తలచి తలచి వెళ్ళెత్తుల నరహరిదాసుల-
దాసులమైతే జాలు ॥

25

రెండూ రెండమృతపు మొలకలమ్మా
యతిపతి తిరువడిఘళ్ ॥

విమతపాషండ శాస్త్రములను విమర్దించుతాము
మమతా మంత్రార్థబోధములనూ
కామరహితమని కడుదాసులకును
తామసమణచిన యతిపతియంఘ్రులు ॥

శేషావతారమున నుద్భవించి తమదాసులకన్య-
శేషము తగదని కానుపించీ
శేషశేషిసంబంధము దెలసి వి-
శేషరూపు దెతిశేఖరు పదములు ॥

రంగసముద్రపురమునా తమ తిరువడిఘళ్
సంగితిదెలిసె సిక్కముగను
రంగుగ కృపనొసంగి కృష్ణయని
పొంగి యేలిరిపుడీ దయతోడను ॥

26

ఎంబెరుమానారు తిరువడిఘళె శరణంబు మాకు నెప్పుడూ
నంబెరుమాళ్లై జగంబులకెల్లదైవంబని శ్రీ భాష్యంబానతిచ్చిన ॥

రంగరాజుల కంతరంగులై కరుణాంత-
రంగులై యతికులపుంగవులగుచు
కొంగుపిరాట్టికి కోరికదీరను
రంగయ్యిన్న శ్రీ పాదరక్షలొసంగిన ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పరవాది సమరభీకరకారికర కే-
సరులై తమకెందు సరిలేనివారై
మరుగు సేయక తిరుమంత్రతాత్పర్యమే
గురువాజ్ఞమీరి గోపురమెక్కిసాటిన ॥

వాసికెక్కిన కూరేశకురుకేశాది
దేశికమణులకు దేశికులై
భూసురామల కులభూషణులైనట్టి
ఆ సూరి శ్రీ కేశవాచార్యసుతులయ్యిన ॥

కులపతియగు పరాంకుశయోగి శ్రీపాద-
జలజాతయుగళాంశ జనితులైమించి
ఎలమితో శ్రీరంగేశ్వరుడిచ్చిన
పొలుపొందు నుభయవిభూతులు గైకొన్న ॥

చిట్టముతో తమతిరువడిఘళె మది
గట్టిగ నెరనమ్మకొనియుండగా
రట్టుసేయక రంగరాజభట్టరె తామె
గట్టిగనన్ను చేపట్టి యేలుకున్న ॥

27

భాష్యకారులను భజించెద భాష్యకారులనూ ॥
పోష్యవర్గనిరర్గళాధార భూరికూరేశ్వరపురస్థిత
శిష్యపరివృత నిజచరణసరసిరుహధృత భవ్యతనుగను ॥

కాషాయాంశుకుల త్రిదండ శ్రీ చూర్ణాంగుల
వేషభాషల విర్రవీగెటి విషమవిషయాస్మదాదుల
దోసములు భోగ్యముగగొని మతదూషకులనిరసించి భాసిలు ॥

పంచపూర్ణులనూ ఖ్యాతించు కృపాధిపూర్ణులనూ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చంచలాత్మకులమగు మాదృశజంతువుల సంసరణమగు గత
చంచరీకంబునకు వికసితచంపకద్రుమభావ మొసగెటి ॥

ఘనశేషాధిపతిచే నుల్లంఘున శేషా
అనుచు నెఱికిదెల్పు నరహరి అప్పలార్యుల సంతతస్థితిదెలసి
భానుపురిహరీ మంగళము లిడు శుభకళలనెగడిన ॥

28

పరమపావన భవవిమోచన వరగుణాకర యతివరా
గురువరోత్తమ కారితనయ శ్రీచరణసారసషట్పదా శరణు శరణూహో ॥

శరణు శ్రీ యతిరాజశేఖర శరణు పరమగుణాకరా
శరణు దుర్మదవాదిభీకర శరణు పరమదయాకరా శరణు శరణూహో ॥

దాసజనసంతాన కుమతవితాన విటపిహుతాశనా
భాసమానజగత్త్రయైక విలాస తిరుమలదేశికా శరణు శరణూహో ॥

పరసమృద్ధివిచార శ్రీకర భాష్యకారదయాపర
గురుసుధాంబుధిపూర్ణ హిమకరదురిత తిమిరదివాకర శరణు శరణూహో ॥

29

సతతము పెరుంబూదూరు వెలయుసామి శ్రీరామానుజాచార్య
యతిశిఖామణి నన్నేలవే ॥

తల్లడంబులేను సుల్తాను డద్దుమీర గాను
యెల్లదెలసి భక్తజనములెల్ల పవ్వుజుగానడువ
పల్లకీల్ గుర్రాలెక్కి భాగవతులు మీరు దండు
తల్లడిల్లి ఆల్లుడనుచు బీబీనాంచారమ్మనీయగా
చెన్నుగను పెండ్లిసేయు చెలగుమేలుకోట వాని
ఇల్లునిలిపినట్టి మౌనివల్లభ భాష్యకారులుగా ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

30

రూపక తాళం

రక్షించు దాసుడనంటిని
రక్షించు దాసుడనంటి
అక్షయకరుణాకటాక్ష
యీక్షణము మీకన్న వేరే
యీక్షితిలో దిక్కెవరు రక్షించు ॥

పుట్టుచుగిట్టుచు యీభూమిలోన వెతలబొంది
ఎట్టుగాతాళుదు యతిపట్టభద్ర రామానుజ ॥

ఎట్టిపాపినైనను చేపట్టిమేలే బిరుదుగనుక
గట్టిగా మీ శ్రీపాదము లేపట్టితి యతిరాజచంద్ర ॥

సారరహితమైన సంసారసాగరములోన
జేరితి వెరవేమిలేదు కూరేశవినుత చరణాబ్జ ॥

కారిమారితనయ చరణసారస మదభృంగభవ వి-
చార భాష్యకార ముక్తిసార మతోద్ధారధీర ॥

వాసిగా నల్లాన్‌చక్రవర్తి సింగరార్యరూప
దాసానదాసుడ కృపజేసియేలు బుధూర్తీశ ॥

31

జయ కారితనయపద సరసీరుహమదభృంగ
జయ కూరనాథ ముఖసారసపతంగా జయ జయ జయా జయా ॥

జయ బౌద్ధపాషండ చార్వాకమద ఛత్ర
జయ దాసవనచైత్ర సంతతపవిత్రా ॥

జయ దివ్యవర సముజ్జ్వల భక్తసంతాన

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

జయ మతోద్ధార భవసాగరోత్తార ॥

జయ దివాకర కోటిసదృశఘనతేజ భవ-
భయవినాశన లోకపావనచరిత ॥

జయ చక్రవర్తి సద్వంశసాగరచంద
జయ తిరుమలార్య స్వామిగిరిధైర్య జయ జయ ॥

సేవించబోదాము రారమ్మ దేశికాంఘ్రులు ॥
సేవించబోదాము రారే భావము రంజిల్ల గురుని
పావనమైనట్టి శ్రీపాదపద్మముల సన్నిధికి ॥

మూగను కృపజేసినట్టివి పంచమోపాయ-
యోగమునకు మూలమైనవి అజ్ఞానతిమిర
త్యాగమునకు సూర్యోపమైనవి
వాగీశ రుద్రామరాదియోగుల కందని దివ్య-
భోగము కృపజేసేటి శ్రీ భాగధేయమైనట్టివి ॥

కూరేశకురుకేశులైనవి ప్రపన్న జనో-
ద్ధారక పోషకమైనవి కారుణ్యరస-
పూరమీను దివ్యమైనవి సారెసారెకు మిక్కలి
కోరి నుతియించువారికి పారమొందజేయు
పరమోత్తారకములైనట్టివి ॥

ఆపన్నరక్షకమైనవి కొంగుపిరాట్టి కేప్పొద్దు సం-
సేవ్యమైనవి దాససంతాన
రూపమై దీపించుచున్నవి తాపత్రయహరమై కరుణ
రూపింప శ్రీ తిరుమలార్యరూపమై రక్షించు ని-
క్షేపకరములై యున్నవి ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

 Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

33

భైరవి - ఆట

భాసకుడవు నీవైనావు గనుక నిర్భయుడనైనానులే
కూరిమితో గడ్డిపురుగు తుమ్మెదజేసే
నేరుపుగలవారలే శ్రీ భావ్యకార ॥

ఎరిగి యెరుగకను జేసిన దోషాలకికనేను
వెరువనులే కరుణతోడ మీరు నన్నేలి రారుగనక
కడచేర కొదువేములే ॥

సారాసారము లెన్నజాలక రక్షించే
ధీరుడవని విన్నాలే
ధారుణి మీదాసదాసకోటికెల్ల దాసినైనానులే ॥

రాగముతో పరమత్యాగమిచ్చే పరమయోగివి నీవటలే
మూగనేలినట్టి ముచ్చటలెల్లను బాగుగ విన్నానులే ॥

భవభయమెల్లను బాపుదునని హరితో బాసచేసినావులే
సవినయముగ మీసంబంధమే ముక్తిసాధనమని విన్నాలే ॥

వరదుడౌ శ్రీ చక్రవర్తి తిరుమలార్యగురుడవైనావులే
సురుచిరముగ నే జెప్పనేమి మీ సొమ్మనుకున్నారులే ॥

34

ఏమని విన్నవింతునో రామానుజార్య
కామక్రోధలోభ మోహ ఘనపాశబద్ధుడనగుచు
సీమమొక్కింతలేనట్టి నీచుడ జడుడనుస్వామి ॥

ఎల్లకాలమీపొట్టకై కల్లలాడుచు తిరిగితి
తెల్లముగ సుగుణము నావల్లలేదయ్య దేశిక ॥

సారరహితమై సంసార భవచేతనెంతో
సారములేనట్టి దురిత నీరధిలో జిక్కినాను ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గట్టిగ భవపాశములను గట్టుబడి భూమిలోన
పుట్టుచుగిట్టుచు తుదిలేనట్టి పాపినైతినయ్యా ॥

హద్దులేని తృష్ణచాత పెద్దలనెరుంగలేక
కొద్ది బుద్ధిచేత వారి కొదువలెన్నుచుంటినయ్యా ॥

వరదుడౌ శ్రీ చక్రవర్తి వంశాబ్ధిసుధాకరుడవు
తిరు[illegible]లా[illegible] దేశిక నను కరుణించ[illegible]లెగా[illegible] వేరే ॥

35

నీ పాదపద్మముల నెరనమ్మగల భాగ్య
మీపాటికృపసేయుమీ యతిపతీ
పాపాటవుల కగ్నిరూపమౌ దేశికుని
శ్రీపాదములచెంత సేవకునిగాజేసి ॥

కడలేని జన్మసంఘముల జేసిన పాప-
మెడపడక వెనువెంటను తగిలి న-
న్నిడుములకు బొందింపను
జడుడనై తిరిగితిని విడనాడజూడకుమి
ఉడయేశ మీకన్న కడతేర్చువారెవరు ॥

సరిలేని భవదుఃఖసాగరము లోపలను
దరిజేర నెరవెరుగక మోహమను
తరగలను దరిగానక
చిరకాలమీరీతి జరిగెగద నాతండ్రి
కరుణాబ్ధి శ్రీ భాష్యకారసద్గురుచంద్ర ॥

పతితరక్షణకు యీక్షితినవతరించి దు-
ర్మతములను వెతకిద్రుంచి దాసులకు
హితవు సాఝుంచి మించి
అతిశయంబుగ మూగకపవర్గ మొసగితివి
యతిరాజ మీకన్న గతి మరెవ్వరునాకు ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

 Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

హేయభాజనమైన కాయమే సతమనుచు
మాయసంసారమందు భ్రమసీర-
దాయ నికనేమనందు
జాయమానమున మీసంబంధమనెడి సదు-
పాయమున నన్నేలు పరమపావననామ ॥

ధరలోన గురు రుడే దైవంబనుచు
గురిగల్గు వారలకును శ్రీ చరణ
సరసీరుహ దాస్యమునను
వరచక్రవర్తి శ్రీ తిరుమలాచార్య సద్గురుడే శ్రీ
హరియనెడి గురి గలుగగాజేసి ॥

36

కానుచింతాకో విలాపః కంజ వాసిన్యగ్రజాతే
మీనకేతనసుందరే రామానుజార్యే సంస్థితేసతి ॥

పాపయుక్తం వాప్యహంసత్తాపవంతం చారచయ్యా
పాపముక్తంకారయామీతి భాషణేస్మచ్ఛ్రుతిగతేసతి ॥

మూకరక్షే విమతశిక్షే శ్రీకరే శ్రీభాష్యకారే
లోకపోషిణి పరమకారుణ్యాకరే ద్యావస్థితేసతి ॥

శ్రీమతే శ్రీరంగ సమీచీనచక్రవర్తి వంశే
ధీమతే శ్రీ తిరుమలార్యే రామసోదర ఉత్థితేసతి ॥

37

శ్రీ రామానుజార్యరత్నం శిరసానౌమిసుయత్నం
మారకోటిసుందరాంగం మహితదాసదోషభంగం ॥

భాష్యకారం నిశ్చికారం పరమతౌఘసంహారం

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శిష్యవారాపసధీరం శేషావలారంగంభీరం ।

జైనకాలాముఖముఖి జగదాతంకనిరాసం
దీనరక్షకృతోల్లాసం దివ్యభూతనగరవాసం ॥

కమలనేత్రం కమ్రగాత్రం కమలేశకృపాపాత్రం
విమతిమత తతిలత లవిత్రమత్ర సచ్చరిత్రం ॥

దారురంగసమంజస చక్రవర్తి వంశేజాతం
.... శ్రీనివాసగురు విఖ్యాతం ॥

38

యామునేయం తీర్థంసేవే యతిపతిసముపస్థితం
రామసోదరాధ్య రమబృందావనే స్థితం ॥

బ్రహ్మబిఖ్యామృతార్ణవావతరణానుకూల్యేతం
బ్రహ్మవిత్స్నాతకాణాం దూరాపహతవిషమభావంనిత్యం ॥

పరంజ్యోతిః పరంనిత్యం పరమార్థబోధప్రదం
పరగుణేత్థమణికరండం గురుప్రవేకరాజితాతం ॥

చంచద్రంగసమంజస చక్రవర్త్యన్వయేజాతం
అంచిత సద్గుణం దాతృతాతనాధ పరమాచార్యం ॥

39

ఏలాగు నన్నేలియీడేర్చెదవో శ్రీ యతిరాజసార్వభౌమా
పాలు మారీంద్రియములకు వశుడనై
ఆలారితనమున కాలము గడిపితి ॥

చంచలమైన యీతనువు శాశ్వతమనుకొంచు మోహంబుగను
పంచబాణుని బారిపడి పరస్త్రీలకాసించి మోహంబునను

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వంచనగుణముల భాగవతుల కొదుకలెంచి దూషించుచును
ఇంచుకైన సుకృతమెంచితె లేదు ఆర్జించితి పాపమే సంచితముగనేను ॥

అతిపాతకములైన విషయాదులుగోరి
మతిభ్రమసి తిరిగితిని; సతతము పొట్టకై
వెతబడి నీచసంగతి కిచ్ఛయించితిని;
సుతదారధనములె సతతమనుకొనుచు సద్గతిగానతైతిని
మతిలోన సుగుణము వెతకితెలేదు నాగతియేమో తెలియదు పతితాగ్రేసరుడను ॥

గురిమేరలేని సారాబ్ధిలోజిక్కి దరిజేరనేరకను
పరమభాగవతుల పాదసేవకులే పరమాప్తులనుకోరికను
పరచక్రవర్తి సింగరవరుడె శ్రీహరియని తెలియకను
ధరలోన నావంటి దురితాత్ములనేలు దొరవుగనుక నీ మరుగుజేరినాను ॥

40

ఎన్ని జన్మములని యెత్తుదును శ్రీ యతిరాజసార్వభౌమ రామానుజా
కన్నెదసేయక విన్నపమాలించి నన్నేలకున్న మాయన్న సుప్రసన్న ॥

పుడమిలో బుట్టుచు యిడుముల బడలేను
కడతేర్చి రక్షించు ఉదయవరేసామి ॥

గత జన్మములయందొక వెతబడి విసికితి
పతితపావన సద్గతి జూపకున్న నే ॥

శేషావతార నా దోషములెడబాపి
పోషించకున్నను కాషాయచేలా ॥

మాయసంచారముకై మమతజెందిన నన్ను
జాయమానకృప సేయకున్న నే ॥

పరచక్రవర్తి సింగరగురుడవై
వెరవుజూపెనన్న దరిజేర్చకున్న నే ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

41

ఏమిచేసిన నీవె దేశికా నాస్వామి శ్రీయతి కులనాయకా
భూమిలో నావంటి పురుషార్థమెరుగని
పామరుడిక లేడు భాష్యకార గురుడు ॥

పరుడై తె సర్వాంతర్యామి నేను
పరమార్థ మెరుగను సామి
గురిగలిగి వానినే గొలిచి కడతేరేది
అరుదని దేవరకు శరణుబొందినాను ॥

పతిత రక్షణకొరకు మీరే యీ
క్షితి నవతరించినారు గారే
వెతికితె నాకన్న పతితుడీక్షితి లేడు
అతులిత కరుణాకటాక్ష వీక్షణచతుర ॥

కాషాయ చేలమన్నా అన్యశేషముగా నీకుమన్న
శేషావతార యతివేష భాష్యకార
దోషభోగ్య నీకు దోసిలొగ్గినాను ॥

పరమపావన దివ్యనామా స-
ద్గురు వరయతి సార్వభౌమా
వరచక్రవర్తి శ్రీ తిరుమల గురుడవై
కరుణించబూనిన ఘనుడ రామానుజ ॥

42

కాఫి-చతురశ్రి

నన్నీక్షించు యతిపతీ - సన్మనీషార్థ జనగతీ నమ్మితి ॥
ముదమొదవగ మీ వదనము చూడుకల-
ను దయాన్వితులై కుదురు పరచుటకు ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కారణ కారణ కోరితి శరణము
మేరగాదు చేజార విడుచుటకు ॥

పతితుండని నను పారద్రోల శ్రీ
పతికి మీకు యేగతి భేదంబిక ॥

సతతము కరుణా శ్రితయమునకు మీ
తత విగ్రహగుణ దాస్యప్రదులై ॥

కాదాధిపగిరి శ్రీ దయిత గుణా-
మోద నృహరిగురు పాదసాధనుడ ॥

43 **శ్యామా - ఖండగతి**

మరచితివా శ్రీ రామానుజ దేవ
కరుణించి సత్యసంగర నన్నుబ్రోవ ॥

వర, కుమార నరహరి గురురూపావ-
తరణ, నరసంసారోత్తరణ స్వభావ ॥

అవినాభూత శ్రీ కూరాధిపనేత
భవదీయామోఘ ప్రభావముచేత
అపనైక సంజాతాధిక సాత్వికోపేత
అవియు దీర్చక తప్పదనుకో సంత్రాత ॥

దోషభోగ్యులు మీరే పోషించకున్న
ద్వేషించి నాతో సంభాషించకున్న
దోషగుణహానులు శేషించు మాయన్న
ఘోషింపజేయ మీగుణ పూర్తిసున్న ॥

ఉదయవరై మీరీ పుడమిని బుట్టి
జడుల నీదేర్చు నిశ్చయము చేపట్టి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కడుహీనుడను యమునికడకు నన్ను నెట్టీ
విడుప మీతరమౌన విధిసట్టుబెట్టి ॥

వరశేషగిరి శ్రీనివాసునిబోలి
పరిభవించితే కోపమ్ము జాలిమాలి
వరియింతునా మిమ్ము గురిజేసి బ్రతిమాలి
కరుణించగా నాకుగలిగె మీజోలి ॥

44

అసావేరి - చతురశ్రి

ఏమి నాపై స్వామి యింతక్రౌర్యము ॥

రామానుజ యతిరాజ సత్వగుణ-
ధామార్తార్తి విరామచణచరణ ॥

దాతయాచకుని పాతకమెంచిన శ్రౌతసరస్వతి చర్చించునుగా
చేతన భూతపురాతనాఘహర ఓతపోనిధేభూతపురీశ్వర ॥

న్యస్తభరుని దురవస్థనుజూచరు దుస్తరమగు అపచారుగల్గదా
నిస్తులాభయద నిర్వాణద యిది శస్త్రముగా దనజాలయతీశ్వర ॥

చారిత్రమువిని సంతసించితిని ఘోరనరక సంతారకులనియుని
సారవంతమగు పేరుమోసితిరి ధారకత్రయము మీరేనంటిని ॥

మీసంబంధమె మిక్కిలిఘనమని ఆసపడితి మీరసుమతింతురని
దోసిలొగ్గితిని తొలుతయశోధని ఆసదొలగె యిపుడార్తునిగనరని ॥

వరవృషగిరి శ్రీవరవరహరిగురువరునితోడె నను పరిహరించినను
కొరతలేదు నాకొరకు మీరు యవతరణ మొగొనవలె తప్పదుతండ్రీ ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

45 తోడి - త్రిశ్రగతి

ఓ శ్రీరామావరజ మహోత్తారక కృపగల్గదుగా
ఓ నారావనవరద మహోత్తారక కృపగల్గదుగా ॥

సారసాక్ష మీపదసరసీరుహ యుగ్మమునునేను
వారకను మహానుభావ వర్ణించితే ॥

ధారాధరవదుదార తమదుపూర్ణదృష్టిని నే
కోరియున్న పరమార్తుడ కోర్కెదీర్చుటకునాపై ॥

మాయాతీతమహాత్మా మాయామానుష విగ్రహ
ఆయతకీర్తివిధేయా అనుపమసుగుణ నికాయా
నేయమునే మీయెడ శుభదాయక యతినాయక యెడ-
బాయక జేసితి మహదనపాయ దయాస్పద
మీయనుపమ యనుమతి గల్గదహో
వెయ్యారువిధంబుల బహువేదనచే వేడితి నా-
రాయణాపరావతార రక్షణైకసాదరా
ఓ యమేయా ఓర్పుగల్గినాయెడన్ ॥

పాషండప్రముఖ శునకపన్నగముల కడతేర్చిన
దోషభోగ్యులగు మీకతిదుస్తరమా నాదురితము
శేష శైలాధిపాశేష శేషచిదవనకర
భూషణాయమాన సుగుణపూర్తి గని నమ్మియుంటి
యీషణత్రయవిరహిత యీదీనుని మనవినివిని
పోషకనరహరి గురువరవేష చిదవనీష దాస-
దోష సహనధూర్వహ దోషాదోషాన్వేషణగుణశూన్యా ॥

46 తోడి - రూపక

ఏమియతిపరా నామొరవినవేమి హితపరా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

న.ు కనుగొనవేమి గురుపరా ॥

స్వామిసత్వగుణాభిరామ యిదియేమి యతివరా ॥

కోమలకమలామలపద కుంధరదన ఇందువదన
యేమని వేడుదునిక మీనేమకటాక్షము నాయెడ
కావించదు కారణమది ॥

ధారాధరవదుదారులు నేరముల్లెంచరని యముద-
నారు వచించిరి యదివిని
తారకులుపకారకులుత్తారకులని నమ్మితితగ ॥

అనుదినమును మీమృదుపద
వనజములను మనమునని డుకొని
కొనియాడుచు గతిమీరని యన
మునిగుణమణిని వినబడదా పీనులకిది ॥

మురసితి వృషగిరిహరి నరహరిగురువుల సూక్తిని మది
గురిగొని కరుణాభరణా వరియించితి సంసృతి సా-
గర తరణముకొగకై యిది ॥

47

భైరవి – రూపక

మన్నించవె శ్రీ యతికులమండన నా విన్నపము
కన్నెడసేయక కరుణాకన్నిధి తలపకనెపముల ॥

అతిపాతకినై బహుదుర్మతిచే దుర్గతికొడబడి
గతిహీనుడనై సుడిబడి నుతియించితి మిముఖడిపడి ॥

సతతము సంసృతివాక్కుర వితతికి యతిపతిలావక
సుకసుగుణ ప్రతతిమహోన్నత దాస్యతితయమునిడి ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వరనరహరి గురుపదసరసీరుహాశ్రయుడను నను మీ
చరణాంబుజయుగ మధుమధుకర సదృశునిగను కనుగొని ॥

వరకరుణాకర గురువర చరమోపాయము మీరని
వరియించితి నన్ను బ్రోచుటకరుదా వృషగిరిమందిర ॥

48 రామప్రియ – త్రిశ్రి

అయ్యయో యతిశేఖర దయనీయుడగానా
కుయ్యాలించంగదె మాయయ్యసుధీనా ॥

పాంచరాత్ర శాస్త్రసిద్ధపద్ధతిని విని
కాంచి చరమశేషివని వరించితినిముని ॥

వరణీయులు మీరని గురువరులసూక్తిని
తిరముగనమ్మితి గురుకులతిలకభక్తిని ॥

ఋతసువ్రత పతితావనగతిశూన్యుడను
పతితుడ భీ పొమ్మని పదహతినిడవిడనూ ॥

పలికిన రీతిగనే పరిపాలన వలదా
కలికితనము సేయ కీర్తి విలసిలగలదా ॥

యతిరాజు జగద్గురుడని ప్రతినజేసెగా
సిరియాచ్చాను పరీక్షగ పద్యమునువ్రాసెగా ॥

వరవృషగిరిహరి నరహరి గురులిరువురును
పరగతి సాధనులని కనుపరచిరి ధరను ॥

49 భీంపలాస్ - ఆది

సేవింతు శ్రీ యతిశేఖరునిన్ మది పావనశ్రీకరపాదున్ ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అఖిలనిరసన హరిపదుదారుని
జీవచకోరక సితకిరణున్
సేవకజీవన చిన్మయవిగ్రహ
దేవదేవ పరదేవతనూ ॥

తన్మనమననమె తప్పక సేతును
ధారకముగ సంతతము మదిన్
సన్మార్గద తత్సంస్మరణమునే
సదామోదమున సల్పుదునూ ॥

శేషగిరీశుని సేవధియగుముని
చెలువముగనెప్పుడు చింతింతున్
శేషజనార్తిని చీల్చునృహరిగురు
చిత్తనివాసుని శిష్యుడనై ॥

50 ముఖారి - రూపక

నమ్మితి మిమ్మే యతి నాధదయామతి
నెమ్మదిగ మననిగ్రైకొమ్మ జేసితినతి ॥

దాయామదను విను తగదు పొమ్మన్నను
దాయములేదన్నను తప్పదు తనయుండను ॥

పాపిని నేనని భవ్యయశోధని
కోపగించితిరేని గుణహాని గల్గు ముని ॥

వాత్సల్యసౌశీల్య వరకృపామృతకుల్యా
నిత్యము దాయావనశీల వాత్సల్యమూల ॥

దేవదేవాదేవా దేవుడవీవెకావా
భావనాకారాజీవ జీవనపదరాజీవ ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

 Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సర్వాపరాధిని స్వాశ్రితావన ఘృణి
సర్వధూర్వహులని సంశ్రయించితి విని ॥

అక్షీణమౌ దయజేసు అర్థుడనేనయ్య
మోక్షమియ్య నన్ను మోసపుచ్చకు మాయయ్య ॥

అంజనాద్రి విహారా ఆశ్రితావనధీరా
రంజక నరసింహార్య రత్నచిరత్నాకరా ॥

51 రామప్రియ – రూపక

రావే నీవే బ్రోవవే యతిరమణా నందాయతీ ॥

జీవా వనధృత సువ్రతికోవిద నుతగుణ వితతీ ॥

వ: దు వలదు నిగ్రహమిక పలుమారు వేడితి విడువక
చలముసేయ విలసిల్లునే కులపతి మీగుణ వితతి ॥

మేరమీరి దూరితినని నేరము మీమది నిడుకొని
వేరుతీరు దలచిన ముని విడువను సుగుణమణి ॥

వరవృషగిరిహరి కరుణాకర నరహరి గురుశరణా
తరుణోపాయము మీరని నెరనమ్మితి పరనుఘృణి ॥

52 నాదనామక్రియ – ఆట

ఎంత దుష్కృతుడనైతిన్ యతికాంతుడు నను కనుగొనకుండుట
కాంతవిషయే భ్రాంతినిగని ముని చెంతకు దీయక ఛీ పొమ్మనుట ॥

ముక్తిప్రదులగు ముని వరయతిపతి
ముఖవికాసముకు ముఖ్యహేతువై
ప్రాక్తనదేశిక పంక్తి విహితమై పావనకరమై పాపహరణమై

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

భక్తజన సముపపన్నంబై నరభావుకదంబగు పద్ధతి యందను-
రక్తి లేక శ్రీరామానుజ పదరాజీవములను రంజిలికొలువక ॥

వైపరీత్య దుర్వాసనచే సహవాస యోగ్యులను వదిలి నరక పరి
తాప కరులైన తరుణులయెడ దుస్తరమౌ ప్రేమాంతః కరణుడనై
ప్రాపకులై భవబంధమోచన ప్రకృతిగల్గి నరపాలనకర, యతి-
భూపతి కరుణాంబుధి లోమునుగక ॥

శేషశైల వరశృంగనివాసాశ్రితులచేత గర్హితుడనై చరమ-
శేషి నృహరిగురుశేఖర పాదాశ్రితకోటిలోసుస్థితినిగొనక త-
ద్దూషితుండనై దుస్థితుడనై తుచ్ఛుడనై బహుతరవస్తునుగొని
పోషకధారక భోగ్యభూత గురుపురుహూతకృపా పూర్తినిబడయక ॥

53 — కల్యాణి – ఆది

ఉభయవిభూతి ధామా మీ యున్నతికిదియే తగవౌనా ॥
అభయమిచ్చి మీరన్న తీరుగా ప్రభువులగుచు యాపత్తిని దీర్చరు ॥

నిరుపమానా సౌందర్యయశోధన కరుణానిధి సంకల్పము వేరై
నిరతము మీరే మరిపెను నొందుచు దరిజేర్చరుగా తల్లడమొందిన ॥

సంతతము మీ సద్గుణములచే అంతరంగమ దనుభవించి బహు-
సంతోషముచే సంస్తుతిసల్పిన కాంతిమతీసుత కన్నెద సేయుకు ॥

రక్షకుడగు నారాయణస్వామగు రక్షకత్వ సాంమ్రాజ్యము నొందియు
దీక్షగొనిన దేదీప్యమాన మీ పక్షీకరణమె బలమయ్యెనుగా ॥

శేషగిరీశ్వర శ్రీ నరహరి గురువేష తన్మ..............గనినా
దోషము లెంచకయు తోసి ....షణమునకని బద్ధముగల్గదా ॥

54 — మోహన - ఆది

శేషాశైల యతివరాశ్రితా వనధురీణ తదఘనివారణా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పరేశ్య నరసురశరణ్య పరమకారుణ్య కారణ కారణా ॥

ధురంధరులు నను దరింజేర్చుదురు గురూత్తములనుచు వేడితి
వరించి మిమ్మనుసరించిరాల్ కరంగునటుల గొనియాడితి ॥

నిరంతరము పదసరోజముల సంస్మరించితి మదినిధరించితి
కొరంతగానని మరింత కృపచే తరింతునని నే త్వరించితి ॥

గిరీంద్ర వృషశైల రాజమందిర పరాత్పరునకుపకరించగా
భరించి శ్రీననుకరించి నృహరిగురుండవై స్వీకరించియు ॥

55 భాగేశ్వరి - ఆది

శ్రీరామ సోదరా శ్రీవావనాశ్రిత జన సంజీవనా ॥

భారమా నను బ్రోవ నేరవా ధీరోదార యింతక్రూరమా
నరవర మందారమ మిముజేరి కోరితి యుత్తారక యధికారముగల భారకులని ॥

లోకపావననామ శ్రీకరా లోకరక్షణ సద్గుణాకరా
సాకల్యాపరాధ సహనులై పరమదయా కలితులౌ
మీకే దాసుడ చేకొనుడి పరాకు జెందక ॥

కూరేశ కురుకేశులాదిగా వేరే భారకులను నమ్మలేదుగా
సారసారమును విచారించి మిమునెంచి
దారకపోషక భోగ్యులు మీరని మదికోరితి కని ॥

పరవాసుదేవాది శ్రీశులుమీరే పరగతినిచ్చు యధీశులు
కొరతలేదని శేషగిరి నాథప్రియులౌ శ్రీ
నరహరి శ్రీనివాస శఠరిపు గురువరులు పరికించి కొలిచిరి ॥

56 షహన - ఆది

రాఘూనుజ షీనాఘామృతమునె కామించి శ్రీకర కలుషాపహా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

క్షేమంకర కరుణామయ మానస స్వామీ చిదవన సత్యసంధ శ్రీ ॥

మామక మానస మలినహరణచణ
తామసింపకను దయజూడవె శ్రీ ॥

కామమయ హరఘనతర భేషజ
మామీ విగ్రహ మననము జేయుచు ॥

మీ మహిమను పరంధామ యతీశ్వర
సామాన్యముగా సంస్తుతి సలుపుచు ॥

చరమశేషి నరహరి గురువర వృష-
గిరిహరి రూపక మరిమరి మదినిడి ॥

57

భైరవి - ఆది

శ్రీ యతివర కరుణాకర స్వామీ
శ్రితజన శ్రీకర చిదభయదకరా ॥

వరించి మిమ్మే దరింజేర్చుమని
కరంబు లొగ్గితిగద నాథా ॥

పరాత్పరుడు సంసరించు నరునకు
గురుండనుచు మిము గూర్చెనుగా ॥

గిరీంద్రమగు వృషగిరీశ నరహరి
గురూద్వహులు మీకొప్పగించిరో ॥

58

ఝిల్లా - త్రిశ్రగతి

రంగేశయానంతరంగ రామానుజ
మంగళవిగ్రహ మన్నించి బ్రోవుమీ ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఈ వెంగలి వెంగాంచ మీరే సుమీ
అ తరంగం తరంగించి యోసంయమి
తొంగలించి సంగతించి యుప్పొంగిమించి ॥

అంగీ! కరుణాంగ కృపాపాంగముల నసంగనుంగొనుమి ॥

నర వరావ నైకావతారుల్ గదా
వేరేలేరు యుత్తారకుల్ మీరేగదా
భారము నీ మేగలేని తీరరాని
కారుణ్యరసోరు తరోదారనాదు నేరమెంచకన్ ॥

శేషశైలేష శ్రీ నారసింహ సూరి
వేషశీలాతి వేలాఘుజాల హరి
జాలిబూని పాలినూని యేలవేని
చాల మీ విశాలకీర్తి మేలుగొంగ జాందు వినుమీ ॥

59 హిందుస్తాని – తోడి – త్రిశ

రామ సోదరాశ్రిత స్తోమసాదరా
కామకోటి సుందరాభిరామ గుణోద్దామ శ్రీ ॥
చిత్తగించు నామనవి రిత్తసేయక మదీయ
చిత్తవృత్తి దలపక యాపత్తును బొలగించవె శ్రీ ॥

తల్లి, పిల్ల నూతిలోన దొల్లిపడగ చూడకున్న
తల్లిదే తప్పని జనులెల్ల కొల్లగొనరె శ్రీ ॥

తన ధర్మము లప్పిన యా వనజాక్షునిపతి మీరై
కనుగొనకున్నను నాకిక గతి యెవ్వరుగలరే శ్రీ ॥

నిన్నువినా దైవము వేరున్నదనని వడగనంబి
సన్నుతించి యున్న రీతి సంభవింప జేయవె శ్రీ
శేషాద్రినివాసాంతిమ శేషాశ్రిత పోషణరత
ఘోషించవె నరహరి గురుపూర్ణ కృపాశ్రితుడ శ్రీ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

60 తోడి - రూపక

ఆలకించవే వాక్కాలకించవే ॥

కరుణాలయ యతినాథా సద్గుణా ర నావిన్నప ॥

దానశీలా మీ దివ్య పదాంబుజము నా
మనమున పూని రామసోదర నన్ బ్రోవరావె యను నావాక్కు ॥
ఎన్నరాని యీ మానవు జన్మములను కన్నులగని
కన్నతండ్రి కావవె నన్ కంజనేత్ర యనినవాక్కు ॥

శేషశైల సంస్థాపన చిత్తనృహరి దేశికమణి
వేషదాస పోషకనన్ విశ్వసించి పలికిన వాక్కు ॥

61 కేదారగౌళ - ఆది

స్వామి శ్రీ భూతపురనాయకా సత్యసంధా మహానంద దాయకా ॥

తామసముప్పతిల్లెనేమో నామీద మీకు
కామాది మహాకలుషించునచు మది ॥

క్షమాపణము ముకుముందు సంశయములేక మీయందు
సమాహితముగాని సందర్శించెను.
అమేయ వాత్సల్యముంగనుంగాని ॥

అమూల్యమహిమము గలిగి మీరార్తునియందితులలిగి
క్షమాపణము గొని సకలకలుషములనుమాపి బ్రోవరు సమంజసమెయిది ॥

నేనే భారమైతినేమొకా నరసీరంధ్రాషు హరనాయక
హౌస సర్వసామాన్యులనుచువిని యౌన్నత్యముగని యాశ్రయించితిని ॥

శేషనగప సంప్రియులు నరసింహ దేశికాహ్వయులు
భాషించిరి యతిపతియె సంశ్రితపోషణరతులని పూర్తి గనుకొని.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

62 ఫీల్ - ఆది

ఇంత పంతమేలనే నాపై ॥

సంతసించి బ్రోవ తగదా మునిసంసారదూర సదనస్థైర్యధీర ॥

అంతరంగమింతైనను కరుగదు
ఆర్తావన నే అనుసరించివేడితె
సంతత ప్రసన్నమనసులు మీరెంతో పరమధార్మికుల్
ఇంత చింతలన్‌గానరు పరమై కాంతజీవన కలితపావన
సంతతయుత శ్రీరామసోదరా సత్యవచన సాదరకృపాదరా ॥

సాపరాధ సంసారిమనుజ పరితాపంబుల మర్దనము జేయబూనిన
ధీపయోధి శేషశైలసదన దేవాశ్రిత జనావనా
ప్రాపకాంతరాభావ సహితుడను పరమపావనా పరనిషేవణా
ప్రాపక నరసింహాద్యరూపక పాపతతిసమాపక వ్యాపక ॥

63 రాగమాలిక

ముఖారి—త్రిశ్ర

ఎప్పుడోకదా మునిమిన్న నన్ననుగ్రహించేది ॥
ఎన్నరాని పాపములన్నింటి నీబమీటి ॥

ఖిన్నుడన్‌నన్నాదరించి సన్నుతిగొనిసాహసించి
విన్నపములవిని సూరి విజితాశ్రిత ఘముఖారి ॥

కామవర్ధని

సామయుతా సప్తయుతా
ధీమహితా ధ్యతిసహితా
ధామావర జానుజసుత

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

క్షేమజకృతిజనకజ
మామకరూపాపహఘన కామమర్దిని ॥

హిందోల

శ్రీలలనను గూడిర హిందోలలూగ చందున దు-
శ్శీలుడ ననుగానడు నిశ్చితమిది శ్రీ యతిశేఖరుడు ॥

కానడ

కానడాయె కాంచిసూనుడా నలినోదరుని గూడి
పూనివ్యవధిని దెలుపక పోయెను కలియుండెడుమని ॥

మోహన

శ్రీకరకరుణాకర కూరేశ సుధీమణివరపుడు
శ్రీకరణముగైకొని మునిచిత్తమలరి చిన్మయమౌ
లోక మోహనాకృతిచే యాకర్షకుడగు గురువరుడు ॥

బారువ

సారసనేత్రుడు సజ్జనమిత్రుడెం; బారువరదుడు
భక్తవత్సలుడు కారుణ్యాంబుధి కల్యాణగుణా
ధారుడు సుందరాకారుడు ధీరుడు ॥

కల్యాణి

గురుమణి ధృతకల్యాణి కుశలద వాక్ప్రదపాణి
దురితంబుల నడచియు నిర్ధూతపాతకుని జేసేది ॥

భూపాల

ఖ్యాతసుగుణజాల కలిత ఘృణోత్కూల
భూతగణము క్తిమూల పూర్తిగుణవిశాలా
ఆ తతకీర్త్యుద్వేలా ఆశ్రితరక్షణశీలా
భూతపురీకృతలోలా భూతియుగళ భూపాలా ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శ్రీరాగం

మనవాళ మహాముని శ్రీమన్నరహరి దేశికమణి
ఘనలగు యాముచ్చురు ననుకడతేర్చగ శ్రీరంజని
యనదగు యతిపతిమూర్తిని కనుగొని స్థితిజెందేది ॥

64 మాండుగర్భ - త్రిశ్రి

యతినాథా యోపతితావన నా-
గతి నీవనినమ్మితి బ్రోవగదే ॥

అతిపాతకి వీడని చూడకు స-
ద్గతిదాయక సమ్మతినొందగదే ॥

షైర్

ఈ పుడమిజనుల వేదజాల భుక్తికై విభూతియుగపాలా
సదలించవే యీసంసారమును కడతేర్చుటకై కరుణించగదే ॥

పక్షపాతముంచరాదు కక్షకోర్వజాల నీదు
అక్షీణ దయాదాక్షిణ్యముచే రక్షించవె శ్రీరామావరజా ॥

వరద దయాగుణసాంద్రా వాత్సల్యాతివే కధి చంద్రా
వరశేషనగోద్ధరమందిర శ్రీనారసింహ సుధీవరకారుణికా ॥

65 కాంభోజి - రూపక

నతవిధేయ నరనికాయ నాథమాధవదాయ
యతిశేఖర బ్రోవవె నమ్మితి సుమసమమృదులకాయ ॥

కలదు ఘనత యేలుబకని తలచి పాదపల్లవముల
కలకాలము నామదిలో కాంక్షజేయ గనవమేయ ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రణవనమః పదబోధిత ఫణితిదెలసి గుణమణి వీత-
రణమును విని కారణ కారణసంశయ రహితమాయె ॥

పరమాప్త శ్రీ వృషగిరి వరునితోడె శ్రీరామా-
వరజాభయమివ్వవె శ్రీ నరహరి గురువరసహాయ ॥

66

సావేరి - చతురశ్ర

ఎంతవేడినా ఏమిఫలము నే ॥

పంతగించి యతికాంత మీదు నిర్మ-
లాంతరంగమందు సంతసింపకున్న ॥

కారణాధికారా భూరికృపాపూర
మీరె సారసంసారవార్ధి యు-
త్తారకత్వమూని వాని మనవిని
తీరమందుజేర్చ దృష్టిలేకయుండ ॥

దోషాన్వేషణాభిలాష శక్తిలోభి
శేషశైలవాసా శ్రీనివాసదాస
పోషణైకశీలా భూరికృపావాల
ఈషత్తైన నాపై యిచ్ఛలేకయుండ ॥

బోయవానిపటి న్యాయమందుసూటి
జేయకున్న మీరు శ్రీ నృసింహగురు
రాయుణిజూపిన రంజిల్లుదురె మీరు
హేయుడంచునాపై హెచ్చు కోపమేయుండ ॥

67

మోహన - చతురశ్ర

సేవయొసగి సుసిద్ధిని గలుగన్-
జేయగదవె సంసేవ్యయతిప మీపద ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పావన మామక భావమునకు పర-
భక్తినిచ్చి తోడ్పడుటకు మీపద ॥

కృపణత్వప్రముఖ ప్రకటితమై కేవలమ్రప్రతిహతమై చేతన
సుపథవర్తనకు సూచకమై నరసుగతికి బహువిధసుఖదంబై జని
నిపతిత మానవ నీరంధ్రకలుష నిష్కృతిప్రదమై సకృత్కరణమై ॥

విపుల వృషగిరినివేశ నృహరిగురు వితతకృపోపదేశ విదితంబై
విపులవాత్సల్యనిధి సుధీమణులు నిర్దేశింపగ నిర్దిష్టంబై
విపరీతపాప విధ్వంసక నరప్రపదనమున కధిపతులగు మీపద ॥

68 బేహాగ్ - చతురశ్ర

వినవా మునితిలకా మనమునందు యనుమానము నొందక
మానమూవహిలకను విపులకృపాకర నామనవి ॥
తనయుడ తాపత్రయ దుఃఖితచేతస్కుడనగు నా మనవిన్ ॥

వినయమునే కని విశదకీర్తి ధని
ఘనతర సుగుణఖని విస్మయముగ జూ-
డని మహానుభావుడనుచు చాల
వినుతిసలిపి గైకొని క్షేమంబిడి
అనుపమానవత్సలులై యేలెదరన్న మా-
యన్న రంజిలవేడెదహా ॥

కారణకారణా ఘోఘనివారణ
నారనరకహరణ నతజనతరణా
ధారచరణ తదుద్ధరణ సఘృణా
చారుశేషశైలాగ్ర సదంగణ
నారసింహదేశిక హృదయాపణ
సద్గాఖిల శుభగుణ నామగణా ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

69

యమన్ - చతురశ్ర

రాగదవే యతిరాజసుధీనా వాగతీత భావసమేతా ॥

యోగిదభయద యుక్తత్వదీయ
రాగోదయ సంయోగ దధానా ॥

నరవరపాలనా.కార మీ ధరణిలోన జేయంగానోపిన
గురువర్యులెవరు సరిలేమిన్
హరిశ్రీమత్కురు కాధీశాదులు ॥

చరమశేషి రామానుజార్యులని సాటిరి వేరెవ్వారులేరుగా
పరమకారుణ్య సంపన్నసౌహృద
వరవరార్యాంతరంగ వేగ ॥

పరమాప్తనే మహాపరాధినై
దురితగర్తమందే మునింగితి
కరుణానిధులు గానిమీరే
దరిజేర్చంగల ధర్మోపేతులు ॥

గురువరాపరాధంబులన్ గనక
కూర్మినినాపై గుప్పివేగమె
అరసి మీ హస్తమందివ్వగనే
అలత దీరంగనౌను జనకా ॥

గురుసార్వభౌమ రామసోదరుం
డురుతర క్షమాపరిపూర్ణుండని
కురుకాపుర పరేశముఖులెల్లన్
గురిజేయంగని కూరేశాదులు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చరణసార మౌనీంద్రప్రభృతులు
శరణాగతి మీకే సల్పిరిగా
వరవృషాద్రీశ శ్రీ నృసింహార్య
శరణమత్పాప హరచరణా ॥

70 బేహాగ్ చతురశ్ర

ఆహా యతిపతి అవిహతసువ్రతి
హామతికవగతియయ్యెను మీస్థితి ॥

పాహి పాహియన పరికించవు శిశు-
పాపము మదినిడి పంతగింతురే
ద్రోహియనుచు కడద్రోయునె జననీ
దుస్తరమౌనుగదా ॥

త్రిశ్రి

కటకటపడి మీ హృదయము కలతనొందనగునే
పటు తీక్షణమే ఘటించెనా కటాక్షించవు ॥

హరిహరి ప్రియకరులని నేమొరలిడి కడువేడితి
పరితపించెనా ఫలించెనా నరోత్తారక ॥

నరతరణ ధురంధర భవహరణ కృపాబంధుర
తరముగాదుగా భరించినన్ దరింజేర్చగ ॥

మదిని ముదమునొందితి మృదుపదములె శరణందితి
పదనుగొనెదహో హృదంతరం త్వదీయ్యం మహదహో ॥

చరమగురు పురందర వృషగిరి సురుచిర మందిరా
నరసింహార్యాదరంబునన్ వరించితిగదే ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

71

బేహాగ్ - ఆది

శ్రీయతీశ్వర సుశీలా వనోచిత గుణజాలా
శ్రితనరపాలార్జిత వాత్సల్యగుణాలవాల ॥

నామనంబు యతినాథ మీను పదనలినంబులనే
నమ్మియున్నదై వేమరుజెప్పిన విననొల్లదువే
నేమి సేతు వారలు నినుగనరనా ॥

వరవృషాద్రిదీప కృపాకర మదీయ పాప-
హరణశక్తియుత నరహరిగురువరేణ్యా నిధిరూపా
దురితహరా భరితధురా వరకుధరా
పరమధురా ధరసుధారస
చరణసారసా నరతతౌరసా ॥

72

కాఫి - చతురశ్రి

రాగదయ్య రామసోదరా శరణాగతసాగర ॥
రాగముతో దయాసాగర నీదా
వాగమృత పరీవాహమునెంచగ ॥

నిగనిగయను నీ వగగుల్కెడునగు
మొగముజూపి యేలగ సొగసుగయిటు ॥

తడబడె చిత్తము సుడిబడె కన్నులు
పొడసూపుము దీనుడ ఉదయవరే ॥

శేషశైలవరవేష నృహరిగురు
పోషక ధారక భోగ్యభూతయిటు ॥

73

హిందోల్ - ద్రుపద్

కాంతిమతీ సుతాశ్రితాఘౌఘ నిరసన మహాధీర ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కామకలుష హరచరణా కంజనేత్ర శ్రీ యతీరమణ ॥

ధురంధర నరానుకూల దుఃఖహర సుగుణజాల
భరించి నా దురితములను పాదమూలమునజేర
స్మరించితిన్ భరించగదె వరవృషగిరిసదన నృ-
హరిగురుండవై పరామర్శలేదింత పరాకేల ॥

74 యమన్ - త్రితాళ్

శ్రీమద్రామ సోదరా ॥

శ్రీ నృసింహగురు హృదయాధారా ॥

ఓ రక్షకార్త్రావనై కానల్పభూరి సుగుణమణీ-
హార మేరునగధీర మహోదారా శ్రితార్తిహర
పరమానందదాయక మామక ఘోరానలరూప సంసృతి
హారి గురువరులని నే కోరినాడ మీ
చారుచరణ సరసిరుహముల దు-
శ్చారిత్రుండనుచు పరిహరించక
సూరిజనా దీనకారుణ్య రసభరిత హృదంతరమున
భరించియు
నేరములను దలపక వృషగిరి దేవదేవ భావభావ నావనావ
తార మదీయాపచార వితతినిర్జించి నిర్వాణనొందించు ॥

75 భైరవి - చతురశ్రి

జీవ జీవనావతరణా ॥

శ్రీ వరశరణా శ్రితభయహరణా
పావన యతిశేఖర పద్మనయన ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కరుణాలవాలా కాషాయచేలా
పరమాప్తదాసాభయదానశీలా
చరమశేషినైయిల సంశయమునొందగనేల
కరుణమాలి గుణజాల వరకంజనేత్ర సుయశోవిశాలా ॥

భాసమాన శ్రీనివాస వేషమూని
దాసుడైనవీని దయజూడవేని
శ్రీ సమానగుణహాని మిముజెందుసుగా పనిబూని
దోసము లెంచితిరేని పరదుఃఖాసహనము తొలగుమౌని ॥

శ్రీ కుమార నారసింహ దేశికాకారా
వ్యాకులాపహరా వ్యాసావతారా
చేకొను నరమందారా పరశేషికృపారసపూరా
శ్రీకర గురుమణిహారా సంశ్రితచేతస్సరసిరుహసూర ॥

76 ఖీంపలాస్ - త్రితాల్

శ్రీ యతివరా నతహితావనచణగుణ పాదా-
శ్రితజనసమితి సేవిత సంభా-
వితి మననావృత పదయుగ బ్రోవవే ॥

నిరవధిక కృపాకర విరజోత్తరణతరణి యనబరగి హిత-
కరులగు మీ శ్రీకరమృదులకరసరసిజమును నా సిరమందున నిడి ॥

సదయహృదయ సత్యవచన సమ్మదమొదవగను మునివృషగిరి
సదన నృహరిగురుని ఏలెను బ్రోవన్‌గదవె వత్సలగుణభవహరణా ॥

77 సరస్వతి - చతురశ్ర

కృపనుపకరించి ఏలవలదా కృతి జనతతి వినుతయతిపతీ ॥

అపరిమిత మహానందదాయకార్తావన సకల చిత్తమురయాదర
స్వపదపద్మములను వినుతిసల్ప స్వామి శ్రీరామసోదర మేధుర ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar.

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మీరే మీ జన్మవృత్తాంతంబు ధారాధరవదుదారులై దెల్పి
ఊరకుండి దాచినదారునే మనలై రమేశునాజ్ఞ నధికరించియు ॥

పుండరీకనేత్రులు సర్వజ్ఞులు పూర్వావతారాభిజ్ఞులు స-
ర్వాండకోశస్థ జీవజీవనులు వర్తమానకాలగతుడగు దీనుని ॥

ఇంతపంతగింతురే వృషగిరికాంతునాజ్ఞగొని కారణకారణ
చింత దీర్చి నరసింహదేశికుని శ్రీకర హృత్కమలాకరసారస ॥

78 భీంపలాస్ - చతురశ్రి

వలదా యతిప నన్ను బ్రోవ మోక్షఫలదా
ఇటువంటి కఠిన మీ యిలలో నెవనికైన గలదా ॥

జననమొందియును యర్చారూపము గొనియును
మననమునదలపరు గుణనిధియనుచని
యనుగమనము గొనదనియును
కనుగొని బహుయశమును గొనుటకైన ॥

ప్రాణహాని చేయంగాదలచిన పతితయాదవ ప్రకాశునకు
నాణెముగా దర్శనార్థములను యనర్థమునే కనియొసగి బ్రోవలేద ॥

వరవృషకరిగిరి వరరంగేశులు కురుకాపురవర నరహరిగురువులు
చరమశేషి నరసంరక్షణులని గురిజూపిరి మీ సరణిదెలిసెహా ॥

79 సింహేంద్రమధ్యమ - చతురశ్రి

బ్రోవరావే యతిరాజనీవే
దేవ దేవాదిదేవాప్త దివ్యప్రభావ ॥

పుత్రపౌత్రమిత్రామలను యమిత్రముగా దలచి
మిత్రులనుచు నే ఖిన్నుగొలచితి ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

 Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సత్యసంధులనుచు మిము నే
ప్రత్యహమున గనుచు
భృత్యుడనైతిని సత్యవ్రత ॥

అతిపతితుడు వీడయని శ్రీపతి నన్నుగైకోడు
గతిహీనునకు సుగతివీవట ॥

పులినోటికోజిక్కి తల్లిని తలచితలచి సొక్కి
పలుకరించు శిశు పగిదినైతి ॥

చిత్తవృత్తిగనక వృషగిరి శేషివలెనె యనక
గుత్తగొని నృహరిగురుని జూచి ॥

80 — కానడ - చతురశ్రి

రామసోదర వరాంగకరుణారసమేత నయనాఘహరణా ॥

రమణ బ్రోవవలదా మృదుపదా ॥

పరునిబోలితిరో పగగొనినాపై
పరమధార్మికులు భవహర మీరల్
గురువరావతరణా నరశరణా
కొల్లగొన్న యుల్లముల్లసిల్లదుగ ॥

చరణసారముని చంద్రులుతమదౌ
నిరుపమక్షమను నరులకు గతిగా
నిర్ణయించి లిఖితం స్వకరకృతం
నిర్వహించి యుర్విలోన నిలిపిరి ॥

మొదలిడన్ వరదాయక మీమది
సరకుజెందితిరేమో దోషా
కరుడటంచు తగునా యశమగునా
కన్నతండ్రి పన్నిదంబునాదయునె ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

 Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ధరణిలో నరులన్ కడతేర్చగ
తలచి తత్తదీయా-శజులై పా-
మరములూని సంస్థితిగైకొని గతివై
గురువరేణ్యా నరశరణ్యా తలపవు ॥

వరవృష కరిగిరి శిరువరంగ పతు-
లరసి కురుకేశకూర ప్రముఖుల్
వరనృసింహగురువర్యుల్ సకలార్యుల్
వానిజూపి దోసిలొగ్గుడసి రిక ॥

81

భీంపలాస్ - చతురశ్రి

శ్రీరామసోదరా సంశ్రితావనాదర మేరునగధీర నగ-
పూర కన్నులన్ కనుగొని బ్రోవుము ॥

తగవా వగవన్ పగబూనితికా
నగుమొగమును నా కగుపరచవుభళి ॥

పారావారగభీర నరమందార కృపారస
పూర సర్వోత్తారకగుణగణ
ధర్మనిపుణ భవహారిచరణకమలా మీ
ధీరత్వమున్ సదుదారత్వమున్
సారతమ సాధన గురుత్వమున్
సూరివర్యులానతివ్వ శుద్ధసత్వమీదుపాద
సారసములనే కోరితి శరణము ॥

దీనమానవాధీన నరహరిదేశిక వృషకుధరేశులు మోక్షని-
ధానులనుచు బహుధా మీమహిమంబానతివ్వ వినినే మీ-
మౌనిత్వమున్ చిదవసత్వమున్ మానవేష్టసంవిధానత్వమున్
పూనిమానసంబులోన పొంది విందునొంది నేను
మానక మీ స్వాధీనుడనైతిన్ ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

82

భైరవి - త్రిశ్రి

రావే మహాగుణార్ణవ శ్రీరామసోదరా ॥
నీవేకావె మాకుజోత జీవజీవనాదరా ॥

మదీయపూర్వపుణ్యమా సమూర్జితకారుణ్యమా
త్వదీయ దాసదాసాస్మదీయ ఫలవరేణ్యమా ॥

కృపోద్ధితాదిభూతమా విపద్దశాభిఘాతమా
ఉపాయోపేయాభిహిత ప్రపన్నపారిజాతమా ॥

వృషాద్రిశృంగమందిరా విశిష్టగురు పురందరా
ఋషీశనారసింహగురు నిషేవ్యమాణసుందరా ॥

83

కరోడి - ఖండజాతి - త్రిపుట

ఆపతివ్రతైనవలదా మునిజలదా
మానసమింతకఠిన మేరికైనగలదా ॥

స్వాపరాధభయము లజ్జయునులేక
పాపాత్మకాస్మదీయ సన్నిధానము
యేపగిదిగ జేర గోరితివిదురాత్మ
దాపుజేర నీతరమా తలపకుమని ॥

శేషశైలపాధీకృత చరమవేషులు
పోషకనరహరి గురునివలె యద్వేషులు
పోషించ రాశ్రయించినను యనుకొంటి నీ
దోషి వీకుతగడనుచు తోచెనేమొకో ॥

84

ఖీంపలాస్ - త్రిశ్ర

యతిపతి పాలితనతవితతీ మహామతీ ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అతిపాతకినగురీతికి మరిభీతిలి గొనగదవె కృపాకరా శ్రీకరా
గతిమీరనివేడితి ఘనము గకొనియాదితి మహామతీ ॥

పరమకారుణిక మనుజభారవహన భవదహనా
నిరవధికకృపాఖండిక నిజ జనౌఘయఘగహనా
పారావారా కారామేరా నరపరగతికరతీ
వరదకృపాకర మీపద కంజములన్ నిరతము మదినమ్మితి మహామతీ ॥

జాలిమాలియింత యననుకూలరలగుట మేలగునా
పాలుమాలివేడిన పరిభవపరచుట తగవగునా
ఈలా లీలా జాలమేల చాలునులీలారతి మహామతి ॥

శేషశైలభూషణ నాఘోషను వినులవినవా
పోష నరహరిగురువేష కనులగనుగొనవా దోషా-
దోషాన్వేషణైషా శ్లేషము తగదధిపతి మహామతీ ॥

85 శంకరాభరణం - చతురశ్ర

ఏల జాలిమాలితిరి స్వామీ ॥

శీల గుణావల యతీశ్వర మీరు ॥

ఏలజాలి ముక్తిమూలలీలా పాలితనరజాలా నాపాలి ॥

మీమహిమనువిని మీరేగతియని
స్వామి సత్యవచన సాత్వికులని
నామనమున యానందమునుగొని
కామించితి గుణఖనివౌ మౌనీ ॥

నామనముకగని కామకలుషినని తామసంబుగొనని ధార్మికులని
క్షేమదస్మృతి శీలసువిడువని
నేమముకగని మవినాపై మీరు ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శ్రీవరవరముని శ్రీసూక్తివిని
భావమందు పరమభక్తినిగొని
కోవిదసంశ్రిత కుశలదమౌనీ
సేవించితిని విశేషగుణమణీ ॥

శేషగిరిశరణ శ్రీరంగరమణ
వేషకరిగిరిప విశదతరఘృణా
శేష నకలుష శోషణకర నర
సింహగురుహృదయసీమవిహరణా ॥

86 శంకరాభరణం - చతురశ్ర

రాగదే యతిరాజ పురందరా ॥

వాగతీతవత్సల గుణమణి యిటు ॥

పరిపూర్తిగ సిరివరుని స్వతంత్రం-
బరసిచూచి మదికెరలి భయంబున్
చరమశేషివైన నీపదసరసిజములపైన దయారస
భరితు లనుచువిని మరులుగడలుకొని
శరణమువేడితి దురితములెంచక ॥

దేశికభారము వాసిచూచి కరు-
ణాశయమీకే దోసిలొగ్గితిని
రోసివిడువబోకు సూరాధిప-
యీశ బహుపరాకు మదీయ్య హృ-
దాశాలేశమె యవలంబనముగ
జేసి మీవిగ్రహసేవ యొసగుటకు ॥

పతితుడ భవనిష్పతితుడ సత్సం-

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

 Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గతిహీనుడ నాగతినీవని స-
మ్మతి సమ్మతితోను త్వదీయ స-
మితి లోపలనేను సదాసంగతుడనగుచు పర-
గతికై నేవేడితి మీ క్షమ పరిమితిగాదనివిని ॥

దోషాన్వేష మనీషలేక పర-
శేషికి బహుసంతోషము జేయగ
శేషజనులకెల్ల మంత్రవిశేషంబును కొల్లలొనర్చియు
శేషాద్రిపముఖ శ్రీశానుగతి ని-
నీష నృహరిగురు వేషాంజలియిదె ॥

87 అసావేరి - మిశ్రి

ఎంతనిచింతింతు యతీశా
నతసంతతి హృత్కజనివేశా ॥

అంతరంగమలరి మీదు చెంతజేరదీసి నాదు
చింతదీర్చరైతిరి నిజశీల విశాలా
ఇంతపంతగింతురా మహానుభావ యిదేలా
వంతలనొందగజాలా వాత్సల్యగుణాలవాల ॥

షైర్

ఈ నేను ఎరిగిఎరుగక చేసిన పాపములన్న ఎంచిఎంచీ అల-
శ్రీనిధి తనమానసమున పూనికనుంచీ
నేనుయిటి పాతకకృతమేనును వదలుట కనుగొని
హానికర మహాపరాధమపుడు గణించీ తన-
మాన విధిన్ గాంచి యమము మున వసియించి అను-
మానము ఖండించి అతిమర్ధించి శరించీనే ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఈ మానవునికనుగొనక వృషశైలాస్థానిమానీ
తనవాసిగ మదితలపడు జీవాత్మసదాని
శ్రీనరసింహార్యుని మనసూని బ్రోవరేని యీ
దీనుని గనువారెవరు సుధీమణిపూని అవ-
మానించితిరేని యధమాధముఁడనుకొని కొర-
గాని శున(క)ముపైని కనికరమొందిన మౌనీ నే ॥

88

ధన్యాసి - చతురశ్రి

ఎంత పాపమాయిది కనుగొన యతి
కాంత తెలియదాయె ॥

సంతత దుర్విషయాంతరరుచి నా
స్వాంత నితాంత నిశాంతమునువదల ॥

నారీమణులను కనుగొని యువ్విళ్ళూరియూరికోరి
సూరిజనుల దరిజేరక శమనుని
జారినిబడి బహుబాధ గొనుటకు ॥

మన్ను మిన్ను గానక నేనతిదుర్మదమునొదివి పొదివి
యెన్నిజన్మములు యెత్తితినోయిక
యెన్ని కావలసియున్నవో తెలియదు ॥

జన్మరహిత దుష్కర్మంబములు యీ
జన్మంబున గలిగే
మన్మనోభవము మహదపచారము
సన్మార్గప్రస్ఖలనము జేసెను ॥

వరవృషగిరిమందిర యతివర
నరహరిగురు రూపకులై

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వరియించి మనోస్మరణముగఁ బీశ
వరణీయకృపాకర మీరేగతి ॥

89 సురటి – ఖండజాతి – ఏక

తగునాతామెయతిపతి సధర్ములు దాసుని-
తప్పులెంచి తల్లడిలగ జూడంగమీకు ॥

అగణితోదారులై మనవినియాలకించి
మనమునను జాలిబూని యేలవలెగాని ॥

హరిహరీ నరవరతాపోపశమనకరులు ధీరులు
నరకావహాఘహరుల్
వరదలు సౌశీల్యు లాప్తవర్తనీయులార్యులు
వాగతీతవత్సలులు వక్రగతినొంద ॥

చరణసారార్తజీవ సంజీవమనగ
పరగి పావనకరపాదిపద్మ యుగ్మం-
బిరవుగ నా మస్తకమునను జేర్చి
దీనుని యేలజాలు మానసికు లిట్లులుకనొంద ॥

పరసమారబ్ధ పంచమోపాయమనగ
భవమునొందిన నరకోటిపారిజాత
నిరసిత కోపాదిదుర్గుణ ప్రదీప్తసద్గుణ
నిర్మలాంతరంగమున నిగ్రహమునొంద ॥

వరవృషాద్రీశ శ్రీ నృసింహార్యులలరి
చరమశేషియు జనిహర్తశాంతమూర్తి
గురుడెతినాధుండు రక్షకుండనుచు బల్క-
రిమిమ్ముగొల్వంగ కుచ్చితమనొంద ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

90 భీంపలాశ్ - త్రితాల్

అడియడ నను బ్రోవవా ఉదయవరే ॥

కనుగొననాయె కరుణరాదాయె
తడబడెచిత్తము తండ్రీ ఉదయవరే ॥

కడతేర్చుటకై కాంక్షించితి కడు-
ఇడుములచే సుడిబడితి ఉదయవరే ॥

సారోదారా సదయాపారా
భూరి సుగుణమణిహార ఉదయవరే ॥

నారాధారా నరమందారా
ధీర నృహరిగురుకీర ఉదయవరే ॥

ధర్మహాని మదిదలచి యీదీనుని
నిర్మలహృదయానింద్య ఉదయవరే ॥

ఓ యమేయా ఉచితోపాయా
మీయెడ మరులిడనాయె ఉదయవరే ॥

శేషాద్రీశా శ్రీరమణీశా
వేష నృపోష మనీష ఉదయవరే ॥

91 కాఫి - త్రితాల్

యతిపతీ భూతపురవాసా సంతతార్తదరహాసా ॥

పతితుండను దుష్పథవర్తిని నే
నతిసాంకర్యోద్ధత వార్తికుడను

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వితత సద్గుణాభరణా ॥

వరగుణమణి రావణముఖరాక్షస
వరులమీరి యీధరనుదయించి
దురవగాహ దురితమోహ
భరితదేహ పరవశతనుజేరితి ॥

సతతము హితకృన్మతులగు మీపద-
సరసిజాంఘ్రియుగ్మమె గతిగా న-
మ్మితి యుదార కధిగభీర కలితధీర
శృతివిత్తమదేవ ॥

వాలాయము వనమాలినిబోలగ
వలదు నరశరణ వరదుడవై
జాలిబూని చలముమాని
కలతలేని సదయ మనవి వినవె ॥

వరవృషగిరిమందిర నరహరి గురు-
వర శరణ్యచరణా పరకరుణా-
కర సునేత్రమునకు పాత్రముగ పవిత్ర
వరియించవె మిత్ర ॥

92

కమాచ్ – చతురశ్ర

ఓ యతీశతగునగునా అన్యాయము మదవన మవధరింపవిది ॥

మాయను కడసడరాదా మానసమున దయలేదా
దాయాదుడ నామీద తగుప్రేమనుగొన చేదా ॥

దోషభోగ్యులనుకొని దోసిలొగ్గితినిగాని
ద్వేషించితిరదిమాని తీరునెయింతటితోని ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తీరము జేర్చెటివారు మీరేకలరని పేరు
నేరమెంచ యెవ్వరు గారవించరా పేరు ॥

ప్రకృతిబద్ధుడనుగానా పరిహరించతరమౌనా
వికృతినెంచి పగబూన విశ్వంభర భారోపదాన ॥

వరవృషగిరి హరికరుణాకర నరహరిగురు శరణా
సరసీరుహ మృదుచరణా కరుణానిధి యెంబెరుమానారే ॥

93 ముఖారి–చతురశ్రి

శ్రితకరతలామలకా యతికులతిలకా సం- ॥

పతితపావన నామా పాహిపాహి రంగా
పతిహితనేమా దృగ్విపాక విలోకనా ॥

కలకాలమెల్ల నాదు కులదైవమని యెంచి
తలచి తలచివేడ దయసేడకీడ్రాప్రోధా ॥

యామున మునిహృదయాశ్రయజ్ఞ దీన
పామరజనావనా భయదాయకప్రధానా ॥

శేషగిరీశ నరసింహదేశికాకారా
పోషకధారక భోగ్యత్రయావతారా ॥

94 భీంపలాస్ - చతురశ్ర

యతికులతిలకా వృతనతకులతిలకా ॥

పతితపావనానైక గుణసువ్రత
వితతకృపానిధే నన్నుబ్రోవంగదే ॥

9)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నా నామము భపదీయకదాసుడని నారసింహగురువరులీడీ లోపక
మానసీయమనురాజద్వయ చరమంబులానతిచ్చి గతిమీరేననివ్రాక్రుచ్చి
మనములోన సమ్మతిగమనురతన మనువదించుచును
మానవలదు దీనఫలదుడన్నా ముసిమిన్నా ॥

కన్నతండ్రి నెన్నోవిధముల విన్నవించ మీవీనుల చవిగొన-
కున్నందుకు భావమేమొ కరుణాకన్నిధి తెలుపగదవే యీ
మానవుడెన్నరాని పాపియనుచు మదియాయన్న కలతగొనినన్
వెన్నునిదయకన్న హానివిపులదయాభ్యున్నతి యెన్నగానుసన్నమగున్ ॥

కన్నుగవలనను మన్ననగను కనుగొన్న కలుషములు సున్నగానగును
మిన్నందినకీర్తిసాంద్ర మిమునేసన్నుతిసలుప వినవా యీదీనుని
విన్నపముల వీనులన్‌వినగల విపులధార్మికులుగలరా
చెన్నగు వృషశైలవాసుడెన్నడు యాపన్నుడనుచు గనడో ॥

95

భైరవి - చతురశ్ర

ఎన్నెన్ని జన్మములెత్తితినో మునితిలకా ॥

ఎన్నంగ విధికేతోచదు నేనెటుతెలుపుదు యతినాథా ॥

మిన్నందినపాపంబులు మిక్కిలి దుఃఖము నొందించెనహో
ఎన్నడు మీపదసన్నిధి జేరెద కన్నతండ్రి తెలుపగదవె యతివరా
సన్నుతి సలుపన్‌జాలను మీరే మన్ననచే యభిమానించినచో
ఎన్నటికిని జనియికకల్గదుగా విన్నపముల వీనులన్‌వినగదె ॥

పంచేంద్రియములపాలుజేసి హరిపొంచి సకలకలుషముల గాంచియుతుదిన్
ఇంచుకైన క్షమియించక లీలకే పంచిపెట్టినను బాధించుటకే
ఎంచి యెంచి కనుపించకను వంచనంబుజేసి మిమ్ము వదలన్ ॥

ఎటులైనన్నను కుటిలుండనకను హఠముజేసి దురితములనెంచక మదిన్

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కటకట పడకన్ గాఁగదే సఁకటములఁబడి నేకలతనొంది
యెటువలె తాళుదునయ్య యికన్ ఘటనసేయగదవె మీపదవిన్ ॥

చెన్నగు శేషగిరి న్నివసించిన వెన్నుడన్న పలుకుల విని మనమునన్
పన్నుగ మీపదపద్మంబులనే కన్నులనిడుకొని కాంక్షించితినే
చిన్న నృహరిగురుశేఖరరూపా భిన్నుడన్నగిలగిందురా ॥

96

అసావేరి - మిశ్ర

దేశికాగ్రణి శ్రీయతిశాఘనాశనా
లేశమైన దయలేదాయె నామీద ॥

ఈశునకుగలవాసి మీకాదేశమై ఇరుదేశములకు న-
ధీశత్వము గలదనుచునే నాశపడహృత్శోకమలరదు ॥

పంచేంద్రియములచే బహుబాధనొంది
కాంచితకార్యములౌ కలుషంబులకు గుంది
కొంచమైనను యఘములను కనుపించకుండగజేసి తమదౌ
పంచనిడి యెల్లపుడు వనుపోషించగలరని యెంచితిని ముని ॥

పాలుమాలితిగాని ఫలమేమిద్రోహా
జాలిమాలితరేల జాలికలి క్రీడ
లోలురై యతివేల కతిరముద్రాలుకొన దుశ్శీలులయ్యెను
మేలుగలుగదు నాకుఇక మీపాలయాశ నిమీలనముగాౌనె ॥

పరమాప్తులని మిమ్మువరియించనాయె
గురుశిరోమణినాపై కూర్మిలేదాయె
వరద సకలభువనజనరజీవన తదంతర్గతుడవని నను
కరుణజూచిన మీకుగల్గునెకొరత భవహరచరణ సరసిజ ॥

శ్రీరంగకరిశైల శేషాద్రిపతులూ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కారికుమారాది ఘనసూరితతులూ
నారభారకులఖిల జీవోత్తారకులు
మీరనుచు మద్గురునారసింహార్యులును ఐహు
కరుణారసము కలదనుచు పలికిరి ॥

97 ఆనందభైరవి - మిశ్ర

ఘనమా నను బ్రోవ కారుణ్యమయభావా కర్తవీవెకావా ॥

అనుదినమును మీపావన పాదవనజము-
లను నా చిత్తమున దీవనలిచ్చి కొనియాడి
ధనముగా జీవనమునకుగొని కనుల భుజయుగమునను శిరమున
వినయమునధరియించి మననముగొనిన కనుగొనలను కనుంగొన ॥

రామానుజగుణధామా ఘౌఘవిరామా సత్యకామా
క్షేమంకర నిత్యసేవధిగ మిమ్ముకామించి సత్యసంగర సంతతమువేడ
ఏమి క్షామముగల్గె మీదయకేల యవిక్రుతిగల్గుమీరలు
స్వామి సత్యాగ్రేసరులు యఘసహనులై కనుగొనకయుండుట ॥

ప్రాప్యపాపక మోక్షప్రదముగ మదిని మీపదపద్మముల నమ్మితి
జప్యంబుగా మీరుసాయించిన చరమగోప్యంబునే నాహృత్కోశంబునజేర్చి
అప్యహం జీవితం జహ్యామను రఘూద్వహు ననుకరించి
దీప్యమానకటాక్షమునను తేరికనుగొని దిద్దుటకుబహు ॥

శేషజనౌఘొన్నిసీషా శేషశైల శేష్యభిమానివిగా
దోషార్తదృప్తత్వాదులను జూడకసంశ్లేషించి అభయమిచ్చినశేషి పరశేషి
ద్వేషరహిత కుమారనరహరి దేశిక శ్రీరంగగురుమణి
వేషమీయభిమాన శిష్యద్వేష సాధ్యముగద కృపాకర ॥

98 కమాచి - చతురశ్ర

స్వామిరామానుజ భవవిరామా యేమిసేతు నేనెంతనివేడుదు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కామాదిదోషహరనామా ॥

విమలకమల విపులనయన వివిధచిదున్నయనా
అమిత సద్గుణాలవాల అఘహరణసుశీలా
శ్రమము నోర్వజాలా జాలిలేదేల నాపాల ॥

సదమల మృదుహృదయసదయ సత్సుఖదగుణోదయా
పదనతజన పాపహరణా పద్మసన్నిభచరణా
విదితవాత్సల్యనిపుణ వీడు మీవాడు మీతోడు ॥

నారవితతి విహితాయన సారతమ్ములు మీరెకా
భూరిదానపారవశ్య ధీరులెవరు లేరుగా
నారసింహదేశికాకార శేషాద్రిపాధార ॥

99 సింహేంద్రమధ్యమ - మిశ్ర

ఏమి తమమహిమ స్వామి ॥

తెలియదు ఎటులనన్ను కడతేర్చెదరో స్వామీ ॥

క్షేమదార్తావనులు మీరని శ్రితవినుత వేడుటకుస్వామీ ॥

ఏపుమీరిన పాపసంతతి ఇడములనుయెడనిడక నా
రూపుమాపగదలచినందున ప్రాపకులు మీరనుటకును ॥

శక్తిగలదాసక్తిలేదో ముక్తిదాయక మునివరేణ్యా
భక్తవాత్సల్యనిపుణా యుక్తయుక్తులుగలుగు మీసం-
రక్తిగలిగితెగాక వేరొక వ్యక్తమగు భావుకతనౌకా ॥

నామధేయంబొకటె తెలుసును శ్రీమదంజనగిరి నివాసులు
ఓ మహాత్మోభయవిభూతులు ఒప్పగించెనటంచు వింటిని
మామక శ్రీనృహరిగురు సమ్మాననీయ రామసోదర ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

100

కాఫి - చతురశ్ర

పరమసాత్వికప్రధానా పరాకేల యతివరాకిదీ రా భక్తపెన్నిధానా ॥
నరనివహ మహానందనిధానా నారభారసందధానా ॥

సారసాక్షగురుకులసార్వభౌమసదయహృదయ చరమసాధనా
మేరగాదు ధారాధర సమయుదార కృపాపూరా మేరునగ-
ధీర కధిగభీరా సూరిసమారాధ్యాశ్రిత మం-
దార మహామహిమసహిత యరమరవలదు ॥

తాపకావతరణము మాదృశాత్మతతిని దరికి తివియగాకదా
ధీ విశాలయేల మరచితిరి దేవమ్మదులశీలా నరసముద-
యావనానుకూలా చేతన జీవంజీవశశిప్రాయ సదార్చి-
త వికసిత సరసిజ మృదుచరణా ॥

హంతహంతపర కరుణాంతరంగ యనృతరహితులనుచు నామదిన్
సంతసించిచాల వృషగిరిని శాంతముక్తిమూలా నృహరిగురు
కాంత హృదయభేలా మురసితి శాంతోద్వాంత మ-
హంతఃకరణము సముచితముగ గమక మొదవదు ॥

101

జంఝూటి-త్రిశ్ర

అయ్యయో యతీశా మాయయ్య మృదులహృదయకోశ ॥

వెయ్యారువిధంబుల తగదయ్య మనవినియ్యకొనవు ॥

కయ్యముగాదనుమతిచే కరుణించక జనకా భవ-
దీయ్య హృదయపద్మములరి దీనునిగని మొరవినక
నెయ్యముకనుపరచియు బహుబడుద కనులకనుగొనక
కుయ్యిడజేసిన యెట్లులోకకూడు దయాగుణము వెన్నుక ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పరదుఃఖాసహనము మీపాలన్ గలదననేమి
పరమపావనులుగాగా మరి భాగ్యంబగునే మీ
దురితవార్థిలో మునుగగ దరిజేర్చవదేమీ
తరియింపగ జేయుటకై తగిన శక్తి లేదేమీ ॥

అంజనగిరి హరివలె భవభంజనమేకానీ ని-
రంజనసుఖ మివ్వగలేరన రెవ్వరుకానీ
మంజులమౌ యభయప్రద మహిమను వినిరేని
పుంజీకృత నరహరిగురు పూర్వభాగ్యమైనమౌని ॥

102 అఠాణ - రూపక

ఎంత హొంతకారివయ్యో ఏమిసేతు హృదయమీయ ॥

అ. తరంగమలరదేల హా యతిపతి నాపాలా ॥

ఏంతోపరువిడి నామది ఈడిగిలెన్ మీపాల
పంతముగొనజాలితివా భక్తముక్తిదానశీల ॥

హంతహంత రామానుజయన్న బ్రోవజాలుదునని
వింతపలుకుబలుకుమౌని విశ్వసించవేఁదాని
ప్రాంతముజేరుటకై బహుపాట్లను బడితినిగాని
మంతనమున కనుగొనుటకు మనవిజేయ గనవమేయ ॥

మాననీయ శేషశైలమందిరుడును నరహరిగురు
డాననీయ మీమహిమను ననవరతము పొగడుచుండి
దీనుడనై వేడగ నాదిక్కు జూడవైతివిగా
మానసమున కఠినముగొని మరిమరి మర్మమునిడుకొని ॥

103 సింహేంద్రమధ్యమ - చతురశ్ర

హో మునిమిన్నా మహదానందమిన్నా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రామనుజాయన్న రక్షింతువని విన్న
స్వామి మీదయనాపై సంశిల్లగమాయన్న ॥

కోమలాంగ మీదుమన్నకోశము యవకాశమివకు
ఓ మహానుభావ మీకుఓర్పుగలదటంచు సౌమ్య-
జా మాతృమునీంద్రులెట్లు సత్కృతిగా వ్రాసిరో వి-
ధూ మాగ్నిగ దోచెను మీ మనంబు చూడచూడ ॥

ఎన్నరాని పాపముల ఏమిసేతు గెల్వజాల
కన్నతండ్రి యీ ప్రకృతిని కల్లగాదహో
మన్ను మిన్నుగానని వపు మహదహంకృతి వికృతులు
విన్నపమును వినవుగా వీనులింత వెక్క సహా ॥

శేషశైలనాథ ముఖాశేషశేషి సఖుడవుముని
పోషక దారక భోగ్య ప్రోల్లసద్గుణ మణిఖని
దోషములను జూడని సుమనీషియనిన నృహరిగురుని
భాషణముల వింటిని భయము విడిచియుంటిని ॥

104

కమాచి - చతురశ్ర

రామా వరజ సంరక్షకా శ్రీసాదరాశ్రీ ॥

కామించి మీ శ్రీపాద కంజంబులే నమ్మితి ॥

కోవిలణ్ణ గురు గుణనిధి మునివర
భావమునకృప పదిలపరచినన్
పావన వృషగిరి భవన నృహరిగురు
పాదసేవకుడ పాలించవె శ్రీ ॥

105

హిందోళ - చతురశ్ర

శ్రీ యతిపర వినమా
జీవ సంజీవనాత్రి షేం ధయాశీం చిత్తం ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆయత గుణసముదాయ సుజనసు వి-
ధేయ ముక్తిమూలా కృపావిశాలా హేలాలయ ॥

దేవ మహాధీరోద్ధత నాయక పావననను మీరలు వదలిన
యేవిధినినైన నా మనమున మీ వశముగాదు కోవిలణ్ణా వదలింపగ ॥

శేషగిరీశా శ్రయభక్తార్చిత శిష్యజనానంద కరోజ్జ్వల
వేష నా మనవిని విశ్వసించి ద్వేషించక నృహరిదేశికు గని మ విని ॥

106

సావేరి - చతురశ్ర

రామానుజ యతిరాజ మహాగుణ-
ధామ యఘవిరామా ॥శ్రీ॥

మామక కలుష సమాజము గని మది
తామసింప మీదయకిది తగునా ॥

అధికారము లేదని వదలిన రంగాధిపునకు మీకు యే
విధమున భేదము యెరిగించు యసంవిదుడనకను నాకు న-
న్నధముడనుచు మీరదలించినగానౌనే విడదకు
బుధ జననుత సంపూర్ణ దయాగుణ పూర్తిగలిగికొనగోకు పరాకు ॥

వరవరముని భాసురమగు సూక్తిని తిరమని నమ్మితిని
దురితహరము శుభకరమగు మీ మంత్రము లభించితిని
చరమశేషి సంశయము జేయరని మురసి వరించితిని
కరుణాకర మీ కడకన్నుల నను గారవింతురని కాంక్షించితిని ॥

దోషభోగ్యులని భాషించిరి సుమనీషి యమదనారు
కాషాయాంబర కలిత దివ్యమంగళ విగ్రహమీరు
శేషగిరీష విశేషకటాక్షాశ్లేషము గలవారు
ఘోషకసుందర భుజసరహాధి పరుభాషణ విని ఫాల్ పడితి పదమారు ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

107

కాఫి - త్రితాల్

వినుతి సల్పనేమి ఫలమూ
మనవిని విని సన్మానింతురు రామానుజార్యు
లనుమానించరు గుణఖని యని
దినదినమున మనమున మురసి ॥

అనన్య దైవత్వము గల్గిన నరునభిమానింతురనర్థమునే గని
మనోవృత్తి దంపకద్రోతురు మదీయాపచారములను జూడరు
కనికరింతు రభయదులనకొని ॥

చింతిల చిదుత్తారకులు ధారకులు సేవనీయులు శ్రీయతిపతులని
స్వాంతమున మహదుదంతంబును జెంది చింతావసానమై పలుమరు
సంతసించి వేడంగానరు ॥

శ్రీయుతకృష్ణాదీశ పదపంకజ ప్రాయులై శుభదాయకగుణ సము-
దాయ నృహరిగురు తరుణచరణ సముపాయుడనై త్వరపడి
మీ యభిప్రాయము గనకన్ పదరి పదరి ॥

108

అసావేరి - త్రిశ్ర

ఓ యతీశ్వరా కృపాంభోనిధే నన్గనవదేల ॥

న్యాయమాభయదాయివమ్మో తోయజాక్ష మీకు చరమో-
పాయ దాసదాయ నాపై పంతమేల సంతసమున ॥

శ్రీయుతోభయ దేశయాశ శ్రితజన రక్షణ దీక్షా
మాయకే విధేయమైతి యమేయగేయ గుణనికాయ ॥

కటకటా యీ జన్మమేలగల్గెనో శ్రీకాంతునకు నే-
పట్టుతరానల పూజసేయగ ఘటన సేయగల్గెనో ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రామానుజ కరుణామృత రసపూరిత హృదయులు మీ-
క్షేమకర దృగంచలమునకేమి లేమి కలిగెనొకో ॥

మీరు గైకొనకున్న నాకిక మేలుగల్గున మెచ్చునే వృష-
గైరికాగ్ర నివాసుడా గ్రహి నారసింహ గురురూపక ॥

109 మధ్యమావతి - మిశ్ర

రామసోదరా ప్రసీద రంగరాట్ ప్రసాదా
శ్రీమదమలపాదా సంశ్రిత భవాపనోదా ॥

ఇంత పంతమేల నాదు చింత దీర్చరాదా
సంతసించలేదా బహుళర హృదయునిమీదా ॥

నా మనంబు మీదు పాదనలినములను వదలదు
తాము నన్ను వదలుకొన్న తమకు వదలి కదలడు ॥

పాపిని శిశుపాలుని యలు గోపికా మనోహరి
కోపముడిగి మేనజేర్చుకొనలేదా యరిదర ॥

అంతకన్న వాత్సల్య మధికమనికదా బుధుల్
సంతసించి వ్రాసిరి యిది సత్యమనుచు బహుకథల్ ॥

శేషశైలభూషణ యఘశోషణ మృదుభాషణ
పోషక నరహరిగురువర వేషచిదవ నేషణ ॥

110 కానడ - త్రిపుట

ఇంత భ్రాంతియేల నన్నేల ॥
కాంతిమతీసుత కన్నతండ్రి మాయన్న ॥

నారావనాధికార నారాయణావతార-
సార క్షేమాది సుప్రసన్న యాపన్నావనైకశీల ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రక్ష దేశద్వయాధ్యక్ష మోక్షదానైక దీక్ష
అక్షీణదృష్టి నాపై హత్తించి బ్రోవజాల ॥

ఏంత వేడినగాని సుంతైన దయరాదు
క్షాంతిగల్గదు మీదు శాంతికై యనుచేదు ॥

దీనాపరాధసహన ధీవిశాల శ్రీ శేషాద్రి నాథనాథ
నారసింహ దేశికానుగ్రహునిపై ॥

111 కల్యాణి - ఆది

వనజేక్షణా శ్రీరామావరజామీ వాసిదెలసి వర్ణించితే
వినవా భూతపురమున విలసిల్లు శ్రీ యతీశ్వరా ॥

అనారతముగ మీ మనురతనమును ఘనతరాఘ నాశక నా-
మనమున వినయమూని దీనమానసినగుచు
మననంబొనరించితిని యనుదినము ॥

నిరుపమాన గుణాధీన ధీరోదారా
మారాకారా దీనజన మందార
సారసాక్ష యతిసార్వభౌమ భవసాగరంబు దరిజేర్చవె విమల ॥

సాదరముననను దినదినము సన్నిధికి పనివిసుటకు
పదపడి సతతము తమ చరణసారసములను మునీకొలచితిని
సదయ సౌహృదయ ॥

నామనవి విను మనమలరి సామమున మరి
క్షేమకర నామధర పామరము బూనియు ప-
రమ కారుణిక సదయహృదయ శ్రీకర వృషగిరి
హరి నరహరి గురువులు యతిపతి గతియనిరి సారోద్ధార ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

112

కాంభోజి - ఆది

సరసీరుహనేత్ర సద్గుణపాత్ర
కరుణింపగ వలదా శ్రీమద్భూత పురీశ -

చరణసారసములు గోరయుదార దురితపర నివారణమునకు తగుననిగదా
పరమ బుధాగ్రణులు సదా నరుల సాధ్వసము సమయుటకై
గురువరేణ్య నరశరణ్య కురుకాపురవరులును
యరసి శరణమని మునీశ్వరులు యెంచి నిర్ణయించిరట ॥

వృషగిరీశ శ్రీనరసింహ గురురూపా గురుకులదీపా ॥

స్వామి శ్రీ రామసోదరా ప్రేమైకాధార ॥

పరమపావన మిము దినదినమునను నిరుపమాన సరణి కొలచితిగాదె ॥

సరసమా విరసమా స్థిరతమము భవదనుగ్రహము
పరమగుణని చయ ॥

నా మనవిని వినవా ఘనమా మునివరేణ్య తమ పద
వనజములను సిరముననునిడి
ఘనతరాఘన మాపనముజేయ మునివర ॥

మీ మహిమను తెలిసికొనిగదా మిగత గురు
సముదాయ మిరుగెలంకులను ధురంధరులని సాదరమునను తమ చరణసరో
జములను సాధనముగాను మనముననను నిలిపి క్రమముగ
అమిత సుఖదాయక విభూతి యనుభవమున సుఖింతురని
తమ పద సారసములను గొలిచితిని ॥

113

శంకరాభరణ - ఆది

శ్రీయతీశా మీగే జీవావనము జేయబూని అ-
న్యాయమును జేయగా అయ్యయ్యో దిక్కెవ్వరున్నారు ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వినిమనమని కనుల నగొని
మనమలరి విమల కమల సదృశవదనను
చనువెనయ మునివర నవన
వీనాదరము పెంపొదవ అనూనమకృపను ॥

మారాకారా రాపేల నారానందై కాకార ॥

వదాన్య తమ పదంబులను సదామదిని కుదురుగనిడి మో-
క్షదాన మిదరావే శ్రీ ॥

మీ మహిమము మెచ్చియు ధరగల మిగత గురువరులు
సమ్మిశితముగా మిలిరహిత ఘనతగల
మిమ్ము గొలచిరని క్షేమముగొసంగినటుల నన్ను బ్రోవ ॥

శేషనగవిహరణా నృహరిగురుని సేవిత చరణా-
న వరతచేతన పాపతాప హరణ వి-
శేషపదమనొందించుటకై చిరతరాఘహర ॥

114 హిందుస్తాని - తోడి - మిశ్ర

యతిరమణా సంయమి సితకిరణా
పతితపావన కర పంకజ చరణా ॥
మోచిత యామున ముని హృదయాశయ
నిత్యనిరతా మమ నిరయం వినాశయ ॥

పరమదయాగుణ పరిపాలనచణ
వరదోభవ పావన సుగుణాపణ ॥

ఉభయ విభూతియోగ ప్రభవ ప్రభావాశోభ
సభయ నారాభయద సత్యసంధ నిర్లోభ ॥

ప్రథమ మధ్యమపద భవ్యతమాభిమాన
అధిగతాంతిమ పర్వార్థాపనై కాభిమాన ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శేషగిరీశా నారసింహ దేశికాకారా
పోషకధారక భోగ్య త్రయావతార ॥

115

అఠాణా - రూపక

పాహి యతిపభూపా పరమయోగి సుప్రలాపా ॥
పరిహృత దాసాఘతాపా ॥

ఏహి మహానందరూప హీనమానవాధి తాప-
దాహక మూహకజన సంతాపక సువచః ప్రతాప ॥

రంగనాయకాంతరంగ రమణీయగుణానుషంగ
మంగళకర తనువిజితానంగ మహోత్తుంగ విభవ ॥

భృంగచికుర బుధనుత గురుపుంగవ వితతరుగపాంగ ॥

నారసింహ గురుమానస సారసహంసాయమాన
భూరికృపాప్షర మహోదార చిదాధార పదాం-
భోరుహ శ్రిత మోక్షద మందార సుమేరునగధీర ॥

పాలనానువేలశీల భవ్యతర యశోవిశాల
శ్రీలలనా హృద్విలోల శేషగిరీశానుకూల
లాలన మహనీయ కృతికలాప విదీపక సులీల ॥

116

ఆనందభైరవి - మిశ్ర

సేవేహం యతిశేఖరా మాంపాహి
తావకీన మహేహ అభయందేహి ॥

చిరసంభావిత మామక కలుషనివహా సా-
త్కారుణ్య గుణరూపా భూతియుగ పా ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కూరాధిపతి మిత్రా నీరజదళనేత్రా
సూరిసంస్తుతి పాత్రా సుందర గాత్రా ॥

వరశేషగిరి శ్రీనివాస కృపావాపా
నారసింహ గురురూపా గురుకుల దీపా ॥

117

కమాచి - ఆది

పాలయ యతికుల సితకిరణా జనపాప సంహరణ ॥

శీలప్రముఖ విశాలనిఖిల గుణజాలవత్సల గుణాలవాల పరి- ,।
నీరజపద నిర్జితాబ్జ సుఖ నవనీతచోర సఖ ॥
కూగనాథముఖ సూరిజనహృదయ సారసవికసన సూరరుచిరముఖ ॥

కారణకారణార్త శరణా జనికంథిసంతరణా
నారనారకీయోరు తరతపన హరిభూరి కరుణారసవితరణ ॥

శ్రీరమణీ రమణోద్ధరణా శతజన్మనివరణ
సారరహిత సంసారసాగరోత్తారక వరముని ధారకచరణా ॥

శ్రీకర నరహరి గురువేషా శ్రీశేషనగభూష
మాకురునిగ్రహ మధికృత సువ్రిత
ఆకలయకృపా మవనాధికమత ॥

118

జంఝూటి - మిశ్ర

యతిచంద్రా పతితజనావనా భవ్యదయాగుణ సాంద్రా-
వితతభవదుర్గతిక మాదృగగతిక సద్గతిదాయక శ్రీ-
మతిభవ చ్చరణారవిందే సతతరతి వితరతు సుధీంద్రా ॥
హరిరూపా పరమకృపాశ్రిత పాలనహృదయోద్దీపా ॥

గురువచః పరిహరణమతి దుష్కరణమితి నిశ్చిత్య నరసం-
సరణహర శ్రీమన్మనప్రద గురుకుల ప్రకరప్రదీపా ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కూరేశ కురుకేశాపర సూరి మనోజ్ఞ నివేశా॥

కారిమారికుమార కృతసత్కార వద్గాథా ప్రదర్శిత
నారనికరోత్తాకల్వాకార కరుణా కర సుధీశా॥

వరశేషగిరి హరి శ్రీపద్రిద పరనర యోగ మనీషా॥

నరహరి శ్రీనివాస శఠరిపు గురువర త్రిక శిరోభూషణ
చరణ యుగమస్మన్మనో సుస్థిర మకురుత మనోజ్ఞవేషా॥

119 కేదారిగౌళ-రూపక

రామ సోదరా రక్షకార్త సాదరా॥

కామకోటిసుందరా కంజ సదృశకంధరా
సామవాక్యబంధురా సర్వగురు పురందరా॥

వ్యక్తశుద్ధ సాత్వికాసక్తి విష్ణుతాత్వికా
ముక్తి దాయకోక్తికా ముక్తకోటి మౌక్తికా॥

నరవర జీవనాకార సంశ్రితావనా
సూరివంశ పావనాపార సూరిసేవనా॥

శేషశైల భూషణాద్వేష జీవపోషణా
శేషచిత్త తోషణాశ్రిత పాపశోషణా॥

శ్రీ నృసింహదేశికా శిష్యపారితోషికా
ఆనృశంస్యరూప సాహస చిదున్నినీషికా॥

120 అసావేరి-త్రిశ,

ముదాయతీశ పాహిమాం సదాస దాస్మదా॥

10)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రసి య్యసే భయంకదా వదాన్యమేవద॥

దురంత దుస్తరా ర్త పాప ధూననాదరా
పరాత్పరా పరావతార భక్తదూర్ధరా॥

ప్రపన్న జీవజీవనా కృపాశ్రితావనా
అపారపాపహారి శ్రీయుతాంఘ్రి పావనా॥

పరంపరా పరాపరం గురుత్వ బోధనా
వరంప్రదీయతా మరంపరం వృణేధునా॥

అపారశీల భూషణా నృపాలనేషణా
కృపారసైక పోషణా విపద్విశోషణా॥

ధరాధరేంద్ర శేషశైల రాజమందిరా
గురూద్వహా స్మదీయనృహరి గురుపురందరా॥

121 యమన్-ఆది

సదయహృదయా యతినాథా ప్రసీద
పదనతజన మోక్షద శ్రీపాదా॥

మూక బధిరజన ముక్తిప్రదనర-
శోకమోహ హరణైక వినోదా॥

అధరీకృత కామాద్యనువాదా
మధు మధనాయత, మహితోత్పాద॥

వేద వేద్య హృద్వేద నోచ్ఛేదా
గోదానుజజిత కూహక వాదా॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వర వృషగిరి హరివద మిత మోదా
నరహరి గురువన్నార ప్రసాదా॥

122 తోడి-ఆది

యతిశేఖరా, పతిలావనా భవనాశనా॥

అతిపతితమేనం అవభవపదధీనం
గతిగమ్య దీనం కాకోపమానం॥

శ్రితపాలనైక కుతుకప్రతీకా
వ్రత సద్గుణాకా మృత వాగ్వి పాకా॥

గతిగమ్యపాద కలయే ప్రసీద
జితసాపరాధ నతపాపబాధ॥

అభయం ప్ర దేహి అహ మాశ్రితోహి
ప్రభురసి మాంపాహి భగవన్ని హైహి॥

శ్రీ కుమార నారసింహ దేశికాకారా
అకులాప హారా అంజనాద్రి విహారా॥

123 బేహాగ్-ధ్రుపద్

శ్రీ యతివర మహదుదారా శ్రితజన కలుషాపహారా॥

కాయకాంతి విజితమారా క్రమకమలదళ శరీరా
శ్రీ యుతాభి ధేయవరా॥

ధారుణీ జనావనావతార పరమకారుణి కో-
త్తారకాతి వేల ధీర॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నానావార విరజోత్తర ణానుకూల సాధనసం-
సార మోచ నాధికార॥

శ్రీ శేషాద్రీశ నారసింహ గురువర ప్రకార
శ్రీశాధిక కృపాపూర॥

124 నారోజు_చతురశ్ర

భావేహం యతిరాజా పావన పాదసరోజా
భూవలయోద్ధిత బుధజన జీవంజీవశశే నిర్జితభవజీవా॥

పూర్ణ కృపామృతపూరా కీర్ణకటాక్ష స్మేరా
పూర్ణిమచంద్ర వితీర్ణముఖా జ్ఞాకర్ణలోచనోద్దీర్ణో దారా॥

సద్గుణ సంతతి పాత్రా మద్గురు శేఖర మిత్రా
సద్గతిదాయక సకలకలుష నికరోద్గమ హరరుచిరోదయగాత్రా॥

స్త్రైధీభూత సుమూర్తే శ్రీధర సంభృత కీర్తే
సాధుజనావన సాధనసాధ్యా
రాధిత పదయుగ రక్షణపూర్తే॥

భూరిధురాపారధరాధారసరోత్తరణ వరా
చారుశేషగిరి శరణ మనోరథ
నార సింహగురు నామాప్తతరా॥

125 కమాచి_రూపక

శ్రితజనావనా పాహి॥

యతిపతేధునా మేహి॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కృతనిషేవణా తత నృజీవనా
ధృత సువ్రత సుతపోధనా
ధృత నృ భావనా సర్వా-॥

శేషశైల శీనముల శిష్టానుకూలా
దూషిత దుష్టమత జాలా
తుషిత శ్రీలోలా
ఈషణ త్రయాపహ ఈషణత్రయా ఏహి పాపహ॥

పోషక నరహరి దేశిక పూజితాఘనాశక॥

126 కాఫి-ఆది

కాంతి మతీ తనయా కలుషాపనయయా॥

సంతతచింతా క్రాంతమయీయ
ప్రాంతమేహి యతికాంత దయాళో॥

నహినహి కోపమ్మహి నాయక మదవన
విహితదయాగుణ సహితస్త్వాంయుతే॥

పోషకధారక భోగ్యనృహరిగురు
వేషశేషగిరి విభుపరితోషా॥

127 కల్యాణి-చతురశ్ర

భావయేయ మనిశం యతిరాజం
జీవకల్పభూజం సదాహ ॥

అనిలాపహారి నీరజపద పావనం మనుజ భావనం సదాహం॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నార సార చరణ ప్రపణం ప్రపణానుకూల చరణం
నార హీన సంసారోత్తారక సూరినివహ కారణం సదాహం॥

మూలమనుగతార్థసార భూతగురు మూలమనన శీలం
హాలికా పరావతార మఘ నిర్ధారణ ధీ విశాలం సదాహం॥

బద్ధచేతన విపద్దశ హరణస దుర్ధమఘ నిరుద్ధం
శుద్ధసత్వగుణ శోభిత మాశ్రిత వృద్ధిదాయక సమృద్ధ కృపోద్ధం॥

మాననీయ శేషశైల శ్రీ రమణాను మతి విహరణం
శ్రీ నికేతనానూన కృపాకర శ్రీ నృసింహగురు సేవితచరణం॥

128 కీరవాణి-రూపక

యతిరమణ దయాశరధే
పతితావన మాంపాహి॥

వితత భవాంబుధి పతితం గతి హీన మనీ శానం॥

దురితదూర మామకా పరిమిత గురుదురిత విసర
హరచణ భాసుర కరుణాకర నిరుపమ గౌరవసం-
తరణకారి వత్సలమే కురుధార్మిక గుణకుశలం
వరన్ను హరి గురుం సమీక్ష్య పరిపాహి మాంప్రేక్ష్య॥

భువన మోహనైక సంస్ఫుర దురుతర చరణయుగళ
విధి విధజనా విబుధమునా వితతవిపుల సాధన మా-
మవ సుధీన భూతపురీ భవనాంజన గిరి వరశ్రీ-
ధవ నిఖిల సుఖైక తాన తరణ సరణి సంధాన॥

129 మధ్యమావతి - రూపక

యతినాయక శ్రీ రమణీపతి మానస సుఖదాయక॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పతితావన భవనాశన, సతతంశ్రిత పోషణకృత
మత యే నతదేశిక సంహతయే భవ పతితస్తే-
గతి క స్సన్ నౌమ్యహ మిహ॥

వరమృదుతల సరసీరుహ చరణాహరి కరుణాలయ
కురుకాధిప ముఖపూజిత అరుణోత్పల రక్తచ్ఛవి
కర కాషాయచ్ఛద సుందర అరవిందలోచన
పరిపాలయ భవశరణః॥

సురుచిర సరసిరుహానన నరనరకార్తి విధూనన
నరహరిగురు పరమధనవరయే పరమార్థావన
దురితోత్కట నరపావనకర వరదో భవచరణా
కరుణాకర భవహరణా॥

నిర్గతషడ్వర్గ మహానర్గళ కలికలు షాపహా
దుర్గత ‚ర సముదయ భవవర్గత వృషగిరి హరినై-
సర్గిక గుణహారి దయాదుర్గమసన్మార్గ మహా
నర్ఘవద పవర్గప్రద॥

130 హిందోల్-మిశ్ర

భావయామి యతీశ మహాదేవా భవవిపిన దావా
భక్తజన సంజాత సంజీవా॥

పావనారుణ పావనా జీవా భవబంధమోచన పాలితాఖిల
భువనరుహ జీవా పంవిహితభావా॥

రంగదత్త విభూతియుగభావా పాపవిహారా
రంగ రమణగుణాళి ఘనిధారా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మంగళాంగ జితాంగజాకారా మమపాలనోద్యమ
మహిత కరుణామృతలహరి పూరా మేరుధీరా॥

తప:కిరణ విభిన్నఖజనేత్రా మమనుతి పాత్రా
తర్కితాఖిల పూర్తియుత గాత్రా
చపలమామకచిత్తకరి తోత్రా కూరేశ హృత్కజ
చారుగుణ గణ కిరణయుత మిత్రా తద్బ్రహ్మసూత్రా॥

వరవృషాచలహరి గుణామోదా సుందరపాదా
నిరసితాఖిల మమత సంవాదా
చరమజిత మజ్జనన కృతభేదా
నరసింహ గురుహృత్సరసిజోదర భరిత శ్రీ పాదా నాద ప్రసీదా॥

131 మాయామాళవగౌళ-రూపక

వరయే యతివర భూతవ్రాత తమస్సంత్రాణ
పరమాప్త తరుణారుణ సరసీరుహ చారుచరణ॥

కరుణా రస సంపూర్ణ క జదళ సమాకీర్ణ
స్ఫురదాయతలోచన పూరిత మాధుర్య వచన
గురుకుల తిలకసుధీనా కూహకమత తమ సేనా
వరదో భవ కూరాధిప వర్ణితనామార్ణ రచనా॥

నరచాతక జీమూత నమ్రజన చకోరశీత-
కిరణాస్మదార్య వచనా కీర్తకీర్తి పరమధనా
నిరసితజనజని తాపా నీరంధ్రకృపావాపా
పరిపూర్ణ దయాసాగర పాహి పాహి మాంగురువర॥

పరమాత్మ సమాయతిక పంచమసాధన తదధిక
వరణీయ పదపంకజ వత్సల పాలితమనుజ
ఉరుతర వృషగిరి శరణా నుపమిత సుగుణా భరణా
నరసింహ గురోర్మానస నలినాశ్రయార్హ శరణ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

132 శంకరాభరణ - చతురశ్ర

భూతపురమందిరా చేతనజాత కృపాబంధురా॥

పాతకజనభవ భంజక త్రిగుణా-
తీతనిఖిల బుధజాత పురందర॥

ఆర్యకులోద్దీపా సకలాచార్య వరణరూపా
కార్య కరమహాశ్చర్య సకలగుణ
ధుర్యావన చాతుర్యా వాపా॥

దీప్య మానగాత్రా సువిశద దివ్యాంబుజ నేత్రా
ప్రాప్యప్రాపక పాకదళఘబహు-
గోప్య మనుప్రదకూరప మిత్రా॥

కారణాధికరణా జనసం-
సార నిరాకరణా సూరి హితాయన
సార పంచమోపాయ మదీయా దాయసుచరణా॥

శేషనగరి హారా సంశ్రితజీవన మందారా
శేషభూతమమ శేషినృహరిగురు
వేషదుర్విషయ విషపరిహారా॥

133 కాఫి - ఖండజాతి - త్రిపుట

రామ సోదరాభిరామ సత్యకామ॥

కామ మోహనైకా కార మేరుధీర॥

కోమలాంగ భక్తకోటి రక్షణోక్త
నామ సంప్రయుక్త నార మంత్ర సూక్త॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఏ-వత్సలాతివేల సద్గుణాలవాల ముక్తిమూల వర్థమానశీల
జాలిమాలి బ్రోవజాలకున్న మీ విశాలకీర్తి దిగ్విజయము మానుమేల॥

చరణ సారనారచయ మహోపకార
గురుకులానికార కుమత శైలహార
నరకకృతాప దారానల శమనాకార
దురితసాల కుఠార దుఃఖాపనయ శూర॥

భూరిదాన దీన పోషణాభిమాన
ఘోర పాతకాప హారి దృగ్వితాన
చారుశేష శైలాధార సద్విమాన
నార సింహ గురు నామ సందధాన॥

134 నాదనామక్రియ - ఆది

దేవ జీవావన కృపామృదుభావా॥

కోవిలణ్ణగురు తిలక మహానుభావా॥

తావక వత్సలతను వినిఘృణివని
సేవకుండన చేకొనియెదనని
సేవించిన రంజిల్లని స్థితిగని
కోవిద బహు సంకోచమొందితిని॥

వేచి వేచి యఘ వేదనచే మిము
తోచి తోచకను తొందరి వేడితిని
వాచాలుడనై వడిగ బలికితిని
చూచి చూచి మది రేచి దూషితిని॥

రామానుజ యపరాధ క్షాపణ
నామ్మోదంచు తామసమొందక

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

క్షేమ-కరమీ స్వీకృతికల్గిన
దామోదరుడును తనవానిగగొను॥

దగ్ధపట సదృశ తను బొందినను
స్నిగ్ధ ఘనకటాక్షే క్షణంబున వి-
దగ్ధ దురితముల తలపోయక మది
ముగ్ధ భావమున మునివర బ్రోవవె॥

135 అసావేరి – ఖండజాతి - ఏక

అయ్యయ్యో న్యాయమా హరిహరి మీ హృదయ-
మావటిలగా వలదానుజీవన॥

కుయ్యిడగనౌ కోపమా గురువర
యతి పతి గుణనిధి కోవిలణ్ణ జీవజీవనా॥

ధీరోదాత్త కనికరించి వినవలదా
నారాధార మదీయాప చారతతిన్
వారించంగ నెవ్వరైనన్ వలదనగన్
లేరెందుకు జాలిగొన జాలరిది తగవా॥

పారంపర్యముగ గురూత్తములు తమరై
ఈరేడు జగదంతస్థ మానవులన్
కారుణ్యంబుతోడ యేలంగదలచియు
నేరంబుల నెంచి కనువంచి నను విడువన్॥

శ్రీరామా వరజ నృసింహగురువరులై
మీరే వృషగిరీశు నాజ్ఞవడసి
మారాకార మీ హృదంతరము కరగి
భారంబు వహించి యిపుడార్తిగొన నదలన్॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

136

కాఫి - చతురశ్ర

పావనకరణా పంకజనిభచరణా నర॥

కోవిలణ్ణగురు కులసితకిరణా
భావయామి భవభయ నిర్వారణా
దేవ దేవ సద్భావోద్ధరణా ధీస్ఫురణా నర ॥

వికచ సారసాంబక ముఖరంజన
వేద వేద్య బహువిధ గుణభంజన
సకలజీవ మోహాంధ సదంజన
సత్యసంధ జనసాధ్వ సభంజన ॥

నార వార సంసార విమోచన
భూరి కృపారసపూరిత లోచన
సారవంత శాస్త్రచయ వివేచన
శ్రీరమేశ కరుణారస సేచన॥

అయన సార పర మానం దోజ్జ్వల
ఆర్త జనసముదయార్తి హరాతుల
నయ విశారదా నన విజితకమల
నార సారమునినయన దృగంచల ॥

వరవృష గిరిహరి వదుదారదయా-
పర నరహరి గురుభావ భవనయ
చరణాంతిక మహాశక్తి యుక్తజయ
శాల యుక్తిచయ చరమజదఘభయ ॥

137

కానడ - త్రితాల్

ఏలనయ్యా నాపై జాలిలేదు॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మీ లలిత గుణమధు మిళితముగో
పేలిమి నామామృతము నే[గోల ॥

పావనగుణాభిరామ పతిత పాపాంధతమస ఖరకరుడ మీరలు
దేవ జీవ పరదేవతవనుచు మీ దివ్య మృదుపదములె హృదయంబున
అ విలనిరసన కొరకై నే ననవరతము సంబరము తోడను
కోవిలణ్ణరాగోదయా ప్త సంభావించ చిత్తము మత్తువదల ॥

పావనకర మహానుభావ సుగుణ సం-
పన్న భవహరణ చణ చరణ తావక
భావనందు యతిభాస్కర భవహరో-
పాయము తమరని ప్రార్థనజేయుచు
శ్రీ విలసిత వృషశైలగుహా సం-
శ్రిత గురుశేఖరార్జిత యశోధనా
సేవజేసి నే శ్రీ నృసింహ గురు-
సేవకుండనిన చేకొనరాదా ॥

138 — బాగేశ్వరి - ఖండగతి

నాదు ప్రపదనసాధనముగాదు సుమనస్క
మీదు నిర్హేతుక కృపోదయమె విరజస్క ॥

పాదుకొల్పవె కమలపత్ర నేత్ర వదాన్య
మీ దయాదృష్టి నామీద శ్రీశాన్య ॥

శ్రీ దయితుని క్షమను చేకొనియు చేతనుల
మోదమున[బోవ యామోదించిన మహాత్మ ॥

చైతన్యకృత్యమని జేసితి ప్రపదనము
ఆతతానందా వహంబనుచు కాదు త్రిగుణా-

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తీతశుద్ధ సత్వాశ్రయాశ్రితముక్తి
హేతు భూతాంఘ్రి కంజాతయుగ్మ మునీంద్ర ॥

అర్చనీయ పదాంబుజానన్య సాధ్యమీ
కోర్చినా దుఃఖమును తీర్చినా సరిలేక
తీర్చుకున్నను యొరులు దిక్కనని దీక్షితుడ
నేర్చి నేరకకాదు నిర్దిష్ట శపథమిది ॥

శేషగిరి సౌధ నరసింహ దేశిక కృపను
పోషించుటకు తగిన భూరివాత్సల్యగుణ
ద్వేషించి ప్రపదనకు దోషమాపాదించి
మోషింపజేయకుము కూరాధిపసమేత ॥

139 శుద్ధసావేరి - చతురశ్ర

అనంతాది తత్తదియ్యావతా రాఖిలాచార్యా దరకరా ॥

నరసుర తరువర వరద సుందర సా-
గర సరసీరుహ కరచరణా ॥

ప్రకటీకృతాఖిలాత్మ పాలన
ప్రసీదాప్తజన హృదయ ఖేలనా
సకలోపాయ వితానవిధుర నర
సద్గతి ప్రద సదాదర మేదుర
అకలుషచిత్తానంద సద్గుణ విశాలాతివేల దిరశిల ॥

వర శేషశైల మందిరా దరా నరాధార పరమ కరుణోదార
నరసింహార్య హితోపహృతనత జనాంతరాయ
కరుణాకర మామక దురిత హరాంతర్భావ
దుర్గుణ విపాలా భవజాలాపహశీలా ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

140 దర్బారు - ఆది

పాలు మాలితె జాలి లేదాయెనా
ఏల సకల సుగుణాల వాల భవ-
జాల హరణశీల కీలాల జ-
పాల నా పాల జాలి లేదాయెనా ॥

కలికితనము యిది వలదు వలదు పద వనజముఁను జూప-
వలదా మునిజలదా ఘనఫలదా మీ జాలి లేదాయెనా ॥

వ్రత యతి పతి సద్గతి యతి పతి యని
సతతము నమ్మితినీ పతితావన
నతజీవన పదనాపై జాలి లేదాయెనా ॥

తరణ చరణ వృషగరి హరిభవహర
నరహరి గురుమణులు
గురిగా దెలిపిరిగా హరి-
హరినాపై జాలిలేదాయెనా ॥

141 హిందోళ - మిశ్ర - త్రిపుట

తీర దూరకున్న సంబంధము॥

దేవా రూఢీరుంధము॥

అదే దోయనన్ మీదు పదద్వంద్వ వరణమె
చిదుద్ధరణమని గురు పదాభిధానులైన
త్వదీయులనిశ మను వదించగగదా గలిగె॥

సదా ధార నృహరిగురు వదాన్యున్ వృషగిరి
పద స్థుడగు శ్రీహరి పదాంభోజ సాక్షిగ-
ను దెల్పగలిగినది మదించలచె దేల ఎడ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

142

హిందోళ – చతురశ్ర

అప్పా మీ మనో నిబ్బరము దెబ్బ తిబ్బసొక్కలే॥

తబ్బిబ్బును గొని నా మదిని తల్లడిల్ల వేడిన శ్రీయతి వర॥

హంత హంత క్రూరుండగు మానవుడైనగాని కరములు మోడ్చినగాని
స్వాంతమందు నిష్కాంత కుపితుడై చింతిలు బాధించగూద దికనని
సుంతయైన దయగలుగదు యెటు వలె సూరిజనులు మోహించిరి మీయెడ
సంతసించి నరహరి గురువరులును సత్య సంధులని తలచి వరించిరొ॥

మీర లానతిచ్చిన సూక్తిని మిన్నగా దలచి మిక్కిలి మనమున
సారసాక్ష దినదినమున ఘనతర ఘోర పాపహారి కాగలదటంచు
కూరిమితో త్వతీయ గుణ వితతిని చారుశేషశైలవాస గురుమణి
భూరికొల్ప సూరిజనులు హాయన బుద్ధిగ్లై మీకది గల్గదయ్యె॥

143

ధన్యాసి - త్రిపుట

మానజాలరా మనుజార్తపాలా
దీన జీవావనా మీ పద వన జంబుల॥
మానవ ప్రాణ సమాన మీ కనుమానము గల్గిన మనుజమిత్ర సుచరిత్ర॥

హీనుడు వీడు బ్రోవరాదని
మానసంబులోన మీ రవ-
మానముగా దలంచి కనులన్
గానకున్న కటాక్షము గల్గకున్న॥

ఎటులనైనగానిమ్ము నా గతి
పటుతరంబగు పాపంబునుగని
హతముజేసిన యందు గల గుణ
హాని జూచి యభిమానించక
కుటిలమున యూరకున్న నృహరి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గురు వృషగిరి హరిసాక్షిగ సం-
కటము లెన్నిగల్గిన గురుమణి॥

144 **విభాసు – అట**

రామానుజార్య మాంపాహి లోకార్య॥

సాము జాచలాధివాస సౌంజ్ఞపితాగమార్థ॥

వరవర ముని మానసాబ్జ
ఖరకరాభి రూపాశరరిపుశుభ
చరణా శరణా, ప్రాపిత
గురు పద విస్ఫురణ, నిగమశిఖర భోగాలవా,

విరచిత మాధవగుణ, యతివేషాతి విభవశీమ॥

దరరద చరణావతార కరధృత త్రిదండా
చిదచిదఖిల కరణా కారణా
సరసస కృపాఫలద ద్వివిధ విహితా
చార్యావతారస్మర
పరపామర పరమత సంసార హరణనామ॥

కలి కలుషలతాలవిత్ర, సలలితోపవీత
బలవిదితరనిగ మాపగ మా ప్రాకృతాకుల
కలితాభి జన నిహన విభవ శ్రీభూతనగర
విలసిత భూసుర పరివృత వేదాంతకథిత ధామ॥

145 **అఠాణా – ఆది**

రామానుజచంద్రా దేశికేంద్రా రమణీయ గుణసాంద్రా॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

హే సకలగుణసదన కైరవాప్త సమవదన
దురిత కుమిత శిలోచ్చయపరాశని త్రిదండయుత కరయుగ॥

కమనీయగాత్రా పంకజనేత్రా కలుషహతచరిత్రా
సూరి సన్నుతపాత్రా శుభ సద్గుణ పవిత్రా
సుగుణయుత సద్వైష్ణవకులసరోరుహ విరాజిత సరోజమిత్ర॥

సరసీరుహాక్షా భువనరక్ష సాధుపోషణదక్ష
హరిదాస జనపక్ష వరమౌని ముఖాధ్యక్షా
ప్రకట శుభదండాత్రయయుత విభాసిత శుభావహసితోర్ధ్వపుండ్ర॥

కమనీయ వేషదాసపోష విమల సుగుణభూష
మృదుగంభీరభాషా సదమల పరితోష
వకుళ సుమ దామాన్వితముని వరామల పదద్వయ సరోజభృంగా॥

146 సావేరి – ఏకతాళ

రామానుజంకలయే గోదానామ రామానుజంకలయే॥

రామానుజాచార్యం రక్షకైకధుర్యం
యామున మౌనిపదాంబుజ మధురస కామినం మమస్వామినం॥

మనుతార్థసుధాకరం తనురుచిజిత చామీకరం
అనపధికాతిశయా నందరసాదాయకం యతినాయకం॥

శరణాగత జనరంజనం సకలకలుష గణభంజనం
చరణ శరణ పదసముదీరిత శుభవేషిణం మమశేషిణం॥

త్రివిధా గమగమకలాపం దేవరాజ దేశికరూపం
త్రివిధ చిదచిదధినాధ సదావనశాలినం జయశీలినం॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

147 మధ్యమావతి - చాపు

సారమా నను విడచుటకరుణా సారమాయతిచంద్రా॥

భూమా ఎలువురు బిలచితె శోభారమాగార మాధీర॥

పల్లవాంచిత పదయుగ యాముని పల్లవాధీన బ్రోవగ
వల్లవాయని నీతోడుత నావల్లవాదౌన
చల్లవాగులచలె నీ కృప వెదచల్లవా, మేర గోదా
పల్లవానుశ్రుతి భావరసజ్ఞత వల్ల వాటిల్లవా ఔర॥

పన్నగాశన వాహన హితకర పన్నగాధీశ ఘోరవి
పన్నగాశని సన్నిభఘృతి సంపన్నగాధీశా
సన్నగానినా దోషములు కనుసన్నగా జనక యేలా
గున్నగారవంబున నిన్నేనుగగున్నగా మిన్నగాజీర॥

తారకాసఖ నఖనిఖిలోత్తారకాకార సంసృతి
వారకా విధ్వంసిత దుర్మత వారకాంతారా
ధారకా శ్రీ దేవరాజ ధారకాచారా దోష వి
దారకార వినమిత ధరణీ బృందారకాక్షీరకాసార॥

148 కల్యాణి - ఏకతాళ

రామానుజనిను వినుతింప మేమెంత వారమయ్యా॥

స్వామీ నీకృపనేలుము నరసిజసదనయా గోదానామ॥

గరిమమీరనీ రెండువిభూతులు గాతువనుచు రంగనికే తెలుసును
సురుచిరమగునీ కైంకర్యము కరిగిరి పరదునికే దెలుసును
గురుతరంబగు దయగలదని, యలగోష్ఠీ పూర్ణునికే దెలుసును
హరిదర్శన సంస్థాపకుండవని యామునమునికే దెలుసును॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

జీవకోటి సంజీవన నామప్రభావము కూరాధిపునకే దెలుసును
తావకావతార కారణంబల దాశరధులకే దెలుసును
దేవనీ సేవ మంత్రఫలమని యావరమునికే దెలుసును
నీవాచావైభవము వరదరామాపరజుంకే దెలుసును॥

జపముమీర దుర్మతభంజనుడని శంకరాదులకే దెలుసును
అవిరళాగమాంత హృదయవేద్యుడవగుట శారదకే దెలుసును
భవననిర్మాణ శాలివీవనీ బదరీధవునకే దెలుసును
యివియన్నియు మాదేవరాజు దేశకేంద్రుడొకనికే దెలుసును॥

149 సురట - ఆది

యతినాధనను బ్రోవవే భూతపురినిలయా యతినాధనను బ్రోవవే॥

పతితులగావ శ్రీపతియనుమతిబడసి క్షితినవతరించిన శ్రితజనమందార॥

పరమదయానిధే పాపవర్తనుడై గురుమంత్రదైవముల గుర్తెరుగక
వరమభాగవత పరిభవ మెల్లప్పుడు కరణత్రయమునను గావింపుచున్నవాడ॥

శేషాంశమున సవిశేషమౌ మనలేక పోషకమనినమ్మి తోషింతునూ
రోషముడుగక పరులదోషములెన్నుచు వేషధారినై యుదరపోషణ జేయువాడ॥

ప్రేమదేవరాజస్వామి శ్రీపద తామరసముంనదగి మించిన
రామానుజగురురాయ నేనిటువంటి పామరుడనునిన్ను కామించియున్నవాడ॥

150 కల్యాణి - అట

శ్రీ పెరుంబూదూరీశా నను చేపట్టియేలుమీ॥

ప్రాపుదాపుసర్వము నీ పాదములేయనినే
నేపుగనమ్మగనోపక ఘనమగు పాపముచేనిటు లాపదనొందెద॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అంతముగనరాని దురితధ్వాంతకూపమున సుడిబడి
అంతకునంతకు మిగులదురంతమౌ వ్యథనొందుజనుల
సంతరించెదననుచు కంతుగురునితోడ
పంతముబలికి యనంతశక్తినిల కాంతిమతికి రవికాంతిని బొదమిన॥

కంటకములైన మూడు గుంటల బడనియ్యకనీ
బంటుకు బంటుకు బంటుకు బంటుపీదనుచునెంచి
తొంటికర్మములను గెంటివైచి అన్యము
లంటకుండ మూడింట నిల్పికడగంట జూడకను వెంటనంటియిక॥

రింగుగాదేవరా జాంతరంగులై పరమార్థములను
పొంగుచు పొంగుచు హితులకొసంగు రామానుజార్యులకు
మంగళా శాసనమె సంగసేయు వారల
సంగతి నెపుడు మెచ్చంగ జేసికడు వెలిగలియని విడువంగ జూడకిక॥

151 పంతువరాళి - ఆది

తిరునాథున దురిత తిమిరసంఘములూ॥

ధీరుడగుయతిరాజ దినకరునిచేగాక॥

శితికంఠ బౌద్ధదుర్మతపల్వలములెల్ల నతివేగ పరిశోషణతవహింపా
మితిలేని హరిదాస్య రతచక్రవాక సంతతికినాధారమై దనరుగురుకృపలేక॥

కూరేశ కురుకేశ గోవిందవరవదన సారసములెల్ల వికాసనముగాగ
సారతరమగు దివ్య శాస్త్రకరదీప్తిచే కోరికలనొసగు యతికుల మిత్రుకృపలేక॥

కలిదోషకుముదౌఘములు కుముదములు గాగ తొలగపరవాది చోరులు దలకగ
యిలదేవరాడ్దేశికేంద్రులై మా పాలనలరు గురుకులహరి సువిలసత్కృపనుగాక॥

152 కాఫి - రూపక

ధిక్కృత మతకుంభికుంభాంకుశదేహం హితవంతం చింతమేహం॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రామానుజ తం హితవంతం చింతమేహం ॥

అమహిత బౌద్ధ మతాంధకార ద్యుమణి సహస్ర ద్యుతిరూపం
విమత సంత్రాస విధహితబృందం ప్రమదకారణ ప్రసంగం ॥

జడమతి జైనప్రచారరూప జడధి బాడబంచద్వేషం
ఝుషితిసుఖైక సధానస్ఫురదుడు నాథోల్లాసదురుహాసం ॥

ఉభయ విభూతి సముజ్వల శ్రీవిభవముఖయభవ్యవేదార్థం
ఉభయగురుత్వోచితపుణ్య ప్రభవమహిత దేవరాజార్యం ॥

153

కాఫి - ఏకతాళ

సిద్ధాంతరచనసల్లాప సతాం సిద్ధాంతరచనసల్లాప ॥

సంతత సంప్రదాయ గురుపదవిఖ్యాత సతాం ॥

ఘటితనిటలతట కరపుట యుతహిత కదంబాంకురిత మనోరధా
అంతిమ పదమధికసుకర మదేహికుమతికుధర హరిహయా
కలికలుషమదగజాంకుశ భుజాంతరవిధృత
ప్రచండ ప్రకాండ త్రిదండ గుణమణిగణఝుడ
పంకరహిత కింకరముఖ పంకజ సంకాశక తిగ్మంకర సంకర
సాంకేతికాంకూర విదారణ ప్రధాన విధాన ॥

పరాంకుశాంఘ్రి సరసిజసేవక పారాశర్యోదితసూత్ర
శరార్థ నిర్వాహకయామున సదాభిమానా
స్వరూపనిష్ఠ ప్రణవార్థతత్వ సారస్వరూపా న్వభావ
కురంగాధి నాయకద్వయ ప్రదగురుతరభూత
పురీంద్ర యతీంద్ర పంకరహిత ॥

154

తోడి - ఆది

కంతుగురునిగని పంతముబలికీనన్నింత విధనాడితె హంతకారినీవనర ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కారిజపదనీరజ నిరతానుగమనిగమాగార ఫణికులాధిప కుమతవనీదవదహనా
గురూత్తంస భూతనగరీ వరాధిపయింత కన్నడజేతురాయిది నీకుమేరా
వారివారినిబ్రోచె మేధానిధిగా మృదు గతిగా మీపదధన పదమాశ్రయించు॥

నీ ప్రతిభదాచగ నెంచుకురా దేవరాడ్గురుని రూపకామామక
తపోనిధానమూ పామగము జెడుపదమాదరించు ॥వారి॥

ఓ వగముని హృదావసదానీ సాధుగతివసుధా తలినిగాన
శృతినిధాన హితవిధాన శుభగుణగణనిధాన
కృపామాత్రదేశిక పరమాచ్యుత చరమావధిని వదలని
దాశరథాదులను తగనేలిన భవద్రూప మొసంగతగదిపదమూ ॥వారి॥

వారివారిని బ్రోచేవైఖరి కృపలేదా
మహోదార మాపాలి దైవమేగాదా॥

కూరేశకురుకేశ గోవిందాభి ధారా శ్రీ రామానుజా భాష్యనీ
సరి సరసాగ్రణి నీధారుణి గంటిది సాధాకమా ॥వారి॥

శ్రీ రామానుజా భాష్యవరద వశంవదయిది కాదా కొదువలెంచ
మది దలంచకుము భవత్కరుణ శరణవరణముగ
యథావిధిమతిని వదలకనేలవేమా శ్రీ రామానుజ భాష్యకార
మాయతిచంద్రా కారిజపదనీరజ ॥శ్రీ రా॥

155 ఆనందభైరవి - ఏకతాళ

రామానుజయ్యా రావయ్యా
నామనవి వినవయ్యా నను గావవయ్యా॥

దేశికుని వాసెరుగనయ్యా నరునిగా జేసియా పాపములచేజెడితినయ్యా
గాసిలితివయ్యా యీయమపాశముల చేచాల బడలినానయ్యా॥

ఉపచారముల నెరుగనయ్యా మమ్మాటి కపరాధి నపరాధినయ్యా
భవబుధికు కరుణానిధినయ్యా పెద్దలను విపరీతజ్ఞానులని వెళ్ళిపోతునయ్యా॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పంచమహాపాతకుడనయ్య నేనెపుడు వంచకుండ నసత్యవాదినేనయ్య
చ చలాత్ముఁడ ద్రోహినయ్య యింతైన కొంచి చ కితరధన సంచితుడనయ్య॥

క్రూరుడను జారుండనయ్య సంసార నీరధిఁ బడివెడల నేర్పెరుగనయ్య
కోరియిడుములబడితినయ్య ఆత్మాపహారుడను శఠుడనేనతిజడుడనయ్య॥

ఖేదముల కిరవునేనయ్య మాపాలి శ్రీ దేవరాజ గురుశేఖరుడవయ్య
మాదైవ మీవెగదవయ్య నాకుసరి లేడనెడువాడు విడలేఁగదవయ్య॥

156 అఠాణా - ఏకతాళ

పాహి పావనరూపా యతికులదీప పరమహితాలాప॥
స్నేహ వ్యాహతాటోప సేవితశఠకోప
సాహంకార నిర్వాపవాగనురూప సారసంగ్రహదీప అరిదురాలాప
మోహనావహదేహవచన పరాహతార్హత జైన బౌద్ధ
వ్యూహభూగత వాహినీరమణా సాధుసంక్రమణా॥

కాంతి మతీసుత కాషాయపటయుక్త దాంతసమాక్రాంత నిర్జితవే
దాంతనిర్మలస్వాంత చింతితలక్ష్మీ కాంతవిమలహృ
దంతరీ విక్రాంతకాంచన కాంతికలితనితాంతపరమై
కాంతజనగణ్యా దేశికశరణ్యా ॥

వీత కామక్రోధవేదాంతానురోధ చాతుర్యాభిధేయ అకించన్య
చేతన సువిధేయ పూర్ణోపాయ
భూతపదకం జాతకరుణో పేతభూత వ్రాతరక్షణ
జాతకీర్తి పరీత దిగ్వలయ భూతపురినిలయ॥

నాధయామునపాద నళినరసాస్వాద
సాధుసజ్జనపోష దేవరాజారాధిత నిజవేష శ్రీయతిశైల
నాధవిషయాగాధ భక్తి సమేతమానయశోధనాఢ్యై
ర్యాథరీకృత భూధరవరేణ్యా వితతలావణ్యా ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

157 బేగడ - చాపు

రాజవదన నాతోవాదచె యతి రాజరావే యనరాదచె ॥

రాజశిఖామణిగాదచె దేవ రాజార్యులీ వివరము దెల్పలేదచే॥

ప్రణవశరీరులుగాదచె అష్ట ప్రణవములను వేరున్నారచె

ప్రణవమూలముమరివేరచే వాక్య ప్రణవములందేరుపద లేదన్నారచే ॥

మధ్యమపద మన్యమౌనచె పూర్వ మధ్యమపదభేదమేనచె
మధ్యమాక్షరము వృథాయచె హారి మధ్యనాయకమనుమాత్రమింతేనచే ॥

అంతిమ పదమెంచలేవచె అగమాంతిమాక్షర మొప్పిచారచె
అంతిమపదమందుబోవచె అగమాంతిమ తాత్పర్య మనినమ్ముకోవచె ॥

158 దర్బారు - ఆది

శఠకోపంపొన్నడినిజేరి నుతి సలుపకున్న గలదా పరమలాభమూ॥

మరి సమూహ చూడావ తంసమౌ మహాత్ముడనుటకు మచ్చరమేల
కఠిన తశఠనత కామమోహితుల పఠనాగర్వములుపై పైగాని॥

కంతుగురుని యెదుట నిలిచి బలికిన పంతమేమి చాలదా
యింత నంత బాలమూక బధిరుల నేలుదురంటే పోలదా
కాంతి మతికి నవతరించిరంటే కలుషము లెల్ల తూలదా
దాంతి విష్ణుదరిశనంబునిలిపిన ధన్యుడంటే తేలదా॥

ముందు వెనుకవారిసుగతికితడే మూలమంటే భేదమా
సందు గొందు మతములన్ని యావల జరిగిన దంటే ఖేదమా
అంద మలరుచున్న చూడి కుడుత నవరజులన్న వినోదమా
యిందు నందు ప్రాప్యతములు తామై యెసగుదురంటే వాదమా॥

సోహమనుచును నియంతదాస్య సుఖమునకును సహకారమా
దేహసుఖము నమ్మియున్న వారికి స్థిరనిరయములే దూరమా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వ్యూహ జేసి దేవరాజ గరుడే యుత్తముడంటే భారమా
ద్రోహబుద్ధి మానకున్న యతికుల ధుర్యునిదేమి నేరమా॥

159 సురట - ఆట

యతిరాజ పరిపాహిమాం శ్రితపారిజాత॥ గోదా-
సతిమతాభిమత సారత మర్ధోచిత విధాన సురుచిర నిజశరణా
గత సమేత చేతనాతిపాప విఘాత జాత భూతి భూతవైభవ॥

దళిత కుమతి మతజాల పావనతర యశో విశాల వరకలి జిదుక్తిలోల ధృత
లలిత చేల బధిరబాల మూకాఖిలమనోల్లసన సలీల శేషా
చలశుభాలయ పరిపాల చేతన కలుష తూలచటుల ఖేలనానిల॥

అగతి కాత్మ సువిధేయ దాస్యరసాగ తాభిధేయా విమల గుణ భాగధేయ కృత
భగవదియ్య జగదుపేయ సమ్యక్సగుణకాయ నిగమగేయ యాదవ
నగవరాయత శుభదాయ నిజపదయుగ విధేయ జగదుపాయ విగ్రహ॥

వినమితే దిరాధీశ యామున ముని పదభినివేశా ఘనమను ధనప్రకాశా వర
ముని ముఖాశయ ప్రవేశ భూతాఖ్య నగరీశరవిసకాశవైకుం
ఠనగరీశ హృన్నివేశ పవనాశనకులేశ ప్రణవశోభనాస్పద॥

160 తోడి - ఆది

అతిదయాంచిత దృగంచలం యతిపతిం సదాకలయేహం॥

తులితాంజలి వరముద్రావిలసితకరం హితకరం గుణాకరం॥

నవకషాయపట కలితకటీతట మవితబాల మూకం షట్పద
విసరలైకల సదప్రాశయం నవవిభానుభవ రంజితలోకం
భువనమోహనకారిసుత పదాంబురుహ చంచరీకం
త్రివిధ తత్త్వ నిర్వాహకమఖిల విభవయుతం జనహితం శమాన్వితం॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సకల జీవ సంజీవన కారణ చతురనామధేయం ఉత్తా
రక మశేషబుధ జనాశ్రయం శ్రీరంగసుధా కవిగేయం
వకుళ భూషణ సముదీరిత నిజవైభవవోల్లసితకాయం
వికచకమల దళ నేత్ర మమలశుభ వేషిణం శేషిణం హితైషిణం॥

చరమ శేషిణ ముభయవిభూతీశ్వర ముపేయ భూతం రామా
వరజ మనవధిక వైష్ణవజన పరివార సుప్రభూతం
పరిహితా నిద్ర ధన్విదాస ప్రహితహస్త మభిజాతం
పరమధార్మిక ముపేత దేశరాడ్గురువరం భవహరం పరావరం॥

161 సావేరి – ఆది

శ్రీ యతికుల వరసముదిత సేనాధీశ మాంపాహి॥
ఆయపదనిదానా స్వతంత్రో పాయ పదనిదానా చరమో
పాయవిహిత వైభవలసమాన పరమ వైష్ణవాధీన విధాన॥

నవకాషాయ సుందర పటరుచి పటలా
ప్రవిమల తరప్రస్ఫుట విశద భాసుర పుండ్ర లసన్నిటలా
భవమోచన వేషా పరాంకుశఫణిత సుగుణ షా లక్ష్మీ
ధవ హృదంత రావాస విశేష త్రివిధచేతనా పరితోషా॥

గురు పరంపరాగత వరమణి తులితా
కుటిల సమయనీరది వనదవానల రూపపచో కలితా
గురుజన పరివారా మదంతః కరణ తాపహారా శరజి
చ్చరణ శేష సేనేశ రమాధవ శంఖచక్రముఖ లసదవతారా॥

హరిని వాసశయ్యాసన సవిలాసా
అఖిల సుజన మోహనతర విభాసిత భూత పురీవాసా
పరమార్థ విచారా పూర్ణార్య ప్రకరణ భాష కారా యదుభూ
ధర ధరా వధూధ నాథ జనకనిశాంత శాంతి దాంత్యాది గభీరా॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

162

రంగనాథ సేవారత భవభంగ సత్ప్రభావా
సాంగ ప్రపదన స గతముదార్భిభంగ తరంగ రథాంగ ధరణహిత ॥కాంతి॥

దేవరాజ వరదేశిక రూపమదీయ హృద్విహారా
దేవదేవ మీసేవకు నన్నిటు దేరిచూడలెరా
యీ విధంబు మేరా పావన పావనావతారా
శ్రీ వరముని హృచ్చిరతర జీవం జీవహితాపహజై వాత్మకముఖ॥
కాంతి మతీసుత కరుణా కరనను॥

163 నీలాంబరి-ఆట

సుదలిరో యతి రాజ చంద్రుని జూడకుండిన తాళగలనటవే॥

యికనేటిదిటవే సదయుని తోడి తేగదవే॥

కొంగు నాయకి యను బోటి పైట కొంగున పదములనాటి
పొంగుచు నిలచిననాటి మేటి సంగతి దలచిన బోటి అంత
రంగ మాశించగను నాయపరాధ మెంచుట తగవుగాదనవే వేవేగజనవే॥

అలరుచు పుంగుడినాటీ ముద్దు పలుకుల నాలసినరీతీ
తలచిన దిగులొందె జాతీనైతి యులయించుటేమి వినీతీ నా
కలను మెలకువలందు దోచెకి కులపతిని యెడబాసి నిలగలనా యీవేళలలనా॥

మొల్లమౌ తిరుముడిశాలు పరితి కొల్లె భామకిచ్చిన మేలు
కల్లగా దనగ గాబోలు మది తల్లడిచుటె యానవాలు నా
వుల్లమలరగ దేవరాజ గురూత్తముని పలె గలసె వినగదవె తనకేమికొదువే॥

164 నాచనామక్రియ రూపక

శ్రీమద్రామానుజస్వామీ మీచిత్ర ప్రభావము జూపవదేమి॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఏడువందల జియ్యరులేరి జతగూడు దెబ్బదీనాల్గు గురుపర్యులేరి
మూడు కోట్ల యాధవులేరి యొక్క యీడు పం|డె డువేలే కాంగులేరి॥

కొల్లబెట్టిన మం|త్రమేది భక్తి కొంగు పిరాట్టిగైకొను పాదుకేది
ఢిల్లీ జయధ్వజమేది వెదజల్లినట్టి శ్రీవైష్ణవుల దండేది॥

నొసటదిద్దిన నామమేది కృపారస మొల్కు కనుపమ్మి లావణ్యమేది
వె సగద్ది భాషికమేది రాజసముగ బట్టు నంజలి బంధమేది॥

వెల్లలూనిన తిరుమేనేది శల్యపిళ్ళను బిలిచిన |ప్రియసూ_క్తియేది
పల్లకి పయ్యారి యేసి రిపులు డిల్లబోవ బట్టు |త్రిదండ మేది॥
నారి కౌసగిన శాటియేది యాళ్వందారు కంగుళి విచ్చుట జ్ఞాతయేది
ధారుణి జయయా|త్రయేద కాశీ శారద మన్నించు సద్భాష్యమేది॥
చక్కని జన్నిదమేది |బ్రహ్మరక్షస్సుబాపు తీర్థంబదియేది
చక్కని సిగముడియేది మాదిక్కు వేంకట గురు తిరువళ్యమేది॥

165 ఆనందభైరవి-ఆట

యతిపతియే శరణనవే యో మనసా యా పతితపావను నమ్మవే॥
ఇతర చింతల త్యజి యించి ముక్తిని గొనవే
సతతంబు రామానుజగురు కరుణను గనవే॥

పంచాచార్యులను శేవించి రహస్యార్థ
సంచయమును |గహియించెనే పరీ
క్షించి తెల్పుట మానుపించెనే దాన
సంచితముల దొలగించెనే జనుల
మంచి దారిని నడిపించెనే శ్రీమ
త్కాంచన చేలుని కైంకర్యమే ముఖ్య
మంచు వక్కాణించి యన మడంచెనే
యంచితంబుగ శేషత్వమే యవశ్యంబని నిర్వ
చించెనే కొంచమునైన స్వాతం|త్ర్యము కూడనిది యని నిషేధించెనే॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చేతనేశ్వరులకు చెప్పిన భేదము శ్రోతము నందుచేత విప
రీతము నైనందు చేత ర్యవ్రాతసమ్మతిలేమిచేత బాహ్యా
రీతికి చేరుటచేత ద్రోసి ఖ్యాతిగభేదమె కలదని స్థాపించి
పాతకు లొనరించు వాదులద్రుంచియా సేతు
శీతాద్యంతముగను శ్రీయలరగా శ్రీవిశిష్టా
ద్వైతమును స్థాపించి మించిప్ర భావికాసమున జరియించెనే॥

వేదములో బహు విధ పారమ్యములకు వాదులాడెడివారిజూచి త
ద్భేదమంతయు పారద్రోలి యోగా పాదితార్థముల చేగాచి యసం
బాధమౌశైలిచేనేచియింది రాదయి తుదైన నారాయణునెడవ్వి
వాదముగా బర్యవసించు నట్లొనరించిలేదు నారాయణత్వములే
క దేవతల కిందుణత్వము బాధకంబగుటచే ననివి ద్వాంసులన్మెప్పించి మించెనే॥

జ్ఞాతృత్వాదులయిన చేతనధర్మము లేతఁబరమాత్మాధీనములై
ఖ్యాతిఁజెందెనుగాననెపుడు నీతఁకే విధమైన యట్టి
స్వాతంత్ర్యము గల్గదైన జగన్నేత రక్ష్యాపేక్ష కేతాజూచుచునుంట
చేత స్వరూపోచితముగా భరమెల్లనాతని యధీనంబుగాగాన్యసించుటతను
నుపేక్షించుట
చేతనెంతయుహాని గల్గు జెడుస్వరూపమని బోధించెనే॥

కర్మజ్ఞానాది సంగతి స్వరూపోచిత ధర్మముగాదని చెప్పిజగతి
నిర్మల మగుభక్తిగుప్పి దాని మర్మము లెరుగగ విప్పిజనుల
దుర్మార్గములనెంచ దప్పియెంతో కూర్మి బోధించి యం
దర్మిలిగల్గించి భర్మచేలుని దాస పంక్తిలోపలనుంచి
నిర్మించి తత్వత్రయమునకు నిత్యత్వమును స్వపరగోష్ఠీ
శర్మ మొకభక్తి పదముననే సంధించి బంధించె దురితము॥

అవని డెబ్బదినల్గు రాచార్యపురుషుల వివిధ ధర్మములను దెలుపమను
జవితతి యజ్ఞతదులుప సిద్ధాంతవర్ధకులయి యశమునిలుప భవుల
దవునాపద్రిజమును దులుపనుంచి ప్రవిమల ముగ రంగ పతిజయధ్వజమన
మివులపేరునఁబొంది మించిరక్షించెనే శివముదరజగ్గయ్యాపేట

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శ్రీమత్తిరుమల నల్లాన్ చక్రవర్తుల సంతతికుమార జగన్నాథ
తిరువేంకటార్యుని॥

166 శహన – ఆది

ఓ మాబూదూరెం బెరుమానా రుద యవరే యిలయాళ్వారె
స్వామి లక్ష్మణాచార్య భాష్యకర రామానుజ యతిరాజశేఖరా॥

కాషాయాంబర దోషభోగ్యశ్రీ శేషాంశావతీర్ణ
భాషానారద హనుమత దర్శన పోషకయుభయవిభూతినాయకా॥

వేదాది సర్వవేదరూప శ్రీ గోదాభీష్టసోదర
శ్రీదయితాంత స్వేష్ట పరాంకుశ వేదాంత ప్రతిపాదిత విగ్రహా॥

అష్టాక్షరవాక్య త్రయవిషయకు దృష్టిమతక్షపణ క్షమశీల
స్పష్టనృహరి పరిభాషితపాద శ్లిష్టజనగతి విశేషత్రాశయ॥

బాపరక్కసిని పాదతీర్థమున బాపియేలు మనుగన్నతండ్రి
గోపురముననిదుగోనని హస్తము జూపుచు మంత్రముచాటినదేశిక॥

పట్టుపట్టుమని ఫణిగిరినాథుని చెట్టచక్రమునుజేర్చినధీరా
యట్టెగద్దె దిగుమని తిరుక్కురుంగుడి దిట్టకు మంత్రముదెల్పితి వహహా॥

ఉరముదట్టి మీతిరువడిజూపు తిరునాడామూగకునిడుగురువర
హరిదాసులసైన్యముగొని ఢిల్లికి నరిగి యదుగిరీశ్వరుదెచ్చితి భళి॥

రమ్మని పిళ్ళవరంగుని చేసుచువిధమ్ము కృపామాత్ర ప్రసన్న
క్రమ్మినన్ను వెంకటదేశిక రూపమ్మునగొను తిరుప్పావుజియ్యరే॥

167 కల్యాణి – ఆట

కోయిలణ్ణా శఠగోపం పొన్నా మేవిధానమమ్మె లితిరవ్నా
వసే జేసి మిము చేరెదమన్నా భావమేమి తడబడకిటురన్నా॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

యిల యాళ్వారె యేలికయినారె యెంబెరు మానారె
కలిమి బలిమి లోకములకు మీరె
యెఽమి చలమి మీకిక వేరేరి
తెలుపు మఱుపు కొనుదేవరవారె కలసి మెలసి పంతముగై కోరే॥

గోదారాజారవి కోటి తేజా
మోద ఖేదములు మునుగుచు నియ్య
యేది దెలుపు దయయిక మాపూజా
యాదర మతిశయమన్నిది భోజా
పాదుకొల్పితివి పాదసరోజా॥

కాంతా కృష్ణార్య కారుణ్యధుర్యా ఘన శ్రీశైలార్య
కాంతి మించు శ్రీకరగాంభీర్యా
శాంత శమద మాద్యయచాతుర్యా
కాంత జనకగురు కారణకార్యా॥

168 శహన

రామానుజ రామానుజ స్వామి జియ్యరే॥

తామెనను దయదప్పితి రయ్యా
యేమయ్య మాయిల యాళ్వారె॥

హరితో పంతములాడి గదమా
కొరకు బుట్టితిరె యుదయవరె॥

వినగచెవ్వి యనగనోరు మా
లిన మూగను బ్రోచిన మాతండ్రి
భవపాతాళ పతితుండగు పి-
శ్శవరంగుని నేలవె యతితిలకా॥

నిజహింసకు బూనిన యాదవ దు-
ష్టజనుగాచు వత్సలదవుగావా॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తెల్లముగా నలతిరు మంత్రము వేద
జల్లితి వౌరా జగజెట్టి॥
వేంకట దేశికా నిధిగన్నది మా
సంకల్పముల సల్పిన వేల్పా॥

169

కల్యాణి - ఆట

రామానుజ మీకన్న మాకురక్షకులెవరికను అడియేంకి పోషకులెవరికను॥
సామాదిసారము సకలచేతనులకు
వేమరుకృప సేయు విబుధులెన్నగమీరే॥

కోరితిమీదాశ్యము మదిని కొదువలేని మీకృపకుసంగతిని
చేరితిమీ చరణముల సన్నిధిని సరిలేని వైష్ణవసేవాసంగతిని
దర్శనార్థముగాను మీరే ధారుణికి వేంచేయుటెరిగి
పెరియనంబి మిమ్ముంబిలువగా నరుగుదెంచినయాము
నార్యుల మడచిపట్టిన యంగుళంబులు మరుగుదెలసి
మీరే లోకాచార్యులను సేవించి వైభవధీరులైవెలసితిరిధరలో॥

అచ్చమైన మీశేషత్వమంచూ ననుకూలము సేయునడియేనియిందు
యిచ్చితిరయ్యా మీరభయమెముందు యెడబాయని ప్రేమ గలిగెనాయందు
మచ్చి కలరగ మీరుతిరుక్కచ్చి నంబితోనారువార్తలు
ముచ్చటాడే వేళ వరదుని హెచ్చరించిన భాష్యకారా
యిచ్చలిడిగో సచ్చరిత్రము నిచ్చి యాతిరుక్కచ్చి నంబియు
వచ్చిమీచరణములువేడిన నిచ్చితిరిగా పరమపదము॥

కందాళ దొడ్డయాచార్యుల కృపను కలుగజేసిరి భాష్యకారసేవయును
పొందుగగలిగె తిరుమంత్రార్థములను బోధించిరి చరమార్థతత్వమును
ముందుగామూగరాశసికి యందరానిపదంబులొసగి
సుందరోన్నతమైన గోపురమందు నిలచి పెరియమంత్రము
చందమెల్లను జీవకోటులకందరికి వినుపించిపరమా
నందమున బోధించిరి నిరుబృందములు మెచ్చంగ నౌభళిర॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

170

శహన - ఆది

ఎందరిగనిన మీతిరుముఖమందము సేవించినయా
నందముదాదుగది మాతండ్రీ
వందారు చేతన హరిచందన పేరుంబూదూరి
కందర్ప సహస్రకోటి సుందరా యతిరాజచంద్రా॥

ప్రతిదినము మిమ్మెడ బాయక భక్తితో సేవించుచున్న
మతిమంతుల భాగ్యమేమందు
క్షితిలోనన ష్టోత్తరశత కృతదివ్యస్థలాధిపతులు
అతిశయముగ న్గొనని మీపిన్నడి సేవకుసాటియగునా॥

కలకాలమునన్నిధి గని పెట్టిన వింత వింత
లీల సాక్షాత్కరించు సామి
యాలించు మిమ్ము సేవించినంతనే యుభయ విభూతి
పాలకులే దేవరవారెయని ప్రతిపత్తి గట్టిగాదోచె॥

తొల్లినేజేయు పాపము లుల్లమున దలపోసి భీ
తిల్లుచుంటి యెంబెరుమానారె
వెల్లివిరియు మీపరతత్వ మెల్ల జూచిత్వదభిమాన
వెల్లిచేకడ తేరుదునని యుల్లాసభరంబు గంటి॥

కారుణ్యమో స్వాప్రపత్తి భూరిదాస్యము సేయుచు
త్తారకాగుణ సార్వభౌమా
భారద్వాజ వంశోత్పన్న నారసింహదేశికపా
దారవిందా శ్రిత వేంకటార్య కృతిదాల్చిన దేవా॥

171

ఎరుకలకాంభోజి

భ్రామ్యతీ హృదయం యతిరాజచంద్రా॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

స్వామ్యపరముని స్వాంరహృదంతర
కామ్యమాన పదకంజయుగ శె॥

విమల ప్రథమ చరమ మధ్యమ మ
ధ్యమ చరమప్రథమ మహిత రూ పె॥

ప్రథమ మధ్యమ ప్రథమ ద్వితీయ
బుధజన వర్ధన నిధానచతురె॥

ఆదిమధ్య మాంత్యపదచరమ
మధ్యాదివర్ణ వాచాద్భుతరూ పె॥

ఆదితర మహస్వాదిమ చరమో
త్పాదన వృద్ధి సమాదరని పుణే॥

వరగురు భారద్వా జాన్వయ సు
స్థిర కృప నృసింహ దేశికరూపే॥

172

మోహన - ఆది

శ్రీ మహాభూతపురి స్వామి వలె జూపట్టితి
వేమి వాత్సల్య మోమాయెంబెరుమానారు
ధీమంతుల కానందాశ్చర్య వ్యామో
హము లిను మడించు చక్కని నా
మము రేఖలతో దౌవారిక క్షే
మములీనెడు చిరుతనగవుతో॥

వాలుగన్నుల తోడ వన్నెచెక్కులతోడ
శ్రీలావణ్య ముజూపు చిన్నిసిగతోడ
బాల సూర్య బింబ భాసమానవి
శాల విగ్రహచ్ఛాయంతో మా
పాలి పెన్నిధానం బిదియన దాదగు
జాలిన సెగనంజలి బంధముతో॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నిడుద భుజములతోడ నే ట్రైనచెవులతోడ
నుడువునట్లు ముద్దొసగు నును మోవితోడ
కుడివంకను ప్రతికోటికి గుండెలు
దడబుట్టించు త్రిదండము తోడుత
నాదలి పసిడినిగ్గుల దళుకొత్తెడు
కడు కరాని కాషాయముతోడ॥

తలిరు టడుగులతోడతగ్గులేనడుముతోడ
బల్ హోయలుగా కూర్చున్న చిన్న బాసికములోడ
వలగొని తమివకపరి సేవించిన
యల విభూతియుగ నాథుం డితడని
తెలుపుచు ప్రావణ్యము జూపరులకు
మొలపించెడు వట్రువ పిరుదులతో॥

173

శహన - రూపక

ఆ ధార మాధారము యతిరాజ కటాక్ష మాధార మాధారము॥

అమ్మాధవుని తోడ జీవాళిదెత్తునని నమ్మిక జేసిన నాథుదయాగసమా॥

రాచకన్యక బ్రహ్మరక్షస్సు విడువగ
జూచిన మాగురు సార్వ భౌముని పాద॥

అల్లగోపుర మెక్కి అష్టాక్షరినివెద
జల్లిన మాగురు స్వామి తిరువడి ఘళే॥

జగములబోర్చివ నంజలి బట్టుదునని
ముగిచిన మా పేరుంబూహూరు దొరహస్త॥

వరదు డాశ్రిత పారంపరకుగతి గలదన్న
త్వరచేనెడవేసిన చరమశేషి శాటి॥

అభినవ భూతపురా ధీశపరతత్వ
విభవము దెలిపిన వేంకటగురు సూక్తి॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

174 పున్నాగ - రూపక

భాష్యకారాఫణి శరీరా శ్రీభాష్యకారా॥

భవపాశబద్ధులమైపడి యున్న మాకయిమా
భవుని నుద్దేశించి దండముంచుపు కారుణ్యసారా॥

తత్వత్రయంబు సత్యంబని దెలుప రూ
ఢత్వముగా త్రిదండము బట్టితివిమహోపకారా॥

ఆచార్య శబ్దవాచ్యత నీకేతగునని
గోచరించుటకై మకుటముంచితివి సుందరాకారా॥

తిరుక్కురుంగుడి నంబి దిద్దిక్షమాగుణము
మరవ వద్దనుచు సమ్మతి జేసితివి చేతనోద్ధారా॥

మాయ కైభక్తి మహి సాధించిహితో
పాయము గద్య సద్భణితి దెలిపితి ప్రపన్నాధారా॥

శ్రీ భారద్వాజ నరసింహ దేశిక దాస్య
లాభా వేంకట గురులై జూపట్టిరి స్వామతోద్ధారా॥

175

ప్రభుడెందుకిక యిందురాడె యతిప్రభుడెందు॥

చక్రధనము జూపి మిక్కిలికృపజేసి
పుక్కటపిడెమిచ్చినాడె యతి॥

రవ్వసేయక తానే నవ్వులాడుచు మూడు
పువ్వుల బంతిచ్చినాడే మాప్రభు॥

వరదాస రూపము బరగియు గోశత
పురమందుని..చి యున్నాడే మాప్రభు॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

176 శుద్ధసావేరి - ఆది

శూరాధీరా యెంబెరుమానారె శోభన కారణ్యాసీస శరణ్య
క్రూర దోషహర మేరు మందరధీర ఘోరజకసను సారవీరహరి॥

సారసాక్ష నెవ్వారిని వేడ నానేరము లెంచకుమీ కరుణించుమీ
తారకులనినే కోరియున్నకాక సారెకైన నిటు జూడవైతివా॥

శూరి సూరిపుత్రాకుల పవిత్ర అతి విచిత్ర కృపాంబుధి
కారి జపదయుగ నీరజమధుకర పారవార గంభీర శుభప్రదా॥

శేషావతార మీశ్రీ పదదాసులసేవకుడను వినుమీనన్నేలుమీ
దేశికాలిమీ దివ్య ప్రభావము జూచి వారందరు దోసిలొగ్గిరయా॥

దూషకమ ధుహరణా దాసరమణా దురిత హరణా దీనోద్ధర
కషాయాంబర వేశ విశేషా శ్రీభాష్యకారవత భూషణ యతివరా॥

శంకరహిత శ్రీభారద్వాజాంబుధి మృగాంకుడన వింటి నిన్నునేగంటి
కొంకక భవములకింక బాపి శ్రీపంకజాక్షు భోగ్యమింక దెలిపితిరి॥

శ్రీవేంకట కృష్ణ పదా అను మోదా సుప్రసాద రామానుజ
పొంకమైన మకరాంక రూప నావంక నున్నరు కసంకట హరణ॥

177 కాంభోజి - అట

కావుకావు మీకన్న వేరెరుగనే రామానుజా దేశికా నా
భావములో వేరుప్రాపనియున్నానే రామానుజా దేశికా॥

ఎంత కాలమునున్న యింతే మరేమిక రామానుజా దేశికా ఇసు
మ తైన మీదా స్యమబ్బాగ జేయవే రామానుజా దేశికా
వంతు వాసులకు వనట నొందగలేనె రామానుజా దేశికా ఈ
చింత దీర్చియ బలవంతుని జేయవే రామానుజా దేశికా

రెంటి చాపల్యము నంటి యున్నది మది రామానుజా దేశికా ఇ
న్నిటికీ కారణ మీ దేహమేకాదె రామానుజా దేశికా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కంటక మగు దీని గెంటించుటే మేలు రామానుజా దేశికా ఈ
అంట బాపి పరమంటగా జేయవే రామానుజా దేశికా॥

అడవిచిచ్చు జిక్కినట్టి మృగమురీతి రామానుజా దేశికా ఈ
పుడమిలో విషయాలకొడబాడి యున్ననే రామానుజా దేశికా లేనియీ
పాడు యిడుముల బడలేనే రామానుజా దేశికా ఈ
బడలిక దీర్చి సంబంధూని జేయవే రామానుజా దేశికా॥

ఏటి గడ్డమూను దీటె చింతించునేరామానుజా దేశికా ఈ
బూట కసం సారాంబుధి వెడలించవే రామానుజా దేశికా
కూటికై హీనుల కొడి యాచగనె రామానుజా దేశికా ఈ
మూటి వేదనలేని చోటు నాకివ్వవే రామానుజా దేశికా॥

ఆ కస్మిక భాగవతాభిమానము చేత రామానుజా దేశికా నాతో
పై కొన్న దుర్దోషపటలము మాన్పవే రామానుజా దేశికా
శ్రీకౌస్తుభా చార్య దేశిక తనయ శ్రీ రామానుజా దేశికా నిత్య
ముక్తుల గూడి సంపన్నుని జెయవే రామానుజా దేశికా ॥

178 కన్నడగౌళ - రూపక

రామానుజ రామానుజ మీరక్షణ లక్షణ చతురత
కేమని వర్ణింపను బ్రహ్మేంద్రాదుల వశమ॥

సామజవరదుడు నను వ్యాపారక జూచి త్యజించెను
శ్రీమానిని బహుమనవుం జెప్పుచు వేసారెన్
ధాముసు సహస్రఖంబుల దగిలి నంతః ప్రముఖులు
నేమముతో ననుగావను నిత్యులని మిషలైరి॥

వకుళాభరణులు కన్నులు ముకుళించిరినను జూడక
ప్రకటపు దొంగతనంబున పరకాలుడు బారెన్
వికటపు జన్మట్టదవిని విడువని నను బుట్టించిన
మకుఝ పరించియు తలగొట్టిల మూరనగ వెలసెన్॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గతి న్యూనత పరిదానమ్ము హితము పదేశింపుటకై -
యతి వరుని మీరలు అతికృపతో నాకకై
ప్రతి లేని గురు ద్వయ బహుకంబుననేలి తిరీశా
అతి కృపయి యడియేణికిని శ్రీకౌస్తుభ రూపా॥

179

ఆది

ఎంతో ధన్యురాలా నైతీ యింతిరో యీవేళనే
నెంతో ధన్యురాలా నైతీ నా
చెంత జేరి రామానుజా చార్యులూ నన్నేలిరే॥

పదుగు రాళ్వారులా బోలూ ప్రజ్ఞగల్లు వారాలే
మదిలో నరిషడ్వర్గమూలా మమత విడువుమానిరే॥

పంచ సంస్కారములనొసగీ స పన్నునిగా జేసిరే
పంచ తత్వములదెలిపీ ప్రపన్నునిగా జేసిరే॥

అష్టపూర్త్రాలను భవమూ స్పష్టముగా దెలిపిరే
శిష్టజనుల గూడుచేయు తత్కృష్టమని యెంచిరె॥

త్రివిధదాస్యమును గురుతెరుగుమని యెంచిరే
అవి రళద్వయ భోగమే అధిక మనియెంచిరే॥

నలినాక్షి పుల్లూరు లక్ష్మి నారసింహ రూపులే
చెలియారో మౌద్గల్యాంబుధి చంద్రులౌ ప్రతాపుశే॥

180

రామానుజా దేశికా మీకృపకే మన జాల షికా॥

కామాము విడిపించి నే మాము కృపజేశి
నామది నిలిపితిరో మహాత్మదేవ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సుందర వర్యులనీ దాసుని పొందితిరిందు పూనీ
అందముగనునన్ను జెందియేలుటకు
ముందుగ తమకృప నా యందూ నునుంచిన॥

ఉదయవరారూపులై పుడమిజన రక్షణ దీక్షకులై
కడతేర్చదలచి విషయముల విడిపించి
బడివడి తిరువడిఘళ్ విడువాకుమానినుడివిన॥

కోటి మన్మధరూపులై దేశిక మేటిపాతకహారులై
సూటిగతమదాస చాటున జేసియిటు
చాటుచూ మంత్రము పాటిగదెలిపిన॥

భారద్వాజాబ్ధి యందూ పరిపూర్ణ చంద్రులై పొందిరిందూ
మెరయుచు దాసుల కరుణతో రక్షించు
దొరయై జగతిలో స్థిరమై నిలిచిన॥

181

యతిపతిదయ జూడగరాదా యీ
పతితునితో తమకిక వాదా
గతిమీరనినమ్మితి గాదా యీ
క్షితిజననము వలదిక మీద॥

అడవిలోన దొరకిన నిధితీరు యీ
అడియేణికి దేవరవారు
విడువను తిరువడి ఘళతోడు
కడతేర్చుట కిది సమయము నేడు॥

జగముల నేలు టకనియెంచి
యుగ యుగమున హరి ప్రభవించి
మృగ ములగా చులపులికగునా యీ
ఖగతురగున కీషనితగునా॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇల శ్రీ భూతపురిని వెలసి
కలినణచితిరిబుధులగెలిచి
వలచిన దాసుని గనవలదా
జలదమునకు వంచన కలదా॥

182

భాష్యకారుల జూడరే యతిచంద్ర దివ్యశేషావతారులే॥

భాష్యకారుల చూచి వేగమే దాస దాస దాసినను చును
రోసి కామ క్రోధములను కోసివేసి ఆశనొందక॥

కేశవాచార్యుల పుత్రులు భవిలో ఘనఆచార్యుల సీతస్థులు
శేషముఖులు ధర్మ శీను............శేనమైయున్నారు హరికి
వసుధలోపల మజములంత వాసిగా సేవించునెపుడు॥

పంబాచార్యులు వారికి యెంచగవశమే యతిచంద్రుశేవారికి
పంచ సంస్కారంబు కొసగిన వాంఛతో దాసుల బిలచి
యెంచ రాని గోప్య మంత్రము యెంచి తెలిపిన ఉడయవరులు॥

కరుణాసాగరులు వీరు చేసినకర్మల దూరము బహుజేతురు
ధరణిలో శ్రీరంగ నాయక ధాములైన శేషశాయికి
అరుదుగా ప్రియ అనుజు లార్యులైన శ్రీమద్లక్ష్మణార్యుల॥

పారిజాతముల దెండీ రామానుజ చరణముల పైనుంచుడీ
ఇరువుగా రామానుజ పురములో కరుణతో వసియించియున్న
వరుదులైన భూమదాసుకు వరములిచ్చిన యతివరుల శ్రీ॥

183

పతితుండను బహుపాపకర్ముడను
మతిహీనుడ సద్గతి నీవేయని నమ్మితి
యతిరాజ యతిరాజ సతకల్ప భూజ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నాల్గువేదములను పరిశోధించి నారాయణునిగాంచి
నాల్గు నాల్గు అక్షరమంత్రార్థము నారాయణుడని నరులకుదెలిపిన॥

శేషావతారము మరలవహించి శేషాచలుగాంచి
వాసిగ సుదర్శన పాంచజన్యములు
శ్రీశునకును శీఘ్రముగా నొసంగిన॥

ఢిల్లీ సంస్థానమునకు వేంచేసి శెల్వ పిళ్ళనుగాంచి
చల్లగ భక్తులనెల్ల గూడుకొని
మెల్లగ యాదవగిరిలో నిలచిన॥

పతితోత్తారక బిరుదును చేపట్టి మతములను గొట్టి
హితవుగ వైష్ణవ మతము శ్రేష్ఠమని
యతివైకాంతిమతికి జనించిన॥

ఆసూరి కేశవార్యతనూజ దాసజనపూజ
చేసితి భాగవతాపచారముల
దోసములెంచక దాసుని బ్రోవవే॥

184

ఎంతో భోగ్యమమ్మా యతిపతి రహస్య మెంతో భోగ్యమమ్మా॥
ఎంతోభోగ్యమమ్మా యిలయాళ్వారుల
చెంత జేరుదము చెలియ రోతలెమ్మి॥

చిన్నతనమున తాళిగట్టికొన్నాడె జాణ
కన్నెప్రాయ మున నాడెన్నో బాసలు చేసి
నన్ను పెండ్లాడిన ప్రపన్నుని దెమ్మిక॥

తాళలేనమ్మ నాతోడె బాల వినవమ్మ
లోలాక్షి వినవె నా మైలెనవయసుతన
పాలు చేతమని భ్రమజెందితి జాణ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అందముగాను రామానుజుల పొందు దాపికను
చందన గోష్ఠిలో చుంబనంబుచే
అందరి ద్వయ శేషమంగీకరింతము॥

గాసి కోర్వసుమ్మి లక్ష్మణ దేశికుల దెమ్మి
దాసబృందము గొలువగా దేవరవారి
శేష పదార్థమునకు దోసి లొగ్గు దాము॥

185

రామానుజార్య యతిరాజ శేఖరవర్య రమ్యగుణవర యోగిచరణా॥

కామాది వైరివర్గముచో దోలి నను కరుణాబ్ధి యేలుకొనవే॥

ఏలాగు యేలెదరొ కాలాహికన్న దుశ్శీలుడను దోషహితుడన్
లూలీలలో గల్లు మేను నిత్యంబనుచు చెంగి మది గొరుచుందు
లీలావిభూతియేకాలమందుననునున్ బోలదుష్కర్మదొకడు
పాటించినను తేడు పరగదశకంఠ శిశుపాలకా కాదుందున్॥

విష సర్పదష్టునకు వేము హితమైనట్టు విషయాంతరంబులెల్ల
విషమమగు సంసార విషరాసిలో జిక్కి విహితమని రుచిమరిగితిన్॥
విషముష్టిపండ్లుచేఁ విధమునన్ యెఱ్ఱనై విభ్రమము నెందజే యున్
విషయసక్తుడను యావిధముననే బయార్వేషణము దాల్చి యుందున్॥

వేదభాషల నేర్చి విమలచింతుల బ్రహ్మవేత్తలను భ్రమియింపుచున్
శేషికతిశయ మింతశేయనేరక దేహపోషణకే వెదుకుచుందున్
దోషకుడనగుచు నిర్దోషులగువైష్ణవుల దోషంబురెన్నుచుందున్
శేషావతార నాదోషములు లెక్కింప భాషపతి వశముగాదు॥

పసలేని దేహసంబంధులకు శేషపడి పామరుడనై తిర్గితిన్
అసమానమైన యీ ఆత్మ వస్తువును అపహరించితి ఎరుగకన్
ఇసుమంత కుపి కైంకు తరులకు శేషపడి యాతమేమొ తెలియనైతిన్
కుసుమ శీరునకు జిక్కి కోమలాంగుల గూడి గుణలేశ మెరుగనైతిన్॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నీవంటి వాత్సల్య నిధికి నాదోషములు నిర్ణయము జేయనేలా
భావింపం నాదోష బాహుళ్యమున నిపుడు ప్రకటమగు మీగుణములు
నావంటివాడు నీకే వంకగలడికను నాధరామానుజార్యా॥

186

ఏమి సాయనే భాష్యకారులవాసి మనసికతాళదే
స్వామి శ్రీశఠగోప పొన్నడి సగునను యిందురాగదె॥

మించినా దేహాభిమానము ప్రమాబి యాదరించిరె
సంచితాజ్ఞానాను షట్సంపదల నూనా నరించిరె॥

పంచ సంస్కారమును అర్థపంచకము బోధించిరే
పంచమోపాయామే జీవనము మంచిదని లాలించిరే॥

దాసి ననుమని దేశికులకూ దాసిగా నియమించిరే
వాసి యగు శ్రీవైష్ణవంబనె వన్నెల కారించిరే॥

దాచి మెల్లన మంత్రరత్నము తెలివిగా చెవికుంచిరే
శేష మిధునా శేషమూను విశేషమని సాయించిరే॥

గురు పరంపర సరణి దెల్పిన గురు కులాంబుధి చంద్రులే
కరుణతో చరమార్థ తత్వము గార వించిన వారలే
ధరణిలో రామానుజా చార్యులె దైవమునమ్మెలిరే
పరమ పద సామ్రాజ్యమనియిట భాగ్యములు కృపజేసిరే॥

187

నన్నూని విడచుట నీకు న్యాయమూ యతిరాజ
నిను నమ్మలేదా నే నీరజ సఖతేజ॥

హరి యాజ్ఞగొని మీరలవనికి రాలేద
గురు మహిమై శక్తి కోటీ నేలగలేద॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నాగతి మీ రానినాడు నేఁన లేద
మూగా వాణికి నాడు మోక్షా మివ్వగలేవా॥

చాపాకిం కరులాకు చరణా మొసగలేదా
తాపాములడచి మీప్రాపు చేర్చగలేదా॥

తిరుమలకు బోవగ గొల్లా చెలినీ జూడగలేద
సెలజాతి పరమూకై చీటి నివ్వగ లేదా॥
తిరిగి తిరిగి మంత్ర మరసి గొనగ లేదా
తిరుమంత్రము నాడందరికి తెల్పగలేదా॥

మీశ్రీ పాదతీర్థాము జీవ నమనలేదా
విటకా కృతిని భోజవిబకు నేలగలేదా॥

కొంగుచేడెను గూడి కొదువా దీర్చగలేదా
రంగూగ పాదుకల్ అంగనకీ యగ లేదా॥

శ్రీభూతపురినీ వేంచేసి యుండగలెద
యీభూత జాలాము నేలెద మనలేదా॥

తేజామునిగాని చెలితెల్వి నొందగలేద
రాజ సుతకు బ్రహ్మరాక్షసి విడలేద॥

భుజగా కృతిని మీరు విజయాముగొన లేదా
నిజకృప గల్గి విఠలరాయుని బుజుణి నేలగలేదా॥

188

ఆనందభైరవి - రూపక

పణితూడనుచూ వీడకయ్యా ఓయతి పాతీ కృపాజూడుమయ్యా
ఇతరములునే నెరుగకను మది సతతమును తమ తిరువడి ఘశే
గతియు నికపరసాధనం బనిసుతి యొనర్చుచు నున్నవాడను॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

 Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చంచాల చిత్తాడనయ్యా నన్నా చేపట్టి రక్షించు మయ్యా
ఎంచరాని జన్మములనే నెత్తి బహు వేసారినేతమ
పంచ జేరియు సంచి తాఘమడంచియు నీకృప నుంచి బ్రోవవు॥

పాషండ మతవన కుఠారా దాస పోషాది శేషావతారా
శేషమత పరవస్తువంశా వేష శ్రీమణ వాళ దేశిక
వేషధారులై బహు విశేష మొసగిన దోషరహితా॥

కామాది శతృసంహారా శ్రీరామానుజా సద్విచారా
తామ సుండను జడుడ మూర్ఖుడ పామరుండ వివేక శూన్యుడ
ప్రేమ సింహాద్రప్పస్వామి నను సంతతము నేలుము॥

189

వీరేనా పీరేనా యతికుల పతులు వీరేనా రామానుజులు
వీరేనా వైష్ణవసిద్ధాంతము స్థాపన జేసిన ధీమతులు వీరేనా॥
చిదచిదీశ్వరస్వభావములా అభావము నందలి రూపములా
జీవేశ్వరుల సంబంధములా జగతికి దెల్పిన జగద్గురువులూ॥

మొదలన నంతుడటుపైన శేషులా శేషుల పిమ్మట లక్ష్మణులూ
బలరాములునై రామానుజులై సేవాధర్మము దెల్పిన స్వాములూ॥

విప్రసంఘ పరిపాలకులై శ్రీమన్నారాయణ జియ్యరులై
బదరీశుని కైంకర్య నిరతులై ఇటు వేంచేసిరి మనలను కావగ॥

190

శ్రీయతీ శనన్ను బ్రోవు సిలాసాధనా
ఏయెడన్ మదిన్ దలంతు నాయశోధనా॥

నాదు భాగ్యరాసిమిగుల నాధుడవీవె
ఓద యాసముద్ర దోష మోర్వలేనరారే॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

 Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

భాసమాన కరిగిరి హరిపాలనా సనా
మోస మొంది నాడ శమిత మోహవా`నా॥

191

నిన్నెన్నడు సేవించి సన్నుతింతు శ్రీయతీశ॥
కన్న తండ్రి నన్ను బ్రోవు కారుణ్యరసప్రకాశ॥

కాషాయాంబరము మేన కళలుగులుకు సొగసులీనా
పోషకధారక భోగ్యత చేనిన్ను మాన॥

చనువెనయగ కని కరమున వనజాక్షునిమానసమున
కనుగుణరూపముదాల్చిన ఘనవకుళాభరణచరణా॥
మారుని జనకుని మదిపలుమారు వేడిసుఖములేకా
సూరి జనంబెడబాయక కోరెదమ్ము యతినాయకా॥

కరిగిరి హరిసేవధియన బరిగి దాసలోకావన
మరిగిన గురుకుల నిధాన పరమ యోగిసన్నిధాన॥

192

ఇష్టములు జేయనైతి. యతి చంద్ర యెప్రోద్దు దేవరకుమ
కష్టపడి తిని చాలా కలిదోషముల చాతకారుణ్య గుణ సాగరా యతిచంద్ర।

పాప వర్తనచేతను సంసారకూపమునబడియుండగా
ఆపదలు దీర్తుమని అచటినుండియు మీరు అవతరించితిరి భువిని

దేహాత్మ భ్రమచేతనూ తిరునాడు మోహాంధుడని చూడకు
కూహకుడు వీడనుచు గుణలేశ మెరుగకను కూర్చితిరిశే షినిపుడు॥

దాశరధి కూరేశులవరయోగి దాసులగు శ్రీకాస్తు భార్యుల్
ఈ సంబంధ మెరిగించి ఈడేర్చు దేశికులువీరలని రయతిచంద్ర॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

193

రామానుజా యిందు రాగద వేలనే॥

కోమల పద యుగ కామృత ధారల
నామడిగ నుటిక కముకొదవె॥

విషయాంతరరుచి విషధరదారుణ
విషయముగన అతి విబుధసుధాకరా॥

వంతలనాడితి చింతిలి వేడితి
కాంతి మతీసుతా కావగదేలరా॥

నాకుల నాయక నను విడకేయిక
శ్రీ కరి గిరి యతిశేఖర బ్రోవవే॥

194

ఇతరు లెరుగకుంటె యేమాయెనే మిమ్ము యతికుల సార్వభౌమా॥

అతిశయముగ పరతత్వ నిర్ణయ కర్తలని వేదములుయెరుగును॥

కలికాలదోష సంహారుడవని తిరుక్కచ్చినంబిగారితో
వల నొప్ప మీ మాహాత్మ్యము కంచి వరదరాజు లెరుగు
యెలమితో ఉభయ విభూతులు మీరివ్వక లేవనుచు
పిలిపించి మీకంపించినట్టి నంబెరుమాళ్ళెరుగుదురు॥

అదిగాక జగదేకాచార్యుడవని ఆరసిమీ హస్తమునావి
విధముగా శంఖ చక్రములందిన వెంకటేశుడెరుగు
అదనున మీఆది అధ్యవసాయము నన్ని యుదలపోసి
మదినుంచిమీరు కౌమారుడనసుకున్న యదుగిరీశుడెరుగు॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కడు వేడ్క పరమ దయాళుడవని భాష్యకార మీసన్నిధిని
వాదజారి యిపుడుమును పడసిన తిరుక్కురుంగుడినంబెరుగును
పుడమిలో చరమశేషి వారలని శ్రీపెరుంబూదూరి నిలయామిమ్మ
పదహ నంబికూర శింగరార్య పరపరమనులెరుగదురు॥

195

ఎన్నతరమౌనా రామానుజుల పొగడ వశమౌనా॥

భోగి శయనుని దివ్య చర్యలు రాగములు వాసులకొసంగియు
ఆగమార్థంబైన మంత్రంబె గతని బోధించిరహహా॥

రెండు వాక్యముల నారు పదములండ జూపినారె
దండిగా నారుపదములు ధర్మములు పది అర్థములుగా
అండ జేరిన దాసకోటికి ఉండదెల్పిన వారలహహా॥

సారతమమైన ప్రణవమందు జేరియున్నట్టి
చేరువగు శేషత్వ పదమును పారతంత్ర్య మనెటి పదమును
సారమగు కైంకర్య పదముకు సరసముగ కృపజేసిరహహా॥

యితర ధర్మములు విడచి శ్రియః పతియెగతి యనచు
అతిముదంబున ఆనతిచ్చిన చతురలక్ష్మణ సూరివై భవ
అతులితంబగువారిపదములె గతియనేరామానుజులను॥

196

రావె రావే నన్నేలు యతిరాజాధిరాజా
ఈవెనాకభయంబు ఇనకోటితేజా॥

అసురసు చరణుండు నట్టిసతితలుపు
రస ఘనుడు పార్థసారథియైనతలుపు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఎసగనిరువురి తలపు యేకముగదెలుపు
అసమ మీశ్రీపాద మందెరుచిగొల్పు॥

అలర వీసులకు సారామృతము జిలుకు
సులభమగు గంభీర సూక్తులను దెలుపు
తొలుత వెన్నలు మెసగు ధూర్తచేష్టలకు
పలు మారు భావమేర్పరచు మూర్తులకు॥

వీరవెల్లి విరక్తి వేదాంతవర్యా
సారసానుష్ఠాన సద్బ్రహ్మ చర్యా
నారాయణాద్రి యానగద తాత్పర్యా
శ్రీరాజితౌదార్య శ్రీ లక్ష్మణార్యా॥

197

మననేలిన వారే చెలీఘనులే॥

మనమలరమును మనువు నొసగు గుణఘనులె॥

వింతగను కాంతిమతియింతికిని సంతతియై
చింత దొలగించు గురుసంతతిని నేలెయేలె ॥

శ్రీకారిసుతాకారుల ఏకమతితో గోరుచు
ఏకకృపలోక ములనేకముగ నేలెయేలె॥

దండీ మత చండీమత షండముల చండీత్రి
దండీ యైతత్వ హిత పుండరీకాక్షుగనె॥

దోషములుజూచి నిజ మోషనెడబాసియతి
వేషులై తత్వహితభాషులైశేషమిడె॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చేతన పరీత గురుపాతః విభూతులై
శ్రీ తరుణీ మాతవలె భూతపురిఖ్యాతి గన ఘనలే॥

198

రామానుజ బైరాగిరె యతిరాజ మౌని బైరాగిరె॥

పండితోర్ధ్వపుండ్ర యోగిరె శ్రీ భాష్యకార బైరాగిరె
పంచిన ఉభయ విభూతి నాయక యదుగిరి రామానుజ బైరాగిరే॥

పుండరీకాక్షుల యోగిరె త్రిదండ పాణి బైరాగిరే
పండిత పాలన పావనమూర్తీ ప్రపత్తియోగ బైరాగిరే॥

లలిత మంత్రరాజ యోగిరే శ్రీ లక్ష్మణార్య బైరాగిరే
అలరు సహస్రఫణాయుతా వశేషావతార బైరాగిరే॥

కృష్ణ మార్య బైరాగిరే ఎంబెరుమానారు యోగిరే
వైష్ణవ మత తెన్న రంగం పొన్నడి పరవస్తు రాజ బైరాగిరే॥

199

శ్రీరామానుజ మంత్రాక్షరరస సేవ మానదుర నాజిహ్వా
ధారుణి నన్యరసావళి కూవిళులూరబోమరా నాజిహ్వా॥

మాయతిరాజ శుభ గుణ సుధల కె మరులుకొన్నది రనాజిహ్వా
ఆయన శ్రీపద తీర్థర సాయన మనుభవించురా నాజిహ్వా
పాయక ఆదు చిత భక్తామృత మునె పాలు గొన్నది రనాజిహ్వా
వేయువిధంబుల నైనను స్మరణుని వేడుకొనదురా నాజిహ్వా॥

ఏపునకాంతి మతీ సుతపదములె ప్రాపకము రానాజిహ్వా
ప్రాపకాంతరము లెన్నటి కైనను పలుక బోద్దురా నాజిహ్వా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అపర మ్మేష్షిసుధాదుల నైనను దాపుజేరదుర నాజిహ్వా
ప్రాపువాపునతడనుట "గమగోప్యంబనురా నాజిహ్వా॥

శ్రీశఠగోపుల రూపు యతీశుంత ప భవించురా నాజిహ్వా
దేశిక మణి రామానుజార్యులే దేవుండనురా నాజిహ్వా
అస పగిలి తద్దా సదాస్య మే అనుభవించురా నాజిహ్వా॥

200

ఎరుగరే చెలులార ఎరుకకు యిపుడూ మీ
కెరిగించు దైవము యతిరాజవిభూడూ॥

రెంటిమీద ఎక్కియుండే ఒంటివస్తువమ్మా
రెంటె మో సేవస్తువే దోకంట జూడరమ్మ
ఇంటిలోన ఒక వస్తు ఇమిడియున్నదిమ్మా
దంట గూడి ఒక దాన్ని తానెమోసు నమ్మా॥

ఆటలాడజగ చ్చేషి అతిశయించునమ్మా
ఆటలాడే వస్తువేకో అదిసూక్ష్మమమ్మా
మాటలేని ఒకవస్తూ మహిమ దెలియరమ్మా
కోటి కోటీవస్తువుల కూరుకుండునమ్మా॥

కన్నచోటు జగచ్చేషి కనుచుండ రమ్మా
విన్నచోటు శిష్యుల వినుచుండరమ్మా
ఉన్నచోటు మన్నచోటు ఉదయవరులమ్మా
చన్నచోటు స్వామిత్వసరణి దెలియరమ్మా॥

మూడు మూడు మూడుగూడి ముప్పిరిద్వయమై
పాడియాడిశిఖి శైలపతి గూడరమ్మా

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మూడు రెండు అర్థముల ముద మొందరమ్మో
జోడు గూడి ఆచార్య సొమ్మ నరమ్మ॥

201

యతినాయక మతిదాయక యతినాయకా
పతితుడ నాగతి మీరెకావ యతినాయకా॥

సతతము యీక్షితియందు శా
శ్వతమైన మీస్తుతి బాడెద వోయతిరాజా॥

సుతి జే శీయీమత ముద్ధరించితివో
కృతార్థతచేతవో యతిరాజా॥

202

గతిమీరని సమ్మతి వేడితినో పతితావన శ్రీయతిరాజా॥

ధృతి యీక్షితి శ్రీపతి రంజితమౌ మతమంతయు బాగుగదెల్పిన ఓ యతిరాజా॥

నిగమార్థముల నుమది దెలిపీ జగతిన భాష్యముతగ జేశీ
భగవద్గుణములు నుతిజేశీ సుగమంబనియెవగ జెందియుదాసుల
బాగుగ బ్రోవగబూనిన ఓయతిరాజానాగతి॥

అష్టాక్షరి యర్థము వివరించీ దుష్టాత్ముల ధరణినద్రుంచీ
నిష్టచే నిజమని మదినెంచి అష్టాదశ రహస్యంబులు సం
తుష్టాత్ములకైతుది దెల్పిన వోయతిరాజా॥

వరయాద్రాదిన విహరించి నిరతము చేతనులగాచీ
కరముల ముద్రలు సాయించీ పరమార్థము కైతిరుమంత్రము సా
గర మానసులై గురిగొల్పిన వోయతిరాజా॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

203

శ్రీ యతినాథా నమస్తే రక్షితసాపరాధా॥

శ్రీయతినాథా దేశికకృతబోధా
ఆయతమయశోదాయకా శ్రితయోయి తలసదమేయమైతా॥

పంకజనేత్రా సర్వ మన సుఖంకరగాత్రా
కైంకర్య కర శ్రీవత్సాంకాబ్జమిత్రా
వెంకట పతి చక్రాంక దాయక సంకట వభవపంక జైత్రా॥

అకళం కకీర్తే ప్రకటిత మూర్తే
శకలిత చార్వాక ధీకఠోర పూర్తే
సకల దేశికాది నికర వినుత ప్రకటకరుణార్జిత పదార్థే।

అగణిత హాసాశ్రీ గోశేతా నగరనివాసా
నిగమాంతవేద్యా శ్రీభగవద్విలాసా
సుగుణ గణ వరద గురువరచిత్తగణనియ్య మహద్విలాసా॥

204

నౌమిశ్రీయతి నాథ పరాత్పరా నతజనఫల దాయిన్
శ్రీ మత్కేశవ నామ గురుమణి ప్రేమ వివర్థకా రామసోదరా॥

కతీత కృప కాంతిమతీ సమాహ్వాయ సతీతనయ భారతీసుతా
అతీవ గోదామతీ ష్టదాయక శృతీథ్యగుణ జగదతీత మహిమన్॥

అనాద్యఖిల చేతనాళిగత వాసనానివారక సనాతనా
అనార్య పాషండ నార్యకర కూరనాథయుగ పావనాంఘ్రి యుగళా॥

ధరగోశేతా నగరోవాస రఘువరాంఘ్రి భక్త్యా నుసరాశయా
పరాత్మ గుణ దేవరాజగురు హృదయ రాజీవభాస్కరార్య సేవితా॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

205

అడియేజ్ఞ్ కొరత దీరెమీదయ మీరే నయ్యాగతి॥

జడుం పొందు నొందితీ దుష్టతాప జలధిలో మునుగాడితీ రామానుజా॥

సతి సుతుల దిగనాడితీ మీ సన్నిధీ బడినేను లాలాడితీ
బడి బడి సుడి బడితీ ఇంపగు తిరునడి గశెమదిబాడితీ
కడు ప్రేమనిను గూడితీ శ్రీ రిగిరి హృదయ వరని వేడితీరామానుజా॥

206

మాతండ్రి యెంబెరు మానారు తిరుపడి ఘశేతంజమేనెంజమే
స్వాతంత్ర్యమున జిక్కి చరియించ కెన్నడు పాతకములనెడ బాపుటకైనట్టి॥

పరి పరి విధముల దిరుగుచు మోక్షసంపదలనెప్పుడు గానవు
బాంధవరుచి పరిపాటిమానవు
కరువుదీరగా జనులకనుల పండుగజేయు
పరమ భోగ్యతజూపు చరణాబ్జములనాను॥

కెంజాయలేదమ్మి కెంజిగురాకుల మంజులాకృతి బూని సుదారస
పుంజంబుల నీని రంజిల్ల దుర్లభ భంజనమున మోదముంజూపు శ్రీపాద కంజము
లే గతి॥

దిన దినమును దేహమునగల్గు తీవ్రవేదన జెందుట వలను
తాపత్రయ మను భవింప తగదు
అనిశము తిరు వేంగళార్య నృసింహార్యులను
గొనుకరిగిరి వనజాక్షునినమ్ము॥

207

తోడి_ఆది

రాగదవె రాగదె రాగదపె యింందు రామానుజ వేగ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇందున నందున యెందుఁ మోదము
నొందించు పాదార విందములనుజూప॥

ముందుభవాంబుధి జెందినే కంది
సుందర సుగుణ మరందము చే బ్రోవ॥

శ్రీకారికందిన శ్రీపాద పంకేజ
శ్రీకరిగిరి యతిశేఖర ననుగావ॥

208 సావేరి–ఆది

మారామానుజ యతిరాజ శిఖామణి వేగమేరావే
దారిగానక వేసారితి మీకరుణారసమున యతినాథ బ్రోవుమిక॥

సూరిజనుల వంచన కైన మదిజూచి యున్నదిపుడు
కూరిమి పరవ్రతయు పరిభవమును గోరియున్న దపుడు
ధీరతచే మంత్రాంతరములు పరివారమగును నెపుడు
కోరిక దీరగ జేరితి మీపద సారసరసముల గారవింపుమిక॥

మును పెన్నడు మీవైభవము ఎరుగక మోసముజెందితిని
ధనకామాదుల నీరి దేవతాంతరములు నమ్మితిని
మనమున దేవరల గానక అభిమానము నొందితిని
కనికరమున యతిరాజ పురందర కావగదే పరమకృపామందిర॥

గురుకుల తిలకుడ వగుమిము కరిగిరి హరియని దలచెదను
పర తంత్రు డనై గురు పరంపరకు దొరవనిగొలచెదను
పరమార్థ రహస్యా నుభవము సమ్మదమున వలచెదను
తిరువేంగళ గురున్నృహం గురువరుల తిరువడి ఘళసన్నిధి నెదబాయను॥

209

యతిరాజ నామనవి వినవో పతితులనెల్ల పాలించునట్టి॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కాషాయధారి కలుషవినోది శేషావతార శ్రీతజనకల్పవో ॥

మూగకు నీవుముందు మోక్షమిచ్చిన వేగ బ్రోచిన వేదాంత వేద్యటీ॥

ధరసుదర్శన దాసదాసుడన వరరామానుజ పరమార్థ ప్రదవో॥

210

ఎంతకని సహింతునె యీభవమెంతకని సహింతునె
చింతలు మానదది నితాంతముగ నాదు॥

పాశములగోసెయ్య వేమిదే దయచేసి చేరరాదీయదే
ఆశలుదీర సుఖలేశము చేరదు ముక్తి
దేశమునకిది దూరదేశము దేశికమణీ॥

పాదుకొని రాలేదటే ప్రణవమర్యా దలిందుతేలేదటే
మేదినికి మోదమున గోదకుసోదరులైన-
న్నాదరించి యావిరజకాదరి జేర్చకయున్న॥

గాలియటు దాపీచెనో యెటు బోతేమేలు మధదాదాచెనే
వేళగాని మీరేనన్ను పాలనము చేయవలె
తాళజాల భూతపురి పాల యీలీలలోల॥

211

యతిరాజా నీ విందు వేగరావే॥

దేవరవారి తిరువడి ఘళపై నాధనిన్నే విడనాడ॥

కడలేని లీలాజలధిలో తిరుగగా
కడుకృపచే ననుగావవే॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మాధవాయని మధురి ఘదెలిపిన
నాధ నిన్నే విడనాడకు॥

శ్రీశేష శైలాశ్రిత రామానుజ
దేశిక నాతో వాదేల॥

212

రామానుజ నినువేడెద ప్రేమతొనను కరుణింపుము॥

నీ మహిమనునే తెలియగ స్వామీ నేనెంత వాడ॥

పతితుడను జడమతిని పామరుడను మీ కన్నను
ఇతర మెరుగ ఆర్యాగ్రణి శ్రితజన సంతాన రూపా॥

నీవే తల్లియు దండ్రియు నీవే గురు దైవం బని
భావించితి అన్య మెరుగ సేవక దాసాఖ్యనికరా॥

కావేరీ గర్భంబున జీవములను విడువ దెలసి
శ్రీ వత్స చిహ్నులచే జీవింప జేసితిరా॥

కూరనాధ భాగినేయ గోవిందు భట్టార-
కారాధిత తిరువడి ఘను లేటితిని కృపజేతువా॥

అభినవ శ్రీభూత పురినవ తరించి సద్గోష్ఠిలో
ప్రభుత మెరయ భక్తులకన్ పరమ పదము యొసగిన శ్రీ॥

పరమ పురుషచే కొనునను సరసిజ దివ్యనేత్ర
కరుణింపుము పరమ పదము॥

213

ఉదయ వరులె యతిరాజులు యతిరాజుల
కడియదె దాసాన దాసుడ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తడవు శాయక పుడమి పాతక జడమతాళి మడియ జేయగ
కడుముదంబున భూత పురి నతిసడలు కృపతో నవతరించిన॥

మౌనులే త్రిదండధారులు ఆ సూరికుల రామానుజులె శ్రీభాష్యకారులు
దాన వర దానూన సన్నిధాన మందున యాదవాఖ్యుని
తోను విద్య యెరింగి ప్రతియొక దాని కర్థంబానతిచ్చిన॥

లక్ష్మణులెగోదాగ్ర జాతులు యంబెరు మానా-
రక్ష యార్జు నోపవీతులు
తక్షణంబున రాక్షసికికడు మోక్ష మొసగియు దీక్షతోడుత
యాక్షితిని కటలాక్షమత జనశిక్ష జేసిన రక్షకుండగు॥

కోవిలాన్వయ గురుకులేంద్రులు ఇలయాళ్వారులె
కోవిలాన్వయ వార్థిచంద్రులు
దేవదేవుని తావు వదలియు శ్రీవరుడు రంగా వనీవస-
కోవిలను గోవింద ముఖగురు కోవిదావళి తోవసించిన॥

214

ఇందు వేగరావే యతిపతి తిలక శిఖామణి॥

సుందరాంఘ్రి కల్ప భూజ కందళములు మీదు సల్ప॥

సూరిరత్న హారతరళా కోరితిమీ పదరసమును॥

హరి కరిగిరీంద్రభోగ కారణ జగదేకశరణ॥

215

శీలము కరగుణ జాలము గలవాడేలరాడే యతికులహిమ కిరణుడు॥

తుదిదెలియకనే తడబడి యుండగ యిదెగతి యని తపుపద మొసగిన వాడే॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నిలిచిన చోటనెనిలు వసిన మది సిలిపి మధురిమ గలిగిన చెలువుడే॥

సరసత శ్రీశేషాచలపతియైనను మరులు కొలుపు రామానుజ గురువరుడే॥

216

రామానుజ యతిరాజుల వైభవ మేమని తెల్పుదునే సఖియా॥

శోభన మతులే సుభగచరితులే సాభయముద్రాశోభితులే॥

సకల కలితగుణ నికర మును పవనాకిక నినురామా ప్రకటించుసుమి॥

వనజనమున వన హను మద్గిరినాధుని వెలసితి నినుఘన తరతుల్యము॥

217

రాగదేయ తీశా రమణీయ పాదా॥

భాగదేయనాతో పరమానురాగా॥

అగమాంత వేదితావ తారా ప్రాం
భాగకూర నాధభావా భవ్యభోగా॥

క్రూర దుర్మ తాంధ కారబృంద వర-
దారి తాఖిలాత్మతాప భారాపహా॥

శ్రీ కరిగిరీశా జీవన ప్రదానా
లోక పాలనైకలోలాభా సమాన॥

218

తడబడ వలదిక అడియేంకికిగతి ఉడయ వరులేకలరు పరవాసుని౦
పడక యనగ నలరు॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అడలకు మని తిరువడి ఘళు లొసగి నా
యొదయ మామక జడిమ మాన్చిరిక॥

కడుముదమున చొక్కపు నుడువుల మదిముడి వదలినరు ఈతీరు నడుపు వారు లేరు
పుడమిని సంసృతి భోగిదష్టులకు వడిగల్గిన గారుడ మంత్రజ్ఞులు॥

పోషక ధారక భోగ్యమూలరుచి యశేష మొసగినారు స్వాతంత్రియ దోషమణచి నారు
దోషులైన మాద్వేషిషట్కమును శేషమొనర్చిరి శ్రీశఠగోపులై ॥

ఉభయ విభూతి ప్రభులై నిత్యానుభవత గావించె తద్దాసులక భయ మొసగిమించే
రభసముగా శ్రీరామానుజులై త్రిభువన సంసార చిదుద్ధరులైరిక॥

వ తుగ తిరుమల వంశజనితులై శాంతులు తామెసుమా
మనసాయే చింతల నొందకు మీ
వింత నన్నేల మతాంతర ఖండన స్వాంతులైన వేదాంత దేశికులు॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కూరనాధులు

1

కూరనాధులె ముద్దుగుమ్మ బద్ధులగావ
ధారుణి నవతరించి రమ్మ
సారసనయన రొఖారకులగుచును
గారవించి మము చేరదీసిరే॥

తిరు మంత్రమనే తాళిగట్టి ఆరమరలేక
పరతంత్ర మనె సొమ్ము బెట్టి
కరణత్రయమున మరవకుమని నను
విరివిగ నేలిన చమరశేషియై॥

ద్వయమనే కర్ణాభరణమొసగి లాలించినాతో
ద్వయవిగ్రహులెతామైమెలిగి
ద్వయమువొసగి ముప్పిరి ద్వయమిటువలె
దయచే వొసగిన ధన్యులువీరే॥

చరమార్థమనే కంఠమాల మెడలోవేసి
వరవర మౌనిమంత్ర మొసగి
విరివిగ తమపై మనసునిలుపుమని
కరుణించిన ఆసూరిదేశికులె॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మణవాళమహామునులు

1 సావేరి - ఆది

మామవ శ్రీమన్ మణవాళ మహా మునే భవహరణా॥

తామసాదిర హితామలగుణగణ
ధామసుధామయ కోమలతరణా॥

నారసార చరణ ప్రపణార్తోత్తా రకజని తరణా
రిజన మనోహారి సుందరాకార సుధీహృత్క మలవిహరణా॥

ప్రణవాంతి మపద భవనరంగ పతి భక్తికృతాదరణా
గణనీయశ్రీకర కుంతీపుర మణిమయసుందర మందిరాభరణ॥

మామక మానస మలిన మపాకురు మహిత మహీధ్రధఫణా॥
నామ సదా మన వామభవంతు యామిశరణ మవిరామ మవనచణ॥

నిరుపమ కరుణా కరవత్సల పరికరకరుణాభరణా
స్ఫురదరు తరసరసిరుహ నయన సంసరణహరణనరహరి గురుశరణా॥

అంజనగిరి శ్రీహరి పదపంకజ మంజుల షట్చరణా
రంజకకరుణా రసపూరితదృక్కుంజ విలోకన పూర్ణ వితరణా॥

2 ఝిల్లా-త్రిశ్రగతి

వర వరభవహరణా యతి(వర)పునరవతరణా॥

కరుణా కరగురువర సంసరణార్ణవతరణా॥

సరసిజమృదుచరణా దుర్భర దుష్కృత హరణా
పద్మోద్భవమానవ సురుచిర దృక్సంస్ఫురణా॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

భక్తి భా షే ు భవభంగగుణనికాయ
ముక్తినాయకాయతేన మోస్తుబుధ విధేయ॥

వత్సల గుణపూర్ణ పరవస్తు సమసువర్ణా
సత్సం ఘకీర్ణహృదిసక్తిద్వయపర్ణా ॥

చరణ సార శేషాచల హరి గుణ పరితోషా
నరహరి గురువర వేషా నరదురిత హర మనీషా॥

3 కాఫి - ఏకతాళ

కువలయమున పరాంకుశ పురినెలకొన్న
భవవిదారి యిత డెవరేవోయమ్మా॥

ప్రవిమల మగునట్టి ప్రథమ ప్రణవసౌరంభ
విరాజ మాన్యులౌ మణవాళ మహామునులె॥

పన్నుగా శఠగోపం ఫణినాధులకు సరిగా
నెన్నగదగి యున్నా రేమెవోయమ్మా
కన్నెరో శఠగోపం పొన్నడివిధమెరిగి
యున్న వారికి దెలిసి యుంతునెచెలియా॥

యాగానుయాగ గుణానుభవ మునందు
భాగవతులువీరి పఠియించు మేమో
భోగమంటపనాడు డీగురు నెరద్రావి
డాగమాంతము జదివి నందు కేచెలియా॥

రంగ పతికి నంతరంగు లైనఫణి
పుంగవులనన్నెట్లు పొసగునోయమ్మా

14)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పొంగుచు నుత్తమ పూర్ణుడీతనిగొల్చు
సంగతి జగమువెరుంగునే చెలియా॥

4 అసావేరి–ఆది

వందేకృపాసాంద్రం వరమౌనీంద్రం వందే కృపాసాంద్రం॥
మంద స్మితాననయుత సుందర జామాతరం దురితేతరం॥

ద్రవిడాగమమధురసలోలం అవిరళతర శుభగుణజాలం
భువనభవనవహనాయత భోగాభోగినం వరయోగినం॥

యతినాయక శేవాధారం నరనిరవధికామృతపూరం
తతనిజదాస్య యథావిధసౌఖ్యవిధాయినం సుఖదాయినం ॥

వరశ్రీభూతపురాధీశం వదనవిజితనక్షత్రేశం
నిరుపమతనురుచి నిర్జిత శారదనీరదం భవపారదం ॥

5 సావేరి – ఆది

ఓ వరముని యనినే బిలిచితే ఓహోయని రారాదా ॥

కేవల దయరాదా నీ దాసుని క్రేవనుంచరాదా బుధసం-
భావనియ్య చరణనళినయుగళ మహావబోధవైరాగ్యధనా ॥

మృదురసూక్తి రచనా జితమురమదనా
మదన మదన సుందరశ్రుతి రసాయన సారకథా కథనా
సదయుడవగు నీవే పోనాడక సరసనుంచుకోవే ముమ్మాటికి
వదలవేల నావంటివాని నెమ్మదిని బ్రోచుటిది కీర్తిగదా ॥

చరమపర్వనిష్ఠాగ్రణివని తలచి చతురులెల్ల నిన్నెపుడనుసరించగనే వినివలచి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మరులొందితినయ్యా నన్ను యేమంక ద్రోపవయ్యా ఇకనా
దురితమెంచి తొలగ ద్రోచుటిదియే దొరతనంపు తగవుగాదయ్యా ॥

శ్రీపరాంకుశ నా లూరనువెలసి సిరులొసంగు రంగనిగనియనుదినం
బతి వేడ్కల గలసి యే పనులను మరచి
యున్నావని యిపుడు నోరుదెరచి శరణంటిని
కోపగించవలదు దారగుణ భవతాపహరణ మణవాళ మహాముని ॥

6

శ్రీశైలేశ దయాపాత్రం శ్రీశుకకరవర మంగళగాత్రం ॥

తిరుమంత్ర ద్వయచరమ రహస్య త్రియములె సాధకములు రామానుజ
తిరువడిఘళె శరణముయని యనుటయె తరుణోపాయంబనుచును బల్కిన ॥

శేషశాయి నిర్హేతుక కృపతో పోషించును చేతనులను
శేషి శేషభావంబిదియని సంతోషముతో సజ్జనులకు దెల్పిన ॥

తత్వమసీయను శృత్యర్థమున గురుత్వముంచిన శ్రియః-
పతి యతి దే పరతత్వమనుచు పరమార్థము దెల్పి అ-
ణుత్వమె గుణవాచకమని దెల్పిన ॥

కేశవపురి చెన్న కేశవుల సర్వేశుడని జగధీశుని
ఆశలన్ని తెగగోసి ప్రస్తుతిని జేసితె జన్మ సార్థకమని దెల్పిన ॥

7

మీరెరుగనిదేమి మణవాళ యోగీంద్రా మేటి దయాంభోనిధే
మీరేరీతికాచినా మీ చిత్తమే గతిఇక ఎవ్వరడి యేణికి ॥

వేమెంతముదిసీన చేదంతకంతకు విరివొందు విధమునను

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

యే మహాపాపిని యెంతకాలమువున్న హెచ్చునె అజ్ఞానము
స్వామిచెరుకువంటి వాడనైతి బుద్ధి సరసమౌన నాకిక
ఈమేను బ్రోవ నుపాయము జేయవే రామానుజ ప్రవాళా ॥

కూపముదండ నాపాపడడగి తల్లి చూపట్టకుండినమూ
రాపైన పెనునింద ప్రాపించు జననికి అపాట తలపోయగా
నాపాలివరయోగి నా పాపములచేత నశియించి పోవగనూ
కాపాడకున్నను కలుగు మీకపకీర్తికన్న సంబంధమునా ॥

తల్లి ఔషధమునుద్రావి శిశువునొప్పి తప్పింపదా అయ్యయో
ఎల్లవిధముల మీరడియేణ్ణికొరకై యేమేమి జేసితిరో
కొల్లలుగ మీ దివ్యతేజమునుండి కొదువలున్నవటవే
వల్లియిన పరవస్తు వరవర యోగీంద్రవర ఇది ఆశ్చర్యమా ॥

8

ఇదుగోనమ్మా తిరువడిఘళ్ ॥

ఇదుగోనమ్మా నా భవములు దొలగించు ప్రవిమలయతీంద్ర ప్రవణునిపాదము ॥

బాగుగ ద్రవిడార్థరాగులై సంస్కృత
త్యాగము జేశిన యోగుల పాదము ॥

వింతగ మోక్షమె చింతకొసగి య
నంతులౌ కాంతోపయంత్రుల పాదము ॥

పరవస్తు గురుదన బరగుచు అడియేణ్ణి
దురితముల పారదోలిన పాదము ॥

9

ఇన్నిటికి హేతువై యున్నది దేహము వరమునీంద్రా.
ఈదేహమే తెగటార్చి తెలిపికి దేవె వో వరమునీంద్రా ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

విషయామృతము ఒక్క విధమాయ గదవె ఓ వరమునీంద్రా దు-
ర్విషయాదులకు వేదువేత్తనైయుంటి నే వరమునీంద్రా
విషయమెరిగి యితర విషయము జేశితి వరమునీంద్రా- ఈ
విషయపు శరీరము విడిపింపగదవె ఓ వరమునీంద్రా ॥

పామకాటువానికి వేముతీపి ఓ వరమునీంద్రా
కామాంధుడ నాకు కాంతలు తీపి ఓ వరమునీంద్రా
గ్రామసూకరమునకు కష్టమింపైనట్లూ వరమునీంద్రా
సామాన్యుడనాకు సంసారమె హితవె వరమునీంద్రా ॥

శునకమునకు ఘృతము చోరి యిముడనట్లు ఓ వరమునీంద్రా
ఘనపాపినైన మీ కైంకర్యమబ్బునే వరమునీంద్రా
తనర నిరుపేదకు ధనమబ్బినట్లు ఓ వరమునీంద్రా
మునుకొని కూరేశముని మిమ్ము జూపించె ఓ వరమునీంద్రా

10

మణవాళమౌనీ నన్ను మన్నించరయ్యా
ఘనదైవ మవని గాంచితిరయ్యా ॥

ననునెనరున తిన్నగ మీ కింకరజనులకు దాసుడ నను కరుణింపుము ॥

చిరుదు స్వతంత్రత చేజిక్క నేను
దురిత జన్మములెత్తి దుఃఖించుచును
ధరధురీషణత్రయ బద్ధునైనర పశుపుడ మర్నదతను జెందితి॥

అనిశము రంగయాత్ర యభిముఖత జూచి
ఘనతత్వత్రయ గతి గానకను
తను పోషణ చింతన బద్ధుడనై
ననుసరించి నే.తి సుధిభధిలి ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కులజుడనని దుర్గుణముల నెంచి
చుల్క జూచి పరిశుద్ధుల గాంచి
కలకాలము ధనకామేచ్ఛను బడి
పలువరించు నే బహుక్లేశ బడితి ॥

వరదలక్ష్మణ శఠవైరిదేశిక పరులన జూచి మదిపదల దోచక
దురితములెంచక కరుణించితిరౌ పరమపురమందిరమన్నాథా ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆచార్య ప్రశంస

1

తిరుమణి తిరుచూర్ణము తిరుమోము నందుంచి
తిరిగి చూడక పోయే తరుణి యెక్కడికే
తిరుమంత్ర ద్వయ నిష్ఠ చరమాధి కారులౌ
సలలిత రామానుజార్య సన్నిధికె॥

కరమొప్పకల్యాణ కంకణములు మెరయ
పరరత్న భూషిత వనిత యెక్కడకే
వర యోగి వరులచే వరుల మార్గము గొని
గురి తప్పకుండే సద్గురుని సన్నిధికే॥

ఛెంగావి చీరపై జిలుగులు మెరయగ
ముంగిట నెలకొన్న ముదిత యెక్కడికే
అంగనలిటు మంచి శృంగారము సేయ
సంగతిగా నాచార్య సన్నిధి కే॥

కిలకిల నగుచున్న కలికి చక్కని మోవి
పలుకులు బలికెటి చిలుక యెక్కడికే
కలకంఠి వినవమ్మ కారి మారి సుతులు
వెలసిన పమ్మాళ్ వారు సన్నిధికే॥

అందమైన పాదముందెలు గదలగ
చందన గంధి నీ కందు పని యేమే
అందము నందేలు అందెలు మెరయగ
ఇందిరాకర మునిని పొందు గోరుటకే॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నారాయణ వేదపారాయణ సేయు
చారు సుందర కీరవాణి యెక్కడికే
నారీ మణిరొ పురుష కారి కటాక్షించి
కోరిక దీర్చెటి గురుని సన్నిధికే॥

2 రేగుప్తి

చల్లినారె అక్కా వెదజల్లినారె గురుడు ఎంతో చల్లని వాడె
చల్లియ చల్లని తల్లియ కృప మీరు చల్లు నమ్మాళ్వారులు తామై॥

ఒకటి రెండునైదు ఒనరైన మంత్రము
ప్రకటముగా కుండ పట్టి సాయించుచు॥

మూడు రెండు నాల్గుముద మెప్ప రతులాయె
పాడి యాడి కూడి బ్రహ్మముగను మనె॥

ఆరునేడు నైదు అక్షరముల గూడి
దారి చూపినట్టి తప్పక గురుడాయె॥

పది పదముల మీది పదములొాలుకు ఆయ
పదమె ముప్పదమని పదములంత జూపి॥

వింతగ తమ చెంత చింతపురి నున్న
కాంత పరాంకుశ ఘనుని సన్నిధి జేర్చి॥

3

మించిన క్రూరాత్ముని నన్ను వంచన లేకేలు కొనిరె
పంచ మోపాయమైనట్టి భాష్యకారాంశమైరిలను॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అకారార్థమె తిరుముడి ఉకారార్థమె తిరుమేను
మకారార్థమె తిరువడి ఘళ్ ఓం ప్రణవమైరిలను॥

'రా' యందె హరిరూపులైరి 'మా' యందె శఠగోపులైరి
ను యందె రామానుజులైరి జ యందె వరయోగులైరి॥

మూడు వొక్కటని దెలసి మూటి యందే దాస్య ముంపి
మూడు మూడు విడుపానతిచ్చి మూడు రెండు తామైరిలను॥

ఈ రీతిగ అడియేణి కొరకు వారె వీరై అనతరించి
కోరికలర శ్రీపాదములు ధీరులై సాయించిరిలను॥

శ్రీ వచన భూషణ సంగ్రహ శ్రీద్రావిడాగ మోత్తమ
శ్రీవైష్ణవదా సాద్ధిసోమ శ్రీమన్నమ్మాళ్ వారె సార్వభౌమా॥

4

మోక్షోపాయమిదె వోకొమ్మా సదాచార్యక -
టాక్షమున గాని లేదే మాయమ్మా॥

అక్షరమతని విలక్షణుడై చర
మాక్షర సాక్షిగ రక్షకమని జల
జాక్షుల పొందలి పక్షము మానియు -
పేక్షత గలిగి విలక్షణుడై॥

మూడిటియందే ప్రేమ యురోసియు పరాకుగాక
మూడిటిలోని మర్మమరసి మూటి మూటి నొక
మూటి నొసర్చి మూడీలా మేటిని పాటింపుచును
మూ[illegible] భా[illegible]కము మూ[illegible] నెల్ల మూటి[illegible] న[illegible]ము ము[illegible]డైతే॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అయిదిటి యందే ప్రేమరోసి పరాకుగాక
అయిదిటియందు మర్మ మరసి
అయిదింటికి తానై దువరాలై
అయిదింటిని తానాదు గనుంగొన
అయిదుకాలముల అతనికి వెరుక
అయిదు పాయముల కధికారై తె॥

మాయావాదులతోటి పొందుకలనైన గాని
మానవలయును భూమియందు
కాయము పాయములేశము గాదని
ఆయుశ్రేయము సేయక మంచి
అయ పదముగల అర్థము రుచిగని
యాయతముగ పూర్వాచార్యుల గొలిచితె॥

5

ఇట్టి పాపాత్మునన్నెట్లు నేలెదరో
అట్టి దేవర కరుణ కవధి గన వశమే॥

ధరణి నావంటి పాతకి లేదుచూడ, నా
సరణి నెన్నగ కర్మ ఛండాలుడన్
గురుమంత్ర దేవతల పరిభవించుచు నెపుడు
సరణి భాగవతాపచారములె శేతు॥

కాకరావణ హేమ కశిపు కంసాద్యసురు-
లేకమై యిటుల జన్మించి నాడన్
ఏకారణమున నన్నేల నర్హుడగాను
ఛేగొనగ నత్యంత శిక్షణీయుడను॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కరణత్రయమున దేవరయందె పాపములు
వెరవకనుజేతు దుర్వృత్తినగుచున్
వరశేషగిరినాధ పరమాత్మ రామసో-
దర శరణు నరసింహ గురుసార్వభౌమా॥

6

తిరువడి ఘళ సేవ దొరకు టెన్నటికోనా కరువెల్ల దీరగను
అరమరలేక నన్నరసి లాలించిన పరమకారుణ్య సంపదగల్గు గురువరు॥

నవనశీనముల విన్నాణముల చూపుచు
చవికల్గు మకరంద లవములిడి
భవహరములు నయ్య పారభోగ్యత గల్గు
త్రివిధమంత్ర సారదేశము లైమించు॥

చతురోపాయ సంజనితా పాయంబున
వెతల నొందుమ నశ్యగతికులకు
గతియైమోక్షైక విశ్రుత కార్యముల నాది
కృతములై ప్రాప్యలక్ష్మికి పరవశులైన॥

సుభగ శేషాద్రి సన్నిభ నారశింహుల
శుభతరోప దేశ విభవమున
ప్రభ వెలయించిన ప్రభుడు మా శఠగోప
విభుడు నా శిరమున పెట్టిసట్టి దివ్య॥

7

సంసారాంబుధిలో బడ్డదోయకు దాల నమ్మినాను
హింసజేసి జన్మాదులెత్తినే నిడుముల బడలేను॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కానక యీషణత్రయమనే పాము చె కాటుబడితినేనూ
పూని దుర్గతి విషములోబడి పోరలుచు నున్నాను
మానక మీతిరుమంత్రం బనియె మర్మము కృపజ్ఞసి
దీనుడ నావిషమెల్లదీర్చి కృపసేయవె మా తండ్రి॥

పసజెడి పంచేంద్రియములనియెటి భవరోగము చాలు నా
వ్యసనములనియెటి దేహతాపమున వేగుచునున్నాను
మసలక మీ శ్రీపాదతీర్థమే మందనికృప జేసి
కుశీగుంపులు బెట్టక రోగము పోగొట్టవె మాతండ్రి ॥

పన్నుగ అరిషడ్వర్గంబనియె పైత్యాదులమించి
తిన్నని కన్నుల భ్రమజెడి పదిని తిరుగుచునున్నాను
అన్నియు మీ తళిహ ప్రసాదమె ఔషధమని యొసగి, మా
ఖిన్నతను మాన్పవె శ్రీరంగభట్టరాచార్యులె మాతండ్రి॥

8

ఇంత కృపగల గురునిసన్నిధి చెంత బాయగ జాలనే
నంతతము శ్రీవచన భూషణ శాస్త్రముపద్దేశించిరే॥

జాయమానము పురుషకారోపాయముపదేశించిరే
న్యాయముగ ప్రణ వార్థమంతర్థాయమని బోధించిరే॥

పాయమున చేపట్టి చరమోపాయమంతయు జూపిరే
ఆయపదమున చెప్పబడ్డ విధాయకము ఫలమిచ్చిరే॥

భాగవతు క. ిివరుడు సమతూగడని తొలిజెప్పిరే
త్యాగ స్వీకారపలు మనసున బాగుగను పట్టించిరే॥

వేగముగ సద్గురు పరంపరయోగ మానతిచ్చిరే
భోగ,మోక్షనిధానమా శ్రీభూత పురీశుని పలికిరే॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పరమ పదమునుంచి వచ్చిన ఫణి ఫణాంశజులందురే
అరసి యాత్మలకందరకి తామధికపతులై యుందురే॥

విరివిగా తిరుమంత్ర రాజము విశ్వమున వెదజల్లిరే
వరుసగా శ్రీశైల సింగర గురుడెయ్యై నన్నేలిరే॥

9 సురటు - ఏక

అంతా గురుని మయం యీ జగమంతా గురుని మయ ॥

కంతుజనకునకు నంతరంగులై యంతర్యామిగన మరినకతమున॥

పిండాండ బ్రహ్మాండములకును కుండలీశుడధికుండగుకతమున॥

మొదటి నమః పదమున నక్కరములు
తుద మొదలుగ నింపొదవిన కతమున॥

ఆదియైన మూడక్కరములలో
నాద మరశితా నీదిన కతమున॥

సిద్ధ సాధన విశేషముతామై
బద్ధులకొసగు సమృద్ధి కతంబున॥

వరవర మౌనుల వరసదెల్పి తమ
చరణ యుగళము లొసంగిన కతమున॥

చరమ చరమపద సరణికి నిరవై
పరమ గురుండన బరిగిన కతమున॥

దేవరాజ వరదేశికపదరా
జీవములొసగు ప్రభావము కతమున॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

10 భైరవి - ఆట

ఎంత సరసులమ్మా యీగురోత్తము లింతిరో వినవమ్మా॥

వింతవింతగానె నాదుచెంతజేరి మంతనమున
చింతలెల్ల మానుమని యంతరంగ మొసగిరే॥

దూషణములనెంతో ఘనములగు భూషణములని దెలిపీ
యీషణత్రయములకు శేషముగాకమృదు
భాషణముల తమ శేషమొసగిన తండ్రీ॥

మోసములకిరవైన సంసారమెంతో మోసమని కృపజేసి
వాసిమీర నిజదాస వర్గములో జేర్చి తమ
దాసదాసుడవై యాసలెల్ల మానుమనిరె॥

రామ సోదరారశి పద వనజభృంగ ధాములై నన్నేలుకొన్న
లే మరో మా దేవరాజస్వామి పాద పంకజము
లేమరక గోరుచున్న ధీమతుల పాలిటికీ॥

11 రేగుప్తి - ఏకతాళ

దేశికౌఘ శిఖామణి ముక్తిధని మౌనిగ్రామణి ॥

గాసి దొలగించగదె పరమత కౌశికౌఘ వియన్మణీ ॥

శ్రీపహృదయ వికాసకృత మృదుశీత సౌరభతల్పమా
శ్రీ పరాశరసుతవచో వివరిత్వ తేజోనల్పమా
శ్రీపరాంకుశ సూరిరచిత శ్రుతికదంబక జల్పమా
ప్రాపకాంతర శూన్యజన పరిపాక ఫలరస కల్పమా ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చండతర పాషండ కదళీకాండమద వేదండమా
కుండలాంచిత గండయుగళ త్రిదండ ధృత భుజదండమా
పుండరీకదళాక్ష ఖండవితండ గిరిపవిదండమా
కుండలీశ కళాధతిమిరోద్దండతర మార్తాండమా ॥

భాసభవశతకోటి సుందర భవ్యగుణ మణిదీపమా
తావ కాంఘ్రి సరోజశేవక పావనామృతకూపమా
శ్రీవరాంఘ్రి యుగానుభవ రసభావ సూక్తికలాపమా
దేవరాట్ప్రియ రామసోదర దేశికోత్తమరూపమా ॥

12

భైరవి - అట

ఎంతని వివరింతునే గురునికృప ఎంతని వివరింతునె ॥

చెంతరమ్మని మంతనమ్మున చింతితమ్ములు వింతవింతగ
సంతరించి మదంతరమ్మున గంతులేయుచు వంతదీరిచె ॥

సోహమనకుమనెనె స్వాములకు దాసోహమనుమనెనె పామరులతో
స్నేహించకుమనెనె మెరుపువంటి దైహికమనుపించెనె
ద్రోహబుద్ధులైన కూహకతతిగూడి దేహముపై వట్టిమోహముంచుటకిక
నూహించవలదనెనె యితర ధనదాహంబు తగదనెనె యింతులయుప
గూహనంబులు సౌహృదంబులు దౌహిదంబులు దెల్పితత్త
ద్గేహములలో జొరక దాసవ్యూహముందీ దేహమనుమనె ॥

దూషించతగదనెనె దూషించిన భూషించతగవనెనె వట్టి వెట్టి
వేషమువలదనెనె స్వాములిక పోషకులనుమనెనె
యీషణత్రితయ దోషమువిదళించి శేషిశేష సవిశేషముగని పరి
తోషుడవగుమనెనె దురితములు శోషించునని బల్కెనే సర్వముగురు ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శేషమనుచును రోషముడిగి సుభాషణల ... షమెంచుట
భేషజంబనుభాష ఘంటాఘోషమని యభిలాషననెనే ॥

సోహమనకుమనెనే దుర్విషయపు పాముల గెలుమనెనే భూతపుర
మే మనకిరవనెనే రామసోదరుడె మనకిరవనెనే
తేమరో వేమారు పామరమేమని శ్రీమత్సుధామయ ధామసకాముల
నే మారవలదనెనే సిద్ధోపాయ మిమ్మహి గనుమనెనే దేవరాజ
స్వామిసత్పద తామరస శుభసీమజేరి సదామనోజ్ఞము
గామధువ్రత నీమమట్లభిరామ సంప్రత్సేమ గనుమనె॥

13

ముఖారి - ఆది

చరమ పర్వంబనెడు పరమనిధి దొరికె సో
దరులారా రండు ప్రదక్షిణము సేయ ॥

తొల్లి యొక్కరుని యన్వయముచే పరంపర-
కెల్ల ముక్తిసంపద నిత్తునన్నట్లు ॥

భగవంతు ను క్తిలాభము మాత్రమేకాదు
తగననుష్ఠాన శక్తతగంటినే పగలేక
తనబేరు పౌలస్త్యుబట్టి శీఘ్రగతి సన్నిధికి దారావించె తద్భటుల ।

తనదునభిమానమే దలచి నాలూరాను
వెనుదీకరక్షింప వేయటన్న
ఘనుని కూరేశ్వరుని గారవించి తదీయ
జనులందరికి మోక్షంబిత్తుననె శౌరి ॥

పరపస్తు నయనారు పత్రికను యదుశైల వ-
దురమణి మకుటమున వంగితాల్చి
పరమమూర్తులగు రుద్రులిరువురకేగాక పే-
ర్వరుస మున్నూటికిని తిరునాడొసంగెనట ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రొద్దు పొదమినదియె మొదలుకొని యనృతంపు
సుద్దులాతీరున రాసురుల మనల
దిద్దు వేంకటనామ దేశికుననుగ్రహము
రద్దుసేయక మనల రక్షించు శ్రీభర్త ॥

14

చల్లరే గురువల్లభులపై నెల్లకుసుమముల
సల్లలిత తనువల్లరులు వినుడుల్లములు రంజిల్లకనకపు
పళ్ళెరంబుల ఫుల్ల మృదుసుమ తల్లజంబులు కొల్లగానికి ॥

సారసేక్షణులార సితమందార విగ్రహులె
ఘోరతర సంసారజలనిధి పూరమగ్నుల నేరమెన్నక
పారరహిత కృపారత గడద్రోచగ నవతారమెత్తిరి ॥

తాపహరణమ్మృతోప మానాలాప సుందరులె
సాపరాధజనాపవాదాటోపమెన్నక శ్రీపకాల
క్షేపమై నిక్షేపమైదగు శ్రీపరాంకుశ రూపధుర్యులు ॥

కోటిజనులిమ్మేటిపదముల సూటిగా బడరే
నేటికిని తొలినాటి తనువుల మాటిమాటిక నాటియుండిన
దాటి దుష్కృతకోటి నీచవరాటికిన్ గుడు సాటి చెందెను ॥

పంకరూప కళంకరహిత మృగాంకసమముఖులె
యింక మనమ్మ్రభంకషాంబుధి గ్రుంక మనయాతంక పర్వత
టంకమగు శ్రీ వేంకటార్యుని పొంకమున మదిశంకలుడిపిరి ॥

15

ఎలనాగవినవే మమ్మేలిన రక్షకులెంతో మోక్షాకారులే

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పరమ పదమునుండి వేంచేసిరె॥

కరుణతో మము జేరదీసియు ద్వయమునను తిరుమంత్ర మొసగిన
ధరణి భాగవత పాదకమలములె శ్రియః పతిపరంధామమనిరే॥
(ఇహపరము లనిరే)

దేహసంబంధములతోటి పొందులు తెగకోసి వేయుమనిరే మరువక-
ఆత్మ సంబంధులతో గురుని మర్మము గనుమనిరే పొందుగను విధు
నార్థకము మీరందరందరు కలుగజ్ఞేయుడి
యిందు వదనరొకారితనయుల యందు మదినింపొందుమనిరే॥

ఇతరములుడిగించి హితవుగ
యతిపతి మతము గట్టిగ నిలిపిరే
సతతము నన్నెంతో జాలిగొందించియు
సంతోషమున నేలిరే
మతములారుటిమేటితిరుకోటూరినంబుల
నాశ్రయించి పొంచిమించి అనుగ్రహించి మించిన సరిఘను లెవరె॥

వాసిరావుల వంశమునను సరస దాసుని కృపనేలిరే
యీషణ త్రయముల దీసివేసి తమ దాసునిగా జేసిన
భాసురాంగిరొ వినవె సత్కుల బాలరంగని బిలచి దయతో
దాసదాసదాసులకు తద్దాసినని నను వాసి దెలిపిరె॥

16

ఇంత సత్కృపగలుగు యీ సదాచార్యులను యలనాగ బాయకేనే
సతతము కోవకూరిస్వామి లక్ష్మణగురుని సంబంధ మేమందునే చెలియా॥

నాతిరో కర్మమనె నవవయస్సున నున్న నామీద కనువేసిరే
ఖ్యాతిగా జ్ఞానమనె కలికి ధూర్తిక ఛేత కదు వేగనన్ను బిలిచిరే చెలియా॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రీతితో భక్తియని పెద్దలని తనవారి ప్రేమనుత్యాగట్టిరే
భూతలము పొగడగా పొందుగ ప్రపత్తిచే పురుషుండు తానానెనే చెలియా ॥

పంచమోపాయమే పరమ గోప్యంబనుచు పరితాపమెడలించిరే
పంచమోపాయార్థ పంచక మలమంచి పతకంబు కృపజేసిరే చెలియా ॥

సంచితాకారార్థ సర్పణిల్ మెడవేసి సఖియ నను లాలించిరే
ముంచుకొనె విషయముల ముసుకు తామెడలించి మిధున శేషములిచ్చిరే చెలియా ॥

తిరుమంత్రమనె దివ్య భవనములోనికి తెరగొప్ప నను పిలిచిరే
అరయంగ ద్వయమనే హంసతూలికతల్పమందు దాపవళించిరే చెలియా ॥

చరమార్థమనె మంచి గరుడ పచ్చలకీలు కడియముల ధరియించిరే
మరులు కైంకర్యమనె మంచి శుభలగ్నమున మరుకేళినను గూడిరే ॥

17

బాలరో మద్గూరూ వరులా బాసీ తాళజాలనే
మేలిమిగ తమ సన్నిధిలో లీలనుండు గోలానే ॥

పంచా సంస్కారములు దేహికీ మంచీదనిసాయించిరే
అంచీతామైనట్టి దురితా సంచాయములా ద్రుంచీరే ॥

కుతుకాముగా నాకుమ చీ హితవులన్నీ దెలిపిరె
చతురాతతో నపుడు జ్ఞానతతులు నాకు తెలిపిరె ॥

మమతతోత అష్టాక్షరీ మంత్రా ముపదేశించిరే
విమలామైన బోధానాలు వేడ్కాతో కరుణించీరే ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ధరణిలో శ్రీనాత్మ పుత్రవులై నివసించిరే
కరుణాగల్గి దాసావరులా కడదేర్చా దలిచీరే ॥

18

అతివేడ్కనను గావను దేవరకన్న హితపరు లెవరీపును
సతతము మీశరణ సంబంధ మెయిక మాగతియని ఘనులెన్నగా నాస్వామి ॥

సతతసద్గుణగణ సుధార్ణవ అతులితామరకీర్తి హిమకర
చతురచతురక్షరి ఫలప్రదా యతికులాగ్రణి జయజయా ॥

పాపవాసన తోడను నేనిటువంటి రూపులెత్తిన వాడను
పాపములన్ని మీరు నేడు నెడబాప వేంచేసినారు
పాపనికి తల్లికూపాన బడియెత్తిన పగిది రక్షించవా నా స్వామి ॥

శ్రీ పరాశర వినుత వైభవతాపసోత్తమ యాదవాచల
దీపదీపిత భావశ్రీ శఠగోప మునివరాజయజయా ॥

అపచారముల పొందును నావంటి అపరాధిలే డెందును
అపరాధికనిచూడక నన్ను మీరు కృపజేసి తిరివోడక
అపురూపమైన మీ ఆత్మీయ వస్తువును అపహరించిన వాడను నాస్వామి

విపుల వారిజవర శుభాసన తపన శతశతకోటి సన్నిభ
చపల మణిమయ కర్ణకుండల చారులోచన జయజయా ॥

గుణదోషములు యెంచక యిటువంటి గుణహీనుడని కాంచక
మణవాళయోగీంద్రులై వానాద్రి రామానుజాచార్య చంద్రులై
ఫణిశాయి వలెను ధాష్టుణినన్నేలుకొన్న ఫణివర్య లక్ష్మణార్యనాస్వామి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రణవయాత్ర త్రిదండి ఖాధ్వజ ప్రణవసపతాకాంకోద్ధరనిజ
ప్రణవపద్మ దివాకరామల ప్రణవభావా జయజయ ॥

19

ఇంతకృపగలయట్టి ఈపురుషకారి ఋణమేంతైన తీర్చగలనా ॥

ఇతరవిషయములన్ని విడిపించి తమమీద హితవుబోధించినారె వీరె
అతివేడ్క తమవారి అంతరంగంబునకు అతివరోనను జేర్చితీర్చి
సతిపతుల సంబంధమతిరుచుమని గురునిహితవు బోధించినారేవీరే
గతిమనకు శ్రీభాష్యకార సంబంధమని గట్టిగా తెలియ సాటి బోటి
సతతమును తిరుమంత్రసారార్థమును దెలిపి సద్గురుని జూపిరమ్మా ॥

పంచసంస్కార సంపన్నునిగజేసిరిక పరమోపకారమువనూ నన్నూ
పంచరహితములేర్పరచితిరి క్షితిలోన భాగ్యగుణ సార్వభౌమాసీమా
ఎంచనీయాళ్వారులెందరుందురో కాని యతిపతి ఇతడని తలతూనేగొలుతూ
పంచఆత్మలయందు భావమే కన్నట్టి పరమకల్యాణధామా నామా ॥

అనుదినము నెనరునను మనమునను బెనగొన్న అతివరోనన్న చాలాబాలా
పనిబూని భద్రచే ఘనులపాలించుటకు పరమోపకారులైరే వీరే
ఘనతిరుక్కో వళూరి వరదుడగు బంగారుఘనలోక మౌనివలెనే ఇలనే
వనజాక్షి రామానుజార్యులై నన్నెంతోవలపించిరెంతో ఘనులే మునులే ॥

20

పుడమి నెటువలెము క్తిబడయు జడుడు
అదరిగురునడుగులకు నడిమె తొడరినగాక ॥

ద్విదశ చతురార్థసమతీత యథాత్మ్య ధీ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

విదిత శేషత్వరస విశదగతిని
ద్విదశకమలా వశంవద కృపాభ్యుపగత
త్రిదశ పదగతిత సంపద లభించినగాక ॥

త్రియమ పరభాగ వర్ధిత నిరంతరరాగ
లయ హతాదుదిత భావయుత విదులన్
త్రియుగవేష విశేషదీప్తి ధర్మైక్యమున
త్రియుగనాధ కళత్రదీప్తి దనరిన గాక॥

హరిచరణ చరణ తచ్చరణ చరణాకార
శరణ వరణ పదార్థపరవిభవుడై
సరస రామానుజాచార్య వర్యుల గూర్చు
నెరజాణ శేషగిరినిలయుడ రశినగాక ॥

21

పదపల్లవములచే పాడి సేవించేది ప్రాణేశ యెన్నాళ్ళకో
మదిమన్నింపులని పూమణి దర్పణాన్వితా
బొదలి మాధుర్యసంపదల భోగ్యములైన ॥

నలినసుందరము లౌనాడు నాటికి లోకకలికలుషావశీకడకు ద్రోలి
కలిమిపైదలి చెలికాని సంకోచమునలగించి మోక్షనిధానములైనట్టి ॥

సురుచిరముగ నిత్యసూరులవాగతి కరణత్రయంబున కలుసుకొని
పరకాలముఖ గురుపంక్తి సుందరసూక్తి పరిగణితాంతిమప్రాప్యములైనట్టి ॥

సకల విజ్ఞానవిలాస శేషవృత్తికృతి పర్యుదాస నాదేశములై
అక హరిశేషాచలాధీశ రామానుజ కృపాభిరతి హనుమచ్చేలా శ్రీభాష్యకారా ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

22

దూషణెందరుజేసితేమి తనను భూషించెందరు మెచ్చితేమి
శేషికృపను మిథునశేషమొసగి దాసపోషకులై చరమశేషి తమకుండగా ॥

ఒకరన్నరని చింతయేలే తనను సకలేశ్వరుడెరుగవలె
సకలాంతరాత్మైన స్వామినిదెలసితె సక వృత్తులకు వాడొక్కడై యుండగా ॥

హరికాత్మసొత్తయిన పెనుకితవనెరిగి స్వతంత్రుడననక
ధరన జ్ఞానత్రయమెరిగించు గురుడె శ్రీధరుడనినమ్మి నిర్భరుడైయుండగ ॥

రంగసద్గురు పాదాశ్రితులై ఉప్పొంగుచు వాధూలాన్వయులై
శృంగారముగ నారసింగరార్యులను దాసునింగన్నిబోవ చె-
లంగుచునుండగా ॥

23

ఏలరాడే నన్నేలినవాడేలరాడే
ఏలరాడే నే తాళజాల న-
న్నేలుకున్న నాపాలి భాగ్యగురుడేల ॥

అండపిండ బ్రహ్మాండభాండములు నిండియున్న తిరుదండపాణి గురుడేలరాడె ॥

మరుతిరుమంత్రద్వయ చరమముతో మరులుకొలిపి యామరకున్న గురుడేలరాడే ॥

శేషిశేష సంబంధము దెలుపుచు శేషావతారులై యేలుకున్న గురుడేలరాడే ॥

24

ఎటువంటి వైరాగ్య మెటువంటి సౌభాగ్య మెటువంటి వాత్సల్యత

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కుటిలుని నన్నింత గుణలేశమరయక గోప్యమె తెలిపితిరి ॥

తనువుకు జీవునకత్యంత భేదము తర్వాత శ్రీశునకు
అరయశరీరి శరీర సంబంధముయనెడు భేదము దెలిపి
మనుపె యీ ఆత్మకు నాది నేననుకొనుట మోసమనుచు తెలిపి
అనిశము కరుణచే అంగీకరించి మీరడియేణ్ణిగాచితిరి ॥

చిరదు స్వతంత్రత చేజిక్క పరునికి శేషమైనది గానక
అరయగానాత్మపహారినై తిరుగు మమతాది పోదోలితిరి
గరిమయెంతటి ఉపకారము మరచిన కష్టునినను దయను
సరవితో చిత్తదోషములన్ని బోదోలి సంధానమునను౦చిరి ॥

వదలక శ్రీపిరవెల్లివంశాబ్ధిమా వైరాగ్యరామానుజా
సదమం గీతాచార్య మతమునకు సాక్షాత్కరించితిరి
సదయుశవై సూక్ష్మసాంప్రదాయార్థము సమ్మతితో దెలిపి
ముదముతో లక్ష్మణమునిరూపమున జ్ఞేయములదెల్పి యేలితిరి ॥

25

చెలియరో విను అస్మద్గురుణిబాయుట మది చింతకొమ్మా ॥

నాకలలోనైన గానుపడదేమి సేయుదు కలికీకొమ్మా ॥

పొందిన నా పూర్వజన్మఫలములెందాక కొమ్మా
ముందునేజేసిన కర్మబంధములిందు మునిగె కొమ్మా ॥

రాకేందుముఖి నాదువిషయతంత్రములిందురాలే కొమ్మా
చేకొనిమమ్ము చేపట్టినంతలో చింతలుడుగు కొమ్మా ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అతివరో వినుమి నాయఘపరంపర లిందారె కొమ్మా
మతితో గురుడుగాక మహిలోజూడగ బ్రహ్మమేడీ కొమ్మా ॥

ఆర్యుల శేషంబులమరినప్పుడే అన్యమౌనే కొమ్మా నా
క్రౌర్యగుణంబులు కనుగొనుము కారుమునిగె కొమ్మా ॥

తనవారుగాః వారల నేలుడేల కాంతునికి కొమ్మా
వినయసంపదలెల్ల విశదించుటే మేలువెఱుగ కొమ్మా ॥

తరుణిరో వినుమి శ్రీహరి లాంఛనమే తిరుమణి కొమ్మా
పరుసదప్పినవారి విషయంబులిచ్చట రేగు కొమ్మా ॥

తీరైన రంగార్య దేశికేంద్రులసూక్తి తిప్ప కొమ్మా
సూరివందిత సుగుణాఢ్యులనుచు మదిదలుచు కొమ్మా ॥

26

బాసురాంగిరో వినవమ్మా మనదేశికేంద్రులే ముద్దుగుమ్మా ॥

నా సరివారిలో నామీదకనువేసీ యీ సమయము పరవాసునే గూర్చెనే
దాసురాఽవటంచునను దయజేశి దగ్గెరదీశియు నా
దోషములు తెగగోసివేసిన వాసిగల్గిన శ్రీశుసములే ॥

మూటపదిటిని వీడుమనిరె పదమూటి మూటిని వేడుమనిరే
బోటిరో వినుమని మాటిమాటికినీ అరిటిని విడువు యీ
లాటి అన్యము తగదూ పాటిగల్గిన మేటిచేతన కోటినెపుడు
నోటి పొగడుటె సాటిలేనటువంటిదే యిది బాటయనిరే పరమపదముకు ॥

కరుణతో ననుగారవించీ వరవర మంత్రములను సాయించీ
తరువాత తిరుమంత్రద్వయ చరమార్థము

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సంజ్ఞ దెలిపి ఆత్మసంబంధమొసరించి
తరుణీమణి శ్రీగురువరేణ్యుల పెరియద్వయచరమముల నిరతము
మరుపకూ పఠియించు వైష్ణ చరణ లె ప్రహపరములనిరె ॥

సూరిజనులకు ప్రియులోయమ్మా కేశవార్యుల కొమరు బోలిరమ్మా
ధారుణి శ్రీ కౌమాండూరి వంశ మునందుజేరి దాసులకు పకారులై వేంచేశి
సారతమముల విడచి అన్యవిచారములు సేయుటకు తగదని
భూరికృప సాయించి శ్రీనివాసార్యమణులౌ సద్గురులె ఓ భాసురాంగిరో॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

స్వాచార్య ప్రశంస

1

కలలోన వేంచేసినారు నోముఫలము చేకొనెనమ్మ నేడు
కలకంఠి వినవె వెంకట భట్టరార్యులు
జిలుగుబంగరు శాలువలెవాడేసుకొని ॥

మొలకనవ్వుల ముద్దుగేరు మోవి
మురిసి ముద్దివ్వ వచ్చినారు
సరస విలాసము చేయబోయిరిగాని
తరుణిరో సిగ్గున తొలిగి యుండితినమ్మ ॥

కొన గోళ్ళదువ్విన కురులు మల్లె
విరులు ముడిచిన కుంతలములు
చెలియరో విడిగొలుసు జడలల్లినారమ్మ
తమతమ పనిబూని మనసు రంజిలెనమ్మ ॥

ఆలింగనము జేసినారు పుష్ప
మాలిక మెడవేసినారు
వాలాయముగ గంధవళీబూసి నామేన
బాలకు యిదియేమొ పనిబూనె తెలియదు ॥

అతిరాత్రి తిరుమంత్రద్వయము ఉప-
రతివేళ చరమ నిర్ణయము
ఆతిరాత్రి ఆళ్వారు లానందము మెంద
సతతము నన్నిట్లు జాలిబొందించిరమ్మా ॥

Forwarded Free of Cost and with the Compliments of the Department of Education Govt. of India, New Delhi

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

2 ఆనందభైరవి—ఆట

కురులు ముడచికొమ్మరాగదె చిన్ని
తిరుమల గురునిందు దేగదే
సరసిజాక్షిరొ వారిచక్కని పదయుగ
సరసీరుహములకు సద్భక్తి ప్రణమిల్లి ॥

పంచ సంస్కారము లొసగినాడు
సంచితములు విడగడిగి
పొంచి పంచామృత మంచిత కరుణసా
యించి దాస్యము బోధించిన సామిని ॥

మంత్రమంత్రార్థములెల్ల ఎంతో
వింతగ దాసులకెల్ల
సంతత మొసగు శ్రీ సద్గుణాకరులు ధీ-
మంతుల పదముల చెంతకు నీవేగి ॥

వేద వేదాంతాధికారులె ద్రావిడ
వేదార్థసార విహారులే
ఆధారమగు చతురక్షరి బోధించి
వాదించి విమతుల వాద మణచిన గురుని ॥

నల్లాని శ్రీవంశమందున బుధు-
లెల్లబొగడగ నుదయ మందిన
చల్లగ దాసుల నెల్ల నేలగ దయ
వెల్లివిరసిన గురు వల్లభులను జేరి ॥

3

కలకంఠి నేనొక్క కలగంటినమ్మ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కలలోనె నాచార్య కనుగొంటినమ్మ ॥

పలుకుల నమృతము నొలుక నను బిలచి
తలపులోపలి చింత దొలగించగంటి॥

ఇరుభుజముల ముద్రలిడగ కలగంటి
తిరు ప తిరుమార్గము దిద్దకలగంటి
తిరుమంత్ర వైభవ మెరిగించ గంటి
చరమ శ్లోకార్థము సాయించగంటి ॥

అర్థకామాదుల వ్యర్థమని గంటి
అర్థపంచకమునే స్వార్థము గంటి
మూర్థ మధర మోపి మొక్క కలగంటి
అర్థినై శ్రీపాద తీర్థము కలగంటి ॥

వరదుడౌ నల్లాని వంశవర్ధనుడు
వరచక్రవర్తి సింగరదేశిక గురుడు
సరగున తమ దాస్యసంగతి దెలిపి
కరుణించి నన్నేలి దరి జేర్చగంటి ॥

4

సారసాక్షి నల్లాన్ తాతాచార్యులను దేవే
మేరుసమానులు కృపకలిగియు నన్నేలుకున్నవారే ॥

కారణ జన్ములు పరమ దయాళులు కాంతిచంద్రులీరే
తీరుగ ద్రావిడ మంత్రార్థ-బులు తేటపరచినారే
పేరుగ సమయోద్ధండులనియె బిరుదు వహించినారే
శ్రీరమణిచే తన స్వరక్షక సృష్టికర్తలీరే ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నేటుగ తిరుమణ్ణితిరుచూర్ణంబులు నుదుటనుంచినారె
పాటిదప్పకను చతురక్షరిలో పట్టుదెల్సినారె
కోటిసూర్యులకాంతికి యెంతో దీప్తై యున్నారె
బోటిరో తిరునుల గురుపరునకు సత్పాత్రులైన వారె ॥

కష్టపడకుమని భుజమున ముద్రలు కలుగజేసినారే
నిష్టదెలిపి చెవిలో తిరుమంత్రము గోష్టిపరచినారె
అష్టాక్షరి మంత్రము దాసునకు ఆనతిచ్చినారె
అష్టపూర్తుంకు మర్మము దెలిపిన అధికారులు వీరే ॥

ప్రీతిగ వేములవేంకటదాసుకు బోధ తెలిపినారె
భూతలమున శ్రీవత్సగోత్రసంభూతులైనవారె
నాలిరురంగం నల్లాన్ వంశమునందుదయించినరె
ఖ్యాతిగ నౌబళ చక్రవర్తి శ్రీతాతార్యులు వీరె ॥

ఊరు పెన్నవడ అగ్రహారమున ఒప్పియున్నవారె
సారంబగు పదనార శేషముల సారమొసగినారె
ధారక పోషకమగు తమ శ్రీ పాదములు జూపినారె
మారక చెన్నపురి శ్రీకేశవ సమానులైన వారే ॥

5

శ్రీశైల తాతయాచార్య నన్ను భాసిల జేయు మిహయార్యా
ఈశుని వాక్యముం యాశయము జనులకు ప్రకాశము జేసిన శ్రీశైల పూర్ణుడ
ఆశల చేతను నేను బహుక్లేశము లనుభవించను
శ్రీశుని పాదముం వాసియెరుగని నాకు యీశుగతిరుమంత్రవచన
దెల్పినఫణితి ॥

దాసున నన్నేలు మిపుడు మీసు మోసము జేయరెన్నడును

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దోష గ్యులని వ్యాసాది ఋషులచె
భూషజేయబడిన భూసుర విగ్రహ ॥

శఠవైరి గోత్రమునందు శత్రుశఠ ంల బాపియు నింద
కఠినహృదయులనెల్ల శఠవైరి సూక్తిని
పఠన జేయించను శఠరజన్ములైన ॥

పంకజముల చూపుటకు మీరు పంకజ మిత్రులై యిలను
అంకితులను జేసి శంఖ చక్రములచే
శంకలేక నునేలె వెంకట గురుపుత్ర ॥

వేదవేదాంతార్థ వేద్య సాధుప్రధాన సుగుణ మహోద్య
వేదాంత దాసుని సరసముగ నెపుడు
మోదము నొందించె పాదారవిందుడ॥

6

క్రలికీ అప్పలగురు కాంతుడు నాపయిని
అలుగ కారణమేమో అడిగి రావమ్మ ॥

మొలకలెత్తెటి సిగ్గు ముప్పిరి గొనగను
బలిమిచే కౌగిట బట్టరాగను
తెలియక అటునిటు తొలగిపోయినంత
చెలువుడు కోపమున చెలిమి మానినాడేమొ ॥

గోలతనముననేనె గోరము తెరుగని
బాలను నను రతి బంధములచే
సోలించ వచ్చితె చూచి భయంబున
మూలకు జనగనే మోహము విడెనేమో ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కాంతుడు యిటువంటి కఠినము తలపోసి
వింతగ విడనాడ హేతువేమమ్మా
సంతోషమునబోయి సఖివాని గూడుకో
వింతగ రతికేళి నెనసి యుండ గదవమ్మా ॥

పడతిరో యెదురుగా బాదకు నీవేగి
బడిబడ శ్రీపాద పద్మములను
విడవక వారిని వేగతోడి తెస్తె
వడి ండ ముత్యాలుంతు నేడునీకు ॥

సరసుడౌ శేషాద్రి స్వామివలెనె వచ్చి
కరుణించి రతులచే గలుసుకొని
పోరలేకనాతోటి పోరెత్తి అప్పల
గురువరుడీ వేళ వదలుకున్నాడెమో ॥

7

ఎన్నడూ సేవించ లేదితడెవ్వరే ఓయక్కరో
చిన్నినామం పరవస్తు జియ్యంగారె చెల్లెలా ॥

జియ్యంగారైతె జియ్యంగారి చిహ్నలేవే అక్కరో
వెయ్యి శిరముల శేషవేష మేవో చెల్లెలా ॥

పన్నుగా పాదములందమరున్నదేమె అక్కరో - ఆ
పన్నుల రక్షించే మృదు పాదములె చెల్లెలా ॥

ధీరునింట ముగురు సతులున్నారేమె అక్కరో
చాచుమూడ తంగపొన్నచారు లేవో చెల్లెలా ॥

ఈ మహానాథుల నేలే విధమేమె అక్కరో

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పాపమును రక్షించే మృదు పాదములె చెల్లెలా ॥

ధారుణి వీరానతిచ్చే ధర్మమేమె అక్కరో
వేరులేని దారితెల్పె వారలే వో చెల్లెలా ॥

తీరుగా యతిపతివలె ధీరులే వో అక్కరో
వారికి వీరు నాలుగో అవతారులే వో చెల్లెలా ॥

గరిమ పూర్వులకన్న ఘనులేవో అక్కరో
అరుదైన రామసోదరార్యులే వో చెల్లెలా ॥

పరవస్తు అనుటకు భావమేమె అక్కరో
పరునికన్న అధిక ప్రభావమే వో చెల్లెలా ॥

8

గరిమ మీర శ్రీ మత్తిరుమలార్యుల మహిమ
అరయగా నా తరమా
సరవి తోడుత భక్తవరులకై వెలయు స-
ద్గురుడని మదినుంతునే సేవింతునే ॥

అష్టాక్షరీ మంత్రనిష్ఠ తెలుపుచు తమరె
దుష్టనిగ్రహులైరి
అష్టోత్తర శతదిక్కులందు శ్రీకర మొప్ప
శిష్టాగ్రగణ్యులైరి
అష్టపాశ విమోచన ద్వయనిష్ఠులై చరమార్థమును స-
ద్గోష్ఠి తత్వమును దెల్పుచును పర-
మేష్ట భా నందంబునొందిరి ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రీతితో శ్రీవత్సజాతులై సత్కీర్తి
చేత భాసుర మొందిరి
తాత దేశిక రత్న తనయు లైనను బ్రోవ
భూతలమున బుట్టిరి
ఖ్యాతిగాధర వెలయు షణ్మతారాతియై సద్గురుని పదకం
జాతయుగ మహిమోన్నతుల్ నుతి సేతు నామది సంతసిల్లగ ॥

అరయ శ్రీరంగంనల్లాన్ చక్రవర్తుల వరకుల జాతులైరి
విరిమించు శ్రీపూళపురివాసుడైన శ్రీహరి మానగాత్రులైరి
గురుతుగా పెన్నాడ పుర మందిరవుకొని తద్దా సజనులకు
పరమ గోప్యంబైన దాస్యం బిరవుగను కృప జేసిరిలమ ॥

9

అంగన వేగరావే చిన సింగర గురులను తేవే
బంగరు మేలిమి పతకములిచ్చెద
సంగతిగా నాస్వామి నిందులకు ॥

అరలేకను నను జూచి కృపమెరయుచు చేరగదీసి
తిరుమంత్రద్వయ చరమార్థంబులు
కరుణను దెలిపిన ఘనులగు సామిని ॥

దాసునిగా నను జేపి పలు వేసములను పడదోసి
వాసిగ నాదగు దోషములెల్లను
వాసనలను విడజేసిన వారల ॥

పెన్నాడను వసియించి బుధు
లెన్నగ ఖ్యాతిని మించి
వెన్ను మీరయా పున్నమ చందురు -
కన్న కాంతిగలిగున్న దేశికుల ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తిరుమల దేశిక సుతులై నను
మరువక యేలిరి హితులై
వరవర మునివర కరుణ బడసి సా-
దరమున వీనుల విరివిగ సేలిరి ॥

వక్రత లెల్లను మాన్పి శ్రీ
చక్రధరుని కథ దెల్పి
చక్రవర్తికుల సార్వభౌములన
చక్రిరూపమున జెలగుచు వెలసిరి ॥

10

గురునిగంటి మా సద్గురుని గంటి
గురునిగంటి తరుణిరో విను
అరయగ తమ దాస్యవైభవ
సరణి దెలుపుచు కరుణనేలిన నా సామి తాతార్యదేశిక ॥

పతిత కల్మషులైన బింకెపు మతములను నిరసించి తామొక
హితవునను చేపట్టి ఆత్మల అతులితంబుగ బ్రోచు మాయతి
పతివలెను శ్రీవత్స గోత్రాంకితులు తామై వెలయుచును సం-
తతము దాసులనేలు మహిమోన్నతిని శ్రీతాతార్య దేశిక ॥

పూని వేడుక మీరగా ధరలోన దాసులకెల్ల మరి సు-
జ్ఞాన మొసగియు ప్రేమతో గుణహీనులై సంసారకూపము-
లోన బడు చేతనుల సత్కృపతోను జీవులనేలుఘన న-
ల్లాన్ తిరుమలార్యులకు వరసూనులగు తాతార్యదేశిక ॥

చెన్నమీరగ జనుల దోషము లెన్నకను కృపతోడ తామా-
పన్న రక్షకులై చెలంగుచు అన్నిటను శ్రీపూశపురి నెల-

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కొన్న దైవము లెవ్వా నుచును కరుణతోడు తనాసలిచ్చియు
ఎన్నగా పెన్నాడపురి నెలకొన్న తాతార్యదేశిక ॥

11

పొందైన మీ పాదారవిందము మక-
రంద మ్ముజ్జీవించానందము ॥

ఉల్ల మలరగ ఎంతోమించిన గురు-
వల్లభులై ధర వహించిన
నల్లాన్ తిరుమలార్య నందనులై తాతార్య
ముల్లోకములు భాసిల్లు మృదుభాష మీకే చెల్లు ॥

తిరుమంత్ర ద్వయ మర్మమెల్లను భక్త
వరుల కుపదేశించిన వల్లను
సరిలేని నవ విధ సంబంధమున బోధ
గురులై యేలు మీవాద గుణహీనుడడియెడ ॥

సర్వధర్మము ఘనసారము దాస-
జనులకొసగిన యెంతోభారము
అగమరలేక మీరు ఆత్మలకొసగినారు
కరుణతో నన్నిపాటి కావు మీ గురురాయ మేటీ ॥

సర్వజీవుల కర్త పంచకమున
నిర్వహించుమి, దోషమెంచక
గర్విత మతభంగ ఘనతమై భువి చెలంగ
ఉర్వీప్రకాశ చోద్య ఉభయ వేదాంత వేద్య ।

అతివేద్క శ్రీవత్స గోత్రమునందు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

 Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

హితులై సుజ్ఞాన మార్గ సూత్రము
అతులితమగు శ్రీపూళహరి దిక్కాని యీసీళ
గతిచూడు పెన్నాడ నగరి వాసులై యేలిరి ॥

12

శ్రీవత్స చిహ్న దేశిక శిఖామణిం సం-
భావయామి విస్మయావహ చరితం
భావన త్రయ జుష్టపావన యతిరాజో-
ద్భావిత గుణత్రిక ప్రాప్తశిత్వ మనిశం ॥

శ్రీరామనుజాచార్య సిద్ధాంత పరిపంథి
దూరీకరణచణ శాస్త్రోదిత తద్వాక్యాతి
దూరా పాస్త తత్తాద్రుగ్రాజ దర్శ్యక్షం
కూరేశం మచ్ఛిదం కూరకారణ మహహాకారం ॥

పూర్వోత్తర గురు పూగముక్తి దానా ఖర్వ వైభవ
దర్వీకర వర్యాత్మాపి సర్వసిద్ధం స్వకర సంస్థాం
యత్సంబంధ దుర్వార సౌభాగ్య దూర్వాహో యస్త్రాతం ॥

అస్మద్దేశిక శ్రీనివాసార్యాత్మ నాయతిరా-
డ్విస్మారణ యాతపస్మారం యోమాం
భస్మీ కృతాస్మా కేసస్మితాది దురితో
విస్మా పయంత్సత తమస్మార యద్ధితం ॥

13

శహన - మిశ్రగతి - ఆట

శ్రీ మదప్పుల గురుశేఖరాశ్రిత జనసేవధే మాంపాహి ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మామ కమలినచిత్త మాయాహరచణ
శ్రీమన్నామామృత జీవనమిహ దేహి ॥

మూలమంత్రసార ముఖ్య విషయ భాష్యకారా
కారుణ్య సంకలితాతి వేల
సౌలభ్య వాత్సల్య సౌశీల్య గుణలోల
కోలాహలా కలికాలాతిలోలా ॥

కఠవల్లీశ్రుతి సంకలిత ద్వయార్థాను-
పఠ నాను విద్ధోష్ఠ భవ్య ప్రకాశా
చరమశేషీ యతివరదయానుషంగా
వరదో భవ నృహరి గురుహృత్కంజ పతంగ ॥

14 సావేరి - ఆది

నారసింహ గురుతిలక సదాహం నౌమి సుముఖ ఫలద ॥

ఘోరకలుష పరిహార వత్సల ద-
యార సాశ్రితార్థాయత గుళికా ॥

శిష్టగోష్ఠిషు వరిష్ఠ గుణాష్టక
శిష్ట ఇతికృతీ జనసముదయ సం-
తుష్టికర మహాభ్రష్ట మామక ని-
కృష్ట వృత్తిం వినికృత్య మాంపాహి ॥

శ్రీనివాస గురు శేఖర తనయ వశీ-
కృత శేషనగాధినాధ స-
న్మాననీయ పరమానంద గుణా-
ధీన భాష్యకృదహీన కృపాస్పద ।

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

 Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

15 పున్నాగవరాళి- ఏకతాళ

దేవరాజగురుని దేవమ్మా ముద్దులగుమ్మ ॥

దేవరాజ స్వామిదాస భవదోషములణచి
బ్రోవగ వేంచేశినారమ్మా ముద్దులగుమ్మ ॥

శేషత్వ స్వరూపంబెరుగక షడ్వర్గాములకు
శేషమై తిరుగుచుండగా వాత్సల్యమున
శేషిశేష సంబంధ విశేషమెరిగించియు తమ
శేషమె కృపజెసినారమ్మా ముద్దులగుమ్మ ॥

చండపాషండ గజముల సంహరణ ప్ర-
చండ మదకంఠీరవులై యేపుమీరగ
కుండలీశయనుని ఆజ్ఞ దండిగ చెల్లించ భూ
మండలమున నవతరించిరె ముద్దులగుమ్మ ॥

పంచభూతాత్మికమైన భావము పద
లించి హృదయమున వసియింతునని
పంచమోపాయమునుపదేశించి మేరలేని యర్థ
పంచకజ్ఞానము దెలిపిరె ముద్దులగుమ్మ ॥

అంగనామణియై చలంగు కొంగునాయకికి
బంగరు రంగుగలంగు పాదుకలొసగి
రంగనాయకుల కంతరంగులైన యిళయాళ్వారు
పొంగుచు పీరలై యేలిరె ముద్దులగుమ్మ ॥

ప్రేమతో కూరకులాబ్ధి సోముడైన శ్రీ
రామానుజపాదామృతాబ్ధి నోలలాడుచు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

 Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మామక సంరక్షణ సుస్థేమముతో గోరుచున్న
నామనోహరుని దేవమ్మా ముద్దులగుమ్మా ॥

16

పున్నాగవరాళి – ఏకతాళ

సరసిజాననరావే దేవరాజసామి నిందుదేవె ॥

సరసమగు శేషత్వభావము నిరతిశయముగ పరిణమింపగ ॥

మదనుడు మదిదోచి శయ్యపైని మాటిమాటికి లేచి
సదమలమై యొప్పుచందురుగనినాదు
వదనకమలము పదునుసెడి పలువిధములను మదిచెదరి బెదరగ ॥

ఘనతరమగు కాకమించినాదు కనులనిద్దురరాకా
మనమున పరితాపమారక దైవము
యనుచు దిక్కులుగనుచు పాపపుదినము యుగమైజనతపించితి ॥

భామరమ్మనిజీరి నాదుమోవి పలుదెరంగులగోరీ
లేమారోవినవె నన్నేమేమో జేసిన
ప్రేమదలచి యదేమొచెలిగని సామిగాయని చేరబిలచితి ।

17

రేగుప్తి – ఏకతాళ

ధీరోదారులైన దేవరాజేంద్రులగోరి నిత్యవిభూతి జేరుదామమ్మా ॥

భూరితత్వహితపురుషార్థములనవ్వారిగ నొసగినవారని పాడుచ ॥

యువతినితియెప్పొడియు ముగలనుసూక్తి చెవిదూరకనిట్ల చెడిదిరుగుచునూ
తవిలిశొన్నాల్ విరోదమిదాకిలుం శొల్లువననుసూక్తి వైభవమెంచలేకా
నవయనేలవాయవనై యల్లతనీ యవిదిత విషయాంతరార్థులమైయిక ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వనితయెన్నావతెత్తనైనాళ్వైకుక్కపోవ్పదుమను సూక్తి మదినెంచకనే దిరుగుచును
అనుదినమా యిడ్డైయార్కొంగై తంగుమిత్యనుపమ సూక్తులవినిగనలేకా
వనరుచుండగనేల వాడ్తుగైవాయని మనసు వాక్కాయకర్మముల నొక్కటిగ
జేసి -

నియతివాయ్కొండుమా నిదంపాడవన్దగవియసల్లెనను సూక్తి విధమెన్చలేకా
నయవెన్పిరర్పొరుళైనళ్ళైన్ కీడారోడుయవేనుయర్ంపవ రోదనలేకా
రయమున చెడనేల రామసోదరపాదద్వయుడౌ దేవరాజదాసదాసులగూడి ॥

18 శంకరాభరణం - ఆది

తరుణీ సేవింతామటవే శ్రీదేవరాజగురుని మహోపకారుని ॥

పరమపురుషుని జపరత్వముఖ భాసురపంచతనూత్కర విశిష్టుడట
గురుడట వకుళాభరణకుండలీశ్వర యతిప్రవణ పరివృతలసదవ
తరుణులట కృపాపరుడట చతురాక్షరిమను ప్రథితనిరతిశయార్దవి
తరణహృదయుడట శరణాగతజన దురితభోగ్యుడట
సురుచిరనిజగురు చరణసరోరుహ మరందసేవా దురీణుడితడట ॥

పంచమోపాయాన్వితుడట సారతమార్థపంచకతత్వరతుడట
పంచసంస్కారప్రదుడట భూతాది భోగ్యపంచకదానధనుడట
చంచలముననతివంచకులై సతమంచునిహ సుఖములెంచుచు పరితో
షించి పరాంగనలంచు నిషేధములెంచక దిరిగె కొంచెపుమనుజుల
పంచమెలగరాదంచువారికి గురించిపొంచి మన్నించి కృపారస
ముంచి వారలకు కించజ్ఞతగనుపించజేసి పోషించెద వెరువకు
డంచు ఘృణాదులబెంచి యభిజనము మంచిదిగాదనియెంచి విధివచ
స్సంచయముల నెడలించి తదంగములంచు మంగళసమంచితశేషము

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పంచుచు సిద్ధాపాయరూపము పఠించి మదిప్రవేశించి తానసుస
రించి సత్తగనుపించగ శుభముగణించునట ఘనతాక్కాంచన పదయుగ
సంచితార్థమతి సరసతనొాసగి విరించి విభవముగణించక యదినిర
సించి తలనుకరముంచి భయము విదళించి మించునట
పంచామృతమును పరగపంచి తమపంచనుండుడిక నంచుబల్కునట ॥

పంకజలోచనుండట సంసారరూప సంకటమోచనుండట
సంకల్పసంభవుండట సౌందర్యజిత సంకల్పసంభవుండట
కింకరచక్ర శుభాంకర విలసత్పంకజ హితరుచి సంకాశుండట
పంకహరుండట పావనతముడట కొంకకమాదృశ గురుతరదురితము
లుంకువగాగొని యోడకుడని చక్రాంక నాదుల న
లంకరించి యుపలాలించుచు మనవంకజేరి మీకింకమగుడనిది
యంకిలిగాదని యప్పుడె మనమది శంకదీరనతి సంకేతముగా
నంకపీఠమైనంకురింప నిశ్శంక జేరితాపొంకముమీరగ పురుషార్థంబుప్రి
యంకరంబని నయంబుననొసగి యహంకరణ గుణంబవలద్రోచునట
మంకుతనంబులు మానుపతగునట సంకరమానస సహవాసకుల ని
రంకుశవృత్తుల నణగగొట్టునట సంకోచములొాక
వంకద్రోచి యకలంకపథాంతరశంకనత్కరణ చాతుర్యండట
బింకమెడల యమకింకరులను వేకొంకులు విరుగగగొట్టి దోలగల
పంకజాక్షుకృప బయలుబెట్టునట బొంకులుగాదట పూర్ణుండట మన
సంకలితాత్మ సుసంబంధులతో జంకుమాని యతిశయించిమనునట ॥

శ్రీరామసోదరుండట పునరావతరణ శ్రీరామసోదరుండట
సూరీకృతాధాతుండట దివ్యప్రబంధసారార్థమేదురుండట
కోరిపెరుందేవీరమణుండట కూరిమిచెలువలసారదనుక

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శ్రీరామసోదర పదారవిందయుగ సారమకరందా సారపూరములు
ధారకాదులట మేరుశైలసమధీరుడట సుధాపారావారగ
భీరుండట నిర్వైరుడట మహద్వైభవయుతుడట శ్రీరమణునియడ
జేరిజనులనీదేరించెదనని ఘోరతబల్కుచు ధారుణిపైనవ
తారమొంది యాకారషట్కమున మీరివాగ మృతధారలు
గురియుచు తాపంబులను విదారించుచు సంసారనివర్తకు
భూరిమంత్రమును దారత నొసగి మహారసికాగ్రణియై రహస్యముగ
జీరినవగతులసారె సారెకతిసౌఖ్యమొసగునట వైరముడిగి మీ
వారము మేమనువారలకత్యుపకారకులట మమకారముచే నీ
ధారుణి మోనులదూరి వెడలివేసారి యిన్నినాళ్ళూరకె బడలితి
మోరమణీమనకోరికెల్లను దీరగనిక నీదేవరాడ్గురుని
తోరపునుడువుల దారినీడుపడి పారములేమి సుధారసమానుది
మీరసములు మనకేమిటికేయనుకార విశేష విహారమబ్బునట ॥

19

దర్బారు - ఆట

దురితాత్ముడను నాద్రోహమెంచకనా దు
ష్కృగ సంశయము దీర్పవె
నరసింహ గురుపాదనళిన సంసక్తభం
బరవయ్య వేంకటార్య ఆచార్య ॥

మొదటనస్మద్గురు భ్యోనమయ నిశార్జ్గిన్నుడివెగ దాసిరికి
విదితంబుగ నాపదమునకగు వాక్యపదవియెటుల దెల్పవె ఆచార్య ॥

గురుపరాభిమాన సరణిశూన్యునకు పరమపదము లేదుగా
వరతింత్రిణీ తరుస్థిరశఠవైరికి తెరవెట్టనతీయవె ఆచార్య ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అధితజన్మవేదాంతుడై వైష్ణవరాజగురాధముసికి
నోజపరాంకుశులేవిధి గురుపగుచు రాజిల్లిరో జెప్పవె ఆచార్య ॥

జనకసన్నిధిలబ్ధసంస్కారుడయి పూలిన్‌గనునాళు వందారుకు
మును శ్రీరామమిశ్రుడే యర్థముదెల్పి ఘనగురువయ్యెను దెల్పవే ఆచార్య ॥

యతిశేఖరులకు బంచాచార్యులఖిలార్థతతి బోధకులుండగా
అతిముదమున పెరియనంబి యుద్దేశ్యతయదియేమో సూచింపవె ఆచార్య ॥

ఎంబారుతిరుమలనంబిచే పంచసంస్కారంబుల నొదసెగా
ఎంబెరుమానారెడ నుద్దేశ్యత పనియేమోయది తెలుపవె ఆచార్య ॥

ఆరూఢిశంఖచక్రాంకితులగు నంబూరి వరదరాజును
ఆరసినంజియ్యరది చాలదని ఏప్రకారమేలిరో దెలుపవే ఆచార్య ॥

పతివిడచి శంఖచక్రాంకితయయ్యెనా కాలక్షేపమొనరించెనా
అతిభక్తితోతప్ప రమ్మయార్నంబిళ్ళ హితమేమొ వినదెల్పవే ఆచార్య ॥

కులవిద్యా పౌరుషాదులగల్గియుండు నడువిల్ తిరువీధి భట్టరు
అలనంబిళ్ళగారి కెలమిపుత్రకృత్యమెటులజేసె దెలుపవె అచార్య ॥

గరితశాస్త్రులు పృధుల్‌కందాడయణ్ణన్‌స్వామి మొదలగు గురువరులు
తుదకాభిజాత్యమువదలి గురువరుచే గన్నదదియేమో సూచింపవె ఆచార్య ॥

బహుళఘంటాపథ ప్రాప్తంబగు సూక్తిమహిమ నెంచజాలక
బహువిధసంశయ పతితాస్మ ప్రారబ్ధగహనమేమో దెల్పవే ఆచార్య ॥

20 మోహన - త్రిపుట

తరుణీయాత్మలకు ప్రధానదేశికులెవరో

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కరుణతో నాకు ప్రకటింపవమ్మా
సరవిగానామాది సకలశాస్త్రములెల్ల
పరికించి సంశయపడుచున్నదమ్మా ॥

తొలి సంస్కారర్థంబులెంతో గ్రంథార్థంబులు
గలిగించువారలె గతియందామనిన
పెలుచతో దప్పారు చెలికవ్వి లేకుండ
యలనంబిళ్ళగారెట్లార్యులైరమ్మా ॥

సకలగ్రంథములు ప్రసాదించువారలే యం
తకు ముఖ్యతములని నిదర్శింతామనిన
నకలంకముగ మనయతిపతి కవి జెప్పిన
సుకరులు గురుపంక్తి జూడలెమ్మా ॥

పంచసంస్కార సంపత్తిని మొదటర
క్షించిన మాదేశికులందామనిన
గాంచిన నంబిళ్ళగారినవి సా
యించినవారెవరో యెరుగరాదమ్మా ॥

అంతకుమున్ను సర్వార్థములెరుగు సా
మంతులకున్న వేమర్మములనిన
పంతముతో ద్వేషపడి కొందరయ్యలు
కాంతోపయంతృచే గడతేరిరమ్మా ॥

తరుణీ నీవెరుగని తాత్పర్యమున్నదా
పరునతనని నన్ను వంచింపకమ్మా
నరసింహగురుపాదనత వెంకటార్యులా
దరిజేరినట్టి ప్రౌఢవు గావటమ్మా ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

21 సావేరి

ఎంతచక్కని దినమో ఏమి నా భాగ్యమో
యింతీ వినివె నేడుమేల్
బంతీ కుతారపురి శ్రీకేశవ
కాంతునితమిదీరగా సేవించితిని ॥

జానుగస్వామి పుష్కరిణీ జలముశుద్ధ
జ్ఞానమువలెనున్నదే
మానినిరో తిరుమాళిగ శ్రేణులు తో-
డైన భక్తిపరిపత్తులవలె నున్నవి ॥

నలుతట్టు గోపురము సచ్చతుర్వ్యూహ
ములు గూడినట్లున్నవే
బలుధ్వజ స్తంభము పావనార్చిరాది
వలె ప్రపన్నులకు కన్నులపండువయినది ॥

ఆనడుమ మూడువిమానములు మంత్రత్రయంబొదలూనినట్లున్న వే
వడిగమాయతిరాజవల్లి తల్లిచూడి
కుడుగ జగన్మోహనాంగుల చూచుచున్నారు ॥

సారెపుబ్బి శుక్రవారము నేడొక్క-
-మారుగావచ్చె నీవేళ
ఓ రామ యిప్పుడే తాయాకాండాళుకు పాకి-
కార మధ్యమున విహారోత్సవంబట ॥

శిరియ తిరుమడలు మధురమగు నాచ్చియారు
తిరుమొడి సేవింపుచు కరముల్ బంధించీ వేం-
కట.సుధులాశ్చర్యభరితులై ముక్కడిభాగమందున్నారు ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

22

మణవాళ జియ్యంగార్తిరువడిగళ్ మరుగునజేరి కడతేరితి ॥

వనజాసనాది నుతులై చేతనవర్గమెల్ల పోషించిన ॥

సంచితాఘములును వదలగ కృప పంచసంస్కారములు దయనొసగిన ॥

మంత్రమంత్రార్థములును కృప తిరుమంత్రరహస్యముల్ దయనొసగిన ॥

శేషశయనివాసుసములై శేషవమతమున వెలసిన ॥

23

చూడలేకయుండలేనే రామానుజగురుని ॥

వేడుకతో తమజాడతెలిపినను గూడి కలుషముల ఓడమడపిరిక ॥

తరుణిరోరమ్మని పిలిచిరే తద్వయచరమముల మేలుకొలిపిరే
చరమచరమమె శరణమనుచు తమచరణములకు ననుమరులు కొలిపిరిక ॥

ధర్మముల మేలుదెలిపిరే అమ్మమ్మ సిద్ధధర్మములె మేలుకొలిపిరె
ధర్మధర్మమె ధర్మమనుచు సద్ధర్మమొసగినను కూర్మినేలిరిక ॥

పాపములనేపణంచిరే యేప్పొద్దునను ప్రాపుదాపై గారవించిరే
తాపత్రయ నిరవ్యాపనులగు శఠగోప రూపమునులై వెలసిరిక ॥

24

కొమ్మా ఈ గుణనిధులెవ్వరమ్మా నేనమ్మజాలనమ్మా ॥

ఫరవాసుదేవులు వీరోయమ్మా చేతనులకొరకు (జగములన్ని)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పరిరక్షింపగ వచ్చిరమ్మా
పరవాసుదేవులైతే గరుడవాహనమేది
యురమున శ్రీలక్ష్మి యేదోయమ్మ ॥

పెరియపిరాట్టి వీరేయమ్మా చేతనులకొరకు
పురుషకారము వహించిరమ్మా
పెరియపిరాట్టియైతె అలనారీ రూపమేది
యురమున శ్రీచిహ్నములేవోయమ్మా ॥

తిరునగరీశులు వీరోయమ్మా చేతనులకొరకు
తిరువాయమొడి యొసగిరమ్మా
తిరునగరీశులైతె అలనాథమౌనులేరీ మ
ధురక విబృంద మేదోయమ్మా ॥

శేషావతారులు వీరోయమ్మా చేతనుల కొరకు
పాషండ మతము నణచిరమ్మా
శేషావతారులైతె కాషాయవస్త్రమేది
కాషాయ వస్త్రమేది, కరమున త్రిదండమేదోయమ్మా ॥

వరవరమౌనులు వీరోయమ్మా వైష్ణవతతికి (చేతనులకొరకు)
నాలాయిరమానలిచ్చిరమ్మా
వరవరమౌనులైతె తిరుమేని తెలుపేది
కరమున శ్రీకోశమేదోయమ్మా ॥

లోపల నిద్దరుందురమ్మా బహిరంగమందు
వ్యాపించి ముగ్గురుందురమ్మా
నాపాలి వానశైల శింగర (నరహరి) గురువులవంటి
రూపింప వేదాంత (అప్పల) దేశికు లౌదురమ్మా ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

25

కృపరావలెగాక దేశికవర్య కృపరావలెగాక ॥
కృపరావలెనే నపరాధిని తంద్రి. జపయుక్తుడనుగాను చేపట్టినన్నేలు ॥

అపరిమితమగు మీకృపకు యీ యఖిల జగములు తృప్తినొందగ
చపలునీ ననుగాచితే మీచరణముల ప్రభావ సూక్తికి ॥

తిరుమంత్రద్వయ చరమ దీపితార్థంబులు
నెరవేర్చి దాసులకు నేటుగసాయించి ॥

వరుసగాంతర పంచకంబుల వా నిదూరము నొందజేసియు
నెరసులేని ప్రపత్తి గల్గితేనే నేరక్షక మనిన సూక్తికి ॥

యీ షణత్రయము నిశ్శేష మొందించి వచన
భూషణార్థములు విశేషముగ సాయించి
దూషకుల వంచించితిరి శ్రీ భాష్యకారావతారులై మ
ద్దోషముల దొలగించి మేమే పోషకులమనిన సూక్తికి ॥

ఋగ్యజుస్సామముల రూడి జదువనట్టి
అజ్ఞానిని ననుగావు ఆచార్యశేఖర
యోగ్యులౌ శ్రీకృష్ణ దేశికులాజ్ఞ భారద్వాజ వంశసు
భోగ్యులై జనియించె దాసులభాగ్యమేమని యెన్న సూక్తికి ॥

26

పదవే శ్రీదేశికుల పాదాబ్జమ్ములసేద వదలాక నుందాను ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇదిమొదలు నీకెదను మదికింపొదవ ముదమొదయెదను
పదుపదుపదు పదవె పదమేమి పద్వే
పదుగురభిమత మిదియె కదవే ॥

వదలాని సంసార వార్ధిలో మగ్నులై తుదిమొదలు యెరుగాకను
వెధవలై పెదవులను తడపుచు వెదవలకు
తుదిమొదలు మొదలాపదలను నిగిరించి బహుసం-
పదల పొంది గరి మెదల జేసిరీ ॥

అలనాడు లోకము లాక్రమించ తమ్ము
నిలపూన్నగా నేఁగాను కులమునకు
కుల దైవతముగ నిలిచి నిలుపని
పలువలను పలువలపులను వలపించి
వలలో నిలిపి తలపుల మలపు కొనిరిక ॥

అడరేదు తమకామునెడనేడనుభయులై ఎడమకుడులు లేవుగా
అదియెదను శ్రీకృష్ణ నృపింహార్యయని యడుగులకు నడిమెలు దొడరి
యిడుములు సడగులడలగ అడుగులిడవలె తడవు దడవక ॥

27

కరుణించుమనవే కమలాక్షి వోవ్వే ॥
కరుణించు మనవే ॥

పరమ కృపగల ఉదవరులె ప్రాప్యమని అగమారాశయముల
సరణి దెలుపగ వరవరార్యుల కరుణ వెలసిన పరమ గురుని ॥

బాలానను యిండూ మరులుకొలుపూ భాగ్యమేమనందూ
కాల వ్యాలము బోలు రెంటిని తూలజేసియు జాలి మానియు
శీలముగ భోగద్వయము అనుకూలతరముగ వివరించు గుణశీగ ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

విమతులపొందూ తగదను వారి విధమేమనందూ
శమదమాదుల బోలు వైష్ణవ సముదయంబున చరణ
కమలద్వయ భ్రమర సదృశుల గూడినారిటు భ్రమ వదులుమనె పరమగురునిగ॥

జోటిననుదాచి అనురాగమును పాటించి చూచి
పాటవంబగు మూటియందున కూటవంబొదలించి బహుతర
మూటిమర్మము జూపనైదిటి మూలమున్నేరర్పచె గురునిగ ॥

త్రైవేదమైనా దాస్యము దెల్పు ధవుని నేమానా
భవభయ విషయపంచక భావమును వర్తించు ప్రాకృత-
ర్వి వలదని ప్రభావమునుగల జీవితేశ్వరుడైన గురునిగ ॥

పుల్లూరియందూ నివసించునార హరిబోలు ముందు
సలలిత మౌద్గల్య జలనిధి చంద్రుడన ద్రావిడాగమార్థము
లెల్లనొసగియు దురిత సంఘములెల్ల నణచిన పరమగురుని ॥

28 ముఖారి - ఆట

ఇంతీ మరుని పూబంతీ నీవిను యతికాంతులె గురునిదెమ్మి ॥
మంతనంబున విన శ్రీమత్కాంత సముతాకృష్ణ గురుకరు-
ణాంత రంగులైనను శ్రీమంతులౌరామ సోదరునిటు ॥

కలికీ నవవిధ రతులగలసి సుఖించేటి కందర్పకోటి సములే
పలుకు ముద్దుల నమృత ధారలొలుకు సూక్తుల వలవు నిచ్చుచు
నిలుకడెరగిన యార్య శేఖరులై జనియించినారిల ॥

పంచరహస్య ప్రబంధార్థములను సాయించిన సర్వజ్ఞులే
పంచ విషయంబులను బోదొలగించిన నన్ను మన్నించిన మా
సంభిళంబుల నెంచకను వర షంభమోపాయ్యులౌ గురునిటు ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మందగమన బ్రహ్మనందు లౌ దేశికుల నిందుతోడితేగదే
పొందికతో భారద్వాజాంశమునందు నుదయము నొందినాకను
సందుతెలియక సిద్ధ ధర్మము నొంద దెలిపిన గురుని వేగమే ॥

29

మమ్మేలింక నేటికి కొన్నాళ్ళకే మంత్రమే కృపజేసిరీ నా
జన్మ సఫలమైన వాంఛలొనదీర్చె నా కోర్కెలెల్ల తామైమది నిలిపి రెల్లపుడు ॥

అకారసారము ఉకారయోగము మకార లక్షణము
కాకారినామనసులో కాములోపొందు యేకామెతామై ॥
పెక్కుజన్మములెత్తగా చిక్కిన నాపై పోక్కిపొడుచువేగా దిక్కుతాముతామై ॥
ఎక్కడి సౌశీల్య మెక్కాడి శేషత్వ మిక్కాడనే కాక తిరువడి ఘ-
టకును మ్రొక్కించుకొని నను దక్కించి రెల్లపుడు ॥

ఇందందు పోనివ్వకా తమశేషామె అందించి కృపచేవిడకా
యిందు వేయవైల విరమూలు దెలుపుచు అందారి జనులకు
మందిర మగుచున్న నిండుచంద్రుని భంగి అందులో చిరునవ్వు ఆ
నందచరితము సుందర విగ్రహము పొందిక తామై ॥

పరవాసుదేవుడాదిగా పరమపదము జూపగా ప్రత్యక్షముగా తామై
తిరువాయి ముడియా నుతివాయి చేరినాము పెరియ తిరువందాది
అరయగ ద్రవిడభాష యరలేక కృపజేసె
తిరుమాల నరహరయ్య గురువరుతామై ॥

30

చేపట్టి రక్షించరేమయ్య మీ శ్రీపాదములు నమ్మినందుకు ॥

శ్రీపతి శఠకోపయతీశ రూప విలాస
ప్రాపకమీ శ్రీపాదములు నమ్మినందుకూ ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

భ్రమర కీటక క్రమమున యేక-
తమము బోధించియు దరిజేర్చు మీ శ్రీపాదములు నమ్మినందుకూ ॥

తిరుమంత్ర సారమెరగించి క్రూర
దురితములన్నియు తొలగించి మీ శ్రీపాదములు నమ్మినందుకూ ॥

వరదా శ్రీ వీరవల్లి కుమారా
వర శ్రీనివాస గురువర్య మీ శ్రీపాదములు నమ్మినందుకూ ॥

31

ఎన్నడూ సేవించలేదితడెవ్వరే ఓ అక్కరో
పన్నుగా ఆపన్నులాను బ్రోచెవారె చెల్లెలా ॥

కట్టుకున్న కాయవస్త్రమది ఎందుకే ఓ అక్కరో
ఖలులాను కడతేర్చేటి కాయవస్త్రమే చెల్లెలా ॥

ఊర్ధ్వమందున ఉంచిన చిహ్న మెందుకే అక్కరో
పాలవారధి పవ్వళించిన ప్రణవమే వో చెల్లెలా ॥

కంఠమందున ధరియించిన మాలఎందుకె అక్కలో ఓం
కారమానె శబ్దమూను తెల్పెటందుకె చెల్లెలా ॥

హస్తమందున ఉంచుకున్నది ఎందుకే వో అక్కరో
లోకమూను వాదించే త్రిదండమే వో చెల్లెలా ॥

వేదాంత గోష్టికి వేంచేసె దెందుకే వారు
రామానుజ మతమూను రచ్చకెక్కెటందుకే ॥

32

వీరె మన కులదైవమని వీధులందు వాదరే

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వీరలాత్మబాంధవులు దిక్కని వేడరే ॥

వాపికూపతటాకములు ఓలలాడుచుండగను
దరికి జేర్చేటి దైవము వీరని సాటివేసి ఆడరే ॥

పంచ సంస్కారాది అర్థపంచకము బోధించిరే
అంచితమ్ముగాను దురిత సంచితమ్ముల ద్రుంచిరే ॥

మమతతో అష్టాక్షరి మంత్రము పదేశించ్రి
విమలమైన శ్రీసూక్తులు వేడుకతో కృపజేసిరే ॥

చతురతమైన శాస్త్రితతుల నామదినిల్పిరే
కుతుక మొప్పగాను మంచి హితవులన్ని దెల్పిరే ॥

వాసిగాను బదరిలోను వేంచేసిరే
తేజమలర దేశమెల్ల తెలివి నొంద జేసిరే ॥

లక్ష్మిపూజ ఒకటి మనకు లక్షణమాని తెల్పిరి
లక్షకోటి యజ్ఞమువాలె లక్ష్మిని నామది నిల్పిరె ॥

ధరణిలోన రామచంద్రా దాసిగానను బ్రోచిరే
వాసిగాను జియ్యరు స్వామికి దాసోహంబని అంటినిగా ॥

33

శ్రీనివాసగురు శేఖరునిటు దేవె కీరవాణీ ॥

నేనె మానజాల నాప్రాణధనంబె ఓ కీరవాణీ
చానావారి పాద సరసీజములు మది కీరవాణీ మద
బూని అచ్చొత్తినా పోలేకనున్నవే కీరవాణీ ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రెంటిమూటింటిని అంటకుందురె క్కీరవాణీ యే
డింటివి కలనైన ఘెనయకు మందురె క్రీరవాణీ
కంటకమగు మూడుగుంటల నంటక కీరవాణీ పార
మంటించు తమ క్రీగంటి చూపులకే కీరవాణీ ॥

పగలు రాత్తిరి మదిబాయక నుందురే కీరవాణీ నా
పగతులు చెప్పగా బాపి యేలిరమ్మ కీరవాణీ
సొగసు కన్నులనెనరు సొబగు యేమనిరమ్మా కీరవాణీ యీ
యుగమందవతరించి యొప్పుగ వెలసిరే కీరవాణీ ॥

శ్రీమానిని ఆత్తాన్స్వామి వలె నన్నూ కీరవాణీ
పనిబూని బ్రోచిరమ్మా పూర్ణార్యులయ్యా ఓ క్రీరవాణీ
నానోము ఫలమున నన్ను చేపట్టిరే కీరవాణీ
శ్రీకోనప్పార్య గురు కొమారులై యీవేళ కీరవాణీ ॥

34

అశయంబు దెల్పు లక్ష్మణార్య చంద్రమా
ఆశగల్గు దాసులకు దయాపయోనిధే. ॥

అలివిగా సహస్ర సీరుషాక్షిపాణి పాదములను
కలిగి యుగ పదుదితకోటి కమల బంధు కాంతిపుంజ
కలతమైన నిజ మహాప్రకాశ మితరులెరుగకుండ
కలిగియదు మనుష్య వేష కంచుకిత మహా పురుషుని ॥

ఒక కులమున బుట్టి వేరొకరి పుత్రుడగుచు బెరిగి
సకలమైన పెరుగు గొల్లసతుల వెన్న లెసగ మెసగి
ప్రకటమైన కృపను యజ్ఞపత్నులను కటాక్షించి
చకిత పాండవునకు చరమశబ్ద మానతిచ్చు గురుని ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వ్యాపకుడు విరక్తి రామానుజమునికి అంతరాత్మయై
పరత్వ సులభతలను అన్ని దేవరయందె యునిచి
ద్రౌపతికి ననేక వస్త్రతతి యొసంగి సిగ్గునిలిపి
గోపికలను దోచి లజ్జగొనిన సకల ధర్మమూర్తి ॥

35

ఏమిసేయనమ్మా ఇహ ఎన్నడు సేవింతు గురుని ॥
రామరో శ్రీవత్స రామానుజంబిళ్ళ
స్వామిందు రానందు కేమనందునమ్మా ॥
నా మనో వాక్కాయకములను తామ కాని తమమీది మోహము
తామెకానిక ప్రేమతో నాక్షేమమరసె వారలెవరిగా ॥

గోలనై నేనుండగనూ మది కోరిన కూరిమితోనూ
వాలాయముగవచ్చి లాలించీ నన్నెంతో
మేలిమైన శోభనాలంకారము జేశి
శెలుగనుజేపట్టి యేలిన జాలి మామదిలోన దలుచుకో
పాలుమాలి విరాళిచేతను తాళజాలక స్రుక్కితిని నే ॥

ఇంతిరో ననుచెట్టబట్టీ బలవంతమైన తాళిగట్టీ
సంతసమున మది సంతోష మొదయించె
మంతనమున రత్నమాలిక మెడనుంచీ
వింత వింతగు హితప్రియంబుల
పంత వింతగు నెనయు గురుడపు
డంతకంతకు పంతగించెను
యొంతకని వేగింతునిపుడిక ॥

తీరని తమ కాముతోనూ సారెసారె కెదిరిచూడగానూ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కారుణ్యమున వచ్చి గారవించి యెంతో సారస్యమున తమవారిని గూరిచి
కోరికలు సమకూరగా ముమ్మారు జేరగదీశి యేలిన
ధీరులగు కౌస్తుభాచార్య కొమరులను ఎడబాసి నేనిక ॥

36

ఎన్నడే మిమ్ముల నెరిగి సేవించేది యీ దుష్ట చిత్తునకూ నా
పెన్నిధి శ్రీమత్కుమార రామానుజంబిళ్ళ దేశికేంద్రమా ॥

క్రూరమైన సంసార సంబంధ ముదీరి యుండేదెన్నడో
పారేటి ఇంద్రియ పంచకమునుబట్టి బడియుండేదిక యెన్నడో
నిరాస శబ్దాది నివహముపై బుద్ధిదూరకుండేటి దెన్నడో
అరూఢి మీ తిరువడి ఘళసన్నిధి జూరగల్గేసి యెన్నడో ॥

కామక్రోధాదుల గతులాత్మకు నాశకరములనెటి దెన్నడో
పామరదేహ సంబంధులపై మమతబాసి యుండెడి దెన్నడో
సామాన్యులైనట్టి సంసారుల పొందు శాయకుండెటి దెన్నడో
శ్రీమద్విలక్షణ శ్రీవైష్ణవులపై ప్రేమలుండెటి దెన్నడో ॥

ప్రాప్యాంత రాశచే బద్ధుడనై బాధపడ కుండెదిక యెన్నడో
ప్రాప్యము శ్రీ కౌస్తుభాచార్య తనయ మీపదసేవయది యెన్నడో
గోప్యార్థములనెల్ల కొదువదీర మీచేగాని సుఖించెటి దెన్నడో
దివ్యముగా భవదీయ్యులతో నానందించు చుండెటి దెన్నడో

37

మంత్రార్థమేదె ఆచార్యాభిమానముగాదటవె
మంత్ర ప్రదాచార్యరామాను జంబిళ్ళ శ్రీమంతు లానతిత్తురెమెత్తురె ॥

సారములను నోద్ధురోయనగాను సాంప్రదాయ మేమమ్మా ఓ కొమ్మా
అరూఢినమః పదమందు దెల్పెడు భాగవత సంబంధమై యుండునె నిండునే॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

భామరో భయహర బ్రహ్మ ప్రతిపాదక పరమంత మేదమ్మా ఓ కొమ్మా
రామానుజాయనె చతుర్ అక్షరి దప్ప రమణి అనగ వినవా కనవా ॥

ఈ చరమార్థము హితవైన దేశికు లిందులో ఎవరమ్మా ఓ కొమ్మా
ఆచందమునే మాం అనెటి పదములోన సూచింప తెలియదటె అవునటె ॥

స్వామి శ్రీయఃపతి సంబంధములు దెలుప సరసు లెవ్వరమ్మా ఓకొమ్మా
భామరో శ్రీకౌస్తుభాచార్య తనయులై పణతి అనగా వినవా కనవా ॥

38

తానయ్యె చేపట్టి తాళిగట్టిన యభిమానినేమ నందునమ్మా ॥

దానరో రామానుజంబిళ్ళ గురుడిందు రానిభావంబేమోకాని తెలియదాయె
తానె మునుపగు దైవమని నాలోనతమ అభిమాన మెగతి
గాన నమ్మిన దాననై యున్నానుసుమి నీయ్యాన రమణిరో ॥

మానిని వినవమ్మా తానె నావిభుడనీయే నేర్పుకీడు మేలేమెరుగనే
దీని నేలుట కనుమానించకను పరిణయానందమౌన నీమానసమున వచ్చి
ఏనుగోల తనాన బాలులతోను సంగతిబూని యాడగ
మానరాని యనూన ప్రేమలనీను చూపులతోను దయచే॥

వారిజాక్షిరో తమవారి మూలముగా మూవారిసమ్మతి నన్ను గారవించి
కూరిమె సూక్తులుజేరదగ్గెరదీశి జేరిసువర్ణమీతోడు రుచులచే
శౌరిచిన్నెలుజేశి చక్కెరుజేశి బాసలుజేశి మణియు-
క్తార హారములాడిగా గల తీరునొసగి రుదారశక్తిని ॥

కోడెగాములు సేయనోడక తిరిగేటి వాడచేడెలగూడి యాడనీక
పోధలగూర్చి నన్నీదేర్చుకొని రెండుమూడునాల్వురుసల కూడియుండిన సామి
నేడురాకున్నాడు వినయముతోడ వీనులు వేడుకలరగ
పాడి సరసములాడు ఏ వగలాడి సఖులను కూడియుండెనో ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

విందు పొందులు సేయ ఇందు ముఖులు తమకెందరున్నగానీ ఎందైనను
అందరుండగ నాపై పొందిపాయగలేని అందము తమ మనసు
పొందియుండెనో కానీ ఇందుకే వెరగందెదనుమది ఇందు చందన గంధిరో తా-
నిందు రాకున్నందు కేమనకుందు నను గొనుటంద మౌనటే ॥

తరముగాని మీ విరహ వేదనచేత పొరలుచున్నదాని సురగువిని
గరిమతో కౌస్తుభ గురురాజ తనయులై సరగున ఎంతో ఆదరమున వేంచేశి
గరిమతో ననుగలశి పాయక చరమ మంత్రద్వయ విశేషము
పరమ కృపతో దెలిపి నన్నక్కరతౌ నేలెను మానజాలక ॥

39

రాజముఖీ కందాళ కల్వ గుఱు రాయని గూర్పగదే
రాజీవనముగన మిత్రునని విన్నపము లొనర్ప గదే ॥

బాలనైననాడే లీలను తమజోలి నెరుగకుంటి
మేలుదెల్పుమను రాజసూక్తులకు మెలగి మరులకొంటి ॥

సన్నుతాంగి ప్రేమన్నవవిధముల నన్నేన సెగదమ్మా నా
కన్నులాన తమకన్న మిన్నవేనన్యమెరుగనమ్మా ॥

వేడుక మాటల తోడనైన యెదురాడనె నేవెరతు
జోడువిడువక ననుగూడిన గురువరునేడు యెటులమరతూ ॥

బాలవినవె నా పాలిదైవమని చాలనమ్మినానే న-
న్నేలుకున్న వాధూలకుల గురుం డేలరాక మానె ॥

మేటి వృషాచల కూట నివాసుని సాటితామెగాదె
నాటినుండి యిందిరాల శ్రీగోదానతి మెలగితిగాదె ॥

40

వరద దేశికులదేవమ్మా శ్రీ యాళ్వారి కొమారులోయమ్మా ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సురుచిరమైన శ్రీ సూక్తుల బోధించ వరులుకోర్పి నన్ను మడకోర్కెలీడేర ॥
కరుణాసాగరులే ఓయమ్మా నను కరుణించి యేలిరే ఓ కొమ్మా
తరుణిరో నాయాత్మ తరణోపాయము జేయ
గురురూపమున నాదుకోరిక లీడేర్చు ॥

మూటి మమత విడిపించి ఇరుమూటి భావము విదళించి
మూటిమర్మమదెంతో ముదమ్మున దెల్పిరి
పాటల గంధీ నాప్రాణ పదంబైన ॥

శ్రీ మదాత్తాన్ స్వామి నెపుడు
తాముచింతనజేతు రెల్లపుడూ
ప్రేమాతిశయమున పెంపొనరగా నీవు
నామనోహరుగూర్చు నళీనాక్షి ఈవేళ ॥

41

వరదగురుడు నన్ను వరియించినాడమ్మా చెలియలారా నన్ను
మరిగివచ్చి తమమరుగున నిలిపెనె చెలియలారా ॥

నిద్దురించుచున్న నావద్దికేతావచ్చి చెలియలారా తెలుప
వద్దితరులకని పెద్దమంత్రముజెప్పె చెలియలారా ॥

మున్నుకన్నియనై యున్న నన్నుజూచి చెలియలారా నాపై
కన్నువేసి తాళీ నెన్నగ గట్టిరి చెలియలారా -

ధరణిగోవర్ధన వరదార్యశిష్యులే చెలియలారా వారి
తిరువుళ్ళమరసి నిర్భరుడై యున్నాడమ్మా చెలియలారా ॥

వెలగినీలాచల కులసింధుచంద్రులే చెలియలారా
పిలచి మూడైనపువ్వులబంతి నాకిచ్చిరే చెలియలారా ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

42

మగువా వెంకటవరదార్యులతో మనవిశాయవమ్మా ॥

వినవెచెలి నావృత్తాంతంబిది వీనులలరగనూ నా
తనువుధనము నాగురువరునకు ధారబోసినాను
చిన్నదానవె చెలియా గురుమర్మమెరుగనమ్మా
ఎన్నడైనా తామన్నసుద్దులకు ఎదిరాడితి కొమ్మా ॥

మందయాన గురునందముజూచితె చంద్రుడాయనమ్మా
పొందుగల్గి తామిందురాని ఈ చందంబేమమ్మా ॥

పిన్నవయసుచే కొన్నదేశికుల పిలువరాదటమ్మా
కాషాయాంబరధారుండితడని కామించితి కొమ్మా ॥

శేషత్వంబె విశేషంబని నాదోషమంతయును ని
శ్శేషముగా వదలించివేశె నాకేమిమోసమికనూ ॥

భారద్వాజకులాంబుధిచంద్రులు బాలామణి వినవె
ధీరులై నశఠగోపవర్యులకు దివ్యపుత్రులటవె నే
కోరియుంటి శ్రీవరదార్యులకును కూర్మిశిష్యులటవే
వారిదానవే చెలియా నన్నిక వరదార్యులకిపవే ॥

43

శ్రీపాదములునాదు శిరమున కృపజేసి చేపట్టిరక్షించరే ॥

గోపనార్థలెల్ల మాదృశ పాపజనులకు నొసగి మాకను
రూపముగ మమ్మేలు సత్కులదీపమైన మహానుభావా ॥

ముమువిష్ణుచిత్త మునిమాపథాయకమై చిన్నగోనామ కన్నియను

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కన్నరీతిని రాయపురి నెలకొన్న చక్కనిచూడికుడుతను
చెన్నుగానుదయింపజేసిన శ్రీమదిప్పలదేశికోత్తమ ॥

వందారుజనబృందమందారుడవై తిరువడదవంశమున నవతరించి
మందహాసమునెరయ జనముల డెందములు కరిగించి పరమా
నందమున జనియింప జాముఖసుందరతకుడు విందుజేయుచు ॥

రంగుగ కస్తూరి రంగార్య పాదాబ్జ భృంగరూపతచె నుప్పొంగుచును
మంగళప్రదమై చెలంగుకనుంగ వంగరుణించి యతికుల
పుంగవుని గుణరత్నచయములొసంగు ముంగిట కల్పతరువై ॥

ఏపుమీరిన భవతాపమణచిన శఠగోపగురుని పాదరూపవైన
ఆపరాని దయాగుణముగల అప్పలార్యులవలెను మామక
తాపములు విడజేసి మామది కాపురము నిలిచుండు మయయో ।

44

అప్పలగురు తిరువడిఘళ్ సేనెప్పుడు సేవింతు
తిప్పలనిడు భవజడనిధికిని పెనుతెప్పగ భావింతూ ॥

ఘనవనజనలిన హలముఖ శుభరేఖల కలబూనినవి
జనపతితతిమణి మకుట విభాఝురముల నానినవి
అనుపమ(మ)తమసుమ సమభావశ్రీసంతటి నానినవి
తనయడ నిలుకడ దాల్పనివారల దాపును మానినవి ॥

కరిహరివృషభాది చతుర్విధసద్గతులను ప్రాపించె
సరసత శరణాగతజనులకు దాసద్గతి జూపించె
పరమతముల గూలిచి శ్రీపతిపరతను స్థాపించె
మరుపక మామక మానసతలమున మణివలె దీపించె ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అలశరరిపుముని వరశ్రీ నరసింహార్యులకనురక్తి
గలిగించిన మాయుర్లుగొండ శ్రీకాంతునికై భక్తి
ఫలియించిన మాశ్రీనివాస గురుపాలునకాసక్తి
గలుగ జెరించినవారలకప్పుడె కరగతమౌముక్తి ॥

45

కన్నులజూచుట యెన్నడో నాసామిని ॥
ఉన్నతకరుణా పెన్నిధియై నన్ను మన్నించియేలిన మాఅప్పలార్యుల ॥

తిరుమంత్రరసమానతిచ్చిరే శ్రీయఃపతి నెనయు గుణాళికి మెచ్చిరే
స్థిరముగ తమవైన తిరువడిఘళె మాకు శరణమటంచునొసగిన గురువరు ॥

భాసురగతి వలవేశిరే మావైనట్టి డోసములను విడదీసిరే
వేసారక నవవిధరీతులదెలిపి వాసికెక్కిన శ్రీనివాస దేశికులను ॥

గట్టిగమెడతాళిగట్టిరే నన్నెంతొ చేపట్టి దాస్యముతలజుట్టిరే
గుట్టువీడగ ఉర్లుగొండవాసునివలె గట్టిగ వలపులుబెట్టిన కాంతుని ॥

46

అతివరో మాయప్పలార్యుల దెమ్మా
ప్రతిలేని విరహము ప్రబలెనొ కొమ్మా ॥

మకరకేతను బారికిక తాళగలనా
శుకవాణీ ననుగూర్చు సుందరులె చెలియా ॥

ముందుముందు నన్నెంతో మురిపింపనేలా
చనువిచ్చి విడనాడ స్వామినీకు మేలా ॥

నాపాపఫలమేమో నాధుడు కలియ నన్ను
చేపట్టడిక ఏమిసేతునె చెలియా ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మా యర్లుగొండేశుడు మముల రక్షించు
వేయు విధములచేత వెలదీ ప్రియమగును ॥

47

కానవైతీ వారెవరో నేగానవైతీ ॥
కారిమారి సుతకరుణగల్గిన చెలీ
హారములోపల నణగియున్న వారెవరో నే ॥

మోమున చిదూర్ధ్వ పుండ్రమెరయగా
భామలనందర్ని బతిమాలెటి వారెవరోనే ॥

పంతముతో నొకకాంతను గూడుకో
వింతగ తత్పదచెంతను నిలచిరట వారెవరోనే ॥

కోమలి తోడుశ కాముని కేళిలో
సాముజేసియు మోవితేనెలానిన వారెవరోనే ॥

సారసాక్షిరో సంసారబంధములను
వారించేటి వరవరార్యులట వారెవరో నేగానవైతీ ॥

48

కాంత వేదాంతార్యులనె కనులగంటిని
వింతగ తిరువడిఘళ చెంతనుంటినే ॥

నిర్హేతుక కృపచే దాసుల నిర్వహించిరే
విరజరదరి జేరుటకు హితవొసగిరే ॥

ముదివిడుమని భుజములందు ముద్రలుంచిరే
కడుకృపచే తిరుమంత్రము కరుణనుంచిరే ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సరసమున ద్వయమునొసగి సంతసించిరే
కరుణతొ చరమార్థమున గారవించిరే ॥

మించిన కృపతోడ మిధునశేషముంచిరే
అంచితముగ పరమపదము వాంఛ దీర్చిరే ॥

నల్లబల్లిశౌరి తామై అవతరించిరే
చల్లగ కృపతోడ దాసుని కౌగిలించిరే ॥

49

కపతేర్చవే మాదేశికా అడియేన్ దాసిని ॥
జడమతియగు నన్ను యిడుముల బడునని
కడుకృపనుంచక కడకు ద్రోయుట తగునా ॥

అడియేణికఖిల రహస్యార్థములను
తడవేల సాయించుడి దాసుద కృపజేసి ॥

పంతగించి శ్రియఃపతితో వింతగా మీరాడినట్టు
పంతము చెల్లించు మీకాంత వేదాంతదేశికా ॥

అన్నిటికి మీరెయని యున్నదాసుని మనవి
చిన్నజేయకుమా నా పెన్నిధానమా దేశిక ॥

తిరుమలాన్వయభవ చరమశేషివిగావ
పరువడి నన్నుగావ పరమార్థ వస్తువీవ ॥

చక్రవర్తితాత దేశికసంబంధ నిత్యప్రభావ
వక్రతలణచి నీవానిగ చేసుకోవ ॥

18)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

50

మానసమున నెరనమ్మినదానా అనుమానమేమి ॥
దీనురాలనే నరసింహ దేశికమణి తిరుకళ్ళమిట్లు దిట్టమని యెరుగనైతి ॥

వాడునాపై కనువేసిననాడు యీడుజోడుతగునని దెల్పిరిగా
చూదగా మంగళసూత్రంబతి వేడుకలరగట్టి
నేడు యిదనాడ పాడిగాదు ॥

నేనా మీధునప్రబంధములలోనగాన చానా అనుమానము లేకను
మానుగా నాత్మాత్మీయములై లేను
తనవిని చిత్తముననేను బూనినాను ॥

బోటి శ్రీకృష్ణగురుమణికి సాటిమేటితోటి పరిపాటిగ జూడకు
సాటిలేరని వారికి చరమకూటమన
బోటి బోటి కేటికేటి మాటనోట ॥

51

మద్దేశిక ముక్తాహారమణిపతకమా మమ్మేలు యతిచంద్రమా
వద్దు నీవలిగితె ఓర్చియుండగలేను ముద్దుసూక్తులనాతో ముచ్చటింతువు రావే ॥

ఇకఇందరిలో నన్నొకనిగలాలించి సుఖముజేకూర్చవె సూరిజనాగ్రా
ప్రకటింపజేతుప్రభావమే నీదాసినింక విడువజాలను నీయాననమ్మవయా ॥

కమలసదృశమైకన్నులనింద నాశ్రమదీరగ చరమశేషీ చూడగదే
కమనీయా నీసుఖకంజాతములు జూపకుమతిగ భావింపకూడదు మాయయ్య ॥

భాసురకృష్ణమ్మ పేట పరగ వాసముజేసిగాసి చేబదలినకడజనులడాసి
వాసిగకల నౌషధములువారికిజేసి దాసులగానేలు దైవమునీవెకావె ॥

పన్నగస్తంభా ధిపట్టణ మతిపతి యుష్నరూపముదాల్చి యున్నమద్గురుని
మన్నించినా సుఖముంకలి నణగింపయున్నవారేకి నన్గన్నతండ్రివి కావె ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

భాగవతులు

1

పంతువరాళి – ఆది

తదీయపద సేవ భవదుస్తరాంబుధికి నావ
సదా శ్రీనివాస దేశికోత్తమ పదాశ్రయణ సంపదోద్దీపకం ॥

నిశాంతాదులందు శాంతదృష్టిని
వశాత్ములౌ మాదృశా గతికులకు ॥

శుభావహము మందభాగ్యులకు దు-
ర్లభంబు లీలావిభూతిలోపల ॥

అసాధుసంగతి నసార దుర్విష
య సాధ్యమతిగొనని సాధుజనులకు ॥

స్ఫురచ్చేతన స్వరూపమునకిదె
నిరూపకంబని తరించువారికి ॥

2

కాంభోజి–ఆది

గతిమీరె శ్రీభాగవత వర్యులారా
మతిలేని నావంటి పతితులను బ్రోవన్ ॥

దుష్టాత్మకుడ శిష్టదూషకుడ విషయ ప్ర-
విష్టచిత్తుడ నేనికృష్టజన్ముడను
అష్టాక్షరాఖ్య మంత్రార్థతత్వమునందు
నిష్ఠలేనట్టి పాపిష్ఠుడను శఠుడన్ ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దుర్మదమున ప్రవృత్తిధర్మమెరుగని క్రూర-
కర్మఛండాలుడను గర్వితుడను
శర్మదంబగు సదాచార్య సంబంధమే
నిర్మలంబగు మోక్షధర్మమని తెలియన్॥

కపటమతినెపుడు భాగవతాపచారములు
నపరిమితముగ జేసినట్టి నీచుడను
కృపజూడనొకటున్న సుగుణంబులే దడియేణ్ణి
నెపములెన్నగ శిక్షణీయుడను నాకున్ ॥

వేషభాషలెగాని యీషణత్రయముచే
దూషితుడనత్యంత దురభిమానుడను
శేషత్వ కైంకర్య శీలమెరుగని నాకు
దోషభోగ్యులెమీరు దొంకితిరి దరియై ॥

శ్రీశునకు స్వాతంత్ర్యశీలమెటులోయన ద-
యాశరధులై చేతఁశికద తేర్చన్
వాసిగను శ్రీమహాదేశికుల తిరువడిషు-
శే శరణమని బోధజేసి యేలితిరా ॥

3

కన్నులకరువుదీరగంటి శ్రీభాగవతుల కథలు నాచెవులనిండ వింటి
కన్నతల్లికృప నన్ను భాగ్యసంపన్నుజేయు నాపాలి పెన్నిధుల ॥

పొంగుచు ప్రేమతో వేంచేసి ప్రథమశేషికీ
మంగళా శాసనములు జేసి
సంగతిమీర ప్రసాపడి శేషమొ-
సంగి దాసుని దయంగనుచుండగ ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ముందు చిత్రకంబళమునందు వేంచేసి దివ్య -
చందన మలది మేనులందు
సుందరతరమగు సుమమాలికలిం-
పొందదాల్చి తాంబూలము వేయగ ॥

అల శ్రీశ్రీనివాస దేశికుల కరుణ నామీద
గలుగ జన్మమునకు సఫల
ఫలమిదెయనుచు విమలమణి దర్పణ
కలిత దివ్యమంగళ విగ్రహులను ॥

4 పున్నాగ

ఎంత ధన్యుడనైతినమ్మా దాసుని భాగ్యమేమని విన్నవింతునమ్మా
మంతనమున శ్రీకాంతదాసులు దయాంతరంగులై చెంతనిలిచిరి ॥

అపరాధములనెల్లనోర్చి నీచుడనని నెపములెన్నక సన్నిధిజేర్చి
అపరిమితానందాదిభరమునను విపులమైన తమకృప జూపుటకును ॥

హరిశఠగోప మౌనివరుల శ్రీభాష్యకార వరవరమౌని మద్దేశికుల
మెరుగులీను తిరుమేనునదాల్చిన అరయగ చందనమలరించుటకును ॥

ధనకామలోలుని నీచుని పర్వత్రయమున మనసులేని దురభిమానిని
ఘనుడగు యతిపతి కారుణ్యంబున తనువున నీరాజనములు గనుటకు ॥

5 ధన్యాసి - ఆట

భాగవతార్చన కన్నను మిక్కిలి భాగ్యము లేదమ్మా
ఆగమ సారవిదార్య వతంసు లిదేగతి యనిరమ్మా ॥

అతులిత చరమోపాయ పరులకిదె ఆత్మోజ్జీవనము
వితత మహాకలిదోష విదూషిత విష్ణురసాయనము

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

హతమతి దుర్విష యాహిసమాగమ మృత సంజీవనము
సతత తదీయారాధన పరులదె సార్థక జీవనము ॥

రాగముతో శ్రీభాగవతుల పరభాగత కొనియాడీ
భీగతులౌ శరణాగతులకు మీరేగతియని వేడి
త్యాగము లైహిక భోగములంచు విరాగముతో గూడి
బాగుగ నపురోభాగులదైన వియోగమునకె నోడి ॥

మానుగ నాత్మాత్మీయములను తదధీనత గావించీ
మానిత శేషత్వాను గుణాత్మ జ్ఞానము భావించి
మేనతి చంచల మౌనని దాస్య సమృద్ధియు గావించి
మానసమున శ్రీ శ్రీనివాసగురు మౌళిని సేవించి ॥

6 ఆనందభైరవి

మానవ రాక్షసులమ్మా అనుమానము లేదే వోకొమ్మా
మానిని భాగవతానుభవము మదిగానక వారిమార్గముల నెంచెటివారు ॥

ఘనులు హరిదాసులెందైనా మంచిగతితప్పి చనరెన్నడైన
చనిన మేలని అచ్యుతుని సమ్మతి నెరిగి కొనియాడకనువారి కొదువలెంచేటివారు॥

అపరాధముల నెంచవలదు చూడ
నెపమెవ్వరికైన గలదు
కృప సేయుటే సాధుకృత్యమనుచు దెలిసి-
న పిరాట్టిదాసుల నపహసించెటి వారు ॥

భగవత్ప్రపన్నుల తోటి మీకు
పనిలేదని యముడుసాటి
తగురీతి భటులకందరి కాజ్ఞలు సేయుట
మిగులదెలిసి తత్సమృద్ధి కోర్వనివారు ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వావిరిసు మహాత్ములైన
ఆళ్వారు లాచార్యులెందైన
శ్రీవైష్ణవులె లోకపావనులని తెల్ప
గా విని తద్వంచక మనీషులగు వారు ॥

నిశ్శ్రేయసానందపరులు, మోక్ష
నిశ్శ్రేణి దాన తత్పరులు
శ్రీ శ్రీనివాస దేశిక పాదపద్మము
లాశ్రయించినవారి నపహసించెటివారు ॥

7

తెలిసి నటించు మహాపరాధములు సతీలలామ, బుద్ధి
కొలది నీకాక వేళగలిగిన క్షమ జేసుకొనవెలేమా ॥

జయవిజయులు దైత్యవరులై పుట్టుటకపచారమేమి అతి-
రయమున వినతనందను రెక్కలూడ కారణ మదేమి
భయదతపస్వి దూర్వాసులు తరుముళ్ళ బడినదేమి శృత్యా-
శయముచెప్పక నుపరి చర వసుధర గూలి చావనేమి ॥

అరచేత మూకజన్మము యెత్తడా పార్థుదనెటివాడు కూర-
వరునికాకకు కాకమయ్యె తదీయ శేఖరుని జూడు
అరయగ గజమై జన్మించె ప్రద్యుమ్ను డనెటివాడు జియ్య
రురవుగా నాకసర్పమయ్యె తాళప్ప తాహూరినాడు ॥

ధృతి పౌండ్రకాది రాక్షసులు నాశనమొంది రెందుచేతను నిజ
ధృతిగల కురువంశము నిర్వంశమయ్యెన దెందుచేతను శత
ధృతి మీరి రావణ కంసాదులు జెడిరెందు చేతను శత-
ధృతి ముఖాదులకు విరూపులు గాగల్గె యెందుచేతను ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తిరుక్కచ్చి నంబిగా రనుభవించిన గతితెలియరాదా తిరు-
కురు హప్పిరాను కంటిన తాపజ్వరగుణ మెరుక లేదా
నెలత్రస యాను భట్టరు భంగపడిన చోటరయరాదా యతి-
వరునిపై ప్రేమ ఆచ్చాన్ పొందినదతి భయముగదా ॥

చెలువుగా భాగవతుల కిష్టకృత్యములు సేయవమ్మా పాలు-
మాలితినైన వారియందు అనిష్టము మానవమ్మ
మేలొందగా తెన్నరంగం పొన్నడిగూడి మేలుగావమ్మ
లోలాక్షి పరవస్తు రాయుడు నినుడాయ నేలునమ్మ ॥

8

ఎంత దయాళులు భాగవతోత్తము లేమని వినుతింతు
సంతత రాగద్వేష విరహిత స్వాంతుల సేవింతు ॥

బలవ దఖిల చేతన దేహాత్మ భ్రాంతి నివారకులు
కలుష సముదయాస్పగా సంసృతిసాగత నంతారకులు
సలలిత నిగమాంతోక్తి సరణి శ్రీ శమతోద్ధారకులు
అలఘుతరధృతి సాపరాధ జనతావన భారకులు ॥

రూఢిగ ప్రపదన పరులకు ప్రాప్యవిరోధిని రోధకులు
గాఢవిరక్తిని తత్వత్రయమార్గ సమారాధకులు
గూఢరహస్యత్రయ పర్వత్రయ గుణగిణ బోధకులు
మూఢజన మనోమోహ మమత్వ విమోచన సాధకులు ॥

అధిగత పరమార్థభువి పరతత్వార్థ సమర్థకులు
మధుమథన సుధామధురతర కథా కథన స్వార్థకులు
అధరిత మృదుల విబుధ పవిధిభవ ప్రథమ పదార్థకులు
అధిగతపర శ్రీనివాస గురు దాస్యార్థ వివర్ధకులు ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

9 శంకరాభరణం - ఆట

ఏలనే భాగవతుల పరిభవ మీలాగు జేసెదవయ్యో ॥

జాలరో వైనతేయ వృత్తము నేంగలిపి జాళినిలిపి మరిమరి ॥

పసరములన తమ పసదెలియకజెడు వసునరేంద్ర దుర్వాసుల నెరిగియు
పసగల నాదెసమసల దాల్పమని కొసరి కొసరి మానసమున విసువక

పరుని కధికులని గురుని కిసములని పరము జేరుతరి ప్రాప్య భూతులని
చరమ చరమ గురు చరణ శరణులని అరశియరశి మరి పరిపరి విధముల ॥

అలరు దేవరాజార్యుల విభవము గలశి పాడుచును గంతులిడకత
త్కలుషజన్మ వృత్తులె రక్షకమను పలుకులెల్ల తుంగల ద్రొక్కుచు నిషదేంనే ॥

10

భాగవతులెంతొ పరమ భాగవతులమ్మా
రాగమున భువిసాపరాధులను బ్రోచు శ్రీ ॥

జగతిపై సకల దుర్జన వినాశము లార్వమున సాధురక్షణను గత భావమునన్
అగణిత స్వేచ్ఛా సమాత్త విగ్రహుడనుచు
భగవదవతార వైభవము దెల్పిన పరమ ॥

అరసి సురనరతిర్యగాది లోకములను నవ
తరణ మొనరించి తత్తదను గుణ వృత్తిన్
కొరతలేనట్టి యా వరుని అవతారములె
శరణమని వేదములు చాటిన విధము తెల్పు ॥

తమకు తత్సుగుణ దోషములు పాదేయమని
సమత నలచెడి సిద్ధ సాధనులకు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అమృత పదగతి దృఢమని శ్రీనివాసగురు
హిమకరుని యాజ్ఞ యెరిగింప వెలసిన పరమ ॥

11

కేదారగౌళ - ఆది

ఆనతిచ్చెను నారాయణుడె శ్రీభాగవతానుభవము దెలియ -
దీనమానవులకు మానితమోక్షనిధాన విజ్ఞాపరిదానా తత్పరులని ॥

హతబంధురత భక్తాతతిబాంధవుడను యాశ్రితుచే సర్వవిభాభి
మతమద్బాంధవులు స్వతముప్రాణాత్మలోచన సన్నిభులు దాస్య
రతులే నామతికెపుడతి మాత్రప్రియులని ॥

ధరవృత్తకుల విద్యావిరహితులైనను
కరుణచే కైంకర్యపరులాను విడను
వరదాసారస నాగ్రావాసనై యున్నది
సరస పదార్థభోజనము సేయుదునని ॥

వనజాక్షుడాత్మ సేవక వైభవముదెల్ప
విని కొందరజ్ఞానులు విష్ణుదాసులను
అనిశము దూషింతురదియేమో తెలియరా
దని పల్కె శ్రీనివాసార్యా దేశికమణి ॥

12

మోహన ఆట

శ్రీవైష్ణవులె ఘనులు సుజ్ఞానవశీకృత హితజనులు
దేవుడు లక్ష్మణదేశికుడిది దెల్ప
దైవతజ్ఞులకన్న తనకన్న హరికన్న ॥

నిజజననియతరక్షకులు గురుభజనా నిరోధిశిక్షకులు
అజహదాత్మాత్మీయ వ్యయసామ్య సరణులు
వృజినహరణచరణ వినయాభరణులు ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

జననాద్యుపాధి నిష్కర్షములేదు స్వాత్మసమర్పణోత్కర్షము
దినదినవృద్ధిగాంచును హరికాత్మ జీ-
వనబంధుభావము దనరిన సదయులు ॥

ఘనశ్రీనివాస దేశికుల పాదవనరుహభక్తిమైబొదవ
తను పోషకులు భోగ్యతములు నుత్తములిక ॥

13

ఆనందభైరవి – రూపకం

చాలా ధన్యులమైతిమమ్మా
భాగవత పాదధూళీ మనకు లభించెనమ్మా
దీనిప్రభావము దెలిసి భక్తిపద
రేణుముని తదభి దానముగనెనట ॥

హరికన్నా వీరలేఘనులనుచు
నిరంతరము పరకాలముని పూజనమిడుచు
పరిణయాప్త శ్రీహరులదోచి భా-
స్వర భాగవతార్చనము జేసిరట ॥

ఇనుము స్పర్శవేదిని సోకి
కనకమైనట్లు జనులు వీరలపదిరజము దాకి
మును నొనరించిన ఘనపాతకముల
వెనకద్రోలి పావనులయ్యేదరట ॥

నరకాయాతన మనకు రాదమ్మా
వైకుంఠపురము కరతలామలకమైనదమ్మా
గురుతుగ వెంకటగురుమణి వీరల
చరణములే యాశ్రయమని బలికిరి ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

14 పున్నాగ - రూపకం

దాసానదాసునిగా నన్ను దయను కటాక్షించ దీ
భాసితాగుణులగు శ్రీభాగవతులార మీ ॥

తవిలిచక్షురాగోచరా దైవము గనజాలను
వివిధ సత్కర్మములు గావింపలేని బేలనూ
భవదాంఘ్రులే ప్రాపకమని బట్టి తినకతూలనూ ॥

నాకన్న పరమానీచునే లోకమున గాననూ
ప్రాకృత భోగాశలిప్పటికిని నేమాననూ
నీకృప నిర్హేతువ నమ్మితిని ధైర్యముననూ ॥

జనని చంటిపిల్లకు రోగనివృత్తికి చేతకూ
మొనసి దుస్తరౌషధసేవనము సేయుచాడ్పునా
నెనరునామము బ్రోవగ మేదిని బుట్టిన స్వాములు ॥

ఎరుగకుండిన దేశికావరుని జేర్చుధన్యులూ
గురుసంగమొక్కటె జూచి గూర్చుకొనెడు పుణ్యులూ
పరితాపమప్పుడు పరాస్పర బోధాగ్రగణ్యులూ ॥

కారుణికులు మీకన్నగల్గరని కోరితి
ధీరులు శాంతులు వారెదిక్కని దరిజేరితి
మీరు దోషాభోగ్యులని మెచ్చి గోష్ఠిదూరితి ॥

ఎంతనీ దేవరవారి మహిమలు వర్ణింతునూ
స్వాంతమున మిమ్ము భగవంతుగా భావింతునూ
సంతతము వెంకటగురు కాంతుగా సేవింతునూ ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

15 ముఖారి - ఏకతాళ

కొదువాలేదమ్మ పరమాపదము
భాగవతదాస్యమిదియే శేషత్వాస్పదమూ ॥

ముదమున నిజగురు మృదుపద సరసిజ
మధుమధుపాలిత హృదయులకెన్నడు ॥

భూసురవర్ణులైనాగాని విష్ణుసంబంధులై
సాధనాంతరములు మాని వైష్ణవులనగ సాధుసంగతి యేపూని
భాగవతోత్తముల దాసులైననే మేలగునని
మోసము యభిజనవాసనగల జగ
తీసురత్వమని తెలిసినవారికి ॥

మునినాధావర్ణులయి జన్మించి
స్పర్శానేదిచే ఇనుము సువర్ణమగుట గాంచి
భాగవతోత్తముల కనురూపాదాస్యమే లాభించి
జాతి దోషాదులనూ బాసి పరిశుద్ధులై మించి
యనిశము శ్రీశకటాక్ష పాత్రులగు
ఘనులను సేవించిన ద్విజవరులకు ॥

కోరికలాసగి సువివేకమున
శ్రీవైష్ణవాపచారామాత్మా కరణత్రయమున
నంటక వారిజేరియను వర్తించి ప్రేమమున
భయభక్తులుగలవారై నమ్మికతో భావమున
ధీరతమము కడతేర్చి తదియ్యులె
భావకులని నిర్భరులగువారికి ॥

మానసమున శంకవద్దు
స్వదోషాను సంధానమున భయము కద్దు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అయితేమీ ఘటకులూని యభయమిత్తురే ప్రొద్దు
పరదోషాను సంధానమెన్నడు చేయవద్దు
శ్రీనివాస దేశికమణి మహదభి
మానమె గతియను మనకెన్నటికిని ॥

16 ఆనందభైరవి - ఏకతాళ

భాగవతాపచారముకన్న నెన్నగ పాపము లేదమ్మా
నాగశాయి తానె నక్షమామియని
బాగుగ ధరతోడ బల్కెగాదె మున్ను ॥

అంబరీషునకు తానపరాధమొనరించినట్టి దూర్వాసముని
డంబము దొలగి జడల్ విడగాను జ
గంబుల దిరుగుచు గాంచిన గతిజూడు ॥

పరమపదంబున భాసిల్లుచుండిన పరమభాగవతులకు
పరుషతచేసి శాపమునొంది హరిపార్శ్వ
చరులబొందిన దైత్యజన్మాయాసము జూడ ॥

హరిభక్తి దీపితుడైన ప్రహ్లాదునకాయాసమొనరించి
ఖరమతి కాంచనకశిపు దైత్యుడు బడ్డ
గురు పారిభవమూ గన్గొనగ నెన్నటికిని ॥

శ్రీకృష్ణసఖుడై వసించు పాండవులక క్షేమమువడిజేసి
యాకౌరవేశ్వరుడన్వయాంతము నొంది
శ్రీకి బాసి తానశించిన గతిజూడ ॥

కౌశికవంశ ప్రకాశ వేంకటదేశికులె వీరై
శ్రీశపదాబ్జ ద్వయేప్సిత హృదయుం
జేసి మనల రక్షింపుచునుండిరి ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

17 ఆనందభైరవి - ఆది

భాగవత ద్రోహమమ్మా యెంత పరమై కాంతిని జెఱచు కొమ్మా
ఆగమోక్తముగ నలిప చేయువేయు లాగునోములనొక్క అంకు చెరచినట్లు ॥

గురుపరుడొక చెట్టబట్టి యింపరయు తానొక చెయ్యిముట్టి
కరుణింపుమని యెంతో వురుషకారము చేయ
హరివైష్ణవద్వేషి సలగిపడ దన్ననట ॥

భగవదపచారముజేసి దుష్టభావముచే నిందమోపి
అగణిత కుంభీ పాకాది నరకయోగ్య
లగు శిశుపాలాదులహహకడతేరిరి ॥

దేశికానిష్టము జేసి రంగదేశ వర్తిక విషముబోసి
ఆ సూర్యాగ్రహపాత్రుడగు నాలూరానుయమ
పాశబద్ధుడుగాక ఫణి తిరునాడేగెను ॥

ఎన్ని వేదములను విన్నా మరి ఎన్ని శాస్త్రములను కన్నా
మున్ను వైష్ణవులకు మోసముజేయు ఖలు-
డెన్నడు కడతేరు వృత్తాంతము లేదు ॥

ఘననారసి హ దేశిక గురువేంకట గురుసూక్తులు జేరి
మనమందరము చాలమననజేయ పెద్ద
యనలమునుము వైష్ణవాపచారమెపుడు ॥

18 సావేరి - ఆది

బహుభగవత్కృపా పాకముచేగాక శ్రీ
హరిదాస సన్నిధి లభించునా
యిహలోక సుఖము లెంచక మోదా
వహ వైష్ణవసేవనమె సేయుడీ ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

బహుఘన పరిమళ సంకలిత శ్రీఛం
దన సారవిలేపనమె సేయుడీ
తనివిదీర గంధవడి భాగవత
తనువులందు సాదరముగ జల్లుడీ ॥

చామంతులు విరజాజులు మల్లెలు
శ్రీమన్నవ తులసీదళముల్
కోమలతరముగ గూర్చి మాల్యములు
స్వాములకు దృఢాస్థ సమర్పించుడీ ॥

నాగవల్లి కానవ్యదళంబులు
పూగీఫల కర్పూరములు
బాగుగ గూర్చిన పటుతాంబూలము
లాగ మోక్తముగ నార్యులకియ్యుడీ ॥

శ్రీశ్రియఃపతులంజిగిని దగుభగవ
దాశ్రితబింబములరసి ప్రభామిశ్రితకనకామేయముకురముల
విస్తృతముగ ముఖవీధిని బట్టుడీ ॥

వ్యంజనంబులుగొని వైష్ణవులకు సౌ
ఖ్య జననముగ శీఘ్రముగ వీచుడీ
గజిబిజిలేక వేంకటగురుడే త
త్సుజన రూపముగ శోభిల్లెననుడీ ॥

19 **హిందుస్తాని - ఆది**

స్వాముల దాస్యము సేయుటకన్నను సాధనమేమమ్మా ॥

తామరసాక్షుని శాసనమునను
పామరకోటిని ప్రోషణనించిరి ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

భాగవతాళికొనర్చు నపరాధము బాయగరాదమ్మా
భోగములీశుడు వీరిముఖంబున బొందుదురె కొమ్మా
యాగములన్నియు జేసిన పుణ్యము వేగమే నీకు సుఖించిననబ్బును ॥

ద్వాదశ పుండ్రములద్భుతముగను దాల్చియున్నారమ్మ
పాదుగశంఖ సుదర్శనచిహ్నాల భాసిలుదురమ్మా
వేదము ద్రావిడసూక్తి పఠింపుచు మేదిని బావనమే భరింతురు ॥

క్రూరులు దూషణసేయుచునుండిన కోపము లేదమ్మా
యూరకె మంత్రరత్నంబు బఠింపుచునుందురోయమ్మ
శౌరికథామృతసారము గ్రోలుచు భూరికృపాతిశయంబున నుందురు ॥

పాపిని నన్ను బిడాలెశిశుగతి బాయక బ్రోతురమ్మ
యేపుగ భ్రమరకీటకసంగతి నేలుకున్నారమ్మా
ప్రోపుగకౌశిక, వేంకటగురుడేరూపముచేత విభాసిలుచుండిరి ॥

20

యతిపాతి మతమే సుమతమాని శ్రీ భాగవతుల సేవే కర్తవ్యము
ఆత్మలకెల్ల హితువైన భోక్తివ్యమూ
వితత దైహిక సుతసతీ గృహగతులరై చెడుమతులరగుటకు
గతమ తెలియని గతికి జనకుండతుల వాత్సల్యాదిగుణులని ॥

అచార్యులే దైవమని సూక్తి సాయించి ధీచతురమీరగా మనకుండు దుష్ట దు-
రాచారములు దీరగా చూచి పరమార్థోచితులగాజేసి తత్సంబంధ కైంకర్య-
చరణులు జేశి
మన నిజలోచలోత్సవమే నొనర్చెటి ॥

అందమైన చరణ శరణేందీవర సన్మరందాము కృపజేతురూ ప్రణవాస్యం॰

19)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

బందీసీగా జూతురూ యెందుగనని పదార్థమును తామిందు గలదని సాం
ప్రదాయార్థేందు కళలచే మనమదినిగల సందుమానిపి సరణిదెలిపిన ॥

పనిబూని తగ నల్లబెల్లి గోపాలస్వామినిగూడి చేతనుల రక్షణ సేయు
మనివేడు అభిమానులా అనుమతిగ వర్తించదగు మనయాత్మలకు భవభయము
లేదిక
చను వునను పాల్ద్రావుమని మనసందు నాతని పొందుజూపెను ॥

మనిబూని తగ భారద్వాజసగోత్రి సంజనిత కృష్ణమాచార్యుల రక్షణ సేయు
మని వేడు అభిమానులా యనుమతిగ వర్తింపదగు
మన యాత్మలకు భవభయము లెంచక ॥

21

అడియేణ్ణి శ్రీ భాగవత వర్యులారా
పుడమిలో మీరు సత్పుణ్య విశేషులు ॥

కడుముదంబును కలిగె మీప్పుదు పదములకు దాసోహమిడెదను
జడసమానపు మూర్ఖుడను నాయెడ కృపనునిడి యేలుడిక మీకడియేణ్ణి ॥

తిరుమంత్ర ద్వయనిష్ఠపరులు మహాభోగ్యులూ
పరమార్థమునుగన్న పరమ పావనులయ్య ॥

ధరణిలో మీదర్శనము శుభకరము పతితుని భాగ్యమహహా
దొరికితిరి యీ అడియేణ్ణికి మిము మరువజాలను కరుణనేలుడి ॥

రామానుజులవారి ప్రేమాతిశయులూ, సామాన్యమా మిమ్ము నామదివర్ణింప
స్వామియెంబెరు మానారెయని సారెసారెకు నుడువుచును తిరు-
నామకాలక్షేపమును ప్రతియామమున జరిపేటి ఘనులు ॥

ఉదయాస్తమ (య) ములం దుడయవరుల సేవ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మృదువైన ఆచారముతోజేయు స్వాములూ ॥

అధికముగ పెరుమాండ్ల తిరువారాధనలు తళిహారగింపులు
కుదురుగను జరిపేటి కేవల సదయ భాగవతోత్తములు మీకడియేణ్ణి ॥
చందన వరగోష్ఠి బృందావనులుమీ (రు)
సుందరాకారులీ మందమతి నేలండి ॥

అందముగ మీదివ్య చరణారవిందముల నర్చింతు వైష్ణవ
నిందితుని మహాదోషకృత్యునియందు నాగతి మీరెయిక నీకడియేణ్ణి ॥
వాసిగ శ్రీ శ్రీనివాస దేశికుల దాసానదాసుణ్ణి దయజూడుడిక మీరు,

దేశికులసరి వారు సర్వాశేషికత్రిప్రియ వైష్ణవుల్ తమ-
దాసులకు దాసానదాస దాసదాసుడాను మన్నింవుడిక మీకడియేణ్ణి ॥

22

తదీయ్యులే మాపాలి దేవులని తలచితి భువిలోనన్
మదీయ్యాగముల కడకు ద్రోలినెమ్మదిందలచి బ్రోచునట్టి వారలు ॥

ద్వయార్థరసమే ప్రియంబనుచు మాభయంబు మాన్పిన దయాసముద్రులు
దయాళులై భక్తియోగమతి దుష్ప్రయాసమని దెలిపి యేలు తండ్రులు ॥

అపారకృపచే స్వపాదపద్మములు పాయమని జగ
దపాయ సంకలిత పావన రాజిపావకులు లో-
క పావనులు ముక్తిపాదు గొలిపెడు ॥

స్వరూప ధర్మము నిరూపించి కరిగిరీశు గుణములు భరించిన ఘనులు
పరావరజ్ఞులు చరాచరముల నితరేక్షణాధుల తరింప జేసిన ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

23

పరమ భాగవతార్య వర్యులారా వినుడీ
దరిజేర్చుడిక నన్ను దయతో మీరిపుడూ
దురవగాహమగు సంసరణ సాగరములోబడి మీదుగానక
మొరలుచుంటి నుపాయనౌక తెరగుచొప్పున దీసిబ్రోవుడీ ॥

క్రూరచిత్తుడనీ వేరుశాయకుడీ
కారుణ్యరసపూర కలిత భావము బూనీ
ఘోరదోష వికారతామస హారములనెడ బారదోలియు
భూరిపావనజేసి మీకడ జేరబిలచుకొనుడి మ్రొక్కెదా ॥

ఎటులైన మీ దాసునిగా జేసుకొనుడీ
ఘటితంపు నవకీటకము నొక్క తుమ్మెద
చటుల నిర్భరవృత్తిగైకొని చని తనగృహమందు జేర్చుకో
పటుతరంబుగ ఝుమ్ముమని తమపగిది జేసుకొనంగ లేదా ॥

నలుగురిలో జూడనగువ శాయకు మీ
వెలలేని యాపద తగిలె నెమ్మదిలోన
కులుకుచును కడుదాస్య నెరవుకొలధి మిమ్ముదలంచినందుకు
చెలగి యాబెడిదంబు మాన్పి ఇలగ మోక్షపదంబు జూపుడీ ॥
ధరం

ఎందూడపైనున్న కలుషంబు నాకి
కనికరమున పాలుగలయా జేపుచుదాని
దనిపి దుష్టమృగములు జేరని పనికి పాల్పడు ధేనుకైవడి
అనిశమ్ము నన్ను యేలుకోగలరని మనంబున నమ్మియుంటీ ॥

అపచారములు జూడలరయగా నీక
కృపయుంచి పోషించుకొనుడీ తల్లి సుతుండు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చపఁబుద్ధిచే నగ్నిపైఁ జను ఆపరవృత్తిని మాన్పి గైకొను
యుపమరీతిగ గాంచి మామక నెపములన్నియు సహింప వేఁడుచుఁ ॥

ధరణి వాధూల గోత్ర పవిత్రులైన
నరసింహదేశిక నాయకేంద్రుల దివ్య
తిరువడిత్తామరల సన్నిధి సిరులకీప్పద జ్ఞ యమూనిన
పురుషకారులు మీరలెయని యఁడుగసు ప్రార్థింపుచుంటి ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శ్రీవైష్ణవులు

1 ఆనందభైరవి - ఆట

తల్లిమాకు శ్రీ యిందిరా కన్నతండ్రి గావలెను శ్రియఃపతీ
ఎల్లభాగవతులు యింపయ్ని బంధువులు
కల్లగాదు మాయిల్లు పరమపదమూ ॥

గురుపరంపర మాసంస్యమూ, కామక్రోధము లణచుటాచారమూ
చరమశ్లోకార్థమె విరివిగ మా జపము
గురుడె శ్రీహరియనె గురుతు మాకు వ్రతము ॥

దాసత్వమే మాకు కులము, దాస-
దాస కైంకర్యమె ధనము
ఈసచరాచరమెల్ల తృణప్రాయము
వాసిగ వైష్ణవ దాసులకు దాసులము ॥

గురుచరిత్రమె శ్రీభాష్యమూ, మాకు
పరతంత్రములెల్ల దూష్యము
వరచక్రవర్తి శ్రీతిరుమల (సింగరార్య) గురుడై, న-
న్నిరవుగ నేలిన యతిరాజె దైవము ॥

2 ఆట

ఆత్మసంరక్షకు లాచార్యులని వారి నాశ్రయించవే యీ
ఆత్మకడతేరుటకని వారి నెదనమ్మి అడిమసేయవే ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కైంకర్యమే ముక్తికారణమని మది శంకలేక సేయవే, అ-
హంకారమున ఆత్మహాని సేయునని అణగి సంచరించవే ॥

శేషత్వమే ఆత్మపోషణమన్న విశేషమెల్ల దెలియవే
దూషకులకు ముక్తి దూరమనుచు నమ్మి రోషముడిగి తిరుగవే ॥

పన్నగధరలో ప్రపన్నులె ఘనులని యున్న మాట నమ్మవే
అన్నదమ్ములు తనయులన్న మాత్రమెకాని ఆభాసంబంధువులే ॥

ధరలో శ్రీభాగవతవరుల సేవకన్న పరమార్థమిక సేడిదే
గురిగల్గి వారల చరణసేవజేసి విరజ దాటగోరవే ॥

పరచక్రవర్తి శ్రీ తిరుమలార్య గురుని పదములె ప్రాపనుచు
సదమల మైనట్టి సద్భక్తి తోడుత ముదమున సేవించవే ॥

3

ఏలాగు దొరకేని ముక్తి, నీకు యేల సంసార మాసక్తి
వాలాయముగను శ్రీవైష్ణవోత్తములకు
మేలిమి దాసివై మెలిగి తిరుగకున్న ॥

పంచసంస్కారివిగాకను దురిత
సంచయ మేలాగు మానును
వంచనలేక శ్రీవైష్ణవ సంబంధ
మించుక దొరకునయంచు దలచకున్న ॥

గురుడె శ్రీహరియని మనమున లెస్స
గురిలేక సద్గతి దొరుకునా
పరమ భాగవతుల పంచను దాస్యము
ఇరవంద జేయుట పరమార్థమనుకోక ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వరదుడౌ శ్రీ చక్రవర్తి సింగర గురువరు పాదభక్తి
పరమ పదంబని పరిపరి విధముల
గరిమెతో నమ్మికగల్గి యుండకున్న ॥

4

భగవద్భాగవతాచార్యుల నెడబాయ కుండవలెను
పగలు రేయు యతిపతి దాసులతో పాడియాడవలెను ॥

ప్రాచీనంబగు దేహవాసనల పారద్రోల వలెను
వాచకమున ముప్పిరి ద్వయమనిశము పఠియింపగవలెను
వాచామ గోచర వైభవులగు యతివరుల జేరవలెను
ఆచార్య భాగవతాచ్యుత దాస్యంబమరి యుండవలెను ॥

అనిశ మచ్యుతాచార్య భాగవత ఐక్యత గనవలెను
ఘనచరమ రహస్యార్థనిష్ఠ నిష్కర్ష దెలియవలెను
ఎనిమిది తిరువర్ణములో పదములు యెనిమిది గనవలెను
ఎన్మిదో పదార్థమున త్రికరణంబెనసి యుండవలెను ॥

జరమ షడ్విధుని పరమపదాఖ్యుని శరణమొందవలెను
దరి రే చేతనుడు జేసెడిది యెరిగి యుండవలెను
నరహరి లక్ష్మణ శ్రీనివాస గురువరుల జేరవలెను
అరసి ఇహము నందుండి మోక్షసుఖ మనుభవించ వలెను ॥

5

శ్రీమతేరామానుజాయని పలుకని జిహ్వాయేలనే
ఆరూఢిమీకు ప్రదక్షిణసేయని అంఘ్రులేలనే
చేరి యేవేళ మీదాస్యము సేయని చేతులేలనే
కారుణ్యనిధియైన మిమ్ము సేవించని కన్నులేలనే ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చతురలమైనట్టి మీ చతురక్షరికన్న జపమదేలనే
సతతము 'నూత్తందాది' పఠించని చదువులేలనే ॥

వినయముతో మీ చదువులు విననట్టి వీనులేలనే
ఉనికికి శ్రీ పెరుంబూదూరు గానట్టి ఊరదేలనే ॥

కృతకృత్యులైన మీ దాసులు లేనట్టి గృహమదేలనే
అతివేడ్కతో మీకుశేషముగానట్టి ఆత్మయేలనే ॥

అనిశము మీకు సమర్పణ సేయని అశనమేలనే
పనిబూని మీ పంచబడియుండని పరమపదమదేలనే ॥

6

చక్కనిద్వయనిష్ఠ సంబంధపరులతో సరసమాడుటెన్నడో
ఎక్కువైన మిధున కైంకర్య పరులతో యేకమయ్యే దెన్నడో ॥

మూలమంత్రము దెలిసీ ముక్తికాంతనుగూడి మురియుచుండే దెన్నడో
నాలుగక్షరముల కీలుదెలిసి వానిమూలము గనుటెన్నడో ॥

అష్టాక్షరియందు అమరిన ప్రణవము యిష్టమయ్యే దెన్నడో
శిష్టసదాచార్య శ్రీపాదతీర్థము స్వీకరించు టెన్నడో ॥

కారణాచార్యులై కరుణబూని ఆత్మ కడతేర్చుట యెన్నడో
భారంబు సంసార బంధనంబులుమాని భావము గనుటెన్నడో ॥

దేశికులందరిని యాచించి తమలోన దాసినయ్యే దెన్నడో
వాసిగ తిరుమంత్రద్వయ చరమార్థము వాసనగను టెన్నడో ॥

పరమపదంబున పవ్వళించియున్న పరమాత్మ గనుటెన్నడో

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పరమాత్మలైనట్టి శ్రీలక్ష్మణార్యుల పంచజేరుదెన్నడో ॥

7

ఏటికి దాపురమాయెనే యీలాటి మొగడు
ఎక్కడ దాపురమాయెనే యీలాటి మొగడు ॥

ఏటికిదాపురమాయె బోటిరో యిపరీతమేమో
సూటిగా స్వాముల సేవ మాటిమాటికి సేయమంటాడేటికి ॥

ప్రొద్దుప్రొద్దున లేచుకుంటాడే ఆయాల్లనుంచి
సుద్దులేమో సెప్పుకుంటాడే మెదనిండపూసలు
అద్దులేనివి యేసుకుంటాడే యిదేమంటే
రద్దులేటికి వలదనంటాడే యీయిపరీతమేమో
ముద్దుగుమ్మరొ నీకునాకు మురిపెము గావలశితె
ముద్దుగా తద్దాసుల కేప్రొద్దుదాసిననుమంటాడేటికి॥

జాసకారుల దలచుమంటాడే సంసారమందు
ఆసలేటికి యిడువుమంటాడే శ్రీవైష్ణవ
జాసలేమొ నుడువుమంటాడే సాములతోటి
దోసకారి ననుమంటాడే యీయిపరీతమేమో
ఖాసురాంగి దోసకారి యాసములు యిడువుమంట
నీసకమయినట్టి దాసరి యాసములు దాల్చుమంటా డేటికి ॥

దిక్కు శక్కరాంత మంటాడే ఇతరులకు
మొక్కలిడ వలదనంటాడే యేనాడైనా
పెక్కునోము లెందుకంటాడే ఆరాధనంట
మక్కువతో సేసుకుంటాడే ఈ పైత్యమేమో
తక్కులాడి ! చరమార్థదాయకు తాసింగరార్యు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

లెక్కవని మదిలో నన్నెపుడు తలచుకొమ్మంటాడేటికి ॥

8 భైరవి—ఆట

ఇతరమతములందు యిచ్ఛపుట్టదు విష్ణు
మతమె మాకు సమ్మతమైనది
పతితరక్షణకు యీక్షితి నవతరించిన
యతిపతిదాస సంగతి సత్సంగతి మాకు ॥

వాదములకుబోము వైష్ణవోత్తముల సం
వాదమే మాకతిమోదము
వేదగోచరుడైన విష్ణుసంబంధుల
పాదపద్మములందు భక్తి పరమ పదము ॥

పుడమిలోపలబుట్టి పురషార్థమెరుగక
నడవడి హీనుల నుడువబోము
ఉడయేసు దాస్యమె యుచితమనుచు దెలసి
నడవడిగలవారి నాశ్రయించినాము ॥

అపచార భోగ్యులై నట్టి రామానుజ
కృపకు పాత్రులనెల్ల గొలిచెదము
విపరీతముగను శ్రీవిష్ణు సంబంధుల
కపకారులగువారి నాశ్రయించ బోము ॥

సారమలేని సంసారమందున నిః
స్సారమనుట మావిచారము
కోరికలేదని గురుడె శ్రీహరియని
మేరమీరము భాష్యకార దాసులము ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ధరణిలో గురుపరుడె దాతద్వైపమని
గురిగల్గువారలే గురుస్వాములు
వరచక్రవర్తి శ్రీ తిరుమల గురుడె శ్రీ
హరియని మనమున కరణత్రయములందు ॥

9 శుద్ధకాంభోజి

ఏమి సత్యముజేతు యీమతం బెక్కువని
ఇందరిలో నిజముగను
రామానుజార్యులే ఆత్మ రక్షకులనుచు
తవిబాసలు జేతునా ॥

వేమారు గురుడు మా రామానుజార్యులని
వేదముల బలికింతునా
రామానుజార్యులే రంజిల్లు హరియనుచు
రచ్చలోనే నిల్తునా ॥

తగచక్రలాంఛనమె తరుణోపాయమని
తల వుత్తరించిత్తునా
వేగమే ఆళ్వారు విరజ దాటింతురని
విషమయ్ను భుజియింతునా ॥

భాగవత శేషమే పరమ జీవనమనుచు
పరమాత్మ బలికింతునా
ఆగమములన్నిటను హరిభక్తి యెక్కువని
ఆశరీరి బలికింతునా ॥

హరియించు పాతకము ద్వయమంత్రమే యనుచు
అనలములో నేజొత్తునా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

స్థిరముగా మోక్షమ్ము తిరుమంత్ర మేయని
దేవుణ్ణి నే ముడుదునా ॥

తెలగి చరమార్థమే చేరి యిహపరమనుచు
శేషాహి బలికింతునా
చెలగి శ్రీకృష్ణదేశికులు నన్నేలిరని
చెయ్యెత్తి చాటింతునా ॥

ఆ మాధవునిదాస్య మది పరమపద మనుచు
అబ్ధిలోనే నిలుతునా
ప్రేమతో భాగవత పాదజల మమృతమని
పృథ్వితో బలికింతునా ॥

బాగుగా శ్రీ భాష్య పద్ధతియ పరమనుచు
భారతిని మెప్పింతునా ॥

10 రేగుప్తి - ఆది

ఎందుకే వైష్ణవద్వేష మెందుకే
మందయానరొ అసురయోనుల
యందు సతతము వైచివారల
డెందమున మరి దలచనని మన
ఇందిరా సఖుడనగ వినివిని ॥

కడతేరుటకు వారి కరుణజాలినట్లు
చెడుటకు నపచారత్రుటి జాలుననియు
జడుల దోసములు నుడువ వైష్ణవము
సడలి యెంతవాడైన యిడుముల బడుననియు
తడవు జెందక దగ్గ పటము వడువునను తన

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

 Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మెడను జన్నిద మెడతెగని పశుచర్మమగునని
తొడరి పల్కిన సూక్తిని వినివిని ॥

అపచార జ్ఞానార్థమని కొంగుముడి వేసి
ఉపము తొడలుచు నుండిమి యనియు
అపరాధి కరణత్రయము ధారాపూర్వక
మపహరించిన యా నెపము మానిచి రనుచు
ఉపశమింపక వైష్ణవుండొకదపుడె కాకం బయ్యెనని విని
అపరిమిత పాతకము దూషణకన్న లేదనే సూక్తి వినివిని ॥

కులగోత్రములు లేక గుణహీనుడై యెంతో
ఖలుడై నగాని రక్షకుడనలేక
బలిదంపు వాగాడంబరముల దూషింప
కులజుడై నను చండాలునికి నధముఁడనియును
సలలితంబుగ దేవరాజస్వామి సంబంధుల మహత్వము
దెలిసి నీదగు దురభిమానము తొలగి బ్రతకగ వలెను నీకిక ॥

11

ఇదిగోనమ్మా పరమపద మదుగోనమ్మా
ఇదుగొ ఇదుగొనమ్మ ముదమున యతిపతి
పదపద్మముల సేవ వదలకుండెటి వారికి ॥

విదితమైన మంత్ర వితరణ ధర్మము
పదిలము జేసుక బ్రతికియుండెడు వారికి
సరసమైన ద్వయసరణి దెల్పు గురుని
మరువక యేవేళ మదిలో దలచు వారికి ॥

ఇరవుగ చరమార్థ మెరిగించు దేశిక
వరులిరు పదిఘనుల కొరిగి యుండెడి వారికి ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తిరుమల సింగర దేశిక
వరగుణ చయము యేమరకుండెటి వారికి ॥

12

కలశాంభోనిధి కన్యామణియే కన్నతల్లి మాకు
జలధివాదుల గన్నదైవమే జనకుండగు మాకు ॥

దినదిన మష్టాక్షరి మంత్రంబె దివ్యజపము మాకు
వినుతింపగ రామానుజ కథలే వేదంబులు మాకు
పనుపడి శ్రీ భాగవతోత్తములే పరమాప్తులు మాకు
ఒనరిన మాధవ సంస్మరణంబె ఉద్యోగము మాకు ॥

తిరుమంత్రద్వయ చరమార్థములె తెరదీయుట మాకు
గరిమతొ రామానుజ చతురక్షరి కల్పతరువు మాకు
అరుదుగ నాళ్వారాదుల చరితము లాగమములు మాకు
అరయగ శ్రీ వైష్ణవదాస్యంబే అతిభోగ్యము మాకు ॥

వారక నిరతము తిరుపతులె నివాసంబులు మాకు
ఆరూఢిగ రామానుజ మతమె ఆధారము మాకు
ఆరయ తిరుమల వెంకటార్యులే ఆచార్యులు మాకు
కోరిక పెదముత్తేవి లక్ష్మీపతి కులదైవము మాకు ॥

చలమగు తిరుమణి శ్రీ చూర్ణంబె శృంగారము మాకు
పొలుపుగ తామర తులసీ పేరులె భూషణములుమాకు
ఆలసుదర్శన శంఖముద్రలే చిహ్నంబులు మాకు
తలపులలో శఠవైరుల దలచుట ధర్మంబది మాకు ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

13

ఎక్కడ దాపర మాయెనే యీలాటి మగడు ॥

తక్కిరి బిక్కిరి యాసదారులై బుట్టలట్టుక
చక్కవచ్చే వారికల్లా సాములంటా మొక్కమంటా ॥

వంగసాములిడువు మంటాడే పోవేరుకు
పొంగలి పెట్టకు మంటాడే శీశీదాని
యెంగిలి గారాదంటాడే పోతురాజంటే
తుంగలోనే తొక్కుమంటాడే మావారెట్టిన
లింగియని పిటవనంటాడే అండాళంట
యెంగిలిపేరు పెట్టుచు యెట్టిబొట్టు లిడుకుంటు
ముంగల పరబందమేమో ముక్కలేమో చెప్పమంట ॥

మాటిమాటికి మొక్కమంటాడే కూడుకూరంట
మాటలాడ వలదనంటాడే పాసాదమంట
సాటుపేరులెట్టుకుంటాడే సెప్పలేనంటే
శాటతోనే కొట్టుదునంటాడే యిల్లెల్లి పొమ్మని
పూటపూటకు సాటియంటాడే యన్నడు లేని
సేటు శక్కరాంకనము శాయవలె నంటయేమో
సీటికి మాటికి తాను సిర్రుబుర్రు లాడుకుంటా ॥

రామసోదర శిశువునంటాడే శీ దేవరాజ
సామిదాసినను మంటాడే కులముపెద్దల
సోమరి పోతులంటాడే కాటేరి మొక్క
లేమియు సెల్లించనంటాడే సుక్కబొట్టెట్టే
దేమిసిసి సెరుపుమంటాడ్డే యీసలమేమో
నోములంట గీములంట నూకలమ్మ శిగములంట

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

బూపెల్లెల్ల మానుకుంటే బోసిచేసి యిడుతునంట ॥

14

ఎంబెరు మానారే దైవము భవాంబుధికి వెరువము
కుంభినిలో నిక బుట్టము మాకు గురుకృప రక్షించు చుట్టము ॥

యతిపతి దాసులె గురువులు వారి
హిత వరులె కల్పతరువులు ॥

పరమభాగవతులకు బంటను వారి
చరణాబ్జములు గొల్చుకుంటము ॥

గురుడు శ్రీహరి యనుకుంటిని అల్ల
పరమ పదము కనుగొంటిని ॥

శేషత్వమే మహత్తత్వము సర్వ
దోష భోగ్యుడె పరమ తత్వము ॥

ఇతరమణచుట మా శౌర్యము పరమ
గతి గురుని కైంకర్యము ॥

పట్టితి గురుని శ్రీపాదము యెంతో
మట్టాయె తళిహ ప్రసాదము ॥

ఉడయేశు దాస్యమె నిత్యము యిది
కడసారి జన్మము సత్యము ॥

తిరుమల గురుని శ్రీ చరణము మాకు
దొరికెను దివ్యాభరణము ॥

20)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

 Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

15 శంకరాభరణం - ఆది

ఉదయ వరులకునే నడియడనని యన్యముడుగుటె వైష్ణవము వైర-
ముడిగి తదియ్యుల కొడబడి మరిగంతులిడినదె వైష్ణవము ॥

పరసమృద్ధి కాసబడక సహించితా మురియుటె వైష్ణవము త-
న్నారులునిందించిన నుత్తమమనియుబ్బి వరలుటె వైష్ణవము ॥

తాటోటముగ మాయమాటలాడక నిజములాడుటె వైష్ణవము పొట్ట-
కూటికిచ్ఛకములు గూయరాదని మదినాటుటె వైష్ణవము ॥

ఖ్యాతిలాభాదులకై బోధజాయనియట్టి నీతియె వైష్ణవము దు-
స్స్వాతంత్ర్యమున నాచార్యులమనరాని జాతియె వైష్ణవము ॥

ఘనమగు నిత్యకైంకర్యైక పరతచె దనరుటె వైష్ణవము అది-
తనకిష్టముగ జేయదలచుటె యపచారమనునదె వైష్ణవము ॥

విహితనిషిద్ధ దుర్విషయములను రోయువిహితమె వైష్ణవము మా-
మహనియ్యు లెంబెరుమానారులనుటె యీమహిని శ్రీవైష్ణవము ॥

అపవాదములుబల్కి యార్యుల నొప్పించనపుడె శ్రీవైష్ణవము యె-
ల్లపుడు త్రికరణము లెనసివర్తించు రల్లపుడె శ్రీవైష్ణవము ॥

విధినిషిద్ధధర్మ వితతిని వదలినవిధమె శ్రీవైష్ణవము పె-
న్నిధియగు గురుని సన్నిధి నాదిగినదె ప్రప్రథితమౌ వైష్ణవము ॥

ఒరులకొరకుగాక నుచితమౌతన చిత్తమెరుగుటె వైష్ణవము తా-
నొరులకు తనకుగానుండక గురునికై బరగుటె వైష్ణవము ॥

ఎదిరితన్నెరుగగ నీనికోపము మానుటదియె శ్రీవైష్ణవము యెవ్వ-
రెదిరించినగాని యొదగి యూరక యుండునదియె శ్రీవైష్ణవము ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పంచమోపాయమె పరమసాధనమని యెంచుటె వైష్ణవము సము-
దంచితగురుపంక్తి కైంకర్యతగని యానందించుటె వైష్ణవము ॥

సకలపారతంత్ర్య సరణి నేమరకుండుటొకటె శ్రీవైష్ణవము యుత్తా-
గకులైన మాదేవరాంజేంద్రు గొలుచుటె ప్రకటమౌ వైష్ణవము ॥

16 భైరవి—ఆట

ఉపకారాను సంధాన ముపచారమూ
ప్రత్యుపకృతి లేదనుటే యుపచారమూ ॥

యెల్లవైష్ణవులకు తానిష్టమే జేయుదునని
యుల్లములో దలుచుటె యుపచారము
యెల్లయైన పురుషార్థ మిదియె కాదాయని
యుల్లసిల్లు టిదియేపో యుపచారము ॥

ఇచ్చిపుచ్చుకొనక కూలిచ్చెదననుచు నోట
నుచ్చరించు టిదియెపో యుపచారము
హెచ్చిన ప్రేమను గురుని యిచ్చలోనె మెలగి యే
యొచ్చెము లేకుండుటె పో యుపచారము ॥

స్వసమృద్ధిమాని యన్యసమృద్ధికిని మదిలో
నుసురసురననిదె యుపచారము
మసలక గురునికె మంగళహారతు లెపుడు
నొసగుచుండు టింతెపో యుపచారము ॥

కృపనమ్మి తనసర్వకృత్యము లాతని దనుచు
నుపసర్పించుటె జూడనుపచారము
అపరాధి నపరాధి నపరాధి ననుచు తా
నుపముతో జేసినదే యుపచారము ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అనిశము దేవరాజార్యుల కృపయుండె
యునికిని దెలియుటె యుపచారము
తనదితానెడలి తత్పరతంత్రుడై దాస్య
మొనరించు టిదియెపో యుపచారము ॥

17

శంకరాభరణం-ఏకతాళ

తుచ్ఛముతో దేవతాంతరముల నెల్ల తోసిగట్టినారు మావారు
స్వచ్ఛతరంబగు రామానుజార్యుల సన్నిధిగన్నారు మావారు ॥

లింగములనుగట్టి వెంగలి తనమున జంగములగువారు మీవారు
దొంగగొల్లని వారియంగములను విరుగంగదన్నువారు మావారు
పొంగళ్ళుదిని వెట్టి బొంగుల బెదరించు గంగిని గొలుతురు మీవారు
పొంగుచు సిగము లాడంనీక దాని గ్రుంగదొక్కువారు మావారు ॥

తోటలలోజేరి కాటేరికి పూటపూట మ్రొక్కువారు మీవారు
బూటకమని దాని నోటిమీదగొట్టి కాటికనుచువారు మావారు
కాటమరాజంట కూటికగావెట్టి మాటలాడువారు మీవారు
మాటమాటకు చింపిచాటలతోగొట్టి యేటగలుపువారు మావారు ॥

పోతురాజుకిది జాతరయనుకుంట బూతులాడువారు మీవారు
పోతురాజు కేమి నీతిలేదనుచునువాతవేయువారు మావారు
తాతలు ద్రవ్విన గోతులు ఘనమని నీతులాడువారు మీవారు
యీతరి దేవరాజేంద్రుడౌ యతికుల నేతను గొలుతురు మావారు ॥

18

శ్రీరామానుజ నామ మేమారక మదిలో సమ్మొకో ధ్యానించే వారము
తామసగుణములచ్చి ధర్మమౌ సాత్వికనే మాము లొదిగుండె వారము ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మంత్ర త్రయంబుల మరగుపెలిపినట్టి ప హాసీయుల పొందుజేసేము
మంత్రాంతరంబుల మరలదోలి తిరుమంత్ర ప్రదులను సేవించేము ॥

అంతరపంచక మణగించినట్టి సదాచార్యుల సమ్మినారము
పంతంబులతో నర్థపంచక జ్ఞానంబు ప్రాప్యంబనె తలచెవారమూ ॥

మంచిగ తత్త్వత్రయాది రహస్యములు మహామోక్ష సాధనంబనియేము
పంచగురు సమ్మిళిత పరమానుభవుల నేర్పాటుగ భజించెవారము ।

అరశ్రీ పూర్వాచార్యామృత వాక్యముల నానందించి ప్రొద్దుగడిపేమూ
కరిపతినేలిన ఘనుని దేహకాంతికని రేయింబగలానందించేమూ ॥

ఇతర దైవములు హితవుగావని శ్రీశ్రియః పతుల నిద్దరిని సేవించేము
కృతిజేసెదను కృష్ణగురుని చరిత్రంబులతి మధురమనుచు సేవించేమూ ॥

వరశ్రీ భారద్వాజవంశాబ్ధి చంద్రులా వర్ణించి కీర్తివహించేమూ
ధరణిలో రామసోదరుడైన రక్షకులాదండి స్థలములందు బొగిడేమూ ॥

19

లేశమైనకాని మునుపటి వేషమేకాదు ఫణి
గిరీశునేమో జూచితే సంతోషపడతాడు ॥

అల్పమైన దాసర్లకు అడియేణ్ణంటాడు యిదె
దొడ్డతనమాని చెప్పదోనుగు కుంటాడు ॥

చుట్టాల బంధూలజూస్తే సుడుచుకుంటాడు తాను
చుట్టాలంట వస్తె వార్ని ముట్టుకోబోడు ॥

పట్టెవర్ధనాలు మిగులు బెట్టుగుంటాడు తాను
పట్టిన గురుపాదమూలె బలమని యంటాడు ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మంటిబెడ్డా నీరుత్రావి గుట్టుతెలిపాడు జాజూ
పట్టేలున్న బట్టా తలనూ బరచూకుంటాడు ॥

ఇతరులెన్నిచెప్పిన తనమతము విడువాడు మనకు
యతిపతి పాదాబ్జములే గతియని యంటాడు ॥

శిఖిశైల వంశాఢ్యులైన శ్రీశఠారూలు ఆత్మ
సఖులైవచ్చి యేలికాని చాటుచుంటాడు ॥

20

మాటలాయున్నదా శ్రీవైష్ణవమనగా ॥

మాటలందున్నదా తేటపరచి గురుని
చోటు వెదకుదమా చాటుదీసితెగాక ॥

దేహబంధుల బాసి దేహము తెగటార్చి
దేవుండాచార్యుల దెలిసి నమ్మితె గాక ॥

మూడింటి రేవెరగి ఆరింటా హతముజేశి
మూడి తొమ్మిదింటానూ గురుతు తెలిసితె గాక ॥

శ్రీపెరుంబూధూరిల యాళ్వారుల పాదములేనమ్మి
సారెకు మంత్రార్థసరణి దెలిసితె గాక ॥

21

తలవాకిట నున్న దాసినీ నన్ను పిలువనంపరే పరదేశినీ
కులమేల స్థలమేల గుణమె కారణమని
పలుకకున్నను శ్రీ భాష్యకారులయాన ॥

పంచ సంస్కారిని గానదే నీ పంచగాచి యుండలేనదే

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పంచకమలమందు బరిగిన వస్తువ
పంచకున్నను శ్రీ తిరుప్పాణి యాళ్వారుల యాన ॥

కుటిలవాదులకు నిరంతరము సంపెటబెట్టు మీ తిరుమంత్రము
పఠన సేయుదు నాపాలి గురుసేవ
ఘటన తప్పించితే శ్రీ శగోపుల యాన ॥

శ్రీవచన భూషణ శాస్త్రము ద్వయమనుసరించిన వారికి మూలము
ఈషణత్రయముల కూటి దొలగించి
వరస దెలిపిన వరవరముని యాన ॥

చరమార్థమగు గురుని శేషము మము
పరిపాలించితె విశేషమూ
సరగున నీవు నన్ను సరస రానివ్వకున్న
తిరుమంగయాళ్వారు గురుని పాదము యాన ॥

22

గురుడే శ్రీహరియాని గురుతూ దెలిసీతేను పరమాపదమూ
దూరమాధరలో చేతనకోటితెరువూ గానాలేక
పరిపరి విధమూల పరుగూలెత్తూదురూ ॥

పరమ భాగవతూల పాదాబ్జ రజమూలు తా
శిరమందుదాల్చి సుస్థిరమతితోను
పరమా ప్రాప్యమని భావింప గలిగితే
విరజ పిక్కలమంటి వేదాంత గోప్యాము ॥

కులగోత్రములు విద్యకలదాని గర్వించి
తెలివిమాలి భ్రమసి తిరుగాకనూ
ఇలలోను సూతుండు ఏజాతి వాడౌట
తలపోసి భాగవత దాసాదాసీ ననుచు ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తనువు సౌఖ్యముకొరకు దారాసుతాహులు
తనవారలాని మమత దగలాకనూ
మునుపాటి ఋణమాని మనమూన దలపోసి
తనువూ అస్థిరమాని దారీదెలిసీ వేగా ॥

ధరలో శ్రీభాగవతపరులాకు శేషత్వ
పరులైన వారి సంబంధూలను
గురికలిగి వారాల కులశీల మెన్నాక
చరణాబ్జ సంసేవ పరమా భాగ్యమాని ॥

పరమూడౌ శ్రీచక్రవర్తి తిరుమలార్య గురువరుడె శ్రీ
హరియాను కొనుచునూ కరణత్రయమునందు గతి
వీరెయనుచూను మురిపేముతోడూత విరజదాటు వారు।

23

కలతపడకయుండిన మోక్షము కరతలమై యుండు
సలలితభక్తి నిలిపి దేశికుల సంబంధము నుండి ॥

దరియని మంత్రత్రయమందు రుచిదగిలి యుండవలెనూ
గురుతరమగు శఠగోపమంత్రముల కూడియుండ వలెనూ
మరువక యతిపతి మంత్రద్వయ చరమముల దలచవలెను
సరసముగను వరవరమంత్రద్వయ సారమెరుగవలెను ॥

మూటికి శేషము మొదటనుండినవి మోక్షచింత దగిలీ
మూటిరుచులలో మోసపోక నిజమోహములను దొలగీ
మాటికి శ్రీమన్నారాయణయని మదిని భక్తిగలిగీ
దీటుగ అస్మద్దేశిక మృదుపద తీర్థములను మెలగీ ॥

చాపల్యంబున జెందినవారల ప్రాపుదలచవద్దు
శ్రీపతిదాసులు కోపము జేసిన దూషింపగ వలదు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఏపుగ మనలను ఏలిన గురుమణియందు మరువవలదు
పాపంబులు మది పరికించుచు భయతాప మెంచవలదు ॥

అన్యశేషమే ఆత్మకు విషమని అరసి అరసి చూచి
ధన్యులైన శ్రీభాగవతులకు దాసుడనని కాచి
విన్యస్యాత్మభరుండైన శేషగిరీశుకు చెయిచాచి
మాన్యులైన శ్రీశ్రీనివాస గురుమణిపై మదివైచీ ॥

24

ఆటపాటల మోక్ష మబ్బునా పట్టివిడుపుల రెంటివాముఖ్య గనవాలె
పట్టినాతని పట్టు గనిపించు కోవాలె గట్టిగ గురుని కైంకర్యాము గనవాలె
పుట్టిభాగవతుల పూజ చేయగావాలె ॥

మంత్రరాజమునందు మనసూ నిలుపగావలె
మంత్రమంత్రార్థము మరువకుండాగావలె
మంత్రాంతరములాను మానివేయగవలె
మంత్రాప్రభునియందు మనసు నిల్పగావలె ॥

కులపతి దాసూలతోటి కూడియుండగావలె
కులగోత్రముల రెంటీ కోసివేయగావలె
కలిమాయలెల్లను కడకూ జిమ్మగవలె
కలిమీలేముల రెంటీ కాంక్షుణడుగావలె ॥

కాంతా శ్రీశైలేశుకథలూ వినగావలె
కాంతా కృష్ణార్యుల కలసీ యుండగావలె
కాంతోపయంత్రూల కరుణా గలుగావలె
సంతాతా అనుష్ఠాన సరణి దెలియగావలె ॥

చరమ పర్వమునందు సారమెరుగవలె
చరమచరమార్థములు సరణి దెలియగవలె

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చరమాధికారులా సంగతి గనవలె
శరణమర్పణజేసి భారాముడుపవలె ॥

25

ఆచార్య తిరువడిపుళారాధనమె మాకు
స్వాచార్య నామమే జపతపంబూ
చూచిభాగవతులంకు చుట్టుప్రదక్షిణం
బాచరించుటె మాకు ఆచారమూ ॥

అన్యమెరుగము స్వాప్నమందైనగాని
ధన్యుడగు యతిరాజ దాసులము మేము ॥

సదసత్ వివేకమే స్నాన సంధ్యాజపము
చదువులన్నియు ద్వయాను సంధానమే మాకు
తదీయ శ్రీ పాదతీర్థతళియ ప్రసాదముల్
సాదరంబైన పాయసాన్నములె మాకు ॥

దివిభువిని ఆళ్వార్ యతీంద్ర ప్రవణులైన
సలలితమ్ముగ శ్రీ నృసింహార్యు లెవుడూ
వినుతించి సత్యమని అనినమ్మికొన్నార
దైవమును గురువు తలిదండ్రులె తిరువరులు ॥

26

వైరంబులుడుగుటే వైష్ణవంబు జ్ఞాన వైరాగ్యనిష్ఠ శ్రీవైష్ణవంబు ॥

సంతతము సద్గురుని సంబంధమె మోక్షసాధనంబనుట "
వంతుకెక్కినయట్టి ఖ్యాతిలాభార్జనల వాసనతొ వదలుటే "
అంతరంగము తదీయాధీనముగ జేసి హర్షముననుండుటే "

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

హంతలగు ఆత్మాపహారులను చెయిజాచి అడుగబోవనిదే శ్రీవైష్ణవంబు

ఆపదలు ఎన్నైన అలుముకొను వేళలను అచ్యుతుని దూరనిదె ,,
పాపుదాపునుసర్వబంధువులు హరియనుచు పాదుకొనుచున్నదియె ,,
ఏ ప్రౌద్ధమంత్రార్ధమెరిగి తమమదిలోన ఎన్నుకొనుచున్నదియె ,,
కాపట్యమున నొరుల్ కరుగనాడినవేళ కలతబారనిదె ,,

త్యాగస్వీకారముల దారులన్నియు దెలిసి తామసులుగానిదె ,,
భాగవతనిందిలను పలుమారుజేసెటి పామరుల జేరనిదె ,,
బాగుగను శ్రీరంగపట్నమున శ్రీహరిని పాడుకొనుచున్నదే ,,
ఆగమార్థములన్ని అరసి తిరుమల శింగరాద్యులను జేరుటే ॥ ,,

27

దాసురాల రారమ్మని యడియేన్ దాసినియను మనిరే
పాసిగ తిరుమల నరహరిగురు తిరువడి ఘనుగనుమనిరె ॥

మూడక్షరముల గూడిన యర్థము మోడిమిగుప్పిరే
మూడురెండు గతులొనరిన స్వాముల జాడలుద్రింపిరే
మూడుగుంటలడపుండవలదనిమోమటుద్రిప్పిరే
మూడుమూడునటుండితె అదినీకు మోసముసుమ్మనిరే ॥

తిరువడి చెంగము లుభయభుజ సీమలనుంచిరే
తిరుమణి శ్రీ చూర్ణంబులలాట స్థితిగీలించిరే
అరమరలేకను దాస్యనామం బానతిచ్చిరే
గురుపరంపర తిరుమంత్రార్థం బిరువుగ దెలిపిరె ॥

కౌతుకక ప్రపదనమె సదుపాయం బితరము వలదనిరె
అతులిత మిధునము కన్నను సువస్తు క్షితిలో లేదనిరే
గతి తామెయని చరమార్థంబుల క్రమమును దెలిపిరే
సుతరాంతరా తత్కైంకర్యము నహిప్రతిసుమ్మనిరే ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అలివేణిరో బహుఅర్థకామముల వలగొన వలదనిరే
నిలుకడ భాగవతుల నర్చించుట వెలలేని ఫలమనిరే
తలపులో నన్యుల గొలువక శ్రీలక్ష్మీశుని గొలువుమనిరే
ఎలమిని యాదవాద్రీశుఁడు తామై యిట్లు యేలుకొనిరే ॥

28

యతిరాజ రాజింట బుట్టిన దాసజనులము
రామానుజుల యింటబుట్టిన దాసజనులము ॥

త్రిదండపాణి నంటియుండు నడిమె సేయుచుండు వారిందు ॥

పరుల జోలిగణన శాయము బ్రహ్మాదులను
హరిసమానులంటె ఓర్వము ఆత్మాప-
హారనరుల తోడిగూడి యాడము ఎవ్వేళ త-
త్పరాత్పరుండైన హరికి పాదసేవ జేయుచుండు వారింట ॥

ఖ్యాతిలాభాదులొల్లము మహాప్రపన్నజాతి నుద్భవించినారము
ప్రమేయ భాషరీతి దప్పకాడుచుందుము కుదృష్టులకిసు-
మంత భీతికొందకుండుచుండు వారింట ॥

దర్శనా యోధ్యనుందుము శ్రీరమాధవు-
నిసేవ జేయుచుందుము శఠగోప పరా
మర్శచే బ్రతుకుచుందుము ఎవ్వేళ తత్పరా-
త్పరుండైన రామసోదరుని బంటు బంటు బంటు వారింట ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పీఠాధిపతులు

1 ముఖారి - ఆది

భామలార రారె శ్రీ మహాభాగవతులు వీరె
స్వాములగు చతుస్సప్తతి సింహాసన గురువుల గనరె ॥

మనకా తిరునాటి యిప్పటి సేవనము లేదెబోటి
కనవే పూర్ణచంద్రుని నడుమను లక్ష్మణమౌని కిరీటి ॥

ప్రొద్దుపొడమురీతి భూచక్రము బోల్గొడుగుల భాతి
మొద్దులకైనను మోక్షవివేకము దిద్దుసుమ్మునాతి ॥

పదవేనే జెల్లా యిక మనపాపముల యునికి కల్ల
చదలనదె వినవె చెవికింపగు శ్రీ చిహ్నధ్వనులెల్ల ॥

పడతి యేమివింత నలుదిక్కుల బ్రబలె గొప్పసంత
ఝుణతకిణాంధిమి ఝుంతక్కిటయను పణనంబులు కొంత ॥

కలికీ నీతోడు కన్నుల కరువుదీర జూడు
అలముందు హళాహళినడచెడి జియ్యరుల వందలేడు ॥

తనువుఫలము చాలు తదేకత గనుగొను మిమ్మేలు
పనివిని రా వెంబడి యేకాంగులు పదియు రెండువేలు ॥

పరికింపుమిటారీ నిడుదండల పల్లకీలతేరీ
దురితకదళులను డొలుచు దిక్కరుల వరుసవచ్చెదారి ॥

మరి కూరత్తాళ్వాన్ అదిగో మాడభూషి యాళ్వాన్
అరయువె యరబిన్ బూరత్తాళ్వా నకళంకాళ్వాన్ ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చెలియు యనంతాళ్వా నగనవె శట్టలూరి యాళ్వాన్
యుళఘాళ్వాన్కాఢూరత్తాళ్వా నాగిమెలఘత్తాళ్వాన్ ॥

పిళ్ళపిళ్ళయాళ్వా న్దరినొప్పె నెడాథూరాళ్వా
నల్లగోమఠత్తాళ్వానెయ్యుం డాళ్వాన్కరంజాళ్వాన్ ॥

అమ్మ ముదలియాండాన్ మారూధాండాన్ శిరియాండాన్
అమ్మంగాండాన్ మీరొన్నిల్బా వళఘియ శిరియాండాన్ ॥

నెరికి డాంబియాచ్చాన్ అదె కణ్ణియనూర్ శిరియాచ్చాన్
తిరుమలనల్లా నాచ్చియెంబార్ ధిట్టయాచ్చియాచ్చాన్ ॥

అమ్మంగి పెరుమాళ్ళు పతి కూళ్వాన్వయపమ్మాళ్ళు
అమాంగియమ్మా ళాసురిపెరుమా ళ్ళలముని పెరుమాళ్ళు ॥

ఆటుక్కొండపిళ్ళా నదెవ్వకలాళ్వానణ్ణాచ్చాన్
కిడంబిపెరుమాళ్ పేరరుళాళరు కేవలా:తరంగర్ ॥

ఐరంగీ వళ్ళర్ కొమండూర రయవెల్ల గురువర్
తేరిచూడు నంబిక్కుల దేవర్ తిరువేంగడ దేవర్ ॥

చూడుమముధునారు కాంచీసోమయాజియారు
కూడెపిళ్ళ దేవరాజ భట్టరు కురుహప్పిరనారు ॥

తొలి ముదుంబినంబి పదపడి తొండనూరునంబి
వడుగనంబి కురుహనంబి చెంగట వంగిభురత్తునంబి ॥

విల్లిభుతూర్నంబి గనుమావెనుక శొట్టనంబి
చెలి మరుఘూర్నంబి విబుధుడు శ్రీ పరాంకుశనంబి ॥

రంగారాజభట్టర్ కనుముపిరుంద పెరియభట్టర్
ఘుంగుడుగొని జనమొదగవచ్చె పుళ్ళూర్ పెరుమాళ్ భట్టర్ ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆలపరాంకుశ భట్టర్ గోవిందాహ్వయులగు భట్టర్
వలగొని యీచ్చంపాటిజియ్య రావల వెళ్ళర్ జియ్యర్ ॥

తిరుమాళిగ జియ్యర్ కోలముదీర్చి పెరియ జియ్యర్
తిరునారాయణపురం జియ్యర్ తిరుప్పుళ్ళి జియ్యర్ ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శ్రీ వచనభూషణ ప్రశస్తి

1 ఆనందభైరవి – ఆది

అన్నిశాస్త్రములవంటిదికాదమ్మ శ్రీవచనభూషణ
మన్నిశాస్త్రముల మించినదోయమ్మ
ఎన్నిశాస్త్రములనైన తనయెదురు నిలువనివ్వదు ॥

పురుషకారోపాయ వైభవము అధికారకృత్య
సరణి సద్గురు సేవాక్రమము
హరిదయామహిమ ఆర్యసాధనత
వరుసతో దెలిపిన పరమ గోప్యమిది ॥

సాంగాఖిల ద్రవిడ సంస్కృతరూప వేదార్థసార
సంగ్రహ రహస్యమిమిది
పొంగి లోకగురుపుంగవోక్తు లెస-
గంగ నార్య భోగ్యంబై వెలసిన ।

వర్ణాశ్రమ జన్మాహంకృతుల శ్రీహరిదాసుల
వర్ణాదులెన్నే వారిధృతిని
తూర్ణముగను బలు తునియలు జేయుచు
దీర్ఘమహిమగల దివ్యశాస్త్రమని ॥

పరదార ధనేచ్ఛ వద్దనెనే అహంకార
పరనిందాస్తుతులు మానుమనెనె
పరనిరోధన మభక్ష్యభక్షణ
సరణి గూడదనిచాటు శాస్త్రమిది ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

భోగేచ్ఛ యించుక వద్దనెనే విహితవిషయ
త్యాగము జేసేదే నిధియనెనే
ఆగమార్గములు అన్ని యేకమై
బాగుమీర శ్రీపతియై వెలసిన ॥

విడుపె అంగమయ్యున్న దనుచు విలక్షణలకు
అడిమచేసేదే విధియనుచు
ఈడుదెలిసి బలుజోడుగూడి యిపు-
డాడిపాడుచును అతిశయించుచును ॥

ప్రకట ప్రాభవశాస్త్రమనుచు తెలియరు మిగుల
ఒకమారు అర్థమిట్టిదనుచు
అకలుష మతియగు అనుష్ఠాతయని
యొకానొకరు నుర్విపై నరుదుగ ॥

ఒప్పుగ మాగంటీశుని వంటి రామానుజగురుని
కప్పుగిసై నన్ను లెస్సయంటి
అప్పటప్పటికి అరసి చూచితె
తెప్పతెప్పలుగ తేనెలూరునిది ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ద్రావిడవేద ప్రశస్తి

1 ఆనందభైరవి - ఆట

అన్ని వేదముల వంటిదిగాదమ్మ ద్రావిడవేద మన్ని వేదముల వంటిది గాదమ్మ ॥
యెన్ని వేదములనైనతా నెదిరించి నిగ్రహించు ॥

శేనయాగాది విధివాక్య సంతతి నిహభోగానుసరణ బోధమాని
పూనిశాశ్విత సదాను భవంబిది తానాత్మేశుని దాస్యరూపమనె ॥

విహితవిషయ మవశ్యముగను కర్తవ్యమును విషమిశ్ర భోజనోక్తిమాని
బహిరంతర కృద్భరన్యాసమున నహికులేశ్వరుక కనన్యార్హులనె ॥

త్రైగుణ్య విషయరూపమగుచు బ్రహ్మేంద్రాది సాధారణ స్వీకరోక్తి మాని
శ్రీగురువర సంభోగ విభవులా భాగవతులె తగు ప్రాపుదాపనియె ॥

భాగాద్వితయముల చాతకర్మాదిపద విభాగానువర్తనోక్తిమాని
భోగిశయను డతిపూర్ణుడతనికె సాగిమ్రెక్కుమని చాటిదెలిపెనిది ॥

అధికార సాపేక్షకేమా దనరివిప్రత్వధర్మకథన సాధన సూక్తిమాని
అధికృతైక వర్ణాస్పదిమై సత్రపధిత మోహఘటపటి మెదనరినది ॥

స్వర్గాదిభోగాది మేలనుచు జోతిష్టోమముల భర్గాదిపూజనోక్తిమాని
సర్గాది ప్రతిసర్గములను సంసర్గమెడలు నపవర్గము మేలనె ॥

ధన్యులా శ్రీరామసోదరునీ శ్రీపాదముల కనన్యార్హులైన దేవరాజ
మాన్యునివంటివదాన్యుని జేరి తదన్యానర్హుల ననుసరించుమనే ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

క్షేత్ర ప్రశస్తి

1

సేవించగలిగె శ్రీరంగము, నమ్రి
చేతన దుష్కృత భంగము
పావన, మునిజన భావనసంఘము
కావేరిలహరీ సంకలితాంతరంగిము ॥

దొరికె రంగనాధుసేవ కనుదోయికి మాంద్యముబోవ
మురిపెముతో వీనిముఖము జూచినుతింప
పరుగులెత్తుచును పాపములెల్ల బోవగ ॥

చంద్రపుష్కరిణి ప్రతీరము జూడ సయ్యాన నరకముజేరము
సౌందర్యసప్త సంఖ్యగల్గు ప్రాకారము
ఇంద్రాదులకన్న యెన్నగ రూఢము ॥

అఖిల భాగవత బృందము సుగుణానుభవము మించు చందము
సుఖముగ భువిలోన చొనుప నానందము
సఖులార వైకుంఠ సమమిది యందము ॥

ఫలియించె తొల్లిటి పుణ్యము మన
పాలి యదృష్టమగణ్యము
ఆలదేశికుల పాదమాత్రి శరణ్యము
గలుగ భంగము జేయు కలుష అరణ్యము ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

2

రంగపురీ కనుగొంటిని అంగజజనకు డుండె
బంగారు విమానములను పరిజనములను
రంగుగ ఉభయకావేరి చెలంగుచు మధ్య-
రంగమునందు అంగరంగ వైభోగముతో చెలంగుచు కోర్కెలొసంగెటి ॥

ప్రాకారము లారునొకటి ప్రబల మంటపములు కోటి
పాకశాసనాది సురల పట్టణములకెల్ల మేటి
ఆకాశము నొరయు గోపురములెన్నగ నిరవైనాలుగు (ఒకటి)
శ్రీకారమువలె గృహములు చెలగుచు కోటానుకోట్లు ॥

తిరుపతులును నూటెనిమిది వరతీర్థములును తొమ్మిది
తిరుత్తేరులు నాల్గు బహుదివ్యతరముగా నున్నది
గరుడాళ్వారుల సన్నిధి ఘనధ్వజ స్తంభమే యున్నది
దొరరంగని బలిపీఠము తొలకరి మెరుపై యున్నది ॥

కరులను నాల్గునుగంటిని తురగము ఒకటనగ వింటి
వరుసతొ జయవిజయులున్న వైభవములు గనుగొంటిని
పరవాసుల శరణంటిని వరశుకరవములు వింటిని
పురమేలే అమరసింహ పుత్రిక కైవిళక్కుగంటి ॥

సుందరుమగు శేషశయ్య పొందికచే ప్రణమిల్లితి
మనిదహాస వదనుని అరవిందలోచనుని గాంచితి
అందరివలెగాక రంగణి యందే నామదినిల్పితి
కందర్పజనకుడైన కస్తూరి రంగని వేడితి ॥

వరుసతొ పన్నిద్దరు యాళ్వారుల నే సేవించితి
అరయర గీతములు బాడగవిని నినునేసంస్తుతించితి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సరసులు శ్రీ చత్రాంగుల సాహసమే కని మెచ్చితి
గురుతరముగ కొఠాయిని కొల్వుండగ కేల్మొగిచితి ॥

పహల్ పత్తూత్సవమును నేబడి యత్నము సేవించితి
భగవంతుని వయ్యారపు పరుపులకే దండమిడితి
మగువల ఆటజూచితి మర్యాదల కేల్మొగిచితి
సొగసగు బంగారు గొడుగుకు సొంపుగ జోహారులిడితి ॥

శ్రీశనిరాపత్తూత్సవచిత్రము నేనేమనందు
భూసురులచె వేదఘోషపొందికచే వినుచుంటిని
కేశవసతి రంగనాయకికి సదావందనములిడితి
వాసిమీర రామానుజదాసుని బ్రోవుమటంటిని ॥

3

చూడి కుడుతయునేడు వేడుక శుక్రవారము కొలువై యున్నది
చూడరమ్మా కోర్కెలు వేడరమ్మ ॥

సిరులుంబురుసా చీరెకుచ్చెలి నెరలపావడపై రచింపగ
వురులు దగిలిన జక్కువల వెఖరుట పిక్కటిలంగ నెరపై
విరులు దురిమి కస్తూరిమన్నారు వరునిజేరినయమ్మ సన్నిధికి
దొరలు పరిచరవరులు యిటునటు తరుణులిరుదగడలందు గొలువగ ॥

రంగు నీలపరంజి రేఖపరంజి కెంపుల కమ్మలను ఆ
చెంగటను వజ్రాల భనిరెలు సారెకల్లలు లాడుచును తన
రంగ పాపిట బొట్టు నీటమరంగ కెమ్మోమునకు ముత్యపు
ముంగెరన్నిటకన్న ముద్దుచెలంగ శృంగారించుకున్నది ॥

ఘల్లుఘల్లన గిలుకుమట్టెలు పల్లవంబున బ్రోచుపదములు
తెల్లముగ ధరియించు జిగిబిగి అల్లికల మొలనూలు కడు శో-

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

భిల్లు రత్నపుబొమ్మవలె రంజిల్లుచును బంగారు కృష్ణుని
చెన్నుగా వలపించు సతి శ్రీ విల్లిభుత్తూరితల్లి నెప్పుడు ॥

4

చూడగంటి వరదుని వేడుకొంటి, చూడగంటిని మనసు రంజిల్ల
కరిగిరినుంచి హాయలుగ వేడుకలలర చూడగంటి ॥

మల్లెమొల్లయుమంచి పొన్నలు మరువము యెల్లవానిని జొప్పవట్టివేళ్ళ
వెలయుదివ్య విమానమెక్కి వీరచెల్వకుంద మురహరి శౌర్యమణి జను-
లెల్ల పొగడగ యెల్లనేవేంచేసి కరిగిరియు వరములొసంగు దేవుని ॥

పరమ భాగవతోత్తములు యతిపతులు సన్నిధి
పరిజనంబులు కరి తురగములు తేరులు
దోర్బలాఢ్యులు వీరభటులును
నర గజంబులు భేరికాహళ నాగ-
సరములు పెక్కువాద్యము-
లిరుదిశల దివిటీలచారులనేక గొడుగులనీడ వరదుని ॥

ఇరువుగా వేంచేసి చవలంబెట్టి బాటను సకలవేడ్కతో
సరగు అయవారికుంటేను స్వర్ణమణిమయ మంటపంబున
అరిశెలును దోశలు రసాన్నము నానబాలును తేనెలాడిగ
వరుసమీరగ ఆరగించిన వరదుడై కొలువున్న దేవుని ॥

మాటికిని నడిబావిలోపల మంటపంబున వేదఘోషయు
నీటుగావేంచేసినా నెలతలాడగ సంధ్యవేళల
ఆటనాట మరాట ద్రవిడాంధ్ర దేశాధిపులు బొగడ
కోటికన్యాదానమిచ్చిన గురువరేంద్రుని గుంటచెంతను ॥

ఎన్నదగ్గలమైన చిరులనేకమైన వికంపబాణము
అన్నిదిశలను బాణపందిళ్ళ గణితంబుగ పగలు వత్తులు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చెన్నుమీర వసంతఋతువున చైత్ర పౌర్ణమిరాత్రి కల
ఉన్నతపు పాలేటిలో తిరువూరలను వేంచేయు వరదుని ॥

5

రండీ తిరుమలాకొండకూ వేగ ఆర్యులారా ॥

మణులుదాపిన మకరతోరణ(ము) వైశ్యులు బెట్టిన వజ్రకిరీటము
కరుణాభరణము కాంతిమీరగను ఉత్తరజన్యము ఒప్పుతొ మెరయగ
అంగుళ్యంబుల ఉంగరంబులు పావడలందెలు పాదములుండగ గరుడవాహనుని
కందమురాండీ ॥

వాసుదేవాశ్రమ నివాసులు త్రిదండ శ్రీమన్నారాయణులు
గోపాలదేశికుల గోప్యము గలదట అష్టక్షరి మంత్రము అమరినవారట
అంటినవారికి అంగరక్షలట నూటాఎనిమిది క్రతువులలోనట
నూటాఎనిమిది స్తంభముతానట కోటిలక్షలా రామనామమట ॥

వేదపరాయణులు నూటఎనిమిదిట నూటఎనిమిది నాలాయిరములు
దండపవిత్రము దండనుండెనట దండి ఆచార్యులు ఆనతిచ్చిరట
పవిత్రమే శ్రీ కవిరత్నములట ॥

దండికోదండుడు అండనుండెనట, బదరీనరనారాయణులేనట
నామరూప కైంకర్య నిరతులట
అష్టాక్షరి మంత్రము ద్వయచరమములేనట
ఉభయ విభూతుల కాదిశేషుడట ॥

కొదవలుదీర్చే కొంగుబంగరట, నూటఎనిమిది శ్వేతఛత్రములు
పండితులు శ్రీ భాష్యవచనములు వెంకటరమణుడు తిరువీధి సేవలట
భక్తులభజనల పారవారములు ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

భగద్విషయ ప్రపన్నులేనట, తోతాద్రీహరి సాన్నిధ్యులు వీరట
హరిపూజలు లక్ష్మ్యర్చనలేనట
యతిరాజులదే సేవసంఘమట, అర్తమూరునే జన్మస్థలమట
చూడాంబగర్భ వంశమునందట, వెంగళార్యుల పుత్రులు వీరట
శ్రావణమాసంబున జన్మించిరట దాసులయందే దయగలవారట
విశిష్టాద్వైత ప్రచారకులేనట వర్ణాశ్రమ ధర్మపరిపాలకులేనట
ఒప్పులమాలను ధరియించుదురట ॥

6

మెల్లన సేవించితిమీ, శ్రీ విల్లిబుత్తూరనున్న తల్లి ఆండాళును-
వటపత్రశాయిని ఎల్లరము పరమపదము కొల్లలిచ్చు చేతనులకు మెల్లన వేంచేసి
శ్రీ విల్లిబుత్తూరనున్న ॥

గట్టిగ శ్రీ తిరుత్తుళాయి దిట్టమైన వనములోను
పుట్టిపెరిగి అళ్వారుల ముద్దుపట్టి యగుచును
అటె పదుగురాళ్వారుల అలరుబిడ్డవగుచు విరుల
చుట్టివిడచిన పూలను బహుదిట్టముగా రంగనికంపిన ।

వనరుగ ధనుర్మాసమునను వర్షముకు నోమునోచి
పురుషునిగానందసుతుని పొందగోరుచు
తిరువాడిప్పాడి యనుచు తిరుమాళి స్త్రీలనెల్ల
లేపి గోపికలుగజేసి ప్రాపకమైనట్టి తల్లినీ ॥

కొళ్ళననుచు కణ్ణననుచుకలికి తిరూకొంలను యనుచు
మెల్లచాయకొనుచు జనుల చల్ల జేయుచు
గొల్లకోపువుంచి మంచిపల్లకెక్కి తిరువీధుల్
మెల్లన వేంచేయుము నీరాటున మంటపమునా ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కెంపుమణుల మంటపమున సంపెంగా తైలమంటి
సొంపారగ చిక్కు దీసి సిఖముడేసి
ఇంపుతో సింహాసనమున సొంపుగ కూర్చున్నదేవి
సొంపుసేవించ అజుని శక్యము గానట్టి తల్లిని ॥

మరునితల్లి తిరుమంజనమును సురలకు సేవించతరమ
తిరువీధులను గూడిన తిరుకొలను చెంతను తడివాత్రిపట్టు
చీరకట్టి రవికతొడిగి ముత్యపు ముంగరమిడి
ముల్లోకములల పొంగుచు నిటు తొంగిచూడగా ॥

ముత్తుకొంటె రత్నకొండె ముత్యాలాది వుతాౡదంధ్యము
రత్నపింజరి మోహలదండ హారమలను పతకములను
హస్తములను చాకట్లు పాటీలు రవల పచ్చకంకణములు వంకెలు ॥

పాపిటబొట్టును భవిరెలు ఫౌజులు కమ్మలజంకీలు
జంపులపై బొగడగొలుసు చంద్రసూర్యులు
అంగుళ్యమున వుంగరములు కొంగుబంగా రొడ్డాణములు
చెంజారంగా సరిగా కొంగువల్లె వాటమరా ॥

బంగారు పావడములు పంచరత్న అందియల్
గల్లుమనుచు రవలుశాయ గజ్జగొలుసునూ ।

7

పవ్వళించిన రంగాపతిని సేవించితీ భాగ్యవంతుడనైతి ॥

నవ్వులాడుచు వెలయు తామరపువ్వు ముద్దులపట్టీ ఎదపై
నివ్వటిల జవ్వనుల హారతులివ్వ వువ్వుల గువ్వవలె దయ ॥

తెల్లావారగ స్వాములెల్ల కొల్లడమూన చల్లగానీరాడి
ఉల్లములు విలసిల్ల వల్లికి చల్లనగు నినదంబు ధేనువు
మొల్లముగ దర్పణము జూవుచు కొల్లగను నుతులెల్లచేయగ ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఏరేకావేరియా ఊరే శ్రీరంగమూ పేరే శ్రీ హరిదాస ననుచూ
కారిమారి కుమారముఖులల శూరులైరని మాధవుని యవ-
తారషట్క విహారముల పరిచారముల నోరూరతనుగొను ॥

నవమాణి ప్రచురప్రాణవ విమానమున భార్గవదేవకవగూడి
ద్రవిడ గాథల కవులు పదుగురు వివిధగతిననుభవము సేయగ
భువిని దివ్యవిభవముల మరగా యవ్విరళతోద్భవ నివహమందుచూ ॥

ఇరువదియొక్క గోపురమూల నాదు కరువెల్ల తీరగానూ
వరుస సంబరమరసి మెరిసేటి గరుడమంటపమరసి బలినిడి
మెరయు పీఠికినెరగి గురుతలి వఖదగురు విభవమరసి మెరయుచు ॥

చారుప్రాకారము లారున్నొక్కటియు నురారు మంటపములును
పేరుగల తాయారుసన్నిధి మెరువుల మురణించు తేరులు
సారసాకరవారముల పరిచారకుల నోరూరతనుగొను ॥

అరయ రు లలనారాయురముల సేవించ
మురసి నేనదివింటి వరుస శుకరవములను విని
పరవాసుదేవుని శరణమొందితి
తిరుగుచునూ లోచుట్టులోగల తిరుపతుల హరిశరణ మొందితి ॥

పదియుత్తామున రెప్పలిడక వెంబడిబడి అడిచ్చే
నడియేననుచూ వదలు గదలక పుడమి దేలుపుమునినడిన
మడుగుల మదపుగని పెంపదర శుభముల నుడువుచును - తిరు
వాడిగళ్ళాకు బడిమడుమ గోరూచు ॥

వేగావతికిజేరా త్యాగమంటపమానే నానరిని వెలసి
భోగిరూపునకాగ మాశయభోగములు కృపజేసి వివిధా ధ-
రాగములవలె వరదుడైన భాగజానై యోగమొదగెనూ ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అతిరాసాములు మోదా లతిశయా కరములో శతవిధాపూపముల
ఘృతయతములౌ యోగిరములున్నతినమతి ధృతినారగించుచు
శ్రితజనులు మొరలాడుక చెవినిడికుతుకమున కనుజతను మూయుచు ॥

మానీతగమగు పుష్పమంటాపమనె తిరుపతిపై తానిలిచి
దీనాజనుల ననూనకృప మనసాని వంచీన మాసీబ్రోచేటి
శ్రీనివాసుడ హీనభోగశయానుడై యిటుగాన విహిత ॥

యోగీశ్వరుండానె రాగముచేయిది భోగమంటపమనుచు
భోగివరుడవు భూతపురీయతిబాగదేహున కఖిలభరనిజ-
యోగములు కృపజేసి మృదుతర భోగశయ్యను యోగసుఖరతి ॥

8

రంగాణి సేవించితీ మానసుదీర శృంగారనులే జూచితీ ॥

కావేరీ కొల్లాడాము మధ్యనస్వామి
దేవాలయాము యందాము
సేవించవలెగాని చెప్పితే తీరాదు
భావించి మీసప్త ప్రాకారములమధ్య ॥

పురసుందరమే జూదతీ, దుష్కృత భావదురితములే పోదరిమితీ ॥

జాతిభేదమెంచారు దేశికులంత చేతనులా బ్రోతురూ
పాతకములు దీర్చే భాష్యకారులజూచి కోతులగుంపూలు కోట్లకొల్లలుగాను ॥

హరికీర్తనలు జేయుచూ శ్రీవైష్ణవుల తిరుమాళిగలు ఎన్నుచూ
మురయూచు ప్రదక్షిణ సేయుచు రాగాతిరువీధులందున్న తేరూలగాంచీతి ॥

వేయికాళ్ళమంటపము ఎంచగ ఇరువై ఐదూ గోపురాములూ
వయ్యారముగ రంగాడొచ్చేటి ద్వారములో పయిడి చిత్రరూపాలు ప్రబలుచున్నవి
అహహా ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కరమెప్పచంద్రా పుష్కరిణి స్నానము చేసి
పరవాసుదేవుల చరణాబ్జములకు మ్రొక్కి ॥

పొన్నల తరువూకిందా రంగణి చిన్నపాదములే కలయింపొందా
పొన్నల పూజించి పొందూగతాయారు సన్నిధి వైభావం కన్నూల గాంచితి ॥

కనకంపు ధ్వజస్తంభమూచుట్టూనూటా ఎనిమిది కోవెలలూ
తనువెత్తి యీ దివ్యస్థలము సేవించానె మనుజూలేటికె విష్ణమణులా మధ్యనుగాను ॥

పరిమళ చందానము రంగణిమేను అరుణోదయపు మెరుపులూ
దరిజేర్చుటకు యది పరమాపాదంబానె
కరువూదీరగ రెండూకనులా పండుగగాను ॥

దేశాదేశాముజూచినా శ్రీరంగాణివాసూని సరివొత్తురా
వాసీగ రామాసోదర వాణిదేసీక దాసానదాసూణి తద్దాసూణిబ్రోవావు ॥

బలుగొండాగలగెనానీ శ్రీవెలగొండా
నిలయూని దలచుకోనీ
కాలూనివెడలించి కనకా గోపురమూలు
మేలైన తీర్థాప్రసాదములే భుజియించి ॥

చిలుకాలామంటపమూ రంగణికెదుట రంగరంగాయాని రామా
చిలుకలు పలుక పంచామస్వరమూలు పలుకుచున్నవి అహహా ॥

అంగనలిద్దారు అతిమోదమున గూడి
చెంగాటనివసించి చెలగిపాదములొత్త ॥

9

స్వారివెడలె సిదుగో గోదానాంచారు ॥
కల్లగాదు భాగవతాశిరుదెస పల్లాండు పల్లాండు బాడగ ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నాణెముగా సురనగర దుందుభులు
ధణాం ధణాం ధాం ధణాం ధణయనగ ॥

అక్కర దాసుల హస్తతాళములు
తక్కిట కిటకిట తక్కిటకిటయన ॥

సాధన సాధ్యసుసాధన మార్దళ
తోధ్ధిమి తోధిమి తోధ్ధిమి ధిమియన ॥

పన్నుగ ముప్పది పాటల నాటల
వెన్నుని వన్నెల చిన్నెలా సనల ॥

భానుపురీ గోపాలుని వలపుల
శ్రీ నృసింహగురు సూక్తి ప్రసక్తి ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చతుస్సప్తతి వార్తలు

1 యమునాకల్యాణి - ఏకతాళ

వినుడు మాయతిసార్వభౌములు వివరించుమాట
ఘనులపాలికి బంగారు కాసులమూట ॥

శ్రీ వైష్ణవగురుని సరిగా సేవింపవలయు
తావిను పూర్వారోర్వ్యోక్తుల సత్యము సేయవలయు
నేవేళ నింద్రియాసక్తిధీ విడువవలయు
కేవల సామాన్యశాస్త్రకృతిదెగి భగవన్నిగమ మెరుగవలె ॥

బలిమిగా శబ్దాది విషయముల నణచవలయు
మలయుచు విషయాదుల సమము సేయవలయు
నల్భాగ్య వాసనరుచి దొలగింప వలయు
నలరి భాగవత గుణకీర్తనములు గలిగి తదాజ్ఞాగతి మెలగవలయు ॥

శౌరినత గురుదాస్యమే ముత్తారమనవలయు
వారిపనుల నుపాయబుద్ధిని వర్జింపవలయు
వారలే యుపేయకంబని వరియింపవలయు
మీరివైష్ణవుల నేకవచనమున కూరిమినైనను పేరుకొన దగదు ॥

వినుకనుచో స్వాముల సేవింపగావలయు
తనదు కాల్వార్థితదాసుల చెంతను ముడువవలయు
కునుకుచు తద్గృహముదెస కాళ్ళను సాచరాదు
కనులుదెరిచి యరుణోదయమున మేల్కొనుచు గురుపరంపరను నుడువదగు।

భయభక్తులనొదిగి హరికి ప్రణమిల్లవలయు
ద్వయమంత్ర ముచ్చరించి పెద్దల మ్రొక్కవలయు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

 Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నయమున కాలక్షేపమున నతిసేయవలయు
స్వయమున గుణానుభవమునదా నేమరుపాటున నడుమను లేవజనదు ॥

స్వాములు వేంచేయ నెదురుసాగి జనవలయు
హామిగ కొంతవరకేగి యాజ్ఞగొనవలయు
క్షేమముగ ప్రదక్షిణముజేసి రావలయు
సీమంబుగ మంత్రరత్నమెప్పుడు నిధుర పెదవిగదలవదర వలయును ॥

స్వాముల తిరుమాళిగల కుంఛెవృత్తి జనవలయు
పామరుల పేర్లుతీరు పరికింపవలయు
స్వామి విమానాదులజూచి సాగిలవలయు
తాముదేవతాంతర గోపురచిత్రముల మమత వింతపడి గనవలదు ॥

పరకీర్తనల కాశ్చర్యపరత గొనరాదు
హరిహరి తద్దాసుల పేర్లు నిరసింపరాదు
తెరువుల స్వాములని తలవర్తి విదలరాదు
పరమభాగవత పార్శ్వపునీడదొరసి తనయొడలనీడ విశదగదు ॥

జడులగు వైష్ణవులముట్టి నుడువగారాదు
కడుబీదస్వామి మ్రొక్క కన్నెడ సేయరాదు
పడువానికి దాసోహమనక వడిబోవరాదు
సడిగ భాగవత జన్మవర్తనల చెడుగుల చెవి పెడగుడగుడ గూడదు ॥

హీనులజూడగ పదతీర్థ మానగరాదు
జ్ఞానహీన గురుపద తీర్థమేని గొనరాదు
తాను వైష్ణవ సముడనని తలపులిడరాదు
పూని ప్రాకృతులముట్టి సచేలస్నానములిడి పదజలము గ్రోలవలె ॥

భాగవతులు ముఖ్యులుగా భావింపవలయు
భాగుగ కడుజన్మమనుచు భావింపవలయు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నేఘడియ ప్రాకృతతీర్థ మిచ్చపడరాదు
వేగభావనా విధములెరుంగక భాగీట్ప్రాకృతభువి జొరగవలదు ॥

పరులుగున దివ్యదేశపు పడిసిగొనుటొప్పు
హరివాసరముంటినని యాడుట తప్పు
సురిచిరుడనని యాత్మస్తుతి చేతముప్పు
కరముదివస మొకక్షణమైనను గురుచరణ సరసిజ రజము నుతి గొనవలె ॥

పరాంకుశుని గాథలెపుడు పఠియింపవలయు
గురుప్రబంధమైన గడియ స్మరింపవలయు
దురభిమాని సహవాసంబు ద్రోయగావలయు
నిరుసమ వైష్ణవ వరచిహ్నలగని బురబురపొక్కెడుమూర్ఖు విడువదగు ॥

క్షమలేక దూషించువారి జూడ జనరాదు
విమల వైష్ణవనిందకుల వీథిబోరాదు
క్రమముదప్పు గురుద్వేషి కడను జేయరాదు
తమకు దేవతాంతర సంగమ పాపము జన్మవైష్ణవు బల్కరించవలె ॥

మనురత్నమునుదువువారి మరుగు జొరవలయు
ఘనసాధనాంతరము లేనికడ నిలువవలయు
మొనసి ప్రపత్తి నిష్ఠలతో ముచ్చటాడవలయు
తనివిలేక విషయాంతర సంగతి దగులు జనులగలసియుండవలువదు ॥

మీరి తన్ను వైష్ణవుల విట్ట నూరకుండవలయు
వారలకె హితవెప్పుడు వాఛింపవలయు
దారితప్పి యకృత్యములు దాజేయరాదు
శౌరిక్పరణము సల్పకచందన సారము తమలమశనమును గూడదు ॥

పెనుసాధనాంతరుల విత్తమును గోరరాదు
త-కిష్టభోగములు హరికి దార్పగారాదు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఘననిగ మోక్తిభోగములు ఘటియింపవచ్చు
వనజాక్షుడుగొను వస్తునంఘములు తనదు భోగబుద్ధిని గుడువదగదు ॥

తిరువలకమెదుట నమస్కరింపగా వలయు
నరసి గంధపుష్ప తాంబూలాదు లిడవలయు
విరులుజల్లి హారతులు వేడ్కబాడవలయు
చరణరజముగొని ప్రదక్షిణము తిరిగి మ్రొక్కి తనతెలివి నుడువవలె ॥

ఎల్లలోకములు తనయిల్లుగా నేలుకొన్నతల్లి తిరువడి
ఘళ్ళుమాకెల్లా వుత్తారమనుచు ॥

చంద్రముఖి చిరునవ్వును అందము కస్తూరితిలకం
కందుని కమలాక్షి కన్నులకాటుక దీర్చెన్
హంసయానచేత పంచవన్నె చిలుకయున్న
ఎంచరాని కళలతో మరుమించబోటున్న వీటికి ॥

పంచవాయిద్యములను భేరినగారములను
భోరుగ సన్నాయిలు బోరుకొల్వగా వీణమీటె
సామగామ పాడగాను చెలులాడగానూ
వారకాంతలిరుగడలు వింజామరల విసరనూ ॥

ఒప్పుగ తిరుప్పావుపాట ముప్పది దినములునుబాడి
తప్పుగ కూడారవెల్లి వప్పుగజేశెన్ రం-
గప్పనికూడి ఒప్పుగ వేంచేసున్న
ఒప్పుసేవించ కన్నుల తత్ఫలమా చెప్పతరమా ॥

మన్నారు రంగనిపై మమతయెత్తి కోరిబిలువ
ఆణిముత్యములు దెచ్చి అతివలు పంచ్రసోది యడిగిరి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రేయలు ఊర్లను సోధించిరి సాధించిరి
కాడెని విభుడును తన కస్తూరిరంగడనుచూ ॥

పెరియాళ్వారుల సుతకును పెండ్లియనుచు సాటిం-
చిరి యెల్లదివ్యదేశస్వాములెల్ల జేరిరి రంగామ-
న్నారునుగూడి పొంగుచు పెడ్లాడియున్నా చెం-
గట వేచేసియున్నా రంగనాయక చవితి వనుచు ॥

దాసురాలికాచార్యులైన మా చంపాటి శ్రీని-
వాసాచార్యులకు కృపచూడి కుడుత సేవ దొరకెను
భాసురముగ పురుషోత్తమభవము లన్నిటజేయు సకల
దోషములుబాపి సకలశేషికి మము బ్రోచుతల్లికి ॥

అపచారముకన్న నాత్మహానియేలేదు
యుపచారముకన్న చేతనోద్గతీలేదు
చపలచిత్తునకు వేరు సద్గతీగలదు
కృపకు లక్ష్యమగు నిపుణాత్మకుని కిహపరంబులు తుల్యంబుగగనపడు ॥

మనుజబుద్ధి గురువునందు మర్దింపవలయు
ఘనశిలబుద్ధి హరియందు ఖండింపవలయు
మనుజాతిబుద్ధి నతులందు ముగియింపవలయు
వనజోదరగురువర పదతీర్థంబున జలబుద్ధిని బొరిగొనవలయును ॥

హరిమంత్రములు శబ్దములని దోచరాదు
పరాత్పరునందు సామాన్యభావమిడరాదు
చరమపర్వమున కెక్కుడు సరణిగొనరాదు
చరమోక్తి చతుస్సప్తతి యిదియని సరవి వెంకటాచార్యులు నుడివిరి ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మనస్సంబోధనాత్మకములు

1

అంతరంగమ సమయమింతెరుంగవుగా
సంతతము రామానుజార్య చింతనసేయు ॥

బలిమిగల కలుషమండలి హాలాహలికచే
వెలయునాభాస సుఖములకు లోనై
వలగొను మరీచికాజల లహరిగనిడాయు
వలగొనెడు లేడికై పడి బడలి తడబడకు ॥

కొమరు లుమిసెడు లతాంకుర కదంబము తీరు
మరువేడుకలర సంభ్రమ లీలదగిలి
కమరుకొని నెగడు దవ గంధవహసఖశిఖా
క్రమణరుచిగని పతంగము పగిది విడిబడకు ॥

వరదుడగు శఠగోపవరుల కిరవగు మదిని
గురిగడవ నీకృపాగుణ రసములన్
గురిసి చక్కని శేషగిరి మనోహరు నాన
పొరలేక విభుడు దాపుననుండి యేలునిజ ॥

2

ఇట్టిభాగ్యము మనము ఎన్నెన్ని జన్మముల-పుట్టితిమి కంటిమా మనసా
గట్టిగా ఇకను లక్ష్మణయోగి పాదములు-పట్టి కదతేరవే మనసా ॥

రోషించి పరులమర్మములిట్టి చోటనుచు-రూపింపబోకువే మనసా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దోషమునకొడిగట్టి ద్రోహివై వైష్ణవుల-దూషించి చెడిపోకు మనసా ॥

వేషభాషలునమ్మి విపరీతమున ఆత్మ-నాశంబు గాకవే మనసా
శేషత్వమున స్వామి శ్రీపాద సంబంధ-సీమలో జేరవే మనసా ॥

తన భక్తులెల్ల ప్రియతనయులని ముందు శ్రీహరియానతిచ్చెనే మనసా
మనుజుల తదీయులను మానుషాధములని మదినెన్నబోకువే మనసా ॥

వినతనందను వార్తవిని మనంబునచాల వెరపు గలిగుండవే మనసా
అనుదినము ఉదయవరు దాసానుదాసులకు అడిమవయ్యుండవే మనసా ॥

వరవరముని కూరవర సింగరార్యులవలన ప్రియములుసేయు మనసా
అరసిచేసినయదియు తనదు యిష్టముమాని అతని యిష్టముసేయు మనసా ॥

నిరతమును అతని తిరునామములు బాడుచును నిర్భరుడవైయుండు మనసా
చరమశేషైన శ్రీభాష్యకారులకృపకు చరమావధైయుండు మనసా ॥

3 **సావేరి-ఆట**

వంచనలేక శ్రీవైష్ణవోత్తములకు అంచితముగ దాసివైయుండవె మనసా
మంచిదిసుమ్మి నామనవిగైకొని యీప్రపంచము విడనాడి భాష్యకారుల నమ్మి
చంచలమైన యీతనువు శాశ్వతమని ఇంచుక రోయక ఎల్లకాలమున
చంచలాక్షులపొందు సతమని తలచేవు సంచితమిదెసుమ్మి సర్వాఘములకును॥

హద్దులేక విషయాదులకొరకు యీ
కొద్దివారినిజేరి కొలువ నేమిటికే
ముద్దుగ యతిపతి సుద్దులె కొనియాడి
పెద్దలమంచను వద్దికతో జేరు ॥

ఎప్పుడో మృత్యువుతప్పదు నిజము నీ-
కప్పులవారు యీ ఆలుబిడ్డలును

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ముప్పునయముదెంతో దెప్పర మొకరింప
అప్పుడు నీకెవరో యిప్పుడే తెలుసుకో ॥

పచ్చికుండపాటి పసలేదు యీతనువు
చచ్చి పుట్టుచునుండు సద్గతి గనదు
పచ్చిబోయెలవంటి పగవారలార్గురికి
విచ్చలవిడి మట్టు యిదినమ్మి చెడిపోకు ॥

వదలక శ్రీచక్రవర్తి సింగరగురుని
పదములె నెరనమ్మి భక్తితోడుతను
ముదమున నీకిదె ముక్తికి తెరవని
సదమలముగను సన్నుతింపుచును ॥

4

ఒమ్మి నామనస విషయమ్ములిక నీకు
నమ్మినాచార్యులకు సొమ్మైన వెనుక యిత-
రమ్ములకు శేషమై దిమ్మెరపొయ్యెదవు ॥

ఆకుదిను కీటకము నమరభృంగము దెచ్చి
చేకొని తనరూపుజేసి విడచినను
తేకువతొ నదిపువ్వు తేనెలానును గాని
ఆకొని మునుపటి పసరుకాశించునటవె ॥

హేయమగు చర్మంబు గోయుచుండెటి యినుము
ఛాయజెడి పరుసమున స్వర్ణమైనను
శ్రీయుతాభరణము సేయనోపును గాని
హేయమగు చర్మఖండన కోర్చునటవే ॥

పట్టుదెలిసి శ్రీకౌస్తుభాచార్య వరసుతుడు
నెట్టు దాస్యపు పదవినిచ్చినంతటను

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పట్టపేనుగు దెచ్చి రాజుగాబెట్టిన తొ-
ల్లిటి పగిదిభిక్ష కేగునటవే ॥

సర్వాపరాధాం క్షమస్వయని యనాలె సతతము వోమనసా
దుర్విషయముల చెడుబామునొందక-
నిర్వాణపథికుల నివహమందున నీవు ॥

సారసాక్షుల చారుచరణ పల్లవముల
కూరిమితో చిత్తధాములై మించి
భూరి ఘృణామృత పూరము యెదజల్లు-
దురు తాపరమ వై దికుల నెడబాయక ॥

షడరుల నిరసించి సంసృతిదూరులై
కడు మోదహితులైన ఘనులగాంచి
అడియెద దాసుడ అపరాధిననుచును
పుడమిపైబడి దండమిడి యేలుమనుచును॥

అమలమైనట్టి మంత్రార్థము కృపజేసి
సుమహితమగు ద్వయసూక్తులచే
క్రమముతొ చరమశ్లోకముపై నిష్ఠయుజూపు
అమరాద్రీశులగూర్చి విమలుల కూడుకో ॥

ధృతిగల్గు శేషాద్రిపతి పాదయుగముచే
రతిగల్గు వెంకటరాఘవార్యులచే
గతియని తెల్పుచు పతితములెడలించు
హితమతులగువారి నుతి సేయుచేవేళ ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

6

పరమపదము గోరనేలనే ఓమనస నీవు పరమపదము గోరనేలనే ॥

ఒకటిరెంటి శేషమొకటి వొకటి శేషమొకటి రెండు
ఒకటి ఒకటినైన నూటఒకటి చూపి ఒకటి చెప్పి ॥

తొంటిదంట లంటగెంటి వెంటనంటి బంటుబంట
జంటనంట రెంటివింటి కంటివింటి నంటిననక ॥

విషమువంటి విషయసుఖము మృషయటంచు ద్విషమిదేహ
కుషిమిదాల్మి విమామధ్యసుషమమెక్కి ద్విషణులగుచు ॥

సకలమైన వికలములను పెకులజేసి నకులభూష
నకుల నాదముకుశితముగ దకుల సఖులనేటివారు ॥

నిస్తమగు సమస్తజనులకు స్తరించి మస్తకముల
హస్తమిడిన పరవస్తుగురుని ప్రస్తుతించినంతలోనె ॥

ఇంతిమంతనమున శ్రీరామశైల కాంతకృ-
షాంతరంగ మొసగి తమదు చెంతచేర్చినంతలోన ॥

7

ఒకరన్నరని చింతనొందకు నిన్నొకరన్నరని మదిగుందకు
మామకదైవ మెంబెరు మానారనకగాని ॥

రెంటిలో నొకటి నాశించకు రెంటినంటెడు ఘనుల దూషించకు
తొంటి కర్మములు పోగెంటు నీవెనువెంట-
నంటినగురుని విడనాడక యేవేళ ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కులము కారణమని నిక్కకు దుష్ట-
జాలాల చేతులో చిక్కకు
తెలియక పరులనిందించి నరకకూప
ములబడి చెడి నీవు మోసమొందిగనేల ॥

గురితప్పి తిరుగనూహించకు సింగరగురుని పరునిగ భావించకు
సరసతచే దాస్యసరణి దప్పక నిరం-
తర మాయితర మంత్రాంతరముల జేరక ॥

8

దాసులదాసి గావలెను ప్రకృతి వాసనలణగిపోవలెను ॥

ఆసూరి వంశజులైన రామానుజ దాసులదాసులదాసులైనవారి ॥

చదువులు చదువగనేమి విప్రజాతిని పుట్టగనేమి
మదమత్సరములన్ని వదల ఇలయాళ్వారు
పదములు సేవించి ముదమొందువారల ॥

తుదమొదలెన్నడు లేని భావతోయధి దాటుదమని
ముదముతో యతిరాజ పదములపై ప్రేమ
వదలని వారల పదములు సేవించు ॥

పరమభాగవతుల సేవ మనకు దొరికితె ముక్తికి త్రోవ
స్థిరముగ వారల తిరుపడిఘళ్ళను
గరిమతో సేవించి ఘనులైనవారల ॥

వేషభాషల భ్రాంతులుడిగి తమ దోషములన్నియు నుడివి
శేషశాయి సర్వశేషియైనట్టి వి-
శేష ధర్మము దెల్పు కాషాయాంబరధరుని ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పరమార్థమని మదినిదలచి గురుచరణాబ్జములు నమ్మికొలచి
వరచక్రవర్తి శ్రీ తిరుమల గురుడె శ్రీ-
హరియని మనమున గురిగల్గువారల ॥

9 ఆనందభైరవి - ఆట

కాకమానదు కర్మానుభవము కడకు త్రోయరాదు
కాకమానవు సుఖదుఃఖంబులు లోకములో సువివేకులకైనను ॥

చీకటి వెన్నెలవంటివి కావా సిరిసంపదలెల్ల
ప్రాకటముగ వీటికి భ్రమజెందక చేకొని యతిపతి సేవజేయవలె ॥

హేయమూలమీకాయము సతమని హితవుగోరనేల
జాయమానకృప సేయగోరుచును పాయక సద్గురు పంచజేరవలె ॥

పుట్టుట గిట్టుట ధరలోపల యిది పూర్వకర్మవలము
పట్టుగ శ్రీమద్భాగవతాంఘ్రులు ఘట్టిగబట్టుక పుట్టుకణచవలె ॥

మోసమనక యీభవమునబడి బహుగాసినొందనేలా
వాసిగ యతిపతి దాసదాసులకు దాసిని నేనని దాస్యము కనవలె ॥

ధరలోపల వరచక్రవర్తి శ్రీతిరుమలార్య గురుడే
కరణత్రయమున పరుడని నమ్మికొ ముగిపెముతోడుత విరజ దాటవలె ॥

10

రంగని మరువకె ఓమనసా ॥
రంగలరంగ శ్రీరంగమునందు భు-
జంగముపైని చెలంగెడి కస్తూరిరంగని ॥

తలిదండ్రుల భవమ్ములు దబ్బర
చుట్టములు మిత్రజనంబులు దబ్బర

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సంసారము దీని నమ్మతగదు
తగదు వగ దెలియ బలికెను ॥

మానక నీలోన దొంగలారుగురు
పూని జ్ఞానరత్నమపహరించియు
పూనుక కాచియున్నారు యిప్పుడవ-
ధానమున పలికెదను ॥

మోహమనె చీకటిని తగిలిచెడి
ముదితలనె తప్పుదోవలను బడి
దేహము సందేహమనుచు దెలసి
ఇత్తరి సిరిగిరి నిలయ సఖుని దలంచవె ॥

11

యతిపతిని నుతియించవె ఓమనసా ॥

యతిపతిని నుతియించు యితరచింతలు మాని
అతులితమైన సద్గతికి దెరవని ॥

భవబంధములు బాయునే తాపత్రయ దవవహ్ని చల్లారునే
భువిలో యికనీకు పుట్టుక లేకుండు
అవిరళముగ పరమానందమబ్బును ॥

మదమత్సరము మానునే సంసారాబ్ధికిదినావ దరిజేర్చునే
వదలక యెప్పుడు మదిలోన దలచితే
సదమలమైనట్టి పదవిదొరకు నీకు ॥

పరమపదము జేరునే యింతకుమించ వెరవేమిలేదుగదే
వరచక్రవర్తి సింగరగురువరుడే శ్రీ-
హరియని మనమున మరిమరి నెరనమ్మి ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

12

రామానుజాయనవే ఓ మనస - రామానుజాయనవే
రామానుజయని నామముదలచి పరం-
ధామము చూరగొనవె - ॥

పతితులనెల్ల నేలిరే దాసులకెల్ల
హితము ప్రసాదించిరే వైష్ణవధర్మ-
మతులితమైన సద్గతికిదె తెరవనుచు
మతముద్ధరించి మించిరే - ఓ మనసా ॥

పరమపావనులైనారే చేతనులకు
వరకల్పతరువై వెలసిరే రక్షించేమని
బిరుదు వక్కాణించి యిరువుగ
తిరుమంత్రము గరిమెతోడుత చాటిరే - ఓ మనసా ॥

సిరికి సోదరులైనారే శ్రీశునికన్న
కరుణాసాగరులైనారే - యెన్నగ ధరలో
వరచక్రవర్తి తిరుమల గురుడై
పరమధర్మము చరమార్థమని దెలిపిరే - ఓ మనసా ॥

13

మనసా గురువరుల మహిమ (గనుమా) నీ కోరికెల్ల
కొనసాగ బోధింతురు
ఘనసాధుగతి గనుమా ॥

పరిపరిగతులబోక వినుమా శ్రీ భాగవత
వరులసరణి గురుతెరిగి నడుచుకొనుమా దేశికదివ్య
చరణాబ్జముల నాశ్రయించుకొనుమా ద్వయ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తిరుమంత్ర చరమశ్లోకాది దివ్య
పరమార్థమ ఆనతిత్తురు - మనసా ॥

తాపత్రయములెల్ల నణచి శేషిశేషస్వ-
రూపములెల్ల నేరుపరచి యీ మాయోపాయ
వ్యాపారములన్ని విడువదలచి కరుణింతురు వేద్క-
ప్రాపూర్వరాగ నియతి శ్రీపాదసేవ జేసి ॥

ఆర్తిప్రపత్తి నిష్ఠగలిగి ఇహభోగాపేక్ష
వర్తుల సంగతులెల్ల వదలి పరమాచార్యుల
కీర్తించి యెంతో భక్తిమిగిలి నల్లాన్ చక్ర-
వర్తి శ్రీ తాతార్యులమూర్తి మంతము దెలిసి ॥

14

రూపకతాళం

దోసకారి మనసా యేల తోచదే నీకు
భాసురముగ రామానుజ దాసులె రక్షకులనుచు ॥

కడలేని జన్మములెత్తి యిడుముల బొందినప్పటికి
దయేశుదాసులసేవ కొడబడలేనే యయ్యయో ॥

గురుడె దైవమనుచు ననెడి గురినమ్మితె పరమపదము
పెరటికల్పతరువనుచు గరిమతో శృతులు చాటగా
ధరలో నెంబెరు మానారుదాసుల చరణాబ్జ సేవ
విరివిగా పరమార్థమిదియె నెఱనమ్మి కొలువవలె ననుచు ॥

ముదముతో శ్రీ భాష్యకారు పాదపద్మము లందు ప్రేమ
వదలని వారలె పరమపదమిచ్చే దేశికులనుచు ॥

వరదుడౌ శ్రీ చక్రవర్తి తిరుమలార్య గురుడేనిన్ను
దరిజేర్చి రక్షించే యేలేదాత దైవమని గట్టిగా ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

15

ఛీఛీ పొమ్మన్నా పోవేమే సిగ్గుమాలిన పామరమా
పాచితనువునందజేరి భ్రమసి నాచుట్టూ తిరిగేవు ॥

ఎన్నెన్నో జన్మాలనుండి నిన్నుగూడి చెడగాచూచి
కన్నతండ్రివలె దేశికుడు కరుణించి నన్నేలినాడు ॥

నీతో పొందుచేయబట్టి నీచజన్మములెత్తించి
రోతకూట తనువందున రుచిబుట్టజేసితివయయో ॥

కనికరమింతైనలేక తనువుపై నాశపుట్టించి
వెనుకొని నీవుజేసే మాయకనుగొన్నాను గురునివల్ల ॥

నాది నేను యనుకొనేది నీమాయచేతనే కదా
నేనెవ్వరో నాదిలేదు నీకృత్రిమము దెలిసె ॥

వాసిగా నల్లాన్ చక్రవర్తి తిరుమలార్యగురుడు
దాసిగా చేసుకొన్నారు దరికి నీవురాకూడదు ॥

16

ధన్యోస్మియని నీవు తలయొగ్గుదువు గాక
అన్యభాషణముల నాడకే మనసా
సన్యస్తభరతను స్వాములు నీపైని
అన్యాయములు చాల నల్లుచుందురు వేగ ॥

పెరియనంబి బహిష్కరణము జేసిన
గురులతోనేమైన కోపించినారా
గరళముజేర్చి రంగని తీర్థమొసగు శ్రీ
కరులతో యతిపతి కంపించినారా ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తెలవారుతరి భోగమిలు జేరెనను వే-
త్తలతో యెంబారుల్ వితర్కించినారా
బలసి యనాచార పరత ప్రకటించు వా-
రలతో కూరేశులు రచ్చెక్కినారా ॥

తమ వాచ్యమెల్ల సత్యంబని బలుకును-
త్తముబట్టి భట్టరు దండించినారా
ఉమిసి నిందించు ధన్యునిజూచి నంబిళ్ళ
సమయము దప్పి ప్రసంగించినారా ॥

కులము ముంచెనని కొండ్యము జెప్పునా
ర్యులతో లోకార్యులు రోషించినారా
తలవాకిటను జెప్పుదార్చు మహాత్ముల
నలవేదాంతాచార్యులదలించినారా ॥

నడురేయి మఠమగ్ననిడు కృపాళులతో వెం-
బడి పెరియజీయరు భాషించినారా
చెదక నృసింహ దేశిక వెంకటార్యుల
కదకంటిచూపు చక్కగ మనకుండే చాలు ॥

17

దాసోహంబనవే మనసా దాసోహంబనవే
దాసోహమ్మని దాస్యమ ధనమని
వాసికినెక్కిన వైష్ణవులనుగని ॥

దోషమనుచు తెలిసి విషయముతోటి పొత్తు రోసి
వేషభాషలుడిగి పెద్దలవెంటనంటి తిరిగి
దోషభోగ్యయతివేషమతోద్ధార
భాష్యకారయని ప్రస్తుతింపుచును ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సోహమనుచునకు కుమతపు సుద్దులు విసబోకు
మోహజలధిబడకు పరసతిపొందు గోరబోకు
ఊహచేసుకొని ఉత్తమోత్తముడు
సాహసుడాయతిసార్వభౌమునకు ॥

వాదములేమిటికే పరధనవాంఛ సేయబోకే
నాదిది యనుకోకే ప్రాయము నమ్మిక పడబోకే
వేదవేద్యయతివేషమతోద్ధార భాష్యకారయని ప్రస్తుతింపుచును ॥

వారక సతతమును వరశ్రీవత్సగోత్రజులను
కూరిమితోడుతను సింగరగురు నుతింపుమను
ఘోరభవార్ణవతారకుడనుచును సారెసారెకును ॥

18

ఇది మాయ నమ్మరాదు సంసార
మిది మాయ నమ్మరాదు ॥

ఇది మాయసంసారమెందుకును భ్రమబొంది
తుదిముట్టలేవుసుమి దోషముల కాలయము ॥

తలపోయ దారసుత ధనములన్నియు నీకు
కలవంటివని తెలుసుకో
తలపు శ్రీయతిరాజు దాసదాసుల పాద
తలములందుననుంచుమీ గట్టిగా ॥

జలబుద్బుదము వంటి తనువు తలపోసితే
కలనైన నమ్మదగునా
తెలివితోడుతను సద్దేశికుని పదభక్తి
వెలలేని ఫలమిదియె కులదైవమని నమ్ము ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఎందరైరో తల్లు లెందరో తండ్రులీ
చందమెరుగక యాశచే
ఇందు సౌఖ్యముగోరి యిడుములను బొందకను
ముందెరిగి యాచార్యునందు చిత్తముజేర్చు ॥

అతిపాపములచేత నాయాసపడుచు యీ
క్షితిలోన సుఖమనుచునూ
సతులవలలను దగిలి అతిబాధపడక శ్రీ
యతిరాజు దాస్యమె గతి యనుచు గడతేరు ॥

వరదుడౌ శ్రీ చక్రవర్తి తిరుమల
గురుని చరణాబ్జ సంసేవచే
స్థిరతరోల్లాసమౌ పరమ పదమందెదవు
కరుణాబ్ధి శ్రీచరణకమలములె గతిసుమ్మి ॥

19

ఎంత రోతజన్మ మాయగా
సంతతంబు నుడయవరుల
చెంతనుండవలె నటంచు
కొంత కొంత తెలిసియుండి కోరి కొలువలేనైతి ॥

వృత్తియైతే మంచిదేసుమీ
తత్తరంబు లేకుంటె ధన్యుతముడ నౌదుగాని
చిత్తకుక్కవంటి వాడను యేపట్లనైన
బత్తిలేని పాడుగోడను చదువుసంధ్య
లుత్తజేసి పనికరాని రిత్తమాటలాడుకొనుచు
బిత్తరుంనుజేసి వారిపొత్తుగోరి బేలనైతి ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

హృదయమైతె మంచిదేసుమీ
అదటుగుణము లేకుంటే - యోగ్యతముడ నౌదుగాని
కొదమకోతి వంటివాడను మాయలకును
ముదిమినక్క వంటివాడను పెద్దలందు
కొదువలెన్నుకొనుచు యింత
నెదురుతేక కారితనయ
పదసరోజ భృంగ మనగబరగుమిమ్ము నెరుగనైతి ॥

రూపమైతే మంచిదేసుమీ
పాపబుద్ధి లేకుంటే భవ్యతముడ నౌదుగాని
మేపుగొడ్డు వంటివాడను నన్నెన్నిచూడ
వేపవిత్తు బోలినాడను అనవరతము
చాపలమున ముషిణిపండువంటి జాడ వేషమునను
దోపగలిగి దాసిననగ నోపలేక యివుడుజెడితి ॥

పేరువిన్న మంచిదేసుమీ
గారడంబు లేకుంటె ఘనుడనై యుందుగాని
వూరపంది వంటివాడను పెద్ద సో-
మారినై తిరుగువాడను యేపట్లనైన
దారిలేక మేరమీరి యారుడూరుజంది మంత్ర
సార మెరగలేక ధనముగోరి తారుమారైతిగాని ॥

ఎన్నికైతె మంచిదేసుమీ
కన్నవారి నమ్మకుంటె ఘనుడనై యుందుగాని
దున్నపోతువంటివాడను యతీంద్రమిమ్ము
సన్నుతించలేని వాడను ఎవ్వారికైన యెన్నరాని దుండగీడ
నన్ను దేవరాజ రాజరూప
మన్న తావకావతార మనుచు మనసు ననగనైతి ॥

23)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

 Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

20 కాంభోజి – ఆది

పతిహితవే సమ్మతియని తిరిగే సతిని గూడవలెను
పతిహితవుగాని సతియైతే పురుషుడెతియే కావలెను ॥

మనసుమనసు కలసినచోటను తామర్మమీయవలెను
ఘనకొంచెములెరుగని చోటను కపటముంచవలెను ॥

దోషయీషణత్రయ బంధువులను నిరోధించవలెను
శేషశేషిసంబంధము దెలసి విశేషే కావలెను ॥

నిరతము అన్యంతరములు శ్రుతిగా నిగ్రహించవలెను
ధరలో వేంకటదేశికులకు తద్దాసిని గావలెను ॥

21 కేదారగౌళ - చతురశ్రిగతి

పర్వత్రయ సంబంధ తదీయులే
పరగతియనుకొనుమా మనమా ॥

సర్వధూర్వహులు సర్వేశ్వరయతి
సార్వభౌమ పరిసర వర్తనులగు ॥

అనుభయులై యుభయానుమతిని తా-
మనుసరించి మించి తదుభయులను యెంచివరించి
గౌరవమున యుభయుల మించి
మనకు హరికి యేలినవారల
కన్నను బహుముఖముగ ఘనులని యెంచి ॥

మనురాజస్థిత మధ్యమపదనిష్ఠను యనుమతి గొనుమూ
పరగతికిని సాధనమనుచుమూ సుస్థిరమున దాసిని యనుమూ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సునిశితమతి కలిహన శఠరిపుముని-
మననములను వెనుకనుము దినదినము ॥

అంజనగిరి శ్రీహరి తనునయన సమంజసాత్మసములూ
ప్రాంజలికాస్మత్ప్రాపోన్మూలన పరమకృపాఘనులూ
పుంజీకృతభవభంజక సద్గుణ పురాణాప్తతములూ
రంజనకరగురురత్న నృహరిగురు మంజుహృదయ పరమానందులగు ॥

22 శ్రీరాగం - మిశ్రి

కలగిన్న ఫలమేమొ తెలసెనే మనసా ॥

ఫలదాయక శ్రియఃపతి వాత్సల్యముచేత
తలిరుబోణి యొకానొక శ్రీ
తిలకమున్గని సీతయని మది
తలచి తత్ప్రతి తదనుజోపేతముగ సంస్తుతి సలిపితిమిమన ॥

మాతండ్రి యెంబెరు మానారసిగా
ఖ్యాతిగ వచియించి కలను మేల్ గాంచినది
జాతునాసౌపురుషకారేణేతి వాక్యశ్రవణమున సం-
జాత నైరాశ్యాధిగతమతి భీతి హృత్సంప్రీతిభవముగ ॥

శ్రీపతి యతిరాజశేఖరుల పొందు
ప్రాపుగజేసే మన భాగ్యమేమందు
సాపరాధులమైన మనయఘతాపముల నడగించి సద్గతి-
దాపకము యతిరాజ సంబంధము మనలకుత్తారకంబని -

ఘనభాగవత సంఘములోనెవరైన
మనను యుద్ధతవాక్కులనిన యనుమతిజేసి
అనుభయులునై ఉభయుఁను భా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మపుగ మించిన మాధ్యమికులను
మనము యనుదినమునను యెల్లెడ
లను యనూనము నను కనుంగొని ॥

శేషాద్రిపతి సర్వశేషే భావకుడు
పోషించుటకు సర్వ పూర్ణోత్తాంకుడు
ఈషణత్రియ రహితమున మీరిఁయె మనమున నమ్ముకొని య-
ద్వేషమున పరత్నత్రయమునకు శేషపది మనుమనుచు దెలిపినవ ॥

23 కేదార - ఆది

ఇంతచింత నీకేలనే మనసా
సంతతంబు యతికాంతునెంతువు గాక ॥

లెక్కలేని జన్మ కెక్కుడైన కర్మ
నుక్కడంచ దండ ఉదయవరుడుండ ॥

దుష్టంకర్మాధీనం దేహంతావిహీనం
శిష్ట దృష్టిసిద్ధి శ్రీయతీట్పదీనం ॥

వారివీరిజూచి నోరుబారజాచి
మేరమీరి హరిని దూరరాదు రేచి
హరి శఠారి యతివర వరార్యప్రీతి
కర నృసింహ రంగగురు కృపాత్తవైతి ॥

అంజనాద్రిస్వామి రంజనైకభూమి
మంజులాంఘ్రులైన మౌనిమర్మిగామి ॥

24 పూరీకల్యాణి - మిశ్రి

యతిపతియే మనగతియని నమ్మవె ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సతతము కరుణాన్వితులై దాసుల
వితతాఘములను వీక్షింపగ మానస ॥

కారుణికాఖిల కూరాధిపముఖ
సూరిజనాపరా పారంపర్యం
ధారక మద్గురు ధారక చరణులు ॥

ఎన్నికచే పదునెనమిది మారులు
మన్ననతో గురుసన్నిధి వదలక
క్రన్నన చరమముగాంచి సాయించిన ॥

శేషాద్రిపముఖ శేషివినోదులు
శేషజనావన చిత్తనృహరిగురు
పోషకధారక భోగ్యపదాబ్జులు ॥

25

శుద్ధబంగాళ – చతురశ్రి

మనమా తెలిపెద విను యతిపతి పద
వనజ మధువ్రగోల మేలుగలుగును ॥

వినయముతో తన్మను మననావృత-
ధునిలో మునిగిన దురితము తొలగును ॥

పాంచరాత్ర సంప్రతి పన్నార్థము
మంచిగ వివరించి నిశ్చయించి
పంచనంబులు వరించివ సంగతి
నెంచి సుపథమును గాంచుటకైనే ॥

సకలోపాయములకు గం నిఖిల దు-
శ్శకములను దలంచి యనుతపియించి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సుకరోపాయమీ సూరియనుచు భూ
ర్వికులగు గురువులు విశదపరచ విని ॥

మూలమంత్రగత ముఖ్యసారమును
తాలిమిచే నరవితతికి దెలియ
యేలికలగు బుధులెల్ల వచించిరి
తేలికగా తెల తేటపరచవిని ॥

శేషగిరీశ విశేష కటాక్ష వి-
శిష్టులు శిష్టులు విబుధవరేణ్యులు
పోషకధారక భోగ్య నృహరిగురు-
వేషియైనముని విషయచరితమును ॥

26 బిలహరి — రూపకం

వినుమా వినిపింతునే మనమా ॥

అనిశము దుర్విషయాంతర
ఘనతర వననిధి మునుగక ॥

అనుమానించకు బహుఘనమా
అనుదినమును యతిపతిపద
వనజములను గతియనుటకు
వినుమా యనుయామున సూక్తిని ॥

కనుమా య స్థిరమనుకొనుమా
వనితల తనయుల అనుజుల
ధనకనక ప్రముఖములను
మనుమా మునిగణ మననామృతమున ॥

కనియున్ కారడవిన్ బడకన్

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మన నరహరి గురువర సూక్తిని నా-
మనవిని గైకొని
వినయంబున వృషగిరిహరి సాక్షిగ ॥

27 కాఫి - చతురశ్ర

మనసాయనమ్మను షే శ్రీరంగని కేతనతే
అనితరసాధారణ వాత్సల్యాంబునిధే ప్రణతావన జనజీవన ॥

నిరుపాధిక జనకా దయాపర కారుణికా ॥

నరసంరక్షణానవరతకరధృత ఖరకరారిదర పరమగుణాకర ॥

పటుతరలీలా నటనా స్వేచ్ఛాసం-
ఘటితా ఘటనాపట ॥

తటినీతటరుహ కుటవద్భయ సం-
స్ఫుటితహృదయ సంకట భిన్నేమయి ॥

చేతనాపరాధాసహనా త్రిగుణాతీతా క్షమావహనా
పాతకాతి మహాపాతక కాకశతాతీతేబహు భీతియుతేమయి ॥

శేషనగాధిపా ప్రముఖా సకలార్చా శేష్యవనసుముఖా
పోషకధారక భోగ్యనృహరిగురు వేష త్వాంవినా విదితగతికేమయ ॥

28 మధ్యమావతి - మిశ్ర

స్మరమానస యతిరాజం నరసురమహీజం ॥
చరమపద నుస్థిరవిరాజం స్వరజ మధ్యాక్షర సుభాజం ॥

రంగేశహృదయాంతరంగం గురుపుంగవాంగం
రంగదుభయ విభూతిసంగం మంగళాకర దయాపాంగం ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ధవళోర్ధ్వపుండ్రవిలాసం సుత్రివళిభాసం
రవళితోభయ నిగమసూక్తి విరాజ మానాధర వికాసం ॥

భువనైకమోహనరూపం భువిభవసుదీపం
సువినయ జ్ఞానప్రదీపం అవననిజగుణ మణికలాపం ॥

శేషాద్రినిలయాంత్యవేషం చిత్పోషణేశం
పోషక శ్రీనృహరిగురు వాగ్భూషణాలంక్రియాతోషం ॥

29 మధ్యమావతి - ఏకతాళ - ద్రావిడపాట

మనదేపున్ శేదిశొల్లప్పోమో అతిచంచల మాగియ ॥ మనదే ॥

యెసలిరుపేన్నోర్ విన్నై యుళగప్పట్టిని నానుఁయేనవర్ క్కుమైన్‌గిల ॥మ॥

పిరవిక్కడలి లెవిఖుస్దు ముఖుగి మున్నంకురవోరు త్రైత్తవత్తైయిఖన్దు
అరివుమత్తు(౨౨) పొయ్‌ప్పొరుళ్ పశైత్తు
యెణ్ణరుమొరుతున్ బంపెరుగికిడక్కుఉ ॥

పండేమాల్ శెయ్‌దనన్ మైమఅన్దు ముత్తైత్తడంగళ్ కఁడుమయంగినీ కరైన్దు
తొందర్ తొండరైక్కండి గఖుమవై
యుండుశిరియనుళ్ మండికిడక్కుఅ ॥

రామసోదరన్ తాళ్‌పణిన్ద శ్రీదేవరాజన్ తామరైకైగళిలణైన్ద
పూమగళ్ పెరున్దేవీమెన్ ముత్తైయాళ్
తామరుళ్ శెయ్‌ద దరియామలిరుక్కుఅ ॥

30 కాఫి - ఆట

శ్రీరామానుజులను జేరిబ్రతుకుమిక నూరకెతిరిగి వేసారకె మనసా ॥

సారజ్ఞులితరమేఁచక మంత్రార్థసార మీఘునునియాకారమసగవిని ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గావనుపాయత్వ గరిమవిలక్షణ జీవవిశిష్ట హృశీకేశుడనుచూ
యావిధమెరిగించునట్టి పదద్వయభావమందరికి వృజీవనమని తేరి ॥

పరునిసౌలభ్యమీ పగిదినమరునని గురిజూపుచున్న యక్కరములనెరిగి
గురునికె శేషమై చరమపరమ ధర్మమగశి యనుభవించు సరసులగనివిని ॥

సౌమనస్యమున చరణశరణార్థముల మామేకమను సూక్తిమహిమచే దెలసి
ధీమంతుడగు మాదేవరాజగురుడా మహనియ్యుడేయని మరిమరిగోరీ ॥

31 పంతువరాళి - రూపక

ఉడయవరుల తిరువడిఘశె గతియని పడియుండవె మనసా ॥

అడియేడదాసుడ నపరాధిని కడుజడుడనవే మనసా ॥

శారదనారదులీరసికుని హితకారియనవే మనసా
సారంగాఖ్యపురీరమణుడు దాసరిననగదె మనసా
శ్రీరమణుడు హృదయారాధునిగా జేసెడగదవే మనసా
ధారణిహరి సంస్థాపనములకు నాధారముగదె మనసా ॥

అముధల్వనని యామునులుకుగొని యాడిరిగదె మనసా
ప్రేమను వీరిని పెరియనంబిమనె యామనులు మనసా
మామకధనమని మధురకవులు నెమ్మదినెంచిరి మనసా
స్వామియనుచు పంచాచార్యులు ననుసంధించిరె మనసా ॥

చరమశేషియని శఠకోపులు మునుజాటిరిగదె మనసా
తిరుమంత్రము తత్పరమని వరమునిదెలిపెగదవె మనసా
గురుపరంపరకు గురుమణియని యందరుగొలిచిరె మనసా
కరబదరీసమగరిమ దేవరాడ్గురుడొసగెనే మనసా ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

32

పంతువరాళి - చాపు

ఇతరవిషయముల సుఖమేలనే ॥ మనసా ॥
సతతము దేవరాజ - స్వామి కృప గలుగనీ ॥ ఇత॥

జనులు నిను పరిభవించిన వినుచునుపకార- మనుచు దలపోసి నీవను దినంబూ
ఘనమైన సంతోష కలితమగు దయగలిగి
అనుమానములుమాని - యతిశయించకనునీ ॥ఇతర॥

వరమంత్ర కలితుడె వ్యాళములబట్టు గతి - నిరవొందు సన్మార్గ నిరతులెల్లా
పరమ ధర్మమును చేపట్టి తదితర ధర్మ
మరయరని యూహచే నెరుగవలె గాకనీ ॥

భేషజములగు వట్టి వేషభాషల నితర - దూషకుడవై అధికరోషముననూ
దోషముల బొరయక విశేష సద్గుణసంఘ
భూషణులు తద్దాస - భూతులని యనకనీ ॥

సాపాయ కలిత దుస్స్వాతంత్ర్య రూపమై - యేపారు సాధనములెల్ల మానీ
తాపాది సంస్కార తంత్రుడవై యుపా
యోపేయ మగు గురునీ - ప్రాపు జేరకనునీ ॥

ధరరామసోదర పదాంబురుహ సమదలం - భరమనగ సుజన సంభావ్యుడగుచు
వరదేవరాజ సద్గురుడు నవవిధములను
పరితోష మొందింప - బ్రతుకవలె గాకనీ ॥ఇత॥

33

కాఫి - ఏకతాళ

వినజాల వదేమె వో మనసా వినజాలవదేమె ॥
అనఘ పరాభ్యుదయానర్థములు జూచి తనదన వలెనని తరిమి బల్కినగాని ॥

నిందాస్తుతులు రెంటియందన్వయము గల్గి గుందకుమని జాటితీ
అందరికన్న నేనధముడనని నిత్యానందముగను మంటినీ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ముందె యర్థకామములకై శిష్ట గోష్ఠియందు జొరకు మంటినీ
సందేహ పరుడవై చరమ చరమ నిష్ఠలందు కొదువలెంచు టనుచితమగునంటె ॥

పరవధూ పరధనాపహరణ పరుడవై పరువులెత్తకు మంటినీ
అరశి యిచ్ఛకముగా నోచిత్యోక్తు లాడుచు తిరుగవద్దని జాటితీ
కరణ త్రయమున భాగవతాపచారములకు వెరచి తిరుగుమంటినీ
పరమాత్తారకులైన భాష్యకారుల నెరిగి పరతంత్రుడవై వారిబానిశ వగుమంటె ।

స్వఖ్యాతి లాభపూజలు వద్దువద్దని ముఖ్యముగా జాటితీ
సౌఖ్యమంచు జిహ్వాచాపల్య పరులతో సఖ్యము వలదంటినీ
శ్లాఘ్యమౌ వచనభూషణదివ్య శాస్త్రతద్వ్యాఖ్యలే వినుమంటినీ
ప్రఖ్యాతిగా కులపతియౌ మాదేవరాజాఖ్యుని యభిమానమందె యొదుగుమంటె ॥

34 కల్యాణి - ఏకతాళ

వెలివేసిరని యింతవెరచే వేంతవెఱ్ఱిదానవె మనసా ॥

అలనాడె దేవరాజార్యుడు నీదగు
వెలిని లోపలగలిసి మెలగుచు వలయు ఫలములు వరుసనొసగగ ॥

గుణహీనుడవు గనుక నీహితవెగోరి జెప్పిన వినక
అణుమాత్రమైన భయములేక మెలగెద
వనుచు ననువుగ నీదువర్గము నణచవలెనని ద్రోచినంతనే ॥

భోగలీలలు రెండు నిండి పరిపూర్ణడుగుచునుండు
శ్రీగురుడు నీయెడ జేరినవ్యాప్తి వి
భాగ మెరిగి త్వదియ్యకృత్యము లాగురునివని దెలిసియుండగ ।

సవిశేషమగునట్టి యానవవిధ సంబంధములబట్టీ
భువిలోన కర్తృత్వ భోక్తృత్వ స్వాతంత్ర్య
భవనుడై కవగూడి పావన పావనుండై దాస్యమొసగగ ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గత్యంతరత లేక ప్రత్యహము కృత్యాకృత్యవివేక
కృత్యుడవై సత్యనిత్యానుష్ఠానాదు
లత్యధికముగ సర్వమాచార్యాత్మకంబని యనుభవించగ ॥

రామసోదర గురుని జేరిన దేవరాజదేశిక వరునీ
మామేకమను మాట మరువక నితరదు
ష్కామితాఘ విదళనసర్వ స్వామి పదములనేమరసి నిను ॥

35 ఆనందభైరవి - చాపు

అనాడే నీతో నేననలేదా
జ్ఞానాధీకుల పొందుగనవె వో మనసాయని ॥

చరణ శరణపద సరణిని దెలిసిన చరమాధికారుల సన్నిధిజేరి
చరమ పర్వమునందు చక్కగనిలచి పరమానందమున నిర్భరత జెందుమని ॥

సరగున సంసారసాగరమున బడి బొరలకుండెడి త్రోవపరికించీ
హరియు సిరియు గురులాత్మ రక్షకులని గురుతుదెలిసి నమ్మికొనియుండు
మనుచునే ॥

మురిపముతో దేహపరవశులగుచున్న గరితలగూడి దుర్గతిగూలి జెడక
పురుషార్థమర్మము నెరిగించి యేలిన వరదేవరాజ సద్గురుని జేరుమని ॥

36 శంకరాభరణం - అట

ఇకనేటిభయమే ఓమనసా నీకికనేటిభయమే ॥
యికనేటి భయమే యీసకల కర్మములను
పెకలించివైచి నీవకలుషమతినుండకిక ॥

చలముపోజేసి యీకుమతులసంగతి రోసి
కులగోత్రములు తెగగోసి విలక్షణకులజులతో పొందుగోరి యానందింపకిక ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పరికింపరాని భ్రష్టపుదేహబంధుల మానీ
కరుణింపగురుడేగాని తదన్యులనరయగ తగదని భరసమర్పణజేయకిక ॥

రామసోదరుని పదాబ్జవిరాజబంభరునీ
యీ మహిదేవరాజేంద్రుని పదములు వేమారుదలచి వివేకముతోనుండకిక ॥

37 **అసావేరి - అట**

అనతిచ్చిన సదాచార్యుల శ్రీసూక్తి ననుసరించవే మనసా
హానివృద్ధులు గనలేని నీపై కృపబూని మంత్రత్రితయానుభవార్థము ॥

చేరిమకారముచే స్వస్వరూప ముదారత దెల్పుననీ
హారివిరోధ్యుపాయ స్వరూపముల నుకారమే దెల్పుననీ
గారవమైన అకారము పరుని యాకారము దెల్పుననీ
తేరిలుప్త చతుర్థిని పురుషార్థ ప్రకారమమరునని గరిమను ప్రణవార్థ ॥మానతి॥

తమనియ్యమైన అకారమే పరస్వరూపము వివరించుననీ
అమరులుప్త చతుర్థి నాత్మఫల స్వరూపములు లసిల్లుననీ
సుమహిత శ్రీసంబంధమున విరోధ్యుపాయములు తానమరుననీ
భ్రమదీర భగవత్ప్రథమాభిధానమై యమరి కారణరూపమైన అకారార్థ ॥

అరవిరి ప్రణవమునందు స్వస్వరూప మరలేక యుండుననీ
మురువౌ నమః పదమున నుపాయ విరోధులిరువుగ దనరుననీ
అరుదైన నారాయణపద మదియల్ల పరుని బోధించుననీ
తరుచుగ నాయపదముననను పురుషార్థ మరయవెలసి యుండునని తిరుమంత్రార్థ॥

మను రాజవివరణ మనవు ద్వయోత్తరమున విలసిల్లుననీ
అనువైన చరమ శ్లోకార్థ వివరణముగన పూర్వవాక్యమనీ
పనిబూని ప్రాప్యప్రాపకముల మూలధనమై భాసిల్లుననీ
అనుపమగతిమీరు యర్థపంచక తత్త్వతను బోధించునని ద్వయచరమార్థములా ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆదిఅకారము నవలియక్షరములు పాదైన పదద్వయము
ఆదటవాక్య ద్వయార్ధద్వయములెంతో ప్రోదీనాకటికొకటీ
మేదినీ వివరణ శ్రీదనురుచు నిర్వివాదమై యుండుననీ
సాధారకలితులై సర్వనిర్వాహకులౌ దేవరాజ రామానుజవరదార్య ॥

38 శంకరాభరణము - ఆది

చిత్తమా నీవెంతటి చెడుదానవే ॥

మత్తవృత్తి వలదంటె మాన నేరవదేమె ॥

అష్టపాశ వ్యాళదష్టత నూరకెనష్టమైపోవుటె నయమటవే
శిష్టాచారమౌ త్యాగస్వీకారముల
తుష్టుడ వగుమంటె తొలగి గొణిగేవేమె ॥

స్వాభిమానమనెడి చండాల గ్రహముచె ప్రాభవ మణుగుటె లాభమటె
స్వాభావికత్వాతిశయులై సద్దేశి-
కాభిమానమె మంచిదంచు నెంచవదేమె ॥

పారంపరితజన్మ పారావారమునందు నేరకమునుగుట నెరతనమా
ఆరూఢిమంత్ర దేహావలంబన జేసి
కోరి నిత్యపదార్థగోప్య మెరుగవేమే ॥

పంచీకరణభూత పంచపాశములచే పంచత్వమొందుటె ఫలమటవె
మించి వృత్తారక పంచ స్తలము లెద-
నుంచి పంచామృత మఃజీవించవదేమె ॥

అరయ నీషణత్రయమను కూపమునబడి పొరలుచుండుటె నీకుపురుషార్థమా
పరగ నాత్మాత్మీయ్యభర సమర్పణ జేసి
భయపడువిడుపుమను పలుకు లెంచవదేమె ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రాగద్వేషములందు రాగమనెడిఘన రోగమునొందుట బాగౌనటె
ఆగమాంతవన్మంత్ర యాగసక్తులౌ నిత్య
భోగార్హులగువారి పొందుగోర వదేమె ॥

కామక్రోధములను కఠిన శాత్రవులచే నామమణగుటె నీనీమమటె
రామసోదర పదధామ దేవరాజ
స్వామిసన్నిధి జేర సంభ్రమింప వదేమె ॥

39

ఈ ద్రోహి కేడదే ఇహము పరమూ ॥
మాదృశుండ నిన్ను మదినెంచు కొంటిగా ॥

అజ్ఞాని త్రయమునకు నధికారి నేనౌట స్వజ్ఞానముఖ త్రితయ సరణి గనక
తజ్ఞులను దూషించి తామసంబున నింత
ప్రాజ్ఞుండ నైతినిక నాజ్ఞార్హుడనుగదా ॥

రామానుజార్యయతి రాజదేశిక చంద్ర కామాదిహరణ నను గావుమనుచు
యామారియైన మిమ్మనలేకనే పెద్ద
సోమారినై వజ్రశుంఠనై జెడితిగా ॥

గర్వించి దుష్పూర కామంబుచేజిక్కి సర్వత్రయార్థ వైభవమెరుగక
సర్వజ్ఞ దేవరాజస్వామి రూపయిక
పూర్వోత్తరాఘముల బొలియువాడనుగదా ॥

40

బేగడ - చాపు

ఉడుగనిసంసృతి జడనిధిజెడినీ విడుములజడన్యాతే ॥
ఉడయవరుల తిరువడిఘుశుమదినిడి అడియేనడియేనడియేననవే ॥

అడలెడు ఖలులను కడతేర్పగ నీపురమైబోధమినారే

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

విడిపడిరనియెడి సడికిజడక హితవడర నుడివినారే
చెడుకలిజెడు నన్నుడువులకై వడి నడవడిగలదెపుడె యితడనవే ॥

మృదునడుగుల కొడబడియడు బడుగులవెడల నడచినారే
దుడదుడనడచిన యొడయనికొడుకని తొడపైనిడినారే
పడతిపుళింగుడి బుడుతనుడువులక జడిములగుచు వెన్నడిజనిరనవే ॥

తొడరిదేవరాడుడుపతితానై యిడుపులుడిపినారే ॥
బడలికలెడలగ తొడిబడిహస్తము నడినెత్తిడినారే
గడుసుపనులసందడి బడవలదని బడిబడి మనవెంబడి బడిరనవే ॥

41 ఆనందభైరవి – ఆది

పంచశరునిబారి బడకువె మనస యీ ప్రపంచసరణిగోరి చెడకువే
మంచియమృతపంచకము ఫలించి యనుభవించితికను ॥

దుర్ణయంబులాచరించకే యింద్రియముల నిర్ణయంబులోచరించకే
పూర్ణులయిన యుడయవరులు పొంచినిను వరించిరికను ॥

తనువుసతము కానిదనగదే భాగవతులమనువు హితముదీనివినగదే
తనుపు ధనము మనము జీవనము గురునిదనుచు దెలసి ॥

ఆశదొలగజేసి మనగదే యేలుకొన్న దేశికులె యతీశులనగదె
శ్రీశశరజిదీశ సుప్రకాశ సన్నిశుధీజేరి ॥

పరజనోపకృతిని మానవే కైంకర్యపరజనోపకృతిని బూనవె
చరమశేషికరుణచరమ పరమధర్మమరసి యికను ॥

అంతరంగ సేవజేయువే దుర్గుణాక్రాంతసంగ మీవరోయవే
శాంతిదేవభాజగురుని చెంతమెలగి వంతదొలగి ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

42 రేగుప్తి - ఆట

మనసుగలిగిన వెనుక కినుక వేమిటికే ॥
జనవినుత భూతపుర సదనమున కిద్దరికి ॥

వగనైననాదునెవ్వగనైన నీపాదయుగళమె ప్రాప్యమని
పొగడుచుండెడితరిని వగలాండ్లకిది కొంగుబంగారమనియంటె
అగడుజేసితిననుచు నలుకబూనెదుగాని ॥

కలనైన రాకపోకలనైన నీరూపవిలసనమే దిక్కనుచు
కలువరించెడు తరిని తలిరుబోణుల మూలధనమిదియే యనియంటె
చులకజేసితిననుచు నలుకబూనెదుగాని ॥

రతినైనసుగుణాభిరతినైన దేవరాజహితుడవగు నీవెనాగతియనెడి తరిని
అతివలకు జీవనామృతమిదేయనియంటె
యతివినయమనియెంచి యలుకబూనెదుగాని ॥

43 ధన్యాసి - ఆట

దొంగనిపలికిన దోసమటె నీవెంగలిగుణములకు యిట్టి
యింగితమెరుగని యంగనజనముల సంగతివిరుగుచు వెంగలివగు నిన్ను ॥

కౄరులై యాత్మాపహారులైన సంసారులతోజేరి
జారుడవై యన్యదారపరిగ్రహ చోరసంగతిగోరి యిట్టి
గారడమున పలుగాకివేషమున మీరి సత్వగంధమెరుగని నినుజూచి ॥

పెక్కువగలతోడ నక్కవినయములు మిక్కిలిజేయుచును
కుక్కపోలికెహిత గురుజనములజూచి స్రుక్కక గూయుచును యీ
లెక్కకుమించిన పెక్కుజన్మముల జిక్కి తిరిగియేదిక్కుగాననినిన్ను ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రామసోదరపదరాజీవ షట్పదధాములై వెలసినట్టి
యీ మహిదేవరాజేంద్రుని పదములు వేమారు గొలువనట్టి యీ
పామరులగు మూర్ఖపశువులతోగూడ
తామసమునమోహపోత్తముడవైన నిన్ను ॥

44 పంతువరాళి - ఏకతాళ

మానమేలనే దురభిమానమేలనే ॥

పూనిసద్గురూత్తమాభి మానధనుడవైన నీకు ॥

దేహమతనిదనుచ తద్దేహజానుభావ్యుడైతె
దేహగుణము మానలేక దిరుగుచున్నవాడనిన ॥

తత్తదియ్య హితవుగోరి తన్ముఖోల్లాసుడైతె
చిత్తజాయత్తమత్త చిత్తుడనిన నీకింత ॥

అష్టపాశములు తనంత నష్టమౌట దెలిసెనేని
కష్టహృదయుడీతడధిక కఠినుడనుచు బలికిరనెడి ॥

తగని సుఖమునందు కర్తవ్యతావిహీనుడైతె
తగుసుఖైకపరవశుండగు నితండనిన యింత ॥

రామసోదరాభిమాన రమ్యదేవరాజ దాస్య
కాముడై నినిను స్వకార్యకౌశలుండనిన యింత ॥

45 శంకరాభరణ - ఆది

నెనరుమానితె నిన్ను దయాపరుడనుచు గొల్వనికనేటికే ॥
అనాదిరుచివాసనావశతజెడి యనాథనగునను సనాథజేసె ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గుణాగుణంబుల గణించనేరక ఘృణాదిశంకలనణంగి పెద్దల
తృణీకరింపుచు జొణంగుననుగని ఘృణాపశతననుగుణాఢ్యు జేసిన ॥

సతీమణులయెడ హితానుగుణముగ ప్రతిక్షణంబును మతిభ్రమించుచు
హితాహితంబుల గతుల్ గనని నను యతీశకరుణను కృతార్థుజేసిన ॥

పరావరత దేవరాజదేశిక వరాకృతిని నను వరించి సతతము
విరించిముఖులకు దురాసదంబగు పరార్ణవము సుకరంబుజేశిన ॥

46 యమునాకల్యాణి

దేహబంధువులతి శ్రియులనుకొని మోహించకె మనసా
యాహారముగాని యనృతములాడుచు
బాహాటముగ విపత్తులె దలతురు ॥

అడుగడుగుకు ధనమవసరమెరుగక యాశింతురుమనసా
తడయక నాసగిన ధర్మరాజువని
బడిబడి స్తుతి సంభాషమొనర్తురు ॥

కీలాడినసంకేతముజెప్పుచు లాలింతురె మనసా
కాలుమొగ్గిన పికాపికలై చుట్టాలుతేరని దృఢంబుగనెంచుము ॥

బాధింతురుగాని లేశమైనను బోధింపరెమనసా
యాదివ్యాధులనణచుచున్న నిరుపాధిబంధులని బట్టముస్వాముల ॥

ఎన్నిశాస్త్రములనెంచిన హరిదాసోన్నతియే మనసా
వెన్నుజరచి మా వేంకటదేశికుడన్న హితోక్తిన్యాయమెమరువకు ॥

47 ధన్యాసి - ఆది

ఊరకేచదువుచు నీతలయూచనేటికే యోమూఢచిత్తమా ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కోరలూడని పాములా కవిసారమగు పులులాకు
జడియ తీరున హరిదాసులగనుగొని
పారకే కర్మబద్ధ జీవమా ॥

వేదమయుడు వశిష్టుడార్యుడు వృద్ధుడుండగా
మీద స్వర్గముసల్పు విశ్వామిత్రుడుండగా
భేదమించుకలేక రామక్ష్మాధిపతుడల పనికిమాలిన
పేదరాలగు ముదుసలిశబరిని నాదరింపుచు నెంగిలిగుడువడె ॥

మానితుడు విద్యావిధానుడు ద్రోణుడుండగా
యేనుగంతటివేత్త గంగాసూనుడుండగా
బానిసపనులుజేయు దాసీదానిపుత్రుండైన విదురుని
కానిచోటకుబోయి యన్నముపూని మాధవుడారగించడె ॥

క్షేమవిద్యాశుల్కముదెచ్చిన మామయుండగా
హే(మ)సన్నిధి పాత్రముగొన్న మహామహుడుండగా
తామరపూసల పేర్లు బొల్లినామములు పెదమోటి తాంబ్రా-
లూ మలినాంగముదాల్చునిత్యుని ప్రేమరంగడు కౌగిలింపడె ॥

ధీయుతుడు దాశరథీభాగినేయులుండగా
బాయక తన ప్రియసోదరులెంబారులుండగా
వేయుస్వాముల నడుమను యతినాయకుండు విధాయకంబుగ
హేయుడగు పిళ్ళవరంగునిచే కాయశుద్ధిని జేయగోరడే ॥

శ్రీవచనభూషణమున దొలియప కృష్ణజన్మమని
తావిలక్షణ సేవచే నతిపావనంబని
కేవలము బోధించుననుచు కృపానిధిబలుకు వేంకటార్య
భావమెరుగక కర్మవాసనచే వృథా భ్రమసితి వహహా ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

48

మతచోరకులతో పొంచూఅయితె మానవలేన భూమియందూ
యతిపతిసంబంధమెరిగి తెలియకున్న గతులులేవు వానికనుగొననేరాదు ॥

జిత్తులునేర్చినవానీ పూనీ స్పర్శచేయవద్దుపోనీ
నిత్యము పెద్దలనిందించేవానికి సత్యమేడిది మంచిసహవాసమేడిది ॥

పరమభాగవతులతోనూ యెదురు భాషించువారల ఇలనూ
నరుడనరాదు వానరుడింతెకాని మామనవాళమునిసాక్షి మహిలోననిటువంటి ॥

మేదినిలోపల ఘనులా ఆమీదటి దేశికవరులా
ఆదరించుసుమ్మీ ఆయతిరాజులు లేదన్ననాలుక ఛేదించవలెగాక ॥

49

అంటిపాయకె మనసా వెనువేంటాబాయని గురుని ॥

కంటకమగు మూడుగుంటలనంటక దంటవడుఘనంబి దైవశిఖామణి ॥

అకారార్థమెవిష్ణూ అర్థపంచకమొసగ
ఉకారార్థాన ఉడయవరులై వచ్చి
మకారార్థాన మన్నించియేలిరే ॥

ఇరువైనాల్గెదింటా ఈశ్వరార్థమె తామై
వరవరమునులై వరుసతో వేంచేసె
తిరువడిఘనమది దివ్యకె మనసా ॥

ఇతరామతమూలన్ని విడిపించి శృతితామై
యతిపతిమతమని యెరుగగవలసిన
అతిశయముగ లక్ష్మణార్యులె తామై ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వరదాసుందర గురూవరరూపులై నారె
నిరతము యతివరచరణములే మీకు
శరణమని తెలిపిన కరుణాకరులను ॥

50

చిత్తమా నామనవిని గైకొనుమా యేఁబెరుమానారు
జియ్యరే దిక్కని నమ్మికొనుమా ॥

నిక్కముగాదిది వ్యర్థమాయతను నెత్తురు దుర్మతితో బోర్లేవు ॥

వేషమూనజెడకునీకూ యుపాయమూచార్యులను యేమరకూ
సలిలితదాస్యము నెలవుజేసుకొని యిలయాళ్వారుల తలపుననుంచుకో ॥

సోహమనెడు దుర్గుణములమానూ స్వాములజూచి యేకాలముననూ
సాహసమున నీవూహచేసికొని హేయభోగముల మోహమునొందకు ॥

హరికి ప్రియశిష్యులైనట్టి లక్ష్మణగురువరులై మమ్మేలిరిగట్టి
ఆరయకృపాఫల మిరవుగగైకొని పరిపరివిధముల దిరుగుచునుండకు ॥

51

కాంభోజి - ఆట

వ్యర్థమై చెడిపోక విశదతమార్గంబు వేగమే తెలియుమి మనసా - నీవు
ప్రార్థించు మెల్లపుడు పరమపదేశుని భావమందున నిల్పు మనసా ॥

అర్థకామాదులను ఆశించబోక నాత్మాత్మీయముల నెరుగు మనసా
ఆర్తిత్వమూన పదినెట్టు రహస్యము అధికమని పఠియించు మనసా ॥

పెరియ మంత్రద్వయచరమూని గోప్యముల సరణి సుమార్గమె మనసా వినవె
పరమగురు పురుషాకారులకన్న దైవముల్ సాటిలేరెవరె వో మనసా ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సరసశ్రీ వచనభూషణ మర్మమును సత్యధర్మం బనుమీ మనసా
కరణత్రయముల దుష్కారతలన్నియు మాని గురునెపుడు జపియించు మనసా ॥

ఈషణముల మూటి విడువకనుండుటే యిది మంచిదనుకోకు మనసా
పాషండచాపల్యపరుల చేష్టజూచిలు భ్రాంతిహొందకునీవు మనసా
వేషులై దోషభాషల నడచెవారలను విష్ణుపరాఙ్ముఖులె మనసా
ద్వేషులై భాగవత దూషణములు గలవారిని దోసిలొగ్గకునీవు మనసా ॥

అతిజడులై తిరుగు నన్యశేషులయునికి ఆత్మాపహరులనుము మనసా
మతచోరకులను దుర్మతి వర్తకులచెలిమిమాట నమ్మగబోకు మనసా
హితవులభించి దుర్గతి మార్గములు నడచెహీనులు దైత్యులే మనసా
ప్రతిలేని నరకముల పాలౌదురనియతి పతిని నమ్మకొనండి మనసా ॥

పంచపంచపదార్థ పంచామృతంబులా పరగగ్రోలుమునీవు మనసా
పంచమోపాయంబు తారకమనచు నిర్భయముతో జీవించుమనసా
పంచగురులైక్యంబు పాటించి తెలియుమీ భ్రమలనొందగబోకె మనసా
పంచవిషయముల మర్దించి నీవెపుడన్య భావార్థమును తెలి ము మనసా ॥

సారతమార్థంబు శ్రీ కృష్ణమార్యులే సాధ్యసాధనమనుమి మనసా - బహు
క్రూరభవహరులని కొలిచి పట్టిడుపులను గురుతుదప్పక మెదులు మనసా
భారద్వాజాంబుధిని పరగజన్మించిన ప్రబల శంశాకులే మనసా-సదా
చార సంపదలిచ్చి భారకులుతామైన మారామానుజునమ్మ మనసా ॥

52

ఏలనే యీమమత యింద్రియముల పలుమాలేల మత
లీలతో విషయాలపాలై తూలికలిమి బలిమి గలిగియు
జాలినొందియు చాల వైష్ణవజాలములలో కీలుదెలియక ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మంత్రరాజమనక మిక్కిలి స్వాతంత్ర్యము లేదనకా
యంత్రతంత్రములందు బొర్లక లింత్రిణీశులమరిగి వదలక
మంత్రమును మంత్రార్థరుచిగని ఇతరాంతర దైవములందు బొర్లక ॥

చాలజన్మములెత్తగా శ్రీశులానె ఉదయపరై
ప్రేమచేతను పూరిపూర్ణార్యులు
యెంబరుమానారు మంత్రము యాసలిచ్చిరే ॥

మోహమూన జెడక ఆచార్యులకు దా-
సోహ మనెదె విడక హోమపొగలు జదగి మదమగు
దేహగుణమును పరిభవింపుచు (హృదయ)
సాహసమునను దిరిగ పెద్దల నూహకమల మందుచక ॥

దేశికాంత కృష్ణుల దేశికులైన
శ్రీశైల వార్ధిష్ణులా దాసులకు దాసాన
దాసదాసినయ్యి తా శేషమనికని
మోసపోకను తిరిగి మనమున మనసా పత్రికృలిరోసి వదలక ॥

53

కలకాలము యతికులతిలకుని పదజలజరసము గ్రోలుచుండు మనసా ॥
ఫలదుడు దుష్కలికలుష వినాశకుడిల నలరారి కులదైవంబని ॥

గురునకు గురియైన దేవుడని నీవెరుగవె మనసా
చరమశేషియని పరిపరివిధముల తిరుగకు
దుర్మతి శరనిధి బాడబమని తలచి బ్రతుకు ॥

కరిగిరి మాధవుడురగ శైలపతి వరరంగేశుడు
నెరజాణయనుచు గురిగా దెలిపిన
సరసోక్తి నివిని పరమానందమొదవి సుఖమొందుమా ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

54

వద్దుమనసా భాగవతదూషణ వలదు మనసా ॥

వలదు శ్రీ భాగవత దూషణము కులమునాయు జెరమగావున
చెలగుచును యమకింకరుల బాధలో పడియదవే మనసా ॥

హీనులైనను నాదుభక్తుల పూనికతో రక్షించెదనునే
జ్ఞానహీను సుయోధనునితో మానసంబున బలికె కృష్ణుడు ॥

పంచమహాపాతకులనైనను ఎంచకను రక్షించెదనునే
ఎంచకను భాగవత ద్రోహుల యెన్నటికిని కావననెహరితా ॥

55

మాయప్రపంచత్తిల్ ఆనందవెరిల్లై
వంజమిల్లాదమై కాదల్వాదిలై
ఇందిరభోగము స్వర్గము వేండాం
యీరుడలోలుడ పోలినిమేలోర్
నిమిషము నామె పెరియలాకాదె
ఆరిరేయిని వోరియురా వోంవుంమ్మైక్కి
నామేలుంనామరైలేన్ ఇనిమ్మైక్కి నామెలుం నావరైలేన్ ॥

అంజలిలంకృతకుంజ మణిగణిల్
వంజమిదాలె నెంజువదాగ
నెంజిడువాణె పంచబాణన్ ఏంజివరారమై
కుంజివరా వోంవందేవున్ వందేవున్వనం తిరువం
ఇని వందేవున్ వదేవున్ మసం తిరుమం ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

56

ఇటువంటిబాంధవుల ఎటులనమ్మెదు వోకుటిలాలకీ దెలుపవే
పటుతార స్తంభాద్రి పట్టణయతికూలపతియె నాగతిగాకా పరులెవ్వరున్నారు ॥

పన్నాగనంబారీషు యజ్ఞపశువుకై కన్న శునశ్శేపు కనకాముకొరకై
విన్నావె 'రుచీకాకౌశికి' యను యిరువూరుమన్నానలేక తాపిన్నావానిచ్చీరీ ॥

పరగా హిరణ్యాకశిపూడు ప్రహ్లాదూని
పరమాహింసాసల్పె పాతాకమనకా
పరమపతివ్రతయగు తన భార్యాను
పరులకమ్మినరాజు పాటెల్ల వినవాటె ॥

తానెరక్షకుడాని తరగాని మోహియై
మానాభిమానియై మరిధర్మజుండు
మానిని ద్రౌపాతి మానాభంగమునందూ
కానీకాననివాలె కాంక్షింపలేడాయె ॥

చరమశేషికి శేషామైయుండె జన్మాము
పరమాపదమూజేరి ఫలమనుభవించూ
చిరమూ స్వతంత్రాతచె నరకాముజెంది
మరలి గర్భమూనందూ మానావెవ్వరికైనా ॥

అన్నిసంబంధములకా గురుండని నమ్మి ఆలోచనవినకా ఆత్మనశించున్
ఇన్నిచెప్పగనేలా ఈప్రకృతిసంబంధమెన్నిజన్మములెత్తినగాని నేనొల్లా ॥

అజహత్స్వభావూలై ఆయతిపతితామే
అలరంగ కృష్ణార్యులై అవతరించి
సుజనూలదరిజేర్చు సుందరాంగుడు దక్క
కుజనూలతోపొందూ కూడాదెన్నటికైనా ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

57

కలిమిగల్గును మహాబలములన్ని గల్గు
ఎలమిగల్గును సిరులు హెచ్చు వేగమునన్
అలయకను శ్రీమతే రామానుజాయంటె
ఆమీద పరమపదమ స్తగతమౌను
శ్రీమతే రామానుజాయనవె మనసా ॥

మచ్చికలు చేకూరు మమతలన్నియుదీరు
అచ్యుతుని చేతిలో ఆమరగల్గున్
వొచ్చిపొయ్యేటి తెరవు వదలించి తమపదవి
ఇత్తురే హరిమనకు ఎల్లకాలములన్ ॥

పంచసంస్కార సంపద గల్గగాజేయు
అర్థపంచకములోనున్న ఫలముగల్గున్
అంచితంబుగ సకల ఆనందములుగల్గు
సంతతము శ్రీహరిని తలచవే మనసా ॥

ఇతర దేవతలను ఎడబాయగాజేయు
ప్రతిదినము భగవద్విషయపరుల జేయున్
అంతరంగమున చరమార్థమంతయు గల్గు
సంతతము శ్రీహరిని తలచవే మనసా ॥

మంత్రప్రభావంబు మహిమయంతయు గల్గు
బహుతంత్రములనెల్ల బారదోలున్
అగణితంబుగ సకల ఆనందములుగల్గు
సంతతము శ్రీహరిని దలచవే మనహ ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పరమపద రాజ్యసంపద గల్గగాజేయు
పరవాసుదేవుల పాడగల్గున్
వెలయునిర్మలమైన నిత్యముక్తి గల్గు
అలరు శఠగోపులని అనగదవె మనసా ॥

ప్రేమతోడుత వారు పెన్నిధౌనన్
భాగవత కైంకర్యఫలము చేకూరున్
బాగుగామీరగా అమృత పానంబబ్బు
భోగశయనుని పదవి పొందగల్గును మనకు
వెలయనమ్మాళ్వారులని విహరించు మనసా ॥

పూర్వోత్తరాఘములు పొలయించగా జేయు
నిర్వాహకమనెగురుని నెలవులు గల్గున్
బాగుగా బ్రహ్మాండఘటనసేయుట గల్గు
అలరు నమ్మాళ్వారులనగదవె మనసా ॥

త్యాగభోగములన్ని ఎలమిసాధన గల్గు
సాగి విరజానది స్నానమమరున్
ఆదిపుణ్యాంగనలు అప్సరసలును మనకు
అలర నమ్మాళ్వారులనగదవె మనసా ॥

ఎలమి తిరువీధులకు వేంచేయగా గల్గు
అలరు మణిమంటపమునందుండగల్గున్
వెలయు నిత్యముక్తి సేవజేయుటగల్గు
అలరు నమ్మాళ్వారులనగదవె మనసా ॥

రెప్పవేయక హరిని ఒప్పిచూడగగల్గు
గుప్పించి హరితొడల గూర్చుండగల్గున్
చప్పరింపుచు లక్ష్మి స్తన్యపానము గల్గు- మా
యప్ప యాళ్వారులని విహరించు మనసా ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కులముగల్గును మహాగుణములన్నియు గల్గు
నెలవుగిల్గును మంచినేర్పు గల్గున్
అలయకను ॥

కామాది దోషములు కడకుదొలగున్
ముక్తిగల్గు సర్వశక్తియును గల్గున్
రక్తిగల్గినవెనుక మనోవిరక్తిసాధనగల్గు
భక్తితో యతిచంద్రు పాడవే జిహ్వా ॥

తేనెలూరుననోట జ్ఞానాదులే చేరు
అలరమణులందు మంత్రములయందూ
అగణితంబుగ సకల ఆనందములుగల్గు
మగువ యతిశేఖరుని పొగడవే జిహ్వా ॥

తప్పులన్నియు దీరు ఆత్మనొప్పులన్నియు బాయు
ముప్పులేదెన్నటికి మెప్పుగల్గున్
ఓపుకొని శ్రీపెరుంబూదూరు నిలయ మా
యప్ప యతిచంద్రుడని యనగదవె జిహ్వా ॥
చల్లని యతిపతి కథలు చదువవే జిహ్వా ॥

58

కడతేరదే కానవేమిరా హే మానస -

ఎడలక ఎంబెరుమానారుల మత మిడువకుమని కల్మష దూరంబవు
అడియెడనెడ ననుగనుగొనె స్వాములనొడబడి వైరాగ్యము చేతనుయిక ॥

అష్టాక్షరీ చేపట్టరా హే మానస కష్టంబని మదినిష్ఠమానకను
భ్రష్టవాక్యములబడి పొరలకురా శ్రేష్ఠమయిన స్వాముల సేవే మన
కిష్టంబని వైష్ణవ వాసియును ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చతురక్షరీ చేపట్టరా హే మానస అతులితముగ ఆచార్యవైభవము
గతియని చతురత్వమునను చెందకు అతిగర్వత్వము నణిగిస్వాముల
చతురోపాయము చేతను యిక ॥

చరమార్థము చేపట్టరా హే మానస
మరగి మరగి ఇహ మరులకు జిక్కకు వరవరమునులకు వరుసతొ మొక్కర
అరసిచూచి అళ్వార్లవైభవము సరెసరిలేదని సంతోషించర ॥

ప్రణవమందు అణువైయుండు హేమానస
క్షణము క్షణము ఆచార్యవైభవము అనయము మది దుర్లభమని యెంచర
వినయ వినోక్తులతో తిరువడిఘళ్ వేంచేపు చేసుకోనను సంధించర ॥

నమ్మయాళ్వారే సౌమ్మెయుండు హే మానస
కొమ్మాళ్ళగు శింగర గురువరులకు
ఇమ్మహిదాసులకీ తిరుమంత్రము
రమ్మ రమ్మయని రహస్యమొసంగిన ॥

59

అఖిలభాగవత తిరువడిఘళె శరణమని అనుదినము దలచవె మనసా
ముఖవికాసముగతిన్ ముఖ్యకైంకర్యమని ముక్తికారణమె మనసా ॥

స్వప్రయత్న నివృత్తిసరణిదెల్పి తదష్ట సాపేక్షతోనుండు మనసా
అప్రయత్నత మూలమని తెలియుమా తత్కాటాక్ష పాత్రతకు ఓ మనసా ॥

సకలాత్మలకు మోక్షసాధనము భాగవత సంబంధమేసుమీ మనసా
యిక సాధనాంతరాన్వేషణం బాత్మహాని మూలమెసుమీ మనసా ॥

భీషణములైన కిల్బిషరాసులను జూచి భీతినొందకుసీవు మనసా
ఘోషభోగ్యులు భవార్తులకెల్ల నభయప్రదులు భాగవతులె పోమనసా ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఘనభాగవత పురుషకారపూర్వకముగా కడతేరవలెసుమీ మనసా
మన శ్రీనివాస గురుమణి శరణమని మోక్షమార్గము జూపిరె మనసా ॥

60

మరియాదగాదె ఓ మనసా ఎన్నటికైన
సరిలేని పెరంబూదూరిస్వామి నెడబాసేది ॥

పరవాసుదేవుని పానుపైనారె అరయ శ్రీరాములకు అనుజులైనారే
ధరలొ గోపాలుని సోదరులైనారె యిరవైన వీరిరీతినెరిగి నెడబాసేది ॥

హరికంతరాత్మైన శఠగోపులకు వరపాదపద్మములై గురుశబ్దమునకు
పరగకారణమైన భాష్యకారులను నిరతము సేవించక నెమ్మదెడబాసేది ॥

రంగవేంకటవరదరాజు లెదుశైల పుంగవులాదిగా భూసురార్యులను
మంగళాత్మ మతిదివ్య మహిమ బాడగను పొంగేటి శఠగోప పొన్నదెడబాసేది ॥

61

పరమార్థమని యిపుడు పలుమారు దెలిపినను పట్టదేటికెనీకు మనసా
ఆర్యులగు రామానుజార్యులే దైవమని అనుభవింపుచునుండు మనసా ॥

ఎంచశక్యముగాని ఎన్నెన్ని యోనులను యరలేకపుట్టితివె మనసా
సంచితము యమలోకసామ్రాజ్యములెగాని సారమించుకలేదు మనసా
పంచవస్థలబొంది పరమాత్మ మనకొరకు పట్టిగావలెననుచు మనసా
పంచమోపాయమే పరగురురూపమని పట్టికడతేరవే మనసా ॥

పరమార్థసురుచిర జ్ఞానివై విగ్రహిపాదసూటి గల్గుండవే మనసా
చరమ సంస్థానులై ఇలగుచుందురు పాదజలజముల వరమొగి మనసా
పరికించి ఆవ్యాళ్ళ పంచదేశికతైక్య భావంబుగనుచుండు మనసా భయ
హరబ్రహ్మమై పరగుచుండెటివారి పదములను నుంచేము మనసా ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రంగవెంకట వరదరాజు లాకారమై రక్షించవచ్చినరె మనసా
రంగపతి మూకలకు రాజుయతిపతి పాదరంజితాకారుశే మనసా
మంగళావహమైన మాధవార్పితమేను మహితగుణ మందిరమె మనసా
మంగళంబొనరించి మాటిమాటికినీవు మరిగి సేవించవే మనసా ॥

అష్టదేశికవరుల అష్టవర్ణములందు అష్టదిక్కుల గనవె మనసా
అష్టాక్షరీనిష్ఠ ఆర్యపదసేవయని యనుభవింపుచునుండు మనసా ॥

భుజగభుక్ శైలాఖ్య భువనమోహనవంశ పూర్ణనిధిచంద్రులే మనసా
నిజగురువు శఠగోపనిధిసూరి పదములకు నియతాంతరంగులే మనసా ॥

62

చాలుచాలునిహ సుఖముచాలు మానుమీ మనస
మేలుమేలు యెంబెరుమానారు దలచవె ॥

ఒకటిమాని ఒకటిబూని ఒకటినిలుపవె ఓ మనస
ఒకటిజేరి పరమపదము ఓలలాడవె ॥

రెండువీడి రెండుమరచి రెండునిలుపవె ఓ మనస
రెండురెండు లేనివారి దండజేరవె ॥

మూడుబాసి మూడురోసి మూడునిలుపవె ఓ మనస
మూటిలోన మూడుగలవు మూలమెరుగవు ॥

నాలుగింట నాలుగింట నమ్మియుండవె ఓ మనస
నాలుగక్షరముల శ్రీహరిని జేరవే ॥

అయిదుదొలగి ఐదుదొలగి ఐదునిలుపవె ఓ మనస
ఆయుధమున్న సూత్రధారి నాశ్రయించవె ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆరు లేక మించి ఇరువదారు తెలియవె ఓ మనస
ఆరుమీదనున్న సహస్రారు దెలియవె ॥

ఏడులె నేడింట నెరిగియుండవె ఓ మనస
ఏటిలోన నేడువుండు ఎరిగియుండుమీ ॥

ఎనిమిదింట నెనమిదింట విస్తరించవె ఓ మనస
ఎనిమిదక్షరముల శ్రీహరిని జేరవె ॥

తొమ్మిదింట కందాళదొడ్డయార్యులె ఓ మనస
నమ్మి తొమ్మిదింట వారినాశ్రయించవె ॥

63

ఏమిసేయుదు నావ్యధల్ ఎవరు మాన్పెదరూ
కామాదిదోషముల్ కాయమున దగిలెన్ ॥

కలకాల మొకరితో కల్లలాడితిగాని నిలుకడించుకలేదు నేటివరకైన
ఇలగలుగు కలిమికై ఇచ్ఛయించితిగాని వెలలేని పరమపద విభవమెరుగనుగా ॥

అపచారపరుడనై అహంకరించితిగాని ఉపచారములుసేయ యోగ్యుడనుగాను
స్వపురుషార్థములందు నుపమసేయుదుగాని యెపుడైనభాగవత మిష్టమెరుగనుగా॥

ఘనులలో మృత్యువలె గలిసియుంటినిగాని తనకు తాననెమాట దగ్గమైపోదు
మొనసిపదిగుంటలో మునిగియుంటినిగాని మునుపు నడచినఘనుల మూల
మెరుగనుగా ॥

వేమెంతముదిసినను విషమధికమేగాని తామసపుగుణమణచు దారియెరుగనుగా
పాముపలె పరులకై పగబట్టుదేకాని నేమముతో నీచతానియమ మెరుగనుగా ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వాచాలతను కుటిలవర్తనల జడుడనై ఆచార్యసంబధ మధికమన నైతీ
ఆచార్యులే శింగరార్యులై నన్నేల నీచదేహము ధరను నిలిచుండుటకును ॥

64

అడియేన్ రామానుజదాసుడనై కడతేరేదెన్నటికో
బడలితి సంసృతిజడనిధిబడినే జడుడజడుడ వంచకుడను మూర్ఖుడ ॥

కడువడి దురహంకృతిజెడి పరతంత్రుడనై తెలిసేదెన్నటికో
ఎడయెడ మమతలబడి చెడ కార్యులయెడ సంగతి గనుటెన్నటికో
విడుముడికడ మనసిడక దురాశలబడక సుఖించేదెన్నటికో
వడతుకలను వలబడక తదీయుల నుడుగుల రుచి గనుటెన్నటికో ॥

తడబడకను శిరిపడతి యుడయుడీశుడని తెలిసేదెన్నటికో
వడలుబడము జీవుడు తజ్జడభిన్నుడని తెలియబడుటెన్నటికో
తడయక ప్రాప్తి విరోధినెరిగి నిలుకడ శరణముగనుటెన్నటికో
చెడనిపదమునిడు గురు తిరువడిఫలనడియె లభించేదెన్నటికో ॥

ఒడలు జడముజేసెడు బలుపుట్టువుకడలి తరించేదెన్నటికో
సడలుజడము దుర్విషయాటవి నిలుకడ శరణము గనుటెన్నటికో
కడుసరుభవమిదియను కడుపరిశుద్ధుడనై బ్రతికేదెన్నటికో
జడమతులకు మాశ్రీనివాస గురునడుగుల గతిగనుటెన్నటికో ॥

65

ధన్యాసి

భాగవతోత్తములను సేవించి యపారమహిమ గనుమా - మనమా
ఈగతి భాగవతేష్టముజేసిన ఇహపరధనము సుమా - మనమా

అన్యదైవ విషయాత్తత వలదని యానతిత్తురు సుమా
మాన్యహరికథా మధురసుధారుచి మరువకుమనిరి సుమా - మనమా ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

 Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

భక్తితదీయార్చన గావించుట భవమోచనము సుమా
ముక్తిపదము కాసక్తిజెంది హరిభక్తుల గనుగొనుమా - మనమా ॥

సారరహిత సంసారమునను సంచారము సేయకుమా
పారములేని కృపారతను పరిపాలించెదరు సుమా - మనమా ॥

మానితశేషగిరీశుని కరుణను మనియెదననుకొనుమా
శ్రీనివాసదేశిక తిరువడిఘళచింతన మానకుమా - మనమా ॥

66

ఎందుకేచింత నీవేమి తక్కువజూడ మందమానసురాలా
నందనందనుడే యానందమొందించ ని-
ష్యంద వృత్తిని బహుభాగ్యమొందెదవింక ॥

దేహయాత్ర కర్మాధీనమైయుండగా దిగులొందెదవేల
సాహసపడి నేను సంపాదించితిగాని
మోహముజెంది కౌతూహలమొందకె ॥

ఆత్మయాత్ర మాధవాధీనమైయుండ నీవందుకై చింతజెందకే
ఆత్మానాత్మ వివేకాదుల దెలుపగా
ఆత్మజ్ఞులైన మాయాచార్యులుండగ ॥

దీపమువెలిగించ తిమిరపుంజములకారూపు మాసినరీతి
శ్రీపతి భాగవతాపదారముల స్వ-
రూపమనుచు జేయ పాపములు వెలయగ ॥

అన్యశేష తదీయాపచారములెంతో హైన్యకరంబనుచు
నన్యస్తభరత చైతన్య ఫలంబని
యన్యము వదలు మాధన్యయై యొదవెకా ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రామానుజార్యులే రక్షకులై భూతనామపురిని వెలసి
పామరములు విడ క్షేమసరణి దెలపి
బాముల వదలించ భారకులై యుండె ॥

67

చెంతజేరి సుఖమ గనవే శ్రీహరిపద సరసిజములను ॥
చింతమాను తొరుటలోనిశ్చింతగా వేంచేసి మనచింతలన్నీ ద్రుంతురట ॥

తల్లిదండ్రి గురువు దైవమెల్లబాంధవులకెల్ల చల్లనిలువై
కల్లగాదు వకుళమాలాకంఠులా వైకుంఠులా నేకంటినైక కంఠీతినే ॥

ద్రావిడామ్నాయమిత్తరి సురగానముజేసిగా ధీరులగు శ్రీ
యామునార్యులు పాదపాద పల్లవములు పాదుకొనజేసిరి ॥

68

ఉదటుకలుషరుచి వదలి వినగదే వోహృదియా నావిన్నపము ॥

ఈమేనే తానని భ్రమసి మోహములూరు
సోమరిపనులకె సొలసి కెలనభావసీమ బడలి తడవడసి
కామవశత మరులుగనుట మేలగునే హృదయా ॥

పరతత్వ నిర్ణయమెరిగి పూర్వులదారి మరగి వేరొకచింతదొలగి-సాత్వికజన
వరులతొ సంగతిమెలగి పరమసుజ్ఞాన సంపదలభించగదే వోహృదయా ॥

అలరు శేషాచలపతికి మోమైనముద్దులుగుల్కు శఠగోపయతికి పొన్నడియైశో-
భిలు రామానుజగురుపతికి వెలవేని దాస్యము విడువక శాయవేవో ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

69

భాష్యకార గురుమణి నెడబాయకుండవె
శేష్యతిశయకరములైన సేవజేయవే ॥

హేయమనుచు దెలసి విషయ హేతువొందకే
మాయలబడి అన్యశేషమార్గమొందకే ॥

అర్థపంచకములనరసి యాశ్రయించవే
సార్థముగను మంత్రరత్నసరణి నొందవే ॥

వైష్ణవులకు శేషపడి వన్నెకెక్కవే
భూషణులనుజూచి భావబోధ జెందవే ॥

గురుమణినెడ ప్రీతిగల్గి గురుతుదెలియవే
విరజదాటి పరమపదము వేగజేరవే ॥

సాధనాంతరములను విడి శరణమొందవే
మేధగల్గువారల ఘనబోధ జెందవే ॥

శ్రీపతి పంకజములు చేరికొల్వవే
తాపములనుదీరి వివిధ దాస్యమొందవే ॥

భూతపురి యతిపతి కృపబొందియుండవే
ఖ్యాతిగ యమకింకరులను గాచియుండవే ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

విభిన్న విషయములు

1. సొగటాలాట

సొగటా లాడిరే నంబెరుమాళ్ళు సొకటాలాడిరే
సొగటాలాడెనమ్మ చూడరే శ్రీదేవి
ప్రకటితముగా చెంతపైయెత్తు జూడంగ ॥

గురుపరంపరయె మక్కువమీర పాళిగ
సరవిచేతనులెల్ల సారెలుగాను
నెరనమ్ము యాళ్వారు నెత్తంపు ధరణిగా
పరుగు పాచికలె శ్రీభాష్యకారులుగాను ॥

పంచసంస్కారములె బలువైన చౌపంచి
అంచితష్టాక్షరి యమరిన దచ్చిగాను
యెంచుకతగు ద్వయ మెక్కువైన దుగగాను
మించు ద్రావిడవేదమెలయు తీవంచగాను ॥

యతిపతివాక్యంబు యిరవొందపదిగాను
పదియైన యాళ్వార్లు ఖారలుగాను
ధృతచరమార్థము తోవంటు దప్పక
సతతము తనపాదసారెలె జోడుగట్టి ॥

వరదుడానతిచ్చు వార్తలే ఛేత్రిగాను
మరి యితర చతుర్వర్ణ మంత్రమే సత్తగాను
గరిమె మకారార్థక్రమ అరొక్కటిగాను
ధర నవవిధసంబంధమె తొమ్మిదిగాను ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పుదరున యిళ్ళవెంబడీ యాత్మసారెలు
ముదమున బంధించు మొగినారసింహులై
పొదలుచుండెటి పాపపురుషుణ్ణి వోడించి
ఈధర ఇందిరిలోన హర్షించెరంగయ్యా ।

2. కులనిరసన

కులముకారణమేమి గుణమె ప్రధానము కులములో నేమున్నది
పలుకనేటికి విష్ణుభక్తులై యుండేటి పావనమగుచున్నది ॥

కాకులవంటి లోకులతోడంత కారణమేమున్నది
ఏకులమైతేమి యీడేరెదానికి యెక్కడనేమున్నది ॥

వ్యాసులేకులమందు వాసిగజన్మించె వారినిజూడరాదా
భూసాగవెల్లి నెదిగినెకులమని వూహించి చూడరాదా ॥

వాసియిహమందు పరాశరవంశము వాసికెక్కగలేదా
దాసిదేకులము వింతగా నారదుడుబుట్టి ధన్యుడై యుండరాదా ॥

ఉడుత యేకులమందు ఉద్భవించెను దాన్ని కడతేర్చగలేదా
పుడమి జటాయువుబుట్టె నేకులమని బ్రోచిన సాక్షిలేదా ॥

విదురుడేకులమని విందారగించెను విధమె తెలియరాదా
విదేహధాముడు యేవిందారగించెను విధము తెలియరాదా ।

పరుసముచే యినుము బంగారమైనట్టి భగవత్సంకల్పముగా
పురుగు తుమ్మెదయై పోలికనాచార్యబోధ సంబంధముగా ॥

నమ్మయాళ్వారుల సౌమ్యనవారల సమ్మతెరుగరాదా
సంబంధ మార్యానుష్ఠానము జూచితే చాటిమికనరాదా ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శేషాద్రి శాశ్వితులైన వాధువులనిస్థితియని తెలియలేదా
దోషభోగ్యులుమిడి దొడ్డిసింగర గురుడు దుష్టుల నేలలేదా

దోషసంబోధన

3 మారువ - ఆట

దోషములార మీ[తోవపొంది నే దాసుడనైనాను
ఈసుమానకను మీరిలా వచ్చితిరేని
భాసురమైన శ్రీ భాష్యకారులాజ్ఞ ॥
లోకులవలె మీకు లోకువగాదిటు రాక తొలగిపొండి
ప్రాకటముగ సర్వపావనమైనట్టి
శ్రీకరమంగ హరిచిహ్నాలున్న విదిగో ॥

అగ్గలమైన దురహంకారమున యిటకు దిగ్గున రాబోకుడీ
దుగ్గుదుగ్గగగొట్టి ధూళిసేయ నాదగ్గర యతిపతి దాసులున్నరిదుగో ॥

పొంకమానుడి తొల్లిటివలె మీ బింకము చెల్లబోదు
శంకలేక శ్రీ పరాంకుశదాసులు నావంకనున్నారు మీ కొంకులు నరికేరు

అప్పటి కప్పటికి మమ్మరసి రక్షింప మాయప్ప శ్రియఃపతిగా
తప్పక మిముబట్టి దండిచుటకు మాయొప్పులకుప్ప శ్రీ ఉడయవరులున్నారు

వరదుడౌ శ్రీ చక్రవర్తి తిరుమలార్యగురువరు దాస్యమనే
అరుదైన వజ్రపంజరము జొచ్చితినింక
హరుడైన నావంక తిరిగి చూడగలేడు ॥

4

పారిపొండిక మీరు ప్రకృతి బాంధవులార
ఆ రమా విభుడు నన్నరికట్టుకొనెను

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శ్రీరామావిభుడు యిందిరతోఁడ తనదు
పరివారముల జేరుమని జేరిసను జేర్చె ॥

మీకుమాకును వాసిలేక మనమిన్నాళ్ళు
యేకమైయుంటి మవివేకముననూ
చేకొానెను సౌమ్యతడు యేకొాదువ లేకుఁడ
రాకపోకలు యికమీకు పనిలేదు ॥

ఊరికేనేను తమపేరు నుడివితిననుచు
నేరమటు వేసినను కోరితామయ్యె
చేరికకుదీసినను ఓరిరమ్మని పిలిచి తమ
వారి కావలిబెట్టె మీరిపోకుండన్ ॥

ఈవలావలజారి పోవునోయనుచు తిరు
కోవళూరు సద్గురుమణి జూపి
నీవశముసుమ్మి అతని తేవలయు
ఆ విరజకావలికి యిరవైన మావూరికనిరి ॥

5 చెలితో

ఈదేహ మీమోహ మీయలంకారములు యేమిటికే చెలియ నాకూ
ఆదరంబుగ శ్రీ రామానుజంబిళ్ళగురు
డాదుకొని తమకుతామంగీకరించినది ॥

వనజాక్షి తనమేలుగొనువారికే యెపుడు
పనులు జేయుటకుగదా జననఫలము
అనిశమును వారికై వినియోగపడనీ (యని)
తనువేల మరియు జీవనము ధనమేలా ॥

భామరో శ్రీ కౌస్తుభాచార్య వరదుడు
కామించి నవరతులగలయు వేళా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రేమిచే విభునిసన్నిధికయ్యేగానట్టి
కామినీమణికిశృంగార మదియేలా ॥

6

చిన్నదానమ్మాజెల్లా ఎన్నిపనులు నేర్తునా
నన్నితగను బోధించేరు యెన్నడే మేమెరుగనిదానా ॥

పురుషకారులు దెలిపిన బోధలు వినుమనేరు
పరమభాగవతులసేవ మదిని నటియించు మనెరటమ్మా ॥

మిధునశేషత్వార్థములు మేలుదెలిసి మెలగుమనేరు
మధురమైన చరమార్ధము మహిమలెరిగి నడువుమనేరు ॥

పంచసంస్కారములు వడసి భక్తి గురుతిరువడిఘల
నంచిత నిష్ఠగాను సేవించి పూజగావించమనేరు ॥

తరుణి నల్యాన్ చక్రవర్తి తాతార్యులానతిచ్చిన
తిరుమంత్ర సంప్రదాయమరసి నటియించు మనేరు ॥

7

కాంభోజి - ఆది

పోపోవెచిలినీకు ప్రొద్దుబోదు ॥
యేపాటివాడనుచు నెంచదగువాడటె ॥

అలరు విలుతునిగేరు నతనిగని సతులెల్ల
పలుమారు రమ్మనుచు బిలువనతడూ
మొలకనగవులచేత చులకగా చూచెనని
యెలనాగ యీరీతి కలుగజేసిరిగదే ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సతులతనితో జేరి సరసమాడగనల్ల
సతిబోలరెవ్వరీ జగతిననుచు
మితిలేనికృప నన్ను మెచ్చి వారలుజూడ
నతివేగమున వచ్చి యానందమొందెనే ॥

సదయుడొకనాడు నాసదనమున లేకున్న
బెదరి నాకన్నులకు నిదురరాక
మదిలోన దలపోయ మాన్యుడప్పుడె దెచ్చి
యదనైన కరుణనన్నాదరించెను గధే ॥

మగువకెమ్మోవి యిమ్మని పంటనొక్కి తా
పగడంపు పైకెంపు పలుకులనుచు
అగణితంబుగ చన్ను వాడికౌగిట చేర్చి
వగలెల్లదీరి పరవశమైతిననుగదే ॥

రసికుడగు మాదేవరాజదేశిక చంద్రు
డసమాన రతిగతుల నరసినపుడూ
కుసుమముల సురటిచే విసరినను భళియనుచు
నొసలిపైబడు కురులు పొసగదిద్దెను గదే ॥

8

ఫరజు - ఏకతాళ

రమ్మనే నాసామి యేలుకొమ్మనే ॥
శమ్మవిలుతునిబారికోర్వక సొమ్మసిల్లితిననుచు వేగమె ॥

లలితోక్తులనెంతో లాలనమున బలుకు
చిలుకపలుకుల కులుకుతలుకుచుండగను
కిలకిలమనుచు కోకిలబలములు గూడి
చెలగి బలురొద సలుపచెవులకు
ములుకులై మది నిలుపతేనిక ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ముదితాయనిజీరి ముద్దుబెట్టినాడు
పెదవియాని పల్లుగదియింపుచును
కవసి నన్ను బిగికౌగిట నలమిన
ముదముదలచుచు బెదిరి హృదయము
వదలి ఝల్లని యదురుచున్నది ॥

దేవరాజ వరదేశికమణి నన్ను
తీవిగ కళలంటి నీవి జారగను
భావజుకేళిని బనుపడనేలిన
భావమెదలో దలచి బ్రోవుము
దేవదేవదయానిధీయని ॥

9

బేగడ - ఆట

చిలుకలకొలికి మరునిచేతినలరుపూములికీ ॥
చిలుకలకొలికి నావలకువేగమె గురుతిలకు దోతెత్తునెచిలుక తాళిత్తునె ॥

తెలినెలగాయ దిక్కుల కోకిలలు రొదసేయ
కలసిపెక్కులు చిలుకలు కిలకిలగూయ చెలినీకుదగునా మిక్కిలిజాగుసేయ ॥

తుమ్మెదగములకలసి కమ్మతెమ్మెరల బల్ ఝుమ్మని యిరువంక
గమ్మిరానాకుతరమ్మ సహింపనోకొమ్మా నాసొమ్మా ॥

విరహాగ్నికాకగుందుచునే నొరలెదిగాక
కరికరివరుదర విరిశరములు కుచగిరులపైనేసెనత్తరి దయలేక ॥

మరువంపుమొలక యింతకునాపై కరుణలేదలుక
అరుదనినంతనే సరగునజని మనోహరుని రప్పించితి వరమరలేక ॥

వరదేవరాజ చరణముగ సరసిజతేజ అరలేక రామసో-
దర గురువరుదన ఖరగినన్నేలె నిత్తరిముఖరాజ ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

10

వసంత రవి - ఆట

రమ్మనవేరమణి యీవేళ నమ్మినదాననే చాలా ॥

చిన్ననాడె చేరదీసి చింతలెల్ల తనంతపోజేసి
మన్ననతో నన్నేలిన మాన్యుడిప్పుడు మరచినాడేమో ॥

మంత్రము నెమ్మదినిసాదించి మంత్రియై నడుమంత్రము ద్రుంచి
మంత్రములో మర్మమొసగి మరులుగొన్నది మరచినాడేమో ॥

సొగసుజేసుకవచ్చి సొలపుమాటలకె మెచ్చి
నగవులనొగలజేసి మగువయిప్పుడు మరచినాడేమో ॥

అంతరంగమంతయు దెలసి అల్లిబిల్లిగనుల్లముగలసి
అంతలోనె యాడుకొన్న మంతనంబులు మరచినాడేమో ॥

పాపములు బారద్రోలి పరమకృప నన్నేలి
ప్రాపకము ప్రాప్యమైన శ్రీపరాశర శ్రీభట్టరునూ ॥

11

పంతువరాళి - ఏకతాళ

వెలియనుటది యేడదే వోచెలియా వెలియనుటది యేడదే ॥
కులపతి దాసుల గలసినవారికి ॥

ప్రకటమౌ సర్వసంపత్కలితుండయి ప్రథమాచార్యుడు పరమార్తినీ
వకుళభూషణులందు వసతిగనినయట్లు
అకలుషమతి గురుడంతర్యామిగనుండ ॥

కరచరణాదిసంకలితుడై వకుళాభరణుడు గుణగణపరిపూర్తినీ
అరుదుగ యతివరునందు నిలచినట్లు
ధరలేక గురువరుడంతర్యామిగ నుండ ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

 Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కూరేశముఖ్యులగూడి రామానుజు లారోహణావరోహణ వ్యాప్తిన్
నారూఢికాంతోపయంత్రు నేలినయట్లు
ఆ రసి గురువరుండతర్యామిగ నుండ ॥

క్రమముగ భృత్యవర్గముగూడి మణవాళమహాముని సంతసముతోడనూ
రమణిరో సద్గురూత్తముని బ్రోచినయట్లు
అమితకరుణ గురుడంతర్యామిగనుండ ॥

శ్రీశ శఠజిద్యతిశేఖర వరముని దేశికవిలసద్దీధితినీ
వాసిగ సంబంధ వర్గముతోగూడి
యాశించి గురువరుడంతర్యామిగనుండ ॥

రామసోదర పదరాజీవభృంగాభిరాములౌ మన దేవరాజార్యులా
భామరో జాగ్రత్స్వప్నములందు వదలక
సామియై మనకంతర్యామియై యుండగ ॥

12 గౌళిపంతురాగము - రూపకతాళము

దోసమాకొమ్మా యిందుకింతరోసమేమమ్మా ॥
నాసరివారిలో నాసామిరాడని వేసటచే నేమోవిన్నవించితినట ॥

వనితపొన్నాచ్చారు వగమీరగాను తనదు ప్రభావమందరికి చాటినవింత
వినివిని నాలోనేననుభవింపుచు యింత యనుకూలమేమని యడుగగోరితినట ॥

త్రిపురదేవియను చపలాక్షికిని అపుడువ్రాయించిన యాచీటినిజదివి
అపకీర్తిపనులకునాలయమైతే తానుపలాలించుటలెరుగకూహ జేసితినట ॥

ఆలరుచునొకనాడు అత్తగారియింటి తలవాకిటనిల్చి తలుపుదీసినందుకు
తెలియమరచుసొంపు దేవరాజేంద్రుడై కలసినయపుడేమో పలుకరించితినట ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

13

వినవేయార్యులదారి మానినీమణీ మనవేదాస్యముకోరి
ఇనుముబంగారుసేయు విధమున మనలహరియనుకూలమగు శో
ధనములనొసగి పరిపాలనముజేసి సుఖింపజేతురు ॥

ఇతరసాధనములను కోరితె శ్రియఃపతిచే జేరుదమిలను
కుతుకమున రావణసమీరణసున యడవిరచించి బంధన
ఇతరమును సహియింపజాలక యతనివదలినగతిని సతతము ॥

ప్రియముజెందక వలచి యస్థిరమౌనీయసుఖములను దలచి
ప్రియమిదేయని మృగముగను విస్మయముజెందుచు జనకతనుభవ
ప్రియముదెమ్మని యనుపగా యతిభయంకరంబగు చెరనుబడినది ॥

గురునిసన్నిధిజేరు ముక్తినిజెందు పరులనీవెడబాయు
కరుణగల్గిన భూతపురియతివరు వీరనిగురుని యరయక
మరచియుండిన వీరసుందర ధరణిపతి కిహపరము లేనిది ॥

14

రమ్మనేచెలీ నమ్మితి గురుమణినీ ॥
సమ్మతిమీర యీసౌమ్యతమదేయనీ నమ్మజేసిరి వారే ॥
చరమచరమమే పరమభోగ్యమౌనని సురుచి చూచినవారే ।
వనితరో తిరుమలవంశజులైనా తనివిదీరిచేవారే ॥
ఇంతిరో శ్రీవేదాంతదేశికునెడ భ్రాంతిజెందితినిపుడే ॥

15

చలమేలా రమ్మనవే గురుమణినీ నన్‌కలసి చేకొమ్మనవే ॥
కలవంటి సంసారకడలిలోపల చాల
తెలివినెక్కాలిపి సందేహించనేల ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అర్థపంచక తత్వమమరగా బోధించి
పార్థసారధి బోలు భ్రమదీర్చు నాస్వామీ ॥

పోషకధారక భోగ్యమైన చరమ
శేషి నీవేళ నాచెంతకు తడవేళ ॥

వనిత శ్రీశైలాన్వవాయ వేదాంతార్య
తనవిధేయనినమ్మితనవే నామనవిదే ॥

16

కొమ్మావేగరమ్మనగదమ్మా గురుతాయునిటు ॥
ఇమ్ముగను తమపాదములను నాదు హృద-
యమ్మునను ముమ్మాటికి నమ్మితి నిజమ్ముగను ॥

పంచమోపాయమై పంచసంస్కారార్థ సు-
పంచకముల బోధించి రక్షించిరిక ॥

దారుచరమార్థద్వయ సారములు దెల్పినను
గారవించి బ్రోచునట్టి మేరునగధీరునిటు ॥

కౌశికాన్వయ వారాసి శీతాంశులగు
శ్రీ శ్రీనివాసాన్వయ దేశిక మౌళిని ॥

సమ్మతిగ తిరుమంత్రమ్ము నొసంగి దురితమ్ము తెగవిమ్మి
తమసొమ్మనె నోయమ్మానను ॥

17

ఎన్నటికి నేనోర్తునమ్మ యిందుబింబ నిభావనా
అన్నిటికి తామైన గురువరుశలగి యిటు రానందుకా ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పదుగురింతటగూడి ఆరడిపాలుచేసేటందుకా
పదరి తనవారెల్ల తనసంపదల కోరుదవనందుకా
కుదురుకొని ప్రతికూలులందరు కొదువదలచే టందుకా
వదలజాలక దేహరుచి నెవ్వగల బొగులుచున్నందుకా ॥

తెగినదేశము వారలించుక తేరి కనరానందుకా
వగపునొందక కొందరబలలు వాదుజేసేటందుకా
తగనివేడుకనూరివారలు తామె మురిసేటందుకా
పొగరుకొని నాసవతులాతని పొదుగబట్టినందుకా ॥

తమ ప్రయోజనములకె ధార్మికతతులు పాల్పడినందుకా
విమలమతి శేషగిరినాధుడు వేగ దోడ్పడనందుకా
మమత రామానుజ మనోజుడు మరగి మరులిడనందుకా
సమతనాకైనట్టి సఖియలు సైగగని పోనందుకా ॥

రూపకములు

18

జీవులనెడు పసులమందకు దొరయైన
శ్రీధరు నను మతిచే యేవేళ
పోషించేభారము పెరంబూదూరీశుడనెటి
పెద్దగొల్ల వహించెను ॥

వెలయ సమస్త దేశికులనే చిరుతగొల్లలను దా నియమించెను
తళిహ ప్రసాదము పాదతీర్థము మేతయు నీరు బెట్టించెను
తలగక వైష్ణవమతమనెటి మంచి దొడ్డిలోపల నుంచెను
తలగక యితరదైవతభక్తి యనుదొమ్మ తగలకుండగ తిరుమంత్రముమంత్రించె॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

జీవుల కామ క్రోధ లోభ మోహమనేటి మృగములకు దప్పించను
ఆమీద దుర్విషయ వర్షములకు దాస్యమను సాలగట్టించను
నీమించి విష్ణుతదీయ దేశికభక్తియను బీట మేపించెను
సామాన్యజనులనే గోవులతోగూడిచని తిరుగ నీయక బందలనొనరించే ॥

గ్రక్కున సాధనాంతరమనే సొలుపురోగములను దప్పించను
తక్కిన జన్మంపుటడవిలో పడకుండ తానై మరలించను
పెక్కగు త్రివిధ కైంకర్యమనెటి పాలుపితికి మరగగాచను
మక్కువ సొమ్మకు కర్తయైనట్టి మాధవపురి నిలయుని మదిసిమెప్పించిరే ॥

19 కేదారగౌళ - ఆట

ననబోణి గురుపంక్తియను పాలకడలి పావనమైయున్నది జూడరే
ఘనుడౌ యంబెరుమానారను శ్రీమన్నారాయణునకు మందిరమైనది ॥

విమలములగు సర్వవేదాంతామృతమెంతో వెల్లవిరిసి యున్నదీ
అమరుసదర్థములు విష్ణుపదమ్ముతో నల్లిబిల్లిగనున్నదీ
కమనీయ్యశఠకోప కౌస్తుభమణిగలిగి కలకలమనుచున్నదీ
దమపూర్ణులగు శ్రీనాథార్యధీమణులచే తళతళమనుచున్నదీ ॥

చతురాక్షరీ సిష్టాన్వితు తాముక్తోద్భవ సంకేత స్థలమైనదీ
హితపురుషార్థో పకృతియను రవశిచే నతిశయమగుచున్నదీ
మితిలేని గంభీర మతియనియెడు లోతుమించి నిశ్చలమైనదీ
ప్రతిలేని చరమపర్వార్థ సీకరముల పైకి జిమ్ముచు నున్నదీ ।

పూర్వపక్షార్థోక్తి భూతజంతువులెల్ల మూలలురుకుచు నున్నదీ
సర్వోప జీవ్యసజ్జనపుణ్యనదులెల్ల సరగజేరుచునున్నదీ
పర్వములెరిగి దప్పక జేరువారికి ఫలమునొసగుచున్నదీ
సర్వజ్ఞ దేవరాజార్యులనియెడు వేలమిసదాటకయున్నదీ ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

20

ఆత్మకలుష మృగమునుద్రుంచ ఆచార్యులిటు వచ్చిరే
సాత్వీకమనె దస్త్ర సవరించుకొనియూను
ఆత్మాలు తమశేషమనెబాకు మొలనుంచి ॥

తిరుమంత్రమను కట్లతుపాకిచేబూని తిరుమాణి గురిబెట్టిరే
పరగద్వయంబానె మందుగుండు మొగినజేర్చి
చరమశ్లోకంబానె సలాకతో గూర్చి ॥

దాస్యమనె మెల్లైతడక్కయమ్మునబట్టి తారితారిటు వచ్చిరే - ర -
హస్యత్రయంబనె రంజిక చెవిబూనె
లెస్సుంచిముద్రాలనె మెత్తపైవేసీ ॥

నారసంబంధ భాంధవజాలమనెగుంపు నడిమికి రప్పించిరే సా
రార్ధమనె నేర్పుత్రాడు సర్దనుగూర్చి
దురితము లెగిరిపోవగ బారప్పుడుగాల్చె ॥

శేషత్వపారతంత్ర్యమనె కత్తితో ఛేదించవలె ననిరే
దోషమనె బల్లుతోలు పరిహరించి
శేషికృపచే సకలచేతనులకు ఇంత ఉపకారులై
ఇలమాయవాదుల చెంతకు జేరకుమనిరే ॥

ఆత్మపంచామృతము జీవముజేసి
సంతోషపరచినస్వామి రామానుజులే ॥

21

అదెవచ్చె రామానుజార్యఘనసింహం
పదికోట్ల దినకర ప్రభల రంజిల్లెన్ ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

 Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నైనభయవేదాంత నాదంబుతోడ మదినుంచి సాత్వికమార్గముననూ
కదిశిపరవాదిమదయుక్తి గజకుంభములు కొదలేసి శ్రీసూక్తిగోళ్ళజిమ్ముచును ॥

కలవైరిఘనశబ్ద కలత్రప్రబంధములు పొలుపొందభుజియించి పొలుపుమీరా
ఘలుచుపరవాది బెబ్బులును మేదకమ్ములుతలచి తమతర్కపాదముల
దన్నుచునూ ॥

ఏదిరిమాయప్ప కూరేశదాశరథాది కొదిమెశింగపుగములు కొలచిరాగా
గుడిగొన్నపాషండ క్రూరమతజాలముల వెదకివెదకియుతోలు వేటలాడుచును ॥

22

పాంచాలినైతినమ్మా నేను మంచిపతివ్రతనైతికొమ్మా ॥
పాంచాలివైతె నీపతులెవ్వరో తెలియపలుకవే ముద్దుగులుకా ఓచిలుకా ॥

నిండినసత్కీర్తి నీరధిచంద్రులు నేడు ధర్మజుజూపుమా ఓభామా
అండజగమన శ్రీపుండరీకాక్షులు పాండవాగ్రజుడుకాడా తెలియలేదా ॥

వైరిభీకరుడైన వాయునందనుని వామాక్షిజూపవా వారినినీవదే
సారసదళనేత్రి శఠగోపులే రణసాహసుడే భీముడూ నావిభుడూ ॥

నిజధర్మమున సద్విజిత నఖిలశాత్రవుడైన
విజయునిజూపు ముదితా వోముదితా
గజయానషణ్మత ఖండనులగు భాష్యకారు
లర్జునులు సుమ్మీ నమ్ముమీ ॥

అకళంకమతిమంతులామాద్రి తనయుల అంగనా జూపించవే యెంచవే
సకలార్థవేత్తలౌ సౌమ్యజామాతృలు నకులుడే చంద్రవదనా వోచానా ॥

తొయ్యలి అతనిసైతోడైన పురుషునితోడనే పలికించవే మెచ్చవే
సయ్యాన వినుమా ప్రసన్నుడు వేంకటగురుడు నన్నేలుసహదేవుడే నావిభుడూ ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇలయిందరిలో నీయెక్కువ వలపెవ్వరందూందునే మానినీ మానినీ
తొలుగక మచ్చయంత్రముగూల్చినకడు కలనైనబాయదక్కా నాపక్కా ॥

ఇంతేశివిభునతో యెనశిన నీవిట్లు యిడుములబడనేటికి మాటికీ
ఎంతైనప్రారబ్ధమింతటిదే కానీ కాంతులపరనేల వోబాలా ॥

23

గొల్లవారమూ సద్గురుని కృపగలవారమూ ॥

గోప్యమయిన తిరుమంత్రమనె గొడ్డలీని చేతబట్టీ
అండగోరండమైన అడవినరికి దొడ్డిగట్టీ
చీకటైనకోనలోన చిట్టడవిమెసన పసులగొల్ల
చిత్తమందు దొడ్డిగట్టీ చెదరకుండా మందదోలెనూ ॥

పొందికైన బిందెలోనా చిందకుండా పాలుపితికి
పొంకమైన అడపుమీద పొంగకుండా పాలుగాచే ॥

శాంతమూనా పాలారబోసీ అష్టాక్షరిఅనే తోడుపెట్టీ
ఆత్మ అనే ఖాండవములో అందముగా తైరుదించెనూ ॥

తిరుమంత్రమనుకవ్వముబట్టీ ద్వయమంత్రమను తైరుదచి
చరమార్థమనె వెన్నదీసేనూ చెదరకుండా ముద్దజేసేనూ ॥

అన్నివిధముల వెద్నదీసీ వెన్నమీదనెయ్యిగాచి
వినయమైన విన్నాపమున నిష్ఠతో నిజగురుని జేరే ॥

పరయోగి తిరుపడిషళ్ళ సేవా వదలకా సేవించేటి
వారల పదులెరిగి రామానుజార్య వార్తలంచు చల్లాలమ్మె ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

24

ఓయి సజ్జనులార ఇరవొందహరిపురికీ పొయ్యేటితోవలోనే
పాయాక అడా పగవారి ఆ నాలోనాలో బందోబస్తైవున్నాది ॥

ఏతీరు వాళ్ళజయించిపోయెదరో మాకేమిదోచదికనూ ॥
శూరులైనవారు దాటిపోదురు వారి చూరుబారినదాకీ
పారిపొయ్యేటివారు పందబంట్లైతే యీబాటాన నడవకుండీ ॥
సారెసారెకువారు చంపబోదురు మహాజాగ్రత్తలోనుండుడీ ॥

పంచభౌతికమనే పట్నము లోపలా ప్రవహించియున్నప్పడూ
మంచివానిలాగ మాయసర్దారులు మద్దతుమీకొచ్చునూ
చంచలబుద్ధిచే వానిగూడెదరేని చెడిపోయేరు ముందూగా
పొంచియున్నారు ఆర్గురుదొంగాలు నీపోటున మెలుగుకొనీ ॥

అదిగాకవకచోట అసహాయశూరులు అంతకుదండివారు
పదపాడి పదుగూరుబలువీరులున్నారు పంగునావేసేదరూ
నదరుజేసుకొని నల్గూరు నీవెన్నూనాటించుకొనియున్నారు
పొదగాను వీరంతగూడుకొనివెళ్ళి పోనివ్వరావాలికి ॥

కడవెళ్ళేదేమితోచదు ముగ్గురు చమత్కారులై తేవున్నారూ ఈ
అడవివెళ్ళి ఏలాగుపోయెదరో మాకాశ్చర్యమగుచున్నది ॥

పరమపదమునుండి వజ్రాయుధము మనకూ పంపించె శ్రియఃపాతి
ఇరవూగ శ్రీరంగదేశికూలవద్ద దివ్యమై వెలుగుచుండె
కరుణతో దాసూలయేలుమనుచు ఈక త్తిచేతికిచ్చిరీ
నరుకుండి పగవార్ని నాయన్నలాహా అన్యాయమ్ము మీకులేదూ ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

25

కాంభోజి

ఆచార్యులనే జనకుడాత్మయను కన్యకను హరికి పెండ్లిజేశిరే
శ్రీచక్రపాణి పాణిగ్రహణమనె శంఖచక్ర చిహ్నము లొసగిరె ॥

కారుణ్యమున జిలకరబెల్లమునకు సరి నూర్ధ్వపుండ్రపిడిరే
కరమునను మధుపర్కములు పంచగవ్యంబు కంకణంబులు గట్టిరే
తిరుమంత్ర ద్వయచరమమాంగల్య స్థిరసూత్రములు గట్టిరే
అగ్నిసాక్షిగ పెండ్లిఆడితివి శ్రీహరిని ఆత్మయెడబాయకనిరే
పెరియపెరుమాళ్ళను పెరియపిరాట్టి ప్రేమతో నమ్ముమనిరే ॥

26

వినవెచెప్పెద చర్మగొల్లల విధాము
వినయంబు రహస్యంబు విన్నవించెదాను ॥

తిరుకచ్చినంబి యాతీరైన గొల్లా
తిరుక్కొట్టూరినంబి యా తీర్థముల గొల్లా
వడహనంబియు చర్మ చర్మవరుసతో గొల్లా
మనవాళనంబులు మంచిగొల్లాలునూ ॥
పదుగురాళ్వారులే పరమగొల్లాలునూ
ఎంబెరుమానారు హెచ్చైనగొల్లా
పెరియపిరాట్టియో పేరైనగొల్లా
గొల్లలందరుగూడి శెల్లలాడగనూ ॥

అనుచు ఆత్మలనల్ల ఆవులనుజేసి
తిరుమంత్రమనుదొడ్డి తీరుగావించీ
చరమశ్లోకార్థమను తేరిభాండమునా
మనసున పాలు మధుమధుర గావించి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అర్థపంచక దేహమది తోడువేశి
చేతనమను కవ్వమున చల్లజేశి
శమదమ గుణమనే చేతనే చరాచి
నిర్హేతుకంబనే నిలచె యావెన్న
చేతులదీసిరి స్థిరముగానపుడు
అంచితంబుగగొన్న ఆగృహములోకి
రమ్మని పిలిచిరే రాజశేషుండు
వరయోగి కృపచేత వర్ధిల్లిచల్లా
అష్టాక్షరీమంత్రంబు చెవినగావించీ
అన్యకు శేషంబు అప్పుపాయించి
నిత్యమూర్తులు చర్మచల్లపయి చూచి
సత్యమనిరి పరమపద మోక్షమనిరి
వరయోగులీచర్మ చల్లపై చూచి
వదలిరి మమతలు వంచనలేక
మధురకవులీ చర్మచల్లపై చూచి
మార్గంబుయిది మనకు హితవుదెలిపీరీ
ఇమ్ముగ చరమార్థమైన యీ చెల్లా
చరమపదమూన మరువకనెవుకూ
ఇమ్ముగ చరమార్థంబున గొనరే
చర్మపదమూన గొనరే చల్లా
మూడుమూటిలో మరువకయున్న
మూడు మూడు యూరెంటిలోపలా
మూటికికొసరై మించనివ్వకా
చరమపదమూన గొనరేచల్లా
శ్రీమదష్టాక్షరి చతురోపాయమున వేగఇల్లా
నవవిధ సంబంధాది జీవూలూ
ఘమ్మేలిన జగన్నాథాచార్యుల కడకూ ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

27

శ్రీరామానుజ ఘనసింహమేతెంచింది చేరికొల్తము రారమ్మా ॥

గరుడగమనుని కమలలోచను కారణత్వమును నాదింపుచు
గురుతరంబగు భాష్యవనమును కూరిమితో తాసంచరింపుచూ ॥

కారినందను పాదకమలద్వయ రూపమై కారుణ్యమున వచ్చెను
కోరి వైష్ణవకుల పారిజాతమై కొదువులన్నియు దీర్చెనూ
సారె సారవివేకపూర్వక సారతమ శాస్త్రార్థమెల్లను
ధారుణిలొ శ్రీ భూతపురియందార్ద్ర మేషము నుద్భవించెను ॥

అఖిల జగత్సర్గస్థితిలయ కర్తలై ఆదివిష్ణు రూపమై
నిఖిల చిదచిత్తత్వనేత్రై ప్రేరకుడైన నీరజాక్షులుతామై
సుఖకరాద్భుత సూరిభోగ్యము సులభముగ దాసులకు దెల్పుచు
సఖుడు భర్తై సర్వహితుడై సత్యకామ విశిష్టమైన ॥

సర్వవిసజాతీయ సర్వేశ్వరత్వాది సర్వగుణోపేతమై
శౌర్యవీర్యధుర్యస్థైర్య మాధుర్యముల చేరివున్నవారలై
సర్వమత ఖండనముకొరకై గర్వనిర్వాపణము చేయుచు
నిర్వహించు శ్రీ శఠారిదేశిక నిజపదాంబుజ రూపమైన ॥

28

అవయభవ రోగముల కౌషధములు
వివరించి ప్రజలు సేవించుకొనుడిలలో ॥

శ్రీ మహాభాగవత సేవ చింతామణి ఆమహాద్వయమె జ్వరాంకుశము
వేమారు ప్రణవమే వెలయమండూరంబు శ్రీమదష్టాక్షరి సింధూరరసము ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

భువినూర్ధ్వపుండ్రమే పూర్ణచంద్రోపయము రవళించు శంఖమే రసభూపతి
అవిరళంబుగ చక్రమది యుదియభాస్కరము ప్రబలమౌ గురుకృపయె
ప్రాణేశ్వరంబు ॥

చెలగి చరమార్ధమే సింధూరభూషణము వెలయు దాస్యమె వాతవిధ్వంసిరసము
ఫలితముగ శ్రీ జీడిగంటిరాఘవ పాదజలజములు గోరుటే సంజీవనంబు ॥

29 దర్బారు - ఆట

యతిపతియనె కల్పవృక్షము బుట్టింది యెరుగరు భువిలోన
మతిమంతులైనట్టి మనుజులు వీరికి హితవులైన కామితఫలమిచ్చును ॥

తిరుమంత్రద్వయ చరమార్ధములనె మూడుతీగెలు గలిగున్నవి
వరుసతో ప్రణవమనెడు మంచి మొదలు సుస్థిరముగ గలిగున్నది ॥

ఇరవుగ పంచసంస్కారములనే గొప్పవేళ్ళు సాగియున్నవి
తరుచుగ వైష్ణవసంబంధ ఫలములు శాఖలు గలిగున్నవి ॥

గురుపరంపరనుండి గురువుల కృపజేయుచును స-
త్కరుణమీరగ జగములోపల గురువులే భాసిల్లుచున్నది ॥

సలలితంబుగ అర్థపంచకమనె పృధివి చాలగిలిగియున్నది
చెలువుగ ఆకారత్రయమనే కొమ్మ లసంఖ్యలు గలిగియున్నది ॥

అరయగ మంత్రపదార్ధములనె మంచిఆకులు గలిగున్నది
పొలుపుగ పూర్వపదార్ధములనే మొగ్గ పువ్వులు గలిగున్నది ॥

వెలయ తిరుపతులందు పొందుగ నిలచె డెబ్బదినాల్గు పీఠము
అలరుచును శ్రీవచనభూషణ కళలచే దళుకొత్తుచున్నది ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వరమొప్ప భాష్యప్రబంధములనే మంచికాయలు గలిగున్నవి
సరణితో నవవిధ సంబంధఫలములు సౌఖ్యము గలిగున్నవి ॥

పరువడి వరయోగి మునులాదిగా నవపక్షులు గలిగున్నవి
ధరలోన కందాళ శ్రీ వెంకటార్యులే వనరూపమయ్యున్నది
గురువుమీరగ భూతపురమున పరమై భాసిల్లుచున్నది ॥

సందేహాత్మకము

30 కామవర్ధని - ఆది

విధి యేతీరున వ్రాసెనొకో
వేదన తీరునా తీరదొకో ॥

బుధనుత యతినాథుడాదుకొనునో
అధముడ ఛీ పొమ్మనియనునో ॥

అనుమానము గొనక మునివరుడు
ఆదరించునేమో ప్రియకరుడు
సునిశిత కోపమున ధురంధరుడు
తనయుడనక త్రోయునేమో గురుడు ॥

కరుణానిధి శ్రీయతికాంతుడు నను
దరిజేర్చునా చేర్చడొ స్వతంత్రుడు
పరమకృపా సంపన్నుడెకాని నా-
పాపోత్థిత దౌర్భాగ్యమెట్లున్నదో ॥

గురువర రంగ నృహరిగురుమణులు
కరశేషాచల హరిమును లీ మూ
వురి యభిమానము నొప్పి ఉదయ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వరులరసి బ్రోచెదరొ వృష
కరిగిరి శ్రీరంగమణులు
వరణీయులు యతివరుల దెల్పగా
వరియించితి తద్వైభవమును విని ॥

చిలుకసంబోధన

31 శుద్ధకాంబోజి

సత్యమేజయమనుచు సకలవేదములందు సాటిచెప్పగవినవె చిలుకా
చిత్తశుద్ధియుబొంది చింతలన్నియుమాని స్థిరబుద్ధితోనుండు చిలుకా ॥

కడువేడ్కలలర నమ్మాళ్వారు శ్రీపాదకమలములు రుచిగోరు చిలుకా
పాడుగుంటలమూటి భ్రమలజెందక ముక్తిపదవి సాధించవే చిలుకా
అడియాసలేమైన అశించపనిలేదు అది లెస్సదెలియుమా చిలుకా
కడువేడ్క శ్రీభాష్యకారులను ప్రణుతించి కావుకావనిపల్కు చిలుకా ॥

వాసిగను సుజ్ఞానవాసులను బొరలి సహవాససంగతిగోరు చిలుకా
దోషములకొడిగట్టి దూషణలుచేసేటి తామసులజేరకే చిలుకా
వేషభాషలతోటి వర్తించెవారలకు విష్ణునిగ్రహమౌనె చిలుకా
శేషత్వ పారతంత్ర్య కైంకర్యముల సిద్ధిబొందవే రామచిలుకా ॥

32

అన్యశేషము తదీయాపచార క్రౌర్యమాత్మనాశనమంద చిలుకా
అన్యోన్యమైన సీతమ్మవారికినైన హానితప్పకపాయె చిలుకా
ధన్యుడై దుష్టచిత్తాపహారియునైన దాశరథి వుండగా చిలుకా
అన్యశేషంబుగానాభాస మృగమునందపేక్ష బుట్టుటయు చిలుకా ॥

చెప్పరానట్టి పనిజెప్పిపంపింపను శ్రీమతికి జెల్లునా చిలుకా
అప్పుడేలగవాని నంపించుటే భగవదపచారమాయెగా ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మరదిననరానట్టి మాటలన్నను వారిమనసు నొచ్చెనుగాని చిలుకా
సరస భాగవతాపచారంబు సిద్ధించె సౌమిత్రినొవ్వగా చిలుకా ॥

అందుచే లంకలోనన భవించిన బాధలవియేమనందునే చిలుకా
సందేహమేమి రాక్షసునిచేతనుజిక్కి చెరబాయె సీతమ్మ చిలుకా ॥

ఎంతవారికినైన యిదితప్పదని తెలసి ఎలమిజాగ్రతనుండు చిలుకా
పంతంబులాడకను భయభక్తిచేత క్షాపణము జేసుకోవలెను చిలుకా ॥

నరకానుభవము మానవులకెల్లనగ్గలు నరులెంతవారలే చిలుకా
అరయగా ధరణిజయంతవారికి దప్పదాయెగా నొరులేమి చిలుకా
కరణత్రయమునందు కలుషంబురాకుండ చరియించవలెసుమ్మి చిలుకా
కరతలామలకంబుగతి పరమపదమంద గురుని గురుతెరుగుటే చిలుకా ॥

తెలసినంతటిలోన కలతరాకుండగ వెలగుటే మంచిదే చిలుకా
కలత ప్రామాదికముగా వచ్చెనేని తత్కరుణ వడయగమేలు చిలుకా ॥

ఎరిగిచేసిన దోషమెంతవారికి దప్పదెందుజూచినగాని చిలుకా
మరియు మంత్రార్థంబు మదినిబట్టనివారు మతచోరకుందంద్రు చిలుకా ॥

శేషాద్రివాసులే సింగరాచార్యులై చెప్పిరీశ్రీసూక్తి చిలుకా
దోషాద్యశేషములు దుష్కృారి విషమిశ్రశేషంబువందివే చిలుకా ॥

33

సత్యమే జయమనుచు సకలవేదములందు చాటిచెప్పగ వినవె చిలకా ॥
కడువేడ్కలలర నమ్మాళ్వారు శ్రీపాదకమలముల రుచిగోరు చిలకా
పాడుగుంటలమూటి భ్రమలజెందక మోక్షఫలము సాధించవే చిలకా
అడియాసలేమైన ఆశించపనిలేదు అదిలెస్స తెలియుము చిలకా
కడువడిగ శ్రీ భాష్యకారుల ప్రణుతించి కావుకావు మనవె చిలుకా ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పట్టువిడుపులయ-దు గట్టిగను దెలిసినను పుట్టుగిట్టుటలేదు చిలుకా
బెట్టుగుణములవలన విపరీతగుణములు వేగమే విడనాడు చిలుకా ॥
రట్టడీబడనేల రామానుజాచార్య రక్షకము గురుతెరుగు చిలుకా
దిట్టతనమున పరమధర్మంబు తలపోసి దీనత్వముననుండు చిలుకా ॥

మును పు బహుజన్మముల, మోహపాశములచే మోసపోతివిగదె చిలుకా
మనసు తెలివిగజేసి మాయచీకటిబాసి మమతలకు జిక్కకువా చిలుకా ॥

పగలురేయును మోక్షఫలములే వినుమునిర్భయుడవై యుండుమీ చిలుకా
మదినన్యశేష కల్మషములుమాని శ్రీ మాధవుని జింతుంచు చిలుకా ॥

ధన్యదేశిక సాంప్రదాయ సిద్ధాంతంబు ధర్మంబులో మెదలు చిలుకా
పన్నుగ చరమార్థపర్వంబులనె దొడ్డఫలమనుభవించవే చిలుకా
ఎన్నగా నీయర్థయతిరాజవింశతి యెపుడు మనసందుంచు చిలుకా
చెన్నొందు పరవస్తుజియ్యరు తిరువడిఘములే శరణమని బ్రతుకవే చిలుకా ॥

34

శ్రీమతేరామానుజాయనమ యనగదవె జిహ్మగలిగిన ఫలము చిలుకా ।

మాదైవ మెంబేరుమానారు తిరువడిఘళే శరణమని బ్రతకవే చిలుకా ॥

సతతము రంగేశశఠకోప శరణయతి సార్వభౌమ (శరణా) యనవె చిలుకా
వెతికిచూచిన వుభయవేదాంత తాత్పర్యవేది యతిపతియనవె చిలుకా ॥

ఆవకుళభరణాది యామునార్యులు మొదలు ఆమహి మహిమ దెలిపిరే చిలుకా
సావధానమున యతిచంద్ర యతిచంద్రయని సారెకును బలుకవే చిలుకా ॥

భూవలయమున ముక్తి భూమిమన శ్రీ పెరంబూదూరు యనగదెవె చిలుకా
శ్రీ వి ఏ యతిపతిని భావించి మదిని యుజ్జీవించి జీవించు చిలుకా ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆళవందారు తాఘనగోష్ఠి పూర్ణులై ఆనతిచ్చిన ఘనులు చిలుకా
చాలుయితరులతోటి సంబంధమేటికను యతిచక్రవర్త్యన (గద) వె చిలుకా ॥

జోలితిప్పకను మనమాడికుదుత్తాగ్రజుని శుభగుణంబులుబలుకు చిలుకా
నాలుగక్షరముల నామామృతముదెచ్చి నాకుబెట్టవెముద్దు చిలుకా ॥

వినగదవె నిక యితరవిషయముల బొర(ల)క వేషధారులగూడి చిలుకా
అనుదినము వుడయవరు లఖిలాత్మలకు దిక్కనుచు గడతేరవే చిలుకా ॥

నను యేలినట్టి యతినాథ చరమావధియునమ్మి నెమ్మదినుండి చిలుకా
మనతప్పులన్నియు మరచి తమకృపచేత మనమదినిబాయరే చిలుకా ॥

జగమెరుగ మూగరక్షసియు చాటిన విభూతియుగళేశ యనగదవె చిలుకా
పొగడ భూతపురీశు బుధజనాశ్రిత దోషభోగ్యగురురాయుడె చిలుకా ॥

భగవదనుభవము యతిపతివైభవము చెరకు పంచదారయుబోలు మనసా
అగణితదయాబ్ధి రామానుజ విగ్రహము అనుభవము శాయవే మనసా ॥

అరువదెనిమిది ఇరువదైదును నూటెనమిది అను అమృతపానముసేయు మనసా
ధరనుగల రసపదార్థముల కాసించి యిలను తల్లడిల్లకు మనసా ॥

అరయ పూర్వాచార్యముత్తిద లక్ష్మణార్యులజయ యనగదవె మనసా
వరయోగి కూరేశవరసింగరార్యులై కరుణించి యేలిరే మనసా ॥

వరసుందరపూర్ణ వరవరాహ్వయ యాదవాద్రి నాధులే చిలుకా
సరసకమలేశ సేనేశాది గురుపద పంచాయుధాకారులే మనసా ॥

పరమత భంజనుడు గురుపరంపరకు యతిపతియధిష్ఠాతయే మనసా
వరమూర్ధమేక చరమపర్వము ఇల యూహాక పావపద్మములు నమ్మి చిలుకా ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

 Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చందమామ పదము

35

టక్కరిమదనుడు తలయెత్త వెరచునె చందమామ చిలుక
పక్కెరతేజిని పారదోలువాడె చందమామ
చిక్కని పల్కులు జిలుకుచుండెటివాడు చందమామ కళల
చుక్కలరాజును సున్నబెట్టువాడె చందమామ ।

ఆనవాలు వెన్నలారగింపులుసేయు చందమామ ఆ
ఆనవాలియిచ్చి అయ్యతోడి తేవె చందమామ ॥

పాపములన్నియు పారదోలువాడె చందమామ బంధ
కూపములెడలించి కాపాడెతండ్రివో చందమామ ॥

తాపములన్నియు తరిమింపజేయునె చందమామ తమ
శ్రీపాదములపైన శ్రీపతి జూపునె చందమామ ॥

సారార్థనిగమ విచార చక్రవర్తి చందమామ వే-
సారక దాసులవలవేసి రక్షించు చందమామ ॥

కూరేశవరయోగి గోవిందులందురే చందమామ మది-
గోరెడు పరవస్తు గురునిధి గంటినే చందమామ ॥

చరణశరణం

36

చింతింపనేల మును పెంత నిర్ణయమో ఇసు-
మంతైన కొరతబడదు
సంతతము అజ్ఞానసంబంధమనెడి యా
ధ్వంతచే తెలియకను వనరుచుండెదరట ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఏవేళ తనకు తానేమి యనుభవమౌనా
భావించి కనశక్యమా
త్రోవబోయెడువేళ దొడ్డపని సమకూడు
కావలసి వ్యాప్తిబడి కనగలద తనకోర్కె ॥

పరుగెత్తితిరుగ తనప్రాప్తికన్నను మించ
సిరిగలదె హరునికైన
ధరణిలోపలనొకడు తాకుండగొనిపోయి
ఉరువైన నదిముంచి విరివిసలిలముగనెన ॥

కులముకలిమియు తనకుగలదనుచు నాత్మలో-
పల సంతసింపనేలా
వలనొప్పగా చక్రవర్తియౌ రారాజు
కులహీనుగొల్వడా బలిమిచెడి తామున్న ॥

భుజబలిమి గలదనుచు పొంగిపడగవలదు
అజునంతవానికైన
విజయుడాదిగపతులు వేవురుండియు సభను
భజనీయురాలగు ద్రౌపదిని భంగించరా ॥

పరమ ప్రాప్యంబైన పాదాబ్జములయందు
గురిగల్గితే జాలు కొదువలన్నియుదీరు ॥

37 దాసత్వము

దాసులమైనామమ్మ మేము ఎంబెరుమానారు
దాసులమైనామమ్మ మేము
ఆళందు మదిరోసి నిత్యమని
వాసిగ వైష్ణవ దాసదాసులకు ॥

27)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అర్థకామాదులాసలుడిగి పెద్దలవల్ల
అర్థపంచక తత్త్వమెరిగి వైష్ణవసేవ
స్వార్థమనుచు దెలసి తిరిగి ఆచార్య పాద-
తీర్థమువల్ల భవముదరిగి యన్నిటికినీ
వ్యర్థము చదువుల కాదనుచు పర-
మార్థము యతిపతి దాసదాసులకు ॥

మూగకు మోక్షమిచ్చిరనచు పంచసంస్కార
యోగమె పరమధర్మమనుచు తెలసి పరమ-
భాగవతులె దేశికులనుచు ఉపాయాంతర
త్యాగమె ముక్తిమార్గమనుచు సంతసింపుచు
రాగము కర్మవియోగము శాశ్వత-
భోగమనుచు ననురాగము తోడుత ॥

గరుడానతిచ్చిన శ్రీసూక్తి మరువక మదిని
మరిమరిదలచుటె మాయుక్తి యెంతైనాలెస్స
చరమార్థమందు నాసక్తి శ్రీచక్రవర్తి
తిరుమలార్య గురుని పాదభక్తి
పరమార్థమనుచు మరిమరి దేశికు
చరణంములె ఇరవుగ ముక్తికి తెరవనుకొనుచును ॥

38

అడియడసు దాసుడను
అడియడననియెడ పుడమిని గలయా
ఉదయవరుల మతినుడివెడువారికి ॥

పరమార్థమనుచు గురుచరణంబులె గనుచు
విరవిగ దాస్యమె పరమభాగ్యమని
వరసగ దెలిపిన వైష్ణవాళికిని ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పొంకముతోడుతను యతిపతి
వంక వారలకును కింకరుడగుచును
కైంకర్యముచే యంకి వివేక నిశ్శంక సేయువారి ॥

ధరణిచక్రవర్తి తాతార్యగురుని పాదభక్తి
పరిపరివిధముల వెరవిది తమకని
వురువనివారికి మాటిమాటికిని ॥

39 ముఖారి-ఆది

రారె సఖులారా హరి కైంకర్యసుఖము గొందాము
పారరహితభవ పారావార విహారములో బడక ॥

స్వామిదాస్యమిడక పరకార్యాసక్తి నుంటిమేని
తా మగని పనికితగులని జారస్త్రీ మర్యాదగును ॥

ఫలముగోరి భగవత్ప్రణతి సలుపగజొచ్చితిమేని
యలవంటకూటి యతని సుధలొలుకుపలుకు పాలగుదుము ॥

చిన్నకోర్కెలతోటి ప్రాప్తపుశేషిని బట్టితిమేని
కొన్నిగోరి తండ్రిని శేవించు విపన్నుని బోలెదము ॥

ఖ్యాతికొరకు మనము ముకుందునికడ జేరితిమేని
ప్రీతికి బాంధవజాతి సుఖమిడనిలాతి వారగుదుము ॥

గొప్పగోరి లక్ష్మివిశిష్టుని మెప్పించితిమేని
యొప్పుగ వెంకటార్యోదిత నైచ్యము, తప్పిచరించెదము ॥

40 ఆనందభైరవి-అట

స్వరూపమె శేషత్వమమ్మా కింకరవృత్తిలేక ప్రకాశింపదమ్మా ॥ ... .

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇరువెక్కలు విరుగ పక్షివలె
బరగు జీవుడొక్క పని సేయలేక
నిరర్థకతనుంటజూచి శ్రీహరిస్థూలేంద్రియముల
కరుణించెనమ్మా ॥

గనిప్రాపించుటకొసగిన యంజనమో దిగని పసిచాలించినట్లు
తనకైంకర్యమునకిచ్చి నాకరణ తనువులబడసి సాధ్యముమానిరమ్మా ॥

అనిశాధర్మము దాస్యమమ్మా వర్ణాశ్రమములు నూతనజన్మములమ్మా
తుణిచాటువులుగచ్చినట్లు గురులుమనకై ద్విజవర్ణాశ్రమములూనిరమ్మా ॥

ఐహికా సురభోగములకు సత్య యజ్ఞాదానతపము లాకారమమ్మా ॥
దేహికైంకర్యమునకు పరద్రోహమయినజేసి దొరలవలెనమ్మా ।

తిరుమంగయాళ్వారు చోరవృత్తిదిరిగి బావమరిది బొరియించిరమ్మా
వరదార్యదేవిదేహము కోమటికమ్మి గురుతుష్టి గావించిరమ్మా ॥

మనకిహ కాంక్షవలదమ్మా శేషిమరలి ప్రాప్యరుచి గనిపెట్టునమ్మా
తనువు జలబుద్బుదమమ్మా యిదివనితా వేంకట గురువర్య నాజ్ఞసుమ్మా ॥

41 వందనం

అడియెద యెదదాసుడ అపరాధిని
జడుడమూర్ఖుడ చంచలచిత్తుడ ॥

సంసార జలధిమగ్నుడ కంసాంతక పదకమల సేవకుడ ॥

యతిరాజులకును యెంబారులకును సతతము మ్రొక్కెద శఠరిపులకునే ॥

మనవాళ మహామునివర్యులకు
అనవరతము పెరియాళ్వారులకును ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మతిహితులైన స్మద్గురువరులకు
క్షితిలోపలగల శ్రీ వైష్ణవులకు ॥

42 వాత్సల్యం

ఏలా శ్రీపెరుంబూదూరనాడే యిలయాళ్వారింటడియేదానై నే బుట్టనైతీ
వాలాయముగ యీలీలా విభూతియందు
ఆలక్ష్మణార్యులై అవతరించగ సేవించగనే
తాళుదు పూర్ణానందముగా యేలుదు ప్రకృతివాసనగా
బోలుదూ నాయంతరంగమున నయయో ॥

విడువాకా నాత్మాబోధివాగను ఆమేలు నాటిక
వుడయావరులు వేంచెయ్యాగను
పుడమీలో నాదాస్యభృత్యుడనై వెంట
నడచుచూ ఎంబరుమానారుల ప్రభావ్నంబేమని
అడుగుదూ చనుమార్గంబేమ నడుగుదూ
వడముడి యడగనె గడుపుదు నాయంతరంగమున నయ్యయ్యో ॥

అడుగడులకు మడుపులిత్తుగద
ఎడయెదభుజముల యెత్తుకుందుగద
తళియకారగింపడల జేతుగద
కడులని పరమాగతి నడుపుదుగద
తడలక యతిపతి చరణకమలములు
తొడిగెటి ఘనపాదుకలు నేనై ॥

బాలక్రీడల బలికింతునుగద ఆలాపంబున ఆలకింతుగద
పాలువెన్నలర్పణ సేతునుగద పూలతొట్లెలో లీలనుంతుగద
లాలబాడుమా లాలింతునుగద మేలిమిసూక్తుల మేల్కొల్పుదుగా
నాలోబాయని నాస్వాములకును చాలా నే పరిచారకుడన్నై ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కూరత్తాళ్వారులనుగూడీ భోగమంటపముజేరీ నం-
బెరుమాళ్ళనుబాడీ ఆరామానుజమౌని గొల్తుగద ॥

శ్రీ రంజిల్లగ సేవజేతుగద ఆరగింపుశేష మనుభవింతుగద
ధీరుడనై మంగళారతిలిత్తుగద చేరగ సురటీచేరి వీతుగద
చారుమృదుతరా పదమొత్తుదుగద పెరుమాళ్ళకు
పెరుమాళ్ళకు ప్రియులకు భాష్యకారులకు నే నడియెడనై నే బుట్టనై తీ ॥

43

తిరుమంత్రములో మర్మములతెలియవలెను
తెలియకుండే మోక్షమునకు తెరువులేదురా వోరయ్యాలూ ॥

నీరునారు మాయెంబెరుమానారె దైవమనేరు
నీరునారు నారెంటినడుమ నాదమేదిరా వోరయ్యాలూ ॥

రామానుజమే తిరుపెనురత్నము యెంబెరుమానారూ
రామానుజములో మేళియాడేటి రాజెవడురా వోరయ్యాలూ ॥

ఏదిరా ప్రణవములోన వెదికినా గానవచ్చును
ఆమేను తిరుమేను పావనమంత జూడరా వో రయ్యాలూ ॥

ఆదిమధ్యస్థానమందు ఆనందమాడేటి గురుడు
ఆదిమూర్తి తిరునారాయణ ఆదరమురా వో రయ్యాలూ ॥

తెలియవలెపూని మెల్లమెల్ల రాయుడున్న
నెలవుపాదుకొన్న తిరువడిఘళు బ్రహ్మాండమురా వో రయ్యాలూ ॥

44

తెలియుడీ యర్థంబు తేటపరిచెదను
వలనొప్ప మోక్షేచ్ఛగలుగు చేతనులు ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అతిఘోరసంసార మడవిలోపల పొద
పతితదేహంబందు బలువైన పుట్ట
జతగూడి విషయపంచకమందు విషయుక్త-
మతమైన సర్పంబు మహితముగ వెలుగు ॥

అలరు నంతఃకరణలవి పుట్టకూళ్ళనగ
ఇలను పంచేంద్రియముల సాంద్రవిషము
కలిమిభోగమె పాముకాటు సన్నిహితమై
కలకాలమనుభవమె గరళ వ్యాపకము ॥

ముమ్మారు మోహమనె మూర్ఛమునిగినవాని
కిమ్మహిని మాంత్రికుండెవ్వడనిన
సమ్మతిని యతిపతి చరణములె శరణమని
నమ్మకొను దుర్దోష నైల్యంబు దొలగు ॥

నిండుకొని కలికలుష నివహమౌ దారిద్ర్య
మండలము నెడబాపు మహిమాతిశయము
ఖండద్వయంబనే కనకంబు నార్జింపు-
చుండుమని నార్యశ్రీసూక్తి ప్రాభవము ॥

ఎలమి శ్రీ పుల్లూరి యశహసింగరి బోలి
పొలుపొందనడియేణ్ణి పోషింప గోరి
సలలిత రామానుజార్యావతారమై
చెలగుచుండెటివారి చర్య రుచికరము ॥

45 కాంభోజి-అట

అస్మద్గురుభ్యోనమః అనెటందుకు అధికకామే చాలదు చాల
విస్మయములకే మోక్షము గద్దన్నయీవెర్రి బద్ధులకు ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మక్కువతోడుత గురుడానతిచ్చిన మంత్రాక బుట్టవలె
దక్కితానిపుడు మంత్రరత్నమనె ద్వయమున బెరగవలె
సొక్కుచు తమలోన శంకలుడిగి చరమశ్లోకాన నిలువవలె
అక్కెరతోడుత నవియెల్లదెలిసి తానధికారి గావలెను ॥

స్వీకారముగ స్వస్వరూపానురూప విశేషము లెరుగవలె
మూకలుగూడుకొ యెదురించె పగవారి బింకము లణచవలె
లోకముపై ఆశలన్నియు అటుబెట్టి లోచూపుజూడవలె
ఏకొదువలులేక యేలిన సామితో ఏకముగావలెను ॥

సరణితోడుత అమృతముకన్న మిక్కిలి సారమె గ్రోలవలె
ఆరయ శ్రీమన్ లోకాచార్యుల కీర్తించి అడియేణ్ణి అనవలెను ॥

46

దరిజేరు వారెల్లరండి ముక్తితెరగొల్లనివారు పొండి
పరమపావనులైన గురుని సన్నిధిజేరి
తిరుపడిఘళ్ళకు శరణుబొందుదము ॥

దేహాభిమానము విడిచి యీ మోహాబ్ధి మునుముట్ట గడచి
ఓహో యిది దొడ్డఉచితమనుచు దెలసి
సాహసమున దాస్యసరణి గనుంగొని ॥

అహంకారమమకారమణచి నిశ్శంకతో రిపులను గెలచి
కైంకర్యమొనరించు ఘనులె దేశికులని
పొంకముతో పాదపంకజములు గొలువ ॥

ఈషణత్రయమందు రోసి ప్రకృతి దోషములను విడదోసి
శేషత్వమందె విశేషమనుచు దెలసి
దోషభోగ్యుడె సర్వశేషియనుచు నమ్మి ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ధరణిలోపల చక్రవర్తి శ్రీతిరుమలార్య పాదభక్తి
పరమార్థమిదియె శ్రీపరమపదంబని
సురుచిరముగ అల్ల విరజ దాటగోరి ॥

కులశీలముల రెంటిబట్టి సాటితలుపు తాళము పడగొట్టి
తలపుతో యతిరాజ దాసదాసుల పాద
తలము లేరికొని తెలివితోడుతను ॥

47 సురట-ఏక

శంకలుడుగవలెరా మూడొకలంకెబడగవలెరా ॥

కొంకుకొసరులే కనుకూలులగనిగూడి కలశి మెలగిచెలగి మదిలో ॥

ప్రణవమంద మెరశి నీదగు పారతంత్ర్యమరశీ
ఫణివరేణ్య విగ్రహానుభవ సుఖ పారవశ్య సారమెరిగి మదిలో ॥

త్యాగనిష్ఠగలిగీ మంత్రయాగమందు మెలిగీ
భోగిపతికి నాత్మాత్మీయ్యులను పొసగనొసగి యొసకమెసగి మదిలో ॥

వైరములను వదలీ సదానుభవమున ప్రేమబొదలీ
కోరి దేవరాజేంద్రుని పంచనుజేరి మూడుముప్పిరిలొకటని మది ॥

48 పున్నాగ-ఆది

కాలమెల్లా వ్యర్థమాయెను అడియెనికి పూర్వ-
కాలమెల్లా వ్యర్థమాయెను
కాలమెల్లా వ్యర్థమాయె క్షణము నమ్మరాదు దేహ-
మేలాగునో దాస్యము సాయించుడీ మాస్వాములారా ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆశలెల్లా ఘనములాయెను పాతకభీతి
లేశమైన లేకపోయెను- శ్రీశ గుణానుభవావ
కాశములేక సంసారపాశ బద్ధుడనై
మన్నాశము దెలియనైతి నయయో ॥

దురభిమానమొక్కటున్నది నానాటికి తెలివి
విరిగి తరగిపోవుచున్నది
పరునకైతే తేనేటిగల్ విరులసరములు గూర్చినట్లు
ధరణియంతకంతకు విత్తముజేర్చుచుంటి నయయో ॥

కాలశాస్త్ర విశ్వాసంబు బుట్టదు తదియ్యాప
చారా శాస్త్రమున కులుకుబుట్టదు
దస్త్రముగ వెంకటార్యదైవము బల్కిన సూక్తి
వస్త్రములఖిలమగుచు దిగంబరుడనైపోతినయయో ॥

49

ఏమనుకుందును నేజేసినదింతటి సాహసమున్
నామదిలో తలపోయగ నాకే విచిత్రంబగునే ॥

పైచిహ్నలుజూపి రఘుక్ష్మాచంద్రుని సాధ్విని మా-
రీచుడు బహుదుఃఖంబులనేచిన చందమునన్
సాచివ్యముసూపించి భవద్వాచాను గుణాచారము
దాచక శ్రీమానస సంకోచము దెచ్చిన నీచుడ ॥

వంచనకెందరు భువిలేరించుక కృత్రిమ శబ్దం-
బంచెరుగక మీపదముల పంచన కపటరుచిన్
పొంచి గంభీరంబగు మీసంచిత హృదయము దొంగిలి
చంచలుడను కామాదులమించి చరింతునయా ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మీలలితములకై సోలుచు మేలొనరించు మహావృష
శైల ప్రవణుని మదికిని శూలప్రాయుడనై
గ్రాలిన నన్నేలాగేలెదో నరసింహగురు
శ్రీలంపట శఠజిద్యతిశీల దయాజలధే ॥

50 కాంభోజి - ఆది

తిరుమంత్రమధికమని తెలిసినందుకునూ అందు-
చరమ పర్వానుభవపరుడు గావలెనూ ॥

ప్రణవంబునందవలి పదములది ప్రకృతియందణగ యుండెడి భావమరయవలెను
గణుతింప సర్వకారణపదంబై విలక్షణవిగ్రహునిదెల్పుగతి దెలియవలెను ॥

అక్షరంబై వాక్యమై పదత్రితయమై అక్షరత్రయమౌట యరయవలెను
రక్షకత్వాదిగుణ రక్ష్యరక్షకులనుచు తెగ శిక్షించుపెరిగి యుజ్జీవించవలెను ॥

మధ్యమాక్షర ముభయమలినములు ద్రోచుటది బుధ్యధీనముగాగ పొసగవలెను
సాధ్యసాధనవితతి జాడబోవక సమారాధ్యులాచార్యులని రంజి[illegible]లెను ॥

మంత్రశేషమునందు మర్మమగు నారపదతంత్రంబు దెలసిసం[illegible]లవలెను
జంత్రంబువలె నిజాచార్యపరతంత్రుడై సన్న్యాసముడిగి యతిశ[illegible]మందవలెను॥

స్వస్వరూపోపాయ సంబంధ యాథాత్మ్య భాస్వరజ్ఞానములు [illegible]లవలెను
స్వస్వాములకు నైక్యసాధనము దేవరాజస్వామి కృపయనుచు[illegible]తగూడవలెను॥

51 ఎరుక[illegible]ాంభోజి-ఆట

తిరుమంత్రములో మర్మము తెలియనట్లుండు ॥
గురిజూపిన దేవరాజగురుని యండనుండకున్న ॥

రక్షకాంతరములయందు రక్షకత్వబుద్ధియున్న
అక్షరత్రయ సారార్థమరయనట్లుండు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దక్షుడై స్వతానన్యశేషాపేక్షకుడై నిలచియున్న
యీక్షితిని ఉకారార్థమెరుగనట్లుండు ॥

కాయము తాననిత్యమని మాయను తాబాయకున్న
యేయడను మకారార్థ మెరుగనట్లుండు
పాయక స్వస్వాతంత్ర్య స్వపక్ష రక్షణేచ్ఛయున్న
నాయడ నమః పదార్థమబ్బనట్లుండు ॥

వారలెంచి ప్రాణులందు వైరము తాజేయుచున్న
నారపదార్థమహిమ నమ్మనట్లుండు
మేరలేని బంధుమమకారమున జేరియున్న
నారూఢి నయనపదార్థమందనట్లుండు ॥

వేసారక తిరిగి తిరిగి విషయముల డాసియున్న
వాసిగలుగు నాయపదము బాసినట్లుండు
భాసురమైన మిథునమే ప్రాప్యమని నమ్మకున్న
తోసి గాని జేసి ద్వయము తోచనట్లుండు ॥

చరమ పర్వమర్మమరసి సాధించనేరకయున్న
నిరతము తా నిర్భరుడై నిలువనట్లుండు
వరఘనాగిరి రామసోదరులైన శ్రీదేవరాజ
గురుల జేరకున్న పరము దొరకనట్లుండు ॥

52

రేగుప్తి-ఆట

మన సత్నతాత్పర్య మనుపమగతివిని మనుమని దెలిపిరె మనుదాననమ్మ ॥
మనురాజవర చరమశ్లోకములరెంటి
వెనకముందరగాగ వివరింపుచున్నట్టి ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పరగస్వరూపాను బంధిత్వ శ్రీతరుణి సంబంధమునూ
అరుదుగ నారపదాంతర్భావ శ్రీతరుణి సంబంధమునూ
గరిమసర్వరక్షకత్వాది తత్త్వద్వివరణ పదార్థమునూ
కరుణదెల్పెడి నీయకార నారాయణ స్థిరపదముల శ్రీమతేనారాయణయను ॥

వక్తవ్యకైంకర్య వైభవలుప్త వ్యక్తచతుర్థులనూ
శక్తినకారప్రశస్తాకార విభక్తనమస్సులనూ
యుక్తినహంకారయుజ్మమకార ప్రవృత్తినివృత్తులనూ
వ్యక్తచతుర్థ్యుపయుక్త నమఃపదయుక్తియుపేయానుశక్తియుదెలిపిన ॥

భామరో శ్రీసంబంధసౌలభ్యత్వ స్వామిత్వ గుణములనూ
శ్రీమించు సౌలభ్య సిద్ధమౌసారథ్య సామర్థ్య వేషమునూ
మామహమనుచు సమర్మముగా బల్కు నామ హితార్థమునూ
రామరో శ్రీమన్నారాయణ చరణాభిరామ శబ్దములచే రమ్యత దెలిపిన ॥

ధవుడాడిన యవధారణశరణ శబ్దవిమలార్థములనూ
భువిసర్వపాపేభ్యోమోక్షయిష్యామిత్య విరోధార్థమునూ
తవిలిమాశుచేతి తాత్పర్యార్థానుభవ వైభవములనూ
సవిశేషమగునట్టి శరణశబ్దముచే వివరింపుచునెంతో వేడ్కనమరియున్న ॥

వాదముదీరగ వ్రజయనిబలికిన సాదరమగు సూక్తిని
తాదర్థ్యమగు సర్వధర్మపరిత్యాగ వేదక పదములనూ
పాదగునట్టి ప్రపద్యేతి పదముచే ప్రోదిదలుపుననుచూ
మాదేవరాజ రామానుజ వరదార్యులాదరించి దయనాచగనేరక ॥

53

ప్రథమపౌన్నడి శుభాప్రదతిరుముడియందు ప్రథమపదాన్వయ భావమచట
మధ్యమపౌన్నడి ముద్దుమేను నిలిచె మధ్యమపదభావ మార్గమచట ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చరమపౌన్నడి శుభచరితమీపదముల చరమపదాన్వయ చేరికచట
పౌన్నడిత్రయమీయున్నత విగ్రహమందు నను భావించెదా దా
సుని హృదయమందు నిలువావే శుభదా సుందర బ్ర-
హ్మానందరూప పూర్ణేందువదన వరకుందరదనా ॥

తిరుముడియందును తిరుమంత్రసారంబున మరుశేషత్వయానందమచట మం-
త్రరత్నంబులామహిమయు తిరుమేనమరియు శరణ్యాత్వమార్గమచట
చరమశ్లోకార్థంబు చరణాంబుజములందు చిరకాలప్రాప్యత్వ చేరికచట ఆ
కారత్రయంబు రహస్యత్రయంబులే ననుభావించేదా
మీరని నామనమున నిలిచినవని వేడెదను వినయవిధేయతమీగుణ
చరితంబులు అనుదినమును నేకనివినియెద ॥

మొదటివాక్యంబును ముద్దుశిరమున నిలిచె మొదటితిరువక్షరమూలమచటా
రెండోవాక్యంబు బాగుండె తిరుమేనున రెండో తిరువక్షరముండెనందు
మూడోవాక్యంబును మురయుపదములయందు మూడోతిరువక్షరముండెనందూ
వాక్యత్రయంబులెవరుస తిరువక్షర త్రితయాములను భావింతునూ మత్
హృదయమునను శ్రీయతివరుడానియెంతూనూ అతి
ముదమున మిమునుతిజేసెద యీ-
క్షితినినేలు సంస్కృత భగవత్‌స్వరూపంబు ప్రబలించె వరవేదా ॥

శిరమునా పంచస్థలముల ప్రభావమచటా భాగవతోత్తమ ప్రబలంబు
తిరుమేన పదుగురాళ్వారుల ప్రక్రియలను ఆ-
చార్యులును పాదాంబుజంబులమీద దేశికావర్గంబు దీప్తిగలిగె
పర్వత్రయంబులింపారగ తమరని సేవించేదా నేనిప్పుడూ
మదక్షాకులని మదిభావించేదా నేనిప్పుడూ శ్రీ
వరుపదరాజీవ సుధాంబుధి సేవితార్యమణి భావజసుందర ॥

శ్రీమద్‌యనుపదంబు శిరమునాన్వయమయ్యె శ్రీవణ్ణారము మేనుసీమమయ్యె
శ్రీమచ్చరణపదసీమ పాదములయ్యె ముప్పెరిద్వయమున మూలమయ్యె ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శ్రీకృష్ణదేశిక శ్రితులయ్యి చేతనాలికి రక్షకత్వంబు ప్రకటమయ్యె
భారద్వాజాబ్ధిలో ప్రబలమైపుట్టిన సోముఁలానిరి మిమ్ములా పు-
నరవతార శ్రీరామానుజులానిరి మిమ్ములా కా-
మరహిత సత్కామివైన మీనామము నామదిధామమయ్యె వెలసె ॥

54

హరిహరీరామానుజా నీమతమందునమ్మిన హరిదాసుడా ॥
అరమరలేక తిరుమంత్రాముకొరకై అడియేణి నేనైతినీ ॥

భూములెల్లాతిరిగితీ మంత్రముకొరకై బుద్ధితో మిముజేరితీ
ఇమ్మాగ మీవెంటనూ అలసటలేక ఆజ్ఞతోనేతిరిగితీ ॥

గోవత్సస్థలమందునా ఆచార్యులు దాహమే తెమ్మనిరీ
అటుయిటూవెతకిచూచి జలమందాక ఇదియేమిచోద్యమనుచూ ॥

ఆకాశామునుజూడగా ఐదుపక్షులు అభ్రవీధిన వెళ్ళగా
ఎగసిపొయ్యేటిపక్షులూ మీరెళ్ళేటి జలముండే స్థలమెక్కడా
వినవయ్య హరిదాసుడా మేమెళ్ళేటి నీడదిప్పకరావయా
పైనపక్షులు వెళ్ళగా నీడనతాను కొలనుతావుకు వచ్చెనూ
కామండలంబుతోనూ తీర్థముతానుగ్రక్కున చేతబూనెఁ
మనగురువులేమాయెనో అనుచును తాను పరుగున వచ్చెనూ ॥

అంతాటఆచార్యులూ పరమపదముకే వేంచేసె కాలమందూ
ఇంతకాలము వుండెనూ ఈబిడ్డకు అంటాదాయెను మంత్రమూ
మనసూనజాలినొందీ మేదినిపై హస్తమేసీ తుడిచెన్
ఘనమైన తిరుమంత్రమూ ఆచార్యులు వివరంబుగా వ్రాసిరీ
దేహమంతాటవిడచీ ఆచార్యులు చేరిరీ పరమపదమూ ॥

వీటెసానీయొక్కటీ తిరుమంత్రాము వివరంబుగా జదివెనూ
ఆకూనరాపుకోనీ హస్తముతోనూ ఆబాపు తుడిచివేసీ ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

జలముదెచ్చిన దాసుడూ ఆచార్యుల కరముదగ్గర నిలిచెనూ
జలమారగించరయ్యా ఆమీదట మమ్ము రక్షించరయ్యా
నిద్రలేనీజనులూ యీస్థలమందు నిద్రించతగదు లేండీ
హారంగ హారంగ ఓఆచార్య రంగస్వామీ లేవరే
భుజమందు చెయ్యివేసీ ఆచార్యుల ఊపిఊపీ పిలిచెనూ
గురువుహస్తము క్రిందనూ చెరుపుటచూచి గుండే ఝుల్లనెన్
గురువునడుగానైతినీ...... గుట్టు తెలియదాయెనూ
గురువూకు దూరమైతీ తనమనసు దృఢముగాజేసీ తన
గురువూకు తగుక్రియాల అన్ని జేసేనంతటా
పరమాత్ముడాత్రోవనా పసులగాయుచునుండెనూ
పసులగాచే బాలుడా ఈత్రోవ ప్రజలెవ్వరెళ్ళూదురా
వినవయ్య హరిదాసుడా యీత్రోవవీటవాండ్లే వెళ్ళిరి
పీటెసానీకబ్బెనా తిరుమంత్రము వీధెల్ల వేగజల్లెనా
ఆటసానీకబ్బెనా తిరుమంత్రము అందరికి ఎరుకాయెనా
అందందువెదకుచూను చేరిరివారు హస్తినాపురమందునా
పల్లెగుడిసెలయందునా చోళపురాజు పట్నమందున జొచ్చిరీ
అమ్మమమ్మేలుకొనవే చెప్పినపనులు ఆజ్ఞతో చేసేమమ్మా
మీరుజేయూపనులూ మా కేల మావద్దనుండుమానెన్
ధర్మరాజూ జేసేటీ యజ్ఞమ్ముచూచి హరిదాసునిలిచెన్
వినవయ్య హరిదాసుడా తళియకు మీరు ఇబ్బందిపడకులేండీ
తళియాకు తీసుకోనీ పాకముజేసి భోంచేసె కాలమందూ
నాగవాసములేనివీ గంటలువెయ్యి గణగణామ్రోగసాగెన్
ఆమాట వింటతోనే ధర్మరాజు ఆశ్చర్యమును బొందెనూ
వెయ్యిబ్రాహ్మలకన్ననూ సమకూడదు ఒక్కవైష్ణవుడెక్కువా
వినవయ్య హరిదాసుడా ఇచటికి మీరు ఎందుండి వేంచేస్తిరీ
వీటసానివద్దను తిరుమంత్రము యిప్పిస్తె పదిలక్షలూ
వీటెసానుల బిల్చిరీ దండముబెట్టి నాట్యమాడాసాగిరీ
ఆయాటజూచిమెచ్చి ధర్మరాజు మేలిమికమ్మ ఆసతికి యివ్వగాను

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కమ్మలుతీసుకోని కరుణపుయాకు భూమిపై పారవేసెన్
ఆయాకుతీసుకోని ధర్మరాజు హరిదాసునీకిచ్చెనూ
ఆయాకు పఠనజేసీ హరిపురమందు హరిదాసుడై నిలిచెనూ
హరిదాసుకాతలన్నీ విన్నకన్న సదివీనరాసినానూ
ఘనమైన పరమపదమూ కలుగునని వివరంబుగా వ్రాసిరీ ॥

55

మనసు తిరుమంత్రమున మరిగియుండినగదా
యెనసి సద్గురుడు తననేలెననియెరుక ॥

రక్షకత్వమునందు రంజిల్లితేగదా అక్షయాకారార్థమది యెరుగుట
శిక్షబొధయుచు యితరశేషముడిగినగదా ఆక్షణంబున ఉకారార్థమని యెరుగుట ॥

పెనుగొన్న దేహాత్మ భేదమెరిగినగదా తనమది మకారార్థమని యెరుగుట
కనిడుస్వతంత్ర లక్షణము మానినగదా మొనసి నమఃపదార్థములు తెలియుట ॥

కుశలుడై నరులందు కోపముడిగినగదా మసలకను నారపదమహిమగనుట
పసలేని బాంధవుల భ్రాంతిమానినగదా పొసగ ఆయనపదము పొత్తెరుగుకొనుట ॥

అరయవిషయములందు ఆశమానినగదా సరవియగు ఆయపదసరణిగనుటా
మెరసి మిధునమె ప్రాప్యమేయనుండినగదా వరసద్వయమున కర్థవాసియని కనుట

విడువజెప్పిన చరమ విధమెరింగినగదా తడబడక నిర్భరుడు తానప్పుడగుట
వొడబడుచు పరవస్తుయోగి శ్రీపాదములకడిమె సేయుటెమనసుకానందమగుట ॥

56

ఆనతివ్వవే మావానమామలనున్న వాదూలకుల తిలకా
ఏనిక జన్మములెత్తగరేనే ఓ యతిరామానుజ దేశికా ॥

వంచనసేయక తిల్లమానుసీధను వసియించుటది ఎన్నడో ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అండజగములోన ఆశలన్నియు మాని ఆనందించుట యెన్నడో ఈ
బండైనదేహము చెండాడి దివిజుల అండజేరుట యెన్నడో
దండిగ విరజలో తీర్థమాడి దారిదాటుట ఇక యెన్న డో
అండబాయకను ఆమహాత్ములపొందు అమరియుండుట యెన్నడో ॥

పంచోపనిషణ్మయమైన ఈదేహము పాలించుట యెన్నతో
అంచలంచలుగాను తేరెక్కి తిరువీధులానందించుట యెన్నడో
ఎంచరాని కృపాయెను రమ్మగారు ఎదురుకొనుట యెన్నడో ॥

కనకమణులనొప్పు ఘనమైన మంటపము కనుగొనుట యెన్నాళ్ళకో
కనకాంబరు తిరుతొడలపై గూర్చుండి కలిశుండేదెన్నాళ్ళకో
కనుగొని ఇందిరా స్తన్యపానము నాత్మధరియించేదెన్నాళ్ళకో ॥

వరవరమునులైన ఘనశింగరార్యులె కరుణించెదెన్నాళ్ళకో వాసిగశ్రీ
పెరుంబూమారిలోపల వసియించేదెన్నాళ్ళకో
దాసునియందభిమానంపు భర్తలై దరిజేర్చుటెన్నాళ్ళకో ॥

57

బాగైనా శ్రీ నమ్మాళ్వారు బంగారు తేరంపి వారు
భోగ్యమైనా పరమాపదమూ పోయివుందామా ॥

మానాకా మరువాకాయెట్టి మనసిచ్చి యేలేటిగురుని కూ..
డీనా సంబంధూలారా పోయివుందామా ॥

మానుగా మావుడయావరులూ మన్ననాతో రమ్మన్నారు
పోకుంటే ధర్మముగాదూ పోయివుందామా ॥

అజ్ఞానూలు ఎరుగనిత్రోవా సుజ్ఞానులు పొయ్యేత్రోవా
పోకుంటె ధర్మముగాదూ పోయివుందామా ॥

రాకేందు శృంగారాముఖులు రాకీయెదిరి చూస్తున్నారూ
పోకుంటె ధర్మముగాదూ పోయివుందామా ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అనుబంధము 1

శ్రీవైష్ణవ సాంప్రదాయిక శబ్దములు

అచిత్తు = జడము

అడిమ = దాస్యము

అడియేన్ = దాసుడు

అయిదు కాలములు = 1) అభిగమనము (త్రికరణములచే జపధ్యానార్చనంచే భగవదభిముఖుడగుట) 2) ఉపాదానము (ఫలపుష్పాదులను పూజకై గ్రహించుట) 3) ఇజ్యాపూజ 4) అధ్యాయము (ఆగమగ్రంథ శ్రవణాదికము) 5) యోగము (పంచకాలజ్ఞులు వీనినెరిగినవారు)

అడకియమణవాళన్ = శ్రీరంగము కోవిలలో ఉత్సవుల పేరు. కస్తూరి రంగడు

అడకియమణవాళనయనార్ = పిళ్ళలోకాచార్యులవారి తమ్ములు. ఆచార్యహృదయ గ్రంథకర్తలు.

అర్థపంచకము = 1) స్వస్వరూపము 2) పరస్వరూపము 3) ఉపాయస్వరూపము 4) విరోధి స్వరూపము 5) ఫలస్వరూపము. పిళ్ళ లోకాచార్యులు నుడివిన అష్టాదశరహస్యములలో నొక్కటి

అర్చావతారము = పాంచరాత్ర ఆగమోక్తముగా ఒక విగ్రహమును నిర్మించి తమకిష్టమైన పేరిడి ప్రతిష్ఠచేసి షోడశోపచారముల భక్తులు పూజింపగా భగవంతుడు ఆశ్రితపరతంత్రుడై ఈవిగ్రహమందుండి వారిపూజల గ్రహించి వారికోరికల మన్నించును ఇది స్వయంవ్యక్తము, దైవము, సైద్ధము, మానుషమని నాల్గు విధములు.

1) స్వయంవ్యక్తము — ప్రతిష్ఠలేకయే తానే ఆవిర్భవించి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నది. శ్రీరంగవిమానాదులు. 2) దైవము = బ్రహ్మాదులచే ప్రతిష్ఠితము. కంచి వరదరాజులు. 3) సైద్ధము = తపస్సిద్ధిని పొందిన మహర్షుల ప్రతిష్ఠించినది. తిరువళిక్కేణి పార్థసారథి 4) మానుషము = ఆధునికులచే ప్రతిష్ఠితము. గ్రామాదులయందు గృహములందును గల విగ్రహములు.

అరిషడ్వర్గము = అంతశ్శత్రువులు. కామక్రోధలోభమోహమదమాత్సర్యములు.

అష్టగుణములు = అపహతపాప్మ, విరజ. విమృత్యు, విశోక, విజిఘత్స, అపిపాస సత్యకామ, సత్యసంకల్పములు.

అష్టదిగ్గజములు

రామానుజులచే శ్రీవైష్ణవమత ప్రచారముకొరకే నియమింపబడిన ఆచార్య పురుషులు.

1 ప్రతివాది భయంకర అణ్ణన్
2 తిరుమలై రామానుజ జీయర్
3 వరవస్తు బట్టర్‌పిరాన్ జీయర్
4 వానమామలై జీయర్
5 కోయిల్ కందాళ అణ్ణన్
6 ఎఱుంబి అప్పా
7 అప్పిళ్ళై
8 అప్పుళ్ళాన్

అష్టపాశములు = అ) దయ, శంక, భయము, లజ్జ, జుగుప్స, కులము, శీలము జాతి.

అ) పశుపాశము — ఆశాపాశము - భవపాశము — కర్మపాశము బంధపాశము - దుఃఖపాశము - మోహపాశము - క్లేశపాశము

అష్టాక్షరి = ఓం, న, మో, నా, రా, య, ణా, య.

అష్టాదశరహస్యములు = 1) తత్త్వత్రయము 2) తత్త్వశేఖరము 3) అర్థపంచకము

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

4) శ్రీవచన భూషణము 5) అర్చిరాది 6) ప్రమేయ శేఖరము 7) ప్రపన్న పరిత్రాణము 8) సారసంగ్రహం 9) సంసార సామ్రాజ్యము 10) నవవిధ సంబంధం 11) నవరత్నమాల 12) ముముక్షుప్పడి 13) యాదృచ్ఛికప్పడి 14) పరందపడి 15) శ్రియఃపతిప్పడి 16) తనిప్రణవము 17) తని ద్వయము 18) తని చరమము.

పిళ్ళలోకాచార్యులవారు రచించిన రహస్య గ్రంథములు

ఆకారత్రయము = 1) అనన్యార్హ శేషత్వము, అనన్య శరణత్వము, అనన్య భోగ్యత్వము. ఇవి చేతనున కుండవలసిన అసాధారణ ధర్మములు. 2) తదేక భోగ్యత్వము, తదేక శేషత్వము, తదేక శరణత్వము. ఇవి లక్ష్మీదేవి ధర్మములు. 3) సర్వ శేషిత్వము, సర్వరక్షకత్వము. పరమ భోగ్యత్వము. ఇవి ఈశ్వర ధర్మములు.

ఆచ్చాన్ = కిడాంబియాచ్చాన్. శ్రీరామానుజులకు వడుగనంబివలె పాచకులు. వీరుగూడా చరమపర్వనిష్ఠులు.

ఆండాన్ = కందాడై యాండాన్ వీరినే రామానుజ దాసులు అని అందురు.

ఆరాధనము = పూజ.

ఆళవందారు = వీరినే యామునాచార్యులందురు. శ్రీరామానుజులకు పూర్వము శ్రీ వైష్ణవ సిద్ధాంతమును కాపాడినవారు ఆచార్యపరంపరలో నొకరు స్తోత్రరత్నము మొదలగు గ్రంథములు రచించిరి.

ఆళ్వారులు = భగవద్భక్తి పరవశులు ద్రావిడ దేశములో 7-9 శ.ల మధ్య వెలసిన పదిమంది భక్తులు.

ఇలయాళ్వారు = శ్రీరామానుజులు.

ఈడు = వ్యాఖ్యానము

ఈషణత్రయము = పుత్త్రైషణ, విత్తైషణ, లోకైషణ.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఉపాయములు = ఇష్టప్రాప్తి అనిష్ట నివృత్తులకు సాధనభూతమైనది. ఇది రెండు విధములు. 1)సిద్ధోపాయము=స్వరూపము స్వతస్సిద్ధంబై చేతనప్రవృత్త్యనపేక్షకంబై ఇష్టప్రాప్తి అనిష్ట నివృత్తుల నొనర్పగల సర్వజ్ఞత్వ సర్వశక్త్యాది విశిష్టుండగు సర్వేశ్వరుడు. 2) సాధ్యోపాయము= స్వరూపసిద్ధి విషయమున చేతనసాధ్యంబై ఫలోత్పాదనము విషయమున స్వయముగ అసమర్థమై ఈశ్వరసాపేక్షంబై యుండునట్టి కర్మజ్ఞాన భక్త్యాదులు.

ఇవి ఐదు. కర్మ, జ్ఞాన, భక్తి, ప్రపత్తి ఆచార్యాభిమానములు.

ఉభయవిభూతి = నిత్యవిభూతి (శ్రీవైకుంఠము) లీలావిభూతి (ప్రపంచము)

ఉదయవరులు = ఉభయ విభూతులు స్వాధీనమైనవారు అని శ్రీరామానుజులకు శ్రీరంగనాథు డొసంగిన బిరుదు.

ఎంబెరుమానార్=శ్రీరామానుజులు (నాకు స్వామియైన సర్వేశ్వరుడవని యర్థము)

కరణత్రయము = మనోవాక్, కాయములు

కరిగిరి = కాంచీపురము

కరుణాత్రితయము = 1) ధర్మనాశముచే గలుగునది 2) అర్థనాశముచే గలుగునది 3) శోకముచే గలుగునది.

కారిసుతులు = కారిగర్భము = నమ్మాళ్వారులకు పేరు. (నమ్మాళ్వారుల తండ్రిపేరు 'కారి')

కాంతిమతి = శ్రీరామానుజుల తల్లి

కాంతోపయంతృముని= మణవాళ మహామునులు

కురుకేశులు = నంబిళ్ళగారు. ఉలకాశరియన్ అందురు.

కులశేఖరులు = పదుగురాళ్వారులలో ఒకరు. ముకుందమాలకర్త వీరు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కూరేశులు = కూరత్తాళ్వాన్. శ్రీరామానుజుల ప్రధాన శిష్యులు, పంచ స్తవ కర్తలు.

కైంకర్యము = భగవద్భాగవతులయెడ కింకర భావము (సేవ)

కోయిలణ్ణా = శ్రీరామానుజులకు పేరు. శ్రీరంగమందలి పెద్దవాడా అని భావము.

గురుపరంపర = ఆచార్య పరంపర

గోవిందభట్టర్ = శ్రీరామానుజుల పినతల్లి కుమారులు (వీరికే "ఎంబార్" అని నామాంతరము)

చతురక్షరి = "రామానుజ" అను నామమంత్రము

చతుస్సప్తతి వార్తలు=శ్రీరామానుజులు చివర శిష్యులకుపదేశించిన 74 వార్తలు

చరమము = చివరిది. ఉపాయములలో చివరిది ఆచార్యాభిమానము.

చరమార్థము = సర్వధర్మాన్ పరిత్యజ్య మామేకం శరణంవ్రజ అహంత్వా సర్వపాపేభ్యో మోక్షయిష్యామి మాశుచః" భగవద్గీతలో భగవంతుడు సర్వజీవులకు శరణముపొందిన రక్షింతునని వాగ్దానము చేసిన శ్లోకము.

చరమ పర్వము = ఆచార్యనిష్ఠ. పర్వత్రయమున చివరిది.

చరమశేషి = భగవంతుడు

చాత్తి = చాటించుట

చూడికుడుత = ఆండాళ్ళకు పేరు

చేతనులు = చైతన్యము గలవారు. జీవులు.

జీయర్ (జియ్యర్) = వైష్ణవ సన్యాసి

తళిగప్రసాదము = భోజనపాత్రమందలి అన్నము

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తిరుక్కచ్చినంబి = కాంచీపూర్ణులు. శ్రీరామానుజుల పంచాచార్యులలో నొకరు.

తిరుక్కురుకూర్ = నమ్మాళ్వారుల జన్మస్థలము

తిరుక్కోవలూర్ = మధురకవి యాళ్వారుల జన్మస్థలము

తిరుచూర్ణము = పసుపు, బియ్యముచేర్చి చేసి వైష్ణవులు నొసటనుంచుకొనెడి పొడి (కుంకుమ)

తిరుమణి = వైష్ణవులు నొసటనుంచుకొనెడి ధవళమృత్తిక

తిరుమంత్రము = అష్టాక్షరి

తిరుముడి = శ్రీవైష్ణవుడు. శ్రీప్రదమైన కిరీటము.

తిరుముఖము = దివ్యాజ్ఞ

తిరుమేను = శ్రీప్రదమైన శరీరము

తిరుమోము = శ్రీప్రదమైన ముఖము

తిరువారాధనము = దేవతార్చన

తిరువేష్టనము = శ్రీప్రదమైన పాగ

తిరువుళ్ళము = పూజ్యమైన హృదయము

తిరుక్కురుహప్పిరాన్ = కూరాధినాథులు. కురుకేశులు.

తిరువీధి = పవిత్రమైన వీధి

తిరునాడు = పరమపదము

తిరుమామణిమంటపం = అర్చిరాది మార్గమందలి మంటపము

తిరుప్పావైజియ్యరు = శ్రీరామానుజులు

తిరునగరి = శ్రీనగరి. నమ్మాళ్వారుల జన్మస్థలమునకు పేరు

తిరుతామ్రపర్ణి = దక్షిణదేశమందలి తామ్రపర్ణి నది

తిరువడిఘళ్ = శ్రీపాదములు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తిరువడి చెంగం = శ్రీపాదముల జంట

తిరుక్కురుంగుడినంబి = తిరుక్కురుగూర్‌యందలి దైవము

తెన్నరంగంపొన్నడి = నమ్మాళ్వారులు

తొండరడిప్పొడి = ఆళ్వారులలో ఒకరు విప్రనారాయణులు, భక్తాంఘ్రిరేణువులు వీరె.

తోళ్‌మాల = భుజమాలిక

తుదినిష్ఠ = చరమ పర్వనిష్ఠ

తిల్లమాను = తిల్లవృక్షము అర్చిరాది మార్గమందువచ్చును

తత్వత్రయము = చిత్, అచిత్, ఈశ్వరుడు (ఈ మూడు)

దాశరధి = ముతలియాండాన్, రామానుజుల మేనల్లుడు

ద్రావిడ వేదము = ఆళ్వారులచేత రచింపబడిన నాల్గువేల పద్యముల సంపుటి (నాలాయిరము)

ద్వయము = శ్రీమన్నారాయణ చరణౌ శరణం ప్రపద్యే, శ్రీమతే నారాయణాయనమః అను మంత్రము

నంబెరుమాళ్ళు = శ్రీరంగనాధుడు

నమ్మాళ్వారులు = శ్రీ శఠగోపులు - ఆళ్వారులలో ప్రధానులు. తిరువాయిమొడి ప్రబంధకర్తలు

నవవిధ సంబంధము = 1) విశేషణవిశేష్య సంబంధము 2) రక్ష్య రక్షక సంబంధము 3) శేషశేషి సంబంధము 4) భార్య భర్తృ సంబంధము 5) జ్ఞాతృజ్ఞేయ సంబంధము 6) స్వ స్వామి సంబంధము 7) శరీరశరీరి సంబంధము 8) ధార్యధారక సంబంధము 9) భోక్తృ భోగ్య సంబంధము

నాధముని = యామునుల తాతగారు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నాలాయిరము

ముదలాయిరం		పాశురములు
1 తిరుప్పల్లాండు	పెరియాళ్వారు	12
2 పెరియాళ్వార్ తిరుమొడి	పెరియాళ్వారు	461
3 తిరుప్పావై	ఆండాళు	30
4 నాచ్చియాళ్ తిరుమొడి	ఆండాళు	143
5 పెరుమాళ తిరుమొడి	కులశేఖరులు	105
6 తిరుచ్చంద తిరుత్తం	తిరుముడిశె ఆళ్వారు	120
7 తిరుముడి	తొండరడిప్పొడిఆళ్వారు	45
8 తిరుపళ్ళి యెడుచ్చి	తొండరడిప్పొడిఆళ్వారు	10
9 అమరనాధ పిరాన్	తిరుప్పాణి ఆళ్వారు	10
10 కణ్ణినుణ్ కాశిరుత్తాంబు	మధురకవి ఆళ్వారు	11
		947

రెండవ ఆయిరం

1 తిరుమొడి	తిరుమంగై ఆళ్వారు	84
2 తిరుక్కురున్ దొలడగం	తిరుమంగై ఆళ్వారు	20
3 తిరునెడున్ దొండగం	తిరుమంగై ఆళ్వారు	30
		1134

మూడవ ఆయిరం (ఇయల్‌పా)

1 తిరుపాయ్ మొడి	నమ్మాళ్వారు	1102

నాలవ ఆయిరం

1 ముదల్ తిరువందాది	పొయిగ ఆళ్వారు	100

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

2	రెండవ తిరువందాది	పూదత్త ఆళ్వారు	100
3	మూడవ తిరువందాది	పెయాళ్వారు	100
4	నాన్మగన్ తిరువందాది	తిరుమడిశై ఆళ్వారు	96
5	తిరువిరుత్తము	నమ్మాళ్వారు	100
6	తిరువాశిరియము	నమ్మాళ్వారు	7
7	పెరియ తిరువందాది	నమ్మాళ్వారు	87
8	తిరువెడుకూత్తిరుక్కై		
9	శిరయ తిరుమడల్ కణ్ణియనుసంజ్ఞ	తిరుమంగై ఆళ్వారు	2?7
10	పెరియ తిరుమడల్		
			………
			817
			………

నిత్యసూరులు – సంసారసంబంధము లేక పరమపదమందుండు అనంతగరుడ విష్వక్సేనాదులు

పదుగురాళ్వారులు = 1) పొయిగై ఆళ్వారు 2) పూదత్తాళ్వారు 4) పేయాళ్వారు 4) తిరుమడిశై ఆళ్వారు 5) పెరియాళ్వారు 6) కులశేఖరాళ్వారు 7) నమ్మాళ్వారు 8) తిరుమంగై ఆళ్వారు 9) తొండరడిప్పొడి యాళ్వారు 10) తిరుప్పాణియాళ్వారు

పరవ్యూహాదులు = 1) పరము 2) వ్యూహము 3) విభవము 4) అంతర్యామి 5) అర్చారూపము

పరమపదము = శ్రీ వైకుంఠము

పరకాలుడు = తిరుమంగై యాళ్వారులు

పరాంకుశులు = నమ్మాళ్వారులు

పర్వత్రయము = 1) ప్రథమ పర్వము = భగవన్నిష్ఠ 2) మధ్యమ పర్వము = భాగవత నిష్ఠ 3) చరమ పర్వము = ఆచార్యనిష్ఠ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పంచనంబులు = 1) పెరియనంబి 2) పెరియ తిరుమలనంబి 3) తిరుక్కోట్టి యార్‌నంబి 4) తిరుక్కచ్చినంబి 5) ఆళ్వార్ తిరువరంగపెరుమాళ్ అరైయర్ (శ్రీరామానుజుల గురువులు)

పంచమహాపాతకములు = అ) 1) సువర్ణస్తేయము 2) సురాపానము 3) బ్రహ్మహత్య 4) గురుపత్నీ సంగమము 5) పైవారితో స్నేహము
ఆ) 1) బ్రహ్మహత్య 2) భ్రూణహత్య 3) బాలహత్య 4) గోహత్య 5) స్త్రీ హత్య

పంచేంద్రియములు = 1) త్వక్ 2) చక్షుస్సు 3) శ్రోత్రము 4) జిహ్వ 5) ఘ్రాణము (జ్ఞానేంద్రియములు)
1) వాక్ 2) పాణి 3) పాదములు 4) పాయువు 5) ఉపస్థ (కర్మేంద్రియములు)

పంచసంస్కారములు = 1) తాపము 2) పుండ్రము 3) నామము 4) మంత్రము 5) యాగము (వైష్ణవేష్టి)

పంచమోపాయము = ఆచార్యాభిమానము

ప్రపత్తి = శరణాగతి

ప్రథమశేషి = శ్రీమన్నారాయణుడు శ్రియఃపతి

ప్రసాపడు = శాప్పాడు = భోజనము

ప్రపన్నుడు = శరణాగతుడు

ప్రమేయభాష = యదార్థముగా ఎరుగిదగిన భాష

ప్రథమ పర్వము = భగవన్నిష్ఠ

ప్రణవము = ఓంకారము

పురుషకారము = [illegible]డు జీవుని అనుగ్రహించుటకు లక్ష్మీదేవి లేదా [illegible]ర్యులు ఒనర్చెడి ఉపకారము

పుండరీకాక్షులు = నాథమునుల అంతరంగిక శిష్యులలో నొకరు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పెరియనంబి = శ్రీరామానుజుల ఆచార్యులలో నొకరు

పెరియ మంత్రం = తిరుమంత్రము

పెరుంబూదూరు = శ్రీరామానుజుల జన్మస్థలము

పెరియ పెరుమాళ్ = కంచి వరదరాజస్వామి

పిళ్ళలోకార్యులు = అష్టాదశరహస్య గ్రంథకర్తలు

పొన్నడి = బంగారు పాదములు

పిళ్ళయురంగవల్లి = శ్రీ రామానుజుల శిష్యులు. కోశాధికారి. పొన్నాచ్చార్ భర్త

భాష్యకారులు = శ్రీ రామానుజులు

మణవాళ మహామునులు = పెరియజీయర్ అందురు. తెన్నాచార్యసంప్రదాయ ప్రవర్తకులు

మణక్కాల్‌నంబి = శ్రీరామమిశ్రులు. యామునాచార్యుల ఆచార్యులు

మధుర కవులు = పన్నిద్దరాళ్వారులలో నొకరు. నమ్మాళ్వారుల శిష్యులు

మధ్యమ పర్వము = భాగవతనిష్ఠ

మనురాజసూక్తి = ద్వయమంత్రము

మంత్రరత్నము = ద్వయమంత్రము

మూలమంత్రము = అష్టాక్షరి

యతిరాజులు = శ్రీరామానుజులు

యతీంద్ర ప్రవణులు = పెరియజీయర్ = మణవాళ మహామునులు

యదుగిరి = యాదవాద్రి (కర్ణాటక రాష్ట్రములోని మేల్‌కోట క్షేత్రము- తిరునారాయణపురము)

రహస్యత్రయము = తిరుమంత్ర, ద్వయ, చరమార్థములు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రమ్యజామాత = మణవాళ మహామునులు

రామానుజ పొన్నడి = మణవాళమహామునులు

రామసోదరులు = శ్రీ రామానుజులు

లక్ష్మణులు = ఇళైయాళ్వార్ = శ్రీరామానుజులు

వకుళాభరణులు = నమ్మాళ్వారులు

వకుళభూషణాంఘ్రులు = శ్రీరామానుజులు

వడుగనంబి = ఆచార్యనిష్ఠాపరుయు శ్రీరామానుజుల శిష్యులు శ్రీరామానుజుల పాచక స్వాములు

వరవరముని = మణవాళ మహామునులు

వరవరమంత్రము = ఓం నమో వరవరమునయే అనుమంత్రము

వాత్సల్యము = దోషాపహరణ రూపమైన ప్రేమ

విరజ = అర్చిరాది మార్గమందునది. (నిత్యవిభూతికి లీలావిభూతికి సరిహద్దు వంటిది)

విషయ పంచకము = రూప, రస, గంధ, స్పర్శ, శబ్దములు (జ్ఞానేంద్రియముల విషయములు)

విష్వక్సేనులు = శ్రీ వైకుంఠమందలి శ్రీమన్నారాయణుని సేనాధిపతి

విష్ణుమంత్రము = అష్టాక్షరి

శఠరిపువు = నమ్మాళ్వారులు

శఠకోపముని = నమ్మాళ్వారులు

శఠకోపపొన్నడి = శ్రీరామానుజులు

శయనేశులు = సేనేశులు విష్వక్సేనులు (సేనేశశబ్ద రూపాంతరము)

శల్యపిళ్ళ = తిరునారాయణపురమందలి స్వామి సంపత్కుమారుల్లు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శిఖిదాల్చినతాపసి = విశిష్టాద్వైత సన్యాసి
శేషత్వము = దాసత్వము
శేషశైలము = తిరుపతి ఏడుకొండలలో ఒకటి
శేషి = అందరికి రక్షకుడైనవాడు

షడ్గుణములు = జ్ఞాన, శక్తి, బల, ఐశ్వర్య. వీర్య, తేజస్సులు

సంచితము = త్రివిధ కర్మలలోఒకటి
సప్త వ్యసనములు = స్త్రీ, మద్యము, వేట, జూదము, (కామముచే జనించునవి) వాక్పారుష్యము, అర్థదూషణము, దండపారుష్యము (కోపముచే జనించునవి)

సర్వశేషి = భగవంతుడు

సౌమ్యజామాతృముని = మణవాళమహాముసులు

శ్రీ పెరుంబూదూరు = శ్రీ రామానుజ జన్మస్థలము
శ్రీనగరి = నమ్మాళ్వారుల జన్మస్థలము
శ్రీవచన భూషణము = అష్టాదశ రహస్యములలోనొకటి
శ్రీవైష్ణవులు = తెలిసిన విషయమును ఆచరించువారు
శ్రీ విల్లిబుత్తూరు = ఆండాళ్ జన్మస్థలము
శ్రీరామ మిశ్రులు = యామునాచార్యుల ఆచార్యులు
శ్రీశైలేశులు = తిరువాయిమొడిపిళ్ళై అనువారు పిళ్ళలోకార్యుల శిష్యులు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అనుబంధము 2

అకారాది అనుక్రమణిక

అఖిలభాగవత తిరుపడిఘశేఖర	382	అష్టాక్షరీ చౌకిలోన	61
అడియాడనను బ్రోవనా	127	అస్మద్గురుభ్యోనమః అనెటం	423
అడియడను దాసుడను	418	అంగన వేగరాపేచిన	242
అడియెడయెడ దాసుడ	420	అంటీ పాయకేమనసా	373
అడియేణ్ణికారతదీరెమీ....	200	అంతరంగమ సమయ	339
అడియేణ్ణిభాగవతవర్యులారా	2౪0	అంటా గురునిమయం	221
అడియేన్‌రామానుజదాసుడనై	386		
అతిదయాంచిత దృగంచలం	170	ఆచార్యతిరుపడిఘళారా	314
అతివరో మా చప్పలార్యుల	271	ఆచార్యులనే జనకుడాత్మ	407
అతివేడ,-ననుగావను	228	ఆటపాటల మోక్షమబ్బునా	813
అదుగోనమ్మాళ్వారుపాదము	43	ఆత్మకలుష మృగమునుద్రుంచ	403
అదెవచ్చె రామానుజార్య	4·3	ఆత్మసంరక్షకులాచార్యులని	294
అనంతాది తత్తదీయ్యా	158	ఆధారమాధారము	180
అన్ని వేదములవంటిదిగాదమ్మా	322	ఆనతిచ్చిన సదాచార్యుల	365
అన్ని శాస్త్రములవంటిదిగాదమ్మా	320	ఆనతిచ్చెను నారాయణుడే	282
అన్యశేషము తదీయపచారము	412	ఆనతి వ్వనైనపలదాముని జలదా	121
అప్పలగురు తిరుపడిఘళ్	270	ఆనతివ్వవేమావానమామల	483
అబ్బా మీమనోనిబ్బరము	160	ఆనాడేనీతోనేననలేదా	364
అయయ్యో న్యాయమా	155	ఆలకించవేవాక్కాలకించవే	107
అయయ్యో యతిశేఖర	100	ఆళ్వారుల కృపసేయవే	52
అయ్యయ్యో యతీశా	134	ఆశయంబుదెల్పులక్ష్మణార్య	263
అవయ భవరోగముల	409	అహా యతిపతియన్నిహా	114

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇకనేటిభయమే ఓ మనసా	364
ఇట్టిపాపాత్మునన్నెట్లు	218
ఇట్టిభాగ్యముమనముఎన్నెన్ని	339
ఇటువంటి బాంధవుల ఎటుల	378
ఇతడేనా శ్రీపెరుంబూదూరు	83
ఇతరమతములందు యిచ్ఛ	299
ఇతరవిషయముల సుఖమెల	362
ఇతరులెరుగకుంటె నేమాయె	193
ఇదిమాయ నమ్మరాదు	351
ఇదుగోనమ్మా తిరువడిఘళ్	212
ఇదుగోనమ్మా పరమపదము	302
ఇన్నిటికి హేతువై యున్నది	212
ఇష్టములు జేయనైతి	19[illegible]
ఇంతకృపగల గురునిసన్నిధి	220
ఇంతకృపగలయట్టిపురుషకారి	229
ఇంతచింత నీకేలనే	356
ఇంత పంతమేలనే	108
ఇంత భ్రాంతియేల	139
ఇంతసత్కృపగలుగుయీసదా	226
ఇంతీమరుని పూబంతీనీవిను	259
ఇందువేగరావే యతిపతి	204
ఈదేహమీ మోహమీయలం	3৬3
ఈద్రోహి కేడదేమిహము	367
ఉడయవరులకు నేనడియడనని	306
ఉడయవరుల తిరువడిఘళె	361
ఉడయవరులె యతిరాజులు	203
ఉడుగని సంసృతి జడనిధిబడి	367
ఉదటుకలుషరుచి వదలి	388
ఉపకారాను సంధానము	307
ఉభయ విభూతినిధాన	103
ఊరకే చదువూచు నీతల	371
ఎక్కడ దావురమాయేనే	304
ఎటువంటి వైరాగ్యమెటువంటి	231
ఎట్టుగా వలచితి ఈదాస	27
ఎడబాయక నన్నేలుకోవ	79
ఎన్నడు సేవింతు మిమ్ము	18
ఎన్నడూ సేవించలేదిత	20
ఎన్నడూ సేవించలేదిత	240
ఎన్నడూ సేవించలేదిత	261
ఎన్నడే మిమ్ములనెరిగి సేవిం	265
ఎన్నడోకదా మునిమిన్న	103
ఎన్నతరమౌనా రామానుజుల	194
ఎన్నిజన్మములని యెత్తుదును	94
ఎన్నిటికి నేనోర్తునమ్మ	400
ఎన్నెన్ని జన్మములెత్తి	130
ఎరుగరె చెలులార ఎరుకకు	197
ఎరుగుడీ భావార్థవేత్తలు	66
ఏనాగ వినవే మిమ్మేలిన	225
ఎవరు రక్షకూలు తెలుపవే	62
ఎంచవశమౌనా ఆళ్వారుల	39
ఎంతకని సహింతునే యీ	202
ఎంతచక్కని దినమో	254
ఎంతదయాళులు భాగవతోత్త-	260
ఎంత దుష్కృడనైతి	102

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఎంతధన్యుడనై తినమ్మా	277	ఏమి సేయ మ్మా	264
ఎంతధన్యుడనైతి నెలమినాకల	6	ఏమి సేయుదు నావ్యధల్	385
ఎంతపాపమో యిది క-	125	ఏమే గోదారమణీ నా	32
ఎంతరోత జన్మమాయె గా	352	ఏరీతి మిము జూడగలను	74
ఎంత వేడినా ఏమిఫలము	111	ఏల జాలిమాలితి	122
ఎంతసరసులమ్మా యీగురో	222	ఏలనయ్యా నాపాల	156
ఎంత హోంతకారివయ్యో	135	ఏలనే భాగవతుల పరిభవ	281
ఎంతని చింతింతు యతీశా	124	ఏలవే యీమమత యింద్రియ	375
ఎంతని వివరింతునే	233	ఏలరాడే నన్నేలినవాడేల	231
ఎంతో ధన్యురాలనైతి యింతి	184	ఏలాగు దొరకేని ముక్తి	295
ఎంతో భాగ్యమమ్మా యతి	187	ఏలాగు నన్నేలి యీడేర్చెదివో	93
ఎందరి గనిన మీతిరు	178	ఏలా శ్రీపెరుంబూదూరనాడే	421
ఎందుకేచింత నీవేమి తక్కువ	387		
ఎందుకే వైష్ణవద్వేష	301	ఒకరన్నరని చింతనొందకు	343
ఎంబెరుమానార్ తిరువడిఘళ్	83	ఒమ్మ నామనస విషయమ్ము	341
ఎంబెరుమానార్ తిరువడిఘళ్	85		
ఎంబెరుమానారె దైవము	305	ఓ దయాసముద్ర పరాభవ	14
		ఓ మాబూదూరెంబెరుమా	175
ఏటికి దాపురమాయెనే ఈ	293	ఓ యతీశభగవద్గువా	128
ఏమనివిన్నవింతునో రామాను	90	ఓ యతీశ్వర కృపా బో ధే	138
ఏమనుకుందును నేజేసిన	426	ఓ వరముస్సయసి నే బిలచితె	210
ఏమిజేసిన నీవె దేశికా	95	ఓ శ్రీరామావరజ	98
ఏమి తమ మహిమ	133	ఓయి సజ్జనులార ఇరవొంద	406
ఏమి నాపై స్వామీ	97	ఓరి శ్రీహరి మేరగాదుర	8
ఏమి యతివరా నా	93		
ఏమి సత్యముజేతు యీ-	300	కడతేరదే కానవేమిరా	381
ఏమి సాయల భాష్యకారుల	189	కడతేర్చవే మాదేశికా	273
ఏమి సేయదలచితివో	19	కడతేనిభవవార్ధి గడపిరక్షించి	80

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కన్నుల కరువుదీర గంటి	276
కన్నులగంటిని మా తల్లినీ	25
కన్నుల జూచుట యెన్నడో	271
కరుణించు మనవేక మలాక్షి	258
కలకంటి నేనొక్క కలగంటి	236
కలకాలము యతికుల తిలకు	376
కనగన్న పలమేమొ-	355
కలగంటినమ్మా ఆండాళూ	24
కలతపడకయుండిన మోక్షము	312
కలయే కలకమల నిలయే	34
కలలోన వేంచేసినారు	235
కలశాంబోనిధి కన్యామణియే	303
కలికి ఉప్పల గురుకాంతు	289
కలిమిగల్గును మహాబలములన్ని	379
కంటినిధి కన్నులను కాషాయ	82
కంతుగురునిగని పంతము	166
కాకమానదు కర్మాను-	345
కాగల పనులెల్ల కానీ	64
కాననైతీ వారెవరోనే	272
కాను చింతా కోవిలాపః	92
కారిమార కుమారా మీకంటె	51
కారిమారి కుమారులతోడుక	44
కాలమెల్లా వ్యర్థమాయెను	425
కావుకావు మీకన్న వేరెరుగ	182
కాంత వేదాంతార్యులవె కనుల	272
కాంతిమతీ తనయా	149
కాంతిమతీ సుతాశ్రితా	115
కురులుముడచి కొమ్మరాగదే	236
కులము కారణమేమి గుణమె	291
కువలయమున పరాంకుశ	209
కూరనాథులె ముద్దుగుమ్మా	207
కృపనుపకరించి యేల	117
కృపరావలెగాక దేశిక	257
కొడువలేదమ్మ పరమ	285
కొమ్మా యీగుణనిధులెవ్వ	255
కొమ్మా వేగరమ్మనగదమ్మా	400
కోయిలణ్ణా శఠగోపంపొన్నా	175
కోవిద శ్రీ శఠగోప	50
గతిమీరని సమ్మతి వేడితి	198
గతిమీరె శ్రీ భాగవత-	276
గరిమమీర శ్రీమత్తిరుమల	241
గురుడే శ్రీహరియని గురుతు	311
గురునిగంటి మాసద్గురు	243
గురుపరంపర దలతూనే	1
గొల్లవారమ సద్గురుని	405
గోవిందరాజా మాంపాహి	17
ఘనమానను బ్రోవ	132
చక్కని ధ్యానయనిష్ఠ	297

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చరమపర్వంబనెడు పరమ 224
చలమేలా రమ్మనవే 399
చల్లరే గురువల్లభులపై 225
చల్లినారే అక్క వెదజల్లి 216

చాలా ధన్యులమైతిమమ్మా 388
చాలుచాలునిహ సుఖము 384

చిత్తమానామననినిగై కొనుమా 374
చిత్తమా నీవెంతటి చెడు 366
చిన్నదానమ్మా జెల్లా 394
చిన్నారి పదములు సిరమున 56
చిలుకలకొలికి మరునిచేతి 396
చింతచిగురు గొనగదరె 40
చింతింపనేల మునుపెంత 416

ఛీఛీ పొమ్మన్నా పోవేమే 349

చూడగంటి వరదుని 323
చూడలేక యుండలేనే 255
చూడికుడుతను రంగని 25
చూడికుడుతయు నేడు 325
చూడికుడుత వచ్చెను దాసుల 29
చూడాముడారే యీ చూడి 36

చెలియరో విను అస్మద్గురుణి 282
చెంతజేరి సుఖముగనవే 388
చేపట్టి రక్షించరేమయ్య 260

జయకారి తనయపద 8[illegible]

జీవజీవనావతరణా 116
జీవులనెడు పసులమంద 401

టక్కరి మదనుడు తలయెత్త 416

తగునా తామె యతిపతి 126
తడబడవలదిక అడి 205
తదీయపదసేవ భవ- 275
తదీయులె మాపాలిదేవు 291
తరుణీయాత్మలకు ప్రధాన 252
తరుణీ సేవింతామటవే 249
తలవాకిటనున్న దాసిని 310
తల్లి గోదాదేవి యభయ 33
తల్లిమాకు శ్రీ ఇందిరా 249
తల్లీ శ్రీ చూడికుడుతమ్మా 27

తానయ్యె చేపట్టి తాళి 266
తాళగలనా నిముషము 55

తిరుక్కచ్చినంబీ 60
తిరుమణి తిరుచూర్ణము 215
తిరుమంత్రమధికమని 427
తిరుమంత్రములో మర్మము 422
[illegible] 427
[illegible] 218

తీరదూరకున్న సంబంధము [illegible]
తీరునా ఘనదురితము [illegible]

తుచ్ఛము తా దేవతాంతర 303

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తెన్నరంగం పొన్నడీ 46
తెలియుడీయర్థంబు తేటపరి 422
తెలిసి నటించు మహాపరాధ 279

దరిజేరువారెల్ల రండీ 424
దండామని చెప్పరేనా 21

దాసానదాసునిగా నన్ను 284
దాసురాల రారమ్మని 315
దాసుల దాసి గావలెను 344
దాసులమైనామమ్మ 417
దాసోహంబనవే మనసా 350

దురితాత్ముడను నాద్రోహ 251

దూషణెందరు జేశితేమి 231

దేవ జీవా వనకృ- 164
దేవరాజగురుని దేవమ్మా 247
దేశికాగ్రణీ శ్రీయతీశా 131
దేశికౌఘ శిఖామణి 222
దేహబంధువులతీశ్రయు 371
దేహి శ్రీదేవి అభయం 34

దొంగని పలికిన దోసిమటే 369

దోషములార మిత్రోవ 392
దోసకారి మనసా యేలతోచదే 348
దోసమూ కొమ్మా యిందుకింత 390

ధన్యోస్మియని నీపుతల 349

ధిక్కృతమతకుంభికుంభాం 168

ధీరోదారులైన దేవరాజేం- 245

నతవిధేయనర నికా... 110
ననటోణి గురుపంక్తి...ను 402
నన్నీక్షించు యతిపతీ 95
నన్నుగన్న గోదానాయకి 36
నన్ను నీవేలెదనన్నమాట 5
నన్ను బ్రోవవమ్మా నమ్మితి 30
నను బ్రోవవే తల్లీరంగ- 37
నన్ను బ్రోవు నిన్నే నమ్మితి 31
నన్ను విడచుట నీకు న్యా- 189
నమ్మితి మిమ్మే యతినా- 101
నాదు ప్రపదన సాధ- 157

నాపాలిగల గోదానాయకీ 38
నాపాలి శఠగోపనాయక 54
నారసారా నమ్మయా- 49
నారసింహ గురుతిలక 246
నారావనైకధారా 15

నిన్నెట్లు బాసియుందు... 42
నిన్నెడు సేవించి సన్నుతిం 192
నిన్నెడు సేవింతు కన్నులు 54

నీదు సన్నిధి గాంచనీ 58
నీపాదపద్మములు నెరనమ్మ 91

నెనరు మానితె నిన్ను 370

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నేవున్న వునికికి నలోన	75
నౌమి శ్రీయతినాథ	.69
పతితుడనుచు చూడకు	81
పతితుడనుచు వీడకయా	1ν0
పతితుండను బహుపాప	186
పతిహితవే సమ్మతియని	ε54
పదపల్లవములచేపడి	230
పదవే శ్రీదేశికుల పాదాబ్జ	257
పరమపదము గోరనేలనే	343
పరమపదానంద భరితు	40
పరమపావన భవవిమోచన	87
పరమభాగవతార్యవర్యులార	292
పరమసాత్త్విక ప్రధానా	134
పరమార్థమని యిపుడు	383
పరాకేల యతివరా	108
పర్వ్రాలయ సంబంధ	354
పవ్వళించిన రంగపతిని	329
పంచశరుని బారిపడకువే	368
ప్రథమపొన్నడి శుభా	429
ప్రభుడెందుకిక యిందు	181
పాతకహరమీరిపుడు	72
పాతకులను నిర్హేతుక	77
పాయలేనే సద్గురునెడ	41
పారిపోండిక మీర్ప్రకృతి	392
పాలయ యతికులసిత	144
పాలింపవే మాయమ్మా	37
పాలుమాలితెజాలి	159
పావనకరుణాపంకజ	156
పాహి పావనరూపా	168
పాహిపాహి శఠరిపు	47
పాహియతిపభూపా	143
పాంచాలి నైతినమ్మా	404
పుడమినెటువలెము క్షితిబడయు	229
పుడమిలోనిక పుట్టజాల	78
పెరుగోయమ్మ పెరుగు	57
పొందైనమీపాదారవిందము	244
పోపోవెచెలి నీకు ప్రొద్దు	394
పోరా నాజోలేమినీకు	9
బహుభగవత్కృపా పాకము	287
బాగైన శ్రీనమ్మాళ్వారుబంగారు	434
బాలరో మద్గురులబాసి	227
బ్రోవరాదే యతిరాజ	118
భగవద్భాగవతాచార్యుల	296
భజనశేవాకణ్ణనామం	21
భాగవతద్రోహమమ్మా	287
భాగవతాపచారముకన్న	266
భాగవతార్చనకన్నను	277

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

భాగవతులెంతో పరమ	281
భాగవతోత్తములను సేవించి	386
భామలార రారె శ్రీమహా	317
భారకుడవు నీకైనాపు	90
భావయామి యతీశ	151
భావయేయ మనిశం	149
భావేహం యతిరాజా	148
భాష్యకార గురుమణి	389
భాష్యకారాఫణి శరీరా	181
భాష్యకారుల జూడరే	186
భాష్యకారులను భజించి	86
భాసురాంగిరో విన మ్మ	233
భ్రామ్యతీ హృదయం	178
భూతపుర మందిరా	53
మగువా వెంకటవరదా	2 9
మణవాళజియ్యంగార్తిరు	255
మణవాళమౌనీ నన్ను	213
మతచోరకుల తో పొందు	373
మతోద్ధారకులంటినా	73
మద్దేకముక్తాహార	274
మనదేవున్ శేదిశొల్ల	360
మనసేలినవారే చెలీ	195
మనమాతెలిపిదవిను	357
మనసా గురువరులమహిమ	347
మనసాయన్ మను షే	359
మనసుగలిగి ఖేక	369
మనసు తిరుమంత్రమున	433
మన్నారు రంగనికన్నా	13
మన్నించవే శ్రీయతికుల	99
మనురత్న తాత్పర్యమను	428
మమ్మేలికనేటికి కొన్నాళ్ళకి	260
మరచితివా శ్రీరామానుజ	96
మరియాదగాదె ఓ	383
మంత్రార్థమిదే ఆచార్యాభి	265
మాటతిరుగరాదెతమ	22
మాటలాయన్నదా శ్రీవై-	310
మాతంగ్రియెంబరుమానారు	200
మాధవంశమేశమాపయు	35
మానజాలరా మనుజార్త	160
మానమే నేదురభి	370
మానవరాక్షసులమ్మా	278
మానసమున నెరనమ్మిన	274
మామవశ్రీమన్ మణవాళ	208
మాయప్రపంచ త్రిల్	177
మారామానుజ యతిరాజ	201
మిన్నుమిన సేవి తునూమిగుల	53
ముమ్ము సేవించిన కన్నుల	20
మించినకృపాలాతు నినన్ను	216
మీరెరుగనిదేమి మణవాళ	2:1
ముదాయతీశ పాహిమాం	145
మెల్లనసేవించితిమీ శ్రీవిల్లి	328

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మోక్షోపాయమిదెవో	2.7	రమ్మనవే రమణి యీవేళ	397
యతికుల తిలకా	129	రమ్మనేచెలీ నమ్మితిగురు	399
యతిచంద్రా పతిత	144	రమ్మనే నాసామియేలు	395
యతినాథనను బ్రోవవే	164	రక్షించు దాసుడనంటిని	88
యతినాథయోషితి	110	రంగణీ సేవించితీ మనసు-	331
యతినాయక మతిదాయక	198	రంగనాథ భామిని శ్రీ	33
యతినాయక శ్రీరమణీ	150	రంగధ సేవారత	172
యతిపతి దయజూడగ	185	రంగని మరువకె ఓ	345
యతిపతిని నుతియించవె	846	రంగపురీ కనుగొంటిని	324
యతిపతి పాలితనత	121	రంగభూపతేమాం రక్ష	15
యతిపతిమతమె సుకృతమని	289	రంగశౌరియిందురావె	16
యతిపతియనె కల్పవృక్షము	410	రంగేశయానంతరంగ	05
యతిపతియె మనగతి	366	రండీతిరుమలకొండకు వేగ	327
యతిపతియే శరణనవే ఓ	173	రాగదయ్య రామసోదర	1 5
యతిపతీయూశపుర	'27	రాగదవె రాగదె యిందు	200
యతిరమణ దయా	150	రాగదవే యతిరాజ	113
యతిరమణా వం..	142	రాగదే ఆ డాహూ	23
యతిరాజచంద్రాద్రి ఎంబెరు	81	రాగదే యతిరాజపురం	1 8
యతిరాజ నామనవి వినవో	201	రాగదే యతీశారమణీయ	205
యతిరాజ పాపాహిమాం	170	రాజమా యతిరాజ	65
యతిరాజరాజింట బుట్టినదాస	316	రాజముఖి కందాళశ్రీ	267
యతిరాజవర్య సంతత	76	రాజవర్ధన నాతోవాదటే	169
యతిరాజా నీవిందువేగరావే	202	రాజశ్రీ భూతపురి-	69
యతిరాజాకి అతులిత	78	రామసోదర వరాంగ	119
యతిరాజాకి నతజనకల్ప	68	రామసోదరా ప్రసీద	139
యతిశేఖరా పతిత	147	రామసోదరాభిరామ	153
యామునే యంతీర్థం సేవే	98	రామసోదరా రక్షకార్త	154

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రామసోదరాశ్రిత	106
రామానుజ చంద్రదేశి	116
రామానుజ నినువినుతింప	163
రామానుజ నిను వేడెద	203
రామానుజ బైరాగిరే	196
రామానుజ మీకన్నమాకు	177
రామానుజ మీనామా	104
రామానుజ యతిరాజమహా	137
రామానుజాయతిరాజులవైభవ	205
రామానుజయ్యా రావయ్యా	167
రామానుజ మీరక్షణ లక్షణ	183
రామానుజ స్వామిజియ్యరే	176
రామానుజం కలయెగోదా	162
రామానుజా దేశికమీకృప	184
రామానుజా యనవే	347
రామానుజ యింమరాగద	193
రామానుజార్య మాంపాహి	161
రామానుజార్య యతిరాజశేఖర	188
రామా వరజ సంరక్ష	136
రారెసఖులారా హరికైంకర్య	419
రారేచూతాము యతిరాజ	35
రావే నీవే బ్రోవవే	102
రావేమహాగుణార్ణవ	121
రావే రావేనన్నేలుయతి	194
రెండూరెండమృతపు	85
లేదుమోక్షమిక బ్రహ్మ	65
లేశమైనకాని మునుపటివేషమె	309
వద్దుమనసా భాగవతదూషణ	377
వనజేక్షణ శ్రీరామ	140
వన్నెమీర శఠగోపుల	45
వరదగురుడు నన్నువరియించి	268
వరదదేశికుల దేవమ్మా	267
వరయె యతివర	152
వరవర భవహరణా	208
వలదా యతిపనను	118
వ్యర్థమైచెడిపోక విశద	374
వంచనలేక శ్రీవైష్ణవోత్తము	340
వందేనృపాసాంద్రవర	210
వాచాకైంకర్యమె యాచరిం	2
విధియేతరున ప్రాసెనాక్కొ	411
వినజాలవదేమె వో	362
వినవా మునితిలక	112
విన్నవె చెప్పెద చర్మగొల్లల	407
వినవే యార్యులదార	399
వినుడు మాయతిసార్వ	334
వినుతిసల్పనేమి ఫలము	138
వినుమా వినుపింతు	358
వింతగా తింత్రిణిచెంత	44
వీరేనా యతికుల	191
వీరే మనకులదైవమునీ	261
వృషగిరి నిలయా సం-	17
వెలియనుటది యేఁదదేవో	397

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వెలిపేసిరని యింతవెరచే 363
వైరంబుయుడుగుచేవైష్ణవంబు 314

శఠకోపం సౌన్నడినిజేరి 169
శఠగోపస్వామిరావే 56
శంకలుడుగవలెరా- 4:5

శీలము కరగుణజాలము 204
శూరాధీరా యెంబెరు మా- 182

శ్రితకరతాలా మలకా 12
శ్రితజతవనా పాహి 148
శ్రియఃపతీతగవగునా 10

శ్రీదాగోదారాదాము 32
శ్రీనగరీ మందిరా 48
శ్రీనగర్యధిపాశ్రిత 49
శ్రీనివాసగురు శేఖరుడిటు 262
శ్రీపతీపాపిననుచు నన్ను 4
శ్రీపాదములు నాదుశిరమున 269
శ్రీ పెరంబూదూరీశా నిను 164
శ్రీమతే రామానుజాయనమ 414
శ్రీమతే రామానుజా యని 2?6
శ్రీమదప్పలగురు 245
శ్రీమద్రామ సోదరా 1?6
శ్రీమద్రామానుజ స్వామీ 172
శ్రీమహాభూతపురి స్వామి 179
శ్రీయతికుల వరసముదిత 171
శ్రీ యతినాథానమస్తే 1?9

శ్రీ యతివర కరుణా 105
శ్రీ యతివర మహా 147
శ్రీ యతివరవినుమా 136
శ్రీ యతివరానత 117
శ్రీ యతీశ నన్ను బ్రోవు- 191
శ్రీ యతీశ్వలసుసీల 115
శ్రీ యతీశా మీరేజేవా 141
శ్రీరామసోదరా జీవవనా 104
శ్రీరామ సోదరా సం- 120
శ్రీరామానుజ కామధేను 67
శ్రీరామానుజ ఘనసింహ 409
శ్రీరామానుజ నామమే మారక 308
శ్రీరామానుజ మంత్రాక్షరరస 196
శ్రీరామానుజార్య 92
శ్రీరామానుజులను జేరి 360
శ్రీవత్సచిహ్న దేశిక 245
శ్రీవేంకటేశ మోక్షముజెందే 3
శ్రీవైష్ణవులె ఘనులు 282
శ్రీశఠగోపమౌనీ సంశ్రిత 58
శ్రీశా దేశాధిగత 47
శ్రీశైల తాతయాచార్య 238
శ్రీశైలేశ దయాపాత్రం 211

సతతము పెరంబూదూర 87
సత్యమే జయమనుచు 412
సత్యమే జయమనుచు 413
సదయ హృదయా 146
సరసిజాసనా రావె 248
సరసీరుహనేత్రా 141

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సరసురాలవె చెలియ	7
సర్వాపరాధాంక్షమస్య	342
సంకల్పము దెల్పవయా	11
సంసారారబుధిలోబడ	219
స్మరమానస యతిరాజం	359
స్వరూపమే శేషత్వమమ్మా	419
సాటియెవ్వరుగలరు శఠగోప	58
సారమానను విడుచుట-	167
సారసాక్షినల్లాన్ తాతా	323
స్వామి పేరరుళాళనే	13
స్వామి రామానుజ భవ	132
స్మామి శ్రీభూతపుర	107
స్వాముల దాస్యము సేయుట	288
స్వారి వెదలెనిదుగో	2[illegible]3
సిద్ధాంతరచన సల్లాప	166
సీతాసమేత చిన్ననాటిమాట	21
సుదతిరో యతిరాజ చం-	172
సేవయొసగి సంసి-	111
సేవించగలిగె శ్రీరంగము	323
సేవించబోదాము రారమ్మ	89
సేవించెదను నిత్యము	2
సేవింతు శ్రీయతి	100
సేవేహయంతి శేఖరా	143
సౌగటాలాడిరే నంబెరు-	390
హరిహరీ రామానుజా నీమత	431
హోమునిమిన్నా మహ	135

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అనుబంధము 3

ఇందుపయోగించిన రాగములు

క్రమసంఖ్య	రాగము	గతి-జాతి	తాళము	పేజి
1	అఠాణ	-	ఆది	161
		-	ఏకతాళ	168
		-	రూపక	135, 148
2	అసావేరి	-	ఆట	365
		-	ఆది	210
		త్రిశ్ర	-	138, 145
		మిశ్ర	-	124, 131
		చతురశ్ర	-	97
		ఖండజాతి	ఏక	155
3	ఆనందభైరవి	-	-	278
		-	ఆట	25, 173, 236 294, 322, 345 419
		-	ఆది	287, 320, 368
		-	ఏక	167, 286
		-	చాపు	364
		-	రూపక	190, 283
		మిశ్ర	-	32, 34, 132, 143
4	ఎరుకల కాంభోజి	-	-	178
		-	ఆట	427
5	కరోడి	ఖండజాతి	త్రిపుట	121
6	కన్నడగౌళ	-	రూపక	183

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

7	కమాచి	-	ఆది	144
		-	రూపక	148
		చతురశ్ర	-	128, 132, 136
		మిశ్ర	-	15
8	కల్యాణి	-	ఆట	164, 175, 177
		-	ఆది	·03, 140
		-	ఏక	163, 363
		-	రూపక	34
		చతురశ్ర	-	149
9	కానడ	-	త్రితాల్	156
		-	త్రిపుట	139
		-	ఝంపె	58
		చతురశ్ర	-	119
10	కాఫి	-	ఆట	360
		-	ఆది	149
		-	ఏక	166, 209, 362
		-	త్రితాల్	127, 188
		-	రూపక	165
		చతురశ్ర	-	31, 47, 95, 115, 134, 156, 359
		ఖండజాతి	త్రిపుట	153
11	కామవర్ధని	-	ఆది	411
12	కాంభోజి	-	ఆట	39, 182, 374, 423
		-	ఆది	141, 275, 354, 394, 427
		-	రూపక	110
	"	"	"	407

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

13	కీరవాణి	-	రూపక	150
14	కేదార	-	ఆది	356
15	కేదారగౌళ	-	ఆట	10, 402
		-	ఆది	107, 282
		-	రూపక	145
		చతురశ్ర	-	354
16	గౌళిపంతు	-	రూపక	398
17	జంఝూటి	-	రూపక	33
		త్రిశ్ర	-	33, 134
		మిశ్ర	-	144
18	ఝిల్లా	త్రిశ్ర	-	105, 208
19	తోడి	-	ఆది	147, 166, 170, 200
		-	రూపక	98, 107
		త్రిశ్ర	-	15, 98
		చతురశ్ర	-	14
20	దర్బారు	-	ఆట	251, 410
		-	ఆది	159, 169
		మిశ్ర	-	13
21	ధన్యాసి	-	ఆట	277, 369
		-	ఆది	35, 47, 371
		-	త్రిపుట	160
		చతురశ్ర	-	125
		-	-	386
22	నాదనామక్రియ	-	ఆది	102, 154
		-	రూపక	172
23	నారాయణగౌళ	-	ఆది	20

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

24	నీలాంబరి	-	ఆట	172
25	నౌరోజు	చతురశ్ర	-	148
26	ఫరజు	-	ఏక	395
		మిశ్ర	-	11
27	పంతువరాళి	-	ఆది	83, 165, 275
		-	ఏక	370, 397
		-	చాపు	362
		-	రూపక	361
	„			65
28	ఫీల్	-	ఆది	108
29	పున్నాగ	-	ఆది	425
		-	రూపక	181, 284
	„			277
30	పున్నాగవరాళి	-	ఏక	248
		-	చాపు	247
31	పూరీకల్యాణి	మిశ్ర	-	356
3	బిలహరి	-	రూపక	358
33	బేగడ	-	ఆట	396
		-	చాపు	169, 367
34	బేహాగ్	-	ఆది	49, 115
		ద్రుపద్	-	147
		త్రిశ్ర	-	17
		చతురశ్ర	-	112, 114
35	భాగేశ్వరి		ఆది	104
		ఖండగతి	-	157
36	భీంపలాస్	-	ఆది	100

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

		-	త్రితాల్	117, 127
		త్రిశ్ర	-	121
		చతురశ్ర	-	32, 118, 120, 129
37	భైరవి	-	ఆట	90, 222, 223, 299, 307
		-	ఆది	27, 77, 105
		-	రూపక	99
		త్రిశ్ర	-	121
		చతురశ్ర		116, 130
38	మధ్యమావతి	-	ఏక	360
		-	చాపు	168
		-	రూపక	150
		మిశ్ర	-	139, 359
39	మారువ		ఆట	392
40	మాయామాళవగౌళ		రూపక	152
41	మాండుగర్భ	మిశ్ర-షైర్	-	110
42	ముఖారి	-	ఆట	259
		-	ఆది	224, 317, 419
		-	ఏకతాళ	285
		-	రూపక	101
		చతురశ్ర	-	129
	,,			25
43	మోహన	-	ఆట	18, 282
		-	ఆది	108, 179
		-	త్రిపుర	262
		చతురశ్ర	-	111

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

44	యమున్	-	ఆది	146
		-	త్రితాల్	116
		చతురశ్ర	-	118
45	యమునాకల్యాణి	-	ఏక	334
				371
46	రాగమాలిక	-	-	108
47	రామప్రియ	-	రూపక	102
		త్రిశ్ర	-	100
48	రేగుప్తి	-	ఆట	369, 428
		-	ఆది	301
		-	ఏక	222, 248
		"		216
49	వసంతభైరవి	-	ఆట	397
50	విభాసు	-	ఆట	161
51	శంకరాభరణ	-	-	23
		-	ఆట	281, 364
		-	ఆది	48, 141, 249, 306, 366, 370
			ఏక	308
		చతురశ్ర	-	122, 128, 153
		మిశ్ర	-	13, 17, 30
52	శ్యామా	ఖండ	-	96
53	శుద్ధకాంభోజి	-	ఆట	80, 300, 412
54	శుద్ధబంగాళ	చతురశ్ర	-	357
55	శుద్ధసావేరి	చతురశ్ర	ఆది	162, 153
56	శ్రీరాగం	-	ఆట	78

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

		మిశ్ర	-	355
57	శహన	-	ఆది	104, 175, 178
		-	రూపక	180
		మిశ్ర	ఆట	245
	"	-	-	176
58	సరస్వతి	చతురశ్ర	-	117
59	సావేరి	-	ఆట	340
		-	ఆది	1 1, 201, 208, 210, 246, 287
		-	ఏక	162
		చతురశ్ర	-	50, 111, 137
	"	-	-	254
60	సిహేంద్రమధ్య	-	ఆది	49
		చతురశ్ర	-	16, 118, 135
		మిశ్ర	-	133
61	సురటి	-	ఆట	35, 170
		-	ఆది	36, 164
		-	ఏక	221, 425
		ఖండజాతి	ఏకతాళ	126
62	హిందుస్తాని	-	ఆది	288
63	హిందుస్తాని-తోడి	త్రిశ్ర	-	106
		మిశ్ర	-	142
64	హిందోళ	చతురశ్ర	-	136, 160
		మిశ్ర	-	151
		మిశ్ర	త్రిపుట	159
		ద్రుపదే	-	115
65	హుసేని	-	ఆట	51

రాగనిర్దేశం లేనివి

1) ఆది - 184
2) ఆట - 294
3) త్రిపుట - 78
4) రూపక - 88, 348

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అనుబంధము 4

సేకరణ వివరణ

1 శ్రీమతి కుక్కడపు ఆండాళమ్మ - వరంగల్లు
గురుపరంపర - 1, శ్రియఃపతి - 22, శ్రీః - 20, 21 నమ్మాళ్వారులు - 20 శ్రీరామానుజులు - 185 నుండి 188, మణవాళ మహామునులు — 6, భాగవతులు - 22 శ్రీవైష్ణవులు - 22 నుండి 24 క్షేత్ర ప్రశస్తి - 6 నుండి 8 మనస్సంబోధన 53 నుండి 56 వి. వి. - 23, 34, 41, 42, 54, 57

2 శ్రీమాన్ యమునాచార్యులు తూపురాణి మెదకుజిల్లా
గురుపరంపర - 2, 3, శ్రియఃపతి-23, 24, శ్రీః-22, నమ్మాళ్వారులు-21 నుండి 24 శ్రీరామానుజులు - 192 నుండి 205 మణవాళమహామునులు 7 నుండి 9 ఆచార్య ప్రశంస - 18 నుండి 26 స్వాచార్య ప్రశంస - 33 నుండి 47 భాగవతులు - 23 శ్రీవైష్ణవులు - 26 నుండి 28 మనస్సకాబోధన - 58 నుండి 64 వి. వి. - 27, 49, 55, 56

3 శ్రీమాన్ కోవెలసంపత్కుమారాచార్య ఉపన్యాసకులు, తెలుగుశాఖ, కాకతీయ విశ్వవిద్యాలయము - వరంగల్
శ్రియఃపతి - 1, 3, 5 శ్రీః - 1, 2, 3 నమ్మాళ్వారుర్లు 1 నుండి 5 తిరుక్కునంబి - 1 శ్రీరామానుజులు - 3 నుండి 28 కూరనాథులు 1 ఆచార్య ప్రశంస 1 నుండి 8 స్వాచార్య ప్రశంస - 1 నుండి 7 భాగవతులు - 1 నుండి 7 శ్రీవైష్ణవులు — 1 నుండి 11 శ్రీవచనభూషణ ప్రశస్తి - 1 క్షేత్ర ప్రశస్తి - 1 మనస్సంబోధన - 1 నుండి 9 వి. వి. 3, 31, 32, 35, 43, 45, 46

4 శ్రీమాన్ కోవెల సుప్రసన్నాచార్య, రీడరు, తెలుగు శాఖ, కాకతీయవిశ్వవిద్యాలయము, వరంగల్లు
శ్రియఃపతి — 2, 4 శ్రీ రామానుజులు - 1, 2 వి. వి. 44

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

5 శ్రీ నెల్లుట్ల రామచంద్రరావు - కునూరు - వరంగల్లు
శ్రియఃపతి - 6, 7 శ్రీః - 4 నుండి 7 నమ్మాళ్వార్లు 6 నుండి 9 శ్రీరామానుజులు - 29 నుండి 41 స్వాచార్య ప్రశంస - 8 నుండి 12 భాగవతులు - 8, శ్రీవైష్ణవులు - 12 నుండి 14, క్షేత్రప్రశస్తి - 2 నుండి 4, మనస్సంబోధన 10 నుండి 20, వి. వి. - 1, 6, 18, 36, 37, 38.

6 శ్రీమాన్ మణవాళాచార్య - వరంగల్లు
శ్రియఃపతి - 8 నుండి 17, శ్రీః - 8 నుండి 16, నమ్మాళ్వార్లు - 10 నుండి 15, శ్రీరామానుజులు - 42 నుండి 143, మణవాళ మహామునులు - 1 నుండి 2, స్వాచార్య ప్రశంస – 13 నుండి 14, మనస్సంబోధన - 21 నుండి 28, వి. వి. - 30.

7 శ్రీమాన్ పట్టాభిరామాచార్య, ప్రొఫెసర్ - రీజినల్ ఇంజనీరింగ్ కళాశాల - ఖాజీపేట, వరంగల్లు.
శ్రియఃపతి - 18, 19, శ్రీరామానుజులు - 164 నుండి 174, ఆచార్య ప్రశంస - 13, 14, స్వాచార్య ప్రశంస – 19 నుండి 21, భాగవతులు - 10 నుండి 19, పీఠాధిపతులు - 1, చతుస్సప్తతివార్తలు- 1, మనస్సంబోధన - 46, 47, వి. వి. 39, 40, 48.

8 శ్రీ వకుళాభరణం వెంకటనరసయ్య - అర్మూరు - నిజామాబాద్ జిల్లా.
శ్రియఃపతి - 20, 21. శ్రీః - 19, ఆళ్వార్లు „ 1, నమ్మాళ్వార్లు 17 నుండి 19, శ్రీరామానుజులు – 75 నుండి 184, ఆచార్య ప్రశంస ‖ 15, 16, స్వాచార్య ప్రశంస - 22 నుండి 30. భాగవతులు - 20, 21, శ్రీవైష్ణవులు - 18 నుండి 21, మనస్సంబోధన- 48 నుండి 52, వి. వి. - 4, 5, 17, 20, 21, 22, 33, 53.

9 శ్రీమాన్ చక్రవర్తుల క్రిష్ణమాచార్యులు – దొంతి - మెదకుజిల్లా.
శ్రియఃపతి - 25.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

10 శ్రీమాన్ యస్. ఎల్. నరసింహాచార్య - ఉపన్యాసకుడు - శ్రీవిశ్వేశ్వర సంస్కృతాంధ్ర కళాశాల - వరంగల్లు.
శ్రీః - 17, 18, నమ్మాళ్వార్లు – 16, శ్రీరామానుజులు - 144 నుండి 63, మణవాళ మహామునులు - 3 నుండి 5, ఆచార్య ప్రశంస - 9 నుండి 12, స్వాచార్య ప్రశంస - 15 నుండి 18, భాగవతులు - 9, శ్రీవైష్ణవులు - 15 నుండి 17, ద్రావిడ వేదప్రశస్తి- 1, మనస్సంబోధన – 29 నుండి 45, వి. వి. - 7 నుండి 12, 19, 47, 50, 51, 52.

11 శ్రీమాన్ వెలగలేటి అప్పలాచార్య - కొండాపురము - వరంగల్లు జిల్లా.
నమ్మాల్వారులు - 25, శ్రీరామానుజులు - 210, స్వాచార్యప్రశంస - 49, మనస్సంబోధన - 66, వి. వి. - 28.

12 శ్రీమాన్ మాడభూషి శేషాచార్యులు - పెదముప్పారం - వరంగల్లు జిల్లా.
నమ్మాల్వారులు - 26, 27, శ్రీరామానుజులు - 211 నుండి 218, మణవాళ మహామునులు - 10, స్వాచార్యప్రశంస 50, 51, క్షేత్ర ప్రశస్తి - 9, మనస్సంబోధన - 67 నుండి 69, వి. వి. - 2, 13 నుండి 16.

13 బద్దిరాజు రంగనాయకమ్మ - ఇనుగూర్తి -వరంగల్లు జిల్లా.
శ్రీరామానుజులు - 189 నుండి 191, స్వాచార్య ప్రశంస - 31, 32 క్షేత్రప్రశస్తి - 5, మనస్సంబోధన - 57.

14 శ్రీమాన్ అంబారిపేట పెరుమాళ్ళాచార్య - ఎదులాబాద.
శ్రీరామానుజులు - 206 నుండి 209, స్వాచార్య ప్రశంస - 48, మనస్సంబోధన - 65, వి. వి. - 29.

15 దాశరథి లక్ష్మమ్మ - ఇనుగూర్తి - వరంగల్లు జిల్లా.
ఆచార్య ప్రశంస - 17, శ్రీవైష్ణవులు - 25. వి. వి. - 24 నుండి 26

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అనుబంధము 5

సవరణలు

పుట	పంక్తి	తప్పు	ఒప్పు
10	5 తర్వాత ఉండాలి		న్యాయము గాదిది వేయారు విధముల సీయంతవానికి నిందితమిదెచాలు
12	16		నన్ను శేషవృత్తికి దక్కించెదవా కోవ
	మెక్కించెదవా తరువాత		
17	10	రాజీవాప	రాజీవావ
18	9	యెన్నిన	ప్రతిన
23	2	మద	ముద
26	28	మీద	మీర
28	3	దంత	దంచిత
33	8	నమ	సమ
53	2	నాదాం	నాదాంత
68	3	వరవరముల	మునుల
80	2	పడచు	విడచు
	9	భావార్ధి	భవవార్ధి
81	1	తన	తను
88	18	మదత్ర	మదజైత్ర
93	18	ర్ధణి	ర్ధమణి
109	1	నుజ	నుత
123	7	శేషన	శేషజన
124	20	యమమము	యమమనము
126	22	రి	కోరి
132	14	పాపక	ప్రాపక
137	6	మవిని	మనవిని
142	2	వధనను	వదననను

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

150	2	నార	సార
151	13	తర	తనర
163	2	పలువురు	పలుమరు
164	6	శాంగ	శాగ
174	1	శ్రౌతమునం	ముగానం
222	10	రారశీ	రార్య
224	1	భాషణల	లవిద్వేషమెం
	5	తేమ	లేమ
242	17	జేపి	జేసి
265	9	అరూఢి	ఆరూఢి
267	1	పాందులు	పొందులు
267	4	మనకుందు	మనుక[illegible]
272	17	విరజర	విరజ
276	1	ప్రవత్తి	ప్రపత్తి
280	12	దయస్పగ	దయాస్పద
		సాగత	సాగర
		నంతార	సంతార
303	4	జలభవ	జలజభవ
304	4	మువేరు	ములేరు
305	1	మానుకుంటె	మానకుంటె
329	17	తరువాతది 337 పేజిలో 7వ పంక్తి నుండి 338 పేజిలో 10వ పంక్తివరకు చూడాలి.	
330	21	నానరిని	నాగరిని
335	24	కడు	కద
336	14	జన్మవె	జన్మవైష్ణ
337	6	తరువాత 338లో 11వ పంక్తి చూడాలి.	
367	18	విడములజడ	బడ
371	6	పరాభణవము	పరానుభవము
382	16	తదష్ట	తదిష్ట

6750

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

GURUKUL KANGRI LIBRARY
Access on 5/2/21
Class on
Cat on
Tag etc.
Checked
Any Other

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar